S-33
8

శ్రీమతే రామానుజాయ నమ:

భగవద్రామానుజులు అనుగ్రహించిన

గద్యత్రయమ్

(శరణాగతి గద్యమ్, శ్రీరంగ గద్యమ్, శ్రీవైకుంఠ గద్యమ్)

పరమకారుణికులు పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన ద్రావిడ వ్యాఖ్యానంతో)

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శింగరాచార్య స్వామి

శ్రీయతీశ్వరసిద్ధాంతరక్షణ వ్యాపనోద్యతా।
శ్రీరామానుజ సిద్ధాంత సభా జేజీయతాం సదా॥

ప్రకాశకులు

శ్రీరామానుజ సిద్ధాంతసభ, సికింద్రాబాద్

2013

అభయప్రదరాజులు, పరమకారుణికులు, వ్యాఖ్యాతృచక్రవర్తులు

శ్రీ పెరియవాచ్చాన్‌పిళ్ళై - శజ్జనల్లూర్

శ్రీమత్కృష్ణసమాహ్వాయ నమో యామునసూనవే ।
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభ శ్రీధర స్సదా ॥

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

గద్యత్రయమ్

(శరణాగతి గద్యమ్, శ్రీరంగ గద్యమ్, శ్రీవైకుంఠ గద్యమ్)

పరమకారుణికులు పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన

ద్రావిడ వ్యాఖ్యానంతో

ఆంధ్ర వివరణం (భావదీపిక)

ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఏ. శింగరాచార్యస్వామి

ప్రకాశకులు

శ్రీరామానుజ సిద్ధాంత సభ

సికింద్రాబాద్

గద్యత్రయమ్ - భగవద్రామానుజులు

(పెరియవాచ్చాన్ పిళ్ళై ద్రావిడ వ్యాఖ్యానంతో)

ఆంధ్రవివరణం (భావదీపిక)-ఉ.వే. శ్రీమాన్ డా॥ ఈ.ఎ. శింగరాచార్యస్వామి

ద్వితీయ ముద్రణ: 2013

ప్రతులు : 500

ప్రకాశకులు : శ్రీరామానుజ సిద్ధాంతసభ, సికింద్రాబాద్

వెల : అమూల్యము

అన్నిహక్కులు : వ్యాఖ్యాతవే.

ముఖచిత్రం : శ్రీరంగనాథుడు, శ్రీరంగనాయకి, భగవద్రామానుజులు

శ్రీమతి రంగినేని సౌందర్యాదేవి,
శ్రీమాన్ రఘుపతిరావుగార్ల జ్ఞాపకార్థం
వారి కుమార్తె, అల్లుడు శ్రీమతి & శ్రీ వనజా భాస్కరరావు దంపతులు,
శ్రీమాన్ బహిర్‌నేమి మోహన్‌రావు గారి జ్ఞాపకార్థం
వారి శ్రీమతి స్వయంప్రభగారు, కుమారుడు కార్తిక్,
కుమార్తె శిల్పలు, శ్రీమతి రామినేని లీలావతి,
శ్రీమాన్ రామమోహనరావు దంపతులు భక్తిశ్రద్ధలతో
సమర్పించిన పవిత్ర ద్రవ్యంతో ఈ గ్రంథం ముద్రింపబడింది.

ప్రతులకు : శ్రీమాన్ స్వామిదాసు గారు
3-3-713, రంగరేజ్ బజార్
సికింద్రాబాదు-500 003
ఫోన్ : 94408 98324

డి.టి.పి. : జయలక్ష్మి, చంద్రశేఖర్, తిరుపతి.

ప్రింటింగ్ : సి.ఎన్. ప్రింటర్స్, ప్రకాశంరోడ్, తిరుపతి.

అధిష్ఠిక

కాలత్రయేఽపి కరణత్రయనిర్మితాతి-
పాపక్రియస్య శరణం భగవత్ క్షమైవ ।
సా చ త్వయైవ కమలారమణేఽర్థితా యత్
క్షేమస్య ఏవ హి యతీంద్ర! భవచ్ఛ్రితానామ్ ॥

(ఓ యతిరాజా ! భూతభవిష్యద్వర్తమానాలనే మూడు కాలాలలోను వాక్కు, మనస్సు, శరీరాలనే మూడు కరణాలద్వారా మిక్కిలిగా పాపాలను చేసినవానికి భగవానుని నిర్హేతుక కృప ఒక్కటే శరణం. ఆ కృపను దేవరవారు శ్రీరంగనాథుని సన్నిధిలో ప్రార్థించారు- అనే సంగతి ఏది ఉన్నదో, అదే మిమ్ములను ఆశ్రయించిన మాకందఱకు క్షేమాన్ని కల్గిస్తున్నది కదా.)

విశిష్టాద్వైతసిద్ధాంతప్రవర్తక సార్వభౌములైన భగవద్రామానుజులు "నిధియై ప్పొழிయుమ్ ముకిల్" (నిధులను వర్షించే మేఘం) అనే రీతిలో ఉదారంగా వర్షించిన, నిధులు అనదగిన గ్రంథాలు తొమ్మిది. అవి- (1) శరణాగతి గద్యం, (2) శ్రీరంగగద్యం, (3) వైకుంఠగద్యమ్- అనే మూడు గద్యల రూపంలోని గద్యత్రయం, (4) వేదాంతసారం, (5) వేదాంతదీపం- అనే, బాదరాయణ బ్రహ్మ సూత్రాలకు సంగ్రహావివరణ రూపాలైన గ్రంథాలు రెండు, శ్రుతివాక్య సమన్వయరూపమైన (6) వేదార్థసంగ్రహం, (7) భగవద్గీతాభాష్యం, (8) బ్రహ్మ సూత్రాలపై విస్తృతమైన, గంభీరమైన, విశిష్టాద్వైతసిద్ధాంతప్రతిపాదకమైన వ్యాఖ్యానం శ్రీభాష్యం, (9) ప్రపన్ననిత్యానుష్ఠాన ప్రక్రియా ప్రకాశకమైన నిత్యం గ్రంథం- అనేవి ఈ తొమ్మిది. వీటిలో భగవద్రామానుజులు, ఒకానొక పంగుని మాసం ఉత్తరానక్షత్రం నాడు, శ్రీరంగనాయకీ శ్రీరంగనాథులు కలసి ఏకాసనంలో వేంచేసి ఉండే సమయంలో లోకోజ్జీవనంకోసం పరమకృపతో చేసిన విజ్ఞాపనమే - శరణాగతిగద్యం. దీనినే శ్రీవరవరమునులు పూర్వం ప్రస్తావించిన "కాలత్రయేఽపి" అనే యతిరాజవింశతి శ్లోకంలో ప్రస్తుతించారు.

ఈ తొమ్మిది దివ్య గ్రంథాలలోను, గద్యత్రయం ప్రత్యేకమైన స్థానాన్ని అలంకరిస్తున్నది. ప్రపత్తి వైభవాన్ని సమగ్రంగా తెల్పుతున్నందువల్ల, అష్టాక్షరి, ద్వయం, చరమశ్లోకాలనే రహస్యత్రయాన్ని- ముఖ్యంగా ప్రపన్నుడనే శిశువునకు

మాతృస్తన్యంవలె ధారకపోషక భోగ్యరూపమై ఉండే ద్వయాన్ని- వివరించడంవల్ల, భగవత్ స్వరూపరూపగుణ విభూతులను విశదంగా తెల్పుతున్నందువల్ల మన పూర్వాచార్యులు గద్యత్రయమనే సముదాయనామంతో వ్యవహరింపబడే మూడు గ్రంథాలను మిక్కిలిగా ఆదరించారు. ఇందువల్లనే మిగిలిన గ్రంథాలపట్ల అభినివేశం కల్గిఉన్నా, అధ్యయనప్రయత్నాన్ని చేయడానికి తగిన జ్ఞానశక్త్యాదులను, అవకాశాన్ని లేనివారుకూడా ఈ గద్యప్రబంధాలను నిత్యానుసంధేయ స్తోత్రాలుగా ఆదరించి అనుసంధించి, వాటి అర్థాన్ని సదాచార్యసన్నిధిలో గ్రహించే సత్సంప్రదాయాన్ని అనుసరించారు.

ఈ గద్యత్రయం కేవలం స్తుతిప్రబంధం మాత్రమే కాదు. **"విశిష్టాద్వైత సిద్ధాంత సర్వస్వం"**- అని చెప్పదగినది. ఈశ్వరస్వరూపాన్ని **"అఖిలహేయప్రత్యనీక"** ఇత్యాది అయిదవ చూర్ణిక సమగ్రంగా తెలుపగా, చిత్- అచిత్తుల స్వరూపం **"స్వసంకల్పానువిధాయి"**, **"మదీయానాదికర్మప్రవాహ"** ఇత్యాదిసూక్తులు తెల్పుతున్నాయి. ఇదే విధంగా, గద్యత్రయం తత్త్వహిత పురుషార్థ ప్రకాశకమనే విషయాన్ని శ్రీదేశికులు **"సంబోధనైः పరం తత్త్వం న్యాసోక్త్యా పరమం హితమ్, పార్థనాభిశ్చ పరమः పుమర్థ ఇహ దర్శితः"** - (సంబోధనలద్వారా తత్త్వత్రయ స్వరూపం, **"త్వత్పాదారవింద యుగళం శరణమహం ప్రపద్యే"** అనే న్యాసోక్తిద్వారా ప్రపత్తి అనే పరమోపాయం, కైంకర్యప్రార్థనావాక్యాలద్వారా పరమపురుషార్థం ప్రదర్శింప బడింది.) అని అంటూ తమ గద్యభాష్యంలో తెలిపారు.

భగవద్రామానుజులు, శ్రీభాష్యంలో **"తత్త్వజ్ఞానాన్మోక్షः"** అనే వేదాంత సిద్ధాంతానుసారంగా కర్మయోగాన్ని అంగంగా కల్గిన, భక్తిరూపంగా పరిణమించిన, ఉపాసనరూపమైన జ్ఞానమే మోక్షసాధనమనే సిద్ధాంతాన్ని తెలిపినపుడు, ఈగద్యత్రంలో ప్రపత్తి మోక్షసాధనమని ఉపదేశించడం ఏవిధంగా తగినది? అనే ప్రశ్నకు పెరియవాచ్చాన్ పిళ్ళై శరణాగతిగద్య వ్యాఖ్యానావతారికారంభంలో **"శ్రీభాష్యత్తిల్"** అని ఆరంభించి తగిన సమాధానాన్ని సువిశదం చేశారు. పునరుక్తి భీతితో ఆ విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడంలేదు.

తిరువాయ్‌మొళి ప్రబంధం ఈడు వ్యాఖ్యలో **"పీడుమిన్ మున్‌ఱవుమ్"** (1-2) అనే దశకప్రవేశంలో నమ్బిళ్ళై **"ఇత్తిరువాయ్‌మొళితన్నై ఆళవన్దార్ అరుళిచ్చెయ్దారాక త్తిరుమాలై యాణ్డాన్ ప్రపత్తి విషయమాక్కి నిర్వహిత్తుక్కొణ్డు**

పోన్దు, ఎమ్బెరుమానారుమ్ అప్పడియే అరుళిచ్చెయ్దుకొణ్డు పోన్దు, భాష్యమ్ తలైక్కట్టిన పిన్బు భక్తివిషయమాక అరుళిచ్చెయ్దుకొణ్డు పోరువర్. పిన్బు ఎమ్బారుమ్ అప్పడియే అరుళిచ్చెయ్దార్" (ఈ దశకాన్ని, ఆళవందార్ తెల్పినట్లుగా, తిరుమాలై యాణ్డాన్ ప్రపత్తిపరంగా నిర్వహించారు. శ్రీరామానుజులు కూడా ఆవిధంగానే నిర్వహిస్తూ, శ్రీభాష్యం రచించిన తరువాత (సాధ్య) భక్తి విషయంగా నిర్వహించేవారు. తరువాత ఎమ్బార్ కూడా ఆవిధంగానే అనుగ్రహించారు) అని అనడం, దీనిని అరుంబదకారులు- (భాష్యమ్ తలైక్కట్టిన పిన్బు- ఇత్యాది) ప్రపత్తి వేదగుహ్యమైన రహస్యోపాయం కనుక, దానిని అనర్హులకు వ్యక్తం చేయరాదని తలచి, ప్రపత్తికి ఇంకొకనామమైన సాధ్యభక్తిద్వారా దానిని మఱుగుపరచారు) అని వివరించడం ఇక్కడ ప్రస్తావనార్హం. శ్రీభాష్యంలో వివేకాదిసాధనసప్తకాన్ని, శమదమాదులను అంగంగా కల్గిన ఉపాసనరూపమైన సాధన భక్తిద్వారా ప్రతిపక్షనిరసనాన్ని భగవద్రామానుజులు చేసినప్పటికీ, "వేదశాస్త్రతాత్పర్యం ప్రపత్తిరూపమైన సాధ్యభక్తిలోనే పర్యవసిస్తున్నది - అనే రహస్యాన్ని సాత్త్వికులు కోల్పోరాదని తలచి, దానిని ఈ గద్యత్రయంద్వారా ఉపదేశించారు. త్రైవిద్య వృద్ధజనమూర్ధన్యులైన ఆళ్వార్లు అందఱు అనుష్ఠించిన ఉపాయం ప్రపత్తియే కదా! సాధనభక్తి (సాధన సప్తకాద్యంగకమైనది కనుక) ప్రవృత్తి రూపమైనది కాగా, సాధ్యభక్తి (స్వప్రవృత్తి)నివృత్తి రూపమైనది.

గద్యత్రయాన్ని శ్రీరామానుజులు శ్రీభాష్యానికి పిమ్మట అనుగ్రహించారనే విషయం పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం ద్వారా దేశికవ్యాఖ్యానం ద్వారా స్పష్టమవు తున్నది. శ్రీరామానుజుల అంతరంగశిష్యులలో ఒకరు, చరమపర్వనిష్ఠాగరిష్ఠులైన వడుగనంబికూడా యతిరాజవైభవమనే శ్రీరామానుజుల చరిత్రను వర్ణించే కృతిలోని 72వ శ్లోకంలో "అబాధితార్థె రనపాయవాచామ్" అని అంటూ శ్రీభాష్యరచనను గూర్చి ప్రస్తావించి, తరువాత 73వ శ్లోకంలో "తతः కదాచిత్ స హి రంగనాయికా శ్రీరంగనాథావపి ఫాల్గునోత్తరే, ముదాఽభిషిక్తా స తదా ప్రపద్య గద్యత్రయం చాప్యవదద్యతీశ్వరः" (తరువాత, ఒక పంగునిమాసం ఉత్తరా నక్షత్రంలో, శ్రీరంగనాయకి శ్రీరంగనాథుడు కలసి వేంచేసి ఉండే సన్నివేశం సేవించి, అభిషేకా నంతరం వారిని శరణు పొంది, గద్యత్రయాన్ని అనుగ్రహించారు) అని గద్యత్రయ రచనను గూర్చి పల్కినందున, ఆ తరువాత 74వ శ్లోకంలో "గద్యైः శ్రీశం ప్రపన్నస్య తదేకవృత్తేः కైంకర్య మాప్రాపణకార్య మాహ నిత్యాభిధ గ్రంథముఖాత్ యతీశः"

(గద్యలద్వారా శ్రియఃపతిని శరణు పొందినవాడు తనకు మోక్షం ప్రాప్తించే పర్యంతం చేయదగిన నిత్యకైంకర్యాన్నిగూర్చి నిత్యమనే గ్రంథంలో తెలిపారు) అని ప్రస్తావించినందున ఈవిషయం దృఢవడుతున్నది. ఈ విషయంలో ఆఱాయిరప్పడి గురుపరంపరా ప్రభావాది గ్రంథాలలో కొంత వ్యత్యాసం కన్పిస్తున్నా, బహుగ్రంథసూక్తి స్వారస్యాన్నిబట్టి, సమకాలీనులైన వడుగనంబి సూక్తికిగల ప్రామాణ్యాతిశయాన్ని బట్టి శ్రీభాష్యనిర్మాణానికి పిమ్మట, నిత్యగ్రంథనిర్మాణానికి ముందు గద్యత్రయావతరణం జరిగిందని అనడం యుక్తం. నిత్యగ్రంథంలో **"తమేవ శరణ మనుగచ్ఛేత్"- "అఖిల...." ఇత్యాదినాఽథ శరణాగతిప్రకారశ్చ పూర్వోక్తః"** అని అంటూ శరణాగతిగద్య ప్రస్తావన చోటు చేసికోవడంవల్లకూడా నిత్యగ్రంథానికి ముందే గద్యత్రయరచన చేయబడినదని తెలుస్తున్నది.

గద్యత్రయాన్ని నిత్యం అనుసంధించే స్తోత్రాలలో ఒకటిగా మన పూర్వాచార్యులు నిర్ణయించి అనుష్ఠించారు. శ్రీదేశికులు పాంచరాత్రరక్ష అనే గ్రంథంలో **"ద్వయవ్యాఖ్యానరూపే గద్యత్రయే నిర్వేదభూయస్తయా కైంకర్యత్వరాతిశయాచ్చ ప్రాభాతికేఽనుగమనే మితగద్యానుసంధానముచితమ్. బృహద్గద్యం తు సమారాధనకాలే.... భాష్యకారైరేవ వినియుక్తమ్. శ్రీవైకుంఠగద్యం తు... యోగార్థకల్పితే కాలే విశేషతోఽనుసంధేయమితి భాష్యకారాశయః ప్రతీయతే"** (ద్వయమంత్రానికి వ్యాఖ్యానరూపమైన గద్యత్రయంలో, నిర్వేదాన్ని మిక్కిలిగా కల్గినందున, కైంకర్యత్వరను మిక్కిలిగా ప్రదర్శిస్తున్నందున ప్రభాత సమయంలోని అనుగమనంలో శ్రీరంగగద్యను అనుసంధించడం తగినది. శరణాగతి గద్య ఆరాధన కాలంలో భాష్యకారులచేతనే అనుసంధింపబడినది. వైకుంఠగద్యను యోగాన్ని చేసేసమయంలో అనుసంధించడం భాష్యకారుల ఆశయంగా తెలుస్తున్నది) ఇత్యాదిగా పల్కినందున ఈ విషయం సుస్పష్టం.

గద్యత్రయంలో, విశేషించి, శరణాగతిగద్యలో కొన్ని స్వల్పమైన పాఠభేదాలు గోచరిస్తున్నాయి. లక్ష్మీదేవిని పురుషకారంకోసం ప్రార్థించే **"భగవన్నారాయణాభిమతానురూప"** ఇత్యాది మొదటి చూర్ణికను వ్యాఖ్యానిస్తూ శ్రీదేశికులు తమ గద్యత్రయభాష్యంలో - **"అత్ర - అస్మత్పూర్వమిన్ ! ఇతివత్ అస్మన్మాతరమిత్యపి శ్రీవిష్ణుచిత్తాదయః పఠంతి"** అని అనడం దీనికొక ఉదాహరణం. విశేషమేమంటే- భగవద్రామానుజుల సమకాలీకులలో ఒకరైన ఎఱ్ఱాప్పాన్ ఆదరించిన పాఠానికి,

తరువాత కన్పించే పాఠానికి మధ్య పాఠభేదం గోచరించడమే. ఇటువంటి చిన్న చిన్న పాఠభేదాలు "శంఖచక్రగదాశార్ఙ్గాసి" -"శంఖచక్రగదాశార్ఙ్గ", "అనంత కల్యాణగుణగణశేషశేషాశన"- "అనంత శేషశేషాశన" ఇత్యాది సందర్భాలలో కన్పిస్తున్నాయి. కాలక్రమేణ ఇటువంటి చిన్న చిన్న పాఠభేదాలు లేఖక ప్రమాదులవల్ల ఏర్పడడం సహజం కదా!

గద్యత్రయరచనలో భగవద్రామానుజులపై పూర్వుల ప్రభావం స్పష్టంగా గోచరిస్తుంది. శ్రీరంగగద్యప్రారంభంలోని "స్వాధీనత్రివిధచేతనాచేతన స్వరూపస్థితి ప్రవృత్తిభేదమ్" అనే ప్రయోగం తిరువాయ్‌మొళి దివ్యప్రబంధంలోని "ఉయర్వఱ" (1-1) దశకంలోని 4వ, 5వ, 6వ, పాశురాల ప్రమేయాన్ని అనుసంధిస్తున్నది. శరణాగతిగద్యలో భగవానుని దివ్యభూషణవర్గాన్ని వర్ణించే సంబోధనలో- "కిరీట మకుటచూడావతంస" అని మూడు విధాలైన శీర్షాభరణాల ప్రస్తావన "పారళన్ద పేరరశే! ఎమ్ విశుమ్బరశే! ఎమ్మై నీత్తు వఞ్జిత్తోరరశే!" అనే తిరువిరుత్త పాశురసూక్తిని బట్టి చేయబడింది. అదే విధంగా గుణాలలో వాత్సల్యగుణాన్నిగూర్చి మాత్రం అసకృత్ ప్రస్తావన చేయడం "నికరిల్ పుకళాయ్" అనే నమ్మాళ్వార్ల శ్రీసూక్తినిబట్టి. ఇక, శ్రీవైకుంఠగద్యలో "అచింత్యదివ్యాద్భుత...", "ప్రబుద్ధ ముగ్ధాంబుజ చారులోచనమ్", "ప్రియావతంసోత్పలకర్ణభూషణ..." ఇత్యాది ప్రయోగాలు భగవద్యాముల స్తోత్రరత్నంలోని శ్లోకాలలో చేసిన ప్రయోగాలను యథాతథంగా అనువదిస్తూ చేయబడ్డాయి- అనే విషయం సుస్పష్టం. ఇటువంటి శబ్దార్థసాదృశ్యాలు ఆళ్వార్ల శ్రీసూక్తులకు, గద్యత్రయ ప్రయోగాలకు మధ్య ఎన్నో ఉన్నా, విస్తరభీతిచేత ఏతావన్మాత్రంతో విరమింపబడింది. దీనివల్ల తేలిన విషయమేమంటే- గద్యత్రయం ఆళ్వార్ల దివ్యప్రబంధసూక్తుల, భగవద్యామునా చార్యాది పూర్వాచార్యసూక్తుల అనుభవపరీవాహరూపమే- అని.

ఇక, గద్యత్రయప్రభావం తరువాతి ఆచార్యులపై ఎంతగానో పడింది. శ్రీపిళ్ళైలోకాచార్యులవారి అర్చిరాది గ్రంథం శ్రీవైకుంఠగద్యను ఆధారంగా చేసికొని రచింపబడింది. పలువురు పూర్వాచార్యులు తమ వ్యాఖ్యాగ్రంథాలలో గద్యత్రయాన్ని పరమప్రమాణంగా గ్రహించారు. ఎంతోమంది ఆచార్యులు గద్యత్రయాన్ని వ్యాఖ్యానించారు. శ్రీ పిళ్ళైలోకాచార్యులవారు శ్రీవచనభూషణాది రహస్యగ్రంథాలలో పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యాన సూక్తులను సూత్రాలుగా మలిచారు.

శరణాగతిగద్యలో ప్రధానంగా ద్వయమంత్రార్థం అనుసంధింపబడినప్పటికీ, అక్కడక్కడ అష్టాక్షరి, చరమశ్లోకార్థాల అనుసంధానంకూడా ఉన్నదని పూర్వాచార్యుల అభిప్రాయం. శరణాగతిగద్యలోని "అనంతతద్విరోధి పాపాక్రాంతోఽపి" అనే ప్రయోగాన్ని శ్రీసుదర్శనభట్టర్ "పరిశబ్దార్థ మభిప్రయన్నాహ- (అనంతేతి)". అని వ్యాఖ్యానించడం దీనికొక ఉదాహరణం. "మన్నియామ్యతా మద్దాస్యైకస్వభావ" అనే ప్రయోగంలోని "మద్దాస్యైక" అనే చోట గల "ఏక" శబ్దంచేత సూచింపబడిన అవధారణార్థం "మద్దాస్యైక -ఎన్గిఱ అవధారణమ్ ప్రథమపదత్తిల్ చతుర్థిక్కుమేలే అవధారణమ్వొలే యిరుక్కిఱదు" అని అంటూ అష్టాక్షరిఆరంభంలోని ప్రణవంలో గల అకారంపై వచ్చి లోపించిన చతుర్థీవిభక్తియొక్క అర్థాన్ని ఇది పరామర్శిస్తున్నదని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించడం ఇంకొక ఉదాహరణం.

శరణాగతిగద్యకు "పృథుగద్య" అని, శ్రీరంగగద్యకు "మితగద్య" అనే వ్యవహారంకూడా ఉన్నది. ఈ నామాల ప్రస్తావన పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానంలో, శ్రీదేశికభాష్యంలో కన్పిస్తుంది. ఈ మూడు ద్వయమంత్రార్థ ప్రతిపాదకాలు. ఒక సందర్భవిశేషంలో రామానుజులు దివ్యదంపతుల సమక్షంలో విన్నపించినది శరణాగతిగద్య. ఇది సామాన్య భగవద్విషయం. ఈ గద్యలోని సంబోధనలు ఈ విషయాన్ని సూచిస్తాయి. శ్రీరామానుజులు సౌలభ్యానికి పరమావధి అయిన శ్రీరంగనాథుని విషయంలో తమ ప్రార్థనారూపంగా శ్రీరంగగద్యాన్ని పలికారు. ఇక, చివరలో శ్రీరామానుజులు శ్రీవైకుంఠగద్యలో పరోపదేశరూపంగా శ్రీవైకుంఠనాథుని విషయంగా అనుగ్రహిస్తూ ప్రపన్ననకు కర్తవ్యోపదేశాన్ని చేశారు. శ్రీరామానుజులు, శ్రీరంగగద్యలో ఆత్మోపదేశాన్ని, శ్రీవైకుంఠగద్యలో పరోపదేశాన్ని చేయడం - నమ్మాళ్వార్లు తిరువాయ్‌మొళిలోని మొదటి దశకంలో **"తాళుదెళు ఎన్ మనమే!"** అని ఆత్మోపదేశాన్ని, వెంటనే, రెండవ దశకంలో **"వణ్‌పుకళ్ నారణన్ తిణ్‌కళల్ శేరే!"** అని పరోపదేశాన్ని చేయడంవంటిదే.

శ్రీ దేశికులు శరణాగతిగద్య భాష్యావతారికలో శరణాగతిగద్యం ద్వయ మంత్రాన్ని వివరించిన వైనాన్ని సువిశదంగా వివరించారు. శ్రీసుదర్శనభట్టర్, పెరియవాచ్చాన్‌పిళ్ళైకూడా తమ వ్యాఖ్యానాలలో ద్వయమంత్రార్థం అనుసంధింపబడిన క్రమాన్ని విశదం చేశారు.

"గద్యం కవీనాం నికషం వదంతి" అనే ఆభాణకం గద్యరచన కవితాశక్తికి నికషోపలం (ఒరపిడిరాయి) వంటిది అని తెల్పుతున్నది. గద్యత్రయంలోని

గద్యత్రయాన్ని అనుగ్రహించిన
భగవద్రామానుజులు (శ్రీరంగం)

పరమపదవాసులు శ్రీమాన్ రంగినేని రఘుపతిరావుగారు,
వారి ధర్మపత్ని శ్రీమతి సౌందర్యాదేవిగారు

శ్రీమాన్ రంగినేని రామారావు గారు, శ్రీమతి అనంతమ్మగార్ల ముద్దుబిడ్డ శ్రీమాన్ రఘుపతిరావుగారు. వీరు 4-2-1918వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా, వెల్దండ మండలము, జూపల్లి గ్రామంలో జన్మించారు. వీరి పూర్వీకులు అనాదిగా శ్రీ వైష్ణవసంప్రదాయనిష్ఠను కలవారు. శ్రీరఘుపతిరావుగారు చిన్నప్పటినుండి తమ తాతగారివద్ద సాంప్రదాయిక సంస్కారాన్ని పొందారు. బాల్యం నుండి చదువు పట్ల చాలా శ్రద్ధకలిగి ఉండేవారు. వీరు కలకత్తా, బొంబాయి నగరాలలో ఉన్నతవిద్యను అభ్యసించారు. స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకొన్న దేశభక్తులు వీరు. కాంగ్రెస్ పార్టీ సభ్యునిగా సమాజసేవను చేసిన రఘుపతిరావు గారు మార్కెటింగ్ ఛేర్మన్‌గా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. కొన్ని చలనచిత్రాలలో కూడా నటించి తమ కళాతృష్ణను చాటుకున్నారు. ఇంగ్లీషు, ఉర్దూ భాషలలో అనర్గళంగా ఉపన్యసించగలిగిన సమర్థులు. వీరు శ్రీమాన్ ఆసూరి మరింగంటి నరసింహాచార్యుల వారి సన్నిధిలో పంచసంస్కారాలను పొంది, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి సాన్నిధ్యంలో ఉపదేశాలను పొంది, ఆచార్య నిష్ఠతో జీవనాన్ని సాగించిన ధన్యులు. వీరి ధర్మపత్ని శ్రీమతి సౌందర్యాదేవిగారు. ఈ పుణ్యదంపతులకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు. వీరుకూడా తల్లిదండ్రులవలె చక్కని సంప్రదాయ నిష్ఠను కలవారు. రూప సౌందర్యంతోపాటు, హృదయసౌందర్యం కల్గిన రఘుపతి రావుగారు పలు అమూల్యగ్రంథాలను సేకరించి జీయర్ స్వామివారి గ్రంథాలయానికి సమర్పించారు. నిరంతరం భగవత్‌చింతనతో కాలం గడిపి 13-9-2012 నాడు ఆచార్య శ్రీచరణ సన్నిధిని అలంకరించారు. వీరి పవిత్రస్మృతిగా వీరి కుమార్తె, అల్లుడు శ్రీమతి & శ్రీ వనజాభాస్కరరావుగారు ఈ గ్రంథప్రచురణలో ఆర్థిక కైంకర్యాన్ని సమర్పించారు.

పరమపదవాసి శ్రీమాన్ బహిర్నేమి మోహన్‌రావు గారు
వీరు ఉ.వే. శ్రీమాన్ భారద్వాజ శ్రీనివాసాచార్య స్వామివారి శిష్యులు.
శ్రీ మోహనరావుగారి జ్ఞాపకార్థం వీరి శ్రీమతి స్వయంప్రభగారు,
కుమారుడు చి॥ కార్తిక్, కుమార్తె చి॥ శిల్ప ఈ గ్రంథ ప్రచురణకు
ఆర్థిక సహాయాన్ని భక్తిపూర్వకంగా సమర్పించి ధన్యులయ్యారు.

శ్రీమాన్ రామినేని రామమోహన రావుగారు,
వీరి ధర్మపత్ని శ్రీమతి రామినేని లీలావతి గారు
వీరు, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారి
శిష్యులు. ఈ గ్రంథప్రచురణలో ఆర్థిక కైంకర్యాన్ని చేసికొన్న భాగ్యవంతులు.

కవితాశైలి ఉత్తమోత్తమ గద్యరచనకు ఉత్కృష్టోదాహరణం. ఛందోబద్ధమైన వృత్తాల క్రమంలోని రచనను తలపించే "వృత్తగంధి" అనే గద్యప్రక్రియాభేదాన్ని వైకుంఠగద్యలోని పరమపదంలో వేంచేసి ఉండే భగవానుని వర్ణించే "అచింత్య దివ్యాద్భుత" ఇత్యాది ప్రయోగాలలో గమనించవచ్చు. దీర్ఘదీర్ఘ సమాసబాహుళ్యాన్ని కల్గిన ఉత్కలికాప్రాయమనబడే గద్యప్రకారభేదాన్ని శరణాగతిగద్యలోని "స్వాభిమతానురూప", "స్వోచితవివిధవిచిత్రానంతాశ్చర్య" ఇత్యాది పలు సంబోధనలలో దర్శించవచ్చు. ఇక, చిన్న చిన్న పదాలతో కూడిన చూర్ణమనే గద్యప్రక్రియను శ్రీరంగగద్యలోని "అపారకరుణాంబుధే! అనాలోచితవిశేషాశేషలోకశరణ్య!" ఇత్యాది సంబోధనలలో సేవించవచ్చు. ఈవిధంగా గద్యత్రయం పలు విధాలైన మధురగద్యప్రక్రియాభేదాలకు ఉత్తమోదాహరణం.

ఇంతటి శబ్దార్థవైలక్షణ్యాన్ని కల్గిన గద్యత్రయానికి పలువురు పూర్వాచార్యులు "అవశాः ప్రతిపేదిరే" అనే రీతిలో ఆదరించి, తమ వ్యాఖ్యానాలతో భూషించినట్లుగా తెలుస్తున్నది. కాని, ఆ వ్యాఖ్యలన్నీ ఇపుడు లభించకపోవడం మన అదృష్టలోపమేనని చెప్పాలి. శ్రీరామానుజులకు అంతరంగశిష్యులలో ప్రథములనదగిన కూరేశులు గద్యత్రయానికి వ్యాఖ్యానాన్ని సంతరించినట్లు పెరియతిరుముడి యడైవు అనే సాంప్రదాయిక చరిత్ర గ్రంథం పేర్కొన్నది. దీనిని గూర్చిన ప్రస్తావన యమకరత్నాకర గ్రంథానికి గల ఉపోద్ఘాతంలో కూడా చేయబడిందని శ్రీమాన్ చేట్టలూర్ శ్రీవత్సాంకాచార్యస్వామివారు గద్యత్రయగ్రంథానికి తాము రచించిన ఉపోద్ఘాతంలో తెలిపారు. ఇందువల్ల శ్రీరామానుజులు ఈ విభూతిలో వేంచేసి ఉండగానే గద్యత్రయానికి ఒక వ్యాఖ్యానం అవతరించిందని తెలుస్తున్నది. శఠమర్షణ గోత్రోద్భవులు, శ్రీరామానుజుల సమకాలీనులు, వారిచే కూరేశులతో సమానులని అంటూ "ఎజ్గళ్ ఆళ్వానో!" అని ప్రశంసింపబడినవారు, శ్రీవిష్ణుపురాణ వ్యాఖ్యాతలు, "ఎజ్గళాళ్వాన్" అనే పేరుతో సంప్రదాయంలో సుప్రసిద్ధులైన శ్రీవిష్ణుచిత్తార్యులు కూడా గద్యత్రయానికి ఒక వ్యాఖ్యను రచించినట్లు తెలుస్తున్నది. శ్రీదేశికులు రహస్యత్రయసారం చరమశ్లోకాధికారంలో "అధికారం పురస్కృత్య" అనే ప్రకరణంలో త్యాగం అంగమా? కాదా? అనే విచారంలో, "అజ్ఞాత పూర్వవృత్తాంతైः యత్తత్తారోపితం పరైः, తత్తు శ్రీవిష్ణుచిత్తాద్యైः నిర్మూలమితి దర్శితమ్" అని పల్కడం - "స్వస్వవర్ణాశ్రమాధీనం కర్మ న త్యాజ్య మే వ తత్, యావద్దేహం ప్రపన్నైశ్చ త్యాగహేతో రదర్శనాత్" అని గద్యత్రయ వ్యాఖ్యలో

శ్రీవిష్ణుచిత్తార్యులు పల్కిన శ్లోకాన్ని పురస్కరించుకొనియే- అని సారాస్వాదినీ అనబడే రహస్యత్రయ సారవ్యాఖ్యలో తెలుపబడింది. ఇంతేకాక, దేశికులు చతుఃశ్లోకీ వ్యాఖ్యలో రెండవ శ్లోకాన్ని వ్యాఖ్యానిస్తూ - "ఉక్తం చ శ్రీవిష్ణుచిత్తైః గద్య వ్యాఖ్యానారంభే - 'మాతృత్వైకరూపాం శ్రియం ప్రపద్యతే మాతా హి హితా దపి పుత్రస్య ప్రియమేవ పశ్యతి, పితా ఉభయం పశ్యతి, అతో దండధరత్వహీన తైవాలంబన మస్యాం దశాయా మాసీత్- ఇతి"- అని అనడంకూడా ఇంకొక ఆధారం. కాని, ఇపుడు ఈ వ్యాఖ్యకూడా లభించడం లేదు. ఎఱ్ఱాప్రాన్ ప్రశిష్యులైన శ్రుతప్రకాశికాచార్యులవారు శరణాగతిగద్యకు మాత్రం సంస్కృతంలో క్లుప్తమైన, సారవంతమైన వ్యాఖ్యానాన్ని అనుగ్రహించారు. ఇపుడు లభించే గద్యత్రయ వ్యాఖ్యలలో ఇది ప్రాచీనం.

శ్రీమణవాళమహాములు తత్త్వత్రయవ్యాఖ్యానంలో, ఈశ్వర ప్రకరణంలోని రెండవ చూర్ణికను వ్యాఖ్యానిస్తూ "హేయప్రత్యనీకత్వ మావదు- ఆశ్రితరుడైయ హేయనిరాసకత్వత్తుక్కు అడియాన హేయప్రతిభటత్వ మెన్నవు మామ్- ఎన్ను మొరు యోజనైయు ముణ్డితే- గద్యవ్యాఖ్యానజ్ఞళిలే నంజీయర్, ఆచ్చాన్‌పిళ్ళై ముదలాన ఆచార్యర్‌కళ్ అరుళిచ్చెయ్‌దదు" అని పల్కడంవల్ల నంజీయర్‌కూడా గద్యత్రయాన్ని వ్యాఖ్యానించినట్లు, శ్రీవరవరమునుల కాలంవరకు అది లభ్యమైనట్లు తెలుస్తున్నది. కాని, అది ఇపుడు అలభ్యం. తరువాత కాలంలో పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన గద్యత్రయవ్యాఖ్యానం ఇపుడు లభిస్తున్నది. ఇది, రహస్యవివేకం, శ్రీవైష్ణవసమయాచారనిష్కర్ష మొదలైన పలు పూర్వాచార్య గ్రంథాలలో ప్రస్తావింపబడింది.

తత్త్వత్రయవ్యాఖ్యానంలోనే శ్రీవరవరమునులు ఈశ్వరప్రకరణంలోని ఆఱవ చూర్ణికలో - "అనుకూలజ్ఞానమే స్వరూపమాయిరుక్క, జ్ఞానానందజ్ఞళెన్ఱు పిరిత్తు చ్చొల్లుకిఱదు- ఇరణ్డు ముణ్డాకైక్కాక- ఎన్ఱితే ఇవర్‌తామ్ ఇట్టరుళిన గద్యవ్యాఖ్యా నత్తిలే అరుళిచ్చెయ్‌దదు" అని అనడం వల్ల శ్రీపిళ్ళైలోకాచార్యులవారు సైతం గద్యత్రయానికి ఒక వ్యాఖ్యానం అనుగ్రహించినట్లు తెలుస్తున్నా, అది ప్రకృతంలో దుర్లభం.

అనంతరకాలంలో శ్రీదేశికుల విస్తృతమైన, శాస్త్రీయమైన గద్యత్రయభాష్యం అవతరించింది. అది మన అదృష్టం విశేషంచేత లుప్తం కాకుండా లభ్యమవుతున్నది.

శ్రీవత్సగోత్రులు, "పంచకాలపద్ధతి" గ్రంథనిర్మాతలైన మంత్రసాలఘట్ట శ్రీమద్వేదాంతాచార్యులవారుకూడా గద్యత్రయానికి వ్యాఖ్యానాన్ని రచించినట్లు తెలుస్తున్నదని శ్రీవత్సాంకాచార్యులవారు తెలిపారు. ఇవి మాత్రమేకాక, ఇంకా ఎంతమంది పూర్వాచార్యులు గద్యత్రయానికి వ్యాఖ్యలను వెలయించారో, ఎన్ని కాలగర్భంలో లీనమయ్యాయో- తెలియదు.

శ్రీవేదాంతదేశికులు శరణాగతిగద్యను విస్తృతంగా వ్యాఖ్యానించినా, మిగిలిన రెండు గద్యలను చాలా క్లుప్తంగా వ్యాఖ్యానించారు. కాని, వీటి వివరణాన్ని అక్కడక్కడ పాంచరాత్రరక్ష మొదలైన అన్యగ్రంథాలలో ప్రకరణానుసారంగా వివరించడం గమనించవచ్చు. నిత్యానుష్ఠాన స్థాపనాధికారంలో "శ్రీవైకుంఠగద్యేతు"- అని ప్రస్తావించి కొంత విశదీకరింపబడింది. అదేవిధంగా, తత్త్వసందేశమనే గ్రంథంలో "స్వాధీనత్రివిధచేతనాచేతన" అనే శ్రీరంగగద్యలోని చూర్ణిక వివరింప బడింది.

ఇక, పరమకారుణికులైన పెరియవాచ్చాన్ పిళ్ళై అనుగ్రహించిన గద్యత్రయ వ్యాఖ్యానంలో మూడు గద్యలు పూర్ణంగా, మనోహరంగా వ్యాఖ్యానింపబడ్డాయి. గద్యత్రయానికి ఇపుడు సమగ్రంగా లభించే పూర్వాచార్య వ్యాఖ్యానం ఇది ఒక్కటే. "నా మూలం లిఖ్యతే కించిత్ నానపేక్షిత ముచ్యతే"- అనే మల్లినాథసూరిసూక్తికి పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం ప్రథమోదాహరణం. దురవగాహాలైన శాస్త్రీయ విచారణలను చేయకుండా, ఆవశ్యకమైన సందర్భాలలో వక్తవ్యాలైన విషయాలను కొంచెంకూడా వదలిపెట్టకుండా సాంప్రదాయిక, శాస్త్రీయాలైన విషయాలను మధురంగా, సుబోధకంగా అనుగ్రహించే వీరి శైలి అనితరసాధారణం. భగవద్రామానుజుల గద్యత్రయానికి పెరివాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించి ఉండకపోతే- అందులోని గంభీరాలైన అర్థాలు ఎవరికీ అంది ఉండేవి కావు- అనేది నిస్సందేహం. శ్రీవరవరమునులు ఉపదేశరత్తినమాలై ప్రబంధంలో "పెరియవాచ్చాన్‌పిళ్ళై పిన్బళ్ళవైక్కుమ్ తెరియ వియాక్కియైగళ్ శెయ్‌వాల్ అరియ అరుళిచ్చెయల్ పారులై ఆరియర్ కట్కిప్పోదు అరుళిచ్చెయల్ ఆయ్‌త్తతిన్ఱు" అని అంటూ దివ్యప్రబంధవ్యాఖ్యల విషయంగా పల్కిన సూక్ష్మార్థం గద్యత్రయవిషయంలో కూడా పూర్ణంగా అన్వయిస్తుంది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై స్తోత్రరత్న వ్యాఖ్యానాన్ని రచించిన తరువాత గద్యత్రయవ్యాఖ్యరచనను చేశారు. శ్రీవైకుంఠగద్యలో భగవానుని దివ్యాయుధ వర్ణనను తెలిపే విశేషణాలను వ్యాఖ్యానించే సందర్భంలో "ప్రబుద్ధ"-తొండజ్జి విరాజిత మఱుతియాక ఉళ్ళపదజ్ఞుక్కు ప్పొరుళ్ స్తోత్రభాష్యత్తిలే కణ్డుకొళ్వదు" అని అనడంవల్ల ఈ విషయం వ్యక్తమవుతున్నది.

ఇపుడు లభించే పెరియవాచ్చాన్‌పిళ్ళై గద్యత్రయవ్యాఖ్యానంలో పలు పాఠభేదాలు గోచరిస్తున్నాయి. విశేషించి, శరణాగతిగద్యలో 12వ చూర్ణిక వ్యాఖ్యానంనుండి చివరి వరకుగల భాగంలో ద్రావిడలిపిలో ముద్రింపబడిన ప్రతులకు, తెలుగు లిపిలో ముద్రింపబడిన ప్రతులకు చాలా పాఠభేదాలు కన్పిస్తున్నాయి. శ్రీకాంచీ అణ్ణంగరాచార్య స్వామి వారు తమ శరణాగతిగద్య వివరణలో - "ఆచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానంలో "అఖిలశబ్దత్తిల్ తాముమ్ అంతర్భూతరా కైయాలై తమ్మైయుమ్ కూట్టిక్కొళ్ళు కిఱార్" అని ఉన్నది. కాని, కోయిల్ పత్తరావిస్వామి తిరుమాళిగలోని తాళపత్ర గ్రంథాలను పరిశీలించినపుడు- "అఖిలపదత్తిల్ తాముమ్ అంతర్భూతరాయిరుక్కచ్చెయ్‌దేయుమ్, అఖిలజగత్తుమ్ ఒరు తట్టుమ్ తామ్ ఒరు తట్టుమాక తమ్ పక్కల్ వాత్సల్యాతిశయమ్ కణ్డారా కైయాలే విశేషిత్తు అరుళిచ్చెయ్‌కిఱార్ - అస్మన్మాతరమ్ ఎన్ఱు" (అఖిలపదంలో తాముకూడా ఒకరు అయినా, అఖిలజగత్తు ఒక ఎత్తు, తాము ఇంకొక ఎత్తు - అనే రీతిలో తమపట్ల లక్ష్మీదేవి చూపిన గొప్ప వాత్సల్యాతిశయాన్ని చూచినవారు కనుక, విశేషించి "అస్మన్మాతరమ్" అని అంటున్నారు)- అనే సంస్కరింపబడిన పాఠం కన్పించింది - అని పేర్కొనడం ఒక ఉదాహరణ. ఇటువంటి పాఠభేదాలు శరణాగతిగద్య వ్యాఖ్యలో తెలుగు తమిళ లిపులలో ప్రచురించిన కోశాలలో చాలా కన్పిస్తున్నాయి. ప్రస్తుత గ్రంథంలో ముద్రింపబడిన పెరియవాచ్చాన్‌పిళ్ళై గద్యత్రయవ్యాఖ్యానం శ్రీవైష్ణవ గ్రంథముద్రాపకసభ ద్వారా నళనామసంవత్సరంలో (1916 సం॥లో)కాంచీపురంలో శ్రీనివాస ముద్రాక్షరశాలలో తెలుగులిపిలో ముద్రింపబడిన ప్రతిని అనుసరించి ముద్రింపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానంలోని ఒకటి రెండు మధురమైన అంశాలు మాత్రం ప్రస్తుతింపబడుతున్నాయి. భగవద్రామానుజులు శరణాగతిగద్యలో అయిదవ చూర్ణికలో సూక్తిద్వారా ముందుగా శరణాగతి చేసిన తరువాత, 6వ,

7వ, 8వ చూర్ణికలలో పూర్వుల ప్రక్రియలో పౌరాణిక సూక్తులను అనుసంధించి మళ్ళీ శరణాగతిని చేశారు. తరువాత తొమ్మిదవ చూర్ణికలో **"తస్మాత్ ప్రణమ్య"** ఇత్యాది గీతాసూక్తిని అనుసంధించారు. ఈ సూక్తిని శ్రీరామానుజులు ప్రస్తావించి అనుసంధించడంలోని తాత్పర్యాన్ని శ్రీసుదర్శనసూరి **"ప్రపత్తిం వివృణోతి-తస్మాదితి"** అని వివరించగా, శ్రీదేశికులు ఈ శ్లోకం ద్వయమంత్రం పూర్వవాక్యం లోని **"ప్రపద్యే"** అనే పదాన్ని వివరిస్తున్నదని అన్నారు. పెరియవాచ్చాన్‌పిళ్ళైమాత్రం ఈ సందర్భంలో చేసిన విలక్షణమైన వ్యాఖ్యానం అత్యంతం మధురం. సహృదయైకవేద్యం. దానినిగూర్చి సంగ్రహంగా విన్నపింపబడుతున్నది.

శరణాగతిగద్యలో ఇంతకుముందు చూర్ణికలలో శ్రీరామానుజులు శరణు వేడినందులకు అనుతపించి ఈ గీతాసూక్తిద్వారా క్షమను అర్థిస్తున్నారు. ఎవరి అభిప్రాయాను సారం ఈ విధంగా మన్నించమని అడుగుతున్నారు? అని అంటే, తమ అభిప్రాయానుసారమే. ఎందుకు? అంటే, అనాదికాలంగా ఎన్నో అపరాధాలను చేసి అపమార్గంలో చరించిన ఒక స్త్రీ, తన తప్పును గుర్తించి, భర్త నిందకు భయపడే వాడనే కారణంగా, అతని ముందుకు వచ్చి రక్షించమని అనడంకూడా అపరాధమే కాగలదు. నిజానికి భర్త ముందుకు వచ్చి నిలిచే యోగ్యతనే కోల్పోయినపుడు రక్షించమని అనడంకూడా అపరాధమే కదా! ఆవిధంగానే, **"ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మా"** అని, **"స్త్రీప్రాయ మితరత్ సర్వమ్"** అనే రీతిలో పురుషోత్తముడైన పరమాత్మకు పత్నీస్థానీయుడైన జీవుడు, అపమార్గంలో చరించి, కొంతకాలానికి తాను అనాదిగా చేసిన పలు దోషాలను గ్రహించి, భగవానుని ముందుకు వచ్చి శరణు వేడడం కూడా అపరాధకోటిలోనికే చేరుతుంది. అందువల్ల తాము చేసిన శరణాగతికి క్షమను శ్రీరామానుజులు ఈ సూక్తిద్వారా అర్థిస్తున్నారు.

అయితే, మఱి శరణు వేడడం ఎందుకు? దానికి వగచి క్షమను అర్థించడం ఎందుకు? అంటే, భగవానుడు తప్ప వేఱొకడు తనకు రక్షకుడు కానందువల్ల ఆ స్వామి పాదాలపై పడి రక్షించమని శరణు వేడాలి. శరణు వేడినందుకు క్షమను అర్థించాలి. ఇవి రెండు కర్తవ్యాలే - అనేది ఈ సందర్భంలో పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానసారం.

ఈ రీతిలో పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించడంలో ఒక విశేషం ఉన్నది. భగవద్రామానుజులు అనుసంధించిన **"తస్మాత్ ప్రణమ్య"** అనే గీతాశ్లోకాన్ని

పరిశీలిస్తే, అందులో, ప్రపత్తి చేసిన జీవుని భగవానుడు క్షమించడానికి హేతువులైన మూడు సంబంధాలు ప్రస్తావింపబడ్డాయి. అవి ఏవి? అంటే, "పితేవ పుత్రస్య" అనే పితృపుత్రసంబంధం, "సఖేవ సఖ్యుః" అనే సఖిసఖా సంబంధం, "ప్రియుః ప్రియాయాః" అనే ప్రియప్రియా సంబంధం. ఈ మూడిటిలో- జీవుని అనన్యార్హశేషత్వ, పారతంత్ర్యాలకు అంతరంగమైనది ప్రియ-ప్రియా సంబంధమే. ఇదే పతిపత్నీ సంబంధం. ప్రణవంలోని ఉకారంచేత తెలుపబడే సంబంధమే ఇది. ఈ సంబంధవిశేషాన్ని దృష్టిలోపెట్టుకొని పెరియవాచ్చాన్‌పిళ్ళై ఈ చూర్ణికకు అవతారికను అనుగ్రహించారనే విషయం గమనార్హం. "కణ్ణనుక్కే ఆమదు కామమ్" అనే రీతిలో ఆళ్వార్లు భగవానుని విషయంలో నాయకీభావాన్ని పొంది పల్కిన అమలినప్రణయ రసాత్మకాలైన మధురోక్తుల స్వారస్యాన్ని, మర్మాన్ని గ్రహించిన భగవద్రామానుజులు గద్యత్రయంలో ఎన్నో సందర్భాలలో ఆళ్వార్ల శ్రీసూక్తుల భావాలను అనువదించారనే విషయాన్ని గ్రహించిన పెరియవాచ్చాన్‌పిళ్ళై, ప్రకృతంలో శ్రీరామానుజులు ఈ గీతాశ్లోకాన్ని ప్రస్తావించడంలోని ఆంతర్యాన్ని గమనించి, వారి హృదయానికి అనుగుణంగా "ప్రియుః ప్రియాయార్హసి" అనే గీతాప్రయోగాన్ని "ప్రియైయినుడైయ కుఱ్ఱత్తై ప్రియనానవన్ పొఱుక్కు మాపోలవుమ్" (ప్రేయసి దోషాన్ని ప్రియుడు సహించినట్లుగా) అని వ్యాఖ్యానించడం, ఇక్కడ సంధిని ఆర్షంగా పల్కడం పరమరమణీయం. అయితే, శ్రీరామానుజులు గీతాభాష్యాన్ని అనుగ్రహిస్తూ, "ప్రియుః ప్రియాయ మే" అని ఈ ప్రయోగానికి విడదీసి, సంధిని ఆర్షంగా గ్రహించకుండా వ్యాఖ్యానించారు కదా!- అని కొందరు సందేహపడవచ్చు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమంటే, వ్యాఖ్యాత, వక్తృహృదయగత భావాన్ని కదా వివరించాలి. అర్జునుడు ఈ మాటను పలికేటపుడు, భగవానునిపట్ల మనస్సులో నాయకీభావం కల్గినవాడు కాదు కనుక, శ్రీరామానుజులు అతని అభిప్రాయానుసారంగా వ్యాఖ్యానించారు. కాని, శ్రీరామానుజులు, ఆళ్వార్ల క్రమాన్ని ఆదరించి, అనుసరించే హృదయం కలవారు కనుక, వారు ఈ సూక్తిని ప్రకృతంలో అనుసంధించేటపుడు ఈవిధమైన నాయకీనాయకభావం వారి హృదయగమై ఉంటుంది- అని అనడంలో ఏవిధమైన సందేహం లేదు కనుక, శ్రీరామానుజుల ఆశయాన్ని గమనించిన పెరియ వాచ్చాన్‌పిళ్ళై ఈవిధంగా వ్యాఖ్యానాన్ని అనుగ్రహించడం సముచితం, స్పృహణీయంకూడా.

ఈవిధంగా పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానించిన క్రమాన్ని పలువురు తదనంతర ఆచార్యులు ఆదరించి, అనుసరించారు. శ్రీపిళ్ళైలోకాచార్యులవారు శ్రీవచన భూషణంలోని సిద్ధోపాయనిష్ఠాప్రభావంలో "పర్వాపరాధఙ్గళుక్కుమ్ ప్రాయశ్చిత్తమాన ప్రపత్తితానుమ్ అపరాధకోటియిలేయాయ్, క్షామణమ్ పణ్ణవేణ్డుమ్బడి నిల్లానిన్నదిటే" (146) అని, "నెడునాళ్ అన్యపరైయాయ్ ప్పోన్ద భార్యై లజ్జాభయఙ్గళ్ ఇన్నిక్కే భర్తృసకాశత్తిలే నిన్ఱు, "ఎన్నై అఙ్గీకరిక్కవేణుమ్" ఎన్ఱు అపేక్షిక్కుమాపోలే యిరుప్పదొన్ఱిటే ఇవన్ పణ్ణుమ్ ప్రపత్తి" (147) అని సూత్రీకరించడం, ఈ సూత్రాలను "పొయ్యిలాద" మణవాళమహాముని "త్వత్పాదారవిందయుగళం శరణమహం ప్రపద్యే- ఎన్ఱు పణ్ణియరుళిన భాష్య కారరుక్కు, స్వపూర్వవృత్తత్తై అనుసంధిత్తవాటే అతుతానుమ్ అపరాధకోటి యిలేయాయ్, "త్వమేవ మాతా చ" ఎన్ఱు తొడఙ్గి ఇత్తలైయిల్ అపరాధత్తై ప్పొఱుక్కైక్కుఱుప్పాన బంధవిశేషఙ్గళై ఎల్లామ్ విణ్ణప్పమ్ శెయ్దుకొణ్డు, "తస్మాత్ ప్రణమ్య" ఇత్యాదియాలే ఇప్పడి తిరుమున్బే కూశామల్ వన్దు నిన్ఱు ప్రపత్తి పణ్ణిన ఇవ్వపరాధత్తై ప్పొఱుక్కవేణుమ్ - ఎన్ఱు క్షామణమ్ పణ్ణవేణ్డుమ్బడి నిల్లానిన్నతిటే -ఎన్నై" (నీ పాదారవింద యుగళాన్ని శరణు పొందుతున్నాను- అని ప్రపత్తిని చేసిన శ్రీభాష్యకారులకు తమ పూర్వవర్తనను స్మరించగానే తాము చేసిన ప్రపత్తికూడా అపరాధంగా తోచింది. అపుడు "త్వమేవ మాతా చ" అని ఆరంభించి, జీవుడు (తాము) చేసిన అపరాధాలను సహించడానికి తగిన సంబంధవిశేషాలను అన్నిటిని విన్నపిస్తూ, "తస్మాత్ ప్రణమ్య" ఇత్యాది సూక్తిద్వారా, "ఈ విధంగా సమక్షంలో ఏమాత్రం జంకకుండా వచ్చి నిలచి ప్రపత్తి చేయడమనే ఈ అపరాధాన్ని సహించాలి"- అని క్షమను అర్థించవలసినట్లుగా ఉంటుంది కదా- అని భావం. అందువల్ల, ఈ రీతిలోకూడా, ఇది- అంటే- ప్రపత్తి చేయడం అపరాధకోటిలోనికి చేరుతుంది- అని భావం. అనాదికాలంగా అపరాధాలను చేసి, తరువాత, ఒకనాడు ఆభిముఖ్యాన్ని ప్రదర్శించినవాడైనా, "రిపూణామపి వత్సలः" (శత్రువులపట్ల కూడా వాత్సల్యాన్ని కలవాడు), "యది వా రావణः స్వయమ్" (సాక్షాత్తురావణుడు వచ్చినా క్షమిస్తాను) అనే రీతిలో ఉండే భగవానుని మనస్సును చూస్తే, అతడు గ్రహించడంలో ఏ కొఱతలేదు. ఆవిధంగా ఉన్నా, తను పూర్వవృత్తాంతాన్ని గమనిస్తే, ఇతడు (శరణాగతుడు) తాను చేసిన ప్రపత్తిని అపరాధంగానే తలచి క్షమను అర్థించవలసినట్లుగా కదా ఉంటుంది) అని, "ఇవన్ పణ్ణుమ్ ప్రపత్తి స్వపూర్వ

వృత్తాంతత్తై అనుసంధిత్తాల్ అవరాధకోటియిలేయాయిరుక్కుమెన్నుమత్తై దృష్టాంతముళేన దర్శిప్పిక్కిఱార్మేల్ (నెడునాళ్) ఎన్ఱ తొడక్కి. అతావతు- నెడుమ్ కాలమ్ భర్తావోడు అట్టన్ఱు, పరపురుషగామినియాయ్, తన్నిగ్రహపాత్రమాయ్ ప్పోన్దాళొరు భార్యై, "ఇప్పడిపట్ట నామ్ శెయ్దు తిరిన్దతెల్లామ్ కణ్డిరుక్కిఱవన్, ఇప్పోదు నమ్మై వన్దు ఇప్పడి అపేక్షిప్పదే!" ఎన్ఱ దండిక్కిల్ శెయ్వదెన్? ఎన్నుమ్ భయముమిన్ఱిక్కే, అవన్ మున్నే శెన్ఱ నిన్ఱ "ఎన్నై యఙ్గీకరిక్కవేణుమ్" ఎన్ఱ అపేక్షిక్కుమళవిల్ ఎత్తనై అపరాధముణ్డు- అప్పడియే యిరుప్పదొన్ఱితే, భగవదనన్యార్హనాయ్వైత్తు, అనాదికాలమ్ అవనుడన్ పన్ఱిన్ఱిక్కే అన్యపరనాయ్ ప్పోన్ద ఇవన్, స్వపూర్వ వృత్తాంతానుసంధానత్తాల్ వరుమ్ లజ్జైయుమ్, "స్వతంత్ర నాన అవన్ దండిక్కిల్ శెయ్వదెన్?" ఎన్నుమ్ భయముమిన్ఱిక్కే, తత్సన్నిధియిలే శెన్ఱ నిన్ఱ తన్నై యఙ్గీకరిక్కవేణుమ్ ఎన్ఱ పణ్ణుకిఱ శరణవరణమ్- ఎన్ఱె" (ప్రపన్నుడు చేసే ప్రపత్తి, తన పూర్వవర్తనను స్మరిస్తే, అపరాధంగా తోస్తుంది - అనే విషయాన్ని దృష్టాంతం ద్వారా తెలుపుతున్నారు ఇకపై- ("నెడునాళ్) - అని ఆరంభించి, అంటే - చిరకాలం భర్తతో సంబంధం లేకుండా, ఇతర పురుషులతో సంచరించిన స్త్రీ, భర్తనిగ్రహానికి ఏమాత్రం జంకకుండా పోయి నిలుపడం ఏమి సబబు?" అనే లజ్జను, "ఇంతకాలంగా నేను చేసిన పనులను, వర్తనను అంతటినీ గమనించినవాడు" ఇపుడు నా దగ్గరకు ఈ విధంగా వచ్చి అపేక్షిస్తున్నదే!" అని నిగ్రహించి దండిస్తే ఏమి చేయాలి?" అనే భయం లేకుండా, అతని ముందుకు వచ్చి నిలచి, "నన్ను స్వీకరించాలి" అని అపేక్షిస్తే, ఎంత అపరాధమో, అటువంటిదే కదా, భగవానునిపట్ల అనన్యార్హశేషత్వాన్ని కల్గి, అనాది కాలంగా అతనితో సంబంధం లేకుండా అన్యపరుడై సంచరించిన జీవుడు, తన పూర్వవృత్తాంతాన్ని అనుసంధించినందువల్ల కలిగే సిగ్గును, స్వతంత్రుడైన భగవానుడు దండిస్తే ఏం చేయాలి? అనే భయాన్ని లేకుండా, అతని సమక్షానికి పోయి నిలచి, తనను అంగీకరించాలని చేసే ప్రపత్తికూడా - అని భావం) అని వ్యాఖ్యానించడం స్మరణీయం. ఈ సూత్రవ్యాఖ్యానాలు రెండు పెరియవాచ్చాన్‌పిళ్ళై గద్యత్రయ వ్యాఖ్యాన సూక్తులను శబ్దతః, అర్థతః అనువదిస్తున్నవి - అనే విషయం సుస్పష్టం.

ఈ సందర్భంలో శ్రీవరవరమునులవ్యాఖ్యాన శ్రీసూక్తిద్వారా వ్యక్తమయే ఒక అర్థవిశేషాన్ని కూడా గమనించాలి. శ్రీవరవరముని వ్యాఖ్యలోని- "భాష్య కారర్క్కు స్వపూర్వవృత్తాంతత్తై అనుసంధిత్తవాటే, అతుతానుమ్ అపరాధ

కోటియిలేయాయ్, "త్వమేవ మాతా చ" ఎన్ను తొడజ్గి 'ఇత్తలైయిల్ అపరాధత్తై ప్పాఱుక్కైక్కు ఉఱుప్పాన అర్థవిశేషజ్గళెల్లామ్ విణ్ణప్పమ్ శెయ్తుకొండు" అనే శ్రీసూక్తినిబట్టి ఈ క్షామణం "త్వమేవ మాతా చ" అనే 7వ చూర్ణికనుండే చేయబడినదని తెలుస్తున్నది.

అణ్ణావప్పంగార్ (వాధూల వీరరాఘవాచార్యస్వామివారి) అరుంబదంలో- **"దేవాపి (దేవాः+అపి) మార్గే ముహ్యంతి", "దేవాపి (దేవాः+అపి) యం న పశ్యంతి"** అనే ఆర్షప్రయోగాలలో వలె ప్రకృతంలో కూడా **"ప్రియాయాः+అర్షసి-ప్రియాయార్షసి"** అనే రూపం సిద్ధించడం ఆర్షంగా ఉపపన్నమేనని అంటూ పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యాన క్రమం సమర్థింపబడింది.

ప్రకృతంలో ఇంకొక సూక్ష్మమైన, అత్యంతం మధురమైన, సాంప్రదాయికమైన అర్థవిశేషం కూడా గమనించాలి. వేదపురుషుడు **"నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన, యమేవైష వృణుతే తేన లభ్యः"** అని అంటూ జీవుడు భగవానుని వరించడమనే స్వగతస్వీకారం ఉపాయం కాదని, భగవానుడు జీవుని వరించడమనే పరగతస్వీకారమే ఉపాయమని తెలిపాడనేది తెన్నాచార్య సంప్రదాయసిద్ధమైన అంశం. **"చితः పరమచిల్లాభే ప్రపత్తిరపి నోపధిः, విపర్యయే తు నైవాస్య ప్రతిషేధాయ పాతకమ్"** (జీవుడు పరమాత్మను పొందడంలో ప్రపత్తి కూడా ఉపాయం కాబోదు. ఆ పరమాత్మ జీవుని అనుగ్రహించదలచినపుడు మాత్రం జీవుని పాపం కూడా అడ్డు కాబోదు) అనే ప్రమాణం దీనిని దృఢీకరిస్తున్నది. భరతుడు శ్రీరామునివద్ద చేసిన శరణాగతి ఫలించకపోవడం, **"ఏழ్ ఏదలన్ కీழ్ మకన్"** అనే రీతిలో జన్మవృత్తాలలో చాలా తక్కువవాడైన గుహుని శ్రీరాముడు అనుగ్రహించడం - అనే రెండు దీనికి ఉదాహరణాలని పూర్వాచార్యాభిప్రాయం. అందువల్ల జీవుడు చేసిన ప్రపత్తి శరణ్యుడైన భగవానుని హృదయానుగుణం కాకపోతే అది ఉపాయం కాకపోవడమే కాదు, అది అపరాధంగానే పర్యవసిస్తుంది. ఇంతేకాదు, జీవుని పూర్వవృత్తాన్ని గమనిస్తే కూడా, అతడు చేసిన ప్రపత్తి ఉపాయం కాబోదు, అపరాధంగానే లెక్కింపబడే అవకాశం ఉన్నది. దీనిని సూచించడంకోసమే శ్రీరామానుజులు తాము ప్రపత్తి చేసిన వెంటనే, అపరాధ క్షామణాన్ని ప్రార్థించారు. అందువల్ల శ్రీరామానుజులు ఈవిధంగా క్షమను అర్థించడం ప్రపత్తియొక్క అనుపాయత్వసూచకం, పరగతస్వీకారమే ఉపాయమనే విషయానికి సూచకమని

గ్రహించాలి. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొనియే పెరియవాచ్చాన్‌పిళ్ళై శ్రీభాష్యకారులు చేసిన క్షామణాన్ని వివరించారు. దానిని శ్రీవచనభూషణ వ్యాఖ్యలో శ్రీవరవరమునులు ప్రమాణంగా ఉదాహరించారు. శ్రీవరవరమునుల కంటే ఇంకొకరు యతిపరుల మనోగతాన్ని గుర్తించ గల్గినవారెవరుంటారు?

భగవద్భాష్యకారులు చేసిన ఈ క్షామణాన్నిగూర్చిన విచారణ శ్రీవచన భూషణమీమాంసాభాష్యంలో ఈ క్రింది రీతిలో చాలా విస్తృతంగా చేయబడింది. స్వగతస్వీకారాన్ని అపరాధంగా పల్కడం తగదు. ఎందుకంటే, స్వగతస్వీకారం (ప్రపత్తి) ఎక్కడా నిషేధింపబడలేదు కనుక, ప్రపత్తి చేసిన తరువాత ప్రాయశ్చిత్తాన్ని అనుష్ఠించాలని ఎక్కడా చెప్పబడలేదు; సరికదా; **"తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్త మాహుః"** అని అంటూ ప్రపత్తి సర్వాపరాధాలకు ప్రాయశ్చిత్తంగా విధింపబడింది కనుక. శ్రీరామానుజులు ప్రపత్తి చేసిన తరువాత క్షమను అర్థించినంతమాత్రంలో, ఆ క్షామణ ప్రార్థనవల్ల, ప్రపత్తి- అపచారంలోకి అన్వయిస్తుందనే అర్థం ఏర్పడడంలేదు అందువల్ల, వారు ఆవిధంగా క్షమను అర్థించడం వేఱొక అభిప్రాయంతో చేసి ఉండవచ్చు. కాబట్టి- స్వగత స్వీకారమనబడే ప్రపత్తి అపరాధం కాబోదు - అనేది పూర్వపక్షవాదం. ఇక, దీనికి సిద్ధాంతపక్షంలో సమాధానం ఏమంటే- స్వగతస్వీకారం అపచారమే. ఎందుకంటే ప్రపత్తిని అనుష్ఠించినవెంటనే భాష్యకారులు క్షమను అర్థించారు కనుక. ఆ క్షమాప్రార్థనను ప్రాయశ్చిత్తరూపంగా అన్వయించుకోవడంలో ఏ అర్థబాధ లేదు కాబట్టి అది అన్యాభిప్రాయం కాదు. అంతేకాక, **"ప్రియః ప్రియాయార్హసి"** అని లౌకికమైన వ్యభిచారిప్రార్థనా దృష్టాంతాన్ని పల్కడంకూడా ప్రపత్తి అపరాధకోటి లోనికి అన్వయిస్తుందని తెల్పుతుంది. ప్రపత్తి నిషేధింప బడలేదు కదా! -అని అనడం కూడా తగదు. ఎందుకంటే, **"సర్వధర్మాన్ పరిత్యజ్య"** అనే సూక్తిలోని ధర్మశబ్దంయొక్క అర్థంలో స్వగతస్వీకారం కూడా అంతర్భవిస్తుంది కనుక, అదికూడా నిషేధింపబడినదే అయినది. అంతేకాదు, **"సర్వధర్మాన్"** అనే చరమశ్లోకానికి అవ్యవహితంగా ముందున్న శ్లోకంలో **"మన్మనా భవ"** అని అంటూ స్వగతస్వీకారం విధింపబడినందున, తదనంతరశ్లోకమైన చరమశ్లోకంలోని ధర్మశబ్దంచేత అసంకోచాత్ స్వగతస్వీకారరూపమైన ఉపాయంకూడా తెలుపబడి, **"పరిత్యజ్య"** అని అనడం ద్వారా నిషేధింపబడింది. "స్వగతస్వీకారం ఉపాయంగా విధింపబడినది కనుక అది నిషేధింపబడినదని చెప్పడం వీలు కాదు"- అనికూడా

అనలేము. పూర్వం విహితాలైన కర్మయోగాదుల వలె ప్రపత్తికూడా అనిష్టఫలాన్ని ఇస్తుందని చెప్పే అవకాశం ఉన్నది. కనుక నిషేధింపబడింది. వాస్తవానికి, విధివాక్యాలలో వినబడే ఫలంకంటే మించిన వేఱొక తాత్పర్యం శాస్త్రవాక్యాలకు ఉన్నది. అది ఏమంటే - జీవుని అత్యంతపారతంత్ర్యాన్ని స్థాపించడంలోనే శాస్త్రతాత్పర్యం. అందువల్ల స్వగతస్వీకారం, ఉపాయాంతరాల వంటిదే కనుక, దానివల్ల అపాయం కలుగదు- అని అనడం కూడా సాధ్యం కాదు- అని ఈవిధంగా చాలా విశదంగా శ్రీవచనభూషణ మీమాంసాభాష్యంలో ఈ అంశం విచారింప బడింది. చివరలో ఈ విషయాలను అన్నిటినీ క్రోడీకరించే కారికాశ్లోకాలుకూడా ఈరీతిలో తెలుపబడ్డాయి. **"గోప్తృత్వవరణం గోప్తృహృదయాననుసారి చేత్, అపరాధస్య కోటా స్యాత్, తద్ద్వారా ప్రార్థనావిధిः, యదా అతదనుసారి స్యాత్ ఆత్మనాశः ఫలం భవేత్, ప్రాపకాంతరతుల్యత్వం షడంగస్య హి విద్యతే"** అనేవి ఆ కారికలు. అణ్ణప్పంగార్ అరుంబదంలో కూడా ఈ విషయాన్ని గూర్చి చాలా వివరంగా పూర్వపక్షసిద్ధాంత వాదరూపంగా విచారింపబడింది. విస్తరభయం వల్ల అది ప్రస్తావింపబడలేదు.

అయితే ప్రపత్తిని చేయడం ఎందుకు? వెంటనే క్షమను అర్థించడం ఎందుకు? అంటే ప్రపత్తిని అనుష్ఠించడం ఉపాయకోటిలోనికి అంతర్భవించక పోయినా, అధికారివిశేషణంగా అన్వయిస్తుంది కనుక ప్రపత్తిని అనుష్ఠించాలి. తన పూర్వవృత్తాంతాన్ని స్మరించినా క్షమను అర్థించవలసి ఉంటుంది. ఇది దివ్యసూరిసూక్తి సిద్ధం. పూర్వాచార్యానుష్ఠాన సమ్మతంకూడా. నమ్మాళ్వార్లు తిరువాయ్‌మొళి ప్రబంధం రెండవ శతకంలోని మూడవ దశకంలో **"ఎనదావి తన్దాళిణైన్ ఇని మీళ్వదెన్బదుణ్డే"** అని శరణాగతిని చేసి, వెంటనే **"ఎనదావి యావియుమ్ నీ, పాళిలేళుముణ్డ ఎన్దాయ్! ఎనదావియార్? యానార్? తన్నై నీ కొణ్డాక్కినైయే"** అని అంటూ తాము చేసిన ప్రపత్తికి అనుతాపాన్ని ప్రదర్శించారు. ఆళవందార్‌కూడా **"అహ మద్యైవ మయా సమర్పితः"** అని పల్కి **"అథవా కిం ను సమర్పయామి తే"** అని అన్నారు. మఱుశ్లోకంలో **"మమ నాథ! యదస్తి యోऽస్మహం సకలం తద్ది తవైవ,... అథవా కిం ను సమర్పయామి తే"** అని పశ్చాత్తాపాన్ని తెలిపారు - అనే విషయాన్ని శ్రీదేశికులు రహస్యత్రసారంలోని సాంగప్రపదనాధికారంలో పలికారు. అందువల్ల, సంసారభీతితో ఆత్మసమర్పణాన్ని చేయడం, తన స్వరూపాన్ని గమనించి దానికి అనుతాపాన్ని పొందడం రసికకృత్యం, స్వరూపానురూపంకూడా.

ప్రపన్నుడు చేసిన ప్రపత్తి, అతని స్వరూపాన్ని గమనిస్తే, అపరాధకోటిలోనికి చేరుతుంది- అనే విషయాన్ని తెలిపే వేదోపబృంహణ వాక్యాలను కూడా **"యస్యాస్మి"**, **"స్వత్మమాత్మని సంజాతం స్వామిత్వం బ్రహ్మణి స్థితమ్"** ఇత్యాది ప్రమాణాల ద్వారా ఆత్మలన్నీ భగవానుని సొత్తు అని, వాటిని సొత్తుగా కల్గిన స్వామి భగవానుడని తెలుస్తున్నది. అందువల్ల శరణవరణరూపమైన ప్రపత్తిని చేయడం తన సొత్తు కాని ఆత్మను తనదిగా భావించినపుడే సంభవం కనుక అది ఆత్మాపహారదోషంగా పర్యవసించే అవకాశం ఉన్నందున, ప్రపత్తి చేసిన వెంటనే అనుతపించి, క్షామణాన్ని అర్థించడం కూడా తగినదే. దీనిని శ్రీరామాయణంలోని సీతారామ కల్యాణ సందర్భంలోగల **"ఇయం సీతా"** ఇత్యాది శ్లోకం సూచిస్తున్నదని అభిజ్ఞుల సూక్తి. ఆచార్య స్థానీయుడైన జనకుడు ఆత్మస్థానీయురాలైన సీతాదేవిని సమర్పిస్తూ **"ప్రతీచ్ఛ చైనామ్"** అని శ్రీరామునితో అనడం శరణ వరణ రూపమైన ప్రపత్తియే. ఆ విధంగా తన కూతురుకాని సీతను తన కూతురుగా భావించి జనకుడు అర్పించడం, ఆర్తులైన ఆళ్వార్లు తన సొత్తుకాని ఆత్మను తనసొత్తుగా భావించి అర్పించడంవంటిదే - అని, వెనువెంటనే జనకుడు **"భద్రం తే"** అని అంటూ క్షామణాన్ని ప్రార్థించి, **"పాణిం గృహ్ణీష్వ పాణినా"** అని అంటూ అభయ ప్రదానాన్ని అర్థించడం - ప్రపత్తి చేసిన తర్వాత ఆళ్వార్లు అనుతాపాన్ని పొంది **"ఎనదావి యార్? యాన్ ఆర్?"** అని అంటూ క్షామణాన్ని అర్థించడంవంటిదే అని కాంచీమహావిద్వాన్ శ్రీమాన్ అణ్ణంగరాచార్య స్వామివారు **"ఆళ్వార్ పెణ్మైయిన్ తత్తువమ్"** అనే వ్యాసంలో తెలియజేశారు. ఇదేవిధంగా శ్రీకృష్ణ చరమ శ్లోకంలో కూడా, పూర్వార్ధం స్వగతస్వీకారపరంగా, ఉత్తరార్ధం పరగతస్వీకారపరంగా అన్వయించి అర్థాన్ని చెప్పడంలో గల స్వారస్యం గమనించదగినది.

ఈ సందర్భంలో, శ్రీవాధూల వీరరాఘవాచార్య స్వామివారు (అణ్ణవప్పం గార్) తమ శ్రీవచనభూషణ అరుంబదంలో ప్రస్తావించి, పరిహరించిన ఒక సందేహం ప్రస్తావింపబడుతున్నది.

భగవద్భాష్యకారులు శేషావతారసంభూతులు కదా! వీరికికూడా పూర్వవృత్తం ఒకటి ఉన్నదని, దానిని వారు పర్యాలోచించి "ప్రపత్తికూడా అపరాధకోటిలో అంతర్భవించింది" అని భావించారని అనడం ఉచితమా? అనేది ఆ సందేహం. దీనిని, తమకు తరువాతివారుకూడా ఈరీతిలో అనుష్ఠించడం కోసంగా తమ అవతార సత్యత్వంకోసం శ్రీభాష్యకారులు ప్రపత్త్యనుష్ఠానాన్ని ఈవిధంగా

భావించారు అంతే - అని చెప్పాలి - అని సమాధానించవచ్చు. ఈవిధంగా శ్రీభాష్యకారుల ప్రపత్తి భావనామాత్రమే అయితే, వారికి శ్రీరంగనాథుడు వరప్రదానాన్ని చేయడంకూడా భావనామాత్రమే కావలసి వస్తుంది. అపుడు "ఉక్త్వా ధనంజయవిభీషణలక్ష్యయా తే ప్రత్యాయ్య లక్ష్మణమునేः భవతా వితీర్ణమ్, శ్రుత్వా పరం తదనుబంధిమదావలిప్తే నిత్యం ప్రసీద భగవన్ ! మయి రంగనాథ !" అని శ్రీవేదాంతదేశికులు న్యాసతిలకంలో పల్కడం, "ఇన్ద అరజ్గత్తినితిరు నీ ఎన్తరజ్గరెన్ద యెతిరాశర్ క్కిన్ద వరమ్ శిన్దైశెయ్యిల్ నమ్మదన్తో!" అని "సా చ త్వయైవ కమలారమణేఽర్థితా యత్ క్షేమ స్స ఏవ హి యతీంద్ర! భవచ్ఛిత్రానామ్" అని మణవాళమహామునుల శ్రీసూక్తి విరుద్ధార్థకాలే కాగలవు. అవి ఆవిధంగా కాకుండా ఉండాలంటే, శ్రీభాష్యకారులు చేసిన ప్రపత్తి పారమార్థికం (వాస్తవం) అయిఉండాలి. మఱి అది ఏవిధంగా? అంటే- తమ సంతానం చేసిన అపరాధాలను, వారితో తమకు ఉండే సంబంధం కారణంగా తల్లిదండ్రులు తాము యజమానిని ప్రార్థించి క్షమింపజేసినట్లుగా, శ్రీభాష్యకారులుకూడా అస్మదాదులతో తమకు ఉండే సంబంధాన్ని అనుసంధించినందువల్ల, మన దోషాలను అన్నిటినీ, తమ తలపై ఆరోపించుకొని భగవానుని సన్నిధిలో ప్రార్థించి క్షమను అర్థించారు కనుక, వారు చేసిన ప్రపత్తి వాస్తవమేనని చెప్పాలి.

ఆవిధంగా అయితే, "మాయాం దాసభూతः శరణాగతోఽస్మి తవాఽస్మి దాస ఇతి వక్తారం మాం తారయ" అని అనవచ్చునా? "తవాస్మి దాసः ఇతి వక్తారం మాం ప్రతి మదీయాన్ మాయాం తారయ" (నాకు చెందినవారిని తరింపజేయాలి) అని కదా పలకాలి -అని అంటే, భాష్యకారులు పల్కిన "మామ్" అనే పదంలో అస్మదాదులుకూడా అంతర్భవిస్తారు కనుక, ఏవిరోధం లేదు. అది ఏవిధంగా? అంటే, ఒక గృహస్థుని ఒకడు, "నీకు ఒక దినానికి ఎంత ధాన్యం వ్యయమవు తుంది?" అని అడిగితే, తన పోషణలో ఉండే అందఱిని కలుపుకొని అతడు "నాకు ఒకనాటికి ఒక కుంచం ధాన్యం వ్యయమవుతుంది" అని పలికే వ్యవహారం ఉన్నది కదా! అదే రీతిలో ఇక్కడకూడ "మామ్" అనే పదంలోనే తమ అభిమానంలో ఒదిగి ఉండే మనలను అందఱిని చేర్చుకొని పలికారు, కనుక ఏవిధమైన అర్థవిరోధం లేదని గమనించాలి.

ఇటువంటి పలురస్యరహస్యార్థ రత్నాలు ఎన్నో గూఢంగా పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానంలో గోచరిస్తాయి.

శరణాగతిగద్యలో శ్రీరామానుజులు "పరభక్తియుక్తం మాం కురుష్వ" మొదలైన వాక్యాలద్వారా భక్తినే ప్రార్థించినందున గద్యత్రయంలో భక్తిమోక్షోపాయంగా ప్రతిపాదింపబడిందని కొందఱు అభిప్రాయపడతారని, అది సరి కాదని అంటూ మహావిద్వాన్ కిడాంబిగోపాలకృష్ణమాచార్యస్వామివారు "శ్రీగద్యత్రయస్య ప్రపత్త్యుపాయ పరత్వమ్" అనే సంస్కృతవ్యాసంలో ఆ వాదాన్ని సహేతుకంగా సోదాహరణంగా నిరసించారు. శ్రీభాష్యకారులు గద్యప్రబంధంలో ప్రార్థించిన భక్తి, శ్రీభాష్యంలో ఆ ఆచార్యవర్యులు మోక్షోపాయంగా నిర్ణయించిన సాధనభక్తి కాదు. ఎందుకు? అంటే శ్రీరామానుజులు గద్యప్రారంభంలో ప్రపత్తినే తమకు అభిమతమైన మోక్షానికి ఉపాయంగా అనుష్ఠించారు కదా ! వారిచే ప్రార్థింపబడిన భక్తిని ఉపాయంగా పల్కడం స్వానుష్ఠానవిరుద్ధం. గద్యలలో వారిచే అర్థింపబడిన భక్తి, భోజనానికి ఉపయోగించే ఆకలివలె, కైంకర్యరుచిరూపమైనది. తప్ప ఉపాయరూపమైన భక్తికాదు. ప్రపత్తి నిష్ఠలు కూడా అష్టాక్షరిలోని "నారాయణాయ" అనే పదంలోని వ్యక్తచతుర్థిద్వారా, ద్వయం ఉత్తరవాక్యంలోని చతుర్థిద్వారా ప్రార్థింపబడేది, కైంకర్యోపకరణ రూపమైనది, రుచిరూపమైనది అయిన భక్తిని అర్థిస్తారు. ఈ భక్తి ప్రపన్నుని స్వరూపంలో అంతర్భవిస్తుంది. భక్తి "స్వరూపత్తిలే పుకుమ్" అనికదా శ్రీవచనభూషణసూక్తి. అందువల్లనే, ప్రపన్నాగ్రేసరులు, శ్రీభాష్యకారులకు పరమాచార్యులైన యామునదేశికులు కూడా "భగవన్ ! భక్తిమపి ప్రయచ్ఛ మే" అని అర్థించారు. కనుక ఆ భక్తి కైంకర్యరుచిరూపమైనది అనే విషయం నిర్వివాదం.

ఇంతేకాక, గద్యత్రయంద్వారా ద్వయమంత్రాన్ని వివరించడానికి ప్రయత్నించిన శ్రీభాష్యకారులు "అఖిలహేయ ప్రత్యనీక" అని ఆరంభించి "దేవ! సోఢుమ్" అనే పర్యంతం పూర్వవాక్యాన్ని వివరించి, తరువాత ఉత్తర వాక్యవివరణాన్ని ఆరంభించి, "అగ్నిహోత్రం జుహోతి యవాగూన్ పచతి" అనే శ్రుతివాక్యాలలో వలె, పాఠక్రమంకంటే అర్థక్రమం బలీయమైనది కనుక, ద్వయం ఉత్తరవాక్యంలో "శ్రీమతే నారాయణాయ" అని కైంకర్య ప్రార్థనముందుగా తెలుపబడినా, ఆ కైంకర్యానికి సంభవించే విరోధుల నివృత్తిని ప్రతిపాదించేది, వాక్యంలో కైంకర్యప్రార్థనకు తరువాత ఉపాత్తమైనది అయిన నమఃశబ్దం యొక్క అర్థాన్ని ముందుగా "మనోవాక్కాయైः" అని ఆరంభించి, "మాం తారయ" అనే పర్యంతం గల వాక్యాలలో విశదీకరించారు. తరువాత, పరమపురుషార్థ రూపమైన

కైంకర్యానికి ఉపయోగించే పరభక్తి - పరజ్ఞాన పరమభక్తులను కూడా "పురుష స్స పరః" ఇత్యాది రెండు వాక్యాలద్వారా ప్రార్థించినవారై, వాటికి పూర్వభావి అయిన అనన్యప్రయోజనమైనది "తేషాం జ్ఞానీ నిత్యయుక్తః" ఇత్యాది గీతా వచనాలు మూడిటిలో తెలుపబడినది అయిన జ్ఞానం తమకు కలగాలని "తేషాం జ్ఞానీ నిత్యయుక్తః" ఇత్యాదిగా అర్థించారు. ఈవిధమైన, అనన్యప్రయోజనమైన జ్ఞానం కల్గినవారికి సిద్ధించేవి, "పురుష స్సపరః పార్థ! భక్త్యా లభ్య స్త్వనన్యయా", "భక్త్యా త్వనన్యయా లభ్యః", "మద్భక్తిం లభతే పరామ్" అనే మూడుచోట్ల తెలుపబడినవి అయిన పరభక్తి పరజ్ఞాన పరమభక్తులను ప్రార్థించారు. తరువాత, ఆ పరభక్త్యాదులు కల్గిన పిమ్మట ప్రీతికారితమైన, పరమపురుషార్థ రూపమైన కైంకర్యాన్ని "పరభక్తి పరజ్ఞాన" ఇత్యాదిగా "నిత్యకింకరో భవాని" అనే పర్యంతంగల వాక్యంలో అర్థించారు. ఇందువల్ల శ్రీభాష్యకారులు "పరభక్తి యుక్తం మాం కురుష్వ" అని భక్తిని ప్రార్థించినా, అది కైంకర్యరుచిరూపమైనది, స్వరూపంలో అంతర్భవించేది కనుక, అది ఉపాయభక్తి కాదు. కనుక శరణాగతిగద్యకు భక్త్యుపాయపరత్వం లేదు. రెండవది అయిన శ్రీరంగగద్యం శరణాగతిగద్యతో సమానార్థకమైనది కనుక అందులో కూడా భక్తి ఉపాయంగా తెలుపబడలేదు. ఇంతేకాక, అందులో "శ్రీమన్! నారాయణ! తవ చరణారవిందయుగళం శరణమహం ప్రపద్యే"- అని అంటూ ప్రపత్తియే అనుష్ఠింపబడింది. చివరలో కూడా "అపారకరుణాంబుధే!" అని ఆరంభించి "మమ నాథ! నమోఽస్తు తే" అనే పర్యంతం కైంకర్యప్రార్థనా పూర్వకంగా ప్రపత్తియే అనుష్ఠింపబడింది. మూడవది అయిన శ్రీవైకుంఠగద్యలో కూడా మిగిలిన రెండు గద్యలవంటిదే. అందులో కూడా "తత్పాదాంబుజ ద్వయప్రపత్తేః అన్యన్న మే కల్పకోటిసహస్రేణాపి సాధన మస్తీతి మన్వానః" అని అంటూ ప్రపత్తియే భగవత్ప్రాప్తికి సాధనమని అనుసంధింపబడింది. అందువల్ల గద్యత్రయం భక్త్యుపాయపరం కాదు - అనేది శ్రీమాన్ గోపాలకృష్ణమాచార్యస్వామివారి వ్యాస సారాంశం.

ఇక, శ్రీవైకుంఠస్తవం ఆరంభంలో గల "యామునార్యసుధాంభోధి మవగాహ్య యథామతి, ఆదాయ భక్తియోగాఖ్యం రత్నం సందర్శయామ్యహమ్" అనే శ్లోకాన్ని గూర్చి విచారిస్తూ, శ్రీమాన్ గోపాలకృష్ణమాచార్యస్వామివారి ఈవిధంగా అన్నారు- "ఈ శ్లోకంలోని భక్తియోగశబ్దం స్వయంప్రయోజనరూపమైన భగవదనుసంధాన పరమని శ్రీవేదాంతదేశికులచేత వ్యాఖ్యానింపబడినందున,

ఈపదం ఉపాయభక్తిని తెలుపదు. కనుక దీనివల్ల కూడా గద్యత్రయం ఉపాయభక్తిపరం కాదని తెలుస్తున్నది. అంతేకాక, ఈ శ్లోకం శ్రీభాష్యకారులచే రచింపబడినది కాదు- అనే ఒక సంప్రదాయం ఉన్నది, మిగిలిన రెండు గద్యల ఆరంభంలోని "వందే వేదాంతకర్పూర" ఇత్యాది శ్లోకం, "చిదచిత్ పరతత్త్వానామ్" అనే శ్లోకంకూడా శ్రీభాష్యకారులచే అనుగ్రహింపబడలేదు. అందువల్ల ఈ శ్లోకాలు రెండు కొంతమంది అనుసంధానంలో లేవు కనుక, మూడవ గద్య ఆరంభంలోని "యామునార్యే"తి శ్లోకంకూడా ఇటువంటిదే. మఱి, ఈ శ్లోకాలు ఆయా గద్యల ముందు ఎందుకు నిబంధింపబడ్డాయి? అంటే, వక్తృవైలక్షణ్యాన్ని ఆలోచించి, భాగవతులచే అందఱు ఆ శ్లోకాలను అనుసంధిస్తారనే భావంతో, అన్యకృతాలైన ఈ శ్లోకాలు ఆయా గద్యల ఆరంభంలో కూర్పబడ్డాయి- అనేది శిష్టసంప్రదాయం. అందువల్లనే సర్వజ్ఞులైన శ్రీకృష్ణసూరి మిగిలిన రెండు శ్లోకాలనువలె, "యామునార్యే"త్యాది శ్లోకాన్నికూడా వ్యాఖ్యానించలేదు".

శ్రీ మద్వేదాంత దేశికులు తమ గద్యభాష్యంలోని అవతారికలో, శరణాగతి గద్యలో శ్రీరామానుజులు ద్వయమంత్రార్థాన్ని అనుశీలనం చేసిన క్రమాన్ని వివరించారు. ఈ శరణాగతి గద్యలో, "సంపత్స్యతే" అనే పర్యంతం (4వ చూర్ణిక చివరి వరకు) ద్వయమంత్రంలోని "శ్రీమత్" అనే పదంయొక్క తాత్పర్యం నిరూపింపబడింది. "అఖిల" అని ఆరంభించి "అశరణ్యశరణ్యామ్" అనే పర్యంతం ద్వయంలోని "నారాయణ" అనే పదంయొక్క అర్థం వివరింపబడింది. దాని మధ్యలో రెండుమార్లు "శ్రీమన్ నారాయణ!" అని పల్కడం వల్ల ద్వయంలోని ఉపాయాన్ని, ఉపేయాన్ని తెలిపే పూర్వోత్తరవాక్యాలలోని సిద్ధమైన, ప్రధానమైన వస్తువు (లక్ష్మీసహితుడైన నారాయణుడు) ప్రకాశింపజేయబడింది. "అన్యశరణోఽహమ్" అనే ప్రయోగంలోని ఉత్తమపురుషద్వారా విశిష్టాధికారి (ప్రపన్నుడు) చెప్పబడ్డాడు. "త్వత్పాదారవిందయుగళమ్" ఇత్యాది ప్రయోగం అర్థంద్వారా, స్వరూపంద్వారా ద్వయమంత్రంలో (పూర్వవాక్యంలో) గల మూడు పదాలను (శ్రీమన్నారాయణ చరణౌ, శరణం, ప్రపద్యే- అనే మూడు పదాలను) జ్ఞాపకం చేస్తున్నది. ఈవిధంగా, ముఖ్యమైన సిద్ధోపాయంతోను, సిద్ధమైన ప్రాప్యం (ప్రయోజనం)తోను ద్వయాన్ని ఒకే మహావాక్యంగా చెప్పేటపుడు, శబ్దంద్వారా ప్రధానంగా స్ఫురించే సాధ్యోపాయాంశం వ్యక్తం చేయబడింది. సాధ్యమైన ప్రయోజనంకూడా "పారమార్థిక" ఇత్యాది (రెండవ చూర్ణిక) వాక్యంద్వారా

సంగ్రహంగా తెలుపబడింది - అనే విషయాన్ని తెలుపడం కోసంగా శరణాగతి గద్యలో మధ్యలో "ద్వయమ్" అనే పదాన్ని ప్రయోగించి, తద్వారా వ్యాఖ్యానింపబడే మంత్రంయొక్క సమాఖ్య (పేరు) నిర్దేశింపబడడం జరిగింది. "పితరమ్" అని మొదలిడి, జితంతా స్తోత్రంలోను, భగవద్గీత మొదలైనవానిలోను చెప్పబడిన, పూర్వం తెలుపబడిన అర్థాన్ని దృఢీకరించే ఉపబృంహణ గ్రంథాలను అనుసంధించడం ద్వారా, పూర్వం ప్రస్తావింపబడిన ఉపాయవిశేషాన్ని తాము పరిగ్రహించిన విషయం, శరణ్యుడైన భగవానుని స్వభావాలను అనుసంధిస్తూ, ప్రాప్యమైన ప్రయోజనాన్ని పొందడంలో ఎదురయ్యే విరోధులు నివర్తింపబడాలనే ప్రార్థనాంశం కూడా వివరింపబడే ద్వయార్థమని సంగ్రహంగా తెలుపబడింది, **"మనోవాక్కాయైः"** ఇత్యాది వాక్యాల ద్వారా, అర్థక్రమాన్ని అనుసరించి ముందుగా **"నమः"** అనే శబ్దం యొక్క అర్థం వివరింపబడింది, తరువాత, **"నారాయణాయ"** అనే పదంలోని చతుర్థీవిభక్తియొక్క అర్థమైన పరమపురుషార్థాన్నిగూర్చి ప్రార్థన ప్రకాశింపచేయబడింది. శ్రీరంగనాథుడు బదులిచ్చే వాక్యాలద్వారా అంతకు ముందు ప్రస్తావింపబడినది. ప్రపన్నాధికారి నిర్భయంగా ఉండడంకోసం అతని రక్షణభారాన్ని ఒప్పుకొన్న శరణ్యుడైన భగవానుని సహజస్వభావంచేత ఉద్భవించిన దయవల్ల చల్లనిది, ఉత్తరవాక్యంలో చెప్పబడిన పరమప్రయోజనానికి అంకురం (ఆరంభం) వంటిది అయిన (భగవానుని) అభిప్రాయం తెలుపబడింది. ఈ రీతిలో, ఈగద్య పూర్తిగా ద్వయమంత్రానికి వివరణమనే సంప్రదాయం చాలా సాధువైనది.

గద్యత్రయానికి పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన వ్యాఖ్యానంలో కుదృష్టితో దోషోద్భవనను చేసేవారి వాదాలను కీర్తిమూర్తి, **"శ్రీసుదర్శనమ్"** తమిళమాసపత్రిక సంపాదకులు, శ్రీవైష్ణవసింహ, ఉ.వే. శ్రీమాన్ ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ తాము ప్రచురించిన గద్యత్రయవ్యాఖ్యానం (ద్రావిడలిపి) గ్రంథం అవతారికలో ప్రస్తావిస్తూ ఖండించారు. వాటిలో కొన్ని ఇక్కడ, సందర్భోచితమనే భావనతో, ప్రస్తావింపబడుతున్నాయి.

"పెరియవాచ్చాన్ పిళ్ళై శరణాగతి గద్యవాఖ్యానారంభంలో... "శ్రీభాష్యంలో, కుదృష్టితో వాదించేవారిని నిరసించడంకోసం భక్తియే మోక్షసాధనమని తాము అనుగ్రహించడంవల్ల, తమ అనుయాయులు అదే తమ అభిమత సిద్ధాంతమని భావించే అవకాశం ఉన్నది కనుక, ఆవిధంగా భావించకుండా ఉండడం కోసం,

మోక్షసాధనంగా స్వరూపానురూపమైన ఉపాయం ప్రపత్తియే- అని తాము నిశ్చయించిన అర్థాన్ని గద్యత్రయంలో వ్యక్తం చేస్తున్నారు." అనే అర్థాన్ని ఇచ్చే సూక్తులను పల్కడంవల్ల, భాష్యకారులకు విప్రలంభకత్వం ఉన్నదని చెప్పినట్లయినదని, శ్రీభాష్యంలో ప్రపత్తినిగూర్చి చెప్పబడలేదనడం శ్రీభాష్యంలో పరిచయంలేని కారణంవల్లనే- అని, శ్రీభాష్యంలో భక్తిమాత్రం, శ్రీగద్యత్రయంలో ప్రపత్తిమాత్రం తెలుపబడినవి- అని అనడం అవిచారితరమణీయం - అని మనస్సుకు తోచిన రీతిలో కొందఱు దోషోద్భావనను చేశారు. కాని, ఇవి అన్నీ పస లేనివి, నిర్హేతుకమైనది.

శ్రీవైకుంఠగద్యవ్యాఖ్యానావతారికలోనే పెరియవాచ్చాన్‌పిళ్ళై- "శ్రీభాష్యత్తిల్... బాహ్యకుదృష్టికళై నిరసిక్కైక్కాక... కర్మజ్ఞానసహకృతైయాన భక్తియే ఉపాయమ్ ఎన్ఱు శొల్లుకిఱ ఇదువే పొరుళెన్ఱు సాధిక్కవేణ్డుకైయాలే, ప్రపత్తియుమ్ ఉళ్ళే సూచితమాయ్ క్కిడక్కచ్చెయ్‌దేయుమ్, భక్తియిలే నోక్కాక ఉపపాదిత్తరుళినార్" అని పల్కిన సూక్తిని అనుసంధించినవారికి, పూర్వం ప్రస్తావించిన, అనువాదానికి కూడా తగని ఆరోపణలు అనావశ్యకాలని, తగనివి అని, అవి భాగవతాపచారంగా పర్యవసిస్తాయి- అని సువ్యక్తమవుతుంది. ఈ దూషణసంభ్రమానికి మూలకారణం శ్రీదేశికులు పల్కిన ఒక సూక్తిలో అపార్థాన్ని గ్రహించడమే. ఈ విషయాన్ని కొంచెం వివరిస్తాను.

"ఆర్తోపచ్ఛందనం గద్యం భాష్యం తు పరరంజనమ్, ఇత్యావిలధియోఽప్యేవం ప్రసీదంతు ప్రమాణతః" (ఆర్తులను రంజింపచేసేది గద్యం, భాష్యం ఇతరులను రంజింపచేస్తుంది- అని భ్రమించిన బుద్ధిని కలవారు కూడా ఈరీతిగా ప్రమాణాలనుబట్టి స్పష్టతను పొందుదురుగాక) అనేది దేశికులు గద్యత్రయ భాష్యంలో పల్కిన శ్లోకం. ఈ శ్లోకంలోని భాష్యశబ్దానికి శ్రీభాష్యపరంగా అర్థాన్ని గ్రహించి, ఈ శ్లోకం పెరియవాచ్చాన్‌పిళ్ళైను దూషించడంకోసం ఉద్దేశింపబడినదని భావించడమే పైన ప్రస్తావించిన అపవాదాలకు మూలం - అనేది స్పష్టం. వాస్తవానికి, ఈ శ్లోకంలోని భాష్యశబ్దం గీతాభాష్యాన్ని నిర్దేశిస్తున్నదని, ఈశ్లోకం పెరియవాచ్చాన్‌పిళ్ళైను ఉద్దేశించి అవతరించినదికాదనే విషయం మధ్యస్థులు సైతం అంగీకరించే రీతిలో నిరూపించబడుతున్నది.

"భాష్యం తు పరరంజనమ్, ఇత్యావిలధియః" (భాష్యం అయితే, ఇతరులను రంజింపచేయడం కోసంగా రచింపబడింది- అని కలత చెందిన బుద్ధిని కల్గినవారు)

అనేది ప్రకృతంలో దేశికసూక్తి. పెరియవాచ్చాన్‌పిళ్ళై అయితే, "శ్రీభాష్యం కుదృష్టివాదాలను చేసినవారిని, నిరసిస్తున్నది"- అని పలుమార్లు పలికారు. దీనినిబట్టి దేశికులు, పెరియవాచ్చాన్‌పిళ్ళై శ్రీసూక్తులను ఉద్దేశించి ఇక్కడ పలుకలేదని స్పష్టపడుతున్నది. ఇంతేకాక, "ఆర్తోపచ్ఛందనమ్" అనే ఈ శ్లోకానికి ముందు- "న చ ప్రపత్తి స్వాతంత్ర్యే భాష్యవిరోధః, తథా హి- ఉపాసనస్యేవ ప్రపదన స్యాపి సర్వాభిమత సాధనత్వావగతేః, తత్ర చరమశ్లోకవిధేయ ప్రకృతోపాయ విరోధిపాపనివర్తన రూపోదాహరణవిశేషే ప్రదర్శయామాస. ఇహ తు సాధ్యాంతర సాధనాంతరరహిత మంత్రవివరణప్రవృత్తత్వాత్ ప్రాప్తివిరోధి నిరసనార్థతయోదా హరతి" (ప్రపత్తి- స్వతంత్రమైన మోక్షోపాయం- అనే విషయంలో గీతాభాష్యవిరోధం లేదు. ఎందుకు? అంటే, ఉపాసనంవలె ప్రపత్తికూడా అన్ని ఫలాలను సాధనమని ప్రమాణాలవల్ల తెలియబడుతున్నందున. ఆ గీతాభాష్యంలో, చరమశ్లోకంలో విధింపబడే ప్రపత్తిని పూర్వం చెప్పబడిన భక్తియోగవిరోధులైన పాపాలకు నివర్తకంగా తెలిపారు. ఇక్కడ, గద్యత్రయంలో అయితే, భగవానుడు తప్ప వేఱొక ప్రాప్యం, ప్రాపకం ఏమీ లేని ద్వయమంత్రాన్ని వివరించడానికి ఆరంభించినందువల్ల, మోక్షప్రాప్తి విరోధినిరసించడంకోసంగా ఉదాహరిస్తున్నారు) అనే పంక్తులున్నాయి. ఈ సూక్తులలోని భాష్యశబ్దం గీతాభాష్యాన్నే నిర్దేశిస్తున్నందున, దీనికి పిమ్మట ఉండే "భాష్యం తు పరరంజనమ్" అనే శ్లోకంలోని భాష్యశబ్దంకూడా గీతాభాష్యాన్నే నిర్దేశిస్తున్నది- అని సులభంగా తెలియవచ్చు. శ్రీభాష్యాన్ని గూర్చిన ప్రస్తావన ఈ ప్రకరణంలో లేనే లేదు.

ఇక, "ఆర్తోపచ్ఛందనమ్" అనే శ్లోకం ఎందుకోసం అవతరించింది? అనే విషయాన్ని గమనించాలి. భగవద్రామానుజులు గీతాశ్లోకభాష్యంలో ప్రపత్తి భక్తి యోగానికి అంగమై ఉన్నదనే ఒక నిర్వాహాన్ని తెలిపారు. గద్యత్రయంలో అయితే, దానిన (ప్రపత్తిని) స్వతంత్రోపాయంగా నిర్వహించారు. దీనిని చూచిన కొందఱు "కాలవిలంబాన్ని (ఆలస్యాన్ని) సహించలేని ఆర్తులకు తృప్తిని కల్గించడంకోసం గద్యం ఏర్పడినది, గీతాభాష్యమే భాష్యకారసిద్ధాంతం." అని, ఇంకా మఱికొందఱు "గీతాభాష్యం, ఆలస్యాన్ని సహించగల్గిన భక్తియోగనిష్ఠులను రంజింపచేయడం కోసం ఏర్పడింది. గద్యమే భాష్యకారుల సిద్ధాంతం" అని అంటారు. దీనిని ఖండించడం కోసమే "ఆర్తోపచ్ఛందనమ్" ఇత్యాది శ్లోకాన్ని దేశికులు రచించారు. ఆర్తుల విప్రలంభంకోసం గద్యత్రయాన్ని రచించారు - అని కాని, ఇతరులను

రంజింపచేయడంకోసం భాష్యకారులు గీతాభాష్యంలో అంగప్రపత్తినిర్వాహాన్ని చేశారు - అని కాని చెప్పనక్కఅలేదు. ప్రపత్తి సర్వసులభపాయం -అనే దానిని ఒక్కొక్క ఉదాహరణ విశేషంతో తెలుపడంకోసం ఆయా నిర్వాహాలను చేశారు- అనియే గ్రహించాలి - అనేదే దేశికుల అభిప్రాయం. ఆర్తశబ్దం ద్వారా కాలవిలంబాన్ని సహించలేని ప్రపన్నులను, పరశబ్దం ద్వారా ఆ ఆర్తులకంటే అన్యులు, ఆలస్యాన్ని సహించగల్గినవారైన సాధనాంతర నిష్ఠులను తెల్పుతున్నదనే విషయం స్పష్టం. పెరియవాచ్చాన్ ప్రస్తావించిన అన్యమతస్థులను ఇక్కడ పరశబ్దంతో నిర్దేశించారని భావించే అవకాశమే లేదు. "రంజనమ్" అనే ప్రయోగం అన్యమతస్థుల విషయంలో ఎంతమాత్రం అన్వయించదు. ఈ విధంగా ఇంతవరకు పెరియవాచ్చాన్‌పిళ్ళైను నిరసించడం కోసంగా దేశికులు "ఆర్తోపచ్ఛందనమ్" అనే శ్లోకాన్ని రచించలేదు- అనే విషయం ప్రకరణం, యుక్తి మొదలైనవానిద్వారా నిరూపింపబడింది. ఇంతకుమించి, అహోబిలమఠానికి చెందిన రెండవ పట్టాన్ని అలంకరించిన శ్రీమన్నారాయణస్వామి తాము రచించిన పురుషకారమీమాంస అనే గ్రంథంలో అనుగ్రహించిన ఈక్రింది శ్లోకాలవల్ల ఈవిషయం స్పష్టపడు తున్నది. "ప్రాధాన్యాంగత్వపరయోः గద్యగీతాంత భాష్యయోः, ద్వయోరన్యతరత్ బాధ్యం విరోధో హి స్ఫుట స్తతः, ఆర్తోపచ్ఛందనం గద్యం కేచిదాహుర్విపశ్చితः గీతాంతభాష్య మన్యే తు వదంతి పరరంజనమ్, తాత్పర్యార్థవిరోధేన నాత్రైకేనాన్య బాధనమ్, ప్రమాణ దార్ఢ్యాదత్రైవం గద్యభాష్యోక్తసంగ్రహः, ఆర్తోపచ్ఛందనం గద్యం భాష్యం తు పరరంజనమ్, ఇత్యావిలయోఽప్యేవం ప్రసీదేయుः ప్రమాణతः" (ప్రపత్తి, ప్రధానోపాయమని, అంగమని తెలుపబడే గద్యం, గీతాచరమశ్లోక భాష్యం- అనే రెండిటిలో ఏదో ఒక దానిని విడచివేయాలి, ఎందుకు? అంటే, వాటి మధ్యపరస్పర విరోధం స్ఫుటంగా కన్పిస్తున్నది కదా! ఇందువల్ల, ఆర్తులను తృప్తి పఱచడంకోసం ఏర్పడిన గద్యత్రయాన్ని విడచిపెట్టాలి- అని కొందఱు పండితులు అన్నారు. మఱికొందఱు సాధనాంతర నిష్ఠులను రంజింపచేయడం కోసం ఏర్పడిన గీతాభాష్యాన్నే వదలి పెట్టాలి- అని అన్నారు. (నా అభిప్రాయానుసారం) రెండిటి లోను తాత్పర్యార్థంలో విరోధం ఏమీ లేనందువల్ల, ఒకదానిని గ్రహించి, ఇంకొక దానిని విడచిపెట్టనక్కరలేదు. ప్రపత్తి సర్వసులభసాధనమనే విషయంలో ప్రమాణాలు దృఢంగా ఉన్నందున - అని ఈ విధంగా గద్యభాష్యంలోనే "ఆర్తోపచ్ఛందనమ్" అనే శ్లోకంలో సంగ్రహింపబడింది) అనేవి పురుషకార

మీమాంసావచనాలు. వీటినిబట్టి శ్రీకృష్ణసూరుల గద్యవ్యాఖ్యానసూక్తులను ఖండించడంకోసం శ్రీదేశికులు, "ఆర్తోపచ్ఛందనమ్" అనే శ్లోకాన్ని రచించలేదు- అనేది కరబదరికాన్యాయరీతిలో సుస్పష్టం.

"తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయమ్" అనే శ్లోకానికి వ్యాఖ్యానావతారికలో "కీழ்ழே శరణమ్ పుక్కవదుక్కు క్షామణమ్ పణ్ణుకిఱార్" అని ఆరంభించి పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం చేయడం సాహసం- అనేది ఇంకొక అవిచారితమైన దోషారోపణ. ఈదోషం వాస్తవమైతే, "ఎనదావి తన్దుழிన్దేన్ ఇని మీళ్వదెన్బదుణ్డే" (నా ఆత్మను సమర్పించి వేశాను. ఇక పునరావృత్తి అనేది లేదుకదా) అని అంటూ ఆత్మసమర్పణాన్ని చేసిన ఆழ்వార్లు, వెనువెంటనే, ఆ పాశురంలోని తరువాతి పాదంలో, "ఎనదావి యార్? యాన్ ఆర్? తన్న నీ కొణ్డుక్కినైయే" (నా ఆత్మ ఎవరు? నేనెవరిని? దానిని ఇచ్చిన నీవే తీసికొన్నావు కదా) అని అంటూ తాము చేసిన ఆత్మసమర్పణానికి పశ్చాత్తాపాన్ని పొందడం, "అహ మద్యైవ మయా సమర్పితః" (ఈనాడు నన్ను నేను సమర్పించుకొన్నాను) అని పల్కిన ఆళవందార్, తరువాతి శ్లోకంలో "అథవా కిం ను సమర్పయామి తే" (లేక, ఏమి నీకు సమర్పించగలను?) అనే శ్లోకంలో అనుతాపాన్ని పొందారు'' అని రహస్య త్రయసారం - సాంగప్రపదనాధికారంలో దేశికులు పల్కడంకూడా సాహసమే కావలసివస్తుంది. "కదాహ మైకాంతికనిత్యకింకరః ప్రహర్షయిష్యామి సనాథజీవితః" అని అంటూ స్తోత్రరత్నంలో కైంకర్యప్రార్థనను చేసిన శ్రీయామునులు, తదనంతరశ్లోకంలో "ధిగశుచి మవినీతమ్" అని తాము చేసిన ఈ ప్రార్థనకు తమనే నిందించుకొన్నారు. శ్రీ దేశికులుకూడా శరణాగతి దీపిక అనే దీపప్రకాశస్తోత్రంలో- "ఇత్థం త్వదేకశరణై రనఘై రవాప్యే త్వత్కింకరత్వవిభవే స్పృహయాఽపరాద్ధ్యన్" అని అంటూ భగవత్కైంకర్యాన్ని ఆశపడడం మహాపరాధంగా అన్నారు. ఇవి అన్నీ రసికకృత్యాలు కదా! ఆ రీతిలోనే సంసారభయంతో ఆత్మను సమర్పించడం, స్వరూపాన్నిగూర్చి అనుసంధించగానే ఆత్మసమర్పణ చేసినందులకు అనుతాపాన్ని పొందడం రసిక కృత్యమే కాగలదు. ఈ విషయంలో దోషదృష్టిని కలవారు అరసికులే కాగలరు. "అరసికేషు కవిత్వనివేదనం శిరసి మా లిఖ మా లిఖ మా లిఖ" అనే సూక్తి ప్రకృతంలో మనస్సులో స్మరణకు వస్తుంది కదా!

చివరిగా, "ప్రియः ప్రియాయార్హసి దేవ ! సోఢుమ్" అనే చోట వ్యాఖ్యానంలో శ్రీభాష్యకారుల గీతాభాష్యవ్యాఖ్యాక్రమాన్ని అనాదరించి, శంకరగీతాభాష్యంలో ఉన్నరీతిలో "ప్రియः ప్రియాయాः" అని పదవిభజనను చేసి, "సంధిరార్షः" అని పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్యానించారు- అని చేసిన ఇంకొక దూషణాన్ని గూర్చి తెలుపబడుతున్నది. "అర్థస్వారస్యమున్న సందర్భాలలో కొంచెం శబ్దస్వారస్యాన్ని సహించవచ్చు" అనే మీమాంసాన్యాయాన్ని అనుసరించే పెరియవాచ్చాన్‌పిళ్ళై ఈవిధంగా వ్యాఖ్యానించారు. ఇక్కడ గల అర్థస్వారస్యం ఏమి? అంటే- దీనికి ముందున్న శ్లోకాలలో "పితరం మాతరం దారాన్" అని, "త్వమేవ మాతా చ పితా త్వమేవ" అని, "పితాసి లోకస్య" అని సకలవిధమైన బంధువు నారాయణుడే అని అనడంవల్ల "తస్మాత్ ప్రణమ్య" అనే అనంతర శ్లోకంలో కూడా పితృ-పుత్ర, మిత్ర సంబంధాలతోపాటు పతి- పత్నీ సంబంధాన్నికూడా అనుసంధించడం స్వరసమే కాగలదు. నాయకీనాయక భావంలోనే ఊనికను కల్గిన ఆళ్వార్ల భావాన్ని అనుసరించే శ్రీరామానుజులు మనస్సుకుకూడా ఇది తగిఉన్నది. అందువల్ల ఆవిధంగా వ్యాఖ్యానింపబడింది. పైన తెల్పిన ప్రకరణ స్వారస్యం భగవద్గీతలో లేనందువల్ల, "హే కృష్ణ ! హే యాదవ! హే సఖ !" అనే అర్జునుడు తన మనస్సులో నాయకీనాయక భావాన్ని కల్గినవాడు కానందువల్ల భగవద్రామానుజులు వేఱే రీతిలో వ్యాఖ్యానించారు. అందువల్ల విరోధం లేదు- అని అంటూ శ్రీమాన్ ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ తాము ప్రచురించిన గద్యత్రయగ్రంథం ఉపోద్ఘాతంలో పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానాన్ని గూర్చి కొందఱు చేసిన దోషారోపణలను నిరసించారు.

సికింద్రాబాద్‌లోని శ్రీలక్ష్మీనారాయణస్వామి కోవెలకు అనుబంధమైన శ్రీరామానుజ సిద్ధాంతసభ, భగవద్రామానుజ దర్శన పరిరక్షణ, ప్రచారాలకోసం పలు రీతులలో చాలా కాలంగా కృషి చేస్తున్నది. పలువురు ప్రసిద్ధపండితులను ఆహ్వానించి ప్రవచనాలను ఏర్పాటు చేయడం, పండితగోష్ఠులను నిర్వహించడం, ఆయా ఆళ్వార్ల, పూర్వాచార్యుల తిరునక్షత్ర మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం, ప్రతిఏడు ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలను జరపడం, యువతరానికి పోటీలకు నిర్వహించి పారితోషికాలను, పురస్కారాలను అందించి, తద్ద్వారా వారిలో సంప్రదాయాభిరుచిని, విశ్వాసాన్ని కల్గించడం- మొదలైన ఆవశ్యక కార్యక్రమాలను సమర్థవంతంగా జరుపుతున్నది. వీటితోపాటు సద్గ్రంథప్రచురణ

కార్యక్రమాన్ని కూడా చేపట్టి తిరువాశిరియం, పెరియతిరుమడల్, అమలనాదిపిరాన్, లక్ష్మీగద్యం, శ్రీనివాసగద్యం వంటి సద్గ్రంథాలను వ్యాఖ్యానంతో ప్రకాశింపచేసింది. ఇపుడు, భగవద్రామానుజుల గద్యత్రయానికి పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన ద్రావిడవ్యాఖ్యానాన్ని ఆంధ్రవివరణతో పాటు ప్రచురించడం చాలా సముచితం. ఎపుడో సుమారు నూఱు ఏండ్లకు ముందు ముద్రింపబడ్డ ఈ వ్యాఖ్యాన కోశాలు ఇపుడు దొరుకవు. దొరికినా ఉపయోగపడే స్థితిలో లేవు. అందువల్ల ఈ గ్రంథప్రకాశనం ఇపుడు చాలా ఆవశ్యకం. ఇంతేకాక, భగవద్రామానుజుల సహస్రాబ్ది చాలా చేరువలో ఉండే ఈ సమయంలో, ఆ మహనీయుల గ్రంథాలను ప్రచురించడం, వారి దివ్యసూక్తులలోని అర్థవిశేషాలను పూర్వాచార్యవ్యాఖ్యాన పురస్సరంగా సామాన్యులకుకూడా అందేటట్లు చేయడం సమయోచితం స్వరూపానురూపం కూడా. ఇటువంటి సత్కార్యాన్ని నిర్వహిస్తున్న శ్రీరామానుజ సిద్ధాంతసభ ధన్యమైనది. ఈ కార్యాన్ని ప్రోత్సహించి, తగిన దోహదాన్ని అందించి, మార్గదర్శనాన్ని చేసిన, నన్ను ఈ పనిలో వినియోగించిన సభ అధ్యక్షులు, సహృదయులు ఉవే. శ్రీమాన్. కె.కె. పరకాలన్ స్వామివారికి, భగవద్భాగవతాచార్య కైంకర్యనిష్ఠులైన శ్రీమాన్ స్వామిదాస్‌గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతను ఆవిష్కరిస్తున్నాను. నాకు అన్ని విధాల మార్గదర్శనాన్ని చేసిన పితృపాదులు, న్యాయవేదాంతవిద్వాన్, ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణి రంగాచార్యస్వామి వారి సన్నిధిలో అనేక కృతజ్ఞతాపూర్వక సాష్టాంగనమస్కృతులను సమర్పించుకొంటున్నాను. ఈ భావదీపిక వివరణం ఇతఃపూర్వం విజయనగరంలో ఉ.వే. శ్రీమాన్ కందాళ వేంకటాచార్యస్వామివారి తిరునక్షత్రమహోత్సవ సందర్భంగా వారి శిష్యులు, ప్రపన్నాగ్రేసరులైన శ్రీమాన్ నాగుల కొండ వెంకటకృష్ణ గణేష్, శ్రీమతి రేవతి దంపతులు సమర్పించిన ద్రవ్యంతో ప్రకటింపబడింది. ఇపుడు, శ్రీమతి రంగినేని సౌందర్యాదేవి, శ్రీమాన్ రఘుపతిరావుగార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు శ్రీమతి & శ్రీ వనజా భాస్కరరావు దంపతులు, శ్రీమాన్ బహిర్‌నేమి మోహన్‌రావు గారి జ్ఞాపకార్థం వారి శ్రీమతి స్వయంప్రభగారు, కుమారుడు కార్తిక్, కుమార్తె శిల్పలు, శ్రీమతి రామినేని లీలావతి, శ్రీమాన్ రామమోహనరావు దంపతులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన పవిత్ర ద్రవ్యంతో మళ్ళీ రెండవమారు ముద్రింప బడుతున్నది. స్వరూపానురూపమైన భగవద్భాగవతాచార్య కైంకర్యాన్ని ఈవిధంగా చేసికొంటున్న వీరికి నా హార్దికమైన, అభినందనపూర్వకమైన మంగళా శాసనాలను

అందిస్తూ, శ్రీనివాసప్రభువు దివ్యకటాక్షంతో వీరికి అందఱికి సమస్త సన్మంగళావాప్తి కలగాలని ఆశిస్తున్నాను. ఈ గ్రంథప్రచురణలో సహాయ పడిన శ్రీచంద్రశేఖర్, శ్రీమతి ఏ.యస్. జయలక్ష్మి, శ్రీ హర్షవర్ధన్‌గార్లకు హార్దికంగా ధన్యవాదాలను అర్పిస్తున్నాను. చివరిగా, నా వివరణలోని లోటుపాట్లను, ముద్రణలోని స్ఖాలిత్యాలను సహృదయతతో సహించి, ఈ భావదీపికావివరణాన్ని సహృదయ పాఠకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను, స్వస్తి.

ఇన్ద అరఙ్గత్తినిదిరు నీ ఎన్తరఙ్గర్
ఎన్ఱై ఎతిరాశర్క్కిన్ద వరమ్ - శిన్ఱై శెయ్యిల్
నమ్మదన్ఱో! నెఞ్ఞమే! నన్ఱ్రాఱై శొమ్పుదల్వన్
తమ్మదన్ఱో! దాయ ముఱైదాన్

(ఆర్తి ప్రబంధమ్)

(ఓ మనసా! శ్రీరంగనాథుడు మనకు తండ్రి అయిన భగవద్రామానుజులుతో "ఈ శ్రీరంగంలో మీరు సుఖంగా ఉండండి - అత్రైవ శ్రీరంగే సుఖమాస్వ" అని ఇచ్చిన వరం, ఆలోచిస్తే, మనదే కదా. ఏవిధంగా? అంటే, నిరుపాధికు డైన తండ్రి సొత్తు దాయాదిక్రమంలో పుత్రులకు చెందుతుంది కదా!)

శ్రీయతీశ్వరసిద్ధాంతరక్షణ వ్యాపనోద్యతా ।
శ్రీరామానుజ సిద్ధాంత సభా జేజీయతాం సదా ॥

జయతు యతిరాజసూక్తి జయతుతరాం కృష్ణసూరి వివృతిరపి ।
జయతు తమాం ధన్యాళిః సహృదయహృదయా తదర్థనిష్ఠా చ ॥

ఇట్లు నివేదించు
భాగవతవిధేయుడు
ఈ.ఏ. శింగరాచార్యులు

పొదుత్తనియన్‌లు

1. శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్ ।
యతీన్ద్ర ప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥

2. లక్ష్మీనాథ సమారమ్భాం నాథయామున మధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

3. యో నిత్య మచ్యుతపదామ్బుజ యుగ్మరుక్మ -
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

4. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

5. భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ -
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ ।
భక్తాంఘ్రిరేణుపరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శరణాగతిగద్యమ్

వన్దే వేదాన్తకర్పూర చామీకరకరణ్డకమ్ ।
రామానుజార్య మార్యాణాం చూడామణి మహర్నిశమ్ ॥

1. ఓమ్. భగవన్నారాయణాభిమతానురూప స్వరూపరూపగుణ విభవైశ్వర్య శీలాద్యనవధికాతిశయాఽసఙ్ఖ్యేయ కల్యాణగుణగణాం, పద్మవనాలయాం, భగవతీం, శ్రియం, దేవీం, నిత్యానపాయినీం, నిరవద్యాం, దేవదేవదివ్య మహిషీమ్, అఖిలజగన్మాతరమ్, అస్మన్మాతరమ్, అశరణ్యశరణ్యామ్, అనన్య శరణ శ్శరణమహం ప్రపద్యే.

2. పారమార్థిక భగవచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్యప్రయోజనానవధి కాతి శయ ప్రియభగవదనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావ స్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకైఙ్కర్యప్రాప్త్యపేక్షయా పారమార్థికీ భగవచ్చరణారవిన్ద శరణాగతిర్యథావస్థితా అవిరతాఽస్తు మే.

3. అస్తు తే ॥

4. తవైవ సర్వం సమ్పద్యతే ॥

5. అఖిలహేయప్రత్యనీక కల్యాణైకతాన స్వేతర సమస్త వస్తువిలక్షణానన్త జ్ఞానానన్దైక స్వరూప!

స్వాభిమతానురూపైకరూపాచిన్త్య దివ్యాద్భుత నిత్యనిరవద్యనిరతి శయౌజ్జ్వల్య సౌన్దర్యసౌగన్ధ్యసౌకుమార్య లావణ్యయౌవనాద్యవన్త గుణనిధి దివ్యరూప!

స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజస్సౌశీల్యవాత్సల్య మార్దవార్జవ సౌహార్దసామ్యకారుణ్య మాధుర్యగామ్భీర్యౌదార్య చాతుర్య స్థైర్య ధైర్యశౌర్యపరాక్రమ సత్యకామ సత్యసఙ్కల్ప కృతిత్వ కృతజ్ఞతాద్య సఙ్ఖ్యేయ కల్యాణ గుణగణౌఘమహార్ణవ!

స్వోచితవివిధ విచిత్రానన్తాశ్చర్య నిత్యనిరవద్య నిరతిశయ సుగన్ధ నిరతిశయ సుఖస్పర్శ నిరతిశయౌజ్జల్య కిరీటమకుట చూడావతంస మకరకుణ్డల గ్రైవేయకహార కేయూరకటక శ్రీవత్సకౌస్తుభ ముక్తాదామోదరబన్ధన పీతామ్బర కాఞ్చీగుణ మాపురాద్యపరిమిత దివ్యభూషణ !

స్వానురూపాచిన్త్యశక్తి శఙ్ఖచక్రగదాశార్ఙ్గాద్యసఙ్ఖ్యేయ నిత్యనిరవద్య నిరతిశయ కల్యాణదివ్యాయుధ!

స్వాభిమత నిత్యనిరవద్యానురూప స్వరూపరూప గుణవిభవైశ్వర్య శీలాద్య నవధికాతిశయాసఙ్ఖ్యేయ కల్యాణగుణగణశ్రీవల్లభ!

ఏవంభూత భూమినీళానాయక!

స్వచ్ఛన్దానువర్తి స్వరూప స్థితిప్రవృత్తి భేదాశేషశేషతైకరతిరూప నిత్యనిర వద్య నిరతిశయ జ్ఞానక్రియైశ్వర్యాద్యనన్త కల్యాణగుణగణశేష శేషాశన గరుడ ప్రముఖనానా విధానన్తపరిజన పరిచారికా పరిచరిత చరణయుగళ!

పరమయోగి వాఙ్మనసాపరిచ్ఛేద్య స్వరూపస్వభావ స్వాభిమత వివిధ విచిత్రానన్త భోగ్యభోగోపకరణ భోగస్థాన సమృద్ధానన్తాశ్చర్యానన్త మహా విభవానన్త పరిమాణనిత్య నిరవద్య నిరతిశయ శ్రీవైకుణ్ఠనాథ !

స్వసఙ్కల్పానువిధాయి స్వరూపస్థితిప్రవృత్తి స్వశేషతైకస్వభావ ప్రకృతిపురుష కాలాత్మక వివిధవిచిత్రానన్త భోగ్యభోక్తృవర్గ భోగోపకరణ భోగస్థానరూప నిఖిల జగదుదయ విభవలయలీల !

సత్యకామ! సత్యసఙ్కల్ప! పరబ్రహ్మభూత ! పురుషోత్తమ ! మహావిభూతే! శ్రీమన్! నారాయణ ! శ్రీవైకుణ్ఠనాథ !

అపార కారుణ్య సౌశీల్య వాత్సల్యాదార్యైశ్వర్య సౌన్దర్యమహోదధే! అనాలోచిత విశేషాశేషలోకశరణ్య! ప్రణతార్తిహర!

ఆశ్రితవాత్సల్యైకజలధే ! అనవరతవిదితనిఖిల భూతజాతయాథాత్మ్య! అశేషచరాచరభూత నిఖిలనియమననిరత ! అశేష చిదచిద్వస్తుశేషిభూత!

నిఖిలజగదాధార ! అఖిలజగత్స్వామిన్ ! అస్మత్స్వామిన్ ! సత్యకామ ! సత్యసఙ్కల్ప ! సకలేతరవిలక్షణ ! అర్థికల్పక ! ఆపత్సఖ ! శ్రీమన్నారాయణ ! అశరణ్యశరణ్య !

అనన్యశరణ స్త్వత్పాదారవిన్దయుగళం శరణమహం ప్రపద్యే ॥

అత్ర ద్వయమ్ ॥

6. పితరం మాతరం దారాన్ పుత్రాన్ బన్ధూన్ సఖీన్ గురూన్ ।
రత్నాని ధనధాన్యాని క్షేత్రాణి చ గృహాణి చ ॥
సర్వధర్మాంశ్చ సన్త్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్ ।
లోకవిక్రాన్తచరణౌ శరణం తేఽ వ్రజం విభో ॥

7. త్వ మేవ మాతా చ పితా త్వమేవ త్వమేవ బన్ధుశ్చ గురు స్త్వమేవ ।
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం మమ దేవదేవ ! ॥

8. పితాఽసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురు ర్గరీయాన్
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లోకత్రయేఽ ప్యప్రతిమప్రభావ! ॥

9. తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయేత్వా మహ మీశ మీడ్యమ్।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి దేవ ! సోఢుమ్ ॥

10. మనోవాక్కాయై రనాదికాలప్రవృత్తానన్తాకృత్యకరణ కృత్యాకరణ భగవదప చార భాగవతాపచారాసహ్యాపచారరూప నానావిధానన్తాపచారాన్ ఆరబ్ధకార్యాన్ అనారబ్ధకార్యాన్ కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ సర్వానశేషతః క్షమస్వ.

11. అనాదికాలప్రవృత్తవిపరీతజ్ఞాన మాత్మవిషయం, కృత్స్నజగద్విషయఞ్చ విపరీతవృత్తఞ్చాశేషవిషయ మద్యాపి వర్తమానం వర్తిష్యమాణం చ సర్వం క్షమస్వ.

12. మదీయానాదికర్మప్రవాహప్రవృత్తాం, భగవత్స్వరూపతిరోధానకరీం, విపరీతజ్ఞానజననీం, స్వవిషయాయాశ్చ భోగ్యబుద్ధేర్జననీం, దేహేన్ద్రియత్వేన భోగ్యత్వేన సూక్ష్మరూపేణ చావస్థితాం, దైవీం గుణమయీం మాయాం, దాసభూతం "శరణా గతోఽస్మి తవాస్మి దాస" ఇతి వక్తారం మాం తారయ.

13. తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియః ॥

ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।
అస్థిత స్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥
బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే ।
వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥
- ఇతి శ్లోకత్రయోదితజ్ఞానినం మాం కురుష్వ ॥

14. పురుష స్స పరః పార్థ ! భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
భక్త్యా త్వనన్యయా శక్యః ॥
మద్భక్తిం లభతే పరామ్ ॥

- ఇతి స్థానత్రయోదిత పరభక్తియుక్తం మాం కురుష్వ ॥

15. పరభక్తి పరజ్ఞాన పరమభక్త్యేకస్వభావం మాం కురుష్వ.

16. పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్య ప్రయోజనానవధికాతిశయప్రియ భగవదనుభవోఽహం, తథావిధ భగవ దనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేషశేషతైక రతిరూప నిత్యకింకరో భవాని.

17. ఏవమ్భూత మత్ప్రాప్త్యుపాయతయాఽవక్లృప్త సమస్తవస్తువిహీనోఽపి, అనన్తతద్విరోధి పాపాక్రాంతోఽపి, అనన్తమదపచారయుక్తోఽపి, అనన్తమదీయాపచారయుక్తోఽపి, అనన్తాసహ్యాపచార యుక్తోఽపి, ఏతత్కార్య కారణభూతానాది విపరీతాహఙ్కార విమూఢాత్మస్వభావోఽపి, ఏతదుభయకార్య కారణభూతానాది విపరీతవాసనాసమ్బద్ధోఽపి, ఏతదనుగుణ ప్రకృతి విశేషసమ్బద్ధోఽపి, ఏతన్మూలాధ్యాత్మికాధిభౌతికాధి దైవిక సుఖదుఃఖతద్ధేతు తదితరోపేక్షణీయ విషయానుభవజ్ఞాన సఙ్కోచరూపమచ్చరణారవిన్ద యుగళైకాన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తి విఘ్నప్రతిహతోఽపి, యేన కేనాపి ప్రకారేణ ద్వయవక్తా త్వం, కేవలం మదీయమైవ దయయా, నిశ్శేషవినష్ట సహేతు కమచ్చరణారవిన్ద యుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తివిఘ్నః, మత్ప్రసాదలబ్ధ మచ్చరణారవిన్ద-యుగళైకాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తిః, మత్ప్రసాదాదేవ సాక్షాత్కృతయథావస్థిత మత్స్వరూపరూప గుణవిభూతి

లీలోపకరణవిస్తారః, అపరోక్షసిద్ధమన్నియామ్యతా మద్దాస్యైకస్వభావాత్మస్వరూపః, మదేకానుభవః, మద్దాస్యైకప్రియః, పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్య ప్రయోజనానవధికాతిశయప్రియ మదనుభవస్త్వమ్, తథావిధ మదనుభవ జనితా నవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవ.

18. ఏవమ్భూతోఽసి.

19. ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవిక దుఃఖవిఘ్నగన్ధరహితస్త్వం ద్వయమర్థాను సన్ధానేన సహ సదైవం వక్తా యావచ్ఛరీరపాతమ్ అత్రైవ శ్రీరఙ్గే సుఖమాస్వ.

20. శరీరపాతసమయే తు కేవలం మదీయయైవ దయయాఽతిప్రబుద్ధో మామేవావలోకయన్, అప్రచ్యుతపూర్వసంస్కార మనోరథః, జీర్ణమివ వస్త్రం సుఖేనేమాం ప్రకృతిం స్థూలసూక్ష్మరూపాం విసృజ్య, తదానీమేవ మత్ప్రసాద లబ్ధ మచ్చరణారవిన్ద యుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్యప్రయోజనానవధికాతిశయ ప్రియ మదనుభవస్త్వం, తథావిధమదనుభవ జనితావధికాతిశయ ప్రీతికారితా శేషావస్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవిష్యసి.

21. మా తే భూదత్ర సంశయః.

22. అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన ॥
రామో ద్విర్నాభిభాషతే ।
సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ ॥
సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశు చః ॥
ఇతి మయైవ హ్యుక్తమ్ ॥

23. అత స్త్వం తవ తత్త్వతో మద్జ్ఞానదర్శనప్రాప్తిషు నిస్సంశయ స్సుఖమాస్వ.
అన్త్యకాలే స్మృతి ర్యాతు తవ కైఙ్కర్యకారితా ।
తామేనాం భగవన్ ! అద్య క్రియమాణాం కురుష్వ మే ॥

శ్రీభగవద్రామానుజవిరచితమ్ - శరణాగతిగద్యమ్ సమాప్తమ్

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శ్రీరంగగద్యమ్

చిదచిత్ప్రతత్త్వానాం తత్త్వయాథాత్మ్యవేదినే ।
రామానుజాయ మునయే నమో మమ గరీయసే ॥

1. స్వాధీనత్రివిధ చేతనాచేతన స్వరూపస్థితి ప్రవృత్తిభేదం, క్లేశకర్మాద్యశేష దోషా సంస్పృష్టం, స్వాభావికానవధి కాతిశయ జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తి తేజ స్సౌశీల్య వాత్సల్య మార్దవార్జవ సౌహార్ద సామ్యకారుణ్య మాధుర్య గామ్భీర్యౌదార్య చాతుర్య స్థైర్య ధైర్యశౌర్య పరాక్రమసత్యకామ సత్యసఙ్కల్ప కృతిత్వకృతజ్ఞతా ద్యసఙ్ఖ్యేయ కల్యాణ గుణగణౌఘ మహార్ణవం, పరబ్రహ్మ భూతం, పురుషోత్తమం, శ్రీరఙ్గశాయినమ్, అస్మత్స్వామినం ప్రబుద్ధనిత్యనియామ్య నిత్యదాస్యైకరసాత్మ స్వభావోఽహం తదేకానుభవ స్తదేకప్రియః పరిపూర్ణం భగవన్తం విశదతమానుభవేన నిరన్తర మనుభూయ, తదనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావ స్థోచితాశేషశేషతైక రతిరూప నిత్యకిఙ్కరో భవాని ॥

2. స్వాత్మనిత్యనియామ్య నిత్యదాస్యైకరసాత్మస్వభావానుసన్ధానపూర్వక భగవ దనవధికాతిశయ స్వామ్యాద్యఖిల గుణగణానుభవజనితానవధికాతిశయ ప్రీతి కారితాశేషావస్థోచితాశేషశేషతైకరతిరూప నిత్యకైఙ్కర్యప్రాప్త్యుపాయభూత భక్తి తదుపాయ సమ్యక్జ్ఞాన తదుపాయ సమీచీనక్రియా తదనుగుణ పాత్త్వికతాస్తిక్యాది సమస్తాత్మగుణవిహీనః, దురుత్తరానన్తతద్విపర్యయ జ్ఞానక్రియానుగుణానాది పాపవాసనా మహార్ణవావర్తనిమగ్నః, తిలతైలవద్దారువహ్నివ ద్దుర్విపేచత్రిగుణక్షణక్షరణ స్వభావాచేతన ప్రకృతివ్యాప్తిరూప దురత్యయ భగవన్మాయాతిరోహిత స్వప్రకాశః, అనాద్యవిద్యాసఞ్చితానన్తాశక్య విస్రంసన కర్మపాశప్రగ్రథితః అనాగతానన్తకాల సమీక్ష యాప్యదృష్టసంతారోపాయః, నిఖిలజన్తుజాతశరణ్య! శ్రీమన్నారాయణ! తవ చరణారవిన్దయుగళం శరణ మహం ప్రపద్యే ॥

3. ఏవమవస్థితస్యాప్యర్థిత్వమాత్రేణ పరమకారుణికో భగవాన్ స్వానుభవ ప్రీత్యోపనీతైకాన్తికాత్యన్తిక నిత్యకైఙ్కర్యైకరతిరూప నిత్యదాస్యం దాస్యతీతి విశ్వాస పూర్వకం భగవన్తం నిత్యకిఙ్కరతాం ప్రార్థయే ॥

4. తవానుభూతిసమ్భూత ప్రీతికారితదాసతామ్ ।
దేహి మే కృపయా నాథ! న జానే గతిమన్యథా ॥

5. సర్వావస్థోచితాశేషశేషతైకరతిస్తవ ।
భవేయం పుణ్డరీకాక్ష ! త్వమేవైవం కురుష్వ మామ్ ॥

6. ఏవంభూత తత్త్వయాథాత్మ్యావబోధ తదిచ్ఛారహితస్యాపి, ఏతదుచ్చారణ మాత్రావలమ్బనేన ఉచ్యమానార్థపరమార్థనిష్ఠం మే మనస్తమేవాద్యైవ కారయ ॥

7. అపారకరుణాముధే ! అనాలోచితవిశేషాశేషలోకశరణ్య ! ప్రణతార్తిహర! ఆశ్రితవాత్సల్యైకమహోదధే ! అనవరత విదితనిఖిలభూతజాత యాథాత్మ్య ! సత్యకామ! సత్యసఙ్కల్ప ! అపత్సఖ ! కాకుత్స్థ ! శ్రీమన్నారాయణ ! పురుషోత్తమ! శ్రీరఙ్గనాథ! మమ నాథ ! నమోఽస్తు తే ॥

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితమ్ శ్రీరఙ్గగద్యమ్ సమ్పూర్ణమ్

భగవద్రామానుజులు అనుగ్రహించిన

వైకుంఠగద్యమ్

యామునార్యసుధాంబోధి మవగాహ్య యథామతి ।
ఆదాయ భక్తియోగాఖ్యం రత్నం సందర్శయామ్యహమ్ ॥

1. స్వాధీన త్రివిధచేతనాచేతన స్వరూపస్థితిప్రవృత్తి భేదమ్, క్లేశకర్మాద్యశేష దోషాసంస్పృష్టం, స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజఃప్రభృత్య సఙ్ఖ్యేయ కల్యాణగుణగణౌఘ మహార్ణవం, పరమపురుషం, భగవన్తం, నారాయణం, స్వామిత్వేన సుహృత్వేన గురుత్వేన చ పరిగృహ్య, ఐకాన్తికాత్యన్తిక తత్పాదామ్బుజ ద్వయ పరిచర్యైకమనోరథః, తత్ప్రాప్తయే చ తత్పాదామ్బుజ ద్వయప్రపత్తే రన్యత్ న మే కల్ప కోటిసహస్రేణాపి సాధన మస్తీతి మన్వానః, తస్యైవ భగవతో నారాయణస్య, అఖిల సత్త్వదయైకసాగరస్య, అనాలోచిత గుణాగుణాఖణ్డజనానుకూలామర్యాదశీలవతః, స్వాభావికానవధికాతి శయగుణ వత్తయా, దేవతిర్యఙ్మనుష్యాద్యఖిలజనహృదయానన్దనస్య, ఆశ్రిత వాత్సల్యైక జలధేః, భక్తజనసంశ్లేషైకభోగస్య, నిత్యజ్ఞానక్రియైశ్వర్య భోగసామ గ్రీసమృద్ధస్య, మహావిభూతేః, శ్రీమతశ్చరణారవిన్దయుగళమ్ అనన్యాత్మ సంజీవనేన తద్గతపర్యభావేన శరణ మనువ్రజేత్.

2. తతశ్చ ప్రత్యహ మాత్మోజ్జీవనాయ ఏవ మనుస్మరేత్ ॥

3. చతుర్దశ భువనాత్మకమణ్డం, దశగుణితోత్తరం చావరణసప్తకం, సమస్తం కార్యకారణజాత మతీత్య వర్తమానే, పరమవ్యోమశబ్దాభిధేయే, బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే, శ్రీమతి వైకుణ్ఠే దివ్యలోకే, సనకవిధిశివాదిభిరప్యచిన్త్య స్వభావైశ్వర్యైః నిత్యసిద్ధై రనన్తైర్భగవదాను కూల్యైకభోగై ర్దివ్యపురుషర్మహాత్మభిరా పూరితే, తేషామపి ఇయత్పరిమాణ మియదైశ్వర్య మీదృశస్వభావ మితి పరిచ్ఛేత్తు మయోగ్యే, దివ్యావరణ శతసహస్రా వృతే, దివ్యకల్పకతరూపశోభితే, దివ్యోద్యాన శతసహస్రకోటి భిరావృతే, అతిప్రమాణే, దివ్యాయతనే, కస్మింశ్చిత్ విచిత్రదివ్య రత్నమయే, దివ్యాస్థానమణ్టపే, దివ్యరత్న స్తమ్భశత సహస్రకోటిభిరుపశోభితే, దివ్యనానారత్నకృత స్థలవిచిత్రితే, దివ్యాలఙ్కా రాలఙ్కృతే, పరితః పతితైః పతమానైః పాదపస్థైశ్చ నానాగన్ధవర్తై ర్దివ్యపుష్పైః శోభమానై ర్దివ్యపుష్పోపవనై రుపశోభితే, మణిముక్తాప్రవాళ కృతసోపానైః దివ్యామలామృతరసోదకైః దివ్యాణ్డజవరైః, అతిరమణీయ దర్శనైః అతిమనోహర మధురస్వరై రాకులై రనన్తముక్తామయ దివ్యక్రీడాస్థానోపశోభితైః దివ్యసౌగన్ధిక వాపీశతసహస్రైః దివ్యరాజహంసావలీ విరాజితై రావృతే, నిరస్తాతిశయానన్తైకరసతయాచ ఆనన్త్యాచ్చ ప్రవిష్టానున్మాద యద్భిః క్రీడోద్దేశైర్విరాజితే, తత్ర తత్ర కృతదివ్య పుష్పపర్యఙ్కోపశోభితే, నానాపుష్పాసవాస్వాద మత్తభృఙ్గావలీభిరుద్గీయమాన దివ్యగాన్ధర్వేణాపూరితే, చన్దనాగరుకర్పూర దివ్యపుష్పావగాహి మన్దానిలాసేవ్య మానే, మధ్యే పుష్పనఖ్చయ విచిత్రితే, మహతి దివ్యయోగపర్యఙ్కే అనంతభోగిని, శ్రీమద్వైకుణ్ఠేశ్వర్యాదిదివ్యలోక మాత్మకాన్యా విశ్వమాప్యాయ యన్యా, శేషశేషాశనాది సర్వపరిజనం భగవత స్తత్తదవస్థోచిత పరిచర్యాయా మాజ్ఞాపయన్యా, శీలరూపగుణవిలాసాదిభి రాత్మానురూపయా, శ్రియా సహాసీనమ్, ప్రత్యగ్రోన్మీలిత సరసిజసదృశనయన యుగళం, స్వచ్ఛనీలజీ మూత సఙ్కాశం, అత్యుజ్జ్వలపీతవాససం; స్వయా ప్రభయా అతినిర్మలయా అతిశీతలయా అతికోమలయా స్వచ్ఛయా మాణిక్యాభయా కృత్స్నం జగద్భాసయన్తమ్, అచిన్త్యదివ్యాద్భుత నిత్యయౌవనస్వభావ లావణ్యమయా మృతసాగరమ్, అతిసౌకుమార్యాదీషత్ప్రస్విన్నవదాలక్ష్యమాణ లలాటఫలక దివ్యాలకావలీ విరాజితమ్, ప్రబుద్ధ ముగ్ధామ్బుజ చారులోచనం, సవిభ్రమ

భ్రూలతమ్, ఉజ్జ్వలా ధరం, శుచిస్మితం, కోమలగణ్డమ్, ఉన్నసమ్, ఉదగ్ర పీనాంసవిలమ్బికుణ్డలాలకావలీ బన్ధుర కమ్బుకన్ధరమ్, ప్రియావతం సోత్పల కర్ణభూషణశ్లథాలకాబన్ధ విమర్దశంసిభి రాజానువిలమ్బిభి శ్చతుర్భిర్భుజై ర్విరాజితమ్, అతికోమళ దివ్యరేఖాలంకృతకృతాతామ్ర కరతలమ్, అతికోమల నఖావళీ విరాజితానురక్తాంగుళీభిరలంకృతమ్, తత్క్షణోన్మీలితపుణ్డరీకసదృశ చరణయుగళమ్, అతిమనోహర కిరీటమకుటచూడావతంస మకరకుణ్డల గ్రైవేయక హార కేయూరకటక శ్రీవత్సకౌస్తుభ ముక్తాదామోదరబన్ధన పీతామ్బరకాఞ్చీగుణ నూపురాదిభి రత్యన్తసుఖస్పర్శై ర్దివ్యగన్ధైర్భూషణై ర్భూషితం, శ్రీమత్యా వైజయన్త్యా వనమాలయా విరాజితం, శఙ్ఖచక్రగదాసి శార్ఙ్గాది దివ్యాయుధై స్సేవ్యమానమ్, స్వసఙ్కల్పమాత్రావక్లప్త జగజ్జన్మస్థితి ధ్వంసాదికే శ్రీమతి విష్వక్సేనే న్యస్తసమస్తాత్మైశ్వర్యమ్, వైనతేయాదిభి స్స్వభావతో నిరస్తసమస్తసాంసారికస్వభావైः భగవత్పరిచర్యా కరణ యోగ్యై ర్భగవత్పరి చర్యైకభోగై ర్నిత్యసిద్ధైరనన్తై ర్యథాయోగం సేవ్యమానమ్, ఆత్మభోగేనాను సంహితపరాదికాల దివ్యామలకోమళావలోకనేన విశ్వ మాహ్లాదన్తమ్, ఈషదున్మీలిత ముఖామ్బుజోదర వినిర్గతేన దివ్యానన్దారవిన్ద శోభాజనకేన దివ్యగామ్భీర్యౌదార్య సౌన్దర్య మాధుర్యాద్యనవధిక గుణగణవిభూషి తేన అతిమనోహార దివ్యభావగర్భేణ, దివ్యలీలాలాపామృతేన అఖిలజనహృదయాన్త రాణ్యాపూరయన్తం భగవన్తం నారాయణం ధ్యానయోగేన దృష్ట్వా, (తతో) భగవతో నిత్యస్వామ్య మాత్మనో నిత్యదాస్యం చ యథావస్థిత మను సన్ధాయ, "కదాహం భగవన్తం నారాయణం మమ కులనాథం మమ కులదైవతం మమ కులధనం మమ భోగ్యం మమ మాతరం మమ పితరం మమ సర్వం సాక్షాత్కరవాణి చక్షుషా, కదాహం భగవత్పాదామ్బుజద్వయం శిరసా ధారయిష్యామి, కదాహం భగవత్పాదామ్బుజద్వయపరిచర్యాకరణయోగ్యः తదేకభోగ స్తత్పాదౌ ప్రవేక్ష్యామి, కదాహం భగవత్పాదామ్బుజద్వయ పరిచర్యాశయా నిరస్తమస్తేతర భోగాశः అపగతసమస్తసాంసారికస్వభావः, తత్పాదామ్బుజద్వయం పరిచరిష్యామి, కదా మాం భగవాన్ స్వకీయయాఽ తిశీతలయా దృశాఽవలోక్య స్నిగ్ధగమ్భీర మధురయా గిరా పరిచర్యాయా మాజ్ఞాపయిష్యతి" ఇతి భగవత్పరిచర్యాయా మాశాం వర్ధయిత్వా, తయైవాశయా

తత్ప్రసాదోపబృంహితయా భగవన్త ముపేత్య దూరాదేవ భగవన్తం శేషభోగే శ్రియా సహాసీనం వైనతేయాదిభి స్సేవ్యమానం "సమస్తపరి వారాయ శ్రీమతే నారాయణాయ నమః" ఇతి ప్రణమ్యోత్థాయోత్థాయ, పునః పునః ప్రణమ్య, అత్యన్తసాధ్వస వినయావనతో భూత్వా, భగవత్పారిషదగణనాయకై ర్ద్వారపాలైః, కృపయా స్నేహగర్భయా దృశాఽవలోకిత, స్సమ్యగభివన్దితై: తైస్తైరేవాను మతో భూత్వా, భగవన్త ముపేత్య శ్రీమతా మూలమన్త్రేణ (భగవన్) మామైకాన్తి కాత్యన్తిక పరిచర్యాకరణాయ పరిగృహ్ణీష్వేతి యాచమానః, ప్రణమ్యాత్మానం భగవతే నివేదయేత్.

4. తతో భగవతా స్వయమేవ ఆత్మసంజీవనేనామర్యాదశీలవతాఽతిప్రేమా న్వితేనావలోకనేనావలోక్య సర్వదేశ సర్వకాల సర్వావస్థోచితాత్యన్తశేషభావాయ స్వీకృతోఽనుజ్ఞాత శ్చాత్యన్తసాధ్వస వినయావనతః కిఙ్కుర్వాణః కృతాఞ్జలిపుటో భగవన్త ముపాసీత.

5. తతశ్చానుభూయమానభావవిశేషః, నిరతిశయప్రీత్యా అన్యత్ కిఞ్చి త్కర్తుం ద్రష్టుం స్మర్తుమశక్తః, పునరపి శేషభావమేవ యాచమానో భగవన్తమేవా విచ్ఛిన్న స్రోతోరూపేణావలోకనేనావలోకయన్నాసీత.

6. తతో భగవతా స్వయమేవాత్మసంజీవనేనావలోకనేన అవలోక్య సస్మిత మాహూయ సమస్తక్లేశాపహం నిరతిశయసుఖావహ మాత్మీయం శ్రీమత్పాదార విన్దయుగళం శిరసి కృతం ధ్యాత్వా, అమృతసాగరాన్తర్నిమగ్న సర్వావయవ స్సుఖమాసీత.

లక్ష్మీపతేర్యతిపతేశ్చ దయైకధామ్నో
యోఽసౌ పురా సమజనిష్ట జగద్ధితార్థమ్ ।
ప్రాప్యం ప్రకాశయతు నః పరమం రహస్యం
సంవాద ఏష శరణాగతిమంత్రసారః ॥

భగవద్రామానుజులు అనుగ్రహించిన శ్రీవైకుంఠగద్యమ్ సమాప్తమ్

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శరణాగతిగద్యమ్

వన్దే వేదాన్తకర్పూర చామీకరకరణ్డకమ్ ।
రామానుజార్య మార్యాణాం చూడామణి మహర్నిశమ్ ॥

వేదాంత శాస్త్రమనే పచ్చకర్పూరాన్ని సురక్షితంగా, పరిమళం మాఱని విధంగా కాపాడే బంగారుబరిణె - అనే రీతిలో వేదాంతమార్గప్రతిష్ఠాపనాచార్యులై, ఆశ్రితులకు అందటికి శిరోరత్నమై వెలిగే శ్రీరామానుజులను నిత్యం నమస్కరిస్తున్నాను.

"చామీకర"మంటే బంగారం. "కరండక" మంటే బరిణెవంటి ఒక పాత్ర. శ్రీ రామానుజులు వేదాంతవిద్యానిధి - అనేది ఈ శ్లోకంలోని పరమతాత్పర్యం. "సర్వ గంధః" అని శ్రుతులలో కీర్తింపబడే భగవానుని వేదాంతాలు వహిస్తున్నందున (తెలుపుతున్నందున) అవి ఇక్కడ పచ్చకర్పూరంగా రూపింపబడ్డాయి. (ఈ శ్లోకాన్ని శ్రీసుదర్శనభట్టర్ కాని, వేదాంత దేశికులుగాని, శ్రీకృష్ణసూరి గాని వ్యాఖ్యానించ లేదు).

భగవద్రామానుజులు, తమ శ్రీచరణసంబంధాన్ని పొందినవారు ఉజ్జీవించడం కోసం ఒక పంగునిమాసంలో ఉత్తరానక్షత్రంనాడు శ్రీరంగంలో, నమ్బెరుమాళ్ళు (శ్రీరంగనాథుని అర్చామూర్తి) శ్రీరంగనాయకితో కలసి ఏకాసనంలో వేంచేసి ఉండే సమయంలో, ఆ దివ్యదంపతుల సన్నిధిలో శరణాగతి చేశారు. తాము శరణు పొందిన ప్రకారాన్ని శరణాగతిగద్య, శ్రీరంగగద్య, వైకుంఠగద్య- అనే మూడు గద్య ప్రబంధాలతో వివరించారు. వీటికి పరమకారుణికులైన పెరియవాచ్చాన్‌పిళ్ళై మణిప్రవాళశైలిలో ఒక అద్భుత వ్యాఖ్యానాన్ని, సర్వతంత్రస్వతంత్రులైన శ్రీవేదాంతదేశికులు సంస్కృతభాషలో అద్వితీయమైన, గంభీరమైన వ్యాఖ్యానాన్ని అనుగ్రహించారు. శ్రీభాష్యానికి శ్రుతప్రకాశిక అనే వ్యాఖ్యను వెలయించిన శ్రీసుదర్శన భట్టర్ మొదటి గద్య అయిన శరణాగతిగద్యకు మాత్రం శ్రుతప్రకాశిక అనే పేరుతో సంగ్రహమైన, రస్యమైన సంస్కృతవ్యాఖ్యను రచించారు. ఈ వ్యాఖ్యానాలే కాక, కూరేశులు,

ఎంగళాళ్వాన్, నంజీయర్, శ్రీపిళ్ళై లోకాచార్యులవారు కూడా గద్యత్రయానికి వ్యాఖ్యాన్ని రచించినట్లు ఆధారాలు ఉన్నవి. కాని అవి ఈనాడు మన దురదృష్టం వల్ల లభించడం లేదు. పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం కూడా, ప్రత్యేకించి శరణాగతి గద్య వ్యాఖ్యానమ్ పలు పాఠభేధాలతో కానవస్తున్నది. ఇప్పటికి సుమారు నూట ముప్పై సంవత్సరాలకు ముందు ద్రావిడలిపిలో ముద్రింపబడ్డ వ్యాఖ్యానానికి, సుమారు నూరు సంవత్సరాలకు మునుపు తెలుగు లిపిలో ముద్రింపబడ్డ వ్యాఖ్యానానికి మధ్య చాలా పాఠభేధాలు గోచరిస్తున్నాయి. గద్యత్రయానికి పెరియ వాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన వ్యాఖ్యానం సుమారు డెబ్భై సంవత్సరాల క్రితం, పెంటపాడు నుండి వెలువడిన శ్రీవైష్ణవ పత్రిక (మాసపత్రిక)లో అనువదింపబడి ధారావాహికంగా ప్రచురింపబడింది. అందువల్ల ప్రస్తుత అనువాదం అద్వితీయం కాదు. ప్రస్తుత వివరణం పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్యను ప్రధానంగా ఆధారంగా చేసికొని, శ్రీవైష్ణవ సింహ బిరుదాంకితులు ఉ.వే. శ్రీమాన్ ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్ ద్రావిడభాషలో రచించిన వివరణాన్ని కృతజ్ఞతాపూర్వకంగా ఆధారంగా చేసుకొని వ్రాయబడింది. శ్రీదేశికవ్యాఖ్యలోని, శ్రుతప్రకాశికావ్యాఖ్యలోని కొన్ని విశేషాలు కూడా అక్కడక్కడ జోడించబడ్డాయి.

శరణాగతిగద్యమ్

పరమకారుణికరాన పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్‌త వ్యాఖ్యానమ్

శ్రీమత్కృష్ణసమాహ్వాయ నమో యామునసూనవే ।
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభశ్శ్రీధర స్సదా ॥

అవతారికై

శ్రీభాష్యత్తిల్, "తత్త్వమసి" ఇత్యాది వాక్యజన్యజ్ఞానమే మోక్షసాధన మెన్నుమ్, కర్మజ్ఞానసముచ్చయమే మోక్షసాధనమెన్నుమ్ శొల్లుకిఱ కుదృష్టికళై నిరసిక్కైక్కాక, కర్మాజ్ఞమాయ్, వేదనధ్యానోపాసనాది శబ్దవాచ్యమాయ్, భక్తి రూపాపన్నమాన ఉపాసనాత్మకజ్ఞానమే వేదాన్తప్రతిపాద్యమాన మోక్షసాధనమెన్ఱు ఇవర్ నిశ్చయిత్తరుళిచ్చెయ్‌కైయాలే, ఇవర్ మోక్షసాధనమాక అఱుతియిట్ట అర్థమ్ ఇతువే ఎన్ఱుకొణ్డు తమ్ముడైయ రుచిపరిగృహీతమాన అర్థత్తైయే విశ్వసిత్తిరుక్కుమ్

సాత్వికర్ ఇత్తైయే విశ్వసిత్తిరుక్కక్కూడుమెన్ఱు పార్త్తరుళి, ఆచార్యరుచి పరిగృహీతముమాయ్, తమక్కు తకుమెన్ఱు తామఱుతియిట్టిరుక్కు మర్థమ్ ప్రపత్తి ఎన్ఱుమిడత్తై ఇగ్గద్యరూపేణ వెళియిట్టరుళుకిఱార్.

ఆనాల్, ఇప్రపత్తితన్నైయేకొణ్డు కుదృష్టినిరసనమ్ పణ్ణలామావెన్? ఎన్ఱిల్; బ్రాహ్మణన్ చణ్డాళనుక్కు వేదత్తై ఉపదేశిత్తాప్పోలే, దూరస్థరానవర్కళుక్కు ప్పరమరహస్యమాన ఇవ్వర్థత్తై వెళియిడవొణ్ణాతెన్ఱు పార్త్తు, *అవర్కళ్ ఇఱ్ఱైన్ద శాస్త్రముఖత్తాలేయే అవర్కళై నిరసిత్తు, శాస్త్రతాత్పర్యమాన స్వసిద్ధాన్తత్తై ఇమ్ముఖత్తాలే వెళియిడుకిఱార్.

శరణాగతిగద్యమ్

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్ - ఆంధ్రవివరణం (భావదీపిక)

శ్రీమత్కృష్ణ సమాహ్వాయ నమో యామునసూనవే ।
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభః శ్రీధర స్సదా ॥

(ఏ పెరియవాచ్చాన్‌పిళ్ళై కటాక్షానికి లక్ష్యమైనవారికి శ్రియఃపతి ఎల్లప్పుడూ సులభుడో, గొప్ప శ్రీవైష్ణవ సంపదను కల కృష్ణసూరి అనే తిరునామాన్ని కల, శ్రీయామునుల కుమారులైన ఆ పెరియవాచ్చాన్‌పిళ్ళైకు ఎల్లప్పుడు నమస్కారం.)

అవతారిక

"తత్త్వమసి" (ఛాందో. 6-8-7) (శ్వేతకేతూ! నీవు ఆ పరబ్రహ్మగా- అంటే- బ్రహ్మాత్మకుడవుగా- ఉన్నావు) ఇత్యాది మహావాక్యాలద్వారా పరబ్రహ్మ, జీవాత్మ ఒకటే అని తెలిసికోవడమే మోక్షసాధనమని మాయావాదాన్ని చేసే శాంకరమతానికి చెందిన అద్వైతులు పల్కుతారు. ఇపుడు ప్రచారంలో లేని, భాస్కరమతానికి చెందినవారు మొదలైన కొందఱు కర్మ-జ్ఞానయోగాల సముచ్చయమే (కూడికయే) మోక్షసాధనమంటారు. వేదాలకు అపార్థాన్ని పల్కడంవల్ల ఈ మతాలు కుదృష్టి మతాలు అని అనబడుతున్నాయి. ఈ మతాలను తిరస్కరించడంకోసం, వేదాలను అనుసరించి జ్ఞానయోగంతో కూడిన కర్మయోగాన్ని అంగంగా కల్గినది, వేదనం - ధ్యానం- ఉపాసనం- మొదలైన పదాలతో వేదాంత వాక్యాలలో వ్యవహరింపబడేది, భగవద్గీతాదులలో భక్తి అని చెప్పబడేది, ప్రేమతో కూడిన జ్ఞానంయొక్క ఒక విశిష్టస్థితిని పొందినదైన ఉపాసన రూపమైన జ్ఞానమే ఉపనిషత్తులలో మోక్షసాధనమని

* పాఠాంతరం : అవర్కళుక్కు ముకమఱిన్ద

తెలుపబడింది- అని శ్రీభాష్యకారులు శ్రీభాష్యంలో నిశ్చయించి తెలిపారు. వారు, తాము నిశ్చయించి అంగీకరించి ఆదరించిన అర్థంలో మహావిశ్వాసాన్ని కల, సాత్త్వికులైనవారి శిష్యప్రశిష్యులు భక్తినే మోక్షసాధనమని భావించి, వారుకూడా దానినే పరిగ్రహించవచ్చును- అని భావించిన శ్రీభాష్యకారులు "తమ ఆచార్యులు, పరమాచార్యులు ఆదరించి గ్రహించినది, తమకు రక్షకంగా తాము నిశ్చయించుకొన్నది అయిన శాస్త్రార్థం ప్రపత్తియే" - అనే విషయాన్ని ఈ మూడు గద్యలద్వారా ప్రకాశింపజేశారు. "ఆ విధంగా అయితే, పూర్వాచార్యులు అభిమానించిన ఈ ప్రపత్తినే మోక్షసాధనంగా నిరూపించి, కుదృష్టిమతాలను శ్రీరామానుజులు నిరసించి ఉండకూడదా?" అని అంటే, "వేదంలో సమర్థుడైన బ్రాహ్మణుడొకడు వేదాన్ని అధ్యయనం చేయడంలో యోగ్యత లేని, నీచకులానికి చెందినవానికి వేదాన్ని ఉపదేశించనట్లే, "భగవానుడే మనకు సర్వస్వం ఉపాయం ఉపేయం" అనే భావనా రూపమైన ప్రపత్తికి కడు దూరంలో ఉండే మాయావాదులు మొదలైనవారికి అత్యంతం రహస్యమైన ఈ అర్థాన్ని వ్యక్తం చేయరాదు" - అని తలచి, వారు ప్రమాణంగా గ్రహించిన, ఉపనిషత్తులలో అధికంగా కన్పించేది అయిన భక్తి అనే మోక్షసాధనాన్ని ప్రదర్శించి తద్ద్వారా వారిని నిరసించి, ఆ ఉపనిషత్తులకు పరమతాత్పర్యార్థమై, వాటిలో గోప్యంగా తెలుపబడేది శరణాగతి - అనే తమ సిద్ధాంతాన్ని తమ శిష్యప్రశిష్యులకు ఈ గద్యలలో గుప్తంగా ఉపదేశించారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

వేదాన్తజ్ఞులిలే మహాపథమాక చ్చొల్లుకిఱ భక్తియైక్కాట్టిల్ ఇప్రపత్తిక్కు ఏ*న్ఱ*మెన్? ఎన్నిల్; అతు-అధికృతాధికారముమాయ్, దుష్కరముమాయ్, విళమ్బ్య ఫలప్రదముమాయ్, ప్రమాదసంభావనై యుళ్ళతుమాయ్, సాధ్యము మాయ్, స్వరూపానురూపమాయ్, ప్రాప్యత్తుక్కు విసదృశమాయిరుక్కుమ్. ఇతువో? ఎన్నాల్, అతుక్కు ఎతిర్త్తట్టామ్బిడి సర్వాధికారముమాయ్, సుకరము మాయ్, అవిళమ్బ్య ఫలప్రదముమాయ్, ప్రమాదసంభావనైయుమిన్ఱిక్కే, సిద్ధము మాయ్, స్వరూపానురూపముమాయ్, ప్రాప్యత్తుక్కు సదృశముమాయిరుక్కుమ్.

ఆనాల్, ఇవ్వుపాయమ్- వేదాన్తసిద్ధమో? అన్ఱో? ఎన్నిల్, యాజ్ఞికీయమాన ఉపనిషత్తిలే, "సత్యం తపో దమశ్శమో దానం ధర్మ: ప్రజననమగ్నయోఽగ్నిహోత్రం యజ్ఞో మానసమ్" ఎన్ఱు ఒన్ఱుక్కొన్ఱు ఉత్కృష్టమాక చ్చొల్లిప్పోన్ద, ఎల్లావ*న్ఱు*క్కుమ్ మేలాక, "తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్తమాహు:" ఎన్ఱు "తపస్సుక్కళిల్

వైత్తుక్కొణ్డు అతిరిక్తమాన తపస్సు ప్రపత్తి" ఎన్ఱ ఇతినుడైయ ఉత్కర్షమ్ శొల్లినీర్రు. అతుక్కుమేలే, "ధర్మజ్ఞసమయః ప్రమాణం వేదాశ్చ" ఎన్ఱ ప్రబలప్రమాణమాన ఆచార్యరుచి పరిగృహీతత్వమాకిఱ ఏనీర్రముమ్ ఇతుక్కుణ్డు. "వేదాశ్చ" ఎన్ఱ వేదముమ్ అప్రధానప్రమాణమామ్బడియితే వైదికపరిగృహీతత్వత్తిన్ ప్రామాణ్యాతిశయమిరుప్పతు. అళవుడైయరాయిరుప్పార్క్కు ఇతువే పోరుమాయినీర్రు ప్రామాణ్యత్తుక్కు. ఇతుతాన్ అళవిల్లాతార్క్కు వేదాన్తసిద్ధముమాయిరుక్కుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"ఉపనిషత్తులలో పరమాత్మను పొందడానికి సాధనమైన బ్రహ్మవిద్యగా ఘోషింపబడే భక్తికంటే ఈ ప్రపత్తికి గల వైలక్షణ్యం ఏమి?" - అని అంటే,

(1) ఉపాయభక్తి అనేది- వేదాన్ని అభ్యసించడానికి యోగ్యతను కల బ్రాహ్మణ-క్షత్రియ- వైశ్యులనే మొదటి మూడు వర్ణాలవారే అనుష్ఠించదగినది. ప్రపత్తిని ఎవరైనా అనుష్ఠించవచ్చు. (2) ఉపాయభక్తి, అనుష్ఠించడానికి కష్టమైన కర్మయోగం - జ్ఞానయోగం, వైరాగ్యం మొదలైనవానిని తప్పక అంగాలుగా కల్గినది అయినందువల్ల, తాను కూడా ఆచరించడానికి కష్టతరమైనందున, అల్పమైన జ్ఞానశక్తులను కలవారిచే అనుష్ఠించడానికి అరుదైనది. ఈ ప్రపత్తి అటువంటి అంగాలను ఎదురు చూడనిది కనుక, "భగవానుడు ఉపాయం అనే భావనారూపమైనది కనుక, అనుష్ఠించడంలో చాలా సులభమైనది. (3) ఉపాయభక్తి, ప్రారబ్ధఫలం ఇవ్వడం ఆరంభించిన కర్మలు ఏ జన్మలో ముగుస్తున్నాయో, ఆ జన్మయొక్క చివరిలోనే మోక్షాన్ని ఇస్తుంది. మోక్షాన్ని అనుగ్రహించే ఈ ప్రపత్తి, జన్మావసానంతోనే మోక్షాన్ని ఇస్తుంది. (4) ఉపాయభక్తిని, దాని అంగాలను అనుష్ఠించేటపుడు ప్రమాదాలు, లోపాలు ఏర్పడి, భక్తియోగానికి భ్రంశం కలిగే అవకాశం ఉన్నది. ప్రపత్తిలో ఆ విధంగా భ్రంశం కలిగే అవకాశం లేదు. (5) ఫలాన్ని ఇచ్చే (ఫలకరణమైన) సాధ్యోపాయంగా ఉండే భక్తిని సాధకుడు తన గొప్ప స్వప్రయత్నంద్వారా సాధించవలసి ఉన్నది. ప్రపత్తిలో ఫలాన్ని అనుగ్రహించే ఫలకారణమైన భగవానుడు ఎల్లప్పుడూ సిద్ధరూపుడై ఉంటాడు, కనుక అతడు సాధ్యకారణం కాదు; సిద్ధకారణం (6) ఉపాయభక్తిలో ఉపాసకుడు తన మోక్షానందానికి తాను ప్రయత్నించవలసి ఉన్నందున, భగవానుని ఆనందాన్నే ప్రధానమైన ఉద్దేశ్యంగా గ్రహించవలసిన రీతిలో అతనికి పరతంత్రమై ఉండే ఆత్మస్వరూపానికి అది తగినదిగా ఉంటుంది. తన ఆనందానికి తాను ప్రయత్నించ కుండా భగవానునే మోక్షోపాయంగా చేసికోవడంవల్ల ప్రపత్తి ఆత్మస్వరూపానికి

తగినదై ఉంటుంది. (7) పొందబోయే మోక్షానందంలో పోల్చినపుడు, అల్పశక్తిని కల మన ప్రయత్నంతో సాధింపబడే ఉపాయభక్తి తగని ఉపాయమై ఉంటుంది. ప్రపత్తిలో ఉపేయం, ఉపాయం- అనే రెండు భగవానుడే కనుక, ఉపేయానురూపమై ఉంటుంది. కనుక ఈ రీతిలో భక్తికంటే ప్రపత్తి ఏడు రీతులలో విలక్షణమైనది.

అయితే, భక్తివలె ప్రపత్తి కూడా వేదాంతాలలో ఎక్కడైనా చెప్పబడిందా! లేదా? అని అంటే, యాజ్ఞీయఉపనిషత్ అనే పేరును కల తైత్తిరీయ- నారాయణవల్లిలో **"సత్యం తపో దమః శమో దానం ధర్మః ప్రజననం అగ్నయః అగ్నిహోత్రం యజ్ఞో మానసం న్యాసో ద్వాదశ"** (తైత్తి.నారా- 40,50,51) (వాస్తవాన్ని పల్కడం, కాయక్లేశరూపమైన తమస్సు, బాహ్యేంద్రియ నిగ్రహరూపమైన దమం, అంతరింద్రియ నిగ్రహరూపమైన శమం, దానం, ధర్మం, ప్రజోత్పాదనం, అగ్నులు, అగ్ని హోత్రం, యజ్ఞం, మనస్సులో భగవానుని ధ్యానించడమనే మానసం అనబడే భక్తి, న్యాసమనబడే ప్రపత్తి- అనే పన్నెండు క్రమంగా ఉత్తరోత్తరం ఒకదానికంటే ఇంకొకటి గొప్ప ఉపాయాలు) అని ఒదాని కంటే ఇంకొకటి గొప్పది అని అంటూ సత్యం నుండి ఆరంభించి, మానసమనబడే భక్తివరకు గల ఉపాయాలను ప్రస్తావిస్తూ, చివరగా, **"తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్తమాహుః"** (తైత్తి.నారా-50) (అందువల్ల శరణాగతి అనే న్యాసాన్ని ఈ ఉపాయాలలో విలక్షణమైనది అని పల్కుతున్నారు) అని న్యాసమనబడే శరణాగతిని అంతకుముందు పల్కిన ఉపాయాలు అన్నిటికంటే గొప్పది అని పల్కడంద్వారా ప్రపత్తియొక్క గొప్పతనం తెలుపబడింది. అంతేకాక, **"ధర్మజ్ఞసమయః ప్రమాణం వేదాశ్చ"** (ఆపస్తంబధర్మసూత్రమ్) (ధర్మాన్ని తెలిసినవారి ఆచారమే ముఖ్య ప్రమాణం. వేదాలు కూడా ప్రమాణమే) అనే రీతిలో ధర్మాన్ని తెలిసినవారిలో గొప్పవారైన మన పూర్వాచార్యులు ఆదరించి పరిగ్రహించినది (ఆచార్య రుచి పరిగృహీతం) కావడం అనే గొప్పతనం ప్రపత్తికి ఉన్నది. ఈ ఆపస్తంబ ధర్మసూత్రంలో **"వేదాశ్చ"** (వేదంకూడా ప్రమాణమే) అనేచోట గల **"చ"** కారం అప్రాధాన్యాన్ని సూచిస్తున్నది కనుక, దానికి ముందు ప్రస్తావింపబడ్డ ధర్మజ్ఞులైన వైదికుల ఆచారం వేదం కంటే గొప్ప ప్రమాణమైకదా ఉన్నది. అందువల్ల విశాలమైన విజ్ఞానాన్ని కలవారికి శిష్టాచారమే ప్రపత్తిని తగిన ఉపాయంగా స్వీకరించడానికి చాలు. శిష్టాచారంలో అంతటి నమ్మికను లేనివారికి పూర్వం పల్కిన రీతిలో తైత్తిరీయ నారాయణవల్లిలో భక్తికంటే ప్రపత్తి గొప్పదిగా తెలుపబడినందువల్ల, దానిని ప్రమాణంగా గ్రహించి, ప్రపత్తి అనుష్ఠించదగినదై ఉన్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఆక, ఇప్పడి వేదాన్తసిద్ధముమాయ్, స్వరూపప్రాప్తముమాయ్, ఆచార్యరుచి పరిగృహీతముమాయ్, శరణ్యహృదయానుసారియుమాయిరుక్కైయాలే, అతిలుమ్ ఇతువే అనుష్ఠేయ మెన్నుమిడత్తై త్తమ్మై విశ్వసిత్తిరుక్కుమ్ సాత్వికర్ ఇప్పక్కవొణ్ణా తెన్ట పార్త్తు, తాముమ్ పెరియపెరుమాళుమ్ అఱిన్దతాక అనుసన్ధిత్తువిడ అమైన్దిరుక్క, తమ్ముడైయ పరమకృపైయాలే గద్యరూపేణ వెళిడుకిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో వేదాంతాలైన ఉపనిషత్తులలో తెలుపబడినదై, జీవుని పారతంత్ర్య మనే స్వరూపానికి అనురూపమైనదై, పూర్వాచార్యులు ఆదరించి అనుష్ఠించినదై, చరమశ్లోకాలలో శరణ్యుడైన భగవానునిచే తనకు అభిమతమని తెలుప బడినదైనందున, భక్తికంటే ప్రపత్తియే అనుష్ఠించదగినది- అనే విషయాన్ని తమపట్ల విశ్వాసాన్ని కల్గిన సాత్త్వికులైన శ్రీవైష్ణవులు గ్రహించి, అనుష్ఠించకుండా ఉండకూడదు- అని భావించిన శ్రీరామానుజులు తమకు శ్రీరంగనాథునకు మధ్య సంభవించిన సంభాషణరూపమైన ఈ శరణాగతిని, అన్యులకు వ్యక్తం చేయక పోయినా, "అందఱు ఉజ్జీవించాలి" అనే అపారకరుణతో "కారేయ్ కరుణై ఇరామానుశా" (కరుణలో మేఘాన్ని పోలిన శ్రీరామానుజా!) (ఇరామానుశ -25) అనే రీతిలో వర్షువలాహకంవలె, ప్రత్యుపకృతిని దేనినీ ఆశించని కరుణను కలవారై ఈ మూడు గద్యలను అనుగ్రహించారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతుతాన్ అవతరిత్తపడి ఎఱ్ఱనే? ఎన్నిల్, ఒరు తిరువుత్తిరత్తిరునాళిలే పెరు మాళుమ్ నాయ్చ్చియారుమ్ పుఱప్పట్టేటి అరుళానిఱ్ఱుమళివిలే, ఎమ్బెరుమానార్ ఎఱ్ఱున్దరుళి త్తిరువడిత్తొఱ్ఱనిన్దార్. అస్యా మవస్థాయామ్, తిరువుళ్ళత్తిలే సంసారభీతి నడైయాడ, తిరువడికళిలే విఱ్ఱున్దు శరణమ్బుక్కు, శరణమ్బుక్క ప్రకారత్తుక్కు ప్పాశురమిట్టపడి.

ముతలిలే, సంసారభయభీతరాయ్క్కొణ్డు పెరియనమ్బి శ్రీపాదత్తై ఆశ్రయిత్తపోతే పెరియపెరుమాళ్ తిరువడికళిలే శరణమ్ పుక్కిలరో ? "సకృదేవ" ఎన్టన్టో శరణ్యహృదయమిరుప్పతు; ఆన పిన్బు, "తత్తస్య సదృశం భవేత్" ఎన్టుమ్, "ఉన్నాలల్లాల్ యావరాలు మొన్టుమ్ కుఱై వేణ్డేన్" ఎన్టుమ్, "కళైవాయ్ తున్బమ్

కైయాళ్వాయ్ కైకణ్ మణిపోలేన్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే "ఉడైయవన్ ఉడైమైయై శెయ్తపడి శెయ్కిఱాన్" ఎన్ఱ ఆఱియిరుక్క ప్రాప్తమాయిరుక్క, తిరియట్టుమ్ ఇప్పోతు శరణమ్ పుకవేణ్డువానేన్? ఎన్ఱిల్; ఇవ్వళవు అఱియిరుక్క మాట్టాత తమ్ప్రాప్యత్వరైయాలే శరణమ్ పుకుకిఱార్. ఇతిఱే ఆళ్వార్కళుక్కుమ్ రీతి. అవర్కళై అడియొణ్ణుకిఱ ఆచార్యర్కళుక్కుమ్ ఇతువే రీతియామిత్త నైయన్ఱో? సంసారభీతియుమ్, ప్రాప్యరుచియుమ్ కనక్క క్కనక్క ఒరుకాల్ శరణమ్బుక్కాప్పోలే, ఒన్బతిన్ కాల్ శరణమ్ పుకుమిత్తనైయిఱే, ఇవర్కళ్. ఆక, సంసారనివృత్తిపూర్వకమాక కైఙ్కర్యసిద్ధిక్కు పెరియపెరుమాళ్ తిరువడికళిలే శరణమ్ పుకుకిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ గద్యత్రయం ఏవిధంగా అవతరించింది ? అని అంటే, -ఒక పంగుని మాసం ఉత్తరానక్షత్రంనాడు నమ్బెరుమాళ్ళు, శ్రీరంగనాచ్చియార్ కలసి ఒకే సింహాసనంలో వేంచేసి ఉండే సమయంలో, భగవద్రామానుజులు ఆ దివ్యదంపతుల శ్రీచరణాలను సేవించాలని వచ్చారు. ఆ సమయంలో శ్రీరామానుజుల మనస్సులో ఈ సంసారమండల జీవితంపట్ల భయం కల్గి, దివ్యదంపతుల శ్రీచరణసన్నిధిలో వాలి, శరణు వేడారు. ఆ శరణు పొందిన ప్రకారమే ఈ గద్యత్రయం.

ఇంతకుముందే సంసారభయంతో పెరియనంబి శ్రీపాదాలలో ఆశ్రయించిన సమయంలో, నంబి ద్వయాన్ని ఉచ్చరించగా, శ్రీరామానుజులు దానిని అనూచ్చారణం చేసినపుడే శరణు పొందినవారయ్యారు కదా ! "సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేతత్ వ్రతం మమ" (శ్రీరా-యుద్ధ- 18-33) (ఒకసారి శరణు పొందినవానిపట్ల - "నీకు నేను దాసుడను" అని ప్రార్థించేవాని పట్ల, అందఱు ప్రాణులపట్ల అభయాన్ని ఇస్తున్నాను. ఇది నా వ్రతం) అనే రీతిలో సర్వలోక శరణ్యుడైన శ్రీరాముడు శరణాగతిని ఒక మాఱు అనుష్ఠిస్తే చాలు- అనికదా భావించాడు. యథార్థస్థితి ఆ విధంగా ఉండగా, "శరైస్తు సంకులాం కృత్వా లంకాం పరబలార్దనః, మాం నయేద్యది కాకుత్స్థ: తత్తస్య సదృశం భవేత్" (రామా.సుంద-39-30) (శత్రువుల బలాన్ని నశింపజేసేవాడైన శ్రీరాముడు లంకను బాణాలతో కలతను పొందించి, నన్ను తీసికొని పోయేవాడైతే, ఆవిధంగా చేయడం అతనికే తగినది) అని అంటూ సీతాదేవి పల్కినట్లుగా, "ఉన్నిలల్లాల్ యావరాలుమ్ ఒట్టుమ్ కుఱై వేణ్డేన్" (నీనుండి తప్ప ఇంక ఎవరినుండి నేను నా

కోరికలను పొందాలని వేడను) (తిరువాయ్- 5-8-3) అని, "కళైవాయ్ తున్బమ్ కళైయాదొళివాయ్ కళైకణ్ మఱ్ఱిలేన్" (నా దుఃఖాన్ని నీవు తీర్చినా, తీర్చకపోయినా నా రక్షకునిగా నిన్ను తప్ప ఇంకొకరిని కలవాడను కాను) (తిరువాయ్ -5-8-8) అని ఆళ్వార్లు పల్కినట్లు, "స్వామి అయిన అతడు సొత్తు అయిన మనలను ఎపుడు స్వీకరించాలని అనుకుంటాడో, అపుడే స్వీకరించనీ" అని సహించి వేచి ఉండడమేకదా తగినది. అందువల్ల తిరిగి మళ్ళీ ఎందుకోసం శ్రీరామానుజులు శరణు పొందుతున్నారు ? అని అంటే, భగవానుడు త్వరగా మనలను పరిగ్రహించాలి" అనే త్వర వీరిని సహనాన్ని కల్గి ఉండేవారినిగా ఉండనీయనందున మళ్ళీ శరణు పొందుతున్నారు- అని చెప్పవచ్చు. ఆళ్వార్లుకూడా ఆవిధంగా త్వర కారణంగా పలు దివ్యదేశాలలో పలు మార్లు శరణు వేడారు కదా! వారిని అనుసరించే ఆచార్యులకుకూడా అదేకదా దారి. సంసారభయం, ప్రాప్యమైన పరమపదాన్ని పొందాలి- అనే కోరిక తీవ్రమైనపుడు అంతా, శరణు పొందినవారు కదా ఆళ్వార్లు. వీరు కూడా అదేరీతిలో ఈ సంసార జీవితంనుండి తొలగి, పరమపదంలో నిత్యకైంకర్యం పొందాలి- అనే భావంతో శ్రీరంగనాథుని శ్రీచరణాలలో (ఆర్తి కారణంగా) శరణు పొందుతున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతుతాన్ ద్వయత్తుక్కు వ్యాఖ్యానమాయిరుక్కిఱతు. ఇతిల్, ముతల్ చూర్ణియాలే - శరణమ్ పుకువార్క్కు శరణమ్ పుక యోగ్యతైయుళ్ళతు- కణ్ణళివఱ్ఱ ఉపేయరుచియుమ్, ఉపాయాధ్యవసాయము ముణ్డానాలాకైయాలే, తత్సిద్ధ్యర్థమాక ప్పిరాట్టితిరువడికళిలే శరణమ్ పుకుకిఱార్.

అతువెన్? "సకలఫలప్రదో హి విష్ణుః" ఎన్ఱు సర్వాపేక్షైకళుక్కుమ్ ఫలప్రదన్ అవనన్రో? ఆనపిన్ను, అన్ద యోగ్యతాసిద్ధిక్కుమాక అవన్ తిరువడికళిలే శరణమ్బుక త్తట్టెన్? ఎన్నిల్, "సుహృదం సర్వభూతానామ్" ఎన్గిఱపడియే సర్వభూత సుహృత్తాయిరుక్కిఱ ఈశ్వరనైయుమ్ నీరిలే నెరుప్పు క్కిళరుమాపోలే, "క్షిపామి", "న క్షమామి" ఎన్ఱ అపరాధజ్ఞరై ప్పణ్ణిప్పోన్ద నామ్ నేర్‌కొడునేరే నిన్ఱు శరణమ్బుక్కాల్ పూర్వవృత్తత్తుక్కు స్మారకమావుతో మెన్ఱు తమ్మై అఞ్జి, తమ్ తిఱత్తిల్ ఈశ్వరనుక్కుణ్డాన శీఱ్ఱత్తై ఆఱ్ఱుమవళుమాయ్, స్త్రీత్వప్రయుక్తమాన మార్దవత్తై యుడైయవళుమాయ్, మాతృత్వప్రయుక్తమాన కుడల్ తుడక్కైయుడైయళు మాయ్, ఇవర్కళ్ శొల్లుమ్ వార్తైయై శెవితాళ్ర్తు క్కేట్కుమవళుమాయ్, అవనై

త్తన్ భోగ్యత్తైయాలే తువక్కి క్కేట్పిక్కుమవళుమాయ్, అతక్కు మేలే ప్తనన్దయప్రజైక్కు త్తాయ్‌కీழ్ ఒతుఙ్గుకై ప్రాప్తమానవోపాతి స్వరూప్రాప్తైయుమా యిరుక్కైయాలే పిరాట్టితిరువడికళిలే శరణమ్ పుకుకిఱార్. నెడుఙ్గాలమ్ విషయప్రవణనాయ్ ప్పోన్ద ప్రజై నివృత్తనాన అన్దు పితావిన్బక్కల్ నేర్ ముకమ్ పార్త్తు చ్చెల్లుకై అరితాయ్, మాతావిన్బక్కల్ శెల్లుకై ఎళితాయిరుక్కుమిత్తే. ప్రథమత్తిల్ ఆశ్రయిక్కైక్కుఙ్గూడ ఇఱాయ్త్త ఇవర్ ఇవరై, ఆశ్రయత్త అనన్తరమ్ పణ్ణిన అపరాధఙ్గళైయుమ్ "క్షమస్వ" ఎన్దారిత్తే; అన్తఃపురపరికరమాకైయాలే.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అవతారికై మున్నిట్టవర్

ఆంధ్రవివరణం (భావదీపిక)

మొదటి చూర్ణిక

అవతారిక :- ఈ శరణాగతి గద్య ద్వయమంత్రానికి వ్యాఖ్యానరూపమైనది. అందులోని మొదటి నాల్గు చూర్ణికలు ద్వయం ప్రారంభంలో గల "శ్రీమత్" అనే పదానికి వివరణమై ఉన్నది. భగవానుని శరణంగా (ఉపాయంగా) పొందేవారికి ప్రాప్యమైన కైంకర్యంలో ఏ లోటు లేని పూర్ణమైన రుచి, "భగవానుడే ఉపాయం" అనే నిశ్చయబుద్ధి తప్పక ఉండాలి. శరణు పొందేవారికి ఈ రెండు యోగ్యతను కల్గిస్తాయి. ఇవి కల్గడంకోసం మొదటి చూర్ణికలో శ్రీరంగనాయకి శ్రీచరణాలలో శ్రీరామానుజులు శరణు పొందుతున్నారు.

ఈ సందర్భంలో ఈ క్రింది రూపంలో ఆక్షేపం (సందేహం) కలుగవచ్చు. **"దేవేంద్రః త్రిభువన మర్థమేకపింగః సర్వర్థిం త్రిభువనగాం చ కార్తవీర్యః, వైదేహః పరమం పదం ప్రపాద్య విష్ణుం సంప్రాప్తాః సకలఫలప్రదో హి విష్ణుః"** (విష్ణుధర్మమ్) (విష్ణువును ఆరాధించి ఇంద్రుడు ముల్లోకాలను, కుబేరుడు సంపదను, కార్తవీర్యుడు ముల్లోకాలలోని సమస్తవృద్ధి, జనకమహారాజు పరమపదాన్ని పొందారు. విష్ణువు కోరిన కోరికలను అన్నిటినీ ఇచ్చే ఉదారుడు కదా) అనే రీతిలో ఎవరు ఏయే ఫలాలను కోరినా ఆ ఫలాలను అన్నిటినీ ఇచ్చేవాడు భగవానుడైన విష్ణువు కదా! ఆవిధంగా ఉండగా, యోగ్యతను కల్గించే ఈ రెండిటిని గూర్చి (ఉపేయరుచి, ఉపాయాధ్యవసాయం) వీరు భగవానుని శరణు పొందవచ్చునుకదా!- (లక్ష్మీదేవిని ముందుగా శరణాగతి చేయడం ఎందుకు?) అనేది ఆ ఆక్షేపం. దానికి సమాధానం ఏమి?

అంటే- "భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్, సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతి మృచ్ఛతి" (గీత-5-29) (యజ్ఞాలను, తపస్సులను భుజించే వాడను, అన్ని లోకాలకు గొప్ప ఈశ్వరుడను, అన్ని జీవరాశులకు సుహృత్తును అయిన నన్ను తెలిసికొని శాంతిని పొందుతున్నాడు) అనే విధంగా భగవానుడు చేతనులందఱికి హితాన్ని కల్గించే సుహృత్తు. అయినా, "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు" (గీత-16-19) (నన్ను ద్వేషించే క్రూరులైన, మానవులలో అధములైన శుభం (మంచి) లేనివారిని సంసారంలోకి, అందులోను, ఆసురజాతిలోనికి ఎల్లప్పుడు పడదోస్తాను) అనే రీతిలో భగవదపచారాలను, "మద్భక్తం శ్వపచం వాఽపి నిందాం కుర్వంతి యే నరాః, పద్మకోటిశతేనాపి న క్షమామి వసుంధరే!" (వరాహ పురాణం) (భూదేవీ! చండాలుడైనా, అతడు నా భక్తుడైతే, వానిని ఎవరు నిందిస్తున్నారో, వారిని నేను కోట్లాది పద్మాల కాలం-అంటే-చాలా కాలం గడిచినా క్షమించను) అనే క్రమంలో భాగవతాపచారా లను చేతనుడు (జీవుడు) చేసేటపుడు, సహజంగా కరుణను కల భగవానునకుకూడా, నీటిలో నిప్పు జ్వలించేటట్లుగా, తీవ్రమైన కోపం కల్గుతుంది. అందువల్ల ఇటువంటి దోషాలను చేసిన జీవుడు, భగవానుని ముందు నేరుగా నిలచి శరణు వేడితే, ఆ జీవుడు చేసిన అపరాధాలు భగవానుని మనస్సులో పడి, అతనికి కోపమే కల్గుతుంది కనుక, ఆ కోపాన్ని తీర్చి, ఆ జీవుని భగవానునితో చేర్చే పురుషకారస్వరూపిణి అయిన లక్ష్మీదేవిని పురస్కరించుకొనే శరణు పొందాలి. ఇందువల్లనే భగవద్రామానుజులు కూడా, తమ దోషాలను గమనించినందువల్ల భగవానునకు కలిగే కోపాన్ని తీర్చేది, పారతంత్ర్యమే స్వరూపంగా కల్గినది, స్త్రీలలో ఉత్తమురాలు అయినందువల్ల (వైలక్షణ్యాన్ని) పరత్వాన్ని కల్గినది, లోకానికి అంతటికి తల్లి అయినందువల్ల కల్గిన కాదనలేని గర్భసంబంధాన్ని కల్గినది, "శ్రుణోతి ఇతి శ్రీః" (చేతనుల విన్నపాలను వింటుంది కనుక "శ్రీ:" అనబడుతున్నది) అనే శ్రీశబ్దవ్యుత్పత్తినిబట్టి చేతనులు పలికే మాటలను చెవి ఒగ్గి వినేది, "శ్రావయతి ఇతి శ్రీ:" (చేతనులు విన్నపించే మాటలను భగవానునకు వినిపిస్తుంది కనుక "శ్రీ:" అనబడుతున్నది) అనే వ్యుత్పత్తి ప్రకారం భగవానుని తన భోగ్యతతో తనపట్ల అభినివేశాన్ని కలవానినిగా చేసి, జీవుల విన్నపాలను వినిపించేది, అంతేకాక, చంటిబిడ్డను తల్లి ఒడిలోనే ఉండదగినది కనుక, మన స్వరూపానికి తగిన సంబంధాన్ని కల్గినదైనందువల్ల, లక్ష్మీదేవి శ్రీచరణాలలో తమకు యోగ్యత

కల్గడంకోసం శరణు పొందడం తగినదే. అనాది కాలంగా తల్లిదండ్రులను విడచి వారికి దూరమై, అన్యవిషయాలలోనే అభినివేశాన్ని కల్గి ఉండే ఒక కుమారుడు, కొంతకాలమైన తరువాత వాటినుండి తొలగినపుడు, తన తండ్రి వద్దకు నేరుగా వచ్చినా, అతనితో మాటలాడడం అసాధ్యమై (అరుదై), తల్లి వద్ద పల్కడం సులభమై ఉంటుంది కదా. అదే రీతిలో మొదట భగవానుని సాక్షాత్తుగా ఆశ్రయించడానికి భయపడిన వీరు, తల్లిని ఆధారంగా చేసికొని ఆమెను ఆశ్రయించిన తరువాత ఆమె యొక్క బలంతో "నేను చేసిన పాపాలను అన్నిటిని క్షమించాలి" అని 11వ చూర్ణికలో భగవానుని సన్నిధిలో ప్రార్థిస్తున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానావతారిక ఆంధ్రవివరణం (భావదీపిక) సంపూర్ణం

ఇక, శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్యలోని అవతారికలోని కొన్ని విశేషాలు విన్నపింప బడుతున్నాయి.

రెండు ఖండాల రూపంలో ఉన్నందున, ద్వయమంత్రం, క్రమంగా ఉపాయాన్ని మొదటి ఖండంలో, ఉపేయాన్ని రెండవ ఖండంలో వివరిస్తున్నది; ఆ మంత్రం శరణాగతిగద్య ద్వారా వివరింపబడుతున్నది. లక్ష్మీదేవిని శరణు పొంది, ఆమె పలికే **"అఞ్జేల్"** (భయపడకు) అనే మాటను పొందడాన్ని తెలిపే మొదటి నాల్గు చూర్ణికలు ద్వయంలోని **"శ్రీమత్"** అనే పదంయొక్క వివరణం. భగవానుడు జగత్పిత కనుక మన అపరాధాలను చూచి, కోపాన్ని పొందుతాడు కాబట్టి, అతడు దరిచేరడానికి దుర్లభుడు. కాని, లక్ష్మీదేవి, తల్లియై, వాత్సల్యాన్ని నిండుగా కల్గినదై, జీవుని భగవానునితో చేర్చే పురుషకారభూత కనుక, తాము భగవానుని శరణు పొందడం నెఱవేరడం కోసం ముందుగా ఈమెను శ్రీరామానుజులు ప్రార్థిస్తున్నారు.

శ్రుతప్రకాశికాచార్యులవారు ఇంకొక రీతిలోకూడా అవతారికను ఈ క్రింది రీతిలో ప్రసాదించారు.

పూర్వాచార్యులు, మొదట పిరాట్టిని పరమపురుషకారంగా శరణు పొంది, ఆమె సమక్షంలోనే అష్టాక్షరీమహామంత్రంలో భగవానుని వద్ద స్వరూపానికి తగిన పురుషార్థాన్ని, దానికి తగిన ఉపాయాన్ని ప్రార్థించి, లక్ష్మీదేవి అనుమతితో ద్వయాన్ని అనుసంధించాలి- అనే క్రమాన్ని అనుసరించడాన్నిబట్టి, శ్రీరామానుజులుకూడా ముందుగా లక్ష్మీదేవిని శరణు పొందుతున్నారు- అని కూడా చెప్పవచ్చు.

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శరణాగతిగద్యమ్

మూలము

1. ఓమ్. భగవన్నారాయణాభిమతానురూప స్వరూపరూపగుణ విభవైశ్వర్య శీలాద్యనవధికాతిశయాఽసఙ్ఖ్యేయ కల్యాణగుణగణాం, పద్మవనాలయాం, భగవతీం, శ్రియం, దేవీం, నిత్యానపాయినీం, నిరవద్యాం, దేవదేవదివ్య మహిషీమ్, అఖిలజగన్మాతరమ్, అస్మన్మాతరమ్, అశరణ్యశరణ్యామ్, అనన్యశరణ శ్శరణమహం ప్రపద్యే.

భగవత్+నారాయణ = జ్ఞానశక్తిబలైశ్వర్యాది సకలకల్యాణగుణ పరిపూర్ణుడైన నారాయణునకు, అభిమత+అనురూప = ఇష్టంగాను, తగినవిగాను ఉండే, స్వరూప రూపగుణవిభవ = స్వరూపం, విగ్రహం, విగ్రహ గుణాలు, విభూతులు- అనే వీటిని, ఐశ్వర్య శీల+ఆది = ఐశ్వర్యం, సౌశీల్యం మొదలైన, అనవధిక+ అతిశయ= ఎల్ల లేని గొప్పతనాన్ని కల, అసంఖ్యేయ = లెక్కలేనన్ని, కల్యాణగుణగణామ్ = కల్యాణగుణాల సమూహాలను కల్గినది, పద్మవన + ఆలయామ్ = కమలవనాన్ని వాసస్థానంగా కల్గినది, దేవీం = గొప్ప కాంతితో నిండిన రూపాన్ని కల్గినది, నిత్య+అనపాయినీం = (భగవానుని) ఏనాడూ విడిచిపెట్టి ఉండనిది, నిరవద్యాం= (దోషాలను లేనిది) పరిశుద్ధిని కల్గినది, దేవదేవదివ్యమహిషీం = దేవాధిదేవుడైన భగవానుని దివ్యమహిషి, అఖిలజగత్+ మాతరం=అన్నిలోకాలకు తల్లి, అస్మత్+మాతరం = (విశేషించి) మాకు తల్లి, అశరణ్యశరణ్యాం= ఏ దిక్కు లేనివారి గొప్ప దిక్కు అయిన, శ్రియం = లక్ష్మిని (శ్రీరంగ నాయకిని), అనన్యశరణః అహం= వేఱు గతి లేనివాడనైన నేను, శరణం ప్రపద్యే = శరణు పొందుతున్నాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(భగవన్నారాయణ) భగవచ్ఛబ్దత్తాలే "వినా హేయైర్గుణాదిభిః" ఎన్గిఱపడియే హేయసమ్బన్ధరహిత పూర్ణషాడ్గుణ్యత్తై చ్చొల్లుకిఱతు. "జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్య

శేషతః, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిః" ఎన్నక్కడవతితే. ఇత్తాల్ - పయిరుక్కు నీర్నిలైపోలే పర్వాత్మాక్కళుక్కుజ్గూడ ఉజ్జీవనహేతువాన గుణపూర్ణనాయ్, పిఱరుడైయ దోషమ్ తట్టాతవడియాన హేయరాహిత్యత్తైయు ముడైయవనెన్గిఱతు.

(నారాయణ) భగవచ్ఛబ్దత్తిలే సర్వముమిల్లైయో ? ఇని నారాయణశబ్దాపేక్షై ఎన్? ఎన్నిల్, "అన్యత్ర వ్యుపచారతః" ఎన్గిఱపడియే భగవచ్ఛబ్దత్తుక్కుమ్ బ్రహ్మశబ్దత్తోపాతి వ్యక్త్యన్తరజ్ఞళిలే ఔపచారికమాకవాకిలుమ్ ప్రయోగముణ్డు. అతువుమన్టియే అవన్యపరమాన నారాయణానువాకపిద్దమాయ్, యోగరూఢియాలే నారాయణ శబ్దమ్ సర్వేశ్వరనుక్కే వాచకమ్. అత్తాలే విశేషిక్కిఱతు. ఆక, "భగవన్నారాయణ" ఎన్ఱు సమస్తకల్యాణగుణాత్మకనాయ్, ఉభయవిభూతినాయకనాక సర్వేశ్వరనై చ్చొల్లిన్ఱాయ్త్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(భగవన్నారాయణ) "మైత్రేయ: భగవచ్ఛబ్ద: సర్వకారణకారణే, సంభర్తేతి తథా భర్తా భకారోఽర్థద్వయాన్విత:, నేతా గమయితా స్రష్టా గకారార్థ స్తథా మునే!, ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశస: శ్రియ:, జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా, వసంతి తత్ర భూతాని భూతాత్మన్యఖిలాత్మని, స చ భూతేష్వశేషేషు వకారార్థ స్తతోఽవ్యయ:, జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషత:, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభి:, ఏవ మేష మహాశబ్దో మైత్రేయ! భగవానితి, పరమబ్రహ్మ భూతస్య వాసుదేవస్య నాన్యగ:, తత్ర పూజ్యపదార్థోక్తి పరిభాషాసమన్విత:, శబ్దోఽయం నోపచారేణ త్వన్యత్ర వ్యుపచారత:". (విష్ణుపు.6-5-72, 78) (మైత్రేయా! "భగవాన్" అనే శబ్దం సర్వకారణాలకు కారణభూతుడైన సర్వేశ్వరుని విషయంలో వ్యవహరింపబడుతున్నది భకారం. ప్రకృతిని కార్యదశను పొందించేవాడు, స్వామి- అనే రెండు అర్థాలతో కూడినది. ఓ మునీ! ఆ విధంగానే, రక్షించేవాడు, సంహరించే వాడు, సృష్టించేవాడు - అనేది గకారం యొక్క అర్థం. సంపూర్ణమైన ఐశ్వర్యం, వీర్యం, యశస్సు, సంపద, జ్ఞానం, వైరాగ్యం- అనే ఈ ఆఱు గుణాలకు "భగ" అనే పదం వాచకం. భూతాలను శరీరంగా కల్గినవాడు, అన్నిటికి ఆత్మయైన వాడైన అతనిలో భూతాలు నివసిస్తున్నాయి. అతడు అన్ని భూతాలలోను నివసిస్తున్నాడు. అందువల్ల నాశం లేనివాడైన భగవానుడు వకారానికి అర్థమై ఉన్నాడు. హేయాలైన త్రిగుణాలు మొదలైనవానితో చేరని జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం, వీర్యం, తేజస్సు-

అనే ఆఱు గుణాలు "భగవాన్" అనే శబ్దంతో తెలుపబడుతున్నాయి. మైత్రేయా! ఈవిధంగా "భగవాన్" అనే ఈ గొప్ప శబ్దం పరబ్రహ్మమైన వాసుదేవునకే అన్వయిస్తుంది. ఇంకొకరికి అన్వయించదు. "పూజించదగినది- అనే పదార్థాన్ని తెల్పుతున్నది"- అనే పరిభాషతో కూడిన ఈ శబ్దం అతని విషయంలో ఔపచారికంగా వ్యవహరింపబడడం లేదు. మిగిలిన విషయాలలో ఔపచారికంగా అంటే - అముఖ్యంగా వ్యవహరింపబడుతున్నది) అనే శ్రీవిష్ణుపురాణంలో శ్రీపరాశరమహర్షి పల్కినట్లుగా, "భగవాన్" అనే పదం హేయగుణాలు ఏమీ లేకుండా, జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం, వీర్యం, తేజస్సు- అనే ఆఱు గుణాలతో కూడినవాడు భగవానుడు-అని తెల్పుతున్నది. దీనివల్ల పైరుకు నీటిప్రదేశంవలె, ఆత్మలన్నీ ఉజ్జీవించడానికి తగిన గుణాలతో పూర్ణుడు, ఇతరుల దోషాలు ఏవీ తనకు సోకని రీతిలో హేయరాహిత్యాన్ని కలవాడు భగవానుడు - అని భావం.

(నారాయణ) -"భగవాన్" అనే పదంతో భగవానుని గొప్పతనాలను అన్నిటిని చెప్పదగి ఉండగా, మళ్ళీ "నారాయణ" అనే ఈ పదాన్ని ప్రయోగించడం ఎందుకు? భగవచ్ఛబ్దంతో అన్నీ చెప్పబడడంలేదా? - అని అంటే, పూర్వం ప్రస్తావించిన విష్ణుపురాణ వాక్యానుసారం బ్రహ్మశబ్దంవలె "భగవాన్" అనే శబ్దాన్ని కూడా మిగిలిన వారి విషయంలో ఔపచారికంగా ప్రయోగించే వాడుక ఉన్నది. ఆ కొఱతలు ఏమీ లేకుండా, భగవానునకు ఒక్కనికే నియతంగా ప్రయోగింపబడేది -"నారాయణ" అనే శబ్దం. ఇది, వేఱెవ్వరిని నిర్దేశించని నారాయణానువాకంలో పలుమార్లు ఘోషింపబడింది. యోగం ద్వారా (ధాత్వర్థం ద్వారా), రూఢి ద్వారా- "నారాయణ" శబ్దం భగవానుని మాత్రమే నిర్దేశిస్తుంది. అందువల్ల "భగవాన్" అని అనడంతో నిలువకుండా "నారాయణ" అనే పదాన్ని ప్రయోగించారు. "భగవాన్" అనే పదంతో ముందు తెల్పిన రీతిలో అన్ని కల్యాణగుణాలను కలవాడు- అని తెలుపబడుతున్నది. "నార" శబ్దంతో నిత్యవిభూతి, లీలావిభూతి- అనే రెండు విభూతులు తెలుపబడడం వల్ల, "నారాయణ" అనే పదం ఉభయవిభూతినాథుడనే అర్థాన్ని తెల్పుతున్నది. "భగవన్నారాయణశబ్దౌ గుణవిభూతిపౌష్కల్యవరౌ ద్విషట్కాష్టార్ణయో రపి తత్సాహిత్యజ్ఞానపరౌ చ"- భగవచ్ఛబ్దంతో "ఓమ్ నమో భగవతే వాసుదేవాయ" అనే ద్వాదశాక్షరీమంత్రాన్ని, "నారాయణ" శబ్దంతో "ఓమ్ నమో నారాయణాయ" అనే అష్టాక్షరీమహామంత్రాన్ని తెలిపి, ఈ మంత్రాలలోకూడా పిరాట్టియొక్క సంబంధాన్ని అనుసంధించాలి- అనే అర్థం తెలుపబడుతున్నది- అని శ్రీశ్రుతప్రకాశికా

చార్య స్వామివారి వ్యాఖ్య. భగవచ్ఛబ్దంతో గుణపూర్తి, నారాయణ శబ్దంతో విభూతి పూర్తి అనుసంధింపబడుతున్నది- అని కూడా చెప్పవచ్చునని ఆ వ్యాఖ్యలో తెలుప బడింది. శ్రీదేశికులుకూడా, "భగవన్నారాయణ శబ్దాభ్యామ్... ఉభయలింగత్వం, ఉభయవిభూతిత్వం చ ఖ్యాప్యతే"- భగవచ్ఛబ్దంతో భగవానుని కల్యాణగుణ పూర్తి, హేయగుణ రాహిత్యమనే ఉభయలింగాలను (రెండు చిహ్నాలను) కలవాడు- అని తెలుపబడుతున్నదని, నారాయణశబ్దంతో ఉభయవిభూతినాథత్వం తెలుపబడు తున్నదని తమ వ్యాఖ్యలో తెలిపారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

పిరాట్టితిరువడికళిల్ శరణమ్ పుకుకిఱారాకిల్, ఇవ్విడత్తిల్ ఇతు శొల్లవేణ్డుకిఱ తెన్? ఎన్నిల్, ఆశ్రిత్తుక్కు సహ్యమ్పోలేయుమ్, విరైనిలత్తుక్కు ఏరిక్కట్టుప్పోలే యుమ్, ఇవళుడైయ కల్యాణగుణఙ్గళుక్కడియాన కల్యాణగుణయోగత్తైయుమ్, ఇవళుడైయ విభూతిక్కడియాన ఉభయవిభూతియోగత్తైయుమ్ శొల్లుకిఱతు. అవనై చ్చొన్నపోతు శ్రీమాన్ ఎన్నవేణ్డినవోపాది, ఇవళై చ్చొల్లుమ్పోతుమ్ "విష్ణుపత్నీ" ఎన్నవేణ్డియిఱేయిరుప్పతు, నిరూపకత్తైయొళ్ళీయ నిరూప్యత్తుక్కు స్థితియిల్లాత వోపాది, నిరూప్యత్తైయొళ్ళీయ నిరూపకత్తుక్కుమ్ స్థితి యిల్లైయే.

(అభిమత) ఏవంవిధనాయిరున్దుళ్ళ ఇవనుక్కు అభిమతమాయిరుక్కై.

(అనురూప) రాజాక్కళ్ నీచప్రకృత్యాక్కైయిలే తువళుమాపోలే, అభిమత మేయాకిలుమ్ అవనురూపమా యిరుప్పన ఉణ్డు. అఙ్గనన్నిక్కై, "ఉనక్కేఱ్ఱుమ్" ఎన్నుమ్బడియే అనురూపమాయిరుక్కై. ఇప్పడి అభిమతమాయ్, అనురూపమా యిరుక్కిఱవై ఎవై? ఎన్నిల్, స్వరూపరూప రూపగుణవిభవైశ్వర్య శీలాదికళ్.

స్వరూపమ్ అవనుక్కు అభిమతమాయిరుక్కై యావతు- ఇవళ్ స్వరూపమ్ తన్ స్వరూపత్తుక్కు ధారకమాయిరుక్కై. రావణన్ మాయాశిరస్సై క్కాట్టిన పోతుమ్, ఇన్ద్రజిత్తు మాయాసీతైయై క్కాట్టినపోతుమ్, ఇరువరుమ్ మెయ్యెన్ఱు భ్రమిక్కచ్చెయ్‌తే అన్యోన్యమ్ ధరిత్తు క్కిడన్ద విడమ్ స్వరూపసత్తైయాలిఱే. అవన్ స్వరూపమ్ ఇవళుక్కు ధారకమాకిఱతు- స్వరూపత్తాలే. ఇవళ్ స్వరూపమ్ అవనుక్కు ధారకమాకిఱతు- అభిమతత్వత్తాలే. అనురూపమాకైయావతు- "యథా సర్వగతో విష్ణుస్తథైవేయమ్" ఎన్ఱుమ్, "త్వయా చ విష్ణునా యుక్తో రామస్య భవతీ", "తనైవోచితయా" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే ఇవళుడైయ స్వరూపమ్ అవనోడొక్క చ్చొల్లలామ్బడియిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

శ్రీరామానుజులు, పిరాట్టి (లక్ష్మీదేవి) శ్రీచరణాలలో శరణు పొందే ఈ సందర్భంలో "భగవన్నారాయణ" అని అంటూ భగవానుని సంబంధాన్ని ఎందుకోసం తెల్పుతున్నారు? అని అంటే, కావేరీనదీప్రవాహానికి మూలంగా సహ్యపర్వతం ఉన్నట్లే, పంటభూమికి (సస్యక్షేత్రానికి) నీటిని అందించే ఏటిగట్టు మూలంగా ఉండేటట్లే, ఈ పిరాట్టియొక్క కల్యాణగుణాలకు భగవానుని కల్యాణగుణాలే మూలం- అనే విషయాన్ని, ఉభయవిభూతులు అతని సొత్తు కనుక, అతని పత్ని అయిన ఈమెకుకూడా అవి సొత్తు అనే విషయాన్ని తెలుపడంకోసం ఈ పదాలను ప్రయోగిస్తున్నారు. "ఏష నారాయణ: శ్రీమాన్ క్షీరార్ణవనికేతన:, నాగపర్యంక ముత్సృజ్య హ్యాగతో మధురాం పురీమ్" (హరివంశం -113-62) (పాలసముద్రంలో పరుండి ఉండేవాడైన ఈ శ్రీమన్నారాయణుడే ఆదిశేషుడనే పడుకను వీడి మధురానగరానికి వచ్చాడు) అనే రీతిలో అతనిని గూర్చి పలికేటపుడు "శ్రీమాన్" అని అంటూ లక్ష్మీదేవిసంబంధాన్ని పురస్కరించుకొని పలికేటట్లే, "అస్యేశానా జగతో విష్ణుపత్నీ" (యజు.4-4-12) (ఈ లోకానికి ఈశ్వరి, విష్ణువునకు పత్ని) అనేటట్లుగా ఈమెనుగూర్చి పలికేటపుడు భగవానుని పురస్కరించుకొని నిర్దేశించేటట్లుగాకదా ఉంటుంది. ఈమె (లక్ష్మీదేవి) ఇతని స్వరూపాన్ని నిరూపించే అసాధారణ ధర్మమై ఉంటుంది. అందువల్ల, అతడు, ఈమెను విడచిపెట్టి ఉండడు. అదే రీతిలో, ఈమెచే (లక్ష్మీదేవిచే) నిరూపింపబడే అతనిని- (భగవానుని) విడచి అతనిని నిరూపించే ధర్మమైన ఈమె ప్రత్యేకంగా ఉండదు.

"అహంతా బ్రహ్మణ స్తస్య సాఽహ మస్మి సనాతనీ, ఆత్మా స సర్వభూతానా మహంభూతో హరి: స్మృత:, అహంతా వినాఽహం హి నిరుపాఖ్యో న సిద్ధ్యతి, అహమర్థం వినాఽహంతా నిరాధారా న సిద్ధ్యతి" (లక్ష్మీతంత్రమ్ 2-12-13) (సనాతనురాలనైన నేను పరబ్రహ్మ అయిన శ్రీభగవానునకు అహంతయై (నేను అనే స్వభావమై, ధర్మమై) ఉన్నాను. సర్వభూతాలకు ఆత్మ అయిన హరి అహంభూతుడై (ధర్మియై) ఉన్నాడు. అహంతను విడచి (ధర్మిని విడచి అహమర్థం (ధర్మం) అనేది పేరు లేనిదై, సిద్ధించదు. అహమర్థాన్ని విడచి అహంత (ధర్మ) ఆధారం లేనిదై సిద్ధించదు) అని ఈ అర్థం లక్ష్మీతంత్రంలో లక్ష్మీదేవిచేతనే స్వయంగా చెప్పబడిందికదా. "ఈవిధంగా ఒకరిని పురస్కరించుకొని ఇంకొకరిని నిరూపించవలసి ఉంటే అన్యోన్యాశ్రయదోషం రాదా ?" అనే ఆక్షేపాన్ని లేవనెత్తి,

"కాంతిని, కాంతిని కల వస్తువులను ఒకదానిని పురస్కరించుకొని ఇంకొకరిని నిరూపించడం ప్రమాణంలోను, లోకవ్యవహారంలోను ఉన్నది కనుక, ఈ దోషం రాదు" అని శ్రీదేశికులు తమ వ్యాఖ్యలో తెలిపారు. లక్ష్మీదేవి కాంతివలె విశేషణభూతయై ఉంటుంది. భగవానుడు సూర్యునివలె కాంతికి ఆధారభూతుడైన విశేష్యభూతుడై ఉంటాడు- అనే విషయం శ్రీరామాయణంలో "భాస్కరేణ ప్రభా యథా" అని ఇరువురిచేత తెలుపబడింది కదా !

(అభిమత) ఇటువంటి నారాయణునకు చాలా ఇష్టమై ఉంటుంది లక్ష్మీదేవి- అనే విషయం దీనిచే తెలుపబడుతున్నది.

(అనురూప) పిరాట్టి (లక్ష్మీదేవి) భగవానునకు చాలా ఇష్టురాలై ఉండడంతో పాటు, చాలా అనురూపంగా- తగినదిగా- ఉంటుంది- అని దీనిచే తెలుపబడు తున్నది. ప్రభువులకు పలువురు పత్నులు ఉన్నా, వారిలో కొందఱు చాలా ఇష్టమైనవారైనా, వారు హీనకులంలో పుట్టినవారై ఉంటే ఆనురూప్యాన్ని- కులాన్నిబట్టి తగి ఉండడం అనే స్వభావాన్నికల్గి -ఉండరు. ఆవిధంగా కాకుండా, "ఉనక్కే ఉయ్కుమ్ కోలమలర్ ప్పావై" (నీకు తగినదైన, అందమైన లక్ష్మీదేవి) (తిరువాయ్) (10-10-6) అనే రీతిలో భగవానునకు చాలా తగినదియై లక్ష్మీదేవి ఉంటుంది- అని భావం. ఈ రీతిలో చాలా ప్రియంగాను, తగినదిగాను ఉండడం. లక్ష్మీదేవియొక్క ఏ అంశాలలో ? అని అంటే- స్వరూపం, రూపం, గుణాలు, విభవం, ఐశ్వర్యం, శీలం మొదలైన అన్ని అంశాలలో- అని అంటున్నారు. భగవానునకు ఈమె స్వరూపం చాలా ప్రియంగా ఉండడం అంటే - ఈమె స్వరూపం అతని స్వరూపాన్ని ధరింపజేసేటట్లుగా ఉండడం. రావణుడు సీతవద్ద శ్రీరాముని మాయాశిరస్సును చూపించి, "శ్రీరాముడు మరణించాడు" అని పల్కినా, ఇంద్రజిత్తు రామునివద్ద మాయాసీతను చూపించినపుడు- సీతారాములు ఇరువురు తమ మనుష్యావతారాలకు తగినట్లుగా వాటిని నిజమని భ్రమించినా, వారు ప్రాణధారణను చేయడం, వారు ఇరువురు నిజానికి మరణించనందువల్లనేకదా. భగవానుని స్వరూపం ఈమె ప్రాణాలను ధరింపజేయడం అంటే,- అంతర్యామియై ఉండి, ఈమెను రక్షించడం. ఈమె స్వరూపం అతనిని ధరింపజేయడం- అది అతనికి చాలా ప్రియమై ఉండడంవల్ల, స్వరూపతः కాదు. ఈమె స్వరూపం అతని స్వరూపానికి అనురూపమై ఉండడం అంటే- "నిత్యైవైషా జగన్మాతా విష్ణోः శ్రీరనపాయినీ, యథా సర్వగతో విష్ణుः తథైవేయం ద్విజోత్తమ !" (విష్ణు. పు. 1-8-

17) (జగన్మాతయై, విష్ణువునకు సంపదయై, క్షణం కూడా విశ్లేషించలేనిదైన ఈ లక్ష్మీదేవి నిత్యయే. ఓ బ్రాహ్మణోత్తమా! ఏ విధంగా భగవానుడు సర్వవ్యాపియై ఉన్నాడో, ఆ విధంగానే ఈమెకూడా సర్వవ్యాపియై ఉన్నది) అని, "త్వం మాతా సర్వలోకానాం దేవదేవో హరిः పితా, త్వయైవ విష్ణునా చాంబ ! జగద్వ్యాప్తం చరాచరమ్" (విష్ణు.పు. 1-9-126) (దేవీ ! లోకాలన్నిటికి నీవు తల్లివి. దేవదేవుడైన హరి తండ్రి. నీచే, విష్ణువుచే ఈలోకం వ్యాపింపబడింది) అని, "యుక్తా రామస్య భవతీ ధర్మపత్నీ యశస్వినీ, ప్రతిసందిశ మాం దేవి ! గమిష్యే యత్ర రాఘవः" (శ్రీరామా - యుద్ధ- 116-47) (దేవీ ! నీవు శ్రీరామునకు తగినదానివై, ధర్మపత్నివై, గొప్ప కీర్తిని కలదానివై ఉన్నావు. నన్ను దూతగా పంపు. నేను శ్రీరాముని వద్దకు వెళ్ళగలను) అని, "స్వవైశ్వరూపేణ సదాఽనుభూతయాప్యపూర్వవత్ విస్మయ మాదధానయా, గుణేన రూపేణ విలాసచేష్టితైः సదా తవైవోచితయా తవ శ్రియా" (స్తోత్రరత్నం - 38) (తన విశ్వరూపస్థితిలో ఎల్లప్పుడు అనుభవింపబడినా, గుణాలతో, రూపసౌందర్యంతో, అందమైన లీలలతో నిత్యనూతనంగా భాసించి, ఆశ్చర్యాన్ని కల్గించేదై, పరవ్యూహవిభవాది రూపాలలో అన్నిటిలో నీకే తగినదై, నీకు సంపదయై ఉండే లక్ష్మీదేవితోపాటు) అనే రీతిలో భగవానుడు అంతటా వ్యాపించి ఉండేటట్లే, ఈమె కూడా అంతటా వ్యాపించి ఉంటుంది- అని పలికేటట్లు ఉండడం- (గద్యవ్యాఖ్యానాన్ని అనుగ్రహించిన పెరియవాచ్చాన్‌పిళ్ళై తాము రచించిన పరందరహస్యమనే గ్రంథంలో తిరుమంత్రంలోని అకారంయొక్క అర్థాన్ని వివరించేటపుడు, ఈమె అణుస్వరూపిణి అయినా, అఘటిత ఘటనాశక్తిద్వారా భగవానుని స్వరూపం ఉండే చోట అంతా వ్యాపించి ఉంటుంది- అని ప్రమాణాలను చూపి నిర్వహించిన ప్రకారం ఇక్కడ అనుసంధేయం. శ్రీవిష్ణుపురాణ వ్యాఖ్యానంలో ఎఱ్ఱాప్రగ్గడ కూడా ఈమె స్వరూపవ్యాప్తిని గూర్చి ఈ రీతిలోనే అనుగ్రహించారు. అని శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ వివరించారు.)

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(రూప) స్వరూపత్తై చ్చొన్న అనన్తరమ్ స్వరూపగుణజ్ఞర్కై చ్చొల్ల ప్రాప్తమా యిరుక్క, విగ్రహత్తై చ్చొల్లిన్‌ఱ్ఱు- స్వరూపత్తుక్కుమ్, స్వరూపాశ్రయమాన గుణజ్ఞుక్కుమ్ ప్రకాశకమాకైయాలే. స్వరూపమ్ అభిమతమాకానిన్ఱాల్, రూపమ్ అభిమతమెన్నుమిడమ్ శొల్లవేణ్డావితే. అతుతాన్ స్వరూపాశ్రయమెన్ఱితే అభిమతమాయిన్‌ఱ్ఱు. రూపమ్ అభిమతమాకైయావతు- "అకలకిల్లేనిత్తైయుమ్"

ఎన్ను అవళ్ తుణుక్కు త్తుణుక్కెన్నుమ్బడియానవనన్తాన్ మేల్ విళుమ్బుడియా యిరుక్కై. "మెల్లియల్తోళ్ తోయ్న్దాయ్", "మామలర్ మజ్జై మణవోక్కముణ్డాన్" ఎన్ను అవనుక్కు "ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్" ఇవళ్ వడివే యాయితేయిరుప్పతు. అనురూపమాకైయావతు- శీలత్తాలుమ్, వయస్సాలుమ్, వృత్తత్తాలుమ్ తుల్యమాయిరుక్కై.

(గుణ) రూపానన్తరభావిత్వత్తాలే ఇతు సౌన్దర్యాదికళాకక్కడవతు. రూపత్తుక్కు నిఱమ్ కొడుత్తు భోగవర్ధకజ్ఞళుమాకైయాలే అభిమతమాయిరుక్కుమ్. అత ఏవ అనురూపమాయిరుక్కుమ్.

(విభవ) "అర్థో విష్ణురియం వాణీ" ఎన్ను అర్థాంశమ్ అవనతాయ్, శబ్దాంశమ్ ఇవళతాయిరుక్కై. "పున్నామా భగవాన్ హరిః, స్త్రీనామ్నీ లక్ష్మీః" ఎన్నుమ్బడి పుల్లిఙ్గ పదార్థజ్ఞళ్ అవనతాయ్, స్త్రీలిఙ్గపదార్థజ్ఞళ్ ఇవళతాయిరుక్కై.

(సర్వాన్ భోగాన్ పరిత్యజ్య) సర్వభోగజ్ఞళైయుమ్ విట్టుక్కాట్టేఱ పుఱప్పట్టాళ్ ఎన్నైయాలే, లీలోపకరణజ్ఞళుమ్, భోగోపకరణజ్ఞళుమ్ అవన్ విభూతియిలుమ్ విశ్షేయిరుక్కై. "ముత్తిలుమ్ పైఙ్గిళియుమ్ పన్దుమూశలుమ్ పేశుకిన్ఱ శిత్తిల్ మెన్ పూవైయుమ్ విట్టకన్ఱ శెఙ్గుజ్గై" ఎన్నుమ్, "పూవై పైఙ్గిళికళ్ వన్దు తూయై పూమ్బుట్టిల్కళ్" ఎన్నుమ్ ప్రకృన్దనాదికళుమ్, అవైతాన్ సామాన్యమాయుమ్, అన్తఃపురపరికరమాయుమిరుక్కుమ్. అజ్గవన్టియిలే, "యో యో జగతి పుమ్భావమ్", "శేషిత్వే పరమఃపుమాన్" ఎన్నుమ్బడియే సవిభూతికనాన ఈశ్వరనెన్నుమామ్. ఇతు అభిమతమాకిఱతు- అన్తఃపురపరికరమాకైయాలే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(రూప) - అని అంటూ లక్ష్మీదేవి తిరుమేని భగవానునకు చాలా ప్రియంగాను, అనురూపంగాను ఉంటుంది- అని అంటున్నారు. స్వరూపాన్నిగూర్చి పల్కిన వెంటనే స్వరూపానికి చెందిన జ్ఞానం, శక్తి మొదలైన స్వరూపగుణాలను గూర్చి పలుకవలసి ఉండగా, ఆ క్రమాన్ని విడచి తిరుమేనినిగూర్చి పల్కడం ఎందుకు ? అంటే, స్వరూపాన్ని, స్వరూపంలో ఉండే గుణాలను ఆ తిరుమేని వ్యక్తం చేస్తున్నందువల్ల. లక్ష్మీదేవిస్వరూపం భగవానునకు చాలా ప్రియంగా ఉన్నపుడు, ఆమె తిరుమేని కూడా చాలా ప్రియంగా ఉంటుంది- అనే విషయం చెప్పనక్కఱ లేదుకదా! నిజానికి, "తతోఽపి తత్ప్రియతరమ్" (చతుఃశ్లోకి-4) (భగవానుని స్వరూపంకంటే రూపం

అతనికి చాలా ప్రియమైనది) అని శ్రీయామునులు భగవానుని ఉద్దేశించి పల్కినట్లే, పిరాట్టియొక్క స్వరూపంకూడా ఆమెయొక్క చాలా భోగ్యమైన తిరుమేనికి ఆశ్రయమై ఉండడంవల్లనే ప్రియమైనదికదా! ఈమె తిరుమేని భగవానునకు ప్రియమై ఉండడం అంటే- "అకలకిల్లేన్ ఇఱైయుమ్" (తిరువాయ్- 6-10-10) (క్షణకాలం కూడా విశ్లేషించలేను) అని అంటూ భగవానుని ఒక్కక్షణం కూడా విడచి ఉండలేను"- అని లక్ష్మీదేవి పలికే రీతిలోని భోగ్యతను కల ఆ భగవానుడే ఈమె తిరుమేనియొక్క భోగ్యతను చూచి, చాలా ఆకర్షింపబడడమే. "మెల్లియల్ తోళ్ తోయ్న్దాయ్" (మృదువైన బాహువులను కల పిరాట్టిని సంశ్లేషించావు) (తిరునెడు-13), "మామలర్ మఙ్గై మణనోక్క ముణ్డాన్" (లక్ష్మీదేవి యొక్క సువాసనను కల (భోగ్యమైన) కటాక్షాలను అనుభవించాడు) (పెరియతిరు-8-10-1) అని అతనికి "ఉణ్ణుమ్ శోఱు పరుకుమ్ నీర్ తిన్నుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్" (తిరువాయ్-6-7-1) (భుజించే అన్నం, తాగే నీరు, తినే భోగ్యపదార్థాలు) అనబడే ధారకపోషక భోగ్యాలు అన్నీ ఈమె తిరుమేనియే కదా! ఈ తిరుమేని భగవానునకు అనురూపమై ఉండడం అంటే- శ్రీరామాయణంలో హనుమానుడు పల్కిన రీతిలో శీలమనబడే గుణంతోను, వయస్సుతోను, ప్రవర్తనతోను శ్రీరామునకు తగినదిగా ఉండడమే.

(గుణ) - రూపానికి పిమ్మట ప్రస్తావింపబడడంవల్ల ఈ పదం సౌందర్య-లావణ్య-సౌకుమార్యాది రూపగుణాలను తెల్పుతున్నది. ఇవి కూడా లక్ష్మీదేవి తిరుమేనికి వైలక్షణ్యాన్ని కల్గిస్తున్నవి. పిరాట్టి భగవానునితో సంశ్లేషించేటపుడు భోగాన్ని వృద్ధి చేసినందువల్ల చాలా భోగ్యమై ఉంటుంది. అంతేకాక, ఈ గుణాలనే కల్గిన భగవానునకు అనురూపమై అంటే- తగినదియై ఉంటుంది.

(విభవ) ఈ పదం సంపదను తెల్పుతున్నది. "అర్థో విష్ణు రియం వాణీ నీతి రేషా నయో హరిః, బోధో విష్ణురియం బుద్ధిః ధర్మోఽసౌ సత్క్రియా త్వియమ్" (విష్ణు.పు.1-8-18) (విష్ణువు అర్థం - ఈమె శబ్దం, ఆమె నీతి శాస్త్రం - అతడు నయం, భగవానుడు జ్ఞానం - ఈమె జ్ఞానానికి ఉపకరణమైన బుద్ధి, అతడు ధర్మం - ఆమె దానిని సాధించే సత్క్రియ) అనే రీతిలో అర్థం మొదలైనవానిని భగవానుడు అభిమానిస్తున్నందువల్ల అతని ఐశ్వర్యంగాను వాటిని విడచి ఉండని శబ్దం మొదలైన వానిని లక్ష్మి అభిమానిస్తున్నందువల్ల అవి ఆమె ఐశ్వర్యంగాను చెప్పబడుతున్నవి కదా. "దేవతిర్యఙ్మనుష్యేషు పున్నామా భగవాన్ హరిః, స్త్రీనామ్ని లక్ష్మీః మైత్రేయ! నాన్యతో ర్విద్యతే పరమ్" (విష్ణు.పు-1-8-35) (మైత్రేయా ! దేవతలు, తిర్యక్కులు,

మనుష్యులు మొదలైన జీవరాశులలో పురుషులు భగవానుడైన హరియొక్క అంశాన్ని పొందినవారు. స్త్రీలు లక్ష్మియొక్క అంశను పొందినవారు. ఈ ఇద్దటి కంటే మించినది ఇంకొకటి లేదు) అనే రీతిలో పురుషులైన జీవరాశులను అతడు (భగవానుడు) అభిమానిస్తున్నందువల్ల అతని ఐశ్వర్యంగా, స్త్రీరూపంలోని జీవరాశులు లక్ష్మీదేవి అభిమానిస్తున్నందువల్ల ఈమె ఐశ్వర్యంగాను ఉంటాయి. ఇక్కడ ఈమె ఐశ్వర్యంగా చెప్పబడినవి అతనికి చాలా ప్రియంగా, తగినవిగా ఉంటాయి- అనే విషయం తనకు తానే వ్యక్తమవుతున్నది.

"ఇయం సా దయితా భార్యా రాక్షసీ వశమాగతా, సర్వాన్ భోగాన్ పరిత్యజ్య భర్తృస్నేహబలాత్కృతా, అచింతయిత్వా దుఃఖాని ప్రవిష్టా నిర్జనం వనమ్" (శ్రీరామా-సుంద-16-19) (శ్రీరామునకు ప్రియమైన భార్య, (అతని విభూతికంటే మించిన లీలోపకరణ భోగోపకరణాలు అన్నీటిని విడచి) అతనిపట్లగల అనురాగం చేత ప్రేరేపింపబడినదై, దుఃఖాలను వేనినీ లెక్కించకుండా, మానవులు లేని అరణ్యంలో ప్రవేశించిన ఈమె కదా రాక్షసస్త్రీలకు వశమై ఉన్నది) అని శ్రీరాముడు, సీతాదేవి **"సర్వాన్ భోగాన్ పరిత్యజ్య ప్రవిష్టా నిర్జనం వనమ్"**, (అరణ్యానికి పోయేటపుడు అన్ని భోగాలను విడచి) అని ఈమెను విశేషించి పల్కినందువల్ల, (కేళీశుకాది లీలోపకరణాలు, పూమాలికలు, చందనం, ఆభరణాలు మొదలైన భోగోపకరణాలు అతని సంపద కంటే మిక్కిలి మించి ఉంటాయి- అని స్ఫురిస్తున్నది. ఈమె సంపద ఏమి అంటే- **"ముత్తిలుమ్ పైఙ్కిళియుమ్ పన్దు మూశలుమ్ పేశుకిన్ఱ శిత్తిరిల్మెన్ పూవైయుమ్ విట్టకన్ఱ శెమ్మొజ్గైదై"** (పెరియతిరు-3-7-8), **"పూవై పైఙ్కిళికళ్ పన్దు తూదై పూమ్పుట్టిల్కళ్"** (తిరువాయ్-6-7-3) అని ఆళ్వార్లచే చెప్పబడినవి, మాలికలు, చందనం, మొదలైనవి. పరమపదంలో అన్నిచోట్ల ఉండే ఉద్యానవనాలలో ఇవి ఇద్దటికి సాధారణంగా కొన్ని ఉంటాయి. అంతఃపురంలో లక్ష్మీదేవికిమాత్రం చెందినవై ఉంటాయి. శ్రీవైకుంఠగద్యలోని మూడవ చూర్ణికలో ఇది అనుసంధింపబడింది. విభవశబ్దానికి వేఱు విధంగా కూడా అర్థాన్ని చెప్పవచ్చు. **"యో యో జగతి పుంభావ: స విష్ణురితి నిశ్చిత:, యో య స్తు నారీభావ: స్యాత్తత లక్ష్మీ: వ్యవస్థితా, ప్రకృతే: పురుషాశ్చాన్య స్ప్రకృతీయో నైవ విద్యతే, అథ కిం బహునోక్తేన నరనారీమయో హరి:"** (సనత్కుమార సంహితా) (లోకంలో పుంభావం (పురుషాత్మకమైన రూపం) కన్పించిన చోట అంతా హరి ఉన్నాడనే విషయం నిశ్చయం. నారీభావం ఉన్నచోట అంతా లక్ష్మీదేవి ఉన్నది. ప్రకృతికి అభిమాని

అయిన పిరాట్టి, పురుషాభిమాని అయిన భగవానుడు తప్ప మూడవవారెవ్వరు లేరు. పలు మాటలు ఎందుకు ? స్త్రీపురుషులుగా ఉండేవారు శ్రీమన్నారాయణుడే) "హేలాయా మఖిలం చరాచరమిదం భోగే విభూతిః పరా, ధన్యాస్తే పరిచారకర్మణి సదా పశ్యంతి యే సూరయః, శ్రీరంగేశ్వరదేవి! కేవలకృపానిర్వాహ్యవర్గే వయం శేషిత్వే పరమః పుమాన్ పరికరా హ్యేతే తవ స్వారణే" (శ్రీగుణరత్న- 22) (శ్రీరంగనాయకీ ! చరాచర రూపమైన ఈ లోకం అంతా నీ లీలకోసమే. గొప్పదైన నిత్యవిభూతి నీ భోగంకోసమై ఉన్నది. భాగ్యశాలులై, ఎల్లప్పుడు మిమ్ములను దర్శించే నిత్యసూరులు నీకు కైంకర్యం చేయడంకోసం ఉన్నవారు. నీ నిర్హేతుకకృపతో రక్షింపబడేవారి గోష్ఠిలో మేము కూడా ఉన్నాము. పరమపురుషుడు నీకు స్వామి. ఇవి అన్నీ నీ గొప్పతనాన్ని వ్యక్తం చేసే పరికరాలు) అనే రీతిలో ఉభయవిభూతులు. వాటికి అంతర్యామియైన భగవానుడు- ఈమె గొప్పతనాన్ని వ్యక్తం చేసే సంపదగా ఉన్నారు- అని చెప్పవచ్చును. ఈమెయొక్క ఈ ఐశ్వర్యం సర్వలోకచక్రవర్తి అయిన భగవానునకు భోగ్యమై (ప్రియమై) ఉండడం (ఎందువల్ల? అంటే)- అతని పట్టమహిషియొక్క అంతఃపురానికి చెందినవై ఉండడంవల్ల.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఐశ్వర్య) సర్వపదార్థనియమనసామర్థ్యమ్. త్రివిధచేతనరైయుమ్ స్వరూపేణ నియమిక్కుమ్. ఈశ్వరనై ప్రణయిత్వేన నియమిక్కుమ్. నియమిక్కుమ్ ప్రకారమెన్? ఎన్నిల్, బద్ధరై కర్మానుగుణమాక నియమిక్కుమ్. నిత్యముక్తరై స్వరూపానుగుణమాక నియమిక్కుమ్. ఈశ్వరనై రక్షణానుగుణమాక నియమిక్కుమ్. ఇతు అభిమతమాకిఱతు - పురుషోత్తమత్వసూచకమాకైయాలే. ప్రణయినియుడైయ నియమనమ్ ప్రణయిక్కు పుంస్త్వావహమిఱే. ఇతు జ్ఞానాది గుణజ్ఞళుక్కు ముపలక్షణమ్.

(శీల) శీలమ్ - రాక్షసికళ్‌పక్కల్ ప్రసిద్ధమ్. రావణనై క్కుఱిత్తు. "మిత్ర మౌపయికం కర్తుమ్" ఎన్ఱుమ్, "విదిత స్స హి ధర్మజ్ఞః" ఎన్ఱుమ్, రాక్షసికళై క్కుఱిత్తు "భవేయం శరణం హి వః" ఎన్ఱుమ్, "రాజసంశ్రయవశ్యానామ్", "పాపానాం వా శుభానాం వా" ఎన్ఱుమ్ తిరువడియోడే మఱుతలైత్తు రక్షిత్తాళిఱే. ఇగ్గుణమ్ అభిమతమాకిఱతు - తనక్కు స్వరూపమానరక్షణత్తుక్కు ఉపయోగియా కైయాలే. ఆదిశబ్దత్తాలే- అనుక్తజ్ఞళై నినైక్కిఱతు. సమస్తకల్యాణగుణాత్మకనై ప్పేశిలుమ్ ఇవళై ప్పేశిముడియాతు- ఎన్ఱె.

(అనవధికాతిశయ) ఇవైతాన్ ఓరొన్టే అపరిచ్ఛేద్యమాయిరుక్కుమ్.

(ఆసఙ్క్యేయ) ఇవైతాన్ ఎణ్ణిఉన్దిరుక్కై,

(కల్యాణ) "ఇయన్ను భవతో భార్యా దోషైరేతైర్విపర్జితా" ఎన్గిఱపడియే ఉళ్ళతెల్లామ్ అఙ్గీకియతాయిరుక్కై ఇవళ్ గుణఙ్గళుక్కు వ్యావర్తకమ్- అవన్ గుణఙ్గళ్. గుణఙ్గళుక్కు దోషమేతు? ఎన్నిల్, అవమక్కు స్వరూపానుబన్ధియాన నిరఙ్కుశ స్వాతన్త్ర్యముణ్డు. "క్రోధ మాహారయత్తీవ్రమ్" ఎన్ఱ కోపత్తై అరుళప్పాడిట్టు క్కారియఙ్గోళ్ళవేణ్డుమ్ దశైయుముణ్డు. అవై ఇవళుక్కన్ఱిక్కే యిరుక్కై.

(గుణగణామ్) ఇవైతాన్ తిరళ్తిరళా యిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఐశ్వర్యమ్) ఈ పదం అన్ని వస్తువులను నియమించే సామర్థ్యమనే దివ్యాత్మగుణాన్ని తెల్పుతున్నది. అంటే- సంసారంలో బంధింపబడ్డ బద్ధులు, దానినుండి ముక్తిని పొందిన ముక్తులు, సంసారసంబంధం లేని నిత్యులు- అనే ముగ్గురు చేతనులను తానే నియమిస్తుంది. ఈశ్వరుని ప్రేమ అనే వలతో కట్టి నియమిస్తుంది. నియమించే రీతి ఏది? అని అంటే, బద్ధజీవులను, వారి పుణ్యకర్మలకు తగినట్లుగా వారికి సంపదలను ఇచ్చి నియమిస్తుంది. నిత్యముక్తులను, **"తేవిమారావార్ తిరుమకళ్ పూమి యేవ మన్ఱమరర్ ఆట్చెయ్వార్"** (దేవేరులైన లక్ష్మీదేవి, భూదేవి నియమించగా మిగిలిన నిత్యసూరులు కైంకర్యం చేస్తారు) (తిరువాయ్-8-1-1) అనే రీతిలో వారి స్వరూపానికి తగిన కైంకర్యాలతో నియమిస్తుంది. ఈశ్వరుని, చేతనుల రక్షణకు అనుగుణంగా పురుషకారాన్ని చేసి నియమిస్తుంది. లక్ష్మియొక్క ఈ ఐశ్వర్యం భగవానునకు ప్రియంగా ఉండడం అంటే- ఇటువంటి ఈశ్వరికి ఈశ్వరుడైన ఇతడే పురుషోత్తముడని తెలుపడంవల్ల ప్రియపత్నియొక్క నియమనం ప్రియవల్లభునకు పురుషత్వాన్ని వ్యక్తం చేసేదిగా కదా ఉటుంది. ఈ సందర్భంలో, షడ్గుణాలలో ఒకటైన ఐశ్వర్యాన్ని ప్రస్తావించడం జ్ఞానం, బలం, వీర్యం శక్తి, తేజస్సు- అనే మిగిలిన అయిదు గుణాలకు ఉపలక్షణం.

(శీల) ఈ పదం- ఒక గొప్పవాడు తనకంటే చాలా తక్కువ వానితో ఏ తేడా సంకోచం లేకుండా కలసి వర్తించే గుణాన్ని తెల్పుతుంది. ఈ గుణాన్ని లంకలో రాక్షసస్త్రీలపట్ల ఈమె (సీతాదేవి) ప్రదర్శించిన విషయం సుప్రసిద్ధం. రావణుని

ఉద్దేశించి "మిత్రమౌపయికం కర్తుం రామః స్థానం పరీప్సతా, వధం చానిచ్ఛతా ఘోరం త్వయాఽసౌ పురుషర్షభః !" (శ్రీరామా-సుంద-21-19) (రావణా! నీవు నీ అస్తిత్వాన్ని (ఉజ్జీవనాన్ని) కోరుకొన్నట్లయితే, ఘోరమైన చావు రాకూడదని భావిస్తే, నీవు ఈ పురుషశ్రేష్ఠుడైన శ్రీరామునితో మైత్రిని చేసికోవడం యుక్తం) అని, "విదిత స్స హి ధర్మజ్ఞః శరణాగతవత్సలః, తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి" (శ్రీరామా-సుందర-21-20) (రావణా! శ్రీరాముడు ధర్మాన్ని తెలిసినవాడుగా, శరణు పొందిన వారిపట్ల వాత్సల్యాన్ని కలవాడుగా ప్రసిద్ధుడుకదా! నీవు బతికి ఉండాలని అనుకొంటే అతనితో నీకు మైత్రి ఉండాలి) అని పల్కి, రాక్షసస్త్రీలను ఉద్దేశించి, "తత స్సా హ్రీమతీ బాలా భర్తుర్విజయహర్షితా, అవోచత్ యది తత్ తథ్యం భవేయం శరణం హి వః" (శ్రీరామా-సుంద-58-90) (లజ్జను కల్గినదై, భర్త విజయాన్ని విని ఆనందాన్ని పొందినదై ఆ సీతాదేవి "ఆ కల నిజమైతే, మీకు నేను రక్షకురాలిని కాగలను" అని పల్కింది) అని పల్కి, "రాజసంశ్రయవశ్యానాం కుర్వంతీనాం పరాజ్ఞయా, విధేయానాం చ దాసీనాం కః కుప్యేత్ వానరోత్తమ!" (రామా. యుద్ధ-116-38) (వానరోత్తమా! రాజును ఆశ్రయించినందువల్ల అతనికి పరతంత్రలై, అతని ఆజ్ఞచేత కార్యాన్ని చేసేవారై, అతనికి విధేయలై, దాసీజనంగా ఉండే ఈ రాక్షసస్త్రీలపట్ల ఎవరు కోపపడతారు?) అని, "పాపానాం వా శుభానాం వా వధార్హాణాం ప్లవంగమ!, కార్యం కరుణ మార్యేణ న కశ్చిన్నాపరాధ్యతి" (వానరా ! పాపులైనా, పుణ్యాన్ని చేసినవారైనా, వధించదగినవారైనా, సత్పురుషుడు వారిపట్ల కరుణను చూపాలి. అపరాధం చేయని వాడెవడు ?) అని హనుమంతునితో ఎదిరించి ఈ గుణాన్ని ప్రదర్శించింది కదా! ఈ గుణం భగవానునకు చాలా అభిమతమై ఉండడం అంటే- తన స్వరూపరూప గుణమైన రక్షణకు ఇది చాలా సహాయకారి అయినందువల్ల. "ఆది" శబ్దంచేత ఇక్కడ చెప్పబడని మిగిలిన అసంఖ్యాకాలైన గుణాలను తెలిపారు. సమస్త కల్యాణగుణాలతో నిండినవాడు -అని ప్రమాణాలలో తెలుపబడే అతని గుణాలను ఈమె గుణాలు మించి ఉండడంవల్ల, అతని గుణాలనుగూర్చి పల్కితే పలుకవచ్చు తప్ప, ఈమె గుణాలను గూర్చి పల్కడం సాధ్యం కాదు- అని భావం.

(అనవధికాతిశయ) లెక్కలేనన్ని ఈ గుణాలలో ఒక్కొక్కటి గుణం పరిచ్ఛేదించడానికి వీలులేనట్లుగా అంతు లేని గొప్పతనాన్ని కల్గి ఉంటుంది.

(అసంఖ్యేయ) ఇటువంటి గుణాలు లెక్కించడానికి వీలులేనట్లు అంతు లేనివై ఉంటాయి.

(కల్యాణ) - "శతహ్రదానాం లోలత్వం శస్త్రాణాం తీక్ష్ణతా మివ, గరుడా నిలయోः శైఘ్ర్య మనుగచ్ఛంతి యోషితः, ఇయం తు భవతో భార్యా దోషై రేతై ర్వివర్జితా, శ్లాఘ్యా చ వ్యపదేశ్యా చ యథా దేవీ వ్యారుంధతీ" (శ్రీకామా-ఆర-12-7) (స్త్రీలు, మెఱుపువలె నిలకడలేనివారై, ఆయుధాలవలె తీక్ష్ణమైనవారై, గరుడునివలె, గాలివలె వేగాన్ని కలవారై ఉంటారు. కాని, శ్రీరామా ! నీ పత్ని అయిన ఈ సీతాదేవి ఈ దోషాలను వేనినీ లేనిది. అరుంధతీదేవివలె చాలా శ్లాఘించదగినది, పొగడదగినది) అనే రీతిలో ఒక్కొక్క గుణం చాలా అందంగా ఉంటుంది. ఈమె గుణాలు అతని గుణాలను మించి ఉంటాయి- అని భావం. ఆ భగవానుని గుణాలకు గల దోషం ఏమి ? అని అంటే అతడు పరబ్రహ్మ కనుక, అతనికి పరతత్త్వచిహ్నమైన నిరంకుశస్వాతంత్ర్యం ఉన్నది. "క్రోధమాహారయత్తీవ్రం వధార్థం సర్వరక్షసామ్, దుష్ప్రేక్షः సోఽభవత్ క్రుద్ధో యుగాంతాగ్ని రివ జ్వలన్" (శ్రీరామా-ఆర-24-34) (శ్రీరాముడు రాక్షసులను అందటిని వధించడంకోసం తీవ్రమైన కోపాన్ని తనలో ఆరోపించుకొన్నాడు. ఆవిధంగా కోపాన్ని ఆరోపించుకొన్న అతడు ప్రళయాగ్నివలె జ్వలించేవాడై చూడడానికి శక్యం కానివాడయ్యాడు) అనే రీతిలో కోపాన్ని అనే రీతిలో కోపాన్ని ఆరోపించుకొని, దుష్టులను వధించవలసిన స్థితి అతనికి ఉన్నది. పరబ్రహ్మ కాని ఈమెకు ఈ దోషం లేనందువల్ల, ఈమె గుణాలే అతని గుణాలకంటే అందంగా ఉంటాయి.

(గుణగణామ్)- ఈ విధంగా ఉండేవి ఈమె గుణాలు ఒకటి రెండు కావు. సమూహాలు, సమూహాలుగా ఉంటాయి. "పరత్వ సౌలభ్యకోటినివిష్టగుణజాత ప్రదర్శనార్థో ఐశ్వర్యశీలశబ్దో"- "ఐశ్వర్య" శబ్దం పరత్వానికి తగిన గుణాలను అన్నిటిని, "శీల" శబ్దం సౌలభ్యానికి తగిన గుణాలను అన్నిటిని తెల్పుతున్నది- అని శ్రుతప్రకాశికాచార్యుల వారి వ్యాఖ్య. "ఏవం పతిపారార్థ్యయుక్త తదితరసర్వశేషి త్వాన్వితాన మన్యేషామపి గుణానామ్ ఆనురూప్యం సుశకమ్" (ఈ విధంగా భర్త అయిన భగవానునకే తగినవి, అతడు తప్ప మిగిలిన అందటికి స్వామినియై, ఉండడంతోపాటు, తగినవి అయిన మిగిలిన గుణాల ఆనురూప్యం సులభంగా వ్యక్తమవుతున్నది) అని ఈ సందర్భంలో శ్రీదేశికులు అనుగ్రహించడంవల్ల, ఈమె గుణాలు అంతు లేనివి- అనే విషయాన్ని విచారించేటపుడు, "యథా ప్రభా గుణోత్కర్షే భాస్కరో నిస్సమాధికः, శ్రీమానపి తథైవ స్యాత్ పతిः పత్నీ గుణోన్నతౌ, జ్ఞానభోగ సమానత్వే నిత్యముక్తేశ్వరేషు చ, యథా వైషమ్యనియతः తథైవాత్రేత్యనావిలమ్" (కాంతియొక్క గొప్పతనం మించి ఉండడంవల్ల సూర్యుడు ఏవిధంగా తేజస్సులో

తనకు మించినవాడు, సరి అయినవాడు ఎవడూ లేనివాడో, ఆ విధంగానే పత్ని అయిన శ్రీదేవిగుణాల గొప్పతనం వల్ల ఆమెను కల్గి ఉండే భగవానుడు నిస్సమాభ్యధికుడై ఉన్నాడు. నిత్యులు, ముక్తులు ఈశ్వరుడు మొదలైనవారికి జ్ఞానం, భోగం సమానం- అని ప్రమాణాలు పల్కినా, జగత్సృష్టి ఇత్యాదులు భగవానునకే తగినవి- అని నిర్ణయించేటట్లే, లక్ష్మీదేవి విషయంలో కూడా ప్రత్యేకతను- తేడాను- ఒప్పుకొనవలసి ఉన్నందున ఏకొఱత లేదు) అని నిస్సమాభ్యధికత్వం (సమానులు, మించినవారు ఎవరూ కల్గి ఉండని స్థితి) పరతత్త్వలక్షణాలు శ్రీమన్నారాయణునకే తగినవి, చెందినవి- అని నిర్ణయించినందున, లక్ష్మీదేవి కూడా పరతత్త్వమే అని, భగవానునితో తులతూగే ఈశ్వరి అని వాదించే నవీనుల వాదాలను శ్రీదేశికులు అంగీకరించలేదు- అని స్ఫుటపడుతున్నది- అని శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ వివరించారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పద్మవనాలయామ్) - పద్మశబ్దమ్- మఙ్గళఙ్గళుక్కు ఉపలక్షణమాయ్, సర్వమఙ్గళనివాసిని- యెన్నై. అఙ్గనట్టిక్కే, "సర్వగన్ధః" ఎన్గిఱ వస్తువైయుమ్ స్వసమ్బన్ధత్తాలే పరిమళితమాక్కుగై- ఎన్నుమామ్. పద్మశబ్దత్తాలే - భోగ్యత్తైయుమ్ చ్చొల్లిన్‌ఱాయ్, అత్తాలే నిరతిశయభోగ్యభూతై- ఎన్నవుమామ్. పరిమళమిఱే వడివుక్కు ఉపాదానమ్. "సర్వగన్ధ స్సర్వరసః" ఎన్గిఱ ఇవై యిరణ్డుమ్ ఇత్తలైయిలే కిడన్దపడి.

(భగవతీమ్) - భగవచ్ఛబ్దమ్- పూజ్యవాచి. "తత్ర పూజ్యపదార్థోక్తి పరిభాషా సమన్వితః, శబ్దోఽయం నోపచారేణ" ఎన్గిఱవనుక్కుమ్ పూజ్యైయాక ఇరుక్కుమ్. ఆక, "పద్మవనాలయాం భగవతీమ్" ఎన్గిఱ ఇత్తాల్ తన్‌వశ్యయాక అవనై ప్పరిన్‌ఱినాల్ కుఱైవుమ్ పాఱాతపడి అవనై త్తన్ భోగ్యత్తైయాలే తువక్కి ప్పాఱుప్పిక్కై.

(శ్రియమ్) తన్నై ప్పరిన్‌ఱ సర్వముముణ్డామ్బడియాయ్, తాన్ అవనై ప్పరిన్‌ఱ ఉళళాయిరుక్కై. ఇతిలే నిరుక్తిప్రక్రియైయుమ్ నడక్కక్కడవతు.

(దేవీమ్) వడివిల్ పుకరిరున్దపడి. అవనోట్టై చ్చేర్త్తియాలే ద్యోతమానై యాయిరుక్కిఱవళై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"పరత్వసౌలభ్యయోః సమాఖ్యాః ప్రమాణయతి - పద్మేత్యాదిభిః చతుర్భిః పదైః". "పద్మవనాలయామ్', భగవతీమ్, శ్రియమ్, దేవీమ్ - అనే నాల్గు తిరునామాలు

ఈ లక్ష్మియొక్క పరత్వాన్ని, సౌలభ్యాన్ని తెల్పుతున్నవి- అని శ్రుతప్రకాశికాచార్యుల వారు వ్యాఖ్యానించారు. ఇక, పెరియ వాచ్చాన్‌పిళ్ళై వీటిని వ్యాఖ్యానించిన వివరం తెలుపబడుతున్నది.

(పద్మవనాలయామ్) -తామరపూవును నిర్దేశించే పద్మశబ్దం మంగళవస్తువులకు అన్నిటికి ఉపలక్షణమై, "లక్ష్మీదేవి అన్ని మంగళాలకు స్థానమై ఉన్నది" అనే అర్థాన్ని ఇస్తున్నది. ఆవిధంగా కాకుండా, "పద్మ" శబ్దం సువాసనను కల వస్తువులకు ఉపలక్షణమై, పరిమళాలు అన్నిటికి స్థానమై ఉండేది- అనే అర్థాన్ని గ్రహించవచ్చు. "సర్వగంధ: సర్వరస:" (ఛాందో-3-14-2) (పరమాత్మ అన్ని గంధాలను కలవాడు, అన్ని రసాలను కలవాడు) అనే రీతిలో అన్ని సువాసనలకు స్థానమైన భగవానునకు కూడా తన సంబంధంతో పరిమళాన్ని కల్గించేది-అని దీని హార్దభావం. లేక, పద్మశబ్దంతో భోగ్యత తెలుపబడినదని తెలిపి, **"పద్మవనాలయామ్"** అనే ప్రయోగానికి "భోగ్యతతో కూడిన అన్నివస్తువులకు ఆశ్రయమై ఉండేవి" అని అర్థం కనుక, "మిక్కిలి భోగ్యతను కల్గినది" అనే అర్థాన్ని చెప్పవచ్చు. పరిమళాన్నే ఉపాదాన ద్రవ్యంగా గ్రహించి నిర్మింపబడినదివలె తోచే తిరుమేనిని కల్గినదికదా ఈమె. ఈ రెండు అర్థాలద్వారా పరమాత్మవలె ఈమెకూడా సర్వగంధయై, సర్వరసయై ఉంటుంది- అని స్ఫురిస్తున్నది.

(భగవతీమ్) - **"తత్ర పూజ్యపదార్థోక్తిపరిభాషాసమన్వితः, శబ్దోఽయం నోప చారేణ'** ఇత్యాది ప్రమాణాన్నిబట్టి భగవచ్ఛబ్దం పూజించదగినవారిని తెలుపుతున్నది. ఆ ప్రమాణానుసారం భగవచ్ఛబ్దంయొక్క ముఖ్యార్థభూతుడైన భగవానునకు కూడా పూజ్యురాలైనందున, ఈమె **"భగవతీ"** అని అనబడుతున్నది. ఈవిధంగా, **"పద్మవనాలయాం భగవతీమ్"** అనే రెండు పదాలద్వారా భక్తులు ఈమెను పురుషకారంగా చేసికొని భగవానుని ఆశ్రయిస్తే, వీరి (శరణాగతుల) దోషాలను గమనించకుండా ఉండే రీతిలో అతనిని తన భోగ్యతతో అభినివేశాన్ని కల్గించి, వీరి దోషాలను క్షమింపజేస్తుంది- అని స్ఫురిస్తున్నది.

(శ్రియమ్) - **"శ్రీయతే - శ్రీయతే"** అనే కర్తరివ్యుత్పత్తి ద్వారా, కర్మణివ్యుత్పత్తి ద్వారా, భగవానుని తప్ప మిగిలిన అందఱి స్వరూపం తనచే కలిగేటట్లు తన స్వరూపం భగవానుని వల్ల కలిగేటట్లు, ఉన్నది- అని తెలుస్తున్నది.

(దేవీమ్) - **"దివు-ద్యుతా"** అని ధాతువు కనుక, కాంతిని ప్రసరించే తిరుమేనిని కల్గినది- అని దీని భావం. భగవానునితో కల చేరికచేత ప్రకాశిస్తున్నది-అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(నిత్యానపాయినీమ్) "విష్ణోశ్శ్రీ రనపాయినీ" ఎన్గిఱపడియే అవనోడుణ్డాన నిత్యసంశ్లేషత్తాలే అపాయమిన్ఱిక్కే యిరుక్కై. అపాయః - విశ్లేషః.

(నిరవద్యామ్) కీళ్‌చ్చొన్న ఏతిఱమెల్లామ్ స్వార్థమాయిరాతే, అత్తలైక్కే యామ్బడి యిరుక్కై. ఏతేను మొన్ఱు తనక్కున్నై - అవద్యమ్. పిఱర్‌క్కున్నై- నిరవద్యమ్. ఇని విషయవిభాగమేయుళ్ళతు. అతు వకుత్తవిషయమా మిత్తనైయే వేణ్డువతు. అవన్తానుమ్ తన్నైయుమ్, తన్నుడైమైయైయుమ్ "భక్తానామ్" ఎన్ఱిఱే యిరుప్పతు.

(దేవదేవదివ్యమహీషీమ్) సర్వేశ్వరసామ్రాజ్యత్తిలే దేవర్‌క్కుమ్ దేవనాన అవనోడొక్క అభిషిక్తైయానవళై. "కృతాభిషేకా మహిషీ".

(అఖిలజగన్మాతరమ్) ఇన్ద ప్పెరియ మేన్మైయై క్కణ్డు ఇఱాయ్‌క్క వేణ్డాతపడి సకలచేతనరోడుముణ్డాన అవినాభూతమాన కుడల్‌తుడక్కై చ్చొల్లుకిఱతు. సార్వభౌమన్‌మహిషి తన్ ప్రజై శేతిఱై యళైన్దు మడియిలే యేఱప్పుక్కాల్ అళైత్తు ఉచ్చిమై ముకక్కు మిత్తనైయిఱే. ప్రజైయిన్ పక్కల్ ప్రాప్తియేయిఱే జీవిప్పతు.

అఖిలశబ్దత్తిల్ తాముమ్ అన్తర్భూతరాకైయాలే తన్మైయుజ్గాట్టి క్కొళ్ళుకిఱార్- "అస్మన్మాతరమ్" ఎన్ఱు.

(అశరణ్యశరణ్యామ్) గుణలేశమాత్రత్తాలే కుతిఱజ్గళై యడైయ ప్పాఱుత్తు ఉకక్కుమవళ్. పుఱమ్బు పుకలతిఱార్‌క్కుమ్, భగవద్విషయత్తుక్కు ప్పుఱమ్బా యిరుప్పార్‌క్కుమ్ పుకలాయిరుక్కుమవళ్. "శెయ్‌తారేల్ నన్ఱు శెయ్‌తార్" ఎన్ఱుమవర్ శీఱి క్కైయుమ్ విల్లుమాన వన్ఱుమ్, ఇవళ్ తిరువడికళే పుకలా యిరుక్కుమ్. "సర్వలోకశరణ్యర్" ఎన్ఱ కాళమూతి త్తిరియుమవర్ అశరణ్యరా నవన్ఱుమ్, ఇవళ్ తిరువడికళ్ శరణ్యమాయిరుక్కుమ్. శరణమెన్గిఱ ఉక్తియై ప్పతిఱి శరణ్యర్- అవర్; సమ్బన్ధమే హేతువాక శరణ్యైయాయిరుక్కుమ్- ఇవళ్. "స పిత్రా చ పరిత్యక్తః", "మిత్ర మౌపయికం కర్తుమ్", "విదిత స్స హి ధర్మజ్ఞః", "రాజసంశ్రయవశ్యానామ్", పాపానాం వా శుభానాం వా".

ఆంధ్రవివరణం (భావదీపిక)

(నిత్యానపాయినీమ్) - "నిత్యైవైషా జగన్మాతా విష్ణోః శ్రీరనపాయినీ" అనే ప్రమాణానుసారం భగవానునితో ఎల్లప్పుడు చేరి ఉన్నందువల్ల ఆ స్వామిని ఒక్కక్షణం

కూడా విడచిపెట్టకుండా కలసి ఉండేది- అని భావం. "అపాయ" మంటే విశ్లేషం. దానిని లేనిది- "అనపాయిని".

(నిరవద్యామ్) - ఏ దోషం లేనిది. ఇంతవరకు పల్కిన గొప్పతనం అంతా తనకోసం కాకుండా, భగవానుని కోసమే అయిన రీతిలో ఉండేది. ఏదయినా తన కోసం అని భావించడం దోషం. ఇతరులకోసం- అని భావించడం దోషరహితం. 'ఇతరులు'' అంటే ఎవరు? అనే విషయాన్ని నిశ్చయించవలసి ఉన్నది. అది స్వరూపానికి తగిన విషయమై ఉండాలి. ఈమె విషయంలో- తన గొప్పతనం అంతా స్వామి అయిన భగవానునకే అర్పిస్తున్నది. భగవానుడు కూడా "**న తే రూపం న చాకారో నాయుధాని న చాస్పదమ్, తథాఽపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే**" (జితంతే 1-5) (నీ దివ్యాత్మస్వరూపం, నీకోసం కాదు. దివ్యమంగళ విగ్రహంకూడా నీకోసం కాదు. దివ్యాయుధాలు సైతం నీకోసం కాదు. నివాసమైన వైకుంఠంకూడా నీకోసం కాదు. భక్తుల కోసంగానే నీవు ప్రకాశిస్తున్నావు. నీ భక్తుల ఆనందం కోసమే వీటిని అన్నిటిని నీవు కల్గి ఉన్నావు. భక్తుల సొత్తు అయిన నీవు, ఈవిధంగా ఆశ్రితపరతంత్రాలైన స్వరూపరూపగుణవిభూతులను కల్గినవాడవైనా, పురుషసూక్తంలో చెప్పబడిన సర్వాధికుడవై ఉండే స్వభావంతో ప్రకాశిస్తున్నావు) అనే రీతిలో తనను, తన సొత్తును తన భక్తులకు పరతంత్రంగా చేస్తాడు కదా ! "**దౌర్లభ్యరూపావద్యరహితా - నిరవద్యా**"- "పొందడానికి దుర్లభుడై ఉండడం దోషం. ఆ విధంగా కాకుండా, పొందడానికి సులభుడై ఉండడంవల్ల ఈమెకు దోషం లేదు'' అని శ్రీశ్రుతప్రకాశికాచార్యులవారి వ్యాఖ్య.

(దేవదేవదివ్యమహిషీమ్) - "**దేవాదిదేవనై**" (తిరుప్పావై-8), "**మనిశర్క్కు త్తేవర్ పోల త్తేవర్క్కుమ్ దేవా వో**" (తిరువాయ్-8-1-5) అనే రీతిలో అతడు ఈ లోకంలో ఉండే దేవతలకు, భ్రమవిప్రలంభవిస్మృత్యాది దోషాలను లేని నిత్యసూరులకు ప్రభువై పరిపాలనను సాగించేటపుడు అతనికి అనురూప అయిన పట్టమహిషిగా అభిషేకించబడినదై ఉంటుంది. "**కృతాభిషేకా మహిషీ భోగినోఽన్యా నృపప్రియుః**" (అమరకోశం-2-6-5) (ప్రభువుతో పట్టాభిషేకం చేయబడిన మహిషి అని పిలువబడుతుంది. మిగిలిన రాజపత్నులు భోగినులు- (భోగవత్నులు) అని చెప్పబడింది కదా. "**అతః అప్రతిహతచికీర్షితా**" - ఈ పదాలద్వారా, ఈమె తాను తలచినదానిని దేనినైనా ఏ అడ్డు లేకుండా చేయగల్గినది- అనే అర్థం తెలుపబడింది- అని శ్రుత ప్రకాశికాచార్యవ్యాఖ్య.

(అఖిలజగన్మాతరమ్) - సమస్తలోకానికి తల్లి -అని దీని భావం. పైన తెల్పిన రీతిలో పట్టమహిషి అయినందువల్ల కల్గిన చాలా ఔన్నత్యాన్ని చూచి, వెనుకంజ వేయనక్కరలేనట్లుగా జీవులందఱితో కల్గిఉండే, లేకుండా చేసికోవడానికి సాధ్యం కాని సంబంధం (మాతృపుత్రసంబంధం) తెలుపబడింది. చక్రవర్తియొక్క పట్టమహిషి కూడా తన బిడ్డ బురదలో ఆడుకొని, తన ఒడిలోకి వస్తే, అతని ఒంటిలోని మలినాన్ని చూచి దూరం చేయకుండా దరి చేర్చుకొని, శిరస్సును ఆఘ్రాణిస్తుంది కదా ! బిడ్డతో తనకు గల సంబంధం పైచేయి అవుతుంది తప్ప, బిడ్డ దగ్గర ఉండే దోషాలను ఆమె గణించదుకదా. "అఖిల" (అన్నిలోకాలకు) అనే పదార్థంలో తాముకూడా అంతర్భూతులు కనుక తమను కూడా (శ్రీరామానుజులు) కలుపుకొంటున్నారు.

(అస్మన్మాతరమ్) - అని "అఖిల" శబ్దంలో తాము అంతర్భూతులైనా, అన్ని లోకాలు ఒక ఎత్తు, తాము ఒక ఎత్తుగా భావించి, తమపట్ల లక్ష్మీదేవి గొప్ప ప్రేమను ప్రదర్శించిన వైనాన్ని దర్శించినందువల్ల "అస్మన్మాతరమ్" అని ప్రత్యేకించి అంటున్నారు- అని కూడా చెప్పవచ్చు. "అత్ర-అస్మత్స్వామిన్-ఇతివత్ అస్మన్మాతర మిత్యపి శ్రీవిష్ణుచిత్తాదయః పఠంతి. వ్యాచక్షతే చ యామునముని వంశజననేన పునశ్చ విశేషణమస్మన్మాతరమితి" - "అస్మన్మాతరమ్"అనే పదం కొందఱి పాఠంలో లేదని, శ్రీవిష్ణుచిత్తార్యులనబడే ఎఱ్ఱాఱ్ఱాన్ మొదలైనవారి పాఠంలో ఉన్నదని, యామునముని జ్ఞానవంశంలో జన్మించినందువల్ల తమకు విలక్షణమైన రీతిలో తల్లియై ఉన్నది - అని శ్రీవిష్ణుచిత్తార్యులు తమ గద్యవ్యాఖ్యానంలో వివరించారని శ్రీదేశికులు తమ వ్యాఖ్యానంలో తెలిపారు.

(అశరణ్యశరణ్యామ్) ఏ గతి లేనివారికి గొప్ప గతియై ఉన్నది. సామాన్యంగా లోకంలో ఉండేవారు, దోషాలు లేకుండా, గుణాలు ఉన్నవారికే రక్షకులుగా ఉంటారు. ఈమె (లక్ష్మీదేవి) దోషాలు నిండి, గుణం స్వల్పంగా ఉన్నవారినికూడా వారి దోషాలను సైచి, వారి గుణలేశాన్ని పురస్కరించుకొని ఆనందిస్తుంది; ఆదరిస్తుంది; రక్షిస్తుంది. అందువల్ల వేఱెక్కడా గతిలేనివారికి కూడా గొప్పగతియై ఉంటుంది. ఈమె. - అని అర్థం. లేక, దోషాలే మూర్తీభవించి ఉండేవారిని ఆ దోషాలతోనే స్వీకరించి, ఆ దోషాలను గుణాలుగా గ్రహించి శరణమై ఉంటుంది- అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. "విదిత స్స హి ధర్మజ్ఞః శరణాగతవత్సలః, తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి" (శ్రీరామా- 21-20) (రావణా! శ్రీరాముడు ధర్మాన్ని

తెలిసినవాడుగా శరణు పొందినవారిపట్ల వాత్సల్యాన్ని కలవాడుగా ప్రసిద్ధుడు కదా! నీవు బతికి ఉండాలని అనుకొంటే, ఆ శ్రీరామునితో నీవు స్నేహం చేయాలి) అని దోషాలకు అన్నిటికి ఆశ్రయమైన రావణునకుకూడా మంచి ఉపదేశాన్ని ఈమె చేసింది కదా! వేఱెక్కడా గతి లేనివారికి భగవానుడు శరణమై ఉంటాడు. భగవానునిచేకూడా దూరం చేయబడినవారికి ఈమె శరణమై ఉంటుంది. **"తన్నడియార్ తిఱత్తకత్తు త్తామరైయాళాకిలుమ్ శితకురైక్కుమేల్ ఎన్నడియార్ అతు శెయ్యార్ శెయ్దారేల్ నన్ను శెయ్తార్ ఎన్ఱ్ పోలుమ్"** (తన భక్తుల విషయంలో లక్ష్మీదేవి దోషం పల్కినా, అపుడు భగవానుడు "నా దాసులు దోషాలను చేయరు. చేస్తే మంచినే చేస్తారు" అని అంటాడు) (పెరియాళ్వార్ తిరు-4-9-2) అనే రీతిలో లక్ష్మీదేవి స్థూణానిఖనన న్యాయంతో (స్తంభాన్ని లోతుగా స్థిరంగా నాటడంకోసం మధ్యలో ఒకసారి అటు ఇటు కదలించి, దాని స్థైర్యాన్ని పరిశీలించి చూడడం వలె) భక్తుల విషయంలో దోషాలను ఎత్తి చూపినా, వారు ఆ దోషాలను చేయరు- అని, చేసినా అవి గుణాలే అని పల్కి రక్షించదగినవాడు భగవానుడు. అటువంటివాడు చేతనుడు చేసిన అపరాధాలను చూచి, కోపాన్ని పొంది, చేతిలో వింటిని దాల్చి శిక్షించడం ఆరంభించినా, ఆ లక్ష్మీదేవి శ్రీచరణాలు రక్షకంగా ఉంటాయి. "సర్వలోకశరణ్యుడు" (లోకానికి అంతటికి రక్షకుడై ఉండేవాడు) అనే బిరుదును కల భగవానుడు కొందఱికి రక్షకుడు కాకపోయినా, ఈమె వారికి శరణమై ఉంటుందని భావం. **"మాతర్మైథిలి"** (శ్రీగుణరత్న-50) అనే శ్లోకంలో భట్టర్ పల్కినట్లుగా శరణమనే మాటను పల్కినవారికి మాత్రమే రక్షకుడై ఉంటాడు, భగవానుడు. ఆ వార్తను కూడా ఎదురు చూడకుండా రాక్షసస్త్రీల విషయంలో కూడా సంబంధం కారణంగా శరణమై ఈమె ఉంటుంది. **"స పిత్రా చ పరిత్యక్తః సురైశ్చ సమహర్షిభిః, త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతః, స తం నిపతితం భూమౌ శరణ్యః శరణాగతమ్, వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్"** (శ్రీరామా-సుందర-38-34,35) (ఆ కాకాసురుడు, తండ్రిచే, తల్లిచే, మహర్షులతో కూడిన దేవతలచే విడువడినవాడై, ముల్లోకాలలోను చుట్టి పరిభ్రమించి, చివరకు ఆ శ్రీరామునే శరణు పొందాడు. శరణు పొందినవాడు, భూమిపై పడినవాడైన అతనిని, అతడు చేసిన అసహ్యాపచారకారణంగా వధించదగినవాడైనా, కృపతో, శ్రీరాముడు రక్షించాడు) అనే రీతిలో శ్రీరాముడు బ్రహ్మాస్త్రాన్ని విడచి, తఱిమిన తరువాత, అతని శ్రీచరణాలలో తల క్రిందులుగా పడిన, అసహ్యాపచారి అయిన కాకాసురుని కూడా శ్రీరాముని శ్రీచరణాలో చేర్చి, రక్షింపజేసింది కదా! ఈమె.

"మిత్రమౌపయికం కర్తుమ్" అని, "విదితः స హి ధర్మజ్ఞः" ఇత్యాదిగా పల్కి ఈమె పట్ల తీరని అపరాధాన్ని చేసిన రావణుని కూడా సంస్కరించాలని ప్రయత్నించినది కదా, సీతాదేవి. "రాజసంశ్రయవశ్యానామ్", "పాపానాం వా శుభానాం వా" ఇత్యాదిగా రాక్షసస్త్రీలను దండించాలని ప్రయత్నించిన హనుమానునకు మంచి మాటలను చెప్పి, అతని మనస్సును మార్చింది కదా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

"అనాలోచితవిశేషాశేషలోకశరణ్య" ఎన్గిఱపడియే సర్వసమాశ్రయణీయ మాన భగవద్విషయత్తుక్కు పుఱమ్బాయిరుప్పారుముణ్డో? ఎన్నిల్,

(అనన్యశరణోఽహమ్) అన్ద అనన్యశరణనాకిఱేన్ నాన్- ఎన్గిఱార్.

(శరణం ప్రపద్యే) అశరణ్యర్‌క్కుమ్ శరణ్యరాన దేవర్‌తిరువడికళైయే ఉపాయమాక అధ్యవసిక్కిఱేన్. అశరణ్యర్‌క్కుమ్ శరణ్యైయావతెన్? ఎన్నిల్, అఖిలజగన్మాతావాకైయాలే అపేక్షానిరపేక్షమాక ప్పరిగ్రహిక్కుమ్ దేవర్‌క్కుమ్, పరిగ్రహిత్తల్లతు నిట్కవొణ్ణాతపడియాన అపేక్షైయైయుమ్ పణ్ణినేన్. "తాం పద్మనేమీం శరణమహం ప్రపద్యే".

ఆంధ్రవివరణం (భావదీపిక)

"అనాలోచితవిశేషాశేషలోకశరణ్య"- ఇత్యాదిగా భగవద్రామానుజులచే- జన్మ, వృత్తం, జ్ఞానం మొదలైనవానిని గమనించకుండా అందఱిని రక్షించేవాడుగా చెప్పబడే ఆ భగవానునిచే కూడా దూరం చేయబడేవారు ఉండే అవకాశం ఉన్నదా? అని అంటే,

(అనన్యశరణోఽహమ్) - "ఆ విధంగా భగవానుని కరుణకు కూడా లక్ష్యం కానివాడనై నేను ఉన్నాను కదా !" అని అంటున్నారు.

(శరణం ప్రపద్యే) - గతిలేని వారికి కూడా శరణమై ఉండే నీ శ్రీచరణాలనే ఉపాయంగా అధ్యవసిస్తున్నాను - అని భావం. "ఏ శరణం లేనివారికికూడా గొప్ప శరణమై ఈమె ఉంటుంది" అని అనడం ఏవిధంగా? అని అంటే, లోకాలు అన్నిటికి తల్లి కనుక ప్రార్థనను ఎదురు చూడకుండా మమ్ములను పరిగ్రహించే (దరి చేర్చుకొనే) నిన్ను ఉద్దేశించి పరిగ్రహిస్తే తప్ప నిలువలేని రీతిలో ప్రార్థనను కూడా చేశాను. "చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియం లోకే దేవజుష్టా ముదారాం తాం పద్మనేమీం శరణ మహం ప్రపద్యే, అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే" (శ్రీసూక్తం-5)

(ఆనందరూప, మిక్కిలి ప్రకాశించేది, కీర్తితో ప్రకాశించేది, భగవానునితో ఎల్లప్పుడు కలసి ఉండి అతనిని సేవిస్తున్నది, ఔదార్యం మిక్కిలిగా ఉన్నది, పద్మనివాసిని అయిన ఆ శ్రీదేవిని నేను శరణు పొందుతున్నాను. నా అలక్ష్మి (లక్ష్మీరాహిత్యం- దారిద్ర్యం) నశించుగాక. అందుకోసం నేను నిన్ను శరణు పొందుతున్నాను) అనే శ్రీసూక్తమంత్ర ప్రక్రియతో, భగవానునివద్ద చేయబోయే చరణారవిందశరణాగతి యథాతథంగా నెఱవేరడంకోసం, ఉపాయంగా లక్ష్మిని ఆశ్రయిస్తున్నారు.

ఈ సందర్భంలో వేదాంత దేశికులు. "శ్రియః ప్రపత్తిమ్ - చంద్రాం ప్రభాసాం" మంత్రేణ అలక్ష్మీనాశనార్థ. మామనంతి. తథా "ఋచః సామాని యజూంషి సా హి శ్రీరమృతా సతామ్" ఇతి న్యాయాత్. ముముక్షూణాం మోక్షహేతుః విద్యైవ లక్ష్మీః, తదభావనాశోఽనయా క్రియత- ఇతి తదర్థం శరణ్యాభిప్రాయసంవాదినీ తన్మహిషీ ప్రపత్తిః యుక్తైవ- ఇతి సిద్ధమ్. ఏవం సేయం సాక్షాత్, పరంపరయా వా సర్వఫలసాధికా" ("చంద్రాం ప్రభాసామ్" అనే శ్రీసూక్తమంత్రంలో అలక్ష్మి (అశుభం) పోవడంకోసం పిరాట్టిని శరణు పొందుతున్నట్లు తెలుపబడింది. "ఋచః సామాని యజూంషి సా హి శ్రీ రమృతా సతామ్" (ఋక్, యజుస్సు, సామాలు- అనే వేదమే సత్పురుషులకు సంపద) అనే న్యాయంలో మోక్షానికి కారణమైన భక్తి, ప్రపత్తి మొదలైన విద్యయే ఈ శ్రీసూక్త మంత్రంలో "లక్ష్మీః" అని నిర్దేశింపబడింది. ఈ లక్ష్మి (సంపద) లేకుండా ఉండడం లక్ష్మీదేవి చేత పోగొట్టబడుతుంది కనుక, అందుకోసం శరణ్యుడైన భగవానుని అభిప్రాయాన్ని అనుసరించే, అతని మహిషిని ప్రపత్తి చేయడం తగినదే- అని కదా తెలుస్తున్నది. ఈ విధంగా ఈ లక్ష్మీదేవి నేరుగా కాని, పరంపరగా కాని అన్ని ఫలాలను సాధించి ఇవ్వగల్గినది) అని గద్యత్రయ భాష్యంలో అనుగ్రహించిన శ్రీసూక్తి అనుసంధేయం. ధర్మార్థకామమోక్షాలను, భగవత్ ప్రపత్తిని ఈమె నేరుగా సాధించి ఇస్తుంది - అని, మోక్షాన్ని భగవానుని వద్ద పురుషకారాన్ని చేసి సాధించి ఇస్తుంది - అని శ్రీవేదాంత దేశికుల అభిప్రాయం- అనే విషయం దీనివల్ల స్ఫుటమవుతున్నది- అని శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ వివరించారు.

మూలము

2. పారమార్థిక భగవచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్యప్రయోజనానవధి కాతిశయ ప్రియభగవదనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావ

స్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకైఙ్కర్యప్రాప్త్యపేక్షయా పారమార్థికీ భగవచ్చరణారవిన్ద శరణాగతిర్యథావస్థితా అవిరతాఽస్తు మే.

పారమార్థిక = పరమపురుషార్థరూపమైన (ఇది భక్తికి విశేషణం), భగవచ్చరణారవింద యుగళైకాంతిక = భగవానుని రెండు శ్రీచరణాలనే విషయంగా కల్గిన, ఆత్యంతిక = ఏనాటికి అయినా నిలచి స్థిరంగా ఉండే, పరభక్తి పరజ్ఞాన పరమభక్తి = పరభక్తి, పరజ్ఞానం, పరమభక్తి - అనే వీటిచే, కృత = చేయబడిన (పుట్టిన) (దీనిని భగవదనుభవంలో అన్వయించాలి), పరిపూర్ణ= నిండైన, అనవరత= నిరంతరమైన, నిత్య = నిత్యమైన, విశదతమ = చాలా విశదమైన, అనన్యప్రయోజన= స్వయంప్రయోజనమైన, అనవధిక+అతిశయప్రియ= దీనికి మించిన ప్రియమైనది ఇంకొకటి లేదు - అనే రీతిలోని, భగవదనుభవ = భగవానుని అనుభవంవల్ల, జనిత = పుట్టిన, అనవధిక+అతిశయ ప్రీతి = చాలా గొప్పదైన ప్రీతి కారణంగా, కారిత = చేయబడిన, (ఇది నిత్యకైంకర్యంలో అన్వయిస్తుంది), అశేష+అవస్థా+ ఉచిత = (భగవానునకు అతడు) ఆస్థానంలో ఉన్నప్పుడు, అంతఃపురంలో ఉన్నపుడు, ఆయా సకలసన్నివేశాలకు తగినవి అయిన, అశేషశేషతైకరతిరూప = సకలవిధకైంకర్యాలను చేయడంలో ఆశను కల్గి ఉండడమే రూపంగా గల, నిత్యకైంకర్య ప్రాప్తి+అపేక్షయా = నిత్యకైంక ర్యాన్ని పొందడంలోని ఆశకు తగినట్లుగా, పారమార్థికీ = యథార్థమైన, భగవచ్చరణారవింద శరణాగతిః= భగవానుని శ్రీచరణపద్మాలలో చేయదగిన శరణాగతి, యథావస్థితా అవిరతా మే అస్తు = అది సిద్ధించవలసిన రీతిలో సిద్ధించినదై, అడ్డగింపబడనిది కాకుండా నిరంతరంగా నాకు సిద్ధించాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పారమార్థికేతి) కీழ్ - పిరాట్టియుడైయ శరణ్యతైయుమ్, అతుక్కడియాన ఊழ்றువాయియుమ్, తమ్ముడైయ అనన్యగతిత్వత్తైయుమ్ శొల్లి, అవళ్ తిరువడికళిలే శరణమ్ పుక్కు నిన్తార్. అనన్తరమ్, "ఉమక్కు అపేక్షితమెన్?" ఎన్ను పిరాట్టి తిరువుళ్ళమాక, కైఙ్కర్యరుచియుమ్, ప్రపత్తినిష్ఠయుమ్ ఎనక్కు ఉణ్డాకవేణు మెన్గిఱార్. ఈశ్వరన్ తిరువడికళిలే కైఙ్కర్యపిదిక్కిఱే శరణమ్ పుకువతు. అవ్వళమన్గిక్కే రుచివిశ్వాసఙ్గళెన్ఱు తనిత్తనియే అపేక్షిత్తు పెఱవేణ్డువన శిల అధికారి విశేషణఙ్గళుణ్డిఱే. ఇప్పోతు అపేక్షిత్తు పెఱవేణ్డుమ్బడి ఇతుక్కు

మున్ను ఇవర్క్కు ఇన్నిక్కే యిరున్దతో? ఎన్నిల్; ఉణ్డానాలుమ్ తన్దాముక్కొన్ట్టు మిళైయాకవిత్తే తన్దామై నినైత్తిరుప్పతు.

(పారమార్థిక) అర్థమెన్ట్టు- ప్రయోజనత్తుక్కుమ్, మెయ్‌క్కుమ్ పేర్. ఇతు పరభక్తిక్కు విశేషణమానపోతు- అతినుడైయ అకృత్రిమత్వమ్ శొల్లుకిఱతు. తిరువడికళుక్కు విశేషణమానపోతు - అతినుడైయ పరమప్రయోజనత్వమ్ శొల్లుకిఱతు. ఇప్పిరివుక్కు ప్రయోజనమెన్? ఎన్నిల్, భక్తివిషయమానపోతు- తిరువడికళ్ పరమప్రయోజనమాక క్కుడవతు. తిరువడికళ్ విషయమానపోతు- భక్తి అకృత్రిమైయాక క్కుడవతు.

(భగవచ్చరణారవిన్ద) కీళ్‌చ్చొన్న భగవచ్ఛబ్దమ్ సర్వోత్కర్షవాచి. ఇతు గుణ యోగత్తాల్ వన్ద రస్యత్తైయై చ్చొల్లుకిఱతు. గుణఙ్గళుమ్ భోగ్యమాయిరుక్కైయాలే పరమభక్తిజనకమ్.

(చరణారవిన్ద) విగ్రహవత్తైయాల్ వన్ద భోగ్యత్తై శొల్లుకిఱతు.

(యుగళ) శేర్త్తియాల్ వన్ద భోగ్యత్తై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

రెండవ చూర్ణిక

అవతారిక :- మొదటి చూర్ణికలో లక్ష్మీదేవి ఏ గతి లేనివారికి కూడా శరణ్యయై ఉంటుంది- అని, దానికి కారణం ఆమె దేవదేవునకు దివ్యమహిషియై ఉండడమే- అని, తాము వేఱు ఏ గతిని లేనివారని వల్కి, లక్ష్మీదేవి శ్రీచరణాలలో శ్రీరామానుజులు శరణు పొందారు. ఆ తరువాత, "మీరు దేనిని కోరి నన్ను శరణు వేడారు?" అని లక్ష్మీదేవి శ్రీరామానుజులను అడుగగా, "తల్లీ! నీవు, భగవానుడు కలసి వేంచేసి ఉండే సన్నివేశంలో కైంకర్యాన్ని చేయడంలో రుచి, ఆ కైంకర్యం సిద్ధించడంకోసం భగవానుని యథాక్రమంలో శరణు పొందడంలో విశ్వాసం నాకు కలగాలి"- అని ప్రార్థిస్తున్నారు, ఈ చూర్ణికలో. రాబోయే 5వ చూర్ణికలో భగవానుని శ్రీచరణాలలో కైంకర్యం లభించడంకోసం శ్రీరామానుజులు శరణాగతి చేయబోతున్నారు. ఆ విధంగా శరణు పొందడానికి ముందు ఆ కైంకర్యంలో రుచి, శరణు పొందేటపుడు మహావిశ్వాసం ప్రత్యేక ప్రత్యేకంగా ప్రార్థించి పొందవలసిన కొన్ని అధికారివిశేషణాలు ఉన్నాయి కదా! అవి సిద్ధించడంకోసం లక్ష్మీదేవి శ్రీచరణాలలో శరణు వేడుతున్నారని గ్రహించాలి. "ఇపుడు ప్రార్థించి పొందవలసినట్లుగా

దీనికి ముందు రుచి, విశ్వాసాలు వీరికి లేవా మఱి?" అని అంటే, "వీరికి అవి పూర్ణంగా ఉన్నా, ఆకించన్యాన్నే స్వభావంగా కల వీరు తమకు ఏ యోగ్యత లేదని కదా భావిస్తారు. అందువల్ల ఈ విధంగా వీరు ప్రార్థించడంలో ఏ లోటు లేదు. రుచి, విశ్వాసాలలో కొఱత కలవారికి దారి చూపడం కోసం, ఈ విధంగా అనుసంధిస్తున్నారు- అని కూడా చెప్పవచ్చు.

వ్యాఖ్యానమ్ : (పారమార్థిక) - "అర్థ" మనే శబ్దం ప్రయోజనానికి, సత్యానికి వాచకం. **"పారమార్థిక"** అనే ఈ పదాన్ని తరువాత గల **"భగవచ్చరణారవింద"** అని నిర్దేశింపబడే శ్రీచరణాలకు విశేషణంగా చేయవచ్చు. దానికి పిమ్మట ఉండే **"పరభక్తికి"** విశేషణంగా కూడా చేయవచ్చు. పరభక్తికి విశేషణంగా చేసినపుడు- **"అర్థ"** శబ్దం సత్యమనే అర్థాన్ని కల్గినదై, "ఈ పరభక్తి అసత్యమిశ్రితం కాకుండా, యథార్థమై ఉండేది" - అనే అర్థం తెలుపబడుతున్నది. శ్రీచరణాలకు విశేషణమైనపుడు- అర్థ శబ్దం ప్రయోజనమనే అర్థాన్ని ఇస్తూ, "శ్రీచరణాలు పరమ ప్రయోజనమై ఉన్నాయి" - అనే అర్థాన్ని ఇస్తుంది. పారమార్థికశబ్దం భక్తి యథార్థమైనది- అని తెలిపేటపుడు- శ్రీచరణాలు పరమప్రయోజన రూపాలు- అనే అర్థం తనకు తానే సిద్ధిస్తుంది. **"పారమార్థిక"** అనే పదం శ్రీచరణాలు పరమ ప్రయోజనభూతాలు- అనే అర్థాన్ని తెలిపేటపుడు- భక్తి యథార్థం- అనే అర్థం తనకు తానే వ్యక్తమవుతున్నవి.

(భగవచ్చరణారవింద) మొదటి చూర్ణికలో **"భగవన్నారాయణ"** అనే చోట చెప్పబడిన భగవచ్ఛబ్దం- భగవానుడు అందఱికంటే గొప్పవాడు- అనే అర్థాన్ని ఇస్తుంది. ఈ భగవచ్ఛబ్దం భగవానుడు సకలకల్యాణగుణాలను కలవాడై ఉండడం వల్ల అతని శ్రీచరణాలు పరమభోగ్యాలని తెలుపుతున్నది. **"మాతుః స్తన్యం పుత్రస్యేవ, శేషభూతస్య ప్రాప్యమితి భావః"** (చరణారవిందశబ్దం చేత, తల్లి చనుబాలు చంటిబిడ్డకువలె, శేషభూతునకు శ్రీచరణపద్మాలు ప్రాప్యాలని తెలుపబడుతున్నాయి) అని శ్రీశ్రుతప్రకాశికాచార్యులవారి వ్యాఖ్య. ఈ భగవచ్చరణారవిందశబ్దం పరభక్తి మొదలైనవానికి విశేషణం. భగవచ్ఛబ్దం- గుణాలు చాలా భోగ్యాలు కనుక పరభక్తి మొదలైనవానిని కల్గిస్తాయి.- అని, చరణావింద శబ్దం- శ్రీచరణాలు చాలా భోగ్యాలు కనుక పరభక్తి మొదలైనవానిని కల్గిస్తాయని తెల్పుతున్నవి.

(చరణారవింద) **"చరణారవింద"** అని అనడంవల్ల భగవానుడు దివ్యమంగళ విగ్రహాన్ని కలవాడై ఉన్నందున పరమభోగ్యుడై ఉంటాడు- అని తెలుపబడింది.

(యుగళ) శ్రీచరణాలు రెండు అయినందువల్ల ఏర్పడిన పరస్పరసారూప్యం చేత వ్యక్తమయే భోగ్యత తెలుపబడుతున్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఐకాన్తిక) ఏకమే అన్తమాయిరుక్కై. అతావతు-వేఱొరు విషయత్తై యుడైత్తన్ఱిక్కే యిరుక్కై.

(అత్యన్తిక) అన్తత్తై అతిక్రమిత్తిరుక్కై. అతావతు- నిత్యమాయిరుక్కై.

(పరభక్తిపరజ్ఞాన పరమభక్తి) పరభక్తియావతు-సంశ్లేషవిశ్లేషసుఖదుఃఖ రామ్బుడియాన ప్రేమవిశేషమ్. పరజ్ఞానమావతు-ఇతినుడైయ విపాకదశైయాన సాక్షాత్కారమ్. పరమభక్తియావతు-క్షణకాలముమ్ విశ్లేషత్తై పొఱుక్కమాట్టాత దశై. "ఉభయపరికర్మితస్వాన్తస్య" ఎన్గిఱపడియే జ్ఞానకర్మజ్గళాలే సంస్కృతాన్తః కరణ నాయ్ భక్తి పిఱన్ద, అతినుడైయ విపాకదశై పరమభక్తియాక క్కడవతు, ఉపాసక మక్కు. ఇవర్‌క్కు అన్ద స్థానత్తిలే భగవదనుగ్రహమ్ నిఱ్క, మేలుళ్ళ దశైకళై అపేక్షిక్కిఱార్.

(కృత) ఇవ*ర్‌ర్‌*రాలే పణ్ణప్పట్ట.

(పరిపూర్ణ) పరిపూర్ణమాకైయావతు- స్వరూపరూపగుణ విభూతికళిత్తనైయుమ్ ఒరుకాలే అనుభవవిషయమాకై.

(అనవరత) అవిచ్ఛిన్నమాయిరుక్కై. అతావతు- ఇడైవిడాతే శెల్లుకై.

(నిత్య) యావదాత్మభావియాయిరుక్కై.

(విశదతమ) పరభక్తి -పరజ్ఞాన -పరమభక్తి దశైయిల్ అనుభవమాకైయాలే విశదతమమాయిరుక్కై.

(అనన్యప్రయోజన) అనుభవజనిత ప్రీతియుమ్, ప్రీతికారితకైఙ్కర్యముమ్ వేణ్డా; ఇతుతానే అమైయుమెన్నుమ్బడి యిరుక్కై.

(అనవధికాతిశయప్రియ) అనవధికమాన అతిశయత్తై యుడైత్తాన ప్రీతి.

(భగవదనుభవ) చరమశరీరావసానసమనన్తరమాక అర్చిరాదియాలే పోయ్, పరమ పదత్తిల్ అనుభవిక్కు మనుభవమ్.

(జనితానవధికాతిశయ ప్రీతికారిత) అత్తాల్ పిఱన్ద ప్రీతియాలే పణ్ణువిక్కప్పట్ట.

(అశేషావస్థోచిత) సర్వాస్థైకళిలు మనుకూలమాయిరుక్కై.

(అశేషశేషతైకరతిరూప) "నివాసశయ్యే"త్యాదిప్పడియే సర్వవిధశేషతైయిలు ముణ్డాన అభినివేశత్తైయే వడివాక వుడైత్తాయిరుక్కై.

(నిత్య) అపునరావృత్తిలక్షణమాయిరుక్కై.

(కైఙ్కర్యప్రాప్త్యపేక్షయా) కైఙ్కర్యప్రాప్తియులుణ్డాన అపేక్షైయాలే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఐకాంతిక) ఈ శబ్దం, తరువాత గల "ఆత్యంతిక" శబ్దం పరభక్తి మొదలైన వానికి విశేషణాలు. ఏకమే అంతంగా కల్గినది ఐకాంతికం. అంటే -ఈ పరభక్తి మొదలైనవి వేఱొక అన్యవిషయాన్ని ఆశ్రయించి ఉండకుండా, ఈ శ్రీచరణాలనే విషయంగా కల్గినవి- అని భావం.

(ఆత్యంతిక) - అంతాన్ని అతిక్రమించినది ఆత్యంతికం. అంటే- ఈ పరభక్తి మొదలైనవి అంతు లేనివై, నిత్యమై ఉంటాయి- అని భావం.

(పరభక్తి -పరజ్ఞాన -పరమభక్తి) - పరభక్తి అంటే- భగవానునితో కలసి ఉన్నపుడు ఆనందం పొందే భక్తిదశ. పరజ్ఞానమంటే- పరభక్తి పరిణతిని చెందిన తరువాత మనస్సులో కలిగే భగవత్ సాక్షాత్కారం. పరమభక్తి అంటే- ఒక్క క్షణం కూడా భగవానునితో విశ్లేషించడాన్ని సహించలేకపోవడం. వేదాంతదేశికుల పరభక్తి మొదలైనవానిని తమ గద్యత్రయభాష్యంలో ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించారు. పరభక్తి అంటే- ఇంకా ఇంకా భగవానుని దర్శించి, దర్శించాలి- అనే స్వయం ప్రయోజన రూపమైన అభిలాష. పరజ్ఞానం అంటే -కోరిన రీతిలో ఇంకా ఇంకా భగవద్దర్శనాన్ని పొందడం. పరమభక్తి అంటే - దర్శించిన భగవానుని సదా అనుభవించాలి - అనే కోరిక. శ్రుతప్రకాశికాచార్యులవారుకూడా "ఉత్తరోత్తర సాక్షాత్కారాభినివేశః - పరభక్తిः, సాక్షాత్కారः- పరజ్ఞానమ్, ఉత్తరోత్తరానుభవాభినివేశः- పరమభక్తిः"- అని ఈ రీతిలోనే వ్యాఖ్యానించారు.

"ఉభయపరికర్మితస్వాంతస్య ఐకాంతిక-ఆత్యంతిక భక్తియోగైకలభ్యः" (ఆత్మసిద్ధి) (కర్మజ్ఞాన యోగాలలో పరిశుద్ధంగా చేయబడిన మనస్సును కలవానికి కలిగినదై, భగవానునే విషయంగా కల్గినదై నిత్యమై ఉండే భక్తి యోగంతోనే భగవానుడు పొందడానికి సాధ్యమైనవాడు) అని శ్రీ యామునులు ఆత్మసిద్ధిలో పల్కినట్లుగా, భక్తియోగాన్ని ఉపాయంగా కల్గి, మోక్షాన్ని పొందాలని తలచే ఉపాసకునకు కర్మజ్ఞానయోగాలతో మనస్సు పరిశుద్ధిని పొంది, దానివల్ల భక్తి కల్గి,

ఆ భక్తి పరిణతిని చెందినప్పటి దశ పరమభక్తి. వీరికి (శ్రీరామానుజులకు) భక్తి యోగస్థానంలో భగవానుని నిర్హేతుక కృప నిలచింది. అంటే- భగవదనుగ్రహంతోనే వీరికి పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులు కలిగాయి- అని భావం. ఈ పరమభక్తి వల్ల కలిగే దశలను ప్రార్థిస్తున్నారు, ఇకపై.

(కృత) ఈ పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులతో కల్గింపబడిన.

(పరిపూర్ణ) ఈ పదం నుండి "అనవధికాతిశయప్రియ" అనే ప్రయోగం వరకు గల ఆఱు పదాలకు అనుభవశబ్దం విశేష్యం. పరిపూర్ణంగా ఉండడం అంటే- స్వరూపం, రూపం, గుణాలు, విభూతి మొదలైనవి అన్నీ ఒకేకాలంలో అనుభవానికి విషయాలై ఉండడం. "పరవ్యూహాదిసర్వావస్థా భగవద్విషయత్వం పరిపూర్ణత్వమ్" (పరం, వ్యూహం మొదలైన అన్ని దశలలో గల భగవానుని విషయంగా కల్గి ఉండడం పరిపూర్ణత్వం) అని శ్రుతప్రకాశికాచార్యులవారి వ్యాఖ్య.

(నిత్య) ఆత్మ ఉన్నంతవరకు అనువర్తించే -అని అర్థం.

(విశదతమ) చాలా స్పష్టంగా ఉండడం. స్పష్టంగా ఉండడం అంటే- పరభక్తి దశలోని అనుభవం. చాలా స్పష్టంగా ఉండడం అంటే- పరజ్ఞాన దశలోని అనుభవం. చాలా చాలా స్పష్టంగా ఉండడం అంటే- పరమభక్తి దశలోని అనుభవం.

(అనన్యప్రయోజన) అనుభవంవల్ల కలిగే ప్రీతి, ఆ ప్రీతివల్ల కలిగే కైంకర్యం కూడా అక్కరలేదు; ఈ అనుభవమే గొప్ప ప్రయోజనమై ఉన్నది- అనే రీతిలో ఉండడం. దానికి కారణాన్ని ఇకపై తరువాతి పదంతో తెల్పుతున్నారు.

(అనవధికాతిశయప్రియ) అంతు లేని గొప్పతనాన్ని కల్గిన ప్రీతిరూపమై ఉండడం- అని అర్థం. ఇటువంటి వైలక్షణ్యాలను కల్గినది ఏది ? అని అంటే,

(భగవదనుభవ) చివర శరీరం పతనం చెందగానే అర్చిరాదిగతిలో పయనించి, పరమపదంలో పొందే భగవానుని అనుభవం.

(జనితానవధికాతిశయ ప్రీతికారిత) ఈ అనుభవంచేత కలిగే ప్రీతితో చేయింపబడే, ఇకపై చెప్పబోయే కైంకర్యం- అని భావం. "కృత" (చేయబడిన) అనే అర్థంలో "కారిత" అనే పదం ప్రయోగింపబడినట్లుగా కూడా గ్రహించవచ్చు. అపుడు "స్వార్థే ణిచ్" క్రమంలో "కారిత" అనే పదం "కృత" అనేపదం యొక్క అర్థంలో ప్రయోగింపబడినదని చెప్పాలి.

(అశేషావస్థోచిత) ఆస్థానంలో ఉండే స్థితి, అంతఃపురంలో ఉండే సన్నివేశం- అనే రీతిలో అన్ని దశలలోను అనుకూలంగా ఉండడం. ఈ పదం, తరువాత ఉండే రెండు పదాలు, కైంకర్యానికి విశేషణాలు.

(అశేషశేషతైకరతిరూప) - **"నివాసశయ్యాసనపాదుకాంశుకోపధాన వర్షాతపవారణాదిభిः, శరీరభేదై స్తవ శేషతాం గతైः యథోచితం శేష ఇతీరితే జనైः"** (స్తోత్రరత్నమ్-40) (శేషివి అయిన నీవు వేంచేసి ఉండే నివాసంగా, శయనించే పడుకగా, సింహాసనంగా, పాదుకలుగా, పీతాంబరంగా, తలదిండుగా, వాననుండి ఎండనుండి కాపాడే గొడుగుగా, ఇంకా పలు విధాలుగా రూపొందే ఆ యా కాలాలలో నీకు తగినట్లుగా నీకు శేషభూతాలైన పలు ఆకారాలతో సేవిస్తూ, శేషుడని జనులందఱిచేత పిలువబడేవాడైన ఆదిశేషునిపై వేంచేసి ఉండేవాడు) అనే రీతిలో అన్నివిధాలైన కైంకర్యాలలోను కలిగే గొప్ప అభినివేశం మూర్తీభవించినట్లుండడం. **"అశేషశబ్దः- ఛత్రచామరకలాచీ పాదుకాగ్రహణతాంబూలాదిపరः"**-**"అశేష"** శబ్దం గొడుగును పట్టుకోవడం, చామరాన్ని వీచడం, కలాచీపాదుకాగ్రహణం, తాంబూలాన్ని సమర్పించడం, పాదుకలను మోయడం మొదలైనవానిని సూచిస్తుంది- అని శ్రుతప్రకాశికాచార్యుల వారి వ్యాఖ్య.

ఇకపై, "అనంతుడు, గరుడుడు మొదలైనవారికి అన్నివిధాలైన కైంకర్యాలను చేసే ప్రాప్తి ఉన్నప్పటికీ, ఒక్కొక్కరికి ఒక్కొక్కవిధమైన కైంకర్యం కన్పిస్తున్నదే ! ఇది ఏవిధంగా?" అనే సందేహాన్ని తీర్చడంకోసం **"రతిరూప"** అనే విశేషణాన్ని ప్రయోగిస్తున్నారు. కైంకర్యాన్ని చేయడం తామే అయినా, దాని ఫలం భగవన్ముఖోల్లాసమే. **"కదా ప్రహర్షయిష్యామి"** (స్తోత్రరత్నం-46) (ఎపుడు సంతోషపెట్టగలను ?) అని శ్రీయామునులు కూడా భగవానుని ఆనందమే ఫలం అని తెలిపారు. కదా! అందువల్ల, వేఱొకరు చేసిన కైంకర్యంచేత భగవానునకు కలిగే ఆనందాన్ని చూచి ఆనందించడం మిగిలినవారికికూడా సంభవిస్తుంది. కనుక, అన్ని కైంకర్యాలను చేసినందువల్ల కలిగే ఆనందం అందఱికీ కల్గుతుంది. ఈ విషయమే **"నారాయణాయ నమः"** అనే తిరుమంత్రంలో తెలుపబడుతున్నది. ఇది అంతా శ్రుతప్రకాశికా చార్యులవారి వ్యాఖ్యానంలోని వివరణం.

(నిత్య) ఈ కైంకర్యసుఖాన్ని పొందినవారు కొంతకాలం తరువాత దీనిని కోల్పోయి తిరిగి సంసారమండలానికి మళ్ళీరారు కనుక, ఇది నిత్యం.

(కైంకర్యప్రాప్త్యపేక్షయా) ఇటువంటి కైంకర్యాన్ని పొందడంలో కలిగే అపేక్షవల్ల- అని అర్థం. కైంకర్యాన్ని చేయాలనే అభిలాషతో - అని సారం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పారమార్థికీ) ఆర్తరూపైయాయిరుక్కై.

(భగవత్) జ్ఞానశక్త్యాదికళాల్ పూర్ణమాన విషయమాకైయాలే సహాయాన్తర నిరపేక్షమాన ఉపాయపౌష్కల్యమ్ శొల్లుకిఱతు.

(చరణారవిన్ద) విగ్రహత్తినుడైయ పరమోపాయత్వమ్ శొల్లుకిఱతు.

(శరణాగతిః) సలక్షణమాయిరుక్కై.

(యథావస్థితా) ఉపాయాన్తరజ్ఞనుడైయ అనుపాయత్వబుద్ధి పూర్వకమాక ఇత్తై ప్పణ్ణుకై. అతాకిఱతు- పణ్ణివిడుకైయు మిన్నిక్కై పణ్ణిప్పణ్ణుకై యుమిన్నిక్కై, "స్నాత్వా భుఞ్జీత" ఎన్నుమాపోలే విట్టు ప్పణ్ణుకై. "యథావస్థితా" ఎన్నతు- ఇరున్దపడియే- ఎన్నపడి. ఇతు ఇప్పడిపోలే కాణుమిరుప్పతు. రహస్య మాకైయాలే నేరాక వెళియిడాతొళికిఱార్.

(అవిరతాఽస్తు మే) అనన్యగతియాయిరున్దుళ్ళ ఎనక్కు యావత్ప్రాప్తి విచ్ఛేద మిన్నిక్కై ఒళియవేణుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇకపై గల భాగంలో ఈ కైంకర్యం కల్గడానికి కావలసిన, భగవానుని విషయంలో చేయవలసిన శరణాగతిని గూర్చి ప్రార్థిస్తున్నారు.

(పారమార్థికీ) - వాస్తవమైన- యథార్థమైన- అని భావం. "శరీరావసానంలో మోక్షం లభిస్తే చాలు" అని భావించే దృఢ ప్రపత్తిగా ఉంటే అది పారమార్థికం కాబోదు. అందువల్ల కైంకర్యాన్ని పొందడంలోకూడా చాలా ఆర్తితో కూడిన ఆ ప్రపత్తిని ఈ పదం తెల్పుతుంది.

(భగవత్) - జ్ఞానం, శక్తి మొదలైన గుణాలతో నిండినవాడు కనుక, భగవానుడు వేఱు సహాయాన్ని అపేక్షించని ఉపాయత్వపూర్తిని కలవాడు- అని భావం.

(చరణారవిందశరణాగతిః) - శ్రీచరణపద్మాలను విషయంగా కల్గిన- శ్రీచరణ పద్మాలను ఉద్దేశించి చేసే శరణాగతి - అని అర్థం. శ్రీచరణాలను ఇక్కడ ప్రస్తావించడం తిరుమేనికి ఉపలక్షణం. "పిరాట్టియుమ్, అవనుమ్ విడిలుమ్ తిరువడికళ్ విడాతు,

తిణ్కళ్ళలా యిరుక్కుమ్" (ముముక్షుప్పడి-146) అనే రీతిలో పిరాట్టి (లక్ష్మీదేవి), భగవానుడు చేతనులను చేయి విడిచినా, శ్రీచరణాలచేత ఉపలక్షింపబడిన తిరుమేని తన అందంతో ఇతనిని అభినివిష్టునిగా చేసి, పరిగ్రహించి రక్షిస్తుంది కనుక, ఈ పదం ద్వారా తిరుమేని గొప్పదైన ఉపాయం- అని చూపబడింది. ఈ చూర్ణిక ప్రారంభంలో గల "చరణారవింద" శబ్దంతో- శ్రీచరణాలు, చంటిబిడ్డకు తల్లి స్తన్యంవలె, శేషభూతునకు పరమప్రాప్యం- అని చూపబడింది. ఈ చరణారవింద శబ్దంతో అదే గొప్పదైన ఉపాయమని తెలుపబడుతున్నది.

(శరణాగతిః) - "అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాస పూర్వకమ్, తదేకోపాయ తాయాచ్ఞా ప్రపత్తిః శరణాగతిః" (భరతముని- విష్వక్సేన సంహిత) (తన అభీష్టం ఇక వేఱు ఏ ఉపాయం ద్వారా సిద్ధించనపుడు, మహావిశ్వాసాన్ని కలవాడై (మహావిశ్వాసాన్ని పురస్కరించుకొని) అతనిని ఒక్కని మాత్రమే ఉపాయం కావాలి- అని యాచించడం ప్రపత్తి; అదే శరణాగతి) "అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽగతిః, త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః, శరణాగతి రిత్యుక్తా సా దేవేఽస్మిన్ ప్రయుజ్యతామ్" (అహి సంహి-37-30) ("నేను దోషాలకు అద్వితీయమైన ఆలయమై ఉన్నాను. నన్ను రక్షించే ఇంకొక ఉపాయాన్ని దేనినీ లేనివాడనై ఉన్నాను. నిన్ను తప్ప ఇంకొకరిని రక్షకునిగా కలవాడనుకాను. నీవే నాకు ఉపాయం కావాలి") - అనే ప్రార్థించే మతియే శరణాగతి అనబడుతున్నది. అది ఈ భగవానుని విషయంలో చేయబడాలి) అనే లక్షణ వాక్యాలలో తెలుపబడిన రీతిలో భగవానుని ఉపాయంగా వరించే బుద్ధియే (భావనయే) శరణాగతి అని, దీనికి ఉపాయత్వం లేదని, అధికారివిశేషణత్వమే ఉన్నదని, దీనితో చేరిన ఆనుకూల్య సంకల్పం, మొదలైన అయిదు అవఘాతస్వేదం (ధాన్యం దంచినపుడు కలిగే చెమట) వలె తమంత తామే సంభవించే సంభావితస్వభావాలని పరంద రహస్యంలో పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించారు. "షోఢా హి వేదవిదుషో వదంత్యేనం మహామునే!, ఆనుకూల్యస్య సంకల్పః ప్రాతికూల్యస్య వర్జనమ్, రక్షిష్యతీతి విశ్వాసో గోప్తృత్వవరణం తథా, ఆత్మనిక్షేపకార్పణ్యే షడ్విధా శరణాగతిః" (అహిర్బుధ్న్యసంహిత-37-27,28) (ఓ మహామునీ ! వేదాన్ని తెలిసినవారు ఈ శరణాగతిని ఆఱు విధాలని - ఆఱు అంశాలను కల్గినదని- పల్కుతున్నారు. అవి ఏవి అంటే- భగవద్భాగవతుల పట్ల అనుకూలుడై ఉండాలని సంకల్పించుకోవడం, వారికి ప్రతికూలంగా ఉండేవానిని విడువడం, స్వామి తన సొత్తును తప్పక కాపాడుకుంటాడు- అనే నమ్మకం, నీవే

నాకు ఉపాయమై రక్షించాలి- అని భగవానుని ప్రార్థించడం, తన ఆత్మను అతనిపట్ల న్యాసంగా సమర్పించడం, అతనిని పొందడానికి తనవద్ద వేఱొక ఏవిధమైన సాధనానుష్ఠానం లేకుండా ఉండడం- అని ఆఱు విధాలైన, తనకు తానే సంభవించే అంశాలతో కూడినది శరణాగతి)- అని అహిర్బుధ్న్య సంహితలో చెప్పబడిన ఆఱు ప్రకారాలను కల్గినది శరణాగతి. అవియే కదా ఆ శరణాగతిని మిగిలిన ఉపాయాల నుండి వేఱు చేసే స్వరూపం- అని శ్రీశ్రుతప్రకాశికాచార్యులవారు వ్యాఖ్యానించారు. ఆఱు విధాలుగా చెప్పబడినా, "నన్ను ఒక్కని మాత్రమే శరణంగా ఆశ్రయించు" అని చరమశ్లోకంలో భగవానుడు విధించినందువల్ల" "**శ్రీమన్నారాయణచరణౌ శరణం ప్రపద్యే**" అని అనుసంధానరహస్యమైన ద్వయంకూడా ఉపాయంగా ఆశ్రయించ వలసినదని పల్కినందువల్ల, ఆళ్వార్లు కూడా శరణు పొందినపుడు పలుచోట్ల ఉపాయంగా వరించడమే శరణాగతి అని పల్కినందువల్ల, గోప్తృత్వవరణమే శరణాగతి- అని, మిగిలిన అయిదు సంభావితస్వభావాలని పరందరహస్యమనే గ్రంథంలోను "**నణ్ణాద వాళవుణర్**" (పెరియ తిరుమొళి-2-16) అనే దశకప్రవేశం లోను పెరియవాచ్చాన్ పిళ్ళై, తనిద్వయంలో శ్రీపిళ్ళైలోకాచార్యులవారు నిర్ణయించారు. దీనిని అనుసరించి గోప్తృత్వవరణమనే ఉపాయస్వీకారమే శరణాగతి అని, మిగిలిన అయిదు ప్రపన్నునకు కలిగే సంభావితస్వభావాలనే అంగాలని భట్టర్, నంబిళ్ళై మార్గంలోని తెన్నాచార్యులు అందఱు నిర్ణయించారు.

వేదాంతదేశికులు- "**నిక్షేపాపరపర్యాయः న్యాసः పంచాంగసంయుతः, స న్యాసः త్యాగ ఇత్యుక్తः శరణాగతిరిత్యపి**" (లక్ష్మీతంత్రం -17-75) (నిక్షేపం అనే నామాంతరాన్ని కల న్యాసం అయిదు అంగాలను కల్గినది, అదే "**న్యాసం**" అని, "**త్యాగ**"మని "**శరణాగతి**" అని చెప్పబడుతున్నది) అనే వచనాన్ని శరణాగతి లక్షణంగా గ్రహించి "**ఆత్మాత్మీయభరన్యాసः**" (తనను, తనకు చెందినవానిని అన్నిటిని భగవత్సన్నిధిలో సమర్పించడం) అని శాస్త్రాలలో చెప్పబడే ఆత్మ సమర్పణమే శరణాగతి- అని, ఆనుకూల్య సంకల్పం మొదలైన మిగిలిన అయిదు దానికి అంగాలు- అని, ఈ శరణాగతి ఒక సాధ్యోపాయమే అని నిర్ణయించారు.

(యథాఽవస్థితా) - ఇది శరణాగతికి విశేషణం, స్వరూప స్వభావాలలో మార్పు లేని శరణాగతి- అని భావం. అంటే- మిగిలిన ఉపాయాలు ఉపాయాలు కావు- అనే నిశ్చయంతో భగవానుని ఒక్కని మాత్రమే ఉపాయంగా ఆశ్రయించడం. భగవానుని ఉపాయంగా ఆశ్రయించిన తరువాత ఉపాయాంతరాలలో ఉపాయబుద్ధిని

విడువడమే కాదు; ఉపాయాంతరాలను ఉపాయంగా ఆశ్రయించి, భగవానుని ఉపాయంగా ఆశ్రయించడం కూడా కాదు. **"స్నాత్వా భుంజీత"** (స్నానం చేసి భుజించాలి) అనే శాస్త్రవిధి వలె, ఉపాయాంతరాలు, ఉపాయాలు అనే భావనను సవాసనగా విడచి పెట్టిన తరువాతే భగవానుని ఉపాయంగా ఆశ్రయించాలి- అని భావం. శ్రీపిళ్ళైలోకాచార్యులవారుకూడా ముముక్షుప్పడి గ్రంథంలోని చరమశ్లోక ప్రకరణంలో **"పరిత్యజ్య"** అనే పదం యొక్క వ్యాఖ్యానంలో."**ల్యప్లోపే**", **"స్నాత్వా భుంజీత" ఎన్నుమాప్పోలే ఉపాయంతరజ్ఞై విట్టే పత్రవేణుమ్ ఎన్గిఱదు"** (చూర్ణిక-220) అని అనుగ్రహించడం ఇక్కడ అనుసంధేయం.

(యథాఽవస్థితా) ఆచార్యులు చేసే ఉపదేశం ద్వారానే తెలిసికొన వలసిన రహస్యం కనుక, వ్యక్తంగా తెలుపకుండా **"యథాతథంగా"** అని మఱుగుపరచి పల్కుతున్నారు.

(అవిరతాఽస్తు మే) - వేఱు గతి లేకుండా ఉండే నాకు భగవానుని పొందే వరకు "అతడే ఉపాయం" అనే భావనారూపమైన శరణాగతియొక్క అనుసంధానం నిరంతరం కలగాలి.

"పారమార్థికీ" అనే పదం తమోగుణంతో చేయబడే శరణాగతిని నిషేధిస్తున్నదని, **"యథాఽవస్థితా"** అనే పదం రజోగుణంతో చేయబడే శరణాగతిని నిషేధిస్తున్నదని శ్రుతప్రకాశికాచార్యులవారు వ్యాఖ్యానించారు. **"యథాఽవస్థితా"** అనే పదాన్ని ఇంకా ఈక్రింది రీతిలో వివరించారు- **"యథాఽవస్థితేతి- రజఃకార్యవ్యుదాసాయ. ప్రపత్తవ్యవిషయసంబంధ రూపఃప్రకారఃతత్ సాహిత్య మభిప్రేతమ్. శరణవరణావర్హే శరణ్యత్వధీర్హి అయథావస్థితా స్యాత్"** (**"యథాఽవస్థితా"** -అనేది రజోగుణంవల్ల చేయబడే శరణాగతిని నిషేధించడం కోసం ప్రయోగింబడింది. శరణు పొందదగినవానితో గల సంబంధమే ఇక్కడ **"అవస్థా"** అనే పదంతో చెప్పబడే ప్రకారం. శరణు పొందదగినవానినే శరణు పొందాలి- అని భావం. శరణు వేడదగినవానిపట్ల ఉపాయత్వబుద్ధిని కల్గి ఉండడం. "అయథావస్థితమైన- అంటే- సహజంగా ఉండదగిన శరణాగతి కాగలదు) అని వివరించారు. గీతలో **"యయా ధర్మ మధర్మం చ ..... అయథావత్ ప్రజానాతి బుద్ధి స్సా పార్థ! రాజసీ"** (గీత-18-31) (ఏ జ్ఞానం వల్ల ధర్మాధర్మాలను యథాతథంగా కాకుండా వేఱే రీతిలో తెలిసికొంటున్నాడో, ఆది రాజసబుద్ధి) అని, **"అధర్మం ధర్మమితి యా**

మవృతే తమసాఽ వృతః", "బుద్ధి స్సా పార్థ తామసీ" (గీత-18-32) (ఏ జ్ఞానం తమోగుణంచేత ఆవరింపబడినదై, అధర్మాన్ని ధర్మంగా గ్రహిస్తుందో, అది తామసమైన బుద్ధి) అని అంటూ స్వరూపాన్ని వేఱుగా గ్రహించడం తామసబుద్ధి అని చెప్పబడడాన్నిబట్టి ఇక్కడ శ్రీసుదర్శన భట్టర్‌వారి శ్రుతప్రకాశికావ్యాఖ్యానం చేయబడింది.

"అవిరతా" అనే పదానికి "అమోక్షదానాత్ అవిశ్రాంతవ్యాపారా- ఇత్యర్థః. వ్యాపారశ్చాత్ర శరణ్యప్రసాదవిశేష ఏవ" (మోక్షాన్ని పొందే వరకు అవిశ్రాంతమైన- ఎడతెఱపి లేని- వ్యాపారాన్ని కల్గినది- అని అర్థం. ఇక్కడ వ్యాపారం ఏమి అంటే- శరణ్యుడైన భగవానుని కరుణావిశేషమే) అనే అర్థాన్ని గ్రహించి, "ఇటువంటి అర్థాన్ని గ్రహిస్తేనే ప్రపత్తి ఒక పర్యాయమే చేయాలనే ప్రమాణాలకు విరోధం లేకుండా ఉంటుంది" అనే వ్యాఖ్యానాన్ని శ్రీదేశికులు అనుగ్రహించారు.

ఈ సందర్భంలో పూర్వాచార్యులకు, శ్రీదేశికులకు మధ్య గల అభిప్రాయ భేదాన్ని గమనించాలి. పూర్వాచార్యులు ముందు తెల్పిన రీతిలో "భగవానుడే ఉపాయం" అనే భావననే ముఖ్యమైన శరణాగతిగా భావించారు. శరణాగతి, కాయిక-వాచిక- మానసిక రూపంలో మూడు విధాలని, అంజలిని చేయడం, నమస్కరించడం- మొదలైనవి కాయిక శరణాగతి అని, "శరణు పొందాను" అని నోటితో పల్కడం వాచిక శరణాగతి అని, భగవానునే ఉపాయంగా మనస్సులో నిశ్చయించుకోవడం మానసిక శరణాగతి అని, ఈమూడిటిలో, మానస శరణాగతియే ముఖ్యమైనదని, వాస్తవానికి భగవానుడే ఉపాయమైనందువల్ల, శరణాగతి ఉపాయంగా కాకుండా అధికారివిశేషణంగానే ఉన్నందున, పరమకరుణాళువైన భగవానుడు అముఖ్యమైన కాయిక వాచిక శరణాగతులకు కూడా ఫలాన్ని ఇస్తాడని వారు (పూర్వాచార్యులు) భావించారు. అందువల్లనే "సకృదేవ ప్రపన్నాయ" (రామా-యుద్ధ- 18-32) అనే శ్లోకవ్యాఖ్యానంలో వ్యాఖ్యాన చక్రవర్తి పెరియవాచ్చాన్‌పిళ్ళై ఈ క్రింది అర్థాన్ని ఇచ్చే శ్రీసూక్తులను అనుగ్రహించారు-

(సకృదేవ ప్రపన్నాయ) ఒకసారి అయినా వెంటనే శరణు పొందిన వానికి కూడా "సహసా' అనే శబ్దానికి బదులుగా "సకృత్" అనే శబ్దం ప్రయోగించే రీతి ఉన్నది కనుక, "సకృత్" అనే పదానికి "సహసా" అనే అర్థాన్ని గ్రహించి, ("సహసా"- అంటే వెంటనే -అని అర్థం) "చటుక్కున శరణు పొందినవానికి"- అని అర్థం గ్రహించాలి. అంటే- తన అయోగ్యతను చూచి వెనుకంజ వేయకుండా, నా గుణాన్ని

నమ్మి చటుక్కున ప్రపత్తిని చేసినవాడు (విభీషణుడు) -అని భావం. ఇది భగవద్రామానుజుల ముఖ్యశిష్యులైన కూరత్తాళ్వాన్‌యొక్క నిర్వాహం. ఆ విధంగా కాకుండా, "సకృత్" అనే పదానికి "ఒకసారి" అనే అర్థాన్ని గ్రహించి, "ఇంతకుముందు అనాదికాలంగా సంసారసాగరంలో మునిగి ఉన్నవాడు ఇకపై అంతం లేని కాలం అంతా భగవదనుభవమనే ఫలాన్ని అనుభవింపబోతున్నాడు కనుక, ఆయుస్సు ఉన్నంతవరకు శరణు పొందుతూ ఉన్నవాడైనా, ఒకసారి అనియే చెప్పవచ్చు. కనుక, నిరంతర ధ్యానుసంధానాన్ని కూడా ఇక్కడ "సకృత్" అని చెప్పడంలో అడ్డు లేదు." అని భగవద్రామానుజుల వేఱొక శిష్యులైన ఎమ్బార్ అనే శిష్యుల నిర్వాహం. ఇక్కడ "సకృదేవ" (ఒకసారే) అని అనడం- సర్వేశ్వరుడు ఇతనిని స్వీకరించడానికి ఒక పర్యాయమే చాలు - అనే అంశాన్ని సూచిస్తున్నది. ధ్యాన్ని ఆయుస్సు ఉన్నంతవరకు నిరంతరం అనుసంధించడం ఉపాయంయొక్క గొప్పతనంలోని రుచివల్ల కలిగే భోగ్యతవల్లనే. "ఒకసారి పల్కితే చాలదు- అనే భావనవల్ల కాదు" - అని కూరేశుల పుత్రులు, ఎమ్బార్ శిష్యులు అయిన పరాశరభట్టర్ నిర్వాహం. ఒకసారే అని అన్నందున **"ఆవృత్తి రసకృదుపదేశాత్"** (బ్రహ్మసూ.4-1-1) (పలు మార్లు చేయబడే ధ్యానరూపమైన జ్ఞానమే మోక్షసాధనం, (ఎందుకు ? అంటే) - ఆ విధంగా శాస్త్రాలు ఉపదేశిస్తున్నాయి కనుక) అనే రీతిలో భక్తి అనే ఉపాయానికి పలు మార్లు ఆవృత్తి చేయాలని ఉపదేశించినట్లుగా దీనికి ఉపదేశించలేదు, శరణాగతి- అనే ఇది ఒకపర్యాయమే చేయదగినది- అని తెల్పుతున్నది. శరణాగతికి మహావిశ్వాసం ముఖ్యమైనది కనుక, పలుమార్లు చేయడం మహావిశ్వాసం లేమిని సూచిస్తుంది కనుక, "సకృత్" అని నిర్బంధింపబడిందని తాత్పర్యం. - అని ఇంతవరకు చేయబడినది పెరియవాచ్చాన్‌పిళ్ళై "సకృదేవ" అనే తనియన్ శ్లోకవ్యాఖ్యాన శ్రీసూక్తియొక్క వివరణం.

శ్రీదేశికులు శరణాగతిని గూర్చి పూర్వాచార్యుల యొక్క ఈ అభిప్రాయాన్ని అంగీకరించలేదు. పైన తెల్పిన క్రమంలో ఆత్మసమర్పణాన్నే శరణాగతిగా గ్రహించారు. అందువల్లనే **"అవిరతా"** (నిరంతరం చేయబడేది) అనే దానికి శరణాగతియొక్క ఫలమైన భగవానుని అనుగ్రహం నిరంతరం కల్గి ఉండడం- అనే అముఖ్యమైన అర్థాన్ని గ్రహించారు. **"న్యాసः పంచాంగసంయుతः"** అనే లక్ష్మీతంత్రవచనం శరణాగతిలో ఉపాయ బుద్ధిని గ్రహించే స్వగతస్వీకారనిష్ఠని ప్రపత్తిని తెల్పుతున్నదని శ్రీవచన భూషణమీమాంసాకారుల నిర్వాహం.

మూలము

3. అస్తు తే ॥

తే అస్తు = ఆ విధంగానే మీకు సిద్ధిస్తుంది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అస్తు తే) పిరాట్టి యరుళిచ్చెయ్‌కిఱార్. ఉమక్కు అప్పడియే ఉణ్డాయిడుక.

ఆంధ్రవివరణం (భావదీపిక)

మూడవ చూర్ణిక

(అస్తు తే) భగవద్రామానుజులు ఇంతవరకు చేసిన ప్రార్థనను విని లక్ష్మీదేవి సమాధానం ఇక పల్కుతున్నది- "మీకు ఆవిధంగానే కల్గుతుంది" అని అంటూ. "నన్ను శరణంగా పొందిన మీకు మీరు ప్రార్థించినది అంతా నెఱవేరుతుంది" అని భావం.

భగవద్రామానుజులకు, లక్ష్మీదేవికి, భగవానునకు మధ్య నిజంగానే సంభాషణ జరిగింది- అనేదే పూర్వాచార్యుల అభిప్రాయం- అని పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్యానం వల్ల వ్యక్తమవుతున్నది. "తేన మైత్రీ భవతు తే - ఇత్యాది మానగత్యా నిశ్చిత్యేతి కేచిత్" అనే శ్రుతప్రకాశికాచార్యులవారి వ్యాఖ్యవల్ల "తేన మైత్రీ భవతు తే" (రామా.సుందర-21-19) (శ్రీరామునితో నీకు స్నేహం కలుగుగాక) అని రావణునకు ఉపదేశించే లక్ష్మీదేవియొక్క స్వభావాన్ని తెలిసినవారు కనుక శరణాగతులైన తమ విషయంలో పిరాట్టి ఈవిధంగా వరాన్ని అనుగ్రహించి ఉంటుంది- అని ఉత్ప్రేక్షించి, పల్కుతున్నారు- అని కొందఱు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. "రావణేఽపి"- "తేన మైత్రీ భవతు తే" ఇతి వాదిన్యాः శరణాగతివిషయే కైముత్యసిద్ధమిదం వరప్రదానవాక్య మిత్యుత్ప్రేక్ష్య వోక్తమ్" అనే వ్యాఖ్యానసూక్తినిబట్టి శ్రీదేశికులకు కూడా ఈ అభిప్రాయమే ఉన్నది- అని తెలుస్తున్నది.

మూలము

4. తయైవ సర్వం సమ్పత్స్యతే ॥

తయా ఏవ = ఆ శరణాగతి వల్లనే, సర్వం సంపత్స్యతే = మీ అభిమతం అంతా చక్కగా సిద్ధించగలదు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తమైవ సర్వం సమ్పత్స్యతే) అప్పడిప్పట్ట ఉపాయమ్ తన్నాలేయే పరమభక్తి తొడక్కమాక కైఙ్కర్యమిఱాక వడువుళ్ళ దశైకళడైయ ఉణ్డాకక్కడవతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

నాల్గవ చూర్ణిక

(తమైవ సర్వం సంపత్స్యతే) - అటువంటి భగవానుని శ్రీచరణాలలో చేయబడే శరణాగతివల్లనే పరభక్తి ప్రారంభమై, కైంకర్యపర్యంతం మధ్యలో గల అన్ని దశలు మీకు కలుగుతాయి- అని భావం. "సర్వమ్" అనే పదానికి ఇంకొక రీతిలో శ్రుతప్రకాశికాచార్యులవారు అర్థాన్ని గ్రహించారు. "స్వసంబంధిసంబంధి నిస్తారణమపి సర్వశబ్దాభిప్రేతమ్" (భగవద్రామానుజులతో పరంపరా సంబంధాన్ని కలవారికి కూడా మోక్షం కల్గుతుంది- అనేది సర్వశబ్దంచేత తెలుపబడుతున్నది) అని వ్యాఖ్యానించారు. దీనివల్ల ఇంతవరకు భగవద్రామానుజుల శిష్యపరంపరలో చేరినవారికి అందటికి మోక్షం ఉన్నది- అని పిరాట్టి వరాన్ని ఇచ్చింది- అని వ్యక్త మవుతున్నది.

ఇంతవరకు భగవద్రామానుజుల శిష్యపరంపరలోకి చేరిన అందటికి మోక్షం లభిస్తుందా? అనే ప్రశ్న ఇక్కడ కల్గుతుంది. వారి శిష్యపరంపరలో చేరిన ఒక ఆచార్యులవద్ద పంచసంస్కారాన్ని పొంది, ఆ ఆచార్యులు ఉపదేశించగా ద్వయమంత్రాన్ని అనూచ్చారణం చేయడంద్వారా శరణాగతి అనుష్ఠానం చేసి, తద్ద్వారా భగవద్రామానుజుల సంబంధాన్ని పొందినవారు- అని, అంతర్యామి అయిన నారాయణుడు తెలిసేటట్లు జీవించేవానికే ఈ ఫలం లభిస్తుందని గ్రహించాలి. వాస్తవానికి భగవానునే ఉపాయంగా నిశ్చయించి నమ్మే ఈ అధికారికి భగవానుడే ఉపాయం అవుతున్నాడు కనుక, ఇతని (ప్రపన్నుని) శరణాగతితో పాటు ఏ అనుష్ఠానమైనా ఉపాయం కాబోదు కనుక, భగవద్రామానుజుల సంబంధమే ఉత్తారకం- అని పూర్వాచార్యులందఱిచే నిశ్చయింపబడింది- అని నాయనార్ ఆచ్చాన్ పిళ్ళై అనుగ్రహించిన "చరమోపాయనిర్ణయమ్" మొదలైన గ్రంథాలలో దృఢంగా తెలుపబడినందున, శ్రుతప్రకాశికాచార్యులవారి ఈ వ్యాఖ్యానం అతివాదం కాదని స్పష్టం. మూడవ చూర్ణికయొక్క వ్యాఖ్యలో "ఉపాయదాన మేతస్యాः తదిదం పతిసమ్మతమ్, యథా తస్యాः ప్రపీదంత్యాः హారదానం హనూమతः" (ఉపాయం పరిపూర్ణం కావాలి- అని పిరాట్టి అనుగ్రహించడం ఆమె పతి అయిన భగవానునకు

అభిమతం. ఇది, శ్రీరామపట్టాభిషేక సమయంలో సీతాదేవి ప్రీతితో హనుమానునకు హారాన్ని ఇవ్వడంవంటిది) అని శ్రీదేశికులు పల్కడంవల్ల, పిరాట్టి భగవానునకు పరతంత్ర- అనేదే వారి అభిప్రాయం- అనే విషయం స్ఫుటమవుతున్నది.

నాల్గవ చూర్ణిక వ్యాఖ్యానంలో - "ఏవకారేణాత్ర ఉపాయాంతరవ్యవధాన నైరపేక్ష్యమ్ ద్యోత్యతే. యద్వా, "అస్తు తే" ఇత్యేతావతైవ పర్యాప్తే, "తమైవ" ఇత్యాదికం విభీషణసహాగతరాక్షసన్యాయేన యథాభిమతానుబంధి రక్షణాభి ప్రాయమ్. అథవా, శ్లోకత్రయోదితజ్ఞానీత్యాదికం అత్ర పరత్ర చ యత్ ప్రార్థయిష్యతే. తత్ సర్వమిహ సర్వశబ్దార్థ:. ఉక్తేన సహ వక్ష్యమాణం అనుక్తం చ అనుబంధిరక్షణమ్ అభిమతత్వావిశేషాత్ సంకలయ్య ప్రోచ్యతే" (ఇక్కడ ఏవకారం చేత భక్తియోగం మొదలైన మిగిలిన ఉపాయాలను మధ్యలో అనుష్ఠించాలనే ఆవశ్యకత లేదు- అని తెలుపబడుతున్నది. లేక, మూడవ చూర్ణికలో "మీకు ఆ విధంగానే కలగాలి" ("అస్తు తే")అని పల్కినదే చాలి ఉండగా, నాల్గవ చూర్ణికలో మళ్ళీ వరాన్ని ఇవ్వడం - విభీషణునితో కూడా వచ్చిన రాక్షసులు కూడా విభీషణ శరణాగతిచేత రక్షింప బడినట్లు, తాము కోరే శిష్య ప్రశిష్యుల రక్షణను సూచిస్తున్నది- అని గ్రహించవచ్చు. ఆ విధంగా కాకుండా, "ఇక్కడ, దీనికి తరువాత ప్రార్థింపబడే (శ్లోకద్వయంలో చెప్పబడిన) జ్ఞాని కావడం, భక్తిని కలవాడు కావడం- మొదలైనవి సర్వశబ్దంచేత తెలుపబడుతున్నది. ఇంతేకాక, భగవద్రామానుజులు అభిప్రాయపడిన దానితో పాటు, తరువాత చెప్పబడబోయేవి, చెప్పబడని పరంపరాసంబంధాన్ని కలవారి రక్షణం- అంతా కలిపి సర్వశబ్దంచేత చెప్పబడుతున్నది- అని కూడా భావించవచ్చు) అని శ్రీదేశికులు పల్కడంవల్ల ఇంతవరకు భగవద్రామానుజుల సంబంధాన్ని పొందినవారై యథోక్తక్రమంలో జీవితాన్ని గడపేవారు కూడా ఆ భగవద్రామానుజుల సంబంధంవల్లనే ముక్తిని పొందుతారు- అనేదే వారి చూర్ణికకు అవతారిక.

మూలము

5. అఖిలహేయప్రత్యనీక కల్యాణైకతాన స్వేతర సమస్త వస్తువిలక్షణానన్త జ్ఞానానన్దైక స్వరూప!

అఖిలహేయ ప్రత్యనీక=అన్ని దోషాలకు ప్రతిభటమై, కల్యాణ+ఏకతాన= మంచికి మంగళానికి ముఖ్యస్థానమై, స్వేతర సమస్తవస్తు= తనకంటే వేఱయిన, సమస్త వస్తువులకంటే, విలక్షణ = విలక్షణమై, అనన్త = సర్వవ్యాపి కనుక దేశ

పరిచ్ఛేదరహితమై, సర్వకాలవర్తి కనుక కాలపరిచ్ఛేద రహితమై, సర్వ వస్తువులు తానే అయినందువల్ల వస్తుపరిచ్ఛేద రహితమై (ఈవిధంగా మూడు విధాలైన పరిచ్ఛేదాలు లేనందువల్ల అనంతశబ్దవాచ్యమైన), జ్ఞాన+ఆనంద+ఏకస్వరూప = స్వయంప్రకాశకం కనుక జ్ఞానమే స్వరూపంగా, సుఖరూప మైనందువల్ల ఆనందమే స్వరూపంగా కలవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అఖిలేతి) మేల్- ఆశ్రయణీయ వస్తునిర్దేశమ్ పణ్ణుకిఱార్. ఆశ్రయణీయ నానవన్ నారాయణనిత్తే. అతిల్, నారశబ్దార్థమ్ మేల్ శొల్లువతాక క్కోలి, అతుక్కు శ్రయమాయ్, అయనశబ్దార్థమాన దివ్యాత్మస్వరూపత్తై ముతలిలే అరుళిచ్చెయ్ కిఱార్.

(అఖిలహేయప్రత్యనీక) - నిర్గుణమెన్గిఱ వస్తు ఇరుక్కిఱపడియిఱే. హేయజ్గళావన- అచిద్గతమాన పరిణామముమ్, చేతనగతమాన దుఃఖాజ్ఞానాదికళుమ్, నిత్యముక్తర్ పక్కలుణ్డాన పారతన్త్ర్యముమ్. అఖిలశబ్దత్తాలే- ఉభయవిభూతియిలు ముణ్డాన చేతనాచేతనజ్గళై చ్చొల్లుకిఱతు. పారతన్త్ర్యముమ్ హేయమో? ఎన్నిల్, పురుషనుక్కు స్తనోద్భేదముమ్; స్త్రీక్కు శ్మశ్రుసంయోగముమ్పోలే పరతన్త్రనుక్కు స్వాతన్త్ర్యమ్ హేయమ్. అప్పడియే స్వతన్త్రనాన ఈశ్వరనుక్కు పారతన్త్ర్యమ్ హేయమాకక్కడవతు. ప్రత్యనీకత్వమావతు- పదార్థాన్తర సంసర్గాభావాధారత్వమ్, ఆశ్రితరుడైయ హేయనిరసనత్తుక్కడియాన హేయప్రత్యనీకత్వ మెన్నుమామ్.

(కల్యాణైకతాన) కల్యాణైకవిస్తార. అఖణ్డైరసమ్పోలే ఇళ్ళిబ్దమ్.

(స్వేతరసమస్త వస్తువిలక్షణ) అత ఏవ సమస్తవస్తువిలక్షణ;

(అనన్త) త్రివిధ పరిచ్ఛేదరహిత విభుత్వాద్దేశపరిచ్ఛేదరాహిత్యమ్; నిత్యత్వాత్ కాలపరిచ్ఛేదరాహిత్యమ్; స్వవ్యతిరిక్త సమస్తవస్తుక్కళుక్కుమ్ తాన్ ప్రకారియాయ్, తనక్కు ప్రకార్యన్తరమిల్లాతపడి నిత్యైక్యాలే సదృశవస్వభావత్తాలే వస్తుపరిచ్ఛేద రాహిత్యమ్. తులైయాలేయాతల్, ప్రస్థాదికళాలేయాతల్ వరుమ్ పరిచ్ఛేదరాహిత్యత్తై చ్చొల్లి*నిర్ధా*రకవుమామ్.

(జ్ఞానానన్తైకస్వరూప) అనన్యాధీన ప్రకాశత్వాహ్లాదకరత్వ రూపజ్ఞానమేవ యస్య స్వరూపమ్- సః జ్ఞానానన్తైకస్వరూపః. అతావతు -స్వయంప్రకాశత్వ-సుఖరూపత్వజ్గళే స్వరూపమాయిరుక్కై. ఇప్పడి దివ్యాత్మస్వరూపమ్ శొల్లప్పట్టతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

అవతారికై :- ఈ అయిదవ చూర్ణికలో, ద్వయమహామంత్రాన్ని వివరించి, దాని చివరలో ద్వయాన్ని శబ్దతః అనుసంధించాలనికూడా నియమిస్తున్నారు. భగవద్రామానుజులు ముందుగా, ఆశ్రయించదగినవాడు శ్రీమన్నారాయణుడే అనే విషయాన్ని చూపడంకోసం "నారాయణ" శబ్దాన్ని వివరించాలని ఆరంభించి, ఆ శబ్దంలోని "నార" శబ్దార్థాన్ని తరువాత వివరించాలని భావించి, ఆ నారాలకు ఆశ్రయమై, "అయన" శబ్దానికి అర్థమైన భగవానుని దివ్యాత్మస్వరూపాన్ని ముందుగా సంబోధనల ద్వారా అనుగ్రహిస్తున్నారు. "అథ ద్వయస్థం నారాయణశబ్దం వివృణోతి- అఖిలేత్యాదినా" అని శ్రుతప్రకాశికాచార్య వ్యాఖ్య.

వ్యాఖ్యానమ్ - (అఖిలహేయప్రత్యనీక) - "నిర్గుణమ్" (ఆత్మోపనిషత్తు) (పరబ్రహ్మ హేయగుణాలను లేనిది) అని వేదవాక్యంలో సామాన్యంగా పరబ్రహ్మగుణాలు లేనిది- అని చెప్పబడినా, మిగిలిన పలు వేదవాక్యాలు పరబ్రహ్మకు కల్యాణగుణాలు ఉన్నాయి- అని చూపడం వల్ల "నిర్గుణ" వాక్యం "హేయగుణాలు పరబ్రహ్మకు లేవు" అనే అర్థాన్నే ఇస్తున్నదని తెలుస్తున్నది. "హేయమ్" అనే పదం బ్రహ్మకు తప్ప మిగిలిన పదార్థాలకు ఉండే దోషాలను సూచిస్తుంది. అవి ఏవి ? అంటే- 1. అచేతనద్రవ్యాలలోని పరిణామం, 2. ఈలోకంలోని బద్ధచేతనులలో గల దుఃఖం, అజ్ఞానం మొదలైనవి, 3. పరమపదంలో ఉండే నిత్యులవద్ద ముక్తులవద్ద- ఉండే పారతంత్ర్యం. "అఖిల" శబ్దం నిత్యవిభూతి అనబడే పరమపదంలోను, లీలావిభూతి అనబడే ఈ లోకంలోను ఉండే (భగవానుడు తప్ప మిగిలిన) చేతనాచేతనాలను అన్నిటిని తెల్పుతుంది. ఈ అందటిలోను ఉండే, పూర్వం తెలుపబడిన నైచ్యాలకు (హేయగుణాలకు) భగవానుడు ప్రతిభటుడై ఉంటాడని తాత్పర్యం. లక్ష్మీదేవి మొదలైన చేతనులకు అందటికి గొప్ప సంపద అయిన పారతంత్ర్యం భగవానునకు దోషం అవుతుందా? అని అంటే, మిగిలిన చేతనులకు ఇది గొప్ప సంపద అయినా, భగవానునకు ఇది నైచ్యమే కాగలదు. పురుషునకు స్తనాలు ఆవిర్భవించడం, స్త్రీలకు మీసాలు మొలవడంవలె, ఒకనికి ఉత్కర్షకమై ఉండే విషయం ఇంకొకరికి అపకర్షకంగా ఉండడం గమనిస్తూనే ఉన్నాముకదా ! అందువల్ల పరతంత్రులైన జీవులకు స్వాతంత్ర్యం హేయగుణమే అవుతుంది. ఈ రీతిలోనే, స్వతంత్రుడైన భగవానునకు పారతంత్ర్యం హేయగుణమే కాగలదు. హేయగుణాలకు ప్రత్యనీకుడై ఉండడం అంటే- ఆ దోషాలచే ఏనాడూ

స్పృశింపబడకుండా ఉండడమే. లేక, తనలో ఆ దోషాలు లేకుండా ఉండడమే కాకుండా, భక్తుల దోషాలను పోగొట్టడంలో కూడా సమర్థుడై ఉండడమే హేయ ప్రత్యనీకత్వం - అని కూడా చెప్పవచ్చు.

(కల్యాణైకతాన) పూర్తిగా మంగళమయంగానే ఉండడం- అని అర్థం; "అఖండైకరసమ్" (ఒక్క భాగం కూడా విడువకుండా అంతా రసాన్ని కల్గినదై ఉండడం) అనే రీతిలో. ఇది ఒక సమస్తపదం. "అఖిలహేయ" అనే పదానికి- (చేతనాచేతనాలలో ఉండే) అన్ని దోషాలకు" - అనే అర్థాన్ని, "కల్యాణైకతాన" అనే పదానికి- "కల్యాణానాం గుణానా మేకాస్పదమ్" (కల్యాణగుణాలకు అద్వితీయమైన సాటి లేని- ఆశ్రయం) అనే అర్థాన్ని శ్రుత ప్రకాశికాచార్యులవారు చెప్పారు. తనతో సంబంధం కల్గినవారికి కూడా మంగళాన్ని కల్గించేదై ఉండడమే "కల్యాణ" శబ్దానికి అర్థం. "ఏక"శబ్దం చేత ఒక భాగంకూడా జడంగా గాని, ప్రతికూలంగా గాని లేదు- అని తెలుపబడుతున్నది- అనే అర్థాన్ని వారు గ్రహించారు. "ఆనందకల్యాణశబ్దౌ స్వపరాపేక్షయా అనుకూలపరౌ. ఆనందవివరణం వా కల్యాణశబ్దః. కల్యాణానాం గుణానామేకాస్పద మితి వా కల్యాణైకతానశబ్దార్థః. యద్వా, స్వసంబంధినా మపి మంగళావహతా కల్యాణశబ్దార్థః. ఏకశబ్దేన ప్రదేశభేదేన జడత్వప్రతికూలత్వవ్యుదాసః" అనే వారి వ్యాఖ్యానం సంస్మరణీయం.

(స్వేతరసమస్తవస్తువిలక్షణ) - పూర్వం పల్కిన రీతిలో భగవానుడు హేయ గుణాలకు ప్రత్యనీకుడై, మంగళాలకు అద్వితీయమైన ఆశ్రయమై ఉండడంవల్ల, తనకంటే మిగిలిన అన్ని వస్తువుల కంటే విలక్షణమై ఉంటుంది, భగవత్ స్వరూపం- అని భావం.

(అనంత) -"సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" (తైత్తి.ఆనం-1) (సత్యమైనది- ఎల్లప్పుడూ ఉండేది జ్ఞానాన్ని రూపంగా, గుణంగా కల్గినది, త్రివిధపరిచ్ఛేదాలను లేనిది- బ్రహ్మ) అని ఉపనిషత్‌వాక్యంలో పరబ్రహ్మకే చెందినదిగా చెప్పబడిన మూడు గొప్పతనాలలో ఇది కూడా ఒకటి. అంటే- దేశంవల్ల, కాలంవల్ల, వస్తువువల్ల పరిచ్ఛేదాన్ని కల్గి ఉండనిది- అని భావం. బ్రహ్మస్వరూపం అంతటా ఉన్నది కనుక, కాలం చేత పరిచ్ఛేదాన్ని కల్గినది కాదు. "ఘటం పటం కాదు, పటం ఇంకొకటి కాదు" అనే వ్యవహారాలకు లోబడి ఉండడంచేత ఘటపటాది ద్రవ్యాలు వస్తు పరిచ్ఛేదాన్ని కల్గినవి. బ్రహ్మస్వరూపాన్ని చూస్తే, తనను తప్ప మిగిలిన వస్తువులను అన్నిటిని తనకు ప్రకారంగా (తనను విడిస్తే సత్త లేనివిగా) ఉన్నవైనందున

"బ్రహ్మస్వరూపమే ఘటం, పటం మొదలైన అన్ని వస్తువులుగా ఉన్నది" అని చెప్పదగి ఉన్నది. అందువల్ల దీనికి (బ్రహ్మకు) వస్తువువల్ల పరిచ్ఛేదం లేదు. లేక, తాను, మిగిలిన అన్ని వస్తువులకు ప్రకారియై ఉన్నందువల్ల, తనకు వేఱొక ప్రకారి లేనందువల్ల, తనతో సాటి వచ్చే వస్తువు ఇంకొకటి ఏదీ లేకుండా ఉండడమే వస్తుపరిచ్ఛేదం- అని కూడా చెప్పవచ్చు. లేక, త్రాసుతో గాని, కుంచం, శేరు మొదలైన కొలతలతో గాని పరిమాణాన్ని కొలిచేటట్లుగా ఉండకపోవడం బ్రహ్మయొక్క వస్తుపరిచ్ఛేదరాహిత్యమని చెప్పవచ్చు.

(జ్ఞానానందైకస్వరూప) జ్ఞానం అంటే- వేఱొక దానికి అధీనం కాకుండా తానే స్వయంగా ప్రకాశించే ద్రవ్యం. ఈ జ్ఞానమే ఆహ్లాదాన్ని కల్గించినపుడు ఆనందమని చెప్పబడుతున్నది. కనుక, "వేఱొకదానికి అధీనం కాకుండా తానే ప్రకాశించేది, ఆహ్లాదాన్ని కల్గించేది అయిన జ్ఞానాన్నే స్వరూపంగా కల దివ్యాత్మ స్వరూపాన్ని కలవాడా !"- అని భావం. అంటే- తానే ప్రకాశించడం, సుఖరూపమై ఉండడమే స్వభావంగా కల్గినది దివ్యాత్మస్వరూపం- అని భావం. ఈ మొదటి సంబోధనతో దివ్యాత్మస్వరూపం తెలుపబడింది.

మూలము

స్వాభిమతానురూపైకరూపాచిన్త్య దివ్యాద్భుత నిత్యనిరవద్యనిరతిశయౌజ్జ్వల్య సౌన్దర్యసౌగన్ధ్యసౌకుమార్య లావణ్యయౌవనాద్యనన్త గుణనిధి దివ్యరూప!

స్వాభిమత = భగవానునకు తన దివ్యాత్మస్వరూపం కంటే ఇష్టమైనది, **అనురూప** = తగినది, **ఏకరూప** = (అస్తి, జాయతే ఇత్యాది) షడ్భావవికారాలను వేనినీ లేనిది, **అచింత్య** = ప్రాకృతవస్తువులతో సాటి అని భావించడానికి వీలు లేనిది, **దివ్య** = అప్రాకృతమైనది, **అద్భుత** = ప్రతిక్షణం అపూర్వంగా భాసిస్తున్నది, **నిత్య** = స్వరూపగుణాలవలె అనాది నిధన మైనది, **నిరవద్య** = దుర్లభత్వం మొదలైన దోషాలను వేటిని లేనిది, (లేక, "నిత్యనిరవద్య" అనే ప్రయోగాన్ని ఒకే పదంగా గ్రహించి, ఎల్లప్పుడు నిరవద్యంగా ఉన్నది - అనే అర్థాన్ని గ్రహించవచ్చు. అంటే- ఎల్లప్పుడు స్వార్థంగా ఉండనిది - అని భావం.) **నిరతిశయ+ఔజ్జ్వల్య** = దీనికి మించిన కాంతి లేదు-అనే రీతిలోని గొప్ప కాంతిని కల్గినది, **సౌందర్య సౌగంధ్య సౌకుమార్య లావణ్య యౌవనాది+అనంతగుణనిధి** = అవయవ శోభ అనే సౌందర్యం, దివ్యపరిమళం, దివ్య దేవేరులు సైతం నిశితంగా చూడడానికి జంకే రీతిలోని

సౌకుమార్యం, సముదాయశోభ - అనే లావణ్యం, ఎల్లప్పుడు ప్రాయం మాఱకుండా ఉండడం - అనే యౌవనం - మొదలైన అపరిమిత గుణాలకు నిధివంటిది అయిన, దివ్యరూప = దివ్యమంగళవిగ్రహాన్ని కలవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనన్తరమ్, నారశబ్దవాచ్యజ్ఞళిల్, స్వరూపగుణజ్ఞళుక్కు ప్రకాశకముమాయ్, పళ్ళోపనిషణ్మయమాన దివ్యమజ్ఞళవిగ్రహత్తై యరుళిచ్చెయ్‌కిఱార్.

(స్వాభిమత) కీళ్ చ్చొన్న స్వరూపత్తుక్కు గుణజ్ఞళిఱ్కాట్టిల్ ప్రకాశకముమాయ్, విలక్షణముమాయ్, అన్తరజ్ఞముమాయిరుక్కైయాలే గుణజ్ఞళుక్కు మున్నే విగ్రహత్తై యరుళిచ్చెయ్‌కిఱార్.

(స్వాభిమత) "ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః" ఎన్గిఱపడియే దివ్యాత్మ స్వరూపత్తిఱ్కాట్టిల్ అభిమతమాయిరుక్కై.

(అనురూప) స్వరూపత్తుక్కు తిరోధాయకమాయిరుక్కైయన్ఱిక్కే స్వరూపాను భవత్తుక్కు వర్ధకమాయిరుక్కై.

(ఏకరూప) షడ్భావవికారరహిత మాయిరుక్కై. "సదైకరూపరూపాయ". అత ఏవ,

(అచిన్త్య) ఇతరసజాతీయతయా చిన్తయితు మశక్యమాయిరుక్కై.

(దివ్య) వరున్దియుమ్ ఉపమానమిన్ఱిక్కైయిరుక్కై. అప్రాకృతమాయిరుక్కై- ఎన్ఱుమామ్.

(అద్భుత) క్షణన్తోఱుమ్ అపూర్వమాయిరుక్కై. అత ఏవ ఆశ్చర్యావహమా యిరుక్కై,

(నిత్యనిరవద్య) నిత్యనిర్దోషమాయిరుక్కై. అతావతు - ఎన్ఱుమొక్క స్వార్థ మాయిరాతొళిగై. "భక్తానామ్" ఎన్ఱిరుక్కు మిరుప్పు.

(నిరతిశయౌజ్వల్య) సర్వతేజస్సుకళైయుమ్ కీళ్ప్పడుత్తిక్కొణ్డిరుక్కు మౌజ్జల్యమ్. ఇత్తాల్- బ్రహ్మాదికళుక్కు మమైత్తుక్కాట్ట వేణ్డుమ్బడియాయిరుక్కై. ఇత్తాల్ విగ్రహవైలక్షణ్యమ్ శొల్లిత్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, నార శబ్దంతో తెలుపబడే వస్తువులను తెలియజేయాలని ఆరంభించి, ఇపుడు చేయబోయే సంబోధనతో భగవానుని దివ్యమంగళవిగ్రహాన్నిగూర్చి

తెల్పుతున్నారు. తిరుమేనికంటే అంతరంగమైన దివ్యాత్మస్వరూపగుణాలను తెలుపకుండా, రూపాన్ని ముందుగా నిర్దేశించడం - పంచోపనిషణ్మయమైన దివ్యమంగళవిగ్రహం భగవానునకు అత్యంతం ప్రియమైనది అయినందువల్ల, భక్తులచే చాలా ఆదరింపబడేదై ఉన్నందువల్ల ముందుగా ప్రస్తావింపబడింది.

(స్వాభిమత) - గడచిన సంబోధనలో తెలుపబడ్డ స్వరూపాన్ని, దానిలో ఉండే గుణాలకంటే గొప్పగా వ్యక్తం చేస్తున్నది కనుక, భగవానునకు తిరుమేని చాలా అభిమతమై- ఇష్టమై ఉంటుంది- అని భావం.

(స్వాభిమత) -**"సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ స్వశక్తిలేశోద్ధృతభూతసర్గః, ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః సంసాదితాశేష జగద్ధితోఽసౌ"** (విష్ణు.పు-6-5-84) (ఈ భగవానుడు, అన్ని కల్యాణగుణాలను సహజంగానే కలవాడు, తన శక్తిలోని చాలా చిన్న భాగంతో ప్రాణులను అన్నిటిని ధరించేవాడు, ఇచ్ఛతో పరిగ్రహింపబడినది, తనకు చాలా ఇష్టమైనది అయిన పలు గొప్ప దేహాలను కలవాడైన ఇతడు అన్ని జగత్తులకు మంచిని చేసేవాడు) అని శ్రీవిష్ణుపురాణంలో ఇతని తిరుమేని, ఇతనికి చాలా అభిమతమైనదని చెప్పబడింది కదా !

(అనురూప) - ప్రాకృతదేహాలవలె స్వరూపాన్ని మఱుగుపరచకుండా, స్వరూపంయొక్క అనుభవాన్ని వృద్ధి చేసేది, భగవానుని తిరుమేని- అని భావం.

(ఏకరూప) - ప్రాకృత పదార్థాలవలె **(అస్తి, జాయతే, పరిణమతే, వివర్ధతే, అపక్షీయతే, నశ్యతి)** అస్తిత్వాన్ని కల్గి ఉండడం, పుట్టడం, పెరగడం, క్షీణించడం, పరిణామాన్ని పొందడం, నాశాన్ని పొందడం, వీటిని కల్గినదిగానే ఉండడం- అనే ఈ ఆఱు భావవికారాలను కల్గినది కాకుండా, **"అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే, సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే"** (వి.పు.1-2-1) (అచేతనంవలె కాకుండా వికారాన్ని లేనివాడుగా, సంసారిచేతనునివలె కాకుండా అశుద్ధి లేనివాడుగా, ముక్తాత్మవలె కాకుండా నిత్యశుద్ధునిగా, నిత్యసూరులవలె కాకుండా తనకు సైన ఇంకొకడు లేనివాడుగా, ఎల్లప్పుడు ఒకే విధంగా ఉండే దివ్యమంగళవిగ్రహాన్ని కలవాడుగా, సర్వవ్యాపిగాను, అన్నిటిని జయించేవాడుగా ఉండే భగవానునకు నమస్కారం) అనే రీతిలో ఎల్లప్పుడు ఒకే రీతిలో ఉండేది- అని భావం. **"ఏక రూపత్వమ్- ఉభయలింగత్వప్రాప్యత్వోపాస్యత్వైః".** (1) కల్యాణగుణాలతో పూర్ణుడై ఉండడం, హేయగుణాలను లేకుండా ఉండడం- అనే ఈ ఉభయలింగాలను కలవాడై

ఉండడం, (2) ప్రాప్యమై ఉండడం, (3) ఉపాసింపదగినవాడై ఉండడం అనే వీటిలో ఒకే రీతిలో ఉండడం అనే అర్థాన్ని గ్రహించారు- శ్రుతప్రకాశికాచార్యులవారు.

(అచింత్య)-"మిగిలిన వస్తువులతో సాటి వచ్చేది" అని భావించడానికి సాధ్యం కానిదై ఉండడం. "తర్కాగోచరత్వమ్ - అచింత్యత్వమ్"- "తర్కంతో సాధించడానికి వీలు కానిదై ఉండడం" అని సుదర్శనభట్టర్ దీనికి అర్థాన్ని గ్రహించారు.

(దివ్య) - ఎంతగా వెదకినా ఉపమానం లేనిదై ఉండడం - అని గాని, "అప్రాకృతమై ఉండడం" అనిగాని అర్థాన్ని గ్రహింపవచ్చు. ఈ దివ్యశబ్దానికి ఈ విధంగా అర్థాన్ని తెల్పిన పెరియవాచ్చాన్ పిళ్ళై, ఈ సంబోధన చివరలో గల "దివ్య" శబ్దానికి "అప్రాకృతమాయిరుక్కై"- "పరమపదంలో ఉన్నది" అనే అర్థాన్ని గ్రహించారు. శ్రీసుదర్శన భట్టర్ "ద్రవ్యసంస్థానవైలక్షణ్యపరమ్"- "ద్రవ్యంతోను, ఆకారసన్నివేశంతోను విలక్షణమై ఉండడం" అనే రెండు అర్థాలు రెండు దివ్యశబ్దాలు తెల్పుతున్నాయని వివరించారు.

(అద్భుత) - "ప్రతిక్షణమపూర్వత్వమ్"- ప్రతిక్షణం కొత్త కొత్తగా తోచడం. అందువల్లనే ఆశ్చర్యాన్ని కల్గించేదై ఉంటుంది.

(నిత్య) - "నిత్యసంస్థానత్వమ్"- "పరమపదంలో ఉండే తిరుమేని నిత్యమై ఉంటుందనే విషయాన్ని ఈ పదం తెల్పుతున్నది" అని శ్రీసుదర్శనభట్టర్ పలికారు.

(నిత్యనిరవద్య) అని కలిపి పఠించి - "ఎల్లప్పుడు దోషరహితమైనది" అనే అర్థాన్ని పెరియవాచ్చాన్‌పిళ్ళై గ్రహించారు. "న తే రూపం న చాకారో నాయుధాని న చాస్పదమ్, తథాఽపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే" (జితంతే-1-5) (నీ దివ్యాత్మస్వరూపం నీ కోసంకాదు, స్వతంత్రమైన ఆరూపం ఆశ్రితులకొఱకై పరతంత్రమవుతున్నది. దివ్యమంగళవిగ్రహంకూడా నీకోసం కాదు, దివ్యాయుధాలు నీకొఱకు కాదు, నివాసమైన వైకుంఠం మొదలైనవికూడా నీ కోసం కాదు. ఇవి అన్నీ నీ భక్తులకోసమై ఉన్నాయి. భక్తుల సొత్తు అయిన నీవు ఈ విధంగా ఆశ్రితపరతంత్రమైన స్వరూపరూపగుణవిభూతులను కలవాడవైనా, పురుషసూక్తంలో చెప్పబడిన సర్వాధికుడవై ఉండే స్వభావాన్ని కలవాడవై ప్రకాశిస్తున్నావు) అని భగవానుని తిరుమేని ఇతరులకోసమే ఉన్నదని చెప్పబడుతున్నది కదా!

(నిరవద్య) - "దౌర్లభ్యావద్యరాహిత్యమ్"- (భక్తులకు పొందడానికి సాధ్యం కానిదై ఉండడం - అనే దోషాన్ని లేకుండా ఉన్నదని భావం.) అని శ్రుతప్రకాశికాచార్యులవారు వ్యాఖ్యానించారు.

(నిరతిశయ+ఔజ్జ్వల్య) కాంతిని కల ద్రవ్యాలను అన్నిటినీ అధఃకరించే (మించి ఉండే) కాంతిని కల్గినదై ఉండడం. బ్రహ్మమొదలైన దేవతలకు దర్శనాన్ని అనుగ్రహించేటపుడుకూడా తన కాంతిని తగ్గించుకొని తిరుమేనిని దర్శింప జేస్తున్నాడు- అని దీనినిబట్టి తెలుస్తున్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అథ విగ్రహగుణానాహ (సౌన్దర్యేతి)

(సౌన్దర్య) అవయవశోభై,

(సౌగన్ధ్య) "సర్వగన్ధ:" ఎన్నిఉపడియే సర్వత్తైయుమ్ పరిమళితమాక్కవల్లవాయిరుక్కై.

(సౌకుమార్య) నాయ్చ్చిమారుమ్ ఉత్తైక్క ప్పార్క్కప్పొఱాతపడి పుష్పహాస సుకుమారమాయిరుక్కై.

(లావణ్య) సముదాయశోభై, అతావతు- *ఎజ్గుమొక్క వ్యాపిత్తు నిన్ఱ రసత్తై త్తరవల్లవాయిరుక్కై.

(యౌవన) "యువా కుమార:" ఎన్నిఉపడియే నిత్యయువావాయిరుక్కుమ్ పరువమ్.

(ఆది) ఇవై ముతలాన,

(అనన్తగుణనిధి) అసఙ్ఖ్యాతమాన గుణఙ్గళుక్కు క్కొళ్కలమాయిరుక్కుమ్.

(దివ్యరూప) దివి స్థితరూప. అతావతు - ఇవ్విభూతియిల్ అడఙ్గాతిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇంతవరకు తిరుమేని యొక్క గొప్పతనం చెప్పబడింది.

ఇక, తిరుమేని గుణాలు తెలుపబడుతున్నాయి.

(సౌందర్య) - అవయవాల అందం దీనిచే చెప్పబడుతున్నది. "సౌందర్యమ్- అవయవశోభ"

(సౌగంధ్య) - సుగంధాన్ని కల్గినదై ఉండడం. "సర్వగంధ స్సర్వరస:" (ఛాందో- 3-14-2) (పరమాత్మ అన్ని సుగంధాలను, అన్ని రసాలను కలవాడు) అనే రీతిలో తనతో సంబంధాన్ని కల అన్నిటిని సుగంధాన్ని కల్గినవిగా చేస్తున్నది కదా!

* అధికపాఠం : లవణమ్బోలే

(సౌకుమార్య) - దివ్యదేవేరులు సైతం నిశితంగా చూస్తే సహించలేని రీతిలో, పూవు వికసించినప్పటి శోభవలె (పుష్పహాసంవలె) సౌకుమార్యాన్ని కలవాడై ఉండడం. శ్రీవిష్ణుసహస్రనామంలోని "పుష్పహాసః" అనే తిరునామం ఈ సౌకుమార్యాన్ని తెల్పుతున్నది.

(లావణ్య) - "లావణ్యమ్ - అవయవిశోభా - "లావణ్య" శబ్దం అవయవి అందాన్ని తెల్పుతున్నది. "లావణ్య" పదం తిరుమేని అంతటా వ్యాపించి ఉండే సముదాయ శోభను తెల్పుతున్నది. లవణం (ఉప్పు) వలె అంతటా ఒకే విధంగా వ్యాపించి ఉండేది కనుక ఇది లావణ్యమని చెప్పబడుతున్నది.

(యౌవన) - "యువాఽకుమారः" (ఋగ్వే-2-8-25) (యౌవనాన్ని కలవాడుగా, కొంచెం బాల్యాన్ని కలవాడుగా ఉంటాడు) అనే రీతిలో ఎల్లప్పుడు యౌవన పరువాన్ని కలవాడై ఉండడం.

(ఆది) - ఇవి మొదలైన మిగిలిన పలు కల్యాణగుణాలను ఈ పదం తెల్పుతున్నది. "పీనవృత్తాయతభుజత్వాది"- "బలిష్ఠమైన, గుండ్రని, దీర్ఘమైన బాహువులను కల్గి ఉండడం- మొదలైనవానిని ఈపదం తెల్పుతున్నది" అని శ్రీసుదర్శన భట్టర్ వివరించారు. "ఆదిశబ్దేన శుభాశ్రయాదిప్రకరణోక్త సర్వగుణ సంగ్రహः. అత ఏవానంత్యమ్" అని దేశికోక్తి.

(అనంతగుణనిధి) - లెక్కకు మించిన కల్యాణగుణాలకు నిధియై ఉండడం.

(దివ్యరూప) - పరమపదంలో ఉండే తిరుమేనిని కలవాడా! - అని అర్థం. ఈ లీలావిభూతిలో అణగి ఉండనిది. ఈ తిరుమేని - అని అర్థం.

మూలము

స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజస్సౌశీల్యవాత్సల్య మార్దవార్జవ సౌహార్దసామ్యకారుణ్య మాధుర్యగామ్భీర్యౌదార్య చాతుర్య స్థైర్య ధైర్యశౌర్యపరాక్రమ సత్యకామ సత్యసఙ్కల్ప కృతిత్వ కృతజ్ఞతాద్య సఙ్ఖ్యేయ కల్యాణ గుణగణౌఘమహార్ణవ!

స్వాభావిక = సహజమైన, అనవధిక+అతిశయ =తనతో సాటి, మించినది లేని గొప్పతనాన్ని కల్గినవి అయిన, జ్ఞాన = అన్నిటినీ ఒకేసారి యథాతథంగా తెలియగల్గడం అనే జ్ఞానం, బల = సంకల్పమాత్రంతో అన్నిటిని ధరించగల్గడం

అనే బలం, ఐశ్వర్య = అన్ని వస్తువులను నియమించడం అనే ఐశ్వర్యం, వీర్య = జగత్తుకు ఉపాదానమై ఉన్నా, స్వరూపవికారాన్ని కల్గి ఉండకపోవడం- అనే వీర్యం, శక్తి = అఘటిత ఘటనా సామర్థ్యం, తేజః = దేనికీ ఏ సహాయాన్ని అపేక్షించక పోవడం- అనే తేజస్సు, సౌశీల్య = తనకంటే తక్కువవారితో ఏ భేదం లేకుండా వర్తించడమనే సౌశీల్యం, వాత్సల్య = దోషభోగ్యత్వం అనే వాత్సల్యం, మార్దవ= ఆశ్రితుల విశ్లేషాన్ని సహించలేకపోవడం అనే మార్దవం, ఆర్జవ = మనస్సు, వాక్కు, శరీరం - అనే మూడు కరణాలలోను సారూప్యాన్ని కల్గి ఉండడం అనే ఆర్జవం, సౌహార్ద = ఎల్లప్పుడు మంచిని భావించే హృదయాన్ని కల్గి ఉండడం అనే సౌహార్దం, సామ్య = జాతిగుణ వృత్తాలలోని తారతమ్యాలను గమనించకుండా, అందఱిపట్ల సమానంగా ప్రవర్తించడం అనే సామ్యం, కారుణ్య = దయ, మాధుర్య = తనను చంపాలని వచ్చిన శత్రువుకు కూడా భోగ్యమై ఉండడం అనే మాధుర్యం, గాంభీర్య = లోతైన మనస్సును కల్గి ఉండడం అనే గాంభీర్యం, ఔదార్య = ప్రతిఫలాన్ని ఆశించకుండా, కోరిన వానిని అన్నిటిని సమృద్ధిగా ఇవ్వడం అనే ఔదార్యం, చాతుర్య = ప్రతికూలురను కూడా వశీకరించుకోగల్గిన సామర్థ్యం అనే చాతుర్యం, స్థైర్య = భక్తులను ఏ దశలోను విడువక పోవడం అనే స్థైర్యం, ధైర్య = ప్రతిపక్షం బలమైనది అయినా లెక్కించకపోవడం ధైర్యం, శౌర్య = శత్రువులలో ఏజంకు లేకుండా ప్రవేశించడం అనే శౌర్యం, పరాక్రమ = ఒంటరిగా అవలీలగా శత్రువులను సంహరించడం అనే పరాక్రమం, సత్యకామ = కోరినవానిని అన్నిటిని ఏ కొఱత లేకుండా పొందడం అనే సత్యకామత్వం, సత్యసంకల్ప = దేనిని చేయాలని తలచినా, వానిని ఏ ఆటంకం లేకుండా పూర్తి చేయగల్గడం అనే సత్యసంకల్పత్వం, కృతిత్వ = భక్తుల రక్షణ కార్యాలను చేస్తూ ఉండడం అనే కృతిత్వం, కృతజ్ఞతా = భక్తులు చేసిన కొద్దిపాటి మంచినికూడా మఱువకపోవడం అనే కృతజ్ఞత, ఆది = మొదలైన, అసంఖ్యేయ = లెక్కలేనన్ని, కల్యాణగుణ = కల్యాణగుణాలయొక్క, గణ = సమూహాలు- అనే, ఓఘ = ప్రవాహాలకు, మహార్ణవ= గొప్పసముద్రం వంటివాడా.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

విగ్రహగుణజ్ఞుళ్ విగ్రహత్తుక్కు భూషణమాయిరుక్కుమాపోలే, దివ్యాత్మ స్వరూపత్తుక్కు భూషణమాన స్వరూపగుణజ్ఞనై చ్చొల్లుకిఱతు.

(స్వాభావిక) జలత్తుక్కు శైత్యమ్పోలే స్వభావసిద్ధమాయిరుక్కై. అతావతు- యావద్ద్రవ్యభావియాకైయాలే నిత్యమాయిరుక్కై.

(అనవధికాతిశయ) *నిస్సీమముమాయ్, ఆశ్చర్యకరముమాయిరుక్కై. ప్రథమత్తిల్ జ్ఞానాదికళాఉమ్ సర్వవిషయజ్ఞళ్. అవ*నిన్*ల్,

(జ్ఞాన) "యో వేత్తి యుగపత్సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః" ఎన్గిఉపడియే ఎల్లావ*నిన్*ఱయుమ్ ఒరుకాలే ఎప్పోతు ముళ్ళపడి అఱియ వ*నిన్*రాయిరుక్కై.

(బల) సఙ్కల్పమాత్రత్తాలే సర్వపదార్థఙ్గళైయుమ్ ధరిక్కుమ్ ధారణ సామర్థ్యమ్.

(ఐశ్వర్య) సమస్తపదార్థనియమనసామర్థ్యమ్.

(వీర్య) సర్వత్తైయుమ్ ధరిత్తు నియమిత్తుప్పోరానిన్ఱాల్, పురువమ్ వేరాత అనాయాసమ్. ఎల్లావ*నిన్*ఱయుమ్ ఉణ్డాక్కానిన్ఱాల్, తాన్ అవికృతనాయిరుక్కుమవికారత్తై - ఎన్నవుమామ్.

(శక్తి) ప్రవృత్త్యున్ముఖరాన చేతనరుక్కు శక్తియై క్కొడుత్తు ప్రవర్తిప్పిక్కుమ్ ప్రవర్తకత్వ సామర్థ్యమ్, అఘటితఘటనాసామర్థ్య మెన్నవుమామ్. జగదుపాదానశక్తి- ఎన్నవుమామ్.

(తేజః) పరాభిభవనసామర్థ్యమ్. "తమేవ భాన్త మనుభాతి సర్వమ్" ఇత్యాది.

ఆంధ్రవివరణం (భావదీపిక)

తిరుమేని గుణాలు తిరుమేనికి దివ్యాభరణాలవలె ఉండేటట్లే, దివ్యాత్మ స్వరూపానికి అలంకారాలై ఉండే ఆత్మగుణాలను గూర్చి ఇక పల్కుతున్నారు- తరువాత చేయబోయే సంబోధనతో.

(స్వాభావిక) - నీటికి చల్లదనం సహజగుణమైనట్లు, భగవానునకు ఈ గుణాలు సహజమైనవి - అని భావం. అంటే - ఆ ద్రవ్యం ఉన్నంతవరకు ఇవి ఉంటాయి. కనుక, నిత్యంగా ఉంటాయని భావం.

(అనవధికాతిశయ) -ఈ ఆత్మ గుణాలు- అంతు లేనివై, ఆశ్చర్యాన్ని కల్గించేవై ఉంటాయి- అని భావం. తరువాత ప్రస్తావించే గుణాలలో, జ్ఞానంనుండి తేజస్సు వరకు గల ఆఱు గుణాలు సృష్టించడం, రక్షించడం మొదలైన కార్యాలలో ఉపయోగపడుతున్నవి. కనుక, ఇవి అందఱికి సామాన్యంగా ఉపయోగపడే గుణాలు. ఆ పిమ్మట గల పన్నెండు గుణాలు భక్తులను కాపాడంకోసమే ఉన్నవి. "షాడ్గుణ్యమ్ సాధారణమ్; సౌశీల్యాది ద్వాదశకమ్ భక్తరక్షణాసాధారణమ్" అని శ్రుతప్రకాశికా వ్యాఖ్యా సూక్తి.

---

* పాఠాంతరం : గుణఙ్గళ్ నిస్సీమఙ్గళాయ్, గృహీతాంశమ్ ఆశ్చర్యావహమాయిరుక్కై.

(జ్ఞాన) - "యో వేత్తి యుగపత్ సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః, తం ప్రణమ్య హరిం శాస్త్రం న్యాయతత్త్వం ప్రచక్ష్మహే" (న్యాయతత్త్వమ్) - (ఎవడు, ఎల్లప్పుడు అన్ని వస్తువులను ఒకే సమయంలో స్వయంగా సాక్షాత్తు తెలిసికొంటున్నాడో, ఆ హరిని నమస్కరించి, న్యాయతత్త్వం అనే గ్రంథాన్ని పలుకగలము) అని శ్రీనాథమునులు న్యాయతత్త్వంలోని మంగళశ్లోకంలో పల్కినట్లే, అన్నిటిని ఒకే సమయంలో ఎల్లప్పుడు యథాతథంగా తెలియగలవాడై ఉండడం.

(బల) కేవలం సంకల్పంతోనే అన్ని వస్తువులను ధరించే ధారణసామర్థ్యం.

(ఐశ్వర్య) - లక్ష్మిమొదలు సకలచేతనాచేతనాలను నియమించే సామర్థ్యం.

(వీర్య) - ఆ అన్ని వస్తువులను ధరించడం, నియమించడం చేసేటపుడు కనుబొమలకు కూడా స్వేదం కలుగని రీతిలో అవలీలగా చేయగల్గడం వీర్యం. లేక, అన్నిటిని సృష్టించి, మార్పును పొందించేటపుడు తాను ఏ పరిణామాన్ని పొందకుండా ఉండడం వీర్యం- అని కూడా చెప్పవచ్చు.

(శక్తి)- కార్యాలను చేయాలని ప్రయత్నించే చేతనులకు తగిన శక్తిని ఇవ్వడం, వారిని ఆయా కార్యాలను చేసేటట్లుగా చేసే సామర్థ్యం. లేక, ఇతరులకు సాధ్యం కాని కార్యాలను చేసే సామర్థ్యం. (అఘటితఘటనాసామర్థ్యం) అని చెప్పవచ్చు. లేక, లోకానికి ఉపాదాన కారణమై ఉండే శక్తి- అని కూడా చెప్పవచ్చు.

(తేజః) ఇతరులను తిరస్కరించగల్గిన సామర్థ్యం. "న తత్ర సూర్యో భాతి న చంద్రతారకమ్, నేమా విద్యుతో భాంతి కుతోఽయ మగ్నిః, తమేవ భాంతమను భాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి" (కఠోప-2-5) (ఆ పరమపురుషుని వద్ద సూర్యుడు ప్రకాశించడం లేదు, చంద్రతారకలు ప్రకాశించడం లేదు, ఈ విద్యుత్తులు (మెఱుపులు) కూడా ప్రకాశించడం లేదు. ఇక ఈ అగ్నిని గూర్చి చెప్పవలసి ఉన్నదా? ప్రకాశించే అతనిని అనుసరించియే అన్నీ ప్రకాశిస్తున్నాయి. అతని కాంతిచేతనే ఇవి అన్నీ ప్రకాశిస్తున్నాయి) అనే రీతిలో కాంతిని కల్గినవానిని అన్నిటినీ ప్రకాశింపజేస్తున్నందున ఇతని తేజస్సు సాటి లేనిది. ఈ ఆఱు గుణాలు భగవానుడు అందఱికంటే గొప్పవాడని తెల్పుతున్నవి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి పర్యోత్కృష్టనానవనుక్కు ఇని పన్నిరణ్డుగుణమ్ ఆశ్రితవిషయమ్.

(సౌశీల్య) మహతో మన్దేస్పహా వీరహ్నేణ సంశ్లేష స్వభావత్వమ్- శీలమ్. అన్ద మహత్వమ్ తమ్ తిరువుళ్ళత్తిలుమిన్టిక్కే యొట్రిక్కై - సౌశీల్యమ్. "ఆత్మానం మానుషం మన్యే".

(వాత్సల్య) తన్ ప్రేమత్తాలే ఆశ్రితగతమాన దోషముమ్ గుణమాయ్ త్తోన్రుకై. "గోపాలత్వమ్ జుగుప్సితమ్."

(మార్దవ) ఆశ్రితవిశ్లేషత్తై ప్పొఱుక్కమాట్టాత. తిరువుళ్ళత్తిల్ మెన్మై. "అనిద్ర స్సతతం రామః".

(ఆర్జవ) ఆశ్రితసంశ్లేషత్తిల్ తన్నుడైయ మనోవాక్కాయఙ్గళ్ ఏకరూపమా యిరుక్కై. అతావతు- అవర్కళుక్కు త్తన్నై నియమిత్తు క్కొడుక్కై.

(సౌహార్ద) ఆశ్రితర్క్కు సర్వమఙ్గళాన్వేషణపరనాకై. "శోభనాశంసీతి- సుహృత్".

(సామ్య) జాతిగుణవృత్తాదికళైప్పారాతే అవర్కళుక్కు ఆశ్రయణీయత్వత్తిల్ సమనాయిరుక్కై. "గుహేన సహితః", "శబర్యా పూజితః".

(కారుణ్య) స్వార్థనిరపేక్ష పరదుఃభసహిష్ణుత్వమ్. "ఋషేర్దర్మాత్మన స్తస్య కారుణ్యమ్".

(మాధుర్య) హన్తుం ప్రవృత్తస్యేఽపి రసావహత్వమ్. "ఏహ్యేహి పుల్లామ్బుజ పత్రనేత్ర", "అసూర్యమివ సూర్యేణ నివాతమివ వాయునా, కృష్ణేన సముపేతేన జహ్నాషే భారతం పురమ్", "సర్వగన్ధ స్సర్వరసః".

(గామ్భీర్య) ఆశ్రితరుక్కు చ్చెయ్య నినైత్తిరుక్కుమవై ఒరువరాలుమ్ పరిచ్చేదిక్క అరితాయిరుక్కై, అతావతు- తన్కొడైయిన్ శీర్మైయుమ్, కొళ్ళుకిఅవనుడైయ శిఱుమైయుమ్, పారాతిరుక్కై, "య ఆత్మదా బలదా".

(ఔదార్య) ఆశ్రితరుడైయ అపేక్షితఙ్గళై త్తానే ఇరన్దుకొడుక్కై. "స సర్వానర్థినో దృష్ట్వా సమేత్య ప్రతిబన్ధ్య చ", "ఉదారా స్సర్వ ఏవైతే".

(చాతుర్య) ఆశ్రితదోషఙ్గళై ప్పిరాట్టియు మఱియాతపడి మఱైక్కై. ఆశ్రితరుడైయ అతిశఙ్కైయై ప్పోక్కిరక్షిక్కై ఎన్నవుమామ్. "సంపూర్ణం దశయోజనమ్".

(స్థైర్య) ప్రత్యూహశతైరప్యాశ్రితరక్షణప్రతిజ్ఞాభంగం న కరోతి. "న త్యజేయం కథఞ్చన".

(ధైర్య) అతుక్కడియాన నెఞ్జిల్ తిణ్మై. అనన్తరమ్ ఇరణ్డు గుణమ్ ప్రతిపక్ష విషయమ్.

(శౌర్య) ఆశ్రితవిరోధికై ఆశ్రీయచ్చెయ్యవల్లనాయిరుక్కై.

(పరాక్రమ) అళవఱ ముడుకినాలుమ్ వినై శెయ్యవల్లనాయిరుక్కై.

(ధైర్య) మూలబలేన సన్నిహితేఽపి పూర్వక్షణాన్న విశేషః.

(శౌర్య) అవ్వళవన్టిక్కై అనుకూల ఇవ తద్బలప్రవేశనమ్.

(పరాక్రమ) "ప్రహర్తా చ", "ఛిన్నం భిన్నం శరైర్దగ్ధమ్".

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈవిధంగా (పూర్వం తెలుపబడిన గుణాలను కల్గి ఉన్నందున) అందఱికంటే అధికుడైన భగవానునకు ఇకపై చెప్పబోయే పన్నెండు గుణాలు భక్తులను రక్షించడం కోసంగా ఉన్నాయి.

(సౌశీల్య) "మహతో మన్దై స్సహ నీరన్ధ్రేణ సంశ్లేషస్వభావత్వం శీలమ్" (శీలగుణం అంటే - గొప్పవాడు అధమునితో ఏ తేడా లేకుండా కలసి వర్తించే స్వభావాన్ని కల్గి ఉండడం) అనేది శీలమనే పదం యొక్క అర్థం. సుశీలుని స్వభావం సౌశీల్యం. తనకు గల ఆ గొప్పతనం మనస్సులో కూడా భావించకుండా ఉండడం సౌశీల్యం. శ్రీసుదర్శనభట్టర్ "తస్య చ ప్రయోజనాన్తరౌపయికత్వాభావాత్ సౌశీల్యమ్" - (ఈ శీలగుణం ఒక ప్రయోజనాన్ని మనస్సులో పెట్టుకోకుండా ఉండడం సౌశీల్యం) అని, "తనను ఈశ్వరుడని భావించి భక్తులు భయపడకుండా ఉండే రీతిలో, తాను ఈశ్వరుడనే విషయం తన మనస్సులో తోచని రీతిలోను ఉండడం సౌశీల్యం. "యద్వా, ఈశ్వరత్వబుద్ధ్యా యథా ఆశ్రితానాం సాధ్వసం న స్యాత్ యథా చ స్వయమపి న స్వస్య పరత్వబుద్ధ్యా విలక్షణః స్యాత్, తథా శీలత్వం సౌశీల్యమ్" లేక, తన ఈశ్వరత్వభావన వల్ల ఆశ్రితులకు భయం కలుగని రీతిలో, తనకు కూడా తన పరత్వభావనవల్ల మనస్సులో సంకోచం కలుగని రీతిలో తనకంటే చిన్నవారితో కూడా కలసివర్తించడం సౌశీల్యం - అనే అర్థాన్ని చెప్పారు. "అబ్రవీత్ త్రిదశశ్రేష్ఠాన్ రామో ధర్మభృతాం వరః, ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్" (రామా.యు. 120-11) (నన్ను మానవునిగాను, దశరథుని కుమారునిగాను భావిస్తున్నాను - అని ధర్మాన్ని ఆచరించేవారిలో గొప్పవాడైన శ్రీరాముడు దేవతలలో శ్రేష్ఠులైనవారిని ఉద్దేశించి పలికాడు) అని అంటూ శ్రీరామావతారంలో భగవానుడు ఈ శీలగుణాన్ని వ్యక్తం చేసిన సందర్భాన్ని పెరియవాచ్చాన్ పిళ్ళై ఉదాహరణంగా ఉట్టంకించారు.

(వాత్సల్య) - తన ప్రేమతో దాసులలో ఉండే దోషాలను గుణాలుగా భావించడం- వాత్సల్యం. "వత్సం లాతి ఇతి వత్సలా, తస్యాः భావः వాత్సల్యమ్" అనే వ్యుత్పత్తిని బట్టి వత్సలయొక్క (అపుడే ప్రసవించిన దూడ యొక్క) ఒంటిపై ఉండే మలినాన్ని భోగ్యంగా గ్రహించే పశువు (గోవు) యొక్క గుణం ఇది. దీనినే అరుళాళప్పెరుమాళ్ ఎమ్బెరుమానార్ అనే ఆచార్యులు- "**ఆనీర** ముఱైక్కిల్ అడ్రైవర్పాల్ అమ్బుయకోన్ కు**నీర**ముణర్న్దు ఇకళుమ్ కొళ్కైయన్ఱో !, ఎ**నీరే** ! తన్ కన్టిన్ ఉడమ్బిన్ వళువన్ఱో కాదలిప్పతు అన్ఱు అతనై ఈన్ఱు ఉకన్ద వా" (జ్ఞానసారమ్-25) (వాస్తవాన్ని పల్కితే తనను ఆశ్రయించినవారిపట్ల శ్రియఃపతి దోషాలను తెలిసి నిగ్రహించడం దోషం కదా ! అపుడే ఈనిన ఆవు తన లేగదూడ శరీరంలోని మలినాన్ని భోగ్యంగా కదా గ్రహిస్తుంది.) అని జ్ఞానసారమనే ప్రబంధంలో అనుగ్రహించారు. "కుట్టనైయ కు**నీర**మ్ శెయినుమ్ కుణమ్ కొళ్ళుమ్" (ముదల్ తిరు-41) (కొండలంత పాపాలను చేసినా, వానిని గుణాలుగా గ్రహిస్తాడు.) అని, "శెయ్ద కు**నీర**మ్ ఎ**నీర**మాకవే కొళ్ ళానానాదనే" (తిరుచ్చంద -111) (చేసిన అపరాధాలను గుణాలుగానే గ్రహించు, లోకనాథా !) అని ఆళ్వార్లు కూడా ఈ మహాగుణం భగవానునకు ఉన్నదని తెలిపారు. దోషాలు భగవానునకు భోగ్యాలైతే, భక్తులు దోషాలనే చేయవలసి వస్తుందే ! అని అంటే, భగవానుడు ఎటువంటి భక్తుల విషయంలో ఈ మహాగుణాన్ని చూపిస్తాడు? అనేది ఎవరికీ తెలియదు కనుక, భక్తులు దోషాలనే చేయవలసి వస్తుందనే శంకకు తావు లేదు. పెరియవాచ్చాన్పిళ్ళై, శ్రుతప్రకాశికాచార్యులవారు కూడా ఈ రీతిలోనే అర్థాన్ని గ్రహించారు. "ఇదం చ క్షమాకాష్ఠామురూపమ్, అత ఏవ హి పృథగనుక్తిः"- ఈ గుణం "క్షమా" అనబడే సహనానికి పర్యంతసీమ కనుక, ఆ గుణాన్ని (క్షమను) ప్రత్యేకంగా ప్రస్తావించ లేదు" అని శ్రీసుదర్శన భట్టర్ పలికారు. "తనచే రక్షింపబడ్డవలసినవారి దోషాలను పోగొట్టడానికి తగిన (కావలసిన) ప్రేమయే వాత్సల్యం. అందువల్లనే క్షమను ప్రత్యేకంగా పలుకలేదు" అని శ్రీసుదర్శనభట్టర్ పలికారు. "స్వరక్షణీయతయాఽ భిమతేషు దోషతిరస్కారిణీ ప్రీతిः"- "తనచే రక్షింపబడవలసిన వారి దోషాలను పోగొట్టడానికి తగిన (కావలసిన) ప్రేమయే వాత్సల్యం'' అని శ్రీదేశికులు వాత్సల్యలక్షణాన్ని నిర్వచించారు. "దోషాణాం గుణత్వేన దర్శనమితి తు అతివాదः"- దోషాలను గుణాలుగా చూడడం - అనే గుణం వాత్సల్యం - అనేది అతివాదం- అని కూడా అన్నారు. "గోపాలత్వం జుగుప్సితమ్" (గర్హించదగిన గొల్లజాతిని

భగవానుడు పరిగ్రహించాడు) అనే రీతిలో శ్రీకృష్ణావతారంలో భక్తుల దోషాలనే గుణంగా గ్రహించి, అనుగ్రహించడంద్వారా ఈ మహాగుణాన్ని భగవానుడు ప్రదర్శించాడు.

(మార్దవ)- భక్తుల విశ్లేషాన్ని సహించలేని మనస్సులోని సౌకుమార్యం. మార్దవం. **"అనిద్ర స్సతతం రామ: సుప్తో_పి చ నరోత్తమ:, సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతిబుద్ధ్యతే"** (రామా-సుంద-36-44) (సీతను విశ్లేషించిన శ్రీరాముడు ఎల్లప్పుడు నిద్ర లేనివాడై ఉన్నాడు. నరశ్రేష్ఠుడైన అతడు నిద్రపోయినా, **"సీతా !"** అని మధురమైన మాటను ఉచ్చరిస్తూ నిద్రనుండి లేస్తున్నాడు) అని పల్కినట్లు సీతను విశ్లేషించినపుడు ఈ మహాగుణాన్ని శ్రీరాముడు వ్యక్తం చేశాడు. **"ఆశ్రితవిరహాసహత్వమ్ మార్దవమ్, తేష్వస్థానభయశంకిత్వం వా"**- "భక్తులు భగవానుని విషయంలో అస్థానే భయశంకతో "ఏమి ప్రమాదం వస్తుందో ?" అని భయపడేటట్లే, భక్తుని విషయంలో భగవానుడు కూడా ఆవిధంగా ఉండడం మార్దవం" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్యానించారు.

(ఆర్జవ) - **"మనోవాక్కాయైకరూప్యమ్"** -మనస్సు, వాక్కు, శరీరం- అని త్రికరణాలతో ఒకే విధంగా ఉండడం ఆర్జవం. దీనిని భగవానుడు భక్తులతో కలసినపుడు ప్రదర్శిస్తాడు. అంటే- వారికి తనను వశం చేసికొంటాడని భావం. **"ఋజుబుద్ధితయా సర్వమాఖ్యాతు ముపచక్రమే, అనృతం న హి రామస్య కదాచిదపి సమ్మతమ్"** (రామా- ఆర- 17-15) (ఋజువైన బుద్ధిని కలవాడు కనుక శ్రీరాముడు తననుగూర్చిన అన్ని వివరాలను శూర్పణఖవద్ద చెప్పడానికి ఆరంభించాడు. శ్రీరామునకు అసత్యం పల్కడం ఎప్పటికీ సమ్మతం కాదు) అనే ప్రమాణాన్ని చూపి భక్తులు కానివారి విషయంలో కూడా భగవానుడు ఈ ఆర్జవగుణాన్ని ప్రదర్శించాడు- అని శ్రీసుదర్శనభట్టర్ వివరించారు.

(సౌహార్ద) - భక్తులకోసం అన్ని హితాలను అన్వేషించేవాడై ఉండడం. **"శోభనాశంసీ సుహృత్"** (ఇతరులకు శుభాన్ని ఆశించేవాడు సుహృత్తు) అని చెప్పబడుతున్నది కదా! **"తేషామభిమతశ్రేయో_భిధ్యాయిత్వమ్, స్వసత్తాన పేక్షతద్రక్షా పరత్వం వా"** - "తనకు హాని కల్గినా, భక్తులను రక్షించేవాడై ఉండడం సౌహార్దం" - అని ఈ గుణాన్ని శ్రీసుదర్శన భట్టర్ వివరించారు.

(సామ్య) - భక్తులు తనను ఆశ్రయించేటపుడు వారి జాతి, గుణాలు, ప్రవర్తన- మొదలైనవానిలోని తారతమ్యాలను గమనించకుండా, అందరికీ సమానంగా

ఆశ్రయణీయుడై ఉండడం. "గుహేన సహితో రామో లక్ష్మణేన చ సీతయా" (రామా-బాల- 2-30) (శ్రీరాముడు గుహునితో, లక్ష్మణునితో, సీతతో కూడినవాడయ్యాడు) అనే రీతిలో లక్ష్మణుడు, సీతాదేవి తనను ఆశ్రయించడంతో సమానంగా గుహుడు కూడా తనను ఆశ్రయించడాన్నికూడా తలచాడు కదా శ్రీరాముడు. "శబర్యా పూజితః సమ్యక్ రామో దశరథాత్మజః" (దశరథకుమారుడైన శ్రీరాముడు శబరిచేత చక్కగా పూజింపబడ్డాడు) (రామా-బాల-2-58) అని తాను చక్రవర్తికుమారుడై ఉన్నా ఒక కోయవనిత చేసిన ఉపచారాలను సంతోషంతో పరిగ్రహించాడు కదా! శ్రీసుదర్శన భట్టర్ -"జన్మవృత్తగుణనైషమ్య మనపేక్ష్య సర్వేషాం సమాశ్రయణీయత్వే స్వీకృతానాం తేషాం సంభావనావిశేషేషు మనసా తద్విషయాదరే చ సమత్వమ్; తారతమ్యధీరహితత్వమ్" - "భక్తులు తనను ఆశ్రయించేటపుడు, పరిగ్రహించినవారికి బహుమానాన్ని ఇచ్చేటపుడు, వారి జన్మ, శీలం, గుణాలు- మొదలైనవానిలోని హెచ్చు తగ్గులను చూడకుండా అందఱి పట్ల ఒకే విధంగా ప్రవర్తించడం సామ్యం" అని వివరించారు.

(కారుణ్య) - "స్వార్థనిరపేక్షపరదుఃఖసహిష్ణుత్వమ్" (తనకు ఏ ప్రయోజనాన్ని కోరకుండా ఇతరుల దుఃఖాలను సహించలేకపోవడం దయ అనబడుతుంది) అనేది కరుణయొక్క లక్షణం. "తథావిధం ద్విజం దృష్ట్వా నిషాదేన నిపాతితమ్, ఋషేర్ధర్మాత్మన స్తస్య కారుణ్యం సమపద్యత" (రామా-బాల-2-12) (వేటగానిచే ఆవిధంగా కొట్టబడిన ఆ పక్షిని చూడగానే ధర్మాత్ముడైన ఆ వాల్మీకి మహర్షికి కారుణ్యం కలిగింది) అని వాల్మీకి మహర్షిచే కొట్టబడిన పక్షిని చూచి తాను దుఃఖాన్ని పొందడాన్ని కారుణ్యమని వ్యవహరించారు కదా! పెరియవాచ్చాన్‌పిళ్ళై, శ్రీసుదర్శనభట్టర్ - ఇద్దఱు కారుణ్యశబ్దానికి ఆ రీతిలోనే అర్థాన్ని గ్రహించారు. "స్వార్థానపేక్షాపరదుఃఖసహిష్ణుతా" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య. "తనకు ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా ఇతరుల దుఃఖాన్ని తీర్చడంలో ఇచ్ఛయే కారుణ్యం. ఇతరుల దుఃఖాన్ని చూచి దుఃఖాన్ని పొందడం కారుణ్యలక్షణం కాబోదు. ఎందుకు? అంటే, కరుణ ఉండే చోట అంతా ఇది (పరదుఃఖదుఃఖిత్వం) లేనందువల్ల, కరుణ లేని చోట్లలో కూడా ఇది ఉన్నందువల్ల, అందఱిని నియమించే సర్వేశ్వరుడు దోషం చేసినవారికి దండనను ఇస్తాడు- అని శాస్త్రాలలో చెప్పబడినందున దానికి విరుద్ధం కాకుండా కరుణకు లక్షణాన్ని చెప్పాలి. లోకంలో కూడా ఆవిధంగానే కన్పిస్తున్నది." అనేది దేశికుల విమర్శ.

(మాధుర్య) - "హంతుం ప్రవృత్తావపి రసావహత్వమ్" - "తనను చంపాలని వచ్చినవారికి కూడా భోగ్యుడై ఉండడం- అని పెరియవాచ్చాన్‌పిళ్ళై, సుదర్శనభట్టర్- ఇద్దరు వివరించారు. "ఏహ్యేహి పుల్లాంబుజపత్రనేత్ర!, నమోఽస్తు తే దేవవరాప్రమేయ, ప్రసహ్య మాం పాతయ లోకనాథ, రథోత్తమాత్ భూతశరణ్య! సంఖ్యే" (భారత-భీష్మ- 59-98) (వికసించిన తామరపూల రేకులవంటి నేత్రాలను కలవాడా! రా! రా! అన్ని ప్రాణులకు శరణ్యుడైనవాడా! యుద్ధంలో నన్ను ఈ గొప్పరథంనుండి బలాత్కారంగా క్రిందకు పడవేయి. లోకనాథా! దేవతలలో శ్రేష్ఠుడా! పరిచ్ఛేదించడానికి సాధ్యం కానివాడా! నీకు నమస్కారం) అని పితామహుడైన భీష్ముడు, తనను వధించాలని వచ్చిన శ్రీకృష్ణునిలో మాధుర్యాన్ని దర్శించాడు కదా! "అసూర్యమివ సూర్యేణ నివాతమివ వాయునా, కృష్ణేన సముపేతేన జఘ్నే భారతం పరమ్" (సూర్యుడు లేనిచోట సూర్యుడు ఉదయించినట్లుగా, గాలి లేనిచోట గాలి వీచినట్లుగా, శ్రీకృష్ణుడు రావడంచేత భారతరాజధాని ఆనందించింది.) అని ఇతడు వెళ్ళిన చోట ఉండే అందఱు ఇతనిని చూడగానే ఆనందించారు కదా ! "సర్వరసః" (ఛాందో-3-14-2) అని, అంటూ అన్ని రసాలను తనలో కలవాడనికదా ఉపనిషత్తులు ఇతనిని గూర్చి పలికాయి.

(గాంభీర్య) - "ఆశ్రితవిషయే "ఏవమనేన చికీర్షితమ్" ఇతి పరిచ్ఛేత్తు మశక్యత్వమ్, దీయమానగౌరవం, ప్రదానలాఘవాఽనపేక్షత్వం వా"- భక్తులకు చేయదలచిన కార్యాలను ఎవరూ పరిచ్ఛేదించి తెలిసికోవడానికి వీలులేని రీతిలో ఉండడం. అంటే - తాను అనుగ్రహించే బహుమానంయొక్క గొప్ప గాంభీర్యశబ్దం మనస్సులోని లోతును సూచిస్తుంది- అని సుదర్శన భట్టర్ వ్యాఖ్య. "య ఆత్మదా బలదాః" (యజుఃకాఠ-7-5-36) (ఏ పరమపురుషుడు తనను ఇస్తున్నాడో తనను అనుభవించడానికి కావలసిన బలాన్ని కూడా అతడే ఇస్తున్నాడు) అనే రీతిలో తనను అనుగ్రహించి, తనను అనుగ్రహించడానికి బలాన్ని ఇస్తాడని వేదం పల్కింది.

(ఔదార్య)- భక్తులు కోరిన కోరికలను, వాటిని వారు పరిగ్రహించేటట్లు, తానే వారిని అడిగి ఇవ్వడం. "అథ మధ్యమకక్ష్యాయాం సమాగచ్ఛత్ సుహృజ్జనైః, స సర్వానర్థినో దృష్ట్వా సమేత్య ప్రతినంద్య చ" (రామా-అయో-16-27) (ఆ శ్రీరాముడు యాచకులను చూచి వారికి ఎదురేగి, ఆనందింపజేసి, తరువాత మధ్యమ కక్ష్యలోనికి (గృహం మధ్యభాగంలోకి) స్నేహితులతో పాటు వెళ్ళాడు) అని ఇచ్చేటపుడు కూడా యాచకులకు ఎదురు వెళ్ళి, వారిని ఆనందింపజేసి,

అభిమతాలను ఇస్తాడు కదా! "ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్" (గీత-7-18) (వీరు అందఱు ఉదారులే. జ్ఞాని మాత్రం నాకు ఆత్మయే- అని నా సిద్ధాంతం) అని తననుండి దేనినైనా అడిగి పొందేవారిని తన ఔదార్యగుణాన్ని ప్రకాశింపజేసేవారుగా, తనకే ధారకులుగాను భగవానుడు పొగిడాడు కదా! శ్రీసుదర్శన భట్టర్ "అన్యస్మై దదామీత్యభిమానవిరహేణ "పుత్రవత్ ప్రాప్తం భుంక్తే" ఇతి బుద్ధ్వా దాతృత్వమ్. ఇదమియద్దత్తం మయేత్యస్మరణశీలత్వం వా. యద్వా, సర్వం దత్వాపి, "ఋణం ప్రవృద్ధమివ మే" ఇత్యతృప్తత్వమ్"- (1) "వేఱొకనికి ఇస్తున్నాను" అని భావించకుండా, "తన కుమారుడైన ఇతడు తనకు చెందినదానిని పొంది అనుభవిస్తున్నాడు"- అనే భావనతో ఇవ్వడం (2) "ఇది ఇంత నాచే ఇవ్వబడింది" అని భావించకుండా ఇవ్వడం. (3) అన్నిటిని ఇచ్చినా ద్రౌపది విషయంలోవలె తృప్తిని పొందకుండా ఉండడం ఔదార్యం- అని ఔదార్యశబ్దాన్ని మూడు రీతులుగా వివరించారు.

(చాతుర్య) - భక్తుల దోషాలను లక్ష్మీదేవికూడా తెలియలేని రీతిలో మఱుగు పరచ గల్గిన సామర్థ్యం. "తన్నడియార్ తిఱత్తకత్తు త్తామరైయాళాకిలుమ్ శితకురైక్కు మేల్ ఎన్నడియార్ అదు శెయ్యార్ శెయ్దారేల్ నన్ఱు శెయ్దార్ ఎన్ఱర్ పోలుమ్" (పెరియాళ్వార్-తిరు-4-9-2) (తన దాసులపట్ల లక్ష్మీదేవి ఒకవేళ దోషాలను పల్కినా, నా దాసులు అపరాధాలను చేయరు, చేస్తే మంచినే చేస్తారు- అని అంటాడు.) అని పెరియాళ్వార్ అనుగ్రహించారు కదా! భక్తులు ఇతని శక్తిలో శంకించినా, దానిని పోగొట్టి రక్షించే సామర్థ్యం - అని కూడా చెప్పవచ్చు. "ఉత్స్మయిత్వా మహాబాహుః ప్రేక్ష్య చాస్థి మహాబలః, పాదాంగుష్ఠేన చిక్షేప సంపూర్ణం దశ యోజనమ్" (రామా-బాల-1-65) (గొప్ప బాహువులను కలవాడు, గొప్ప బలాన్ని కలవాడైన శ్రీరాముడు చిఱునవ్వు నవ్వి, ఆ దుందుభియొక్క ఎముకలను చూచి, పది యోజనాల దూరానికి ఆవల పడేటట్లు దానిని తన కాలి బొటనవేలితో ఎగురగొట్టాడు) అనే విధంగా సుగ్రీవుని సందేహాన్ని పోగొట్టి కాపాడాడు కదా! "ఆశ్రితార్థేషు అజడక్రియత్వమ్. యథా సానుబంధరావణవధేన విభీషణాభిషేకః యద్వా, ఆశ్రితదోషగోపనమ్ వా"- "భక్తుల కార్యాలను గమనించి, వాటిని సఫలం చేయడం చాతుర్యం; రావణుని సపరివారంగా వధించి విభీషణునకు పట్టాభిషేకం చేసినట్లు"- అని, "తల్లిదండ్రులు సంతానం యొక్క దోషాలను కప్పిపుచ్చేటట్లు భక్తుల దోషాలను మఱుగుపఱచడం చాతుర్యం" అని శ్రీసుదర్శన భట్టర్ వివరించారు.

(స్థైర్య) వందలకొలది అడ్డంకులు వచ్చినా, "భక్తులను రక్షిస్తాను" అనే ప్రతిజ్ఞను విడువకుండా స్థిరంగా ఉండడం. "మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన, దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేతదగర్హితమ్" (రామా-యుద్ధ- 18-3) (స్నేహభావంతో సమీపించి ఆశ్రయించిన ఈ విభీషణుని ఏవిధంగాను) చేయి విడువను. అతని పట్ల దోషాలు ఉన్నా ఉండనీ. ఇతనిని స్వీకరించడం మంచివారికి నిందించదగినది కాబోదు) అనే రీతిలో సుగ్రీవుడు మొదలైన పలువురు ఆక్షేపించినా, విభీషణుని స్థిరంగా నిలచి కాపాడాడు కదా ! శ్రీ సుదర్శన భట్టర్ కూడా "న త్యజేయం కథంచన -ఇత్యభిసంధిమత్వమ్" ఇదే రీతిలో వివరించారు.

(ధైర్య) - ఈ రీతిలో భక్తులను కాపాడడంలో స్థిరంగా ఉండడానికి కారణమైన, మనస్సులో దృఢమైన నిశ్చయాన్ని కలవాడై ఉండడం. భక్తులను రక్షించేటపుడు వారి విరోధులను నిరసించడానికి కావలసిన మూడు గుణాలను గూర్చి ఇకపై పల్కుతున్నారు.

(శౌర్య) - భక్తుల విరోధులను నిరసించగల్గినవాడై ఉండడం.

(పరాక్రమ) -శత్రువులు మిక్కిలిగా పోరాడినా, వారిని నశింపజేయగల్గినవాడై ఉండడం. ధైర్యం, శౌర్యం, పరాక్రమం- అనే ఈ మూడు గుణాలు శత్రువులను నిరసించడానికి ఉపయుక్తాలైన గుణాలని కూడా చెప్పవచ్చు.

(ధైర్య) -మూలబలసైన్యం దగ్గరకు వచ్చినపుడు కూడా పూర్వం ఉన్న స్థితిలోనే నిలచి ఉండి, ఏమార్పు లేకుండా ఉండడమనేది ధీరత్వం. "స్వస్మిన్ ప్రతిపక్షాగమే సత్యవికృతత్వమ్"- తన మీదకు ప్రతిపక్షం దండెత్తి వచ్చినా ఏవికారాన్ని పొందకపోవడం - అని సుదర్శన భట్టర్ వ్యాఖ్య.

(శౌర్య) - ఆ విధంగా వికారం లేకుండా ఉండడమే కాకుండా, అనుకూల వర్గంలో వలె ఆసేన మధ్యలోకి ప్రవేశించే సామర్థ్యమనే శౌర్యం. "స్వగృహ ఇవ పరబలే ప్రవేశనసామర్థ్యమ్" - అని శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య.

(పరాక్రమ) - "ప్రవేశే సతి తన్నిరసనకౌశలమ్"- ఆవిధంగా ప్రవేశించిన తరువాత ఆ సేనను ఆక్రమించి, నశింపజేసే సామర్థ్యం పరాక్రమం. "ఛిన్నం భిన్నం శరైర్దగ్ధం ప్రభగ్నం శస్త్రపీడితమ్, బలం రామేణ దదృశుః న రామం శీఘ్రకారిణమ్" (రామా- యుద్ధ- 94-22) (రాక్షస సేన బాణాలతో ఖండింపబడినదిగా, బ్రద్దలు చేయబడినదిగా, దహింపబడినదిగా, మిక్కిలి భగ్నమైనదిగా, ఆయుధాలతో

పీడింపబడినదిగా అందఱు చూచారు. చాలా వేగంతో కదిలే శ్రీరాముని మాత్రం వేగాతిశయం వల్ల చూడలేదు) అని శ్రీరాముని పరాక్రమం గూర్చి చెప్పబడింది కదా. "అభియాతా ప్రహర్తా చ సేనానయవిశారదః" (రామా-అయో-1-29) (శ్రీరాముడు శత్రువులు ఉండేచోటకు పోయి యుద్ధం చేస్తాడు. సైన్యనీతిని బాగా తెలిసినవాడు) అనే రీతిలో శత్రువులు తన వద్దకు వచ్చేవరకు ఎదురుచూడకుండా, వారు ఉండే చోటుకు తానే వెళ్ళి, యుద్ధం చేయడం - పరాక్రమం అని కూడా చెప్పవచ్చు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సత్యకామ) కామ్యన్త ఇతి కామాः. కామ్యమెన్ఱతు- కామిక్కప్పడుమ్ విషయత్తై, సత్యాः కామాः యస్య సः- సత్యకామः; కల్యాణగుణజ్ఞనైయుమ్, విభూతి కళైయుమ్ శొల్లుకిఱతు. ఆశ్రితర్క్కనుభావ్యమాన గుణవిభూతికళైయుమ్ శొల్లుకిఱతు. ఆశ్రితర్క్కనుభావ్యమాన గుణవిభూతికళైన్దై.

(సత్యసఙ్కల్ప) అమోఘమాన అపూర్వభోగ్యజ్ఞనై సృష్టిక్క క్షమనాగై. ఆశ్రితసంరక్షణవిషయో మనోరథः కామः. సः అప్రతిహతో భవతీతి సత్యకామः. తద్రక్షణాయ దేవమనుష్యాద్యవతారసఙ్కల్పः అప్రతిహతో భవతీతి సత్యసఙ్కల్పः ఇగ్గుణజ్ఞనిరణ్డుమ్ జగత్సృష్టిక్కుమ్ ఉఱుప్పాగైయాలే మధ్యస్థజగద్రక్షణార్థమా కవుమామ్.

(కృతిత్వ) ఆశ్రితర్ అపేక్షితమ్ పెఱ్ఱాల్ అన్ద లాభమ్ తన్నతాయిరుక్కై. "అభిషిచ్య చ లఙ్కాయామ్". ఇవర్‌కళ్ కర్తవ్యజ్ఞనై యడైయ త్తానే యేఱిట్టు క్కొణ్డిరుక్కై.- ఎన్నవుమామ్. ఆదికర్మణి క్తిన్నన్తः.

(కృతజ్ఞతా) ఒరుకాల్ శరణమెన్నుముక్తి మాత్రత్తాలే పిన్బు శెయ్యుమ్ కుఱ్ఱఙ్గళ్ పారాతే అత్తైయే నినైత్తిరుక్కై. ఆశ్రితర్క్కు ఎల్లామ్ శెయ్‌తాలుమ్, అత్తై మఱన్దు అవర్‌కళ్‌శెయ్‌త సుకృతలవత్తైయే నినైత్తరుక్కై.- ఎన్నవుమామ్. "హృదయాన్నాపసర్పతి" ఆశ్రితవిషయత్తిల్ తాన్ శెయ్‌త అపకారత్తైయే నినైత్తిరుక్కై ఎన్నవుమామ్. "శిరసా యాచత స్తస్య వచనం న కృతం మయా". ఆదిశబ్దత్తాలే అనుక్తగుణజ్ఞనై నినైక్కిఱతు.

(అసంఖ్యేయ) ఇగ్గుణజ్ఞళ్ ఎణ్ణిఱన్దిరుక్కై. "అనవధికాతిశయ" ఎన్ఱ నిస్సీమత్వమ్. ఇత్తాల్ నిస్సఙ్ఖ్యేయత్వమ్.

(కల్యాణ) ఉళ్ళతెల్లామ్ నన్నాయిరుక్కై.

(గుణగణౌఘ) అవైతాన్ తిరళ్‌తిరళాయిరుక్కై. క్రోధాదికళుమ్ ఆశ్రితర్‌క్కు ప్రాప్యమాయిరుక్కై.

(మహార్ణవ) అస్మిన్ మనోగోచరాः కేచిదేవోక్తాः. "వర్ధాయుతై ర్యస్య గుణాः", "చతుర్ముఖాయుః".

ఆంధ్రవివరణం (భావదీపిక)

తరువాత, భగవానుడు పరమభోగ్యమైనవాడనే విషయాన్ని తెలిపే రెండు గుణాలను ప్రస్తావిస్తున్నారు.

(సత్యకామ) - "కామ్యంత ఇతి కామాः" (అభిలషింపబడేవి కనుక "కామాः" అని అనబడుతున్నాయి) అనే వ్యుత్పత్తినిబట్టి "కామ" శబ్దం అభిలషింపబడేవానిని తెల్పుతుంది. "కామ్యాः స్పృహా సముः కాముः" (వైజంతీనిఘంటువు) అని వైజయంతీ నిఘంటువులో కామశబ్దం కామ్యాన్ని తెల్పుతుంది- అని చెప్పబడింది. కనుక, ఈ పదం భక్తులచే మిక్కిలిగా కోరబడే కల్యాణగుణాలను, విభూతిని తెల్పుతుంది. "సత్యాः కామాः యస్య సుः, సత్యకాముः" (అనుభవించదగిన కామాలను కలవాడు సత్యకాముడు) అనే వ్యుత్పత్తి చేత భక్తులు అనుభవించదగిన గుణాలను, విభూతిని కలవాడు- అని ఈ పదం తెల్పుతున్నది.

(సత్యసంకల్ప) - వ్యర్థం కాని, అపూర్వాలైన భోగ్యాలను సృష్టించగల్గినవాడై ఉండడం. దీనికి ఇంకొక విధంగాకూడా అర్థాన్ని చెప్పవచ్చు. భక్తులను రక్షించే విషయంలోని మనోరథం కామమని పల్కి, అడ్డు లేని అటువంటి మనోరథాన్ని కలవాడు సత్యకాముడని చెప్పవచ్చు. భక్తులను కాపాడడం కోసం దేవమనుష్యాది జన్మలలో అవతరించడానికి చేసే సంకల్పానికి అడ్డు లేకుండా ఉండేవాడు సత్యసంకల్పుడని చెప్పవచ్చు. "సత్యకామ - ఇతి నిత్యవిభూతిమత్త్వమ్, సత్యసంకల్ప - ఇతి లీలావిభూతిమత్వమ్"- "సత్యకామ" శబ్దం నిత్యవిభూతిని కలవాడై ఉండడాన్ని, "సత్యసంకల్ప" శబ్దం లీలావిభూతిని కలవాడై ఉండడాన్ని సూచిస్తుంది- అని శ్రుతప్రకాశికాకారుల వివరణం. అడ్డు లేని మనోరథాన్ని కలవాడై ఉండడమనే సత్యకామత్వం, అడ్డు లేని సంకల్పాన్ని కలవాడై ఉండడమనే సత్యసంకల్పత్వం సాధారణంగా లోకాలను అన్నిటిని రక్షించడానికి తగినవి కనుక, ఆ రెండు గుణాలు సాధారణాలు- అని చెప్పవచ్చు. "స్వసంకల్పానువృత్త్యుభయవిభూతిమత్త్వం వా" అని కూడా సుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(కృతిత్వ) - భక్తుల కోరికలను నెరవేరిస్తే దాని లాభం తనదిగా భావించడం. "అభిషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రం విభీషణమ్ కృతకృత్య స్తదా రామో విజ్వరః ప్రముమోద హ" (రామా-బాల-1-85) (లంకలో రాక్షసప్రభువుగా విభీషణుని అభిషేకించి, తన కార్యాన్ని చేసి ముగించినవాడైన శ్రీరాముడు అపుడే చింతను తీరినవాడై మిక్కిలి సంతోషించాడు కదా) అని విభీషణుని కార్యాన్ని తన కార్యంగా తలచాడు కదా ! భక్తులు చేయవలసిన కార్యాలు అన్నిటిని తాను చేయవలసినవిగా తనపై మోపుకోవడం- కృతిత్వమని చెప్పవచ్చు. "కృత" శబ్దం క్రియను సూచిస్తుంది. దానిని కలవాడు "కృతీ" అని భావం. వరాహచరమశ్లోకంలో "అహం స్మరామి" (భక్తుడు నన్ను స్మరించలేని దశలో అతనిని నేను స్మరిస్తాను) అనే వచనాన్ని శ్రీసుదర్శనభట్టర్ దీనికి ప్రమాణంగా చూపించారు. "ఆశ్రితకర్తవ్యస్య స్వయం కర్తృత్వమ్, యథా" అహం స్మరామి" ఇతి- అని అంటూ.

(కృతజ్ఞతా) - ఒకసారి "నిన్ను నేను శరణంగా ఆశ్రయిస్తున్నాను" అని పల్కితే, తరువాత అతడు చేసే దోషాలను గమనించకుండా, అతడు పల్కిన ఆ మాటనే సదా స్మరించడం. భక్తులకు అన్ని మనోరథాలను తీర్చినా, వాటిని మఱచి, వారు మొదట చేసిన ఒక చిన్న అనుకూల వృత్తినే తలచి ఉండడం- అని కూడా చెప్పవచ్చు. "గోవిందేతి యదాక్రందత్ కృష్ణా మాం దూరవాసినమ్, ఋణం ప్రవృద్ధమివ మే హృదయాన్నాపసర్పతి" (భార-ఉద్యో- 47-22) (ద్రౌపది చాలా దూరంలో ఉండే నన్ను ఉద్దేశించి "గోవిందా!" అని చేసిన ఆక్రందన. వడ్డీతోపాటు పెరిగిన ఋణంవలె నా హృదయంనుండి తొలగిపోవడం లేదు) అని ద్రౌపది విషయంలో ఆమె అభిమతాలను అన్నిటిని నెఱవేర్చిన తరువాత కూడా, ఆమె మొదట చేసిన "గోవిందా!" అనే నామోచ్చారణాన్నే తలచాడు కదా! భక్తుల విషయంలో తాను చేసిన అపకారాన్నే తలచి ఉండడం- కృతజ్ఞత- అని కూడా చెప్పవచ్చు. "తం తు మే భ్రాతరం ద్రష్టుం భరతం త్వరతే మనః, మాం నివర్తయితుం యోఽసౌ చిత్రకూటముపాగతః, శిరసా యాచత స్తస్య వచనం న కృతం మయా" (రామా-యుద్ధ- 124-19) (నన్ను తిరిగి పిలుచుకొని పోవడంకోసం ఏ భరతుడు చిత్రకూటానికి వచ్చాడో, ఆ నా తమ్ముడైన భరతుని చూడాలని నా మనస్సు తొందరపడుతున్నది. శిరస్సుతో చేసిన అతని ప్రార్థనను నేను సఫలం చేయలేదు) అని భరతుని విషయంలో అతని అభిమతాన్ని తాను సఫలం చేయకపోవడాన్ని తలుస్తూ ఉన్నాడు కదా శ్రీరాముడు. భక్తుల విషయంలో వారు కోరగా తాను

నెఱవేర్చిన దానిని మాత్రం తెలియగలడు తప్ప, చేయబోయేదానినిగూర్చి ఇంత అని పరిచ్ఛేదించి తెలియనివాడు- అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్యానించారు. **"కృతమేవ జానాతి న తు కరిష్యమాణాంశమకృతమితి కృతజ్ఞః"** అని అచటి సూక్తి. **"ఉన్నడియార్క్కు ఎన్ శెయ్వన్ ఎన్ఱే యిరుత్తి నీ"** (నీ భక్తులకు ఇంకా ఏమి అనుగ్రహించాలి? - అని నీవు భావిస్తూ ఉంటావు) (పెరియ తిరువన్దాది-53) అనే పాశురం ఈ సందర్భంలో అనుసంధేయం. "ఆ విధంగా కాకుండా, భక్తులచే చేయబడినది కొంచెం మంచి అయినా దానినే తెలిసికొంటున్నాడు; వారు చేసిన దోషాలను, తాను వారికి చేసిన ఉపకారాలను తెలియడు" అనే అర్థాన్ని చెప్పవచ్చు- అని కూడా శ్రీసుదర్శనభట్టర్ వివరించారు. **"యద్వా, స్వల్పమప్యాశ్రితైః యత్ సాధు కృతం తదేవ జానాతి, ఆశ్రితకృతం దోషం స్వకృతం శ్రేయశ్చ న స్మరతీతి కృతజ్ఞ"** అని అచటి వివరణం. "ఆది" శబ్దంతో ఇటువంటి మిగిలిన గుణాలను స్మరించాలి.

(అసంఖ్యేయ) - ఈ గుణాలు లెక్కకు మించినవి- అని ఈ పదం తెల్పుతున్నది. **"అనవధికాతిశయ"** అని మొదట ప్రయోగింపబడిన పదంచేత ఒక్కొక్క గుణం అంతు లేనిది- అని చూపబడింది. ఈ పదం అటువంటి గుణాలు లెక్క పెట్టలేనివి- అని తెల్పుతున్నది.

(కల్యాణ) - ఉండే గుణాలు అన్నీ మంగళకరాలై ఉన్నాయని భావం. ఆనందంగా ఉన్నా, ఇతరుల దుఃఖాన్ని చూచి ఆనందించడం అమంగళం కనుక, అది ఇతని విషయంలో లేదు. దుఃఖమై ఉన్నా, ఇతరులు బాధ పడేటపుడు తాను దుఃఖాన్ని పొందడం మంగళం కనుక, అది ఇతనిలో ఉన్నది. **"వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః"** (రామా-అయో-2-40) (శ్రీరాముడు మానవుల దుఃఖాలలో వారికంటే మిక్కిలిగా తాను దుఃఖాన్ని పొందుతాడు) అని వాల్మీకి పలికాడు కదా!

(గుణగణౌఘ) - ఆ గుణాలు ఒకటి, రెండు కాదు. సమూహాలు, సమూహాలుగా ఎన్నో ఉనాయి- అని భావం. **"ఏకైకగుణేష్వనేకాంతర్భావాభిప్రాయః గణశబ్దః"**- "గణ" శబ్దం ఒక్కొక్క గుణంలోను పలు గుణాలు అంతర్భవించి ఉండడాన్ని తెల్పుతుంది- అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్యానించారు. **"ఓఘ"** శబ్దం ప్రవాహంవలె గుణాలు సమృద్ధిగా ప్రవహిస్తున్నాయని తెల్పుతున్నది. భగవానుని కోపాది గుణాలు

కూడా భక్తవిరోధుల విషయంలో ఉపయోగపడుతున్నందున, అవి భక్తులకు ప్రాప్యమైన కల్యాణగుణాలవు తున్నవి.

(మహోర్ణవ) - ఈ గుణాలు గొప్ప సముద్రమై ఉన్నవాడా !- అని మనస్సులో భావింపబడ్డ కొన్ని గుణాలు ప్రస్తావింపబడ్డాయి. పూర్తిగా అన్ని గుణాలను గూర్చి ప్రస్తావించడం సాధ్యం కాదని భావం. **"వర్షాయుతైర్యస్య గుణా న శక్యాः వక్తుం సమేతైరపి సర్వలోకैः, మహాత్మనः శంఖ చక్రాసిబాణైः విష్ణోः జిష్ణోः వసుదేవాత్మజస్య"** (భార-భీష్మ-కర్ణవాక్యమ్) (మహాపురుషుడు, శంఖం, చక్రం గద మొదలైనవానిని చేతిలో ధరించినవాడు, సర్వవ్యాపి, జయశీలుడు, వసుదేవుని పుత్రుడైన ఎవని గుణాలను పదివేల వర్షాలపాటు అన్ని లోకాలు కూడినా స్తుతించలేరో) అని, **"చతుర్ముఖాయుర్యది కోటివక్త్రో భవేన్నరः క్వాపి విశుద్ధచేతాः, స తే గుణానామయుతైకదేశం వదేన్న వా దేవవర! ప్రసీద"** (వరాహ-73-94) (పలు బ్రహ్మల ఆయుస్సును కలవాడై, కోటి సంఖ్యలోని ముఖాలను కలవాడై, చాలా శుద్ధమైన మనస్సును కలవాడైనవాడు ఒకడు ఉంటే, అతడు నీ గుణాలలో పదివేల భాగాలలో ఒక భాగాన్ని చెప్పగలడో, లేడో తెలియలేము. దేవతలలో శ్రేష్ఠుడైనవాడా! అనుగ్రహించు) అనే ప్రమాణాలు ఇక్కడ అనుసంధేయాలు.

మూలము

స్వోచితవివిధ విచిత్రానన్తాశ్చర్య నిత్యనిరవద్య నిరతిశయ సుగన్ధ నిరతిశయ సుఖస్పర్శ నిరతిశయౌజ్జ్వల్య కిరీటమకుట చూడావతంస మకరకుణ్డల గ్రైవేయకహార కేయూరకటక శ్రీవత్సకౌస్తుభ ముక్తాదామోదరబన్ధన పీతామ్బర కాఞ్చీగుణ నూపురాద్యపరిమిత దివ్యభూషణ !

స్వ+ఉచిత = తనకు (నీకు) తగినవి, వివిధ విచిత్ర = పలు విధాలైన వైచిత్రిని కల్గినవి, అనంత = అపరిమితాలైవి, ఆశ్చర్య = ఆశ్చర్యాన్ని కల్గించేవి, నిత్య= శాశ్వతాలైనవి, నిరవద్య = ఏవిధమైన దోషసంబంధాన్ని లేనివి, (లేక, "నిత్య, నిరవద్య" అనే పదాలను పూర్వంవలె ఒకే సమస్తపదంగా గ్రహించి, ఎల్లప్పుడు దోషరహితాలై ఉన్నవి - అనే అర్థాన్ని చెప్పవచ్చు), నిరతిశయ సుగంధ = సాటి మేటి లేని పరిమళాన్ని కల్గినవి. నిరతిశయ సుఖస్పర్శ = ఏనాటికీ తొలగించనక్కరలేనట్లుగా సాటి లేని సౌకుమార్యాన్ని కల్గినవి, నిరతిశయ+ఔజ్జ్వల్య = సాటి లేని గొప్ప కాంతిని కల్గినవి అయిన, కిరీట = కిరీటం, మకుట = మకుటం, చూడా + అవతంస =

కేశపాశంలోని ఆభరణం, కర్ణాభరణాలు, మకరకుండల = మకరాకారంలోని కుండలాలు, గ్రైవేయక = కంఠాభరణాలు, హార = వక్షస్సులో అలంకరించే ముత్యాల మాలలు, కేయూర = బాహుపురులు, కటక = ముంజేతి కంకణాలు, శ్రీవత్స = ఇది పూర్వం పల్కిన ఆభరణాలవంటివి కాకుండా తిరుమేనిలో ఒక శ్వేతరోమావర్తమైనా (తెల్లని పుట్టుమచ్చ), (ఇది కూడా ఒక భూషణంవలె ప్రకాశిస్తున్నందువల్ల ఆభరణాలతో చేర్చి ఇది ప్రస్తావింపబడింది. శ్రీవత్స మంటే - భగవానుని పుట్టుమచ్చ.) కౌస్తుభ=వక్షస్సులో అల్లల్లాడుతూ ప్రకాశించే గొప్పమణి, ముక్తాదామ = ఏకావళి, త్రిసరం, పంచసరం- అనబడే పలు ముక్తాహారాలు. ఉదరబంధన = నడుముకు అలంకరింపబడే పట్టం, పీతాంబర = పురుషోత్తమత్వ లక్షణమైన పసుపుపచ్చని పట్టువస్త్రం, కాంచీగుణ = ఆ పీతాంబరం పై అలంకరింప బడే మొలనూలు, నూపుర = కాలి అందెలు. "ఆది" శబ్దంచేత యజ్ఞోపవీతం, సుదర్శనలాంఛితమైన అంగుళీయకం మొదలైనవి తెలుపబడతాయి. దివ్యభూషణ = ఇటువంటి అపరిమితాలైన దివ్యభూషణాలను కలవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వోచితేతి) *ఏవంవిధనానవనుక్కు శోభావహమాన దివ్యాభరణఙ్గళై చ్చొల్లుకిఱతు. జ్ఞానాదికళ్ ఆత్మస్వరూపత్తుక్కు అలఙ్కారమానవోపాది, విగ్రహత్తుక్కు ఆభరణఙ్గళ్ అలఙ్కారమాకైయాలే ఆవశ్యమై చ్చొల్లుకిఱార్.

(స్వోచిత) అవయవఙ్గళ్‌తాన్ ఒరుపడి పూత్తాప్పోలే తకున్దిరుక్కై.

(వివిధ) అవైతాన్ నానావాయిరుక్కై. అతావతు - కిరీటాదిభేదత్తాలే పలవకైప్పట్టిరుక్కై.

(విచిత్ర) అఙ్గులీయళమెన్దాల్ "ఇడైచ్చరి కడైచ్చరి" ఎన్నుమాపోలే ఓరోవకైకళిలే నానావిధమాయిరుక్కై.

(వివిధ) ముత్తిన్‌పడి, మాణిక్కప్పడి- ఎన్గిఱ వివిధభేదత్తై చ్చొల్లుకిఱతు.

(విచిత్ర) కిరీటాదినూపురాన్తమాన వైచిత్ర్యత్తై చ్చొల్లుకిఱతెన్నవుమామ్

(అనన్తాశ్చర్య) ఎల్లై యిఱన్ద ఆశ్చర్యత్తై యుడైత్తాయిరుక్కై. ఓరో ఆభరణ చ్చేర్త్తియై అనుభవిత్తు ముడిక్కవొణ్ణాతిరుక్కై.

---

*పాఠాంతరం: విగ్రహగుణమాన సౌన్దర్యాదికళోపాది పూత్తాప్పోలే శాత్తిన కిరీట మకుటాది దివ్యాభరణఙ్గళై అనుసన్ధిత్తురుళుకిఱార్.

(నిత్యనిరవద్య) నిరవద్యజ్ఞళా యిరుక్కుమవర్కిఱుక్కుమ్ కాదాచిత్కమాన అవద్యజ్ఞళుణ్డాయిరుక్కుమ్. అజ్ఞనన్టిక్కే నిత్యనిరవద్యజ్ఞళాయిరుక్కై. అథవా,

(నిత్య) ఉత్పత్తినాశరహితమాయిరుక్కై.

(నిరవద్య) "ప్రగ్వప్రాభరణైర్యుక్తమ్" ఎన్గిఱపడియే దివ్యాభరణాళ్వార్కళ్ చేతనరాకైయాలే తన్దాముడైయశోభై స్వార్థమన్టిక్కే యిరుక్కై. చేతనరాయిరుప్పార్క్కు స్వార్థమెన్టిరుక్కై అవద్యమిఱే.

(నిరతిశయసుగన్ధ) "సర్వగన్ధః" ఎన్గిఱ విషయత్తుక్కుమ్ స్పృహావిషయమా యిరుక్కై. అతావతు- తిరువాభరణమ్ శాత్తినాల్ తిరుమాలై శాత్తుకై పరిమళత్తుక్కుఉప్పట్టిక్కే అలఙ్కారత్తుక్కుఉప్పామ్బడి యిరుక్కై.

(నిరతిశయసుఖస్పర్శ) అల్లాత ఆభరణఙ్గళ్ అళుకుక్కుఉప్పాకైయాలే భోగత్తిల్ వన్దాల్ కళైన్దిరవేణ్డివరుమ్. ఇవైయో? ఎన్నిల్, పిరాట్టిమారోట్టై క్కలవియిలుమ్ కళైన్దిరవేణ్డాతపడి ప్రక్నన్దనాదికళోపాది అనుకూలమా యిరుక్కుమ్.

(నిరతిశయౌజ్జ్వల్య) విగ్రహకాన్తియైయు మౌజ్జల్యత్తైయుముడైత్తాయిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

తరువాత, దివ్యమంగళవిగ్రహగుణాలైన సౌందర్యం మొదలైనవి పుష్పించి నట్లుగా తోచేవి, దివ్యదేహంలో పలు అంగాలలో ధరింపబడినవి అయిన కిరీటం, మకుటం మొదలైన దివ్యాభరణాలను అనుసంధిస్తున్నారు- "స్వోచిత" ఇత్యాదిగా.

(స్వోచిత....) భగవానునకు అందాన్ని కలుగజేసే దివ్యాభరణాలను ఈ వాక్యంలో ప్రస్తావిస్తున్నారు. ఈ చూర్ణికలోని మొదటి వాక్యంతో -దివ్యాత్మ స్వరూపాన్ని గూర్చి పలికారు. రెండవ వాక్యంతో దివ్యమంగళవిగ్రహాన్ని గూర్చి పలికారు. మూడవ వాక్యంతో- స్వరూపానికి అలంకారమై ఉండే జ్ఞానాది గుణాలను తెలిపారు. ఈ నాల్గవ వాక్యంతో- జ్ఞానాదులు ఆత్మస్వరూపానికి అలంకారాలై ఉండేటట్లే, తిరుమేనికి అలంకారాలుగా ఉండే ఆభరణాలను గూర్చి పల్కుతున్నారు.

(స్వోచిత) -తనకు తగిన - అని అర్థం. భగవానుని తిరుమేనిని ఒక కల్పవృక్షంగా రూపిస్తే, అన్ని అవయవాలు ఆ కల్పవృక్షంయొక్క కణుపులవలె ఉంటాయి. ఆ అవయవాలలో అలంకరించుకొన్న దివ్యాభరణాలు ఆ కణుపులు పూచినట్లుగా పొందికగా ఉన్నాయి- అని భావం.

(వివిధ) - అవి అనేకమై ఉన్నాయి. అంటే - కిరీటం, మకుటం, కటకం వంటి పలు విధాలైన జాతులకు చెందినవై ఉన్నాయి. "అథ కటకమకుటాది జాతిభేదో వైవిధ్యమ్" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య.

(విచిత్ర) - "ఏకైకావాంతరభేదపరో విచిత్రశబ్దః" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య. వాటిలో ఒక్కొక్క జాతి అనేకప్రకారాలను కల్గినదై ఉన్నది. వేళ్ళకు అలంకరించుకొనే అంగుళీయకాలను గమనిస్తే, వాటిలో, "ఇడైచ్చరి, కడైచ్చరి" (మధ్యలో అలంకరించుకొనే ఆభరణం, చివరలో అలంకరించుకొనే ఆభరణం) అనే రీతిలో పలు విధాలుగా ఉంటాయి- అని భావం. ఆ రీతిలో కాకుండా, "వివిధ" అనే శబ్దం ముత్యాలతో చేసిన ఆభరణాలు, మాణిక్యాలతో చేసిన ఆభరణాలు- అని పలు విధాలుగా ఉండడాన్ని, "విచిత్ర" శబ్దం కిరీటమనే శిరస్సుకు అలంకరించుకొనే ఆభరణం నుండి నూపురమనే శ్రీచరణాలకు అలంకరించుకొనే ఆభరణంవరకు గల పలు జాతులకు చెందినదై ఉండడాన్ని తెల్పుతున్నదని చెప్పవచ్చు.

(అనంత-ఆశ్చర్య) - ఒక్కొక్క ఆభరణం అంతు లేని ఆశ్చర్యాన్ని కలిగించేదిగా ఉంటుందని భావం. "ముడిచ్చోదియాయ్ ఉనదు ముకచ్చోది మలర్న్దదువో" (తిరువాయ్-3-1-1) (నీ ముఖకాంతి కిరీట కాంతిగా పరిణమించిందా? లేక, నీ కిరీటకాంతి ముఖకాంతిగాప్రకాశిస్తున్నదా?) అనే రీతిలో ఒక్కొక్క ఆభరణం తిరుమేనితో కలసి ఉండే అందం అనుభవించి పూర్తి కాని రీతిలో అనంతమై ఉండడం.

(నిత్యనిరవద్య) ఎల్లప్పుడూ దోషరహితమై ఉండడాన్ని ఈ ప్రయోగం తెల్పుతున్నది. దోషరహితంగా ఉండే ఆభరణాలు కూడా కొన్ని సమయాలలో మలినాలు చేరి, దోషాన్ని కల్గినవిగా కావడాన్ని చూస్తున్నాము. ఆ రీతిలో కాకుండా, భగవానుని ఆభరణాలు నిత్యంగా దోషరహితాలై ఉంటాయి- అని భావం. ఈ రెండు పదాలను ప్రత్యేకప్రత్యేకంగా గ్రహించి అర్థాన్ని చెప్పవచ్చు.

(నిత్య) - ఒక సమయంలో నిర్మింపబడి, ఇంకొక సమయంలో నశించిపోయే స్థితి వీటికి లేదని భావం.

(నిరవద్య) - "ప్రగ్వప్రాభరణైర్యుక్తం స్వామరూపైరనూపమైః, చిన్మయైః స్వప్రకాశైశ్చానోన్యరుచిరంజకైః" (పౌష్కరసంహిత) (తనకు తగినవి, సాటి లేనివి, జ్ఞానసమయాలై ఉన్నవి, స్వయం ప్రకాశకమైనవి, ఒకదానితో ఇంకొకటి చేరి

ఉన్నందువల్ల ఏర్పడిన కాంతితో అందంగా ఉండేవైన మాలికలతో, వస్త్రాలతో, ఆభరణాలతోకూడి ఉండేది పర(బ్రహ్మం) అనే రీతిలో ఒక్కొక్క దివ్యాభరణం నిత్యసూరులనబడే చేతనులు కనుక, వారు తమ అందాన్ని "తమకోసం" అని భావించకుండా, "భగవానుని కొఱకే" అని భావిస్తారు- అని భావం. తత్త్వజ్ఞానాన్ని కల చేతనులై ఉండేవారు తమకు గల గొప్పతనాలను "తమకోసం" అని భావించడం వారికి దోషం. ఆ దోషం లేనివారు - అని భావం.

(నిరతిశయసుగంధ) - "నిరతిశయసుగంధత్వాదిక మితరభూషణ వైలక్షణ్యమ్"- అని శ్రుతప్రకాశికాచార్య వ్యాఖ్య. ఒక్కొక్క దివ్యాభరణం సాటి లేని సుగంధాన్ని కల్గినదై ఉంటుంది. "సర్వగంధః సర్వరసః" (ఛాందో-3-14-2) (పరమాత్మ అన్ని సుగంధాలను కలవాడు, అన్ని రసాలను కలవాడు) అనే రీతిలో అన్ని సుగంధాలను కల భగవానుడు సైతం ఆశ పడే రీతిలోని సుగంధాన్ని కల్గినవిగా ఉంటాయి. అంటే- దివ్యాభరణాన్ని అలంకరిస్తే, అదియే దివ్యగంధాన్ని కల్గినది కనుక, సుగంధం కోసం దివ్యమాలికలను అలంకరించ వలసిన ఆవశ్యకత లేదు. కేవలం అలంకారం కోసమే ఆ మాలికలను అలంకరించడం - అనే స్థితిని కల్గి ఉండడం.

(నిరతిశయసుఖస్పర్శ) - సాటి లేని, భోగ్యమైన స్పర్శను కల్గినవి- అని భావం. ఈ లోకంలో ప్రాకృతాలైన ఆభరణాలు అందానికి పనికి వస్తాయి. తప్ప, సౌకుమార్యాన్ని కల్గి ఉండవు. కనుక, పత్నిని ఆలింగనం చేసికొనేటపుడు వాటిని తొలగించవలసి ఉన్నది. భగవానుని ఈ అప్రాకృతాలైన ఆభరణాలు అయితే- దివ్యదేవేరులను ఆలింగనం చేసికొనేటపుడుకూడా తొలగించనక్కరలేనట్లుగా, మాలికలు, చందనం మొదలైనవానివలె చాలా భోగ్యమైన స్పర్శను కల్గినవై ఉంటాయి- అని భావం.

(నిరతిశయౌజ్జ్వల్య) - సాటి లేని కాంతిని కల్గినవై ఉండడం. తిరుమేని కల్గి ఉండే కాంతిని కూడ మించి ఉండే రీతిలోని (మించి ఉండే రీతిలోని) చాలా గొప్ప కాంతిని కల్గినదిగా ఒక్కొక్క దివ్యాభరణం ఉంటుంది - అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(కిరీటమకుట) కిరీటమాకిఱతు- తిరువభిషేకత్తిల్ శుద్ధిరు. మకుట మాకిఱతు- మేలిల్ కవిప్పు.

(చూడ) తిరుచ్చుట్టి.

(అవతంస) తిరుచ్చెవిమలర్.

(మకరకుండల) మకరాకారమాన తిరుత్తోడుకళ్.

(గ్రైవేయక) తిరుక్కழుత్తిల్ శాత్తుమ్ తిరువట్టమణి ముతలానవై

(హార) "పెరియ వరైమార్పిల్ పేరారమ్ పూణ్డ" ఎన్నుమాపోలే తిరుమార్బిల్ మడిత్తు శాత్తవేణ్డుమ్బడియాన తిరువారమ్.

(కేయూర) తిరుత్తోళ్వళై.

(కటక) మున్నైయిల్ శాత్తుమ్ తిరువళైకళ్.

(శ్రీవత్స) తిరుమఱుకీழుళ్ళ ఆభరణఙ్గళ్పోలే పృథక్స్థితియోగ్యమల్లిక్కే సర్వేశ్వరత్వచిహ్నామాన ఆభరణమ్

(కౌస్తుభ) శ్రీకౌస్తుభమ్. ఒరుకాలముమ్ పిరియాతపడి అభిమతమాయ్, సర్వేశ్వరత్వ చిహ్నామాయిరుక్కుమ్ రత్నమ్.

(ముక్తాదామ) ఏకావలీ, త్రిసరమ్, పఞ్చసరమ్- తుడక్కమాన తిరుముత్తు వడఙ్గళ్

(ఉదరబన్ధన) తిరువుదరబన్ధనమ్. ప్రళయాపత్తుక్కళిలే జగత్తై త్తిరువయిற்றிలే వైత్తుప్పోన్ద ఆపత్సఖత్వత్తుక్కు ప్పట్టమ్ కట్టినాప్పోలే యిరుక్కై.

(పీతామ్బర) సర్వేశ్వరత్వలక్షణమాయ్, తిరువరైయిలే పూత్తాప్పోలే సుపఙ్గత మాయ్, పుంస్త్వావహామాయిరున్దుళ్ళ తిరుప్పీతామ్బరమ్.

(కాఞ్చీగుణ) అన్ద త్తిరుప్పీతామ్బరత్తుక్కు శోభావహామాయ్, అన్తరఙ్గ మాయిరున్దుళ్ళ అరైనూల్పట్టికై.

(నూపుర) భగవద్విషయత్తిల్ ఇழிవారెల్లారుక్కుమ్ ఇழிయుమ్ తుణైయాన తిరువడికళుక్కు ప్రకాశకమాన తిరుచ్చిలమ్బు. ఆదిశబ్దత్తాలే, 'పుడైయార్ పొన్నాలి నన్" ఎన్గిఱపడియే అనుక్తమాన తిరుయఙ్ఞోపవీతమ్, కழైయாழி మోతిరమ్ ముతలానవற்றై చ్చొల్లుకిఱతు.

(అపరిమిత) "ఎణ్ణిల్ పల్కలన్" ఎన్నుమ్, "పలపలవే యాబరణమ్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే తిరువాభరణఙ్గళుక్కు త్తొకై యిల్లై ఎన్గిఱతు.

(దివ్యభూషణ) శుద్ధసత్వాత్మకమాయ్, దివ్యావయవజ్గళుక్కుమ్ ఆభరణజ్గళుక్కుముణ్డాన శేర్త్తి యుళ్ళకుక్కు మడియాన ద్రవ్యవైలక్షణ్యమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇంతవరకు ఒక్కొక్క దివ్యాభరణానికి కల గొప్పతనాలు చెప్పబడ్డాయి. ఇక, ఆ ఆభరణాలలో ముఖ్యమైనవానిని కొన్నిటిని ప్రస్తావిస్తున్నారు.

(కిరీటమకుట) -ఈ రెండు శిరస్సుకు ఆభరణాలు. అందులో, కిరీటం అనేది- తలను చుట్టి ఉండే కిందిభాగం. మకుటం అనేది- పైన ఉన్నతంగా ఉండే భాగం.

(చూడ) - ఇది ముందుభాగంలో నుదుటిలో వేలాడే పతకంవంటి (పాపిట బొట్టు) ఆభరణం.

(మకరకుండల) - మకరమనబడే చేపలవంటి ఆకారాన్ని కల కర్ణాభరణాలు. "మకరమ్ శేర్కుళై ఇరుపాడు ఇలజ్గియాడ" (మకరాకారంలోని కర్ణాభరణాలు రెండు వైపుల ప్రకాశిస్తూ ఆడగా) (తిరునెడు-21) అని అన్నారు, తిరుమజ్గైయాళ్వార్లు.

(గ్రైవేయక) - "గ్రీవా" అనబడే కంఠానికి అలంకరించే "కంఠిక" వంటి (కంటె) ఆభరణం మొదలైనవి. పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానంలోని పాఠభేదానుసారం కంఠానికి గల మూడు రేఖలకు ఆభరణమై ఉండే ముత్యాలతో కూర్చిన గుండ్రని ఆభరణం- అని చెప్పవచ్చు.

(హార) - "పెరియ వరైమార్బిల్ పేరారమ్ పూణ్డు" (మూన్రామ్-తిరు-55) (గొప్ప కొండవంటి వక్షస్సులో గొప్ప హారాన్ని ధరించి) అని పేయాళ్వార్లు అనుగ్రహించిన రీతిలో వక్షఃస్థలంలో మడతలుగా మడిచి అలంకరింపబడే హారం. "తిరువారమార్బదన్నో అడియేనై ఆట్కొణ్డతే" (అమలనాది-55) (గొప్ప హారాలచే అలంకరింపబడిన స్వామి వక్షస్సు దాసుని వశీకరించుకొన్నది. ఆహా !) అని తిరుప్పాణాళ్వార్లు ఇందులో అభినివేశాన్ని పొందారు.

(కేయూర) - బాహువులకు అలంకరించే ఆభరణాలు.

(కటక) - ముంజేతికి అలంకరించే ఆభరణాలు.

(శ్రీవత్స) - ఈ పేరును కల పుట్టుమచ్చ. "శ్రీవత్సవక్షాः" (రామా-యుద్ధ-114-15) (శ్రీవత్సమనే పుట్టుమచ్చను వక్షఃస్థలంలో కలవాడు) అని అన్నది; శ్రీరామాయణంలో మండోదరి. "తిరుమఱుమార్బ !" (తిరుమాలై-40) (శ్రీవత్సమనే

పుట్టుమచ్చను కలవాడా!) అని అన్నారు తొండరడిప్పొడి ఆళ్వార్లు. పూర్వం తెల్పిన ఆభరణాలవలె తిరుమేనినుండి వేఱుచేయ గల్గినది కాదు, ఇది. "ఇతడే సర్వేశ్వరుడు" అని చూపే లక్షణమై, దివ్యాభరణమై వక్షస్సులో- వెల్గుతున్నది, ఇది.

(కౌస్తుభ) - శ్రీకౌస్తుభం- అనబడే రత్నం. ఏ కాలంలో అయినా వక్షఃస్థలాన్ని విడచి ఉండని రీతిలో భగవానునకు చాలా అభిమతమై, భోగ్యమై, ఇతడే సర్వేశ్వరుడని చూపే రత్నం ఇది.

(ముక్తాదామ) ఒకే పురిని కల ఏకావళి, మూడు పురులను కల త్రిసరం, అయిదు పురులను కల పంచసరం- మొదలైన వక్షఃస్థలంలో అలంకరించే పలు ముత్యాల హారాలు. "హారం" అనేది రత్నహారాన్ని తెల్పుతుంది కనుక, ఇక్కడ పునరుక్తి లేదు.

(ఉదరబంధ) - ఉదరం చుట్టూ ఉండే (ఒడ్డాణం) "తిరు ఉదరబందమ్" అనే దివ్యాభరణం. "తిరువయిఱ్ఱు ఉదరబంధమ్ ఎన్నుళ్ళత్తుళ్ నిన్ఱు ఉలాకిన్ఱతే!" (అమలనాది-4) అని తిరుప్పాణ్ ఆళ్వార్లు కూడా దీనిని అనుభవించారు కదా ! ప్రళయకాలంలో లోకం మునిగి పోయినపుడు లోకాలను అన్నిటిని తన ఉదరంలో పెట్టుకొని రక్షించి, ఆ ఆపదనుండి కాపాడే సుహృత్తుగా ఉండే గొప్పతనానికి పట్టం కట్టినట్లుగా ఉండే ఆభరణం ఇది.

(పీతాంబర) - "మహారజనమ్ వాసః" (బంగారు రంగును కల్గిన వస్త్రం) (బృహ-4-3-6) అని ఉపనిషత్తులో ప్రస్తావింపబడినందువల్ల "ఇతడే సర్వేశ్వరుడు" అని చూపించి నిరూపించే లక్షణమై, "పడిచ్చోది ఆడైయొడుమ్ పల్కలనాయ్ నిన్పైమ్బొన్ కడిచ్చోది కలన్దదువో!" (తిరువాయ్-3-1-1) (నీ శరీరకాంతి పీతాంబరంతో పాటుగా పలు ఆభరణాలుగా నీ బంగారురంగులోని కటికాంతితో కలిసిందా?) అని నమ్మాళ్వార్లు పల్కిన రీతిలో నడుము పూచినట్లుగా చాలా పొందికగా ఉన్నదై, "ఇతడే పురుషోత్తముడు" అనే విషయాన్ని చూపుతున్నదై ఉండే తిరుపీతాంబరం.

(కాంచీగుణ) - ఆ పీతాంబరానికి అందాన్ని కల్గించేది, తిరుమేనితో చాలా దగ్గరగా ఉండేది అయిన "తిరువరై నాణ్" (కటిసూత్రం- మొలనూలు)

(నూపుర) -భగవానుని ఆశ్రయించేవారు అందఱు ఆశ్రయించే "తుఱై" (రేపు-ఘట్టం) అయిన శ్రీచరణాలకు కాంతిని కల్గించే కాలి అందెలు. "ఆది" శబ్దంచేత "పుడైయార్ పొన్మాలినన్" (తిరువాయ్-3-7-4), "ఈతు అవన్ కైమ్మోదిరమే"

(పెరియాళ్వార్ తిరు-3-10-8) (ఇది అతని అంగుళీయకం) అనే రీతిలో ఇక్కడ చెప్పబడని యజ్ఞోపవీతం (పూనూల్), "కణైయాళిమోదిరమ్" (వేలికి అలంకరించే సుదర్శన లాంఛితమైన అంగుళీయకం) మొదలైనవి తెలుపబడతాయి. "ఆదిశబ్దేన చ హస్తబంధాంగుళీయకాదిసంగ్రహః" అని దేశికభాష్యం.

(అపరిమిత) - "ఎణ్ణిల్ పల్కలన్" (లెక్కలేనన్ని ఆభరణాలు) (తిరువాయ్-4-3-5), "పలపలవే ఆభరణమ్" (ఆభరణాలు అనేకం) (తిరువాయ్-2-5-6) అని పలికే రీతిలో, దివ్యాభరణాలకు ఇన్ని అని లెక్కలేదు- అని భావం.

(దివ్యభూషణ) - అప్రాకృతమైన, శుద్ధసత్త్వద్రవ్యంతో రూపొందిన దివ్యాభరణాలను కలవాడా! అని అర్థం. భగవానుని తిరుమేని, అందులో గల అవయవాలు ఈ శుద్ధ సత్తమయమైన ద్రవ్యంతో రూపొందినవి. వాటికి తగినట్లుగా దివ్యాభరణాలు కూడా అదే ద్రవ్యంతో రూపొందినవి కనుక వాటి (తిరుమేని, ఆభరణాల) కలయికవల్ల ఏర్పడే అందం అతిశయించి ఉన్నది- అని భావం. "ఉక్తగుణోత్కర్ష హేతుభూతద్రవ్యవైలక్షణ్యజ్ఞాపనాయ భూషణాయుధయోర్దివ్యశబ్దః" అని దేశిక భాష్యం.

మూలము

స్వానురూపాచింత్యశక్తి శఙ్ఖచక్రగదాశార్ఙ్గాద్యసఙ్ఖ్యేయ నిత్యనిరవద్య నిరతిశయ కల్యాణదివ్యాయుధ!

స్వ+అనురూప = తనకు తగినవి, అచింత్యశక్తి = మనస్సుతో కూడ భావించడానికి సాధ్యం కాని శక్తిని కల్గినవి అయిన, శంఖచక్ర గదాశార్ఙ్గాది = శంఖం, చక్రం, గద, విల్లు మొదలైన, అసంఖ్యేయ = లెక్కపెట్టలేనివి, నిత్య నిరవద్య= కాలం గడిచేకొలది ప్రకాశం తఱుగిపోకుండా, ఎల్లప్పుడు ఒకే విధంగా ప్రకాశిస్తున్నవి, నిరతిశయకల్యాణ = సాటి మేటి లేని శోభను కల్గించేవిగా ఉండే, దివ్య+ ఆయుధ= దివ్యాయుధాలను కలవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వానురూపేతి) కీళ్ చ్చొన్న ఆభరణజ్ఞళోడు వికల్పిక్కలామ్బడియాన దివ్యాయుధవర్గత్తై చ్చొల్లుకిఱతు.

(స్వానురూప) కీళ్ చ్చొన్న బలవీర్యాదికళైయుడైయ త్తనక్కు అనురూప మాయిరుక్కై. అథవా- ఆశ్రితవిరోధికళై అళియచ్చెయ్యుమ్బొతు ఆయుధమాయ్, ఆశ్రితరై ఉకప్పిక్కుమ్బొతు ఆభరణమాయిరుక్కు మెన్ఱుమామ్,

(అచిన్మయశక్తి) సర్వశక్తియాన ఉన్నుదైయ శక్తియై ప్పరిచ్చేదిక్కిలుమ్ పరిచ్చేదిక్క వొణ్ణాతశక్తియై యుడైత్తాయిరుక్కై.

*(శఙ్ఖచక్రగదాశార్ఙ్గ) ఇవై అఞ్జుమ్ ముపలక్షణమ్.

(శఙ్ఖచక్రగదాశార్ఙ్గ) ఇవై అఞ్జుక్కు ముపలక్షణమ్. అసిశబ్దవిధురమాకవే కిడక్కిఱతు. "పద్యవత్ గద్యత్తుక్కుమ్ ఒరునియతి యుణ్డాయిరుక్కుమితే" ఎన్ఱు పిళ్ళై అరుళిచ్చెయ్వర్.

(అసంఖ్యేయ) ఇవైతాన్ ఎణ్ణిఱన్దిరుక్కుమితే. ఆభరణఙ్గళోపాది దివ్యాయుధఙ్గళుక్కుమ్ తొకైయిల్లామైయాలే ప్రధానమాన పంచాయుధఙ్గళై చ్చొన్న విత్తై.

(నిత్య) ఉత్పత్తివినాశరహితఙ్గళాయిరుక్కై.

(నిరవద్య) చిన్మయరాకైయాలే ప్రతికూల నిరసనాదికళిల్ శక్తిప్రవృత్తికళ్ స్వార్థమాయిరాతే శేషిక్కు ఉఱుప్పాయరుక్కై. అథవా,

(నిత్యనిరవద్య) నాట్చెల్ల మళ్ళుఙ్గళైయణ్టిక్కే "మళ్ళుఙ్గాత వైనుతియ" ఎన్గిఱపడియే శత్రుశరీరఙ్గళిలే తైక్క తైక్క చ్చాణైయిలిట్టాప్పోలే కూర్మై మిక్కిరుక్కై.

(నిరతిశయకల్యాణ) స్వసమ్బన్దత్తాలే సర్వమఙ్గళఙ్గళైయుమ్ అత్తలైక్కుణ్డాక్క వల్లరాయిరుక్కై. అతావతు- ఆశ్రితవిరోధినిరసనత్తిల్ వన్దాల్ ఈశ్వరసఙ్కల్పత్తిలుమ్ ముఱ్పాడ రాయిరుక్కై. "అఱుమయలాళి"యిఱే.

(దివ్యాయుధ) అప్రాకృతవిగ్రహరాయిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"స్వానురూప" అని ఆరంభం అవుతున్న తరువాతి వాక్యం, ముందు వాక్యంలో చెప్పబడ్డ ఆభరణాలవలె ఇవికూడా కొన్ని ఆభరణాలా! ఏమి ? అని భావించదగిన దివ్యాయుధాలను తెల్పుతున్నది.

(స్వానురూప) - పూర్వం దివ్యాత్మగుణాలనుగూర్చి పలికేటపుడు ప్రస్తావింప బడ్డ బలం, వీర్యం మొదలైన గుణాలను కల తనకు తగినవై ఉన్నవి, ఈ ఆయుధాలు- అని భావం. లేక, భక్తులపట్ల ఆదరాన్ని, వారి విరోధులపట్ల కోపాన్ని కల్గిన భగవానునకు తగినట్లుగా భక్తులకు సేవను అనుగ్రహించి, వారిని ఆనందింప జేసేటపుడు ఆయుధమై ఉండేవి- అనే అర్థాన్ని కూడాచెప్పవచ్చు.

* ఈభాగం పాఠాంతరం.

(అచింత్యశక్తి) - భావించడానికి అరుదైన శక్తిని కల్గినవి- అని భావం. "పరాఽస్య శక్తిः" (శ్వేతాశ్వతరోపనిషత్) (ఈ భగవానుని శక్తి చాలా గొప్పది) అని చాలా గొప్పదిగా చెప్పబడిన సర్వశక్తిని కలవాని శక్తిని పరిచ్ఛేదించినా, పరిచ్ఛేదించలేని రీతిలో ఉంటుంది - ఈ ఆయుధాల శక్తి - అని భావం. శ్రీసుదర్శనభట్టర్ "ఏకైకాయుధస్య సర్వాయుధకార్యశక్తిమత్వం అచింత్యశక్తిత్వమ్"- "ఒక్కొక్క ఆయుధం అన్ని ఆయుధాల శక్తిని కల్గినదై ఉంటుంది " అని ఈ పదానికి అర్థాన్ని చెప్పారు. "సహాయకృత్యం కిం తస్య యేన సప్తమహాద్రుమాः, శైలాశ్చ వసుధా చైవ బాణేనైకేన దారితాः" (రామా-కిష్కిం-36-8) (ఏ శ్రీరామునిచేత ఏడు గొప్ప సాలవృక్షాలు, పర్వతాలు, భూమి ఒకే బాణంతో బ్రద్దలు చేయబడ్డాయో, అతనికి వేఱే సహాయం ఆవశ్యకమా?) అనే రీతిలో గొడ్డలి, ఉలి, తవ్వు గోల మొదలైన పలు ఆయుధాలతో చేయవలసిన కార్యాలను శ్రీరాముని బాణం ఒక్కటే చేయడం దృష్టాంతంగా చూపించారు, శ్రీసుదర్శనభట్టర్. "పరశుటంకఖనిత్రాదికార్య మేకేన సాలగిరిసాతలభేదినా శరేణ హి కృతమ్" అని అచటి సూక్తి.

(శంఖచక్రగదాశార్ఙ్గ) - శంఖం, చక్రం, గద, శార్ఙ్గమనే విల్లు- అనే నాల్గు ఆయుధాలను ఇక్కడ నిర్దేశించడం నందకమనే ఖడ్గాన్నికూడా చేర్చిన పంచాయుధాలకు ఉపలక్షణం. ఇక్కడ ఖడ్గాన్ని తెలిపే "అసి" అనే పదం లేని పాఠాన్ని గ్రహించే పెరియవాచ్చాన్ పిళ్ళై ఈ విధంగా వ్యాఖ్యానం చేశారు. "ఆ విధంగా పాఠాన్ని గ్రహించినపుడే ధ్వని సామ్యం ఉంటుంది" అని, శ్లోకాలతో రూపొందిన పద్యగ్రంథాలకు వలె, గద్యగ్రంథాలకు కూడా నియతి ఉన్నది" అని నంబిళ్ళై అనుగ్రహించారని పెద్దలు అంటారు. "చక్రస్య హేతిరాజత్వేఽపి శంఖస్య పూర్వోక్తిः సర్వశక్తేः భగవతో మోక్షప్రదానశక్తి సూచకతయా అభ్యర్హిత్వాభిప్రాయా" (చక్రం ఆయుధాలలో ప్రధానమైనా, శంఖాన్ని ముందుగా ఎందుకు ప్రస్తావించడం? అంటే, సర్వశక్తి అయిన భగవానుని మోక్షప్రదాన శక్తిని శంఖం సూచిస్తుంది. కనుక, దానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రస్తావింపబడింది.) అని దేశికుల సూక్తి.

(ఆది) - మొదలైన ఆయుధాలు. అంటే- పరశువు మొదలైన మిగిలిన పలు ఆయుధాలు ఇతనికి ఉన్నాయి.

(అసంఖ్యేయ) - లెక్కలేనన్ని- అని అర్థం. దివ్యాభరణాలవలె దివ్యాయుధాలకు కూడా లెక్క లేదు కనుక, ముఖ్యమైన కొన్ని ఆయుధాలే ఇక్కడ చెప్పబడ్డాయి. అని భావం.

(నిత్య)- ప్రాకృతాలైన ఆయుధాలవలె ఇవి ఒక కాలంలో కన్పించి, వేఱొక కాలంలో నశించవు - అని భావం.

(నిరవద్య) - దోషం లేని- అని అర్థం. ఒక్కొక్క ఆయుధాన్ని తిరుమేనిగా గ్రహించినవారు నిత్యసూరులే కనుక, శత్రువులను నశింపజేయడంలో వారి శక్తి, కార్యం "తమకోసం" అని కాకుండా, స్వామి అయిన భగవానునకే చెందినవై ఉండడమే ఇచటి దోషరాహిత్యం.

ఈ రీతిలో కాకుండా, వీనిని (నిత్య, నిరవద్య అని ఒకే పదంగా గ్రహించి, ఎల్లప్పుడు దోషరహితాలై ఉంటాయి- ఈ దివ్యాయుధాలు- అనే అర్థాన్ని గ్రహించవచ్చు. అంటే- ప్రాకృతాలైన ఆయుధాలవలె కాలం గడిచే కొలది పదును తగ్గిపోకుండా, **"మழுங்காத வைநுதிய சக்கரம்"** (పదును తగ్గని అంచును కల చక్రం) (తిరువాయ్-3-1-9) అనే రీతిలో శత్రువుల శరీరాలలో చొచ్చుకొని పోయే కొలది సానపై పదును పెట్టినట్లుగా నైశిత్యం (పదును) మిక్కిలి వృద్ధి చెందినవై ఉంటాయి-అని భావం.

(నిరతిశయకల్యాణ) - సాటి లేని మంగళాన్ని కల్గినవి- అని అర్థం. తమ కలయికతో అన్ని మంగళాలను భగవానునకు కల్గించగల్గినవి- అని భావం. అంటే- భక్తుల విరోధులను నశింపజేసేటపుడు భగవానుడు సంకల్పించడానికి ముందే ప్రయత్నిస్తూ ఉండడాన్ని తెల్పుతున్నది- అని భావం. **"அஃமுயலாழி ப்படை"** (తిరువాయ్-2-10-5) అని ఈ అర్థాన్ని నమ్మాళ్వార్లు అనుగ్రహించారు కదా! **"శుభలక్షణపౌష్కల్యాత్ ఆభరణకోటావపి నివిశ్య, శోభాతిశయహేతుత్వాత్, అనుకూలతమస్వభావత్వాత్, ముముక్షుధ్యేయవిగ్రహవిశేషతయా, మోక్షోప యోగిత్వాచ్చ నిరతిశయకల్యాణత్వమ్"** -అని దేశిక భాష్యం.

(దివ్యాయుధ) - అప్రాకృతాలైన ఆయుధాలను కలవాడా ! ఈ ఆయుధాల తిరుమేని కూడా అప్రాకృతద్రవ్యంతో రూపొందినదని భావం.

మూలము

స్వాభిమత నిత్యనిరవద్యానురూప స్వరూపరూప గుణవిభవైశ్వర్య శీలాద్య నవధికాతిశయాసఙ్ఖ్యేయ కల్యాణగుణగణశ్రీవల్లభ!

స్వాభిమత = తనకు ఇష్టంగా ఉన్నవై, నిత్యనిరవద్య = నిత్యాలై, నిర్దోషాలై (నిత్యం నిర్దోషాలై), అనురూప = భగవానునకు తగినవై, స్వానుగుణ = తనకు

తగినవై ఉండే, రూపగుణ విభవ+ఐశ్వర్య = రూపం, గుణాలు, విభవం, ఐశ్వర్యం, శీల+ఆది = శీలం మొదలైన అనవధిక+అతిశయ = అంతు లేని గొప్పతనాన్ని కల్గిన, అసంఖ్యేయ = లెక్కలేనన్ని, కల్యాణగుణ = కల్యాణగుణాల, గణ = సమూహాలను కల్గినది అయిన, శ్రీవల్లభ = లక్ష్మికి నాథుడైనవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వాభిమతనిత్యనిరవద్యానురూప స్వరూపరూపగుణవిభవైశ్వర్య శీలాద్యన వధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణ గుణగణేత్యాది) కీళ్ చ్చొన్న విగ్రహాది వైలక్షణ్య మడైయ క్కాట్టిలెరిత్త నిలా ఆకాతపడి భోక్తికళాన మహిషీవర్గత్తై చ్చొల్లుకిఱతు.

ప్రథమచూర్ణియిలుమ్ ఇగ్గుణఙ్గళ్ ఉక్తమాయిరుక్క త్తిరియట్టుమ్ శొల్లుకిఱతు పునరుక్తమన్నో? ఎన్నిల్, ఇవర్ తామ్ పిఱర్‌క్కు ఉపదేశిక్కిఱారన్ది యిలే అనుభవిక్కిరాఱాయ్, అత్తాలే వన్ద ఆదరాతిశయమ్ శొల్లువిక్క చ్చొల్లుకిఱారా కైయాలే పునరుక్తిదోష మిల్లై. అథవా, అఙ్గ - శరణ్యత్తైక్కుఱుప్పాక అరుళిచ్చెయ్‌తార్, ఇఙ్గ - వాల్లభ్యత్తుక్కుఱుప్పాక అరుళిచ్చెయ్‌కిఱార్. అల్లాత పదఙ్గళుక్కుమ్ కీళ్ చ్చొన్నతే అర్థమ్.

(శ్రీవల్లభ) పశియన్ శోఱినేమ్లే విళుమాపోలే అవన్తాన్ మేల్ విళుమ్బుడియా యిరుక్కై. "పిత్తర్ పనిమలర్‌మేల్ పావైక్కు" ఎన్నక్కడవతితే. ఇవ్వాల్లభ్యమ్ పురుషకారభావత్తుక్కుమ్, ప్రాప్యత్తైక్కుముఱుప్పా యిరుక్కుమితే

ఆంధ్రవివరణం (భావదీపిక)

(స్వాభిమతనిత్యనిరవద్యానురూప స్వరూపరూపగుణవిభవైశ్వర్య శీలాద్యన వధికాసంఖ్యేయ కల్యాణగుణగణ శ్రీవల్లభ !) - ఈ అయిదవ చూర్ణికలో ఇంతవరకు చెప్పబడిన దివ్యరూపం, భూషణాలు, ఆయుధాలు మొదలైనవాని గొప్పతనం అంతా అడవిలో కాచిన వెన్నెలవలె వ్యర్థం కాకుండా ఉండేటట్లుగా, వాటిని అనుభవించే మహిషీవర్గం తరువాత రెండు వాక్యాలద్వారా చెప్పబడుతున్నది. అందులో, మొదటి వాక్యంలో ప్రధానమహిషియైన లక్ష్మీదేవినిగూర్చి పల్కుతున్నారు.

మొదటి చూర్ణికలోకూడా లక్ష్మీదేవికి ఇక్కడ చెప్పబడిన గుణాలు అన్నీ చెప్పబడి ఉండగా, మళ్ళీ ఇక్కడ పల్కడంవల్ల పునరుక్తి అనే దోషం ప్రాప్తిస్తుందా? అని అంటే, వీరు (శ్రీరామానుజులు) వీటిని ఇతరులకు ఉపదేశించడంకోసం కాకుండా స్వానుభవం కోసం పల్కుతున్నారు కనుక, ఆ అనుభవంవల్ల కల్గిన

అభినివేశాతిశయం తమను ఈ విధంగా పలికించగా పల్కుతున్నారు. కనుక, పునరుక్తి దోషం రాదు. ఆ విధంగా కాకుండా, మొదటి చూర్ణికలో, లక్ష్మీదేవిని పురుషకారంగా ఆశ్రయించడానికి వీలుగాను, ఇక్కడ భగవానునకు భోగ్యభూతురాలైన నాయకి అని తెలుపడంకోసం ఈ గుణాలను ప్రస్తావిస్తున్నారు కనుక పునరుక్తి లేదు- అని కూడా చెప్పవచ్చు. ఇక్కడ ఉండే పదాలకు మొదటి చూర్ణికలోవలెనే అర్థాన్ని గ్రహించాలి.

(శ్రీవల్లభ) - ఇటువంటి గొప్పతనాన్ని కల్గిన పిరాట్టికి ప్రియతముడవైన నాయకా! అని అర్థం. లక్ష్మీదేవిని ప్రియపత్నిగా కలవాడా ! అని కూడా అర్థాన్ని గ్రహించవచ్చు. ఆకలిని కలవాడు అన్నాన్ని చూస్తే, దానిని చేతులార ఆశగా తీసికొనేటట్లే, భగవానుడుకూడా గొప్ప అభినివేశంతో పరిగ్రహించే భోగ్యతను కల్గినది, ఈ లక్ష్మీదేవి- అని భావం. "పిత్తర్ పనిమలర్‌మేల్ పావైక్కు" (చల్లని తామరపూవుపై నివసించే లక్ష్మీదేవిపట్ల వ్యామోహాన్ని కలవాడు) (తిరునెడు-18) అని తిరుమఙ్గై యాళ్వార్లు అనుగ్రహించారు కదా! ఈమె ప్రియపత్నియై ఉండడం ఈమె పురుషకారస్వభావానికి, ఆశ్రయించదగిన ప్రాప్యమై ఉండే స్వభావానికి తగినదిగా ఉన్నది కదా!

మూలము

ఏవంభూత భూమినీళానాయక!

ఏవంభూత భూమినీళానాయక = ఇటువంటి రీతిలోనే ఉండే భూదేవికి, నీళాదేవికి నాయకుడైనవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏవమ్భూత) ఏవంవిధ వైలక్షణ్యోపేతైకళాన.

(భూమినీళానాయక) "వడివిణై యిల్లా మలర్ మగళ్ మణ్ణుం నిలమగళ్" ఎన్నక్కడవతితే. కీళ్- "శ్రీవల్లభ" ఎన్నతు, ఇఙ్గు -"నాయక" ఎన్గిఱతు- ఇవర్‌కళ్ పక్కల్ ముఱైయాలే పరిమాఱుకైయుమ్, అవళ్ పక్కల్ ముఱై కెడ ప్పరిమారు కైయుమ్; ఇమ్ముఱైకేడు తనక్కు ఇవర్‌కళ్ తఙ్గళై ఎఱుతిక్కొడుత్తితే యిరుప్పతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, ఈ లక్ష్మీదేవికి శేషభూతలై, "భోగ్యావా మపి నాంతరీయకతయా పుష్పాంగరాగైస్సమం నిర్వృత్తప్రణయాతివాహనవిధౌ నీతాः పరీవాహతామ్, దేవి!

త్వామనునీళయా సహ మహీదేవ్య స్సహాస్రం తథా యాభి స్త్వం స్తనబాహుదృష్టిభిరివ స్వాభిः ప్రియం శ్లాఘసే" (శ్రీగుణరత్న-26) (శ్రీదేవీ ! పతి-పత్నులైన మీ ఇరువురకు పుష్పం, చందనం మొదలైనవానివలె అత్యంతం ఆవశ్యకమైనవారై ఉన్నందున భోగ్యమైనవారై, పరిపూర్ణమైన, కూలంకషమైన ప్రేమ ప్రవాహం ప్రవహించడంకోసం తవ్వబడిన కాలువలవలె ప్రకాశిస్తున్నారు- నీ వెంట ఉండే భూదేవి, నీళాదేవులు. ఇంకా వేలాది దివ్యదేవేరులు. నీవు వీరిలో కలసి, నీ స్తనాలు, బాహువులు, కటాక్షాలు మొదలైనవానితో వలె నీ ప్రియుని ఆనందింపజేస్తున్నావు) అని భట్టర్ పల్కిన రీతిలో, లక్ష్మీదేవికి అవయవభూతలై ఉండే భూదేవి, నీళాదేవులకు నాయకుడై ఉండే రీతిని తెల్పుతున్నారు.

(ఏవంభూతభూమినీళానాయక) - అని అంటూ. లక్ష్మీదేవికి పల్కిన గొప్పతనాలను అన్నిటిని కల భూదేవికి, నీళాదేవికి నాయకుడైనవాడా!- అని భావం. **"వడివిణై యిల్లా మలర్ మగళ్ మ*ణ్*ణై నిలమగళ్"** (తిరువాయ్- 9-2-10) (రూపంలో సాటి లేని లక్ష్మీదేవి, ఇంకా అటువంటి భూదేవి సంవాహనం చేసే సుకుమారాలైన శ్రీపాదాలు) అని నమ్మాళ్వార్లు **"మ*ణ్*ణై"** అనే పదంతో తెల్పిన శ్రీదేవీసామ్యాన్ని **"ఏవంభూత"** అని తెలుపుతున్నారు. **"కు*ళ*ల్కోవలర్ మడప్పావైయుమ్ మణ్మకళుమ్ తిరువుమ్ ని*ళ*ల్పోల్వనర్"** (తిరువిరు-3) (పిల్లనగ్రోవిని ఊదే గోపాలుని అందమైన వధువు అయిన నీళాదేవి, భూదేవి - శ్రీదేవికి ఛాయవంటివారు) అనే రీతిలో ముగ్గురు భగవానునకు నీడవలె అతనివల్ల సత్త మొదలైనవానిని పొందినవారైనా, భూదేవి, నీళాదేవి లక్ష్మీదేవికి శేషభూతలై ఉంటారు- అనేది శాస్త్రసిద్ధం. లక్ష్మీదేవితోపాటు సంబంధాన్ని తెలిపేటపుడు "శ్రీవల్లభ" (శ్రీదేవిని ప్రియపత్నిగా కలవాడా !) అని అన్నారు. భూమి, నీళాదేవులతో గల సంబంధాన్నిగూర్చి పలికేటపుడు ఇక్కడ వారికి నాయకుడని అంటున్నారు. ముగ్గురు భగవానునకు శేషమై ఉన్నా, లక్ష్మీదేవి పట్టమహిషి కనుక, ఆమెపట్ల శేషశేషిభావం వ్యత్యస్తమై, తనను ఆమెకు శేషభూతునిగా చేసికొని ప్రవర్తిస్తాడు. వీరి విషయంలో అయితే, శేషిత్వం నిలకడగా కలవాడై, నాయకుడుగానే ప్రవర్తిస్తాడు.- అని నాయకశబ్దంప్రయోగం ద్వారా తెలుపబడుతున్నది. ఈ ఇద్దరు దేవేరులు, లక్ష్మీదేవికి అంగభూతులుగా తమను భావిస్తారు కనుక, ఆమెపట్ల వ్యత్యస్తక్రమంగా వర్తించడంలో (ఆమెకు శేషభూతులుగా వర్తించడంలో) చాలా అభినివేశాన్ని కల్గి ఉంటారు. (భూదేవి, నీళాదేవులు భగవానునకు శేషభూతులైనా, తనను, తమను అతడు లక్ష్మీదేవికి అధీనులుగా చేసినందువల్ల, భగవానుని అభిమతానుసారంగా,

లక్ష్మీదేవికి తాము శేషభూతులై ప్రవర్తిస్తారు- అని భావం. "లక్ష్మ్యపేక్షయా భూమ్యాదీనామపి శేషత్వాభిప్రాయేణ పృథగుక్తిః"- అని శ్రుతప్రకాశికాచార్యసూక్తి.

మూలము

స్వచ్ఛన్దానువర్తి స్వరూప స్థితిప్రవృత్తి భేదాశేషశేషతైకరతిరూప నిత్యనిరవద్య నిరతిశయ జ్ఞానక్రియైశ్వర్యాద్యనన్త కల్యాణగుణగణశేష శేషాశన గరుడప్రముఖనానా విధానన్తపరిజన పరిచారికా పరిచరిత చరణయుగళ!

స్వచ్ఛంద+అనువర్తి స్వరూప స్థితి ప్రవృత్తి భేద = తన మనస్సును అనుసరించి ఉండే స్వరూపస్థితి ప్రవృత్తులను కలవారు, అశేషశేషతైకరతిరూప= సకలవిధాలైన కైంకర్యాలను చేయాలని ఆశపడడమే రూపంగా కల్గినవారు, నిత్య నిరవద్య నిరతిశయ జ్ఞానక్రియా ఐశ్వర్యాది+అనంత (కల్యాణ) గుణగణ= ఏనాటికీ (నిత్యంగా) ఏదోషం లేనివి, సాటి మేటి లేనివి అయిన జ్ఞానం, వ్యాపారం, నియమనం మొదలైన ఆ యా కల్యాణగుణసమూహాలను కలవారైన, శేషశేషాశనగరుడ ప్రముఖ = ఆదిశేషుడు, విష్వక్సేనుడు, గరుడుడు మొదలైన, నానావిధ అనంతపరిజన పరిచారికా పరిచరిత= పలు విధాలైన, లెక్కలేనంతమంది పరిజనుల చేత, పరిచారికల చేత సపర్యలు చేయబడిన, చరణయుగళ = పాదయుగళాన్ని కలవాడా!,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వచ్ఛన్దానువర్తీతి) ఇప్పడి పిరాట్టిమారోట్టై చ్చేర్‌త్తియే తఙ్గళుక్కు స్వరూప లాభమాయ్, అవర్‌కళోట్టై క్కలవిక్కు క్కైతొడుమానమాయిరుక్కిఱ పరిజనత్తై చ్చొల్లుకిఱతు.

(స్వచ్ఛన్దానువర్తి) నిత్యసూరికళ్, ముత్తై యటిన్దు పరిమాఱుమవర్‌కళాకైయాలే స్వచ్ఛన్దానువృత్తికళ్. సంసారికళ్, ముత్తైయటియామైయాలే సఙ్కల్పానువృత్తికళ్. స్వచ్ఛన్దానువృత్తి - స్వరూపస్థితిప్రవృత్తి భేదఙ్గళావతు- ఈశ్వరన్ యావర్ శిలరై క్కాణ్డు యాతోరడిమైకొళ్ళ నినైత్తిరుక్కిఱాన్, అన్ద అడిమైక్కనురూపమాన స్వరూపముమ్, స్థితియుమ్, ప్రవృత్తియుమాయిరుక్కై. "భావజ్ఞేన కృతజ్ఞేన" ఎన్నక్కడవతిఱే.

(అశేషశేషతైకరతిరూప) ఈశ్వరనడిమైకొళ్ళుమ్పొతు అవ్వో అడిమైకళిల్ వ్యవస్థితరాయిరుక్కు మత్తనైపోక్కి, అవ్వాదరత్తై ప్పార్‌త్తాల్ సర్వశేషవృత్తియిలు ముణ్డాన ఆదరత్తైయే వడివాక వుడైయరాయిరుప్పర్‌కళ్.

దాస్యోపకరణజ్ఞశై చ్చొల్లుకిఱతు మేల్.

(నిత్య) ముక్తరైప్పోలే ఒరు కాలల్లామల్ ఒరుకాలుణ్డాశై యన్టిక్కే, ఎప్పోతు ముణ్డాయిరుక్కై.

(నిరవద్య) జ్ఞానాదికళ్ స్వాత్కర్షహేతువాయిరుక్కై యన్టిక్కే, "ప్రహర్ష యిష్యామి" ఎన్ఱ కైఙ్కర్యత్తుక్కు అనుకూలజ్ఞళాయిరుక్కై.

(నిరతిశయజ్ఞాన) అడిమైక్కుఱుప్పాన అసఙ్కుచితజ్ఞానమ్.

(క్రియా) జ్ఞానానుకూలమాన వ్యాపారమ్.

(ఐశ్వర్య) ఉభయత్తుక్కుమ్ సదృశమాన నియమనమ్. సేనైముతలియార్ పిరమ్బుమ్ కైయుమాయ్ పిఱరై నియమిక్కుమతువుమ్ అఙ్గత్తైక్కుఱుప్పాయిరుక్కుమిఱే. ఆదిశబ్దత్తాలే అనుక్తజ్ఞళాన గుణవిశేషజ్ఞశై నినైక్కిఱతు.

(అనన్త) ఈశ్వరనుక్కు రక్షణవిషయమాన గుణజ్ఞళుక్కు త్తొశై యిల్లాతాప్పోలే, కైఙ్కర్యానుగుణజ్ఞళాన గుణజ్ఞళుక్కు త్తొశైయిన్టిక్కే యిరుక్కై.

(గుణగణ) ఈశ్వరనుడైయ రక్షణవిషయమాన గుణజ్ఞళుక్కుప్పోలే తిరళ్ తిరళాక అటిశై యొళ్ళియ, తనిత్తనియే కాణ అరితాయిరుక్కై,

(శేష) తిరువనన్దాళ్వాన్,

(శేషాశన) సేనైముతలియార్.

(గరుడ) పెరియతిరువడి,

(ప్రముఖ) ఇవర్కళ్ తొడక్కమాన

(నానావిధ) చణ్డాదిద్వారపాలర్కళ్, కుముదాదిగణాధిపర్కళ్ ముతలాన వివిధభేదజ్ఞళ్.

(అనన్తపరిజన) గుణజ్ఞళుక్కు త్తొశై యిల్లాతాప్పోలే ఇవర్కళుక్కుమ్ త్తొశై యిన్టిక్కేయిరుక్కై.

(పరిచారికాపరిచరిత చరణయుగళ) ఏవంవిధజ్ఞానాదికళైయుడైయ విమలాదికళెన్న, "శతం మాలాహస్తాः" ఎన్గిఱపడియే మతిముకమడన్దైయరెన్న, సూత్రవతీముతలాన ఇవర్కళ్ మహిషికళెన్న- ఇవర్కళాలే అడిమై శెయ్యప్పట్ట ఏఱ్ఱత్తైయుడైయ తిరువడికళైయుడైయవనే. ఇవర్కళ్ తామ్ పరస్పరభోగత్తుక్కు

ఉఱుప్పాకైయట్టిక్కే అఱుత్తెక్కు ఉఱుప్పాయిరుప్పరితే. "అయర్వఱుమ మరర్కళతి పతి" ఎన్నితే ఏ*నీ*రమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, అనంతరవాక్యంతో దివ్యపత్నులతో కలసి భగవానుడు వేంచేసి ఉండే అందం అడవి కాచిన వెన్నెలవలె వ్యర్థంగా కాకుండా, దానిని అనుభవించే పరిజనాలైన నిత్యసూరులనుగూర్చి పల్కుతున్నారు. ఈ దివ్యపత్నులలో గల చేరిక (సంబంధం) వల్ల స్వరూప లాభాన్ని పొందినవారై, ఈ దివ్యదంపతులకు కైంకర్యాన్ని చేయడమే స్వభావంగా కలవారుగాకదా, వీరు ఉంటారు. "ఏవం దేవీపర్యంతైరామ్రేడితాతిశయస్య పరమభోగ్యస్య అరణ్యచంద్రికాత్వవ్యుదాసాయ నిత్యభోక్తృవర్గమాహ" అని దేశిక భాష్యం.

(స్వచ్ఛందానువర్తి) - భగవానుని అభిప్రాయాన్ని అనుసరించి వర్తించేవారు, ఈ నిత్యసూరులని భావం. వీరు క్రమాన్ని గ్రహించి కైంకర్యం చేసేవారు కనుక, భగవానుని మనస్సును అనుసరించి వర్తిస్తారు. ఈ సంసారమండలంలో ఉండేవారు, భగవానునకు, తమకు మధ్య ఉండే సంబంధాన్ని గ్రహించలేక కార్యాలను విపరీతంగా చేస్తారు కనుక, ఆ భగవానుని తత్తత్ జీవకర్మానుగుణ సంకల్పాన్ని అనుసరించి వారి ప్రవర్తన ఉంటుంది. అంటే, నిత్యసూరులను, ముక్తులను తన అభిమతానుసారం నియమిస్తాడు, సంసారులను వారి కర్మానుగుణమైన సంకల్పంతో నియమిస్తాడు- అని భావం. "స్వచ్ఛందానువృత్తిస్వరూపస్థితిప్రవృత్తిభేదమ్" అంటే- భగవానుడు ఏనిత్యసూరిని గ్రహించి, ఏ కైంకర్యాన్ని పరిగ్రహించాలని అనుకొంటాడో, ఆ కైంకర్యానికి తగినట్లుగా (తన పిలుపు అనే) స్వరూపాన్ని స్థితిని, కైంకర్యంలో ప్రవర్తించడమనే ప్రవృత్తిని కలవారై ఆ నిత్యసూరి ఉంటారు- అని భావం. భేదశబ్దం స్వరూపవిశేషాలను, స్థితివిశేషాలను, ప్రవృత్తి విశేషాలను తెలుపుతుంది. స్వరూపస్థితి ప్రవృత్తులు పలు రీతులలో ఉంటాయి- అని భావం. "శెన్దాల్ కుడైయామ్"-(ముదల్ తిరు-53) (ఆదిశేషుడు భగవానునకు అతడు వేంచేసేటపుడు గొడుగుగా, కూర్చుని ఉన్నపుడు సింహాసనంగా, లేచి నిలిస్తే పాదుకలుగా, పడుకగా, దీపంగా, పీతాంబరంగా మాటి సేవిస్తాడు) అనే పాశురం ఈ సందర్భంలో అనుసంధేయం. "భావజ్ఞేన కృతజ్ఞేన ధర్మజ్ఞేన లక్ష్మణ, త్వయా పుత్రేణ ధర్మాత్మా న సంవృత్తః పితా మమ" (రామ-ఆర-15-28) (లక్ష్మణా ! నా భావాన్ని తెలిసి కార్యాలను చేసేవాడవు,

తండ్రి అయిన దశరథుడు నాకు చేసేవానిని అన్నిటిని తెలిసినవాడవు, శేషత్వధర్మాన్ని తెలిసినవాడవైన నిన్ను కుమారునిగా పొందిన ధర్మాత్ముడైన తండ్రిని నేను కోల్పోలేదు) అని లక్ష్మణుడు మొదలైన అవతారాలలో వీరు (నిత్యసూరులు) భగవానుని అభిప్రాయాన్ని అనుసరించి ప్రవర్తిస్తారు - అని చెప్పబడ్డారుకదా! "సూరయో హి స్వామ్యభిమతం స్వయం సాక్షాత్కృత్వా ఆత్మాత్మీయం సర్వం తదర్థం వినియుజ్య తమనువర్తంత ఇతి జ్ఞాపనాయ స్వచ్ఛందానువృత్తీత్యుక్తమ్"- అని దేశిక భాష్యం.

(అశేషశేషతైకరతిరూప) - అన్ని కైంకర్యాలలోను అభినివేశాన్ని కలవారు- అని భావం. భగవానుడు కైంకర్యాన్ని పరిగ్రహించేటపుడు ఆ యా సేవలలో స్థిరంగా నిలచి ఉండేవారై వీరు ఉన్నప్పటికీ, వారి అభినివేశాన్ని చూచినపుడు, అన్ని కైంకర్యాలలోను ఉండే ఆసక్తియే వీరి రూపంలో మూర్తీభవించిందా ! అనేటట్లు ఉంటారని భావం.

వీరు చేసే కైంకర్యాలకు సహాయపడే కల్యాణగుణాలను గూర్చి పల్కుతున్నారు, ఇకపై.

(నిత్య) - ఈ కల్యాణగుణాలు, ముక్తులకువలె కొంతకాలం లేకుండా ఉండి, ఆ తరువాత కొంతకాలం ఉండే రీతిలో కాకుండా, నిత్యంగా ఉండేవి - అని ఈ పదంతో తెలుపబడుతున్నది.

(నిరవద్య) దోషరహితాలు- అని అర్థం. జ్ఞానాదులైన ఈ కల్యాణగుణాలు తమకు అతిశయాన్ని కల్గించేవి -అనే దోషం లేకుండా, భగవానునకు అతిశయాన్ని కల్గించేవిగానే ఉంటాయి- అని భావం. "భవంతమేవానుచరన్ నిరంతరం ప్రశాంతనిశ్శేషమనోరథాంతరః, కదాహ మైకాంతికనిత్యకింకరః ప్రహర్షయిష్యామి సనాథజీవితమ్" (స్తోత్రరత్నం-46) (నిన్నే నిరంతరం అనుసంధిస్తూ, మిగిలిన అన్ని ఆశలను సవాసనగా పోగొట్టుకొన్నవాడనై, ఒకే రీతిలో ఉన్నది, నిత్యమైనది అయిన కైంకర్యాన్ని కలవాడనై, ప్రయోజనంతో కూడిన ఉజ్జీవనాన్ని కలవాడనై, ఏనాడు నిన్ను నేను ఆనందింపజేస్తాను ?) అనే రీతిలో భగవానుని ముఖోల్లాసానికి తగినది కదా, వీరు చేసే కైంకర్యం. జ్ఞానశక్త్యాది గుణాలను కలవారై ఉన్నా, భగవానుడు, వీరు ఆభరణాలు, పుష్పం మొదలైనవిగా రూపొంది తన తిరుమేనిని అలంకరించాలి.- అని భావిస్తే, ఆ విధంగానే రూపొంది, తమ జ్ఞానాన్ని, కార్యసామర్థ్యాన్ని చూపకుండా,

జ్ఞానశూన్యమైన వస్తువులె స్వామి తిరుమేనిలోనే అలంకరిస్తూ ఉంటారు- అని కూడా భావం. "నిత్యనిరవద్యేతి ముక్తవ్యావృత్తిः" అని శ్రుతప్రకాశికావ్యాఖ్య.

(నిరతిశయజ్ఞాన) - కైంకర్యానికి సహాయపడే అంతు లేని జ్ఞానాన్ని కలవారు.

(క్రియా)- ఆ జ్ఞానానికి అనురూపమైన (కైంకర్యరూపంలోని) క్రియలను కలవారు (చేసేవారు)

(ఐశ్వర్య) - ఆ జ్ఞానానికి, క్రియాసామర్థ్యానికి తగిన, ఇతరులను నియమించ గల్గిన ఐశ్వర్యాన్ని కలవారు. విష్వక్సేనులు అందఱికి నాయకుడు- అనే విషయం స్ఫురించేటట్లు నేత్రాన్ని (చేతిబెత్తాన్ని) చేతిలో ధరించి, మిగిలిన నిత్యసూరులను నియమించడంకూడా భగవానుని ఆనందానికి అనురూపంగానే ఉంటుంది. "ఐశ్వర్యమ్- దేహేంద్రియాదినియమనమ్"- "ఐశ్వర్య" శబ్దంచేత తమ దేహేంద్రి యాదులను నియమిస్తున్న విషయం తెలుపబడినదని శ్రీసుదర్శన భట్టర్‌వ్యాఖ్య. "ఆది" శబ్దంతో ఇక్కడ చెప్పబడని మిగిలిన పలు కల్యాణగుణాలు సూచితాలు. "ఆదిశబ్దేన కైంకర్యానుగుణ బలవీర్యాదిసంగ్రహः" - అని దేశికభాష్యం.

(అనంత) ఈశ్వరుడు భక్తులను రక్షించడంకోసం తగిన గుణాలకు లెక్కలేనట్లుగానే, వీరి కైంకర్యాలకు అనువైన కల్యాణగుణాలకు కూడా లెక్కలేదు- అని భావం.

(గుణగణ) - ఈ గుణాలు సమూహాలు సమూహాలుగా తెలియగలమే తప్ప, ప్రత్యేక ప్రత్యేకంగా విభజించి తెలియడం సాధ్యం కాదని భావం. ఇటు కల్యాణగుణ సమూహాన్ని కల్గినవారైన- అని అర్థం. "కల్యాణగుణగణ" అనేపాఠం కొన్ని పాఠాలలో మాత్రమే కన్పిస్తున్నది. పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్య, దేశిక భాష్యాలలో కూడా ఈ పదఘటితమైనపాఠం అనుగుణం కాదని తోస్తుంది.

(శేష) - శేషత్వాన్ని నిరూపకంగా కల ఆదిశేషుడు - అని భావం. అందువల్లనే వీరిని మొదట ప్రస్తావించారు.

(శేషాశన) - నిత్యసూరినాయకుడై, భగవానుడు ఆరగించి విడచిన శేష ప్రసాదాన్ని భుజిస్తాడు కనుక, శేషాశనుడనే పేరును నిరూపకంగా పొందిన విష్వక్సేనుడు,

(గరుడ) - వాహనమైనందున "పెరియతిరువడి" అనే పేరును పొందిన గరుడుడు,

(ప్రముఖ) - ఇటువంటి పలువురు నిత్యసూరులను ఈ పదం తెలుపుతున్నది.

(నానావిధ) - పలువిధాలైన వారు - అని భావం. చండ, ప్రచండ, జయ, విజయాది ద్వారపాలకులు, కుముద, కుముదాక్షాది గణనాయకులు, గొడుగు, చామరాలు, పాదుకలు, పడిగం మొదలైనవానిని మోసేవారు -అనే రీతిలో పలు రీతులలో పరిజనులు ఉంటారు. "ఛత్రచామరపాదుకా పతద్గ్రహాధారణాదిభేదేన నానావిధాः" అని శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య.

(అనంతపరిజన) - గుణాలకు సంఖ్య లేనట్లే ఈ పరిజనాలకుకూడా లెక్కలేదు. "అనంతత్వమిహాసంఖ్యాతత్వమ్ పరిజనాः ఛత్రధారకాదయः" అని దేశికభాష్యం.

(పరిచారికాపరిచరితచరణయుగళ) - పురుషరూపాన్ని ధరించిన పరిజనాల వలె, స్త్రీరూపాన్ని పరిగ్రహించినవారై, పూర్వం చెప్పబడిన జ్ఞానం, క్రియ మొదలైన కల్యాణగుణాలను కలవారైన "విమలా" మొదలైన నిత్యసూరులు, "తం పంచశతాన్యప్సరసాం ప్రతిధావంతి శతం మాలాహస్తాः శతమంజనహస్తాः శతం చూర్ణహస్తాः శతం వాసో హస్తాः శతం పణహస్తా, స్తం బ్రహ్మాలంకారేణాలంకుర్వంతి" (కౌషీతకి- 1-34) (ఆ ముక్తపురుషుని వద్దకు అయిదు వందలమంది అప్సరస స్త్రీలు పరుగెత్తుకొని వస్తారు. నూఱుమంది పూమాలికలను చేతిలో ధరించినవారై, నూఱుమంది కాటుకను చేతిలో ధరించినవారై, నూఱుమంది సువాసన చూర్ణాన్ని చేతిలో ధరించినవారై, నూఱుమంది వస్త్రాలను చేతిలో ధరించినవారై, నూఱుమంది ఆభరణాలను చేతిలో ధరించినవారై ఆ ముక్తపురుషుని బ్రహ్మాలంకారంతో అలంకరిస్తారు) అని ఉపనిషత్తులో, "ముదిముక మడన్నైయర్" (తిరువాయ్-10-9-10) (చంద్రముఖులైన స్త్రీలు) అని ద్రావిడ వేదంలోను ముక్తపురుషుని ఎదురేగి ఆహ్వానించి అలంకరిస్తారని చెప్పబడ్డారు. విష్వక్సేనుని పత్ని అయిన సూత్రవతి, గరుడుని పత్నులైన రుద్ర, సుకీర్తి అనే పరిచారికలచే కూడా సేవ చేయబడే గొప్పతనాన్ని కల శ్రీచరణాలను కలవాడా!- అని భావం. ఈ నిత్యసూరుల పత్నులు వీరి (నిత్యసూరుల) ఆనందానికి ఉపయోగపడేవారు కాకుండా, భగవానుని కైంకర్యం చేయడంలోనే ఉపయోపడేవారై ఉంటారు కదా! "అయర్వఱుమ్ అమరర్కళ్ అదిపతి" (తిరువాయ్-1-1-1) అనే రీతిలో భగవానుడు నాథుడై ఉండే గొప్పతనాన్ని కల్గి ఉండడం కదా వీరికి అందఱికి గల వైలక్షణ్యం. (అతిశయం).

మూలము

పరమయోగి వాఙ్మనసాపరిచ్ఛేద్య స్వరూపస్వభావ స్వాభిమత వివిధ విచిత్రానన్త భోగ్యభోగోపకరణ భోగస్థాన సమృద్ధానన్తాశ్చర్యానన్త మహా విభవానన్తపరిమాణనిత్య నిరవద్య నిరతిశయ శ్రీవైకుణ్ఠనాథ !

పరమయోగి = సనకసనందనాది గొప్ప యోగులయొక్క, వాక్+మనస= వాక్కులచే, మనస్సుచే (కూడ) అపరిచ్ఛేద్య = ఇంత అని పరిచ్ఛేదించలేని, స్వరూప స్వభావ=స్వరూపాన్ని, స్వభావాన్ని కల్గినది, స్వాభిమత = తనకు అభిమతమైన, వివిధ = అనేక విధాలైన, విచిత్ర = ఆశ్చర్యాన్ని కల్గించే, అనంత = అంతు లేని, భోగ్య భోగోపకరణ = భోగ్యవస్తువులు, వాటిని అనుభవించడానికి తగిన ఉపకరణాలు, భోగస్థాన = భోగాన్ని పొందడానికి అనువైన భోగస్థానాలు- అనే వీటిచే, సమృద్ధ = నిండినది, అనంత = అంతు లేని, ఆశ్చర్య = విచిత్రమైనది, అనంత విభవ = అంతు లేని వైభవాన్ని, అనంత పరిమాణ = అంతులేని పరిమాణాన్ని కల్గినది, నిత్యనిరవద్య = నిత్యం నిర్దోషమైనది (నిత్యమైనది, నిర్దోషమైనది), నిరతిశయ = ఇంతకంటే గొప్పదైన అతిశయాన్ని కల్గినది ఇంకొకటి లేనిది అయిన, వైకుంఠనాథ = వైకుంఠానికి నాథా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పరమేతి) సూరిభోగ్యమాన కైఙ్కర్యత్తినుడైయ స్వరూపమ్ శొల్లిత్తిరు- క్కీழ్, అన్ద కైఙ్కర్యత్తుక్కు వర్ధకమాన దేశవిశేషత్తై చ్చొల్లుకిఱతు- మేల్.

(పరమయోగివాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావ) "ముక్తానాం లక్షణం హ్యేతత్ శ్వేతద్వీపనివాసినామ్" ఎన్గిఱ పనకాదికళుడైయ వాఙ్మనస్సుక్కళాల్ పరిచ్ఛేదిక్కవొణ్ణాత స్వరూపస్వభావఙ్గళై యుడైత్తాయిరుక్కుం. అతావతు- పళ్ళోప విషణ్ణమయమ్, శుద్ధసత్వమయమెన్ఱు తిరళ నిన్రెత్తల్, శొల్లుతల్ శెయ్యుమత్తై యొழియ, "ఏవం స్వరూపమ్, ఏవం స్వభావమ్" ఎన్ఱు పరిచ్ఛేదిక్క అరితాయిరుక్కుం.

పళ్ళోపవిషణ్ణమయమాకైయాలే ఏకద్రవ్యమెన్న వొణ్ణాతు. అనేకద్రవ్యోప చయాత్మకమాకైయాలే నిత్యమెన్నవొణ్ణాతు. అవస్థాన్తరాపత్తియిల్లామైయాలే పరిణామస్వభావమెన్న వొణ్ణాతు. భగవత్సఙ్కల్పత్తాలే శిలవుణ్డాక చ్చొల్లుకైయాలే ఏకరూపమెన్న వొణ్ణాతు. ఆకైయాల్, అళవుడైయరాయిరుక్కుమ్ పరమయోగి కళాలుమ్ పరిచ్ఛేదిక్కవొణ్ణాతా యిరుక్కుమాయ్త్తు దేశమ్.

(స్వాభిమత) "అన్బుతీర్ప్పమర్న్దుతైకిన్ఱ" ఎన్గిఱవడియే ఆదరిత్తు వర్తిక్కిఱపడియాలే అభిమతమాయ్.

(వివిధవిచిత్ర) నానావిధమాయ్.

(అనన్త) ముడివిన్ఱిక్కే యిరుప్పతాన.

(భోగ్యభోగోపకరణ భోగస్థానసమృద్ధ) భోగ్యఙ్గళాన అప్రాకృతశబ్దాది విషయఙ్గళెన్న, భోగోపకరణఙ్గళాన "శూట్టు నన్మాలైకళ్" పరిజనపరిచ్ఛదాదికళెన్న, భోగస్థానఙ్గళాన అప్రాకృతరత్నమయ మణ్డవాది దేశవిశేషఙ్గళెన్న- ఇవతీర్ప్పాలే సమృద్ధమాయిరున్దుళ్ళ.

(అనన్తాశ్చర్య) అళవిఱన్ద ఆశ్చర్యత్తైయుడైత్తాన.

(అనన్తమహావిభవ) అనన్తోద్యాన నదీతటాకాదిలక్షణమాన విభవత్తైయుడైత్తాయిరుక్కై. అనన్తాశ్చర్యమాకైయావతు- కృతకమెన్ఱాతల్, నవమెన్ఱాతల్, పురాతనమెన్ఱాతల్ శొల్లవొణ్ణాతే, అకృత్రిమమాయ్ పతిక్షణమపూర్వమాయిరుక్కై. మహత్త్వమావతు- ఇవతీర్ప్పుళ్ ఒరొన్ఱే భోక్తాక్కళాల్ అనుభవిత్తు ముడిక్కవొణ్ణాతాయిరుక్కై.

(అనన్తపరిమాణ) ఆయామవిస్తారఙ్గళాల్ అళవిఱన్దిరుక్కై.

(నిత్యనిరవద్య నిరతిశయవైకుణ్ఠనాథ) సదా ఏకరూపమాయ్, హేయప్రత్యనీకమాయ్, సర్వప్రకారత్తాలు మతిశయితమాన శ్రీవైకుణ్ఠత్తుక్కు నాథనావనే !

పరమపదత్తిల్ భోక్తాక్కళై చ్చొల్లాతొழిన్దతు- "ఒణ్డొడియాళ్ తిరుమకళుమ్ పీయుమే నిలావిఱ్ఱు" ఎన్గిఱపడియే ఇవర్కళ్ భోగత్తుక్కు క్కైతొడుమాన మానవాకార మొழிయ. "అహమ్, మమ" ఎన్ఱిరుప్పారిల్లాతైయాలే. ఆనాల్, శ్రుతి- "అన్నాదः" ఎన్ఱ భోక్తాక్కళై చ్చొల్లితీర్ప్పాలైయో? ఎన్గిల్; తాన్ - అఱ్ఱుత్తైక్కు ప్రకృతివాదికళోపాది భోగోపకరణమాయిరుక్కు మిరుప్పు పురుషార్థమాకైయాలే శొల్లితీర్ప్పత్తై. అఱ్ఱవన్తాకిల్ "అహమన్నమ్" ఎన్ఱత్తోడు విరోధిక్కుమిఱే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

అనంతర వాక్యంలో, "పరమయోగి" అని ప్రారంభించి, "వైకుంఠనాథ" అనే పర్యంతం పరమపదాన్ని తెలిపే ఒకే వాక్యంగా గ్రహించారు పెరియవాచ్చాన్‌పిళ్ళై. "పరమయోగివాఙ్మనసాపరిచ్ఛేద్య స్వరూపస్వభావ" అనే దానిని సంబోధనగా

గ్రహించి, ప్రత్యేక వాక్యంగా చేసి అర్థాన్ని చెప్పారు, శ్రీసుదర్శన భట్టర్. ఇంతవరకు చెప్పబడిన స్వరూపం, రూపం, గుణాలు, ఆభరణాలు మొదలైనవి పరత్వానికి, అవతారాలలో ఉండే సౌలభ్యదశకు సాధారణం కనుక, దివ్యలోకాన్ని వర్ణించడానికి ముందు ఈ పరత్వసౌలభ్యాలను గూర్చి పల్కుతున్నారు- అని వారు తమ అవతారికను అనుగ్రహించారు. "ఉక్తస్వరూపగుణ విభూషణాదీనాం పరత్వసౌలభ్య సాధారణత్వాత్, దివ్యలోకవిశేషాత్ పూర్వం తదుభయమాహ" అని అచటిసూక్తి. శ్రీసుదర్శనభట్టర్ చేసిన ఈ వ్యాఖ్యను శ్రీదేశికులు ప్రస్తావిస్తూ, "పరమయోగి వాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావేతి సంబుద్ధ్యంతం కేచిత్ వ్యాచక్షతే. తదా పూర్వోక్తానాం సర్వేషాం పరత్వసౌలభ్యోపయోగిత్వ జ్ఞాపనాయ తదుభయం స్వరూప స్వభావశబ్దాభ్యాం వివక్షితమ్" అని తమ భాష్యంలో పలికారు.

(పరమయోగివాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావ)- ఉన్నతమైనది, యోగుల వాక్కుకు, మనస్సుకు పరిచ్ఛేదించడానికి సాధ్యం కానిది అయిన పరత్వమనే స్వరూపాన్ని, సౌలభ్యమనే స్వభావాన్ని కలవాడా! - అని అర్థం. "పరమస్వరూపమ్" అని అందఱిని నియమించే పరత్వమనే స్వరూపాన్ని, "పరమస్వభావమ్" అని అందఱికి సులభుడై ఉండే సౌలభ్యాన్ని తెల్పుతున్నది. పరత్వం భగవానుని స్వరూపాన్ని నిరూపిస్తుంది. గుణం కనుక దానిని "పరమస్వరూపమ"ని అన్నారు. స్వరూపాన్ని నిరూపించే గుణాలకంటే విలక్షణాలై, సహజసిద్ధాలైన మిగిలిన స్వభావాలు "స్వభావాల"ని అనబడేవి కనుక, వాటిలో మిక్కిలి గొప్పది అయిన సౌలభ్యాన్ని "పరమస్వభావమ్" అని అంటున్నారు.

ఇక, ఈ వాక్యాన్ని అంతటినీ ఒకటిగా గ్రహించి, మొత్తం పరమపదాన్ని వర్ణిస్తున్నదని పెరియవాచ్చాన్‌పిళ్ళై వివరించిన అర్థం తెలుపబడుతున్నది. ముందు వాక్యంలో నిత్యసూరులు కోరే కైంకర్యస్వరూపాన్నిగూర్చి పలికారు. ఈ వాక్యంలో ఆ కైంకర్యాన్ని వృద్ధి చేసే దేశమైన పరమపదాన్ని గూర్చి వర్ణిస్తున్నారు.

(పరమయోగివాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావ) - గొప్ప యోగుల వాక్కుకు, మనస్సుకు పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని స్వరూప, స్వభావాలను కల్గినది, పరమపదం - అని భావం. "ముక్తానాం లక్షణం హ్యేతత్ శ్వేతద్వీపనివాసినామ్, నిత్యాంజలిపుటాః హృష్టా నమ ఇత్యేవ వాదినః" (భార- శాంతి- 344-45) (శ్వేతద్వీపవాసులకు ఏది లక్షణమో అదే ముక్తులకు లక్షణం. అది ఏమి అంటే- ఎల్లప్పుడు అంజలిని ఘటిస్తూ ఉంటారు. దానితో ఆనందిస్తూ ఉంటారు. నోటితో

"నమః" అనే పదాన్ని పలికే స్వభావాన్ని కల్గి ఉంటారు) అని భారతంలో చెప్పబడిన రీతిలో బ్రహ్మరుద్రులు, సనకసనందన - సనాతన సనత్కుమారులు మొదలైన యోగుల వాక్కులకు, మనస్సుకు పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని స్వరూపాన్ని, స్వభావాన్ని కల్గినది, పరమపదం- అని భావం. స్వరూపం- అని ఒక ఆకారంతో కూడిన ద్రవ్యాన్ని, స్వభావం- అని దాని భోగ్యతను తెలుపుతున్నదని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్యానించారు. "స్వరూపం- సన్నివేశవిశేషవిశిష్టద్రవ్యం, తస్య భోగ్యతాప్రకారः స్వభావः".- అని అచటి వివరణం.

(పరమయోగి) - "యోగివర్యాగ్రగణ్యైः విధిశివసనకాద్యైः" (స్తోత్రరత్నం-47) (యోగిశ్రేష్ఠులైన బ్రహ్మ, రుద్రులు, సనకుడు మొదలైనవారిచే) అని ఆళవన్దార్‌చే చెప్పబడిన వారే ఇక్కడ పరమయోగులని నిర్దేశింపబడ్డారు.

(వాఙ్మనసాపరిచ్ఛేద్యస్వరూపస్వభావ) - వీరి వాక్కుకు, మనస్సుకు పరిచ్ఛేదించ డానికి సాధ్యం కాని స్వరూపాన్ని, స్వభావాన్ని కల్గినదై ఉండడం అంటే- "పంచోపని షత్తులతో రూపొందినది, శుద్ధసత్త్వద్రవ్యంతో రూపొందినది" కలిపి అర్థాన్ని చెప్పగలమే తప్ప, ప్రత్యేకప్రత్యేకంగా విడదీసి, ఇటువంటి స్వరూపాన్ని కల్గినది- అని పరిచ్ఛేదించలేకుండా ఉండడమే. పరమేష్ఠి, పుమాన్, విశ్వः, నివృత్తः, సర్వः- అని చెప్పబడే ఆయిదు ఉపనిషత్తులతో రూపొందినది కనుక, దీనిని నిత్యద్రవ్యమని చెప్ప వీలులేదు. శుద్ధసత్వమై ఉండే దీని స్థితికి ఏనాటికీ పరిణామం లేదు కనుక, "పరిణామాన్ని పొందేది" అని కూడా చెప్ప వీలుకాదు. భగవానుని సంకల్పంతో గోపుర, మండప, నదీ, హ్రదాది రూపాలలో పరిణమించడంవల్ల "ఏకరూపమైనది" అని కూడా చెప్ప వీలులేదు. అందువల్ల చాలా గొప్ప జ్ఞానాన్ని కల పరమయోగులచే కూడా పరిచ్ఛేదించడానికి వీలు కానిది, ఈ దేశం- అని చెప్పబడుతున్నది. శ్రీ వైకుంఠగద్యలోని మూడవ చూర్ణికలో భగవద్రామానుజులు "బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే శ్రీమతి వైకుంఠే దివ్యలోకే సనకవిధిశివాదిభి రపి అచింత్యస్వభావైశ్వర్యైः, నిత్యసిద్ధైः...." ఇత్యాదిగా అంటూ ఈ విషయాన్ని అనుసంధించిన అంశం ప్రకృతంలో అనుసంధేయం.

(స్వాభిమత) - "ఇన్బమ్ పయక్క ఎఱిల్ మాదరుమ్ తాముమ్ ఇవ్వేழுలకైయు మిన్బమ్ పయక్క ఇనిదుడన్ వీట్రిరున్దు ఆళ్‌కిన్ట ఎజ్గళ్ పిరాన్" (ఆనందం కలిగే రీతిలో ప్రకాశించే దివ్యపత్నులు, తాను కలసి, ఈ ఏడు లోకాలు ఆనందాన్ని పొందేటట్లు, ప్రీతితో వేంచేసి ఉండి పాలించే నాస్వామి) (తిరువాయ్-7-10-1)

ఇత్యాదిగా నమ్మాళ్వార్లు అనుగ్రహించిన రీతిలోనే భగవానుడు చాలా ఆదరంతో, ఆశతో వేంచేసి ఉండే దేశమైనందున అది అతనికి చాలా అభిమతమైనదని భావం.

(వివిధవిచిత్ర) - పరమపదంలో ఉండే వస్తువులు పలు విధాలుగా ఉన్నవై, ఒక్కొక్కటి రూపం, గంధం మొదలైనవానిలో చాలా విలక్షణమైనవై ఉంటాయి- అని భావం. "వివిధశబ్దో భోగ్యప్రభృతిషు త్రిష్వప్యన్వేతవ్యః" అని దేశికవ్యాఖ్య.

(అనంత) - అక్కడ ఉండే వస్తువులకు లెక్క లేదు- అని భావం. ఒక్కొక్క రీతిలోను లెక్కలేనన్ని వస్తువులుంటాయి- అని కూడా చెప్పవచ్చు.

(భోగ్యభోగోపకరణభోగస్థానసమృద్ధ) - అప్రాకృతమైన శబ్దస్పర్శరూపరస గంధాలనే విషయాలు భోగ్యాలు- అని చెప్పబడుతున్నాయి. "శూట్టు నన్ మాలై" (తిరువిరు-21) మొదలైన ప్రమాణాలలో చెప్పబడే మాలికలు, దివ్యాభరణాలు మొదలైనవి, అనంతగరుడాది పరిజనాలు, ఛత్రచామరాది పరిచ్ఛదాలు- భగవానుని భోగాన్ని వృద్ధి చేసే భోగోపకరణాలు, మండపాలు, నందనవనాలు మొదలైన స్థానాలు భోగస్థానాలు. ఈ మూడిటిలో నిండి ఉండేది పరమపదం- అని భావం.

(అనంత- ఆశ్చర్య) అంతు లేని ఆశ్చర్యాన్ని కల్గినది- పరమపదమని భావం. "స్వరూపగుణసంస్థానాది వైచిత్ర్యాతిశయేన నిత్యమపూర్వవదనుభావ్యతయా అనంతాశ్చర్యత్వమ్" అని దేశిక భాష్యం.

(అనంతమహావిభవ) - పలు పలు ఉద్యానవనాలు, నదులు, ప్రవాహాలు మొదలైన వైభవాలను కల్గినది పరమపదం. అక్కడ ఉండే ఉద్యానవనాలు మొదలైనవి కాదాచిత్కాలు. అంటే - ఒక సమయంలో నిర్మింపబడినవి -అని గాని, చాలా నూతనమైనది - అని గాని, చాలా పాతబడినవి- అని గాని చెప్పడానికి వీలులేని రీతిలో సహజసిద్ధమైనవై, ప్రతిక్షణంలోను నిత్యనూతనంగా ఉండడంవల్ల "అనంతాశ్చర్య" అని చెప్పబడ్డాయి. అక్కడ ఉండే వనాలు మొదలైన వైభవాలలో ఏదీ కూడా ఎవరిచేత అనుభవించి ముగించలేని రీతిలో ఉన్నందున "మహావిభవ" అని అనబడ్డాయి.

(అనంత పరిణామ) - పొడవు, వెడల్పు, ఎత్తు, వైశాల్యం- మొదలైనవానిలో అంతు లేకుండా ఉండేది పరమపదం. "పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యా మృతం దివి" (పురుషసూ-1-3) (ఈ లోకంలో ఉండే అన్ని వస్తువులు ఆ పరమాత్మ వైభవంలో నాల్గవ వంతు. అతని సంపదలోని నశించని మూడు భాగాలు పరమ పదంలో ఉన్నవి) అని చెప్పబడింది కదా!

(నిత్యనిరవద్య నిరతిశయ వైకుంఠనాథ) - ఎల్లప్పుడు శుద్ధసత్త్వమనే ఒకే గుణాన్ని కల్గినదై, నైచ్యాలను హేయగుణాలను కల్గి ఉండకపోవడమే కాక, అక్కడకు చేరేవారినికూడా హేయరహితులుగా చేసేదై, అన్ని రీతులలోను చాలా గొప్పదైన వైకుంఠానికి నాథుడైనవాడా! - అని భావం. పరమపదాన్ని ఇంత విస్తృతంగా వర్ణించినవారు దానిని అనుభవించేవారిని ఆ వాక్యంలో చెప్పకుండా ఉండడం ఎందుకు? అంటే, **"ఒణ్డొడియాళ్ తిరుమకళుమ్ నీయుమే నిలా నిల్ప"** (తిరువాయ్-4-9-10) (అందమైన గాజులను కల లక్ష్మీదేవి, నీవు మాత్రమే కలసి వేంచేసి ఉండగా) అని నమ్మాళ్వార్లు లక్ష్మీదేవి, పరమపదనాథులే అక్కడ ఉన్నట్లు పల్కినట్లుగా, మిగిలినవారంతా వీరిరువురి భోగానికి ఉపకరణాలై ఉంటారే తప్ప, ప్రత్యేకంగా తమ కోసంగా ఏ భోగం లేనివారై ఉంటారు కనుక- అనే భావంతో చెప్పలేదు. **"ఏతత్సామ గాయన్నాస్తే, హా వు హా వు హా వు, అహ మన్న మహ మన్న మహమన్నమ్, అహమన్నాదోఽహమన్నాదోఽహమన్నాదః"** (తైత్తి.భృగు.10-6) (ముక్తుడు పరమాత్మను చేరి, ఈ సామాన్ని గానం చేస్తూ ఉన్నాడు. **"హా-వు హా-వు హా-వు-** నేను పరమాత్మకు అన్నం వలె భోగ్యభూతుడనై ఉన్నాను, భోగ్యభూతుడనై ఉన్నాను, భోగ్యభూతుడనై ఉన్నాను, నేను (పరమాత్మ ఆనందమనే) అన్నాన్ని భుజిస్తున్నాను, అన్నాన్ని భుజిస్తున్నాను, అన్నాన్ని భుజిస్తున్నాను) అనే వేదవాక్యం. **"అన్నాదః"** అని అనుభవించే నిత్యసూరులను గూర్చి పల్కినా, మాలికలు, చందనం మొదలైన వానివలె అక్కడ ఉండే నిత్యసూరులుకూడా తమను దివ్యదంపతుల భోగానికి ఉపకరణాలై ఉండడమే పురుషార్థంగా భావించేవారుగా చెప్పబడింది. తప్ప, ప్రత్యేకించి తమకు ఒక భోగాన్ని కలవారు- అనే భావంతో చెప్పబడలేదు. ఆ వాక్యంలోనే మొదట **"అహమన్నమ్"** అని తాను భగవానునకు అన్నంవలె భోగ్యమై ఉండేవాడనని అనుసంధిస్తున్నట్లే చెప్పబడింది. అందువల్ల ఆ వాక్యానికి తగినట్లుగా అర్థాన్ని గ్రహించినపుడు, భగవానుని ఆనందమే నిత్యులకు భోగ్యమే తప్ప, ప్రత్యేకించి ఏ భోగం వారికి లేదు- అని తెలుస్తున్నది.

మూలము

స్వసఙ్కల్పానువిధాయి స్వరూపస్థితిప్రవృత్తి స్వశేషతైకస్వభావ ప్రకృతిపురుష కాలాత్మక వివిధవిచిత్రానన్త భోగ్యభోక్తృవర్గ భోగోపకరణ భోగస్థానరూప నిఖిల జగదుదయ విభవలయలీల !

స్వసంకల్ప+అనువిధాయి = తనయొక్క సంకల్పాన్ని అనుసరించిన, స్వరూప స్థితిప్రవృత్తి = స్వరూపాన్ని, స్థితిని, ప్రవృత్తిని కల్గినవి, (ఈ విశేషణం ప్రకృతి, పురుష, కాలాలలో అన్వయిస్తుంది), స్వశేషతైక స్వభావ = తనకు శేషమై ఉండడమే స్వభావంగా కల్గినవి అయిన, (ఇదికూడా ప్రకృతి- పురుష- కాలాలకు విశేషణం), ప్రకృతి పురుష కాలాత్మక = ప్రకృతి, పురుషుడు, కాలం - అనే వీటి రూపంలోని, వివిధ = అనేక విధాలైన, విచిత్ర = ఆశ్చర్యకరాలైన, అనంత= అపరిమితాలైన, భోగ్య = భోగ్యపదార్థాలు, భోక్తృవర్గ = భోక్తల సమూహాలు, భోగోపకరణ = భోగసాధనాలు, భోగస్థానరూప = భోగానికి అనువైన స్థానాలు-అనే వీటి రూపంలోని, నిఖిల జగత్ = సకలలోకాలయొక్క, ఉదయ= పుట్టుక, విభవ= స్థితి, లయ= ప్రళయం - అనే వీటిని, లీల = లీలగా కల్గినవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వసఙ్కల్పేతి) ఇప్పడి అప్రాకృతమాన నిత్యవిభూతియుక్తనుక్కు అవతరిప్పతాయ్, లీలారసహేతువాన లీలావిభూతియోగమ్ శొల్లుకిఱతు, మేల్.

(స్వసఙ్కల్పానువిధాయిస్వరూపస్థితిప్రవృత్తి) స్వసఙ్కల్పత్తై పిన్ శెన్ఱళ్ళ స్వరూపస్థితిప్రవృత్తికళై యుడైత్తాయ్.

ప్రకృతియావతు - సత్త్వాదిగుణత్రయాత్మకమాయ్, అనన్తమాయ్, విచిత్రమాన అవస్థావిశేషరూప పరిణామత్తుక్కు సమర్థమాయిరున్దుళ్ళ ప్రధానమ్. ప్రకృతిక్కు స్వరూపమానతు - సత్త్వాదిగుణమాన జడత్వమ్. స్థితియావతు- చేతనరుక్కు భోగమోక్షసాధనానుష్ఠానత్తుక్కుమ్, ఫలానుభవత్తుక్కు ముపకరణమాయిరుక్కై. ప్రవృత్తియావతు- తదర్థమాక భోగ్యభోగోపకరణ భోగస్థానరూపేణ పరిణమిక్కై.

సంసారిచేతనరుక్కు స్వరూపమావతు- అచిద్విశిష్టాకారత్వమ్. స్థితియావతు- అన్నాదికళాల్ ధరిక్కై, ప్రవృత్తియావతు- పుణ్యపాపరూప కర్మానుష్ఠానమెన్న, తత్ఫలానుభవమెన్న- ఇవై. కాలత్తుక్కు స్వరూపమావతు- అచిత్వమ్. స్థితియావతు- చేతనాచేతనఙ్గళినుడైయ పరిణామఙ్గళుక్కు నిర్వాహకమాయిరుక్కై. ప్రవృత్తియావతు- నిమేషకలాకాష్ఠాదిరూపత్తాలే ఉత్పత్తి వినాశాదికళై ప్రవర్తిప్పిక్కై.

(స్వశేషతైక స్వభావ) అనన్యార్హ శేషమాయిరుక్కై.

(ప్రకృతిపురుషకాలాత్మక) ఇప్పడిప్పట్ట ప్రకృతిపురుషకాలస్వరూపమాయ్,

(వివిధ) అతఏవ వివిధమాయ్,

(విచిత్ర) విచిత్రమాయ్.

(అనన్త) అనన్తమాయిరున్దళ్.

(భోగ్య) భోగ్యమెన్న,

(భోక్తృ) భోక్తృవర్గమెన్న,

(భోగోపకరణ) భోగోపకరణఙ్గళెన్న,

(భోగస్థాన) భోగయోగ్యమానస్థాన విశేషఙ్గళెన్న,

(రూప) ఇవఱ్ఱై వడివాకవుడైయ.

(నిఖిలజగదుదయ విభవలయలీల) సకలలోకఙ్గళినుడైయ ఉత్పత్తిస్థితి సంహారఙ్గళై లీలైయాక వుడైయవనే ! విచిత్రమాకైయావతు- నానావిధమాయిరుక్కుం. అనన్తమాకైయావతు- తొకై యిట్టిక్కొయిరుక్కుం. భోక్తృవర్గమావతు- దేవాది శరీరఙ్గళిలే అహంబుద్ధియాలే స్వతన్త్రరాయ్, శబ్దాదివిషయఙ్గళుక్కు భోక్తాక్కళాకై. బ్రహ్మాదికళుక్కు సృష్టృత్వాదికళుణ్డాకిఉతు - ఈశ్వరనుక్కు ఉపకరణతయా వల్లతు, స్వతన్త్రతయా అల్ల. ఆనాల్ దుఃఖరూపమాయిరాతో? ఎన్నిల్, అవర్కళుక్కు తపఃఫలమాయ్ వన్దతాకైయాలే సుఖరూపమాయిరుక్కుమ్. నిత్యవిభూతియోగత్తాల్ వన్ద పూర్తియుడైయాకైయాలే ఈశ్వరనుక్కు ఇతు లీలైయా యిరుక్కుమ్. ఆక, నారాయణశబ్దార్థమ్ శొల్లిఱ్ఱాయ్త్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో శుద్ధసత్త్వమయమైనందున అప్రాకృతమైన నిత్యవిభూతులతో కూడి ఉండే భగవానునకు "మిశ్ర" (సత్త్వరజస్సులతో కూడిన) సత్త్వగుణాన్ని కలవారై, సృష్టికాలంలో సృష్టింపబడి, ప్రళయ సమయంలో నశించేదై, భగవానునకు లీలారసాన్ని కల్గించే లీలావిభూతితో కూడి ఉండడమనే గొప్పతనం అనంతర వాక్యంతో పల్కుతున్నారు.

(స్వసంకల్పానువిధాయి స్వరూపస్థితిప్రవృత్తి) ఈ ప్రయోగం, "స్వశేషతైక స్వభావ" అనే అనంతర ప్రయోగం ప్రకృతి, పురుషుడు, కాలం- అనే మూడిటికి విశేషణాలు. భగవానుని సంకల్పాన్ని అనుసరించి ఉండే స్వరూపస్థితి ప్రవృత్తులను కల్గినవై ఉంటాయి, ఈ మూడు తత్త్వాలు- అని భావం. ఈ మూడు తత్త్వాలలో

మొదటిది ప్రకృతి. ఇది సత్త్వం, రజస్సు, తమస్సు అనే మూడు గుణాలతో కూడినదై, నిత్యవిభూతికి కింద ఉన్నదై, అంతు లేనిదిగా విస్తరించినదై, ఆశ్చర్యకరమైన రీతులలో పరిణమించ గల్గినదై ఉంటుంది- "ప్రధానమ్" అని, "అచిత్" అని చెప్పబడే ఈ ప్రకృతి తత్త్వం. ప్రకృతికి స్వరూపం- సత్త్వరజస్తమో గుణాలను కల్గినదై, తానే స్వయంగా ప్రకాశించలేనిదై ఉండడం. దానికి స్థితి ఏమంటే- సంసారి జీవులకు లౌకిక భోగాలకు, మోక్షానికి తగిన సాధనాలను అనుష్ఠించడానికి, ఆ భోగఫలాలను అనుభవించడానికి ఉపకరణమై ఉండడం. దానికి ప్రవృత్తి ఏమంటే- పూర్వం తెల్పిన సాధనానుష్ఠానికి, ఫలానుభవానికి తగినట్లుగా, పలు భోగ్యవస్తువులుగా, భోగాన్ని అనుభవించడానికి కావలసిన ఉపకరణాలుగా, ఆ భోగాన్ని అనుభవించే స్థానాలుగా పరిణమించడం.

ఈ మూడు తత్త్వాలలో రెండవది అయిన సంసారి చేతనుల స్వరూపం అంటే- పూర్వం తెల్పిన అచిత్తుయొక్క పరిణామమైన శరీరంతోకూడి ఉండడం. స్థితి అంటే- అన్నపానాదులతో ధరించి ఉండడం. ప్రవృత్తి అంటే - పుణ్యమని చెప్పబడే సత్కార్యాలను, పాపం అని చెప్పబడే చెడ్డపనులను అనుష్ఠించడం, వాటి ఫలమైన సుఖదుఃఖాలను అనుభవించడం మొదలైనవి.

మూడవ తత్త్వమైన కాలంయొక్క స్వరూపం ఏమంటే- జ్ఞానశూన్యమైన అచేతనమై ఉండడం. దానికి స్థితి ఏమంటే- చేతనాచేతనాల పరిణామాన్ని సహకారిగా ఉండడం. దానికి ప్రవృత్తి ఏమంటే- నిమిషం, కలా, కాష్ఠ, గడియ, పగలు, రాత్రి మొదలైన భాగాలను కల్గి వస్తువుల ఉత్పత్తి, వినాశం మొదలైనవానిని నిర్వహించడం. ఈ ప్రకృతి, పురుష, కాల తత్త్వాలు మూడు భగవానునకు శరీరమై ఉంటాయి. శరీర లక్షణాలు మూడిటిలో -నియమింపబడేదై ఉండడం, ధరింపబడేదై ఉండడం- అనే రెండు "స్వసంకల్పానువిధాయిస్వరూపస్థితిప్రవృత్తి" అనే ప్రయోగంద్వారా తెలుపబడింది. శరీరంయొక్క ఇంకొక లక్షణం అయిన శేషత్వాన్ని "స్వశేషతైకస్వభావ" అనే అనంతర ప్రయోగంద్వారా తెల్పుతున్నారు.

(స్వశేషతైక స్వభావ) భగవానునకు అతిశయాన్ని కల్గించే శేషమై ఉండడమే స్వభావంగా కల్గినదై, వేఱెవ్వరికీ ఆ విధంగా కానిదై ఉండడం -అని భావం.

(ప్రకృతి- పురుష- కాలాత్మక) - నియమింపబడేవి, ధరింపబడేవి, శేషమై ఉండేవి అయిన ప్రకృతిపురుష కాలాలు అనే మూడు తత్త్వాలు - అని భావం. ప్రకృతి అనే ఒక అచిత్ ద్రవ్యాన్ని పల్కిన తరువాత "కాలమ్" అనే మఱొక అచిత్

ద్రవ్యాన్ని పల్కకుండా, ప్రకృతి, పురుషులకు తరువాత దానిని చెప్పడం ఎందుకు? అని అంటే, ప్రకృతి, పురుషులు ఒకటి కావడానికి, వేఱు కావడానికి కాలం కారణమైనందున, కాలం ఈ రెండు తత్త్వాలకు తరువాత చెప్పబడింది - అని శ్రీసుదర్శనభట్టర్‌వ్యాఖ్య. **"కాలస్య ప్రకృత్యంతరాముక్తిः ప్రకృతిపురుషయోः సంయోగవియోగహేతుత్వాత్"** అని అచటి సూక్తి. **"విష్ణోः స్వరూపాత్ పరతోదితే ద్వే రూపే ప్రధానం పురుషశ్చ విప్ర !, తస్యైవ యోఽన్యేన ధృతే వియుక్తే రూపాంతరం తత్ ద్విజ ! కాలసంజ్ఞమ్"** (విష్ణు.పు-1-2-24) (ఓ బ్రాహ్మణా ! విష్ణువు యొక్క గొప్పదైన తిరుమేనినుండి ఉద్భవించినవి- ప్రకృతి, పురుషుడు అనే రెండు తత్త్వాలు దేనిచే, కలువడి, విశ్లేషింప బడుతున్నాయో ఆ తత్త్వం కాలమనబడుతున్నది) అనే శ్రీవిష్ణుపురాణ శ్లోకాన్ని శ్రీసుదర్శన భట్టర్ దీనికి ప్రమాణంగా ప్రదర్శించారు.

(వివిధ) - ఈ విధంగా ఈ మూడు రీతులలో ఉన్నందువల్ల -అని అర్థం. పలు విధాలుగా ఉన్నదై, శబ్ద-స్పర్శాది గుణాలను పురస్కరించుకొని ఉండే ప్రకృతితత్త్వం పలు ప్రకారాలను కల్గినదిగా, దేవ-తిర్యక్- మనుష్య-స్థావరాలనే రీతిలో పురుషతత్త్వం పలు ప్రకారాలను కల్గినదిగా, భూత-భవిష్యత్-వర్తమానాలనే విధంగా కాలతత్త్వం మూడు ప్రకారాలను కల్గినదిగా ఉండడాన్ని ఈపదం సూచిస్తున్నదని చెప్పవచ్చు.

(విచిత్ర) - ఒక్కొక్క విభాగంలోను ఆశ్చర్యకరమైన, పలు ప్రకారాలు ఉన్నవి- అని దీనిచే తెలుపబడింది.

(అనంత) - ఈ విభాగాలకు లెక్కలేదు- అని భావం. **"వివిధ, విచిత్ర, అనంత"** అనే పదాలను **"భోగ్య-భోక్తృవర్గ- భోగోపకరణ- భోగస్థాన"** అనే నాల్గు పదాలకు విశేషణాలుగా కూడా అన్వయించవచ్చు.

(భోగ్య) - భోగ్యమైన వస్తువులు.

(భోక్తృవర్గ) -ఆ భోగ్యవస్తువులను అనుభవించే జీవులు.

(భోగోపకరణ) - భోగాలను అనుభవించడానికి ఉపకరణాలై ఉండే ఇంద్రియాలు మొదలైనవి.

(భోగస్థాన) - ఈ భోగాలను అనుభవించడానికి తగిన స్థానాలైన భూమి, స్వర్గం మొదలైనవి.

(రూప) - వీటిని రూపంగా కల్గినదై ఉండేది- **"నిఖిల జగత్"** అని తరువాత నిర్దేశింపబడే సమస్తజగత్తు.

(నిఖిలజగదుదయవిభవలయలీల) - అన్ని లోకాలకు సృష్టి, రక్షణ, సంహారాలను చేయడాన్ని లీలగా కలవాడా! "ఇన్బుఱుమ్ ఇవ్విళైయాట్టుడైయాన్" (ఆనందాన్ని కల్గించే ఈ సృష్ట్యాది లీలలను కలవాడు) (తిరువాయ్-3-10-7) అని నమ్మాళ్వార్లు, "నాట్టై ప్పడై యెన్ఱు అయన్ ముదలా త్తన్ద నళిర్మామలరున్ది వీట్టై ప్పణ్ణి విళైయాడుమ్ విమలన్తన్నై క్కణ్డేరే" (నాచ్చియార్ తిరు-14-9) (లోకాలను సృష్టించు- అని బ్రహ్మముదలైనవారిని సృష్టించిన తిరునాభీ కమలాన్ని సృష్టించి క్రీడించే, విమలుని దర్శించారా?) అని గోదాదేవి కూడా లోకాలను సృష్టించడం మొదలైనవానిని భగవానునకు లీలగా పలికారు కదా! "వివిధమ్" అనిపలు రీతులను కల్గి ఉన్నవి అని, "విచిత్రమ్" అని ఒక్కొక్కటిలోను పలు ప్రకారాలను కల్గి ఉన్నవి -అని తెలుపబడుతున్నది. "అనంతమ్" అని లెక్కలేకుండా అసంఖ్యాకంగా ఉండడం కూడా తెలుపబడింది. "భోక్తృవర్గమ్" అని దేవ-మనుష్యాది శరీరాలలో "నేను" (అహమ్) అనే భావాన్ని కల్గి, స్వతంత్రులుగా భావించి వర్తించేవారై, శబ్ద-స్పర్శాది లౌకిక విషయాలను అనుభవించేవారిని తెల్పుతుంది. "నిఖిలజగత్" అని అన్నందువల్ల ఒక బ్రహ్మాండంలో వ్యష్టిసృష్టి పదార్థాలను సృష్టించడం మొదలైనవానిని నిర్వహించే బ్రహ్మ, శివుడు మొదలైనవారికంటే అఖిల లోక స్రష్ట, అఖిల సంహర్త అయిన ఇతనికి గల గొప్పతనం తెలుపబడుతున్నది. ఇంతేకాక, బ్రహ్మ మొదలైనవారు తమకు తగిన సృష్టి మొదలైనవానిని నిర్వహించడంకూడా వారికి అంతర్యామియైన భగవానునకు ఉపకరణమై ఉంటూ చేస్తున్నారు తప్ప, స్వతంత్రంగా చేయడం లేదు. అతనిచే ప్రేరేపింపబడి వీరు సృష్టి మొదలైనవానిని చేస్తున్నందువల్ల అది వారికి దుఃఖాన్ని కల్గించిందా! అని అంటే, వారు తపస్సు చేసి ఈ సృష్టి కార్యం మొదలైనవానిని పొందారు కనుక, అది వారికి ఆనందాన్ని కల్గిస్తుందే తప్ప, దుఃఖాన్ని కల్గించదు. ఆనందమయమైన నిత్యవిభూతికి నాయకుడై ఉన్నందువల్ల ఏర్పడే పరిపూర్ణతను కలవాడు కనుక, భగవానునకు ఈ విభూతిని సృష్టించడం మొదలైన కార్యాలను చేయడం లీలగానే ఉంటుంది. అందువల్లనే ఇది లీలావిభూతి అనే పేరు పొందింది. ఈ విధంగా ఈ ఆయిదవ చూర్ణికలో ఇంతవరకు "నారాయణ" శబ్దం యొక్క అర్థం వివరింపబడినట్లయింది.

మూలము

సత్యకామ! సత్యసఙ్కల్ప! పరబ్రహ్మభూత ! పురుషోత్తమ ! మహావిభూతే! శ్రీమన్! నారాయణ ! శ్రీవైకుణ్ఠనాథ !

సత్యకామ = తలచిన దానిని అంతటిని నెఱవేర్చగలిగినవాడా!, సత్య సంకల్ప = సంకల్పించిన రీతిలో అంతటిని చేసి పూర్తిచేయగల్గిన వాడా!, పరబ్రహ్మభూత = పరబ్రహ్మమనే పేరును కలవాడా!, పురుషోత్తమ = పురుషోత్తమా!, మహావిభూతే = అంతులేని నియామ్యవస్తువులను (విభూతిని) కలవాడా!, శ్రీమన్= లక్ష్మీపతీ!, నారాయణ = నారాయణుడనే పేరును కలవాడా!, శ్రీవైకుంఠనాథ = నిత్యవిభూతినాథా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

*(సర్వేశ్వరన్ తిరువడికళై ఆశ్రయిక్కలావతు - ఉపేయరుచియుమ్, ఉపాయాధ్యవసాయము ముణ్డానాలాకైయాలే, అతినుడైయ సిద్ధ్యర్థమాక ముతల్ చూర్ణైయిలే పిరాట్టితిరువడికళిలే శరణమ్ పుక్కార్; ఇరణ్డామ్ చూర్ణైయిలే పిరాట్టి ప్రసాదత్తాలే అత్తై ప్రాప్తరానార్.

అనన్తరమ్, ఆశ్రయణీయర్ ఆరెన్నుమపేక్షైయిలే "కారణన్తు ధ్యేయ:" ఎన్నుమ్, "యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్" ఎన్నుమిత్యాదియాలే సకలజగత్కారణ భూతనాన నారాయణనే ఆశ్రయణీయనాక వేణ్డుకైయాలే "అఖిలహేయ" ఎన్గిఱ చూర్ణైయిలే నారశబ్దవాచ్యఙ్గళుక్కాశ్రయమాన దివ్యాత్మస్వరూపత్తై చ్చొల్లి, అనన్తరమ్, స్వరూపగుణఙ్గళుక్కు ప్రకాశకమాన దివ్యమఙ్గళవిగ్రహత్తై చ్చొల్లి, అనన్తరమ్, అవ్విగ్రహత్తుక్కు అలఙ్కారమాన దివ్యాభరణఙ్గళై చ్చొల్లి, అనన్తరమ్, ఏవంవిధ మానవ*నీర్మ*ైకుక్కు క్కావలాన దివ్యాయుధవర్గఙ్గళై చ్చొల్లి, అనన్తరమ్, ఇభ్భోగత్తై క్కాట్టిలెరిత్త నిలా ఆకాతపడి తలైనీర్ ప్పాట్టిలే యిరున్దనుభవిక్కుమ్ మహిషికళై చ్చొల్లి, అనన్తరమ్, ఇచ్చేర్త్తియ*ుళ్ళ*ై క్కణ్డనుభవిత్తు *తోళ్‌నీర్*ై ఎ*ళ్ళ*ుతిక్కొడుత్తు ఎడుత్తు క్కైనీట్టి ప్పరిమాఱుమ్ దివ్యపరిజనఙ్గళై చ్చొల్లి, అనన్తరమ్, కైఙ్కర్యత్తుక్కు ఏకాన్తమాయ్ తద్వర్ధకముమాన నిత్యవిభూతియై చ్చొల్లి, అనన్తరమ్, పుష్ప్యాది కళుక్కు విషయమాన లీలావిభూతినాథత్వత్తై ప్పేశి యరుళినార్.

ఇని, ఆశ్రయిక్కైయిఱే ఉళ్ళతు; అవ్వాశ్రయణత్తుక్కు ఉపయోగియాన గుణఙ్గళై చ్చొల్లుకిఱతు మేల్ (అపారకారుణ్యేత్యాదియాలే) నడువే ఎట్టు గుణఙ్గళ్ శొల్లానిన్ఱతే; అవ*నీర్మ*ాల్ శొల్లుకిఱతు ఎన్? ఎన్నిల్, మేల్ పణ్ణప్పుకుకిఱ ఆశ్రయ

---

* పాఠాంతరం : ఇక్కడనుండి 124వ పేజీలోని 'ఎన్నుకూప్పిట్టాన్' అనే పర్యంతం గల భాగం కొన్ని ప్రతులలోని అధికపాఠం.

ణత్తుక్కుఉప్పాయ్, కీழ్ చ్చొన్నవ நీర్ర అనుభాషిక్కిఅతు మాయిరుక్కిఅతు. కీழ్ ఆశ్రయణీయనై చొల్లి நీర్రాకిల్, అనన్తరమ్ ఆశ్రయిక్క అమైయాతో? ఎన్నిల్, అమైయాతు. ఆచార్యోపదేశపూర్వకమాయిత్తే ఆశ్రయణమిరుప్పతు. అవ్విడత్తిల్ ఆచార్యోపదేశముఖత్తాలే అవనే ప్రాప్యప్రాపకజ్ఞనెన్ఱు అధ్యవసిత్తు అనన్తర మాశ్రయిక్క వేణ్డుమ్. అల్లాతపోతు అవనుడైయ రక్షకత్వత్తిలేయాతల్, ఉపాయత్వత్తిలేయాతల్ అతిశయ్ర్కి నడక్కుమాకిల్, ఆశ్రయిత్తవనాకమాట్టాన్. ఆకైయాలే, "అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాసపూర్వకమ్, తదేకోపాయతా యాజ్ఞా ప్రపత్తిः" ఎన్నుమ్ న్యాయత్తాలే కీழ్ చ్చొన్న నారాయణత్వత్తై అనుభాషిత్తుక్కొణ్డు అవనే ఉపాయోపేయజ్ఞన్- ఎన్ను అధ్యవసిక్కిఱార్. ఇరణ్డామ్ చూర్ణియిలే పిరాట్టి ప్రసాదత్తాలే తామ్ పెற்ற అర్థత్తై అనుసన్ధిక్కిఱార్.

కీழ్ నాలు గుణజ్ఞళుమ్ సృష్టిక్కుఉప్పు. మేల్ నాలు గుణజ్ఞళుమ్ ప్రాప్యత్వత్తుక్కుఉప్పు. "సత్యకామ, సత్యసజ్కల్ప, పరబ్రహ్మభూత" ఎన్నిఅవై లీలావిభూతిచూర్ణియోడే అన్వయిత్తుక్కిడక్కిఅతు. "పురుషోత్తమ, నారాయణ" ఎన్నిఅవై గుణచూర్ణియోడే అన్వయిత్తుక్కిడక్కిఅతు. "మహావిభూతే, శ్రీవైకుణ్ఠనాథ" ఎన్నిఅవై నిత్యవిభూతి చూర్ణియోడే అన్వయిత్తుక్కిడక్కిఅతు. "శ్రీమన్" ఎన్నుమతు మహిషీచూర్ణియోడే అన్వయిత్తుక్కిడక్కిఅతు. "శ్రీవైకుణ్ఠనాథ" ఎన్నిఅ ఇతు- ఆశ్రయిత్తాల్ అడిమైకొళ్ళుమ్ దేశత్తై చ్చొల్లుకిఅతు. ఆశ్రయిత్తాల్ పిన్నై అడిమై శెయ్కై పోలేకాణుమ్ శేషభూతనుక్కు కృత్యమ్. ఇత్తాల్- అడిమైకొళ్ళుమ్బడి ఆశ్రయిక్కైయే ఆశ్రయణమెన్ఱతాయ్త్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

సర్వేశ్వరుని శ్రీచరణాలను ఆశ్రయించడం- ఉపేయమనబడే కైంకర్యంలో అభినివేశం, "ఉపాయం అతడే" అనే దృఢనిశ్చయం కల్గితేనే లభిస్తుంది కనుక, ఆ రెండు కల్గడంకోసం మొదటి చూర్ణికలో లక్ష్మీదేవి శ్రీచరణాలను ఆశ్రయించారు. రెండవ, మూడవ, నాల్గవ చూర్ణికలో లక్ష్మీదేవి కృపతో ఆ రెండిటిని పొందారు.

తరువాత, "ఆశ్రయించదగినవాడెవడు?" అని విచారించినపుడు- "కారణం తు ధ్యేయः" (కారణవస్తువే ధ్యానించదగినది) (అథర్వశిఖోపనిషత్) అని, "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై, తం హ దేవమాత్మ బుద్ధి ప్రసాదం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" (శ్వేతా-6-18) (ఏ పరమాత్మ

మొదట బ్రహ్మను సృష్టించాడో, ఎవడు వేదాలను అతనికి ఉపదేశించాడో, అటువంటి దేవుడు, తనకు చెందిన జ్ఞానాన్ని వ్యక్తం చేసేవాడైన పరమపురుషుని మోక్షాన్ని పొందగోరినవాడనై ఆశ్రయిస్తున్నాను) అనే ఉపనిషద్వాక్యానుసారం అన్ని లోకాలకు కారణభూతుడైన నారాయణుడే ఆశ్రయించదగినవాడు కనుక, అయిదవ చూర్ణిక అయిన "అఖిలహేయ" అని ప్రారంభమయే చూర్ణికలో "నార" శబ్దం ద్వారా తెలుపబడే అన్ని వస్తువులకు ఆశ్రయమైన భగవానుని దివ్యాత్మస్వరూపాన్ని మొదట పల్కి, తరువాత స్వరూపాన్ని, గుణాలను వ్యక్తం చేసే దివ్యమంగళవిగ్రహాన్నిగూర్చి పల్కి, దానికి పిమ్మట ఆ తిరుమేనికి అలంకారాలైన దివ్యాభరణాలను పల్కి, తరువాత వీటికి అన్నిటికి రక్షకులైన దివ్యాయుధ సమూహాన్ని పల్కి, ఆ తరువాత ఇటువంటి గొప్పతనాన్ని కల పరమాత్మ భోగ్యత నిర్జనమైన అరణ్యంలో ప్రకాశించే వెన్నెలవలె వ్యర్థం కాకుండా, దగ్గరలోనే ఉండి దానిని అనుభవించే దివ్యమహిషీవర్గాన్ని గూర్చి పల్కి, తరువాత పరమాత్మతో వీరి చేరికవల్ల కలిగే అందాన్ని చూచి అనుభవించి, జితులై, తమను అనన్యార్హశేషభూతులుగా చేసికొని, కైంకర్యం చేసికొనే దివ్యపరిజనాలను గూర్చి పల్కి, తరువాత ఈవిధంగా కైంకర్యం చేయడం కోసమే ఏర్పడిన ప్రదేశమై, దానిని వృద్ధి చేసేది అయిన నిత్యవిభూతినిగూర్చి పల్కి, తరువాత, సృష్టించడం, నశింపజేయడం మొదలైనవానికి లక్ష్యమైన లీలావిభూతిని గూర్చి పల్కి- ఈ విధంగా ఇంతవరకు "ఇతడు ఉభయవిభూతి నాథుడు" అని తెలుపడంద్వారా నారాయణశబ్దార్థాన్ని గూర్చి పలికారు.

ఇక, ఆ నారాయణుని ఉపాయంగా ఆశ్రయించడమే అనంతరం కర్తవ్యం. ఆ విధంగా ఆశ్రయించిన తరువాత సహాయపడే భగవానుని గుణాలనుగూర్చి పల్కుతున్నారు- "అపారకారుణ్య" అని ఆరంభమవుతున్న సంబోధనద్వారా. "ఆ సంబోధనకు ముందు, ఎనిమిది తిరునామాలను ప్రయోగించి, భగవానుని సంబోధించడం ద్వారా, ఎనిమిది గుణాలు తెలుపబడుతున్నవి కదా ! వీటి తాత్పర్యం ఏమి? అని అంటే- పైన చేయబోయే ఆశ్రయణానికి సహాయపడేవై, ఇంతవరకు చెప్పబడినవానిని తిరిగి తెలియజేసేవై ఉన్నాయి- ఈ ఎనిమిది గుణాలు అని గమనించాలి. ఇంతవరకు ఆశ్రయణీయుడైన నారాయణుని గూర్చి చెప్పినపుడు, వెంటనే అతనిని ఆశ్రయించకూడదా ? అని అంటే, ఆశ్రయించకూడదు. ఆచార్యుని ఉపదేశాన్ని పురస్కరించుకొనే భగవానుని ఆశ్రయించాలి. ఆచార్యుని ఉపదేశంతో

"ఈశ్వరుడు ప్రాప్యంగాను, ప్రాపకంగా ఉన్నాడు" అనే విశ్వాసాన్ని పొంది, ఆపిమ్మట అతనిని ఆశ్రయించాలి. ఈ విధంగా చేయకపోతే, అతడు మనలను రక్షిస్తాడా ? అతడే ఉపాయమై ఉన్నాడా?- అనే సందేహాలు కలిగే అవకాశం ఉన్నది. ఆ విధమైన సందేహాలు కల్గితే, ఇతడు ఆశ్రయించినవాడు కాబోడు. కనుక, "అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాసపూర్వకమ్, తదేవోపాయతా యాచ్ఞా ప్రపత్తిः శరణాగతిः" (భరతమని- విష్వక్సేన సంహిత) (తన అభీష్టం వేఱు ఏ ఉపాయంవల్ల సిద్ధించనపుడు, మహావిశ్వాసాన్ని పురస్కరించుకొని, అతనిని ఒక్కనే "ఉపాయమై ఉండాలి" అని యాచించడం ప్రపత్తి. అదే శరణాగతి) అని పాంచరాత్రంలో చెప్పబడ్డ ప్రపత్తిలక్షణాన్ని అనుసరించి ఇంతవరకు పల్కిన నారాయణశబ్దార్థాన్ని మళ్ళీ పల్కుతూ, "అతడే ఉపాయమై, ఉపేయమై ఉన్నాడు" అనే నిశ్చయాన్ని శ్రీరామానుజులు పొందుతున్నారు. రెండవ, మూడవ, నాల్గవ చూర్ణికలలో లక్ష్మీదేవి కరుణతో తాము పొందిన ప్రాప్యాన్నిగూర్చి అనుసంధిస్తున్నారు.

ఈ ఎనిమిది గుణాలలో, "సత్యకామ, సత్యసంకల్ప, పరబ్రహ్మభూత, పురుషోత్తమ" -అనే నాల్గు సంబోధనలతో చెప్పబడే గుణాలు "భగవానుడు అన్నిటికి స్వామి"- అని తెల్పుతున్నాయి. "మహావిభూతే, శ్రీమన్, నారాయణ, శ్రీవైకుంఠనాథ" అనే తర్వాత గల నాల్గు సంబోధనల ద్వారా చెప్పబడే గుణాలు, అతడే ఆశ్రయణీయుడని తెల్పుతున్నవి. "సత్యకామ, సత్యసంకల్ప, పరబ్రహ్మభూత" అనే మూడు "స్వసంకల్పాను విధాయి....లయ లీల" అనే లీలావిభూతి చూర్ణికను గుర్తుచేస్తున్నాయి. "పురుషోత్తమ, నారాయణ" అనే రెండు "స్వాభావిక..." అని ఆరంభించి, "గుణగణౌఘమహార్ణవ" అనే పర్యంతం చెప్పబడ్డ గుణాలను గుర్తుచేస్తున్నాయి. "మహావిభూతే, శ్రీవైకుంఠనాథ" అనే రెండు "పరమయోగి"అని ఆరంభించి "వైకుంఠనాథ" అనే పర్యంతం గల నిత్యవిభూతిచూర్ణికను తెలుపుతున్నాయి. "శ్రీమన్"అనే సంబోధన "స్వాభిమత..." అని ఆరంభించి "భూమినీళానాయక" అనే పర్యంతం గల మహిషీచూర్ణికను తెలుపుతున్నాయి. "శ్రీవైకుంఠనాథ" అనే ఎనిమిదవ సంబోధన భగవానుని ఆశ్రయించిన తరువాత అతడు కైంకర్యాన్ని పరిగ్రహించే దేశాన్నిగూర్చి తెల్పుతున్నది. అతనిని ఆశ్రయిస్తే, ఆ పిమ్మట కైంకర్యాన్ని చేయడమేకదా, శేషభూతుడైన జీవుడు చేయవలసిన పని. ఇందువల్ల భగవానుడు కైంకర్యాన్ని పరిగ్రహించేటట్లుగా అతనిని ఆశ్రయించడమే ఆశ్రయణం - అని తెలుపబడినట్లయి నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సత్యకామ) "కామ్య స్స్పృహా స్మరః కామః" ఎన్న నిఘణ్డు. కామశబ్దమ్ స్మరనైయుమ్, ఇచ్చిక్కప్పడుమత్తైయుమ్, ఇచ్చైయైయుమ్ శొల్లుకిఱతు. కీళ్, "సత్యకామ" ఎన్నతు- ఆశ్రయిత్తార్క్కనుభావ్యమాయ్, అవ్వళ్ళియాలే తనక్కుమ్ కామవిషయమాన విభూతియై చ్చొల్లుకిఱతు. ఇఙ్గు, "సత్యకామ" ఎన్నతు- లీలార్థమాక ప్రకృతి పురుషకాలఙ్గళై స్స్పృహావిషయమాక ఉడైయవన్- ఎన్గిఱతు. కీళ్, కామిక్కప్పడు మవర్‌గళై చ్చొల్లిన్‌ఱు. ఇఙ్గు, కామత్తై చ్చొల్లుకిఱతు. సత్యశబ్దమ్ -నిత్యవాచి. సృష్టిక్కు విషయమాన పురుషసమష్టిస్సృష్టరాన చేతనర్క్కు భోగ్య భోగోపకరణ భోగస్థానరూపైయాన ప్రకృతి, ఇవర్‌గళై కర్మానుగుణమాక నిర్వహిక్కైక్కుక్కు కాలమ్. జగత్సృష్ట్యాదికళ్ బ్రహ్మాదికళుక్కు తపఃఫలమాకైయాలే భోగరూపమాయిరుక్కుమ్. ఈశ్వరనుక్కు లీలైయాయిరుక్కుమ్- ఐచ్చికమాకైయాలే.

లీలై ఎన్గిఱతు- చేతనన్కు బన్ధకముమాయ్, నాశహేతువుమాయ్, ఈశ్వరనైయుమ్ మట్రైత్తు అనర్థావహమాయిరుక్క, ఈశ్వరనుక్కు స్స్పృహా విషయమావానెన్ ? ఎన్గిల్, "శుకో ముక్తః, వామదేవోఽపి ముక్తః" ఎన్గిఱపడియే ఒన్ఱిరణ్డు వ్యక్తియిలే ఫలిక్క క్కాణ్గిఱతిలే. అన్నైయాయిర్‌గళు ఇవనుక్కు స్స్పృహైయై విళైక్కిఱతు. ఆకైయిలే అళిత్తళిత్తు సృష్టిప్పతు, స్థితిప్పతు, అతిప్రవృత్తమానవాఱే సంహరిప్పతు, పిన్నైయుమ్ ఇతుతన్నైయే శెయ్యానిట్కిఱతు. ఎవ్వోల? ఎన్గిల్, ఒరు క్షేత్రమ్ నెడుఙ్గాలమ్ ఇట్టిరైయాయ్ ప్పోకానిన్ఱాలుమ్ ఒరుకాల్ ఫలిక్క క్కాణ్గిఱతిలే అళిత్తళిత్తు ప్పయిర్ శెయ్యుమ్ కర్షకైప్పోలే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, "సత్యకామ" మొదలైన సంబోధనలు వివరింపబడుతున్నాయి. భగవానుని శ్రీచరణాలలో శరణు పొందడానికి అనువుగా, చేతనులను సృష్టించినప్పటి నుండి పరమపురుషార్థానికి పర్యంతసీమ అయిన కైంకర్యం వరకు మధ్యలో జీవుడు పొందేవి అన్నీ భగవదధీనాలు- అని తెలుపుతున్నారు- ఎనిమిది గుణాలను తెలిపే ఈ ఎనిమిది సంబోధనలద్వారా.

(సత్యకామ) - బద్ధచేతనులకు శరీరంతో సంబంధం ఏర్పడడానికి కారణమైన, జగత్ సృష్టికి ఆవశ్యకమైన ఇరవై నాల్గు అచేతన తత్వాలుగా విస్తరించే మూలప్రకృతి

యొక్క వికారమైన, నిత్యమైన వస్తువులను కలవాడు- అని భావం. "కామ్యః స్పృహో స్మరః కామః" (వైజయంతి-ద్వ్యక్షర-1-17) (కామశబ్దం కామింపబడే వస్తువును, ఆశను, మన్మథుని, తెల్పుతుంది) అనే వైజయంతీనిఘంటు వచనానుసారం కామశబ్దం మన్మథుని, అభిలషింపబడే వస్తువును, ఆశను తెలుపు తుంది. ఇతః పూర్వం గుణచూర్ణికలో "సత్యకామ" అనే పదం- భగవానుని ఆశ్రయించినవారికి అనుభవించదగినదై, తద్ద్వారా భగవానునకు అనుభావ్యమైన ఉభయవిభూతులను తెలుపుతుంది. ఇక్కడ "సత్యకామ" అనే పదం- ఆనందాన్ని కల్గించే లీలకోసం ప్రకృతి, పురుషుడు కాలం- అనే మూడిటిని కల్గిన లీలావిభూతిని అభిలషించదగినదిగా కలవాడు- అని తెల్పుతున్నది. మొదటి "సత్యకామ" పదం అభిలషింపబడే (కోరబడే) విషయాలను తెల్పుతున్నది. ఇది అభిలాషను (కోరికను) తెల్పుతున్నది - అని కూడా చెప్పవచ్చు. "సత్య"శబ్దం "నిత్యమైన" అనే అర్థాన్ని ఇస్తుంది. సృష్టింపబడే బద్ధజీవ సమూహం, పలు రీతులలో ఉండే, ఆ బద్ధజీవులకు భోగ్యంగాను, భోగోపకరణాలు గాను, భోగస్థానాలుగాను ఉండే మూలప్రకృతి, వీటిని కర్మానుగుణంగా ప్రవర్తింపజేయడానికి కావలసిన కాలం- అనే వీటిని "సత్యకామ" శబ్దం తెల్పుతున్నది. బ్రహ్మాదులకు లోకాన్ని సృష్టించడం మొదలైనవి, వారు చేసిన తపస్సుయొక్క ఫలం కనుక, అవి వారికి భోగరూపంగా ఉంటాయి. భగవానునకు, అతడు కోరిచేసేవి కనుక, లీలగా ఉంటాయి.

లోకాలను సృష్టించడం మొదలైనవి- జీవుని సంసారంలో బంధించేవి, అతనికి స్వరూపనాశాన్ని కల్గించేవి, ఈశ్వరునికూడా మఱచేటట్లు చేసి, హానిని కల్గించేవిగా ఉండగా, వానిని ఈశ్వరుడు కోరే లీల- అని పల్కడం ఏవిధంగా పొసగుతుంది? అని అంటే- "శుకో ముక్తో వామదేవో ముక్తః" (శుకుడు ముక్తుడైనాడు, వామదేవుడు ముక్తుడైనాడు) అనే రీతిలో, ఇతడు చేసే ఈ కార్యం కొంతమందికి ముక్తిని కల్గించడంద్వారా సఫలం కనుక. అంతేకాక, కొందఱు తనవద్దకు రావచ్చు అనే ఆశతో ఇతనికి ఇది అభిలషించే లీల అవుతున్నది. అందువల్లనే ఈ లీలావిభూతిని లయం చేసి, సృష్టించడం, రక్షించడం, క్రమాన్ని తప్పి వర్తించినపుడు సంహరించడం- అనే దీనినే మాటిమాటికి భగవానుడు చేస్తున్నాడు. ఇది ఎటువంటిది ? అని అంటే, ఒక సస్యక్షేత్రం చిరకాలం బీడుపడినా, ఒక సమయంలో చక్కగా అంకురించడం కన్పడుతున్నందున, కృషీవలుడు దానిని మాటిమాటికి దున్ని దున్ని పైరు వేసేటట్లే, ఇది కూడా -అని గ్రహించాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సత్యసఙ్కల్ప) కీళ్ళే- "సత్యసఙ్కల్ప" ఎన్నతు- ఆశ్రయిత్తార్‌క్కు అనుభావ్యమాన అపూర్వభోగఙ్గళై త్తన్నినైవాలే సృష్టిక్కవల్లన్ ఎన్నైక్కాక. ఇఙ్గు- సత్యశబ్దమ్ - అమోఘువాచి. ఇఙ్గు- "సత్యసఙ్కల్ప" ఎన్నతు - లీలైక్కుహేతువాన సఙ్కల్పమ్ - అప్రతిహతమాయిరుక్కు మెన్నైక్కాక. అతావతు- ఇవర్‌ఈశ్వరన్ అమోఘుమాక త్తన్నినైవిలే సృష్టిక్కవల్లనాకై. బ్రహ్మావినుడైయ సఙ్కల్పముమ్ మోఘుమాయిరుక్కుమ్. ఎఙ్గనే? ఎన్నిల్, సనకాదికళై త్తన్నినైవాలే జగత్సృష్టిక్కుఉ ప్పాక సృష్టిత్తాన్. అవర్‌కళో? ఎన్దాల్, ముముక్షుక్కళాన ఎఙ్గళుక్కు ఇచ్చైయలాకాతు. ఉనక్కే యామిత్తనై- ఎన్ను ఇకళ్‌స్నుపోనార్‌కళ్. తాన్ సృష్టిత్త అసురర్‌కళ్ కైయిలే వేదత్తై ప్పటికొడుత్తు త్తాన్. ఈశ్వరన్ కాలిలే విళున్దు "వేదా మే పరమం చక్షుః" ఎన్ను కూప్పిట్టాన్.)

ఆంధ్రవివరణం (భావదీపిక)

(సత్యసంకల్ప) - సృష్టించడంకోసంగా చేసే భగవానుని సంకల్పం వ్యర్థం కానిదై ఉంటుంది- అని భావం. గుణచూర్ణికలోకూడా ఈ గుణం చెప్పబడినది కదా ! ఇక్కడ మళ్ళీ దీనిని ప్రస్తావించడం పునరుక్తి కాదా ! - అని అంటే, అక్కడ ఆ గుణం ఉన్నది తెలుపడంకోసం ప్రస్తావింపబడింది. ఇక్కడ సృష్టించడానికి అంగంగా అనుసంధింపబడుతున్నది. అందువల్ల పునరుక్తి అనే దోషం లేదు. తనను ఆశ్రయించినవారికి అనుభవించదగిన అపూర్వభోగాలను తన సంకల్పంతోనే సృష్టించగల్గినవాడు- అని భావం. ఇక్కడ "సత్య" శబ్దం వ్యర్థం కానిది- అనే అర్థాన్ని ఇస్తుంది. లీలకు కారణమైన సంకల్పం ఏవిధంగాను అడ్డగింపబడనిదై ఉంటుంది- అని భావం. బ్రహ్మయొక్క సంకల్పంకూడా ఒక్కొక్కసమయంలో వ్యర్థం కావచ్చు. ఎక్కడ? అంటే, సనకుడు, సనందుడు మొదలైనవారిని లోకాలను సృష్టించడంకోసం బ్రహ్మ సృష్టించాడు. కాని, వారు- "మోక్షాన్ని కోరే మాకు ఈ సృష్టికార్యం చేయడం సాధ్యం కాదు. నీవే ఆ కార్యాన్ని చేసికో" అని నిరాకరించారు కదా ! తాను సృష్టించిన అసురుల చేతిలో వేదాలను కోల్పోయి, "వేదా మే పరమం చక్షుః వేదా మే పరమం ధనమ్, వేదా మే పరమం ధామ వేదా మే బ్రహ్మ చోత్తమమ్" (భార-శాంతి-357-31) (వేదాలే నాకు గొప్ప నేత్రం, వేదాలే నాకు గొప్ప ధనం, వేదాలే నాకు గొప్ప తేజస్సు వేదాలే నాకు గొప్ప బ్రహ్మం) అని అంటూ సర్వేశ్వరుని శ్రీచరణాలలో పడి ఆక్రందించాడు కదా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

మేలే, అవనుడైయ తిరువడికళిలే శరణమ్ పుకుకైక్కుఉప్పాక సృష్టిము తలాన పురుషార్థత్తుక్కెల్లైయాన కైఙ్కర్యపర్యన్తమాన నడువుళ్ళవై యడఙ్గ అవనిట్ట వళక్కెన్ను అరుళిచ్చెయ్‌కిఱార్, ఎట్టు స్వభావత్తాలే.

(సత్యకామ) చేతనరుడైయ శరీరసమ్బన్ధత్తుక్కడియాన సృష్టిక్కు ఉపకరణ మాన నిత్యపదార్థఙ్గళై యుడైయవన్- ఎన్గిఱతు.

(సత్యసఙ్కల్ప) సృష్ట్యర్థమాక సఙ్కల్పిక్కుమ్ సఙ్కల్పమ్ అమోఘమా యిరుక్కుమెన్గిఱతు. గుణచూన్యైయిలే ఇవ్విరణ్డు గుణముమ్ ఉక్తమాయిరుక్క, ఇఙ్గమ్ శొన్నాల్ పునరుక్తమన్ఱో? ఎన్గిల్, అఙ్గు- గుణసద్భావత్తుక్కు ఉఱుప్పాక చ్చొల్లిన్‌ఱ్‌ఱు. ఇఙ్గు- సృష్ట్యర్థమాక చ్చొల్లుకైయాలే దోషమిల్లై.

(వరబ్రహ్మభూత) "బహుస్యామ్" ఎన్గిఱవడియే జగదాకారనాయ్ బృంహితనాకై. స్థూలచిదచిద్విశిష్ట బ్రహ్మమేయిఱే కార్యమాన జగత్తుమ్.

(పురుషోత్తమ) పురుషాణా ముత్తమః. "పురుషాణామ్" ఎన్గిఱ బహువచనత్తాలే త్రివిధచేతనరైయుమ్ వ్యావర్తిక్కిఱతు. పురుషః, ఉత్పురుషః, ఉత్తరపురుషః, ఉత్తమపురుషః. పురుషరాకిఱార్- అచిద్వ్యావృత్తరాన బద్ధచేతనర్. ఉత్పురుషరా కిఱార్- బద్ధరిల్ వ్యావృత్తరాన ముక్తర్. ఉత్తరపురుషరాకిఱార్- ముక్తరిల్ వ్యావృత్తరాన నిత్యర్. ఉత్తమపురుషనాకిఱాన్- సూరికళిల్ వ్యావృత్తనాన ఈశ్వరన్.

బద్ధర్- హేయాకారరాయిరుప్పర్. ముక్తర్- హేయత్తిల్ నిన్ఱుమ్ ఒరునాళ్ కుళిత్తేఱినవరాయిరుప్పర్. నిత్యర్- హేయరహితరాయిరుప్పతొన్‌ఱియ, హేయప్రతి భటరల్లర్. ఈశ్వరన్ - త్రివిధచేతనాచేతనఙ్గళిలుమ్ అన్తరాత్మతయా కలన్ను నిఱ్కచ్చెయ్‌తే, అవన్‌ఱినిడైయ హేయగన్ధమ్ తట్టాతవనాయ్, ఆశ్రితరుడైయ హేయత్తై పోక్కవల్లనుమాయిరుక్కుమ్, ఇత్తాల్- సృష్టమాన జగత్తినుడైయ వ్యావనభరణస్వామ్యత్తాలుణ్డాన వైలక్షణ్యమ్ శొల్లుకిఱతు. ఇత్తాల్- ఉజ్జ్వలనాకానిఱుక్కుమెన్ఱతాయ్త్తు. అఙ్గనన్ఱిక్కే, సృష్టరాన బ్రహ్మాదికళుక్కు అపేక్షిత పురుషార్థఙ్గళై క్కొడుక్కుమవనాకైయాలే పురుషోత్తమ నెన్నవుమామ్. "పురు - బహు, సనోతి- దదాతి" ఎన్ఱిఱే అతుక్కు వ్యుత్పత్తి.

(మహావిభూతే) కీర్‌ఱియుమ్ విభూతియైచ్చొల్లిన్‌ఱ్‌ఱు. మేలుమ్ విభూతియై చ్చొల్లప్పుకానిన్ఱతు. ఇప్పడి చ్చొల్లుకై పునరుక్తమన్ఱో? ఎన్గిల్. "విభూతిమాన్"

ఎన్తైక్కాక విభూతియోగమ్ శొల్లిన్ఱ్ఱు- క్కీழ్. అనన్యప్రయోజనరాయిరుప్పార్క్కు అవ్విభూతియై క్కొడుక్కుమెన్ఱు విభూత్యాదార్యమ్ శొల్లుకిఱతు - ఇఙ్గు. మేల్, అడిమైక్కు ఏకాన్తమానదేశమెన్ఱు విభూతివినియోగమ్ శొల్లుకిఱతు. ఆకైయాలే పునరుక్తిదోష మిల్లై.

(శ్రీమన్) కొడుత్త దేశత్తిల్ భోగ్యవిషయత్తై చ్చొల్లుకిఱతు. అఙ్గు ఇరువరు మాయితే అడిమైకొళ్వతు. "వైకుణ్ఠే తు పరే లోకే శ్రియా సార్ధం జగత్పతిః, ఆస్తే" ఎన్నక్కడవతితే.

(నారాయణ) అనన్తమఙ్గళగుణఙ్గళోడే కుఱైవఱ విరున్దు అడిమైకొళ్ళు మవనెన్ఱిఱతు. ఆక, "శ్రీమన్ నారాయణ" ఎన్తైయాలే ఒరు మిథునమే ప్రాప్య మెన్ఱిఱతు.

(శ్రీవైకుణ్ఠనాథ) అడిమై కొళ్ళుక్కెక్కు ఏకాన్తమాన పరమపదత్తిలే నాథనా యిరున్దు అడిమైకొళ్ళు మెన్ఱిఱతు. ఇవఱ్ఱిల్ - క్కీழ్ నాలు గుణఙ్గళుమ్ - సృష్టిక్కుఉప్పాయిరుక్కుమ్. మేల్ నాలు గుణఙ్గళుమ్- ప్రాప్యత్తుక్కుఉప్పా యిరుక్కుమ్. కారణమాయ్, ప్రాప్యమానవస్తువితే ప్రాపకమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇకపై, భగవానుని శ్రీచరణాలలో శరణుపొందడానికి అనుగుణంగా, సృష్టిమొదలు పురుషార్థాలకు అవధి అయిన కైంకర్యంవరకు మధ్యలో ఉండే అన్నీ అతని అధీనాలే- అని అంటున్నారు, ఎనిమిది స్వభావాలను తెలిపే సంబోధనలను ప్రయోగించడం ద్వారా.

(సత్యకామ) - చేతనుల శరీరసంబంధానికి మూలమైన సృష్టికి సాధనంగా ఉండే నిత్యవస్తువులను కలవాడు- అని భావం.

(సత్యసంకల్ప)- భగవానుడు సృష్టిచేయాలని సంకల్పించే సంకల్పం అమోఘ మైనదనిభావం. రిక్తంకాని - విఫలం కాని - లోక నిర్మాణరూపసంకల్పాన్ని కలవాడు. గుణచూర్ణికలో ఇంతకుముందే ఈ రెండు స్వభావాలు ప్రస్తావింపబడ్డాయి. ఇక్కడ మళ్ళీ పల్కడం పునరుక్తి కదా? అని అంటే, అక్కడ ఇటువంటి గుణాలున్నాయి- అని తెలుపబడడం కోసం ప్రస్తుతింపబడ్డాయి. ఇక్కడ, సృష్టికి ఉపయోగించే గుణాలుగా అనుసంధింపబడుతున్నాయి. కనుక, పునరుక్తి లేదు.

(పరబ్రహ్మభూత) - "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత" (ఛాందో-6-2-3) (ఆ పరబ్రహ్మ నేనే పలు వస్తువులుగా కాగలను" అని సంకల్పించింది.

అది తేజస్సును సృష్టించింది) అనే రీతిలో స్థూలమైన జగత్తును శరీరంగా కల్గి విస్తృతిని పొందినవాడా! అని దీని అర్థం. కారణదశలో సూక్ష్మచిద చిద్విశిష్టుడైన పరమాత్మయే కార్యదశలో స్థూలచిదచిత్తులతో కూడిన పరబ్రహ్మగా అవుతున్నాడు కదా!

(పురుషోత్తమ) - **"పురుషాణాముత్తమః"** అని దీని వ్యుత్పత్తి (పురుషులందఱి కంటే గొప్పవాడు) **"పురుషాణామ్"** అనే బహువచనానికి ద్వారా బద్ధ-ముక్త - నిత్యులనే మూడు విధాలైన చేతనులకంటే ఇతడు గొప్పవాడు- అని భావం. **"పురుషః, ఉత్ పురుషః, ఉత్తరపురుషః, ఉత్తమ పురుషః"** అని పురుషులు నాల్గు విధాలు. జ్ఞానశూన్యమైన అచిత్తు కంటే విలక్షణులైన సంసారజీవులు పురుషులనబడతారు. సంసారంలో నుండి విముక్తిని పొందినందువల్ల సంసారి పురుషులకంటే గొప్పవారైన ముక్తులు ఉత్పురుషులనబడతారు. ఏనాడూ సంసారసంబంధం లేనందువల్ల ముక్తపురుషులకంటే గొప్పవారైన నిత్యులు ఉత్తరపురుషులనబడతారు. ఆ నిత్యసూరులను కూడ పాలించేవాడు కనుక, వారి కంటే గొప్పవాడైన సర్వేశ్వరుడు ఉత్తమపురుషుడనబడతాడు.

బద్ధులు హేయమైన శరీరంతో కూడినవారై ఉంటారు. ముక్తులు విరజానదిలో స్నానమాడిన తరువాత ఆ నైచ్యాన్ని వీడి, ఆవలి గట్టును చేరుతారు. నిత్యులు ఏనాడూ ఈ హేయశరీరాన్ని లేనివారై ఉంటారు. కాని, వీరు ఇతరుల నైచ్యాలను పోగొట్టగల్గినవారు కారు. ఈశ్వరుడు తాను హేయరహితుడే కాక, ఇతరుల దోషాలను కూడా పోగొట్టగల్గిన హేయప్రతిభటుడై ఉంటాడు. అతడు మూడు విధాలైన చేతనులలో అచేతనాలలో అంతరాత్మగా ఉన్నా, వాటి దోషాల గంధం కూడా తనకు సోకకుండా ఉండేవాడై, భక్తుల దోషాలను పోగొట్టగల్గినవాడై ఉంటాడు. **"పురుషోత్తమ"** అనే ఈ పదంతో పలు విధాలైన లోకాన్ని వ్యాపించినవాడై, ధరించేవాడై, దానికి స్వామియైనందువల్ల కల్గి ఉండే అతిశయం తెలుపబడుతున్నది. ఇటువంటి వైలక్షణ్యాలతో వెలిగేవాడని భావం. లేక, **"పురు-బహు, సనోతి- దదాతి ఇతి పురుషః"** (అధికంగా ఇస్తాడు కనుక, పురుషుడనబడు తున్నాడు.) అనే వ్యుత్పత్తిద్వారా తనచే సృష్టింపబడిన బ్రహ్మాదులకు వారు కోరే పురుషార్థాలను ఇస్తాడు కనుక, అధికంగా ఇచ్చేవారిలో చాలా గొప్పవాడని కూడా చెప్పవచ్చు.

(మహావిభూతే) - ఇతఃపూర్వమే నిత్యవిభూతిని, లీలావిభూతిని ప్రస్తావించారు. కూడా "శ్రీవైకుంఠనాథ" అని నిత్యవిభూతిని ప్రస్తావించబోతున్నారు. మధ్యలో ఇక్కడ కూడా పల్కడం పునరుక్తి కాదా ? అని అంటే, ఉభయవిభూతులను కలవాడు-

అని తెలుపడంకోసం, పూర్వం రెండు విభూతులు ప్రస్తావింపబడ్డాయి. అన్యప్రయోజనాన్ని ఆశించనివారికి ఆ విభూతులను అనుగ్రహిస్తాడు భగవానుడు- అని తెలుపడంకోసం ఉభయవిభూతులను భక్తులకు అనుగ్రహించే స్వభావాన్ని కలవాడు- అని ఇక్కడ తెలుపబడుతున్నది. దీనికి పిమ్మట, కైంకర్యం చేయడానికి తగిన దేశం- అని ప్రయోజన రూపంగా ఉండే నిత్యవిభూతి తెలుపబడుతున్నది. అందువల్ల పునరుక్తి దోషం లేదు.

(శ్రీమన్) - లక్ష్మీదేవితో నిత్యం కలసి ఉండేవాడా !- అనిభావం. భక్తులకు ఇచ్చిన నిత్యవిభూతిలో పరమభోగ్యం సాక్షాత్కరించే దివ్యదంపతులను ఈ పదం తెల్పుతున్నది. అక్కడ ఈ ఇరువురు కలసి ఉండే సన్నివేశంలోకదా కైంకర్యం చేయబడుతుంది. "వైకుంఠే తు పరే లోకే శ్రియా సార్ధం జగత్పతిః, ఆస్తే విష్ణురచింత్యాత్మా భక్తైర్భాగవతై స్సహ" (గొప్ప లోకమైన వైకుంఠంలో జగత్పతి, భావించడానికి సాధ్యం కాని స్వరూపాన్ని కలవాడైన విష్ణువు, భక్తులతో, భాగవతులతో కూడినవాడై శ్రీదేవితో కూడి వేంచేసి ఉంటాడు) అని చెప్పబడుతున్నది కదా ! "ఏవం సర్వవిలక్షణస్య సర్వజగన్నియంతుః జగద్వ్యాపారలీలాయాః స్వవల్లభా సామరస్యమభిప్రేత్యాహ- శ్రీమన్ -ఇతి" అని దేశికభాష్యం.

(నారాయణ) - అంతు లేని కల్యాణగుణాలను కలవాడై, పూర్ణుడై ఉండి, కైంకర్యాలను స్వీకరిస్తాడు- అని భావం. "నార" శబ్దం సకలగుణాలను తెలుపుతుంది. కనుక, "శ్రీమన్, నారాయణ" అని అన్నందువల్ల లక్ష్మీదేవి, భగవానుడు అనే మిథునమే ప్రాప్యం- అని తెలుపబడింది.

(శ్రీవైకుంఠనాథ) - కైంకర్యాన్ని స్వీకరించడంకోసమే నిర్మింపబడ్డ పరమపదంలో నాథుడై ఉండి, కైంకర్యాన్ని స్వీకరించేవాడు- అని భావం. ఇంతవరకు ప్రస్తావింపబడిన ఎనిమిది గుణాలలో, "పురుషోత్తమ" అనే పర్యంతం చెప్పబడ్డ నాల్గు గుణాలు సృష్టికి అంగభూతాలు. తరువాత "శ్రీవైకుంఠనాథ" అనే పర్యంతం గల నాల్గు గుణాలు పరమపదంలో ఒక దివ్యమిథునమే ఆశ్రయణీయం- అని తెల్పుతున్నందున ప్రాప్యానికి అంగమై ఉంటాయి. జగత్కారణమై, ప్రాప్యమై ఉండే వస్తువే కదా ప్రాప్యం.

ఈ ఎనిమిది పదాలకు శ్రుతప్రకాశికాచార్యులవారు వ్యాఖ్యానాన్ని ఈ క్రింది విధంగా చేశారు.

ఇంతవరకు తెలుపబడ్డ గొప్పతనాలను తెలిపే ఎనిమిది తిరునామాలను ఇక ప్రస్తావిస్తున్నారు, "సత్యకామ" - అని ప్రారంభించి, "సత్యకామ" అనే పదం నిత్యవిభూతితో కూడినవాడని తెల్పుతున్నది. "సత్యసంకల్ప" అనే పదం లీలావిభూతితో కూడి ఉండడాన్ని తెల్పుతున్నది. "సత్యసంకల్ప" అని అన్నందున లోకానికి నిమిత్తకారణం- అని సిద్ధిస్తున్నది. నిమిత్తకారణమై ఉండడమే కాక, లోకానికి ఉపాదాన కారణంగాను ఉంటున్నాడు- అనే విషయాన్ని "పరబ్రహ్మభూత" అనే తిరునామం తెల్పుతున్నది. లోకానికి ఉపాదానకారణమైనా, చేతనాచేతనాలలో ఉండే దోషాలు సంక్రమించనివాడు- అని "పురుషోత్తమ"- అనే తిరునామం తెల్పుతున్నది. ఇతడు ఉపాదాన కారణమై ఉంటే జగత్తుకంటే విలక్షణుడై ఉండడం ఏవిధంగా సాధ్యం ? అనే సందేహాన్ని "మహావిభూతే" అనే సంబోధన తీరుస్తున్నది, ఈ లోకం భగవానునకు శరీరంగానే ఉన్నందున లోకంకంటే ఇతడు విలక్షణుడు- అని భావం. ఉభయవిభూతికి శేషియై ఉండడం లక్ష్మీదేవి, భగవానుడు- అనే ఇరువురికి సమానం అనే విషయం. "శ్రీమన్!" అనే తిరునామం ద్వారా తెలుస్తున్నది. "మహావిభూతే !" అనే తిరునామంతో ఉభయవిభూతులు ఇతనికి శరీరం- అని తెలుపబడినదానిని వివరించి, లీలావిభూతిలోని దోషాలతో స్పృశింపబడడు- అని సిద్ధించడంకోసం లీలావిభూతిని శరీరంగా కలవాడనే విషయాన్ని "నారాయణ" అనే తిరునామం తెల్పుతున్నది- **"నరాజ్జాతాని తత్త్వాని నారాణీతి తతో విదుః తాన్యేవ చాయనం తస్య తేన నారాయణః స్మృతః"** (భార.ఆను-186-7) (నరుడనబడే భగవానునివల్ల తత్త్వాలన్నీ పుట్టినవి. అందువల్ల వాటిని నారాలని అంటారు. అవే అతనికి అయనం- ఆశ్రయం. కనుక అతడు నారాయణుడని అనబడుతున్నాడు) అనే నిర్వచనం ఇక్కడ అనుసంధేయం. నిత్యవిభూతితో కూడినవాడనే విషయాన్ని "వైకుంఠనాథ" అనే తిరునామం తెల్పుతున్నది. "కుఠి-గతిప్రతిఘాతే" అనే ధాతుపాఠాన్నిబట్టి "కుఠి" ధాతువు గతి నిరోధాన్ని తెల్పుతుంది. "గతి" అనేది బుద్ధిని కూడా సూచిస్తుంది కనుక, అజ్ఞానాన్ని నిరోధించే కర్మ మొదలైనవానిని లేని నిత్యసూరులు వికుంఠులు అనబడతారు. వారుండే దేశం వైకుంఠం. దానికి నాథుడు వైకుంఠనాథుడు. ఇంతవరకు ఈ ఎనిమిది తిరునామాలకు శ్రుతప్రకాశికాచార్యుల వారి వ్యాఖ్యానం వివరింపబడింది.

మూలము

అపార కారుణ్య సౌశీల్య వాత్సల్యౌదార్యైశ్వర్య సౌన్దర్యమహోదధే! అనాలోచిత విశేషాశేషలోకశరణ్య! ప్రణతార్తిహర!

అపారకారుణ్యసౌశీల్యవాత్సల్య+ఔదార్య+ఐశ్వర్య సౌందర్య మహోదధే= అంతు లేని కరుణ, శీలగుణం, వాత్సల్యం, ఔదార్యం, ఐశ్వర్యం, సౌందర్యం- అనే ఈ గుణాలకు గొప్ప సముద్రంవంటివాడా! అనాలోచిత విశేష+అశేషలోక శరణ్య = తను ఆశ్రయించినవారి జన్మ-వృత్త-జ్ఞానాలలోని తారతమ్యాన్ని చూడకుండా, ఎటువంటి వారైనా తనను సమీపించి ఆశ్రయించే టట్లుగా అందటికి రక్షకుడైనవాడా!, ప్రణతార్తిహర = ఆశ్రయించినవారి ఆర్తిని తీర్చేవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనన్తరమ్, ఆశ్రయణీయత్వత్తిల్ ప్రకృష్టోపకారకజ్ఞాన గుణజ్ఞై చ్చొల్లుకిఱతు.

(అపారకారుణ్యేత్యాది) కారుణ్యమాకిఱతు- కృపై. అతాకిఱతు- పరదుఃఖాసహిష్ణుత్వమ్. ఇతు- అపారమాకైయావతు - "యది వా రావణ స్స్వయమ్" *ఎన్ఱ అవనళవుమ్ శెల్లుకై. అజ్ఞనన్ఱియే, ఎన్నళవుమ్ వర వెళ్ళమ్ కోక్కుమ్ గుణమెన్నవుమామ్.

(సౌశీల్య) ఉయర్న్ద తాన్ తాళ్‌న్దవర్‌కళోడు వన్దు కలవానిన్ఱాల్, "ఇవన్ నమ్ముడైయాన్" ఎన్ఱ పురైయఱ క్కలక్కలామ్బడియిరుక్కై. ఇతుక్కు అపారత్వమావతు- దేవమనుష్యాద్యవతారజ్ఞళ్‌పోలన్ఱిక్కే మత్స్యకూర్మాద్యవతారజ్ఞలిలుమ్, ఇనై నమ్ముడైయతెన్ఱిరుక్కైయుమ్, తానుమ్ అవ*న్‌ర్‌*పిలే ఒన్ఱాయిరుక్కైయుమ్, "ఇవ*న్‌ర్‌*పిలే నామొన్ఱు" ఎన్ఱ నినైత్తిరుక్కైయుమ్. "అహం వో బాన్ధవో జాతః", "ఆత్మానం మానుషం మన్యే".

(వాత్సల్య) వాత్సల్యమావతు-ప్రేమత్తాలే ఆశ్రితగతమాన దోషముమ్ గుణమాక త్తో*న్‌ర్‌*రుకై. "కున్ఱనైయ కు*న్‌ర్‌*ఱమ్ శెయినుమ్ కుణమ్ కొళ్ళుమ్". ఇతుక్కు అపారత్వమావతు- ఆశ్రితరళవన్ఱిక్కే, "రిపుణా మపి వత్సలః" ఎన్ఱ శత్రుక్కళ్ పక్కలిలుమ్ వాత్సల్యమ్ మాఱాతిరుక్కై. అప్పడి యిరుక్కైయానాల్, పైయల్‌తలైమై అఱుత్తువిడువానెన్? ఎన్ఱిల్, అవర్‌కళ్ పక్కలిలుమ్ అవస్బడియిల్ కుఱైయిల్లై. అతువుబ్భూడ జీవియాతపడియిఱే ఇమ్మహాపాపికళ్ శూళ్‌త్తుక్కొణ్డపడి. అజ్ఞనన్ఱియే, తలైయఱుక్కై తానుమ్ వాత్సల్యమాకవుమామ్. ఎజ్ఞనే ? ఎన్ఱిల్, కళైయిడ క్కొడుత్త కోలై క్కొణ్డు ప్రజై కణ్ణై క్కలక్కిక్కొళ్ళుక్కాల్, కైయిల్ కోలై వాజ్గి యిట్టు వైక్కుమ్ తాయై ప్పోలే.

* పాఠాంతరం : ఎన్నుమళవుమ్ శొల్లుకై

(ఔదార్య) ఔదార్యమావతు - ఆశ్రితర్‌క్కు స్వరూపానురూపమాన అపేక్షితఙ్గళై త్తన్పేఱాక క్కొడుక్కై. ఇతుక్కు అపారత్వమావతు- ఆశ్రితర్‌క్కెల్లామ్ శెయ్‌తాలుమ్ ఒన్ఱుమ్ శెయ్‌తిలనాక ఎప్పోతుమ్ నెఞ్ఞాఅల్ పట్టుక్కొణ్డిరుక్కై. "ఋణం ప్రవృద్ధమివ", "ఉన్నడియార్‌క్కెన్ శెయ్‌వన్? ఎన్ఱే యిరుత్తి".

(ఐశ్వర్య) ఐశ్వర్యమావతు- అర్థికళ్ అర్థిత్తవై యెల్లామ్ కొడుక్కుమ్బడియాన అడియుడైమై. ఇతుక్కు అపారత్వమావతు- అవ్వడియుడైమైతాన్- ఇవ్వళవు ఎన్ఱిరుక్కైయన్ఱిక్కే, కొడుక్కక్కొడుక్క మేన్మేలనవళర్‌న్దుకొడు శెల్లుకై.

(సౌన్దర్యమహోదధే) సౌన్దర్యమావతు- అழகు. ఇతుక్కు అపారత్వమావతు- "పుంసాం దృష్టిచిత్తాపహారిణమ్" ఎన్గిఅవడియే శరకిలైతిట్టికళాన ఋషికళై యుఱ్ఱాడ మడలెడుక్క ప్రణ్ణపరిరాయిరుక్కై. అనుకూలరైయే యన్ఱియే ప్రతికూలైయాన శూర్పణఖిపోల్వారైయుమ్ మడలెడుక్కప్రణ్ణుకై- ఎన్ఱుమామ్.

(అనాలోచితవిశేషా శేషలోకశరణ్య) జన్మవృత్తజ్ఞానఙ్గళ్ పారాతే, ఇరున్దతే కుడియాక శరణవరణార్హనానవనే!

(ప్రణతార్తిహర) ఇప్పడి అధ్యవసిత్త ఆశ్రితరుడైయ ఆర్తియై ప్పోక్కుమవనే!

ఆంధ్రవివరణం (భావదీపిక)

తరువాత, భగవానుడు ఆశ్రయణీయుడైనపుడు మిక్కిలి సహాయపడే గుణాలు తెలుపబడుతున్నాయి. "ఏవ ముపాయోపేయత్వసాధారణాకారా ఉక్తాः, అథ ఉపాయత్వైకాంతగుణా ఉచ్యంతే"- "ఇంతవరకు ఉపాయానికి, ఉపేయానికి సాధారణమైన గుణాలు తెలుపబడ్డాయి. ఇక, ఉపాయానికే అసాధారణాలైన గుణాలు చెప్పబడుతున్నాయి"- అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్యానావతారిక.

(అపారకారుణ్యసౌశీల్యవాత్సల్య- ఔదార్యైశ్వర్య సౌందర్యమహోదధే) - అంతు లేని కరుణ, సౌమ్యం, వాత్సల్యం, ఔదార్యం, ఐశ్వర్యం, సౌందర్యం- మొదలైన వానికి గొప్ప సముద్రమై ఉండేవాడా! అని భావం. వీటిలో కారుణ్యం అనేది కృప. అంటే - ఇతరుల దుఃఖాన్ని సహించలేని గుణం. ఇది అంతు లేకుండా ఉండడమంటే- "ఆనయైనం హరిశ్రేష్ఠ! దత్తమస్యాభయం మయా, విభీషణో వా సుగ్రీవ! యది వా రావణः స్వయమ్" (రామా-యుద్ధ-18-34) (వానరులలో గొప్పవాడవైన సుగ్రీవా! ఇతనిని పిలుచుకొనిరా ఇతడు విభీషణుడైనా, రావణుడైనా, ఇతనికి నేను అభయం ఇస్తున్నాను) అని తీరని అపరాధాన్ని చేసిన రావణునిపట్ల కూడా పొంగి పొర్లే రీతిలో

ఉండడం. ఆవిధంగా కాకుండా, "కరుణను చూపరాని నావరకుకూడా ప్రవహించి పొంగి పొర్లేటట్లుండడం" అని గుణాలకు అన్నిటికీ సమానవిశేషణమైన అపారశబ్దాన్ని శ్రీసుదర్శనభట్టర్ వివరించారు. "కారుణ్యాద్యగోచరే మయ్యపి కార్యకరం కారుణ్యాదికమితి అపారశబ్దస్య భావః"- అని అచటిసూక్తి.

(సౌశీల్య) - ఉన్నతుడు అధములతో కలసి వర్తిస్తే, "ఇతడు మనవాడు" అనే రీతిలో తేడా లేకుండా వారితో కలసిపోయి ఉండడం. ఇది అపారంగా ఉండడం అంటే- దేవ, మనుష్యాది ఉన్నత జాతులలో మాత్రమే కాకుండా, నీచజాతులైన మత్స్య, కూర్మ, వరాహాది జాతులలో అవతరించినప్పుడు కూడా, మిగిలిన మత్స్యాలు, కూర్మాలు, వరాహాలు మొదలైనవి ఈ మత్స్యరూపం, లేక, కూర్మ రూపం, లేక, వరాహరూపం మొదలైనవి మనకు చెందినవే -అని భావించే రీతిలో ఉండడం, "తాను కూడా వాటిలో ఒకటిగా కలసి పోవడం, "వాటిలో నేను ఒకడను" అని భావించడం. **"నాహం దేవో న గంధర్వో న యక్షో న చ పన్నగః, అహం వో బాంధవో జాతో నైతత్ చింత్యమితోఽన్యథా"** (విష్ణు.పు.5-13-12) (నేను దేవుడను కాను, గంధర్వుడను కాను, యక్షుడను కాను, పన్నగుడను కాను, నేను మీకు బంధువునై జన్మించాను. నా ఈ జన్మను ఇంతకంటే వేఱుగా భావించవద్దు) - అనే శ్రీవిష్ణుపురాణ శ్లోకం కూడా అనుసంధేయం.

(వాత్సల్య) - వాత్సల్యమంటే- ప్రేమవల్ల భక్తులలో ఉండే దోషాలను గుణాలుగా గ్రహించే గుణం. **"కుణ్టనైయ కుణ్రమ్ శెయినుమ్ కుణమ్ కొళ్ళుమ్"** (కొండలనదగిన పాపాలను చేసినా వాటిని గుణాలుగా గ్రహిస్తాడు) (ముదల్ తిరు-41), **"శెయ్ద కుణ్రమ్ నణ్రమాకవే కొళ్"** (తిరుచ్చంద-111) (చేసిన దోషాలను గుణాలుగానే గ్రహించు) అని చెప్పబడింది కదా. ఇది అపారంగా ఉండడమంటే- **"సఖే ! రాఘవ ! ధర్మజ్ఞ! రిపూణామపి వత్సల !, అభ్యనుజ్ఞాతు మిచ్ఛామి గమిష్యామి యథాగతమ్"** (రామా-యుద్ధ-50-56) (మిత్రమా ! రఘుకులంలో పుట్టినవాడా ! ధర్మాన్ని తెలిసినవాడా ! శత్రువులపట్ల కూడా వాత్సల్యాన్ని కలవాడా ! నీ అనుమతిని తీసికొనగోరుతున్నాను. వచ్చిన రీతిలో పోయి వస్తాను) అనే రీతిలో శత్రువులలో కూడా దోషాలను గుణాలు గ్రహించడం. ఆవిధంగా అయితే, శత్రువైన రావణుని శిరస్సును ఖండించి, అతనిని వధించడానికి ఏమి కారణం ? అని అంటే, శత్రువుల విషయంలో కూడా అతడు వాత్సల్యగుణాన్ని చూపిస్తూనే వచ్చాడు. కాని, అది ఉపయోగపడనట్లుగా వారు ప్రవర్తించారు. అందువల్ల శ్రీరాముని వాత్సల్యగుణంలో

కొఱత లేదు. ఆ విధంగా కాకుండా, "వారి శిరస్సును ఖండించడంకూడా వాత్సల్య గుణంవల్ల సంభవించింది" అని కూడా చెప్పవచ్చు. ఏవిధంగా? అంటే, బిడ్డకు ఆడుకోవడంకోసం ఇచ్చిన సాధనాన్ని ఆ బిడ్డ తన కంటిలో పొడుచుకోవడానికి ప్రయత్నిస్తే, దానిని అతని చేతిలో నుండి తీసి పారవేసే తల్లివలె, ఇతడు కూడా పాపాలను చేయడానికి ఉపయోగించే శరీరాన్ని సంహరించడం వాత్సల్యంవల్ల సంభవించినదే.

(ఔదార్య) - ఔదార్యమంటే, భక్తుల స్వరూపానికి తగిన కోరికలను ఇచ్చేటపుడు, తన అభీష్టం నెఱవేరినట్లుగా ఇవ్వడం. అది అపారంగా ఉండడమంటే- "భక్తులకు ఆన్నీ ఇచ్చినా, "ఏమీ చేయలేదే !" అని ఎల్లప్పుడూ మనస్సులో కొఱత పడడం. **"గోవిందేతి యదాక్రందత్ కృష్ణా మాం దూరవాసినమ్, ఋణం ప్రవృద్ధమివ మే హృదయాన్నాపసర్పతి"** (ద్రౌపది దూరంలో ఉండే నన్ను ఉద్దేశించి **"గోవిందా!"** అని చేసిన ఆక్రందన నా హృదయం నుండి వడ్డీతో పెరిగిన ఋణం వలె తొలగిపోవడం లేదు) అని, **"ఉన్నడియార్క్కు ఎన్ శెయ్వన్? ఎన్నే యిరుత్తి నీ"** (పెరియతిరు- 53) (నీ దాసులకు ఇంకా ఏమి చేయాలి? అని నీవు భావిస్తూ ఉంటావు) అనే సూక్తులలో ఇది అనుసంధేయం.

(ఐశ్వర్య) - ఐశ్వర్యమంటే- ఆశపడి ప్రార్థించినవారు ప్రార్థించినవానిని అన్నిటినీ ఇవ్వగల్గిన సంపదను కల్గి ఉండడం. అది అపారంగా ఉండడమంటే- ఈ సంపద పరిమితంగా ఉండడం కాకుండా, ఇచ్చే కొలదీ ఇంకా ఇంకా వృద్ధిచెందేదై ఉండడం. "సంసారులు తమ రక్షణను తామే అడ్డుపెట్టినా, స్వతంత్రుడై, తానే వారిని వశీకరించుకొని నియమించి, రక్షించగల్గినవాడై ఉండడం- ఐశ్వర్యం. ఇక్కడ ఐశ్వర్యమనేది నియమనస్వభావాన్ని తెల్పుతున్నది- అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(సౌందర్యమహోదధే) - సౌందర్యమంటే- అందం. ఇది అంతు లేనిదై ఉండడం అంటే- **"రూపౌదార్యగుణైః పుంసాం దృష్టిచిత్తాపహారిణమ్"**, (రామా-అయో-3-29) (రూపసౌందర్యం, ఔదార్యం, మిగిలిన కల్యాణగుణాలు మొదలైన వానితో పురుషుల నేత్రాలను, మనస్సును అపహరించేవాడైన శ్రీరాముని) అనే రీతిలో శుష్కపత్రాలను (ఎండుటాకులను) తిని జీవించే ఋషులు సైతం ప్రేమాధిక్యంతో అతనిని పొందడం కోసం మడల్ ఎత్తే (స్వరూపవిరుద్ధమైన ప్రయత్నాన్ని సైతం చేసేటట్లుగా ఉండడం.) **"జితం తే పుండరీకాక్ష"** (జితంతే-1) (పుండరీకాక్షా ! నీచే

ఈ ఆత్మ జయింపబడింది) అని అనుకూలురను మాత్రమే కాక, విరోధులైన శూర్పణఖ వంటివారినికూడా ప్రేమాధిక్యంతో అవధి దాటిన కార్యాన్ని చేసేటట్లుగా చేయడం - అనికూడా చెప్పవచ్చు. "మహోదధే" అనే పదానికి "ఈ గుణాలు అన్నిటికి గొప్ప సముద్రమై ఉన్నవాడా!" అని అర్థం. "సంసారుల మనస్సును ఆకర్షించడంలో ఉపాయంగా సౌందర్యం తెలుపబడింది. "సంసారిచిత్త వశీకరణోపాయతయా సౌందర్యముక్తమ్" అని శ్రీశ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య.

ఈ గుణాలను కలవాడై ఉండడానికి గల ప్రయోజనాన్ని ఇకపై తెలుపు తున్నారు.

(అనాలోచితవిశేషాశేషలోకశరణ్య) - "విశేష" పదం జన్మ, వృత్తం, జ్ఞానం మొదలైన గుణాలు- ఇత్యాదులను సూచిస్తుంది. ఈ విశేషాలలోని తారతమ్యాలను చూడకుండా చేతనులందఱికి ఉపాయంగా ఆశ్రయించదగినవాడా! అని దీని భావం. "లోకస్తు భువనే జనే" (అమర-3-3-2) (లోకశబ్దం లోకాన్ని, మానవులను తెలుపు తుంది) అనే వచనానుసారం లోకశబ్దం ఇక్కడ చేతనవాచి.

(ప్రణతార్తిహర) - ఈ విధంగా అతనినే ఉపాయంగా నిశ్చయించుకొన్న భక్తుల క్లేశాలను పోగొట్టేవాడా! అని అర్థం. "స్వస్యైవంవిధబుద్ధియోగప్రదం వరదమభిప్రేత్యైవ ముక్తమ్"- "తమకు ఇటువంటి నిశ్చయాన్ని కల్గించిన కంచి వరదరాజస్వామిని మనస్సులో భావించి ఆ స్వామి తిరునామమైన ఈ పదం ఇక్కడ అనుసంధిపబడింది" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

మూలము

ఆశ్రితవాత్సల్యైకజలధే ! అనవరతవిదితనిఖిల భూతజాతయాథాత్మ్య! అశేషచరాచరభూత నిఖిలనియమననిరత ! అశేష చిదచిద్వస్తుశేషిభూత!

ఆశ్రితవాత్సల్య +ఏకజలధే = ఆశ్రితుల దోషాలను అన్నిటిని గుణాలుగా గ్రహించడమనే వాత్సల్యగుణానికి అద్వితీయ సముద్రంవంటివాడా! అనవరత విదితనిఖిలభూత జాతయాథాత్మ్య = సకలవస్తువులయొక్క వాస్తవతత్వాన్ని ఎల్లప్పుడు తెలిసికొనేవాడా! అశేషచరాచరభూత నిఖిలనియమన నిరత = జంగమస్థావరాత్మకమైన సకల పదార్థాలను నియమించడంలో ఎల్లప్పుడు ఆసక్తుడవై ఉండేవాడా!, అశేషచిదచిద్వస్తుశేషిభూత = సకలచేతనా చేతనాలకు శేషి అయినవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఆశ్రితవాత్సల్యైకజలధే) కీழ్ చ్చొన్న గుణజ్ఞశిల్లామ్ ఒరుతలైయానాలుమ్ అవనిర్‌ది ఎల్లామ్ కీழ్‌ప్పడుత్తుమ్బడియాన నివధికవాత్సల్యత్తైయుడైయవనే!- "నికరిల్ పుకழ్ాయ్" ఎన్గిఱపడియే. ఆక, కీழ్ ఆశ్రయణార్హత్తై శొల్లి, ఆశ్రితరుడైయ ఆర్తియై ప్పోక్కుమవనెన్ఱు శొల్లి, అతుక్కు అడియాన వాత్సల్యమ్ శొల్లినిర్‌ది.

(అనవరతవిదితనిఖిలభూతజాతయాథాత్మ్య) సత్తాయోగిసకల పదార్థజ్ఞళిను డైయ ఉణ్మైయై ఎప్పోతుమొక్క అఱియుమవనే! ఇత్తాల్ - "అనుత్తమమాన పాత్ర" మెన్ఱు నాన్ ఎన్‌పడి శొల్లవేణ్డావితే -ఎన్గిఱార్.

(అశేషచరాచరభూతనిఖిలనియమననిరత) జఙ్గమస్థావరాత్మకమాన సకల పదార్థజ్ఞళుక్కుమ్ సర్వకాలత్తిలుమ్ సర్వనియన్తావానవనే! ఇత్తాల్ - ఉనక్కు అవిధేయమాయిరుప్పతొన్ఱుణ్డాకిలితే ఎనక్కు ఇழుక్క వేణ్డువతెన్నై. బద్ధనానవనోడు, బన్ధకమాన ప్రకృతియోడు వాశియఱ నీ ఇట్ట వழక్కన్ఱో- ఎన్గిఱార్.

(అశేషచిదచిద్వస్తుశేషిభూత) సకలచేతనాచేతనజ్ఞళుక్కుమ్ శేషియానవనే! ఇత్తాల్- ఎన్ కార్యమ్ ఉన్ పేఱాకచ్చెయ్య వేణ్డుమ్ సమ్బన్ధముడైయవనల్లైయో? ఎన్నై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"ఆ స్వామిలో విశేషంగా ప్రకాశిస్తున్నది, తమ పట్ల గొప్పగా కార్యకరమైనదైన వాత్సల్య గుణాన్ని మళ్ళీ అనుగ్రహిస్తున్నారు. ఉపాయత్వానికి అంగమైన గుణాలలో వాత్సల్యగుణమే తమ వద్ద గొప్పగా ఉపయోగించింది- అని వీరి అభిప్రాయం"- అని శ్రీసుదర్శనభట్టర్ అవతారికావచనం.

(ఆశ్రితవాత్సల్యైకజలధే) - పూర్వం పల్కిన గుణాలు అన్నీ ఒక వైపు ఉంచితే, వాటిని అన్నిటినీ మించి ఉండే అంతు లేని వాత్సల్యగుణాన్ని కలవాడా! అని భావం. "నికరిల్ పుకழ్ాయ్ !" (తిరువాయ్- 6-10-10) (సాటిలేని వాత్సల్య గుణాన్ని కలవాడా !) అని నమ్మాழ్వార్లు ఈ గుణం సాటి లేనిదని అన్నారు కదా! ఈ విధంగా ఇంతవరకు భగవానుడు ఆశ్రయణీయుడు- అనేదానికి తగిన గుణాలను పల్కి, భక్తుల క్లేశాలను పోగొట్టేవాడు- అని పల్కి, దానికి కారణమైన వాత్సల్యగుణాన్ని గూర్చి పలికారు.

"నేను వాత్సల్యగుణాన్ని కలవాడను అయినా, నన్ను ఆశ్రయించడానికి మీరు ఏమైనా సాధనానుష్ఠానాన్ని చేయవలసి ఉన్నదికదా" అని భగవానుని అభిప్రాయంగా భావించి, ఇకపై పల్కుతున్నారు.

(అనవరతవిదితనిఖిలభూతజాత యాథాత్మ్య) - సత్తను పొందిన అన్ని వస్తువుల యొక్క యథార్థస్థితిని ఎల్లప్పుడు ఒకే రీతిలో తెలిసికొనేవాడా! - అని భావం. "**తవ సార్వజ్ఞం న కతిపయవిషయమ్, నాపి కాదాచిత్కం చ, కథం మమాశక్తిత్వమవిదితమితి భావః**"- "నీ జ్ఞానం ఏదో కొంతమందిని ఉద్దేశించినది కాదు. అందటిని ఉద్దేశించినది. ఎల్లప్పుడు ఉండేది. ఆ విధంగా ఉన్నప్పుడు, నేను దేనినీ చేయడానికి శక్తి కలవాడను కాను - అని నీవు తెలియలేవా!" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య. "**నిమజ్జతోఽనంతభవార్ణవాంతః చిరాయ మే కూల మివాసి లబ్ధః, త్వయాఽపి లబ్ధం భగవన్! ఇదానీమనుత్తమం పాత్రమిదం దయాయాః**" (స్తోత్రరత్నమ్ -24) (భగవన్! దేశ-కాల-వస్తు పరిచ్ఛేదరహితుడైనవాడా! సంసారమనే కడలిలో చిరకాలంగా మునిగి ఉండే నాకు తీరం వలె నీవు లభించావు. నీకుకూడా ఇపుడు నీ దయకు గొప్ప పాత్రంగా ఈవస్తువు దొరికింది అనే రీతిలో నేను ఆకించనుడను. ఏ సాధనానుష్ఠానాన్ని చేయగలవాడను కాను- అని నీకు చెప్పనక్కరలేదు కదా!" అని భావం.

"మీ వద్ద అనుకూలవృత్తి ఏదీ లేకపోయినా, మీరు ప్రతికూలురుగా ప్రవర్తించడంనుండి విరమించి ఉండాలి కదా" అని భగవానుని అభిప్రాయంగా తలచి ఇక, పల్కుతున్నారు.

(అశేషచరాచరభూతనిఖిలనియమనవిరత) - "**తన్నివృత్తిరపి త్వదాయత్తేతి భావః**"- (నేను ప్రతికూలుడుగా ఉండే స్థితినుండి నివర్తింపజేయడం కూడా నీ బాధ్యతయే కదా)- అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. చరాచరాలైన అన్ని వస్తువులకు, అన్ని కాలాలలోను అన్నివిధాలైన నియమనాలను చేసేవాడా!- అని భావం. దీనివల్ల "నీచే నియమింపబడనిది ఏదయినా ఉంటే కదా, నా ప్రాతికూల్యం వల్ల నేను కోల్పోవలసి వస్తుంది. ఈ సంసారంలో బంధింపబడ్డ నేను, కట్టిపడవేసే ప్రకృతి, కార్యమైన శరీరం - అంతా నీ అధీనం. అందువల్ల ప్రతికూలుడనైన నన్ను అనుకూలునిగా చేయడం కూడా నీ బాధ్యతయే" అని భావం. మిమ్ములను రక్షించడం నాకు ఆవశ్యకమా!- అని అంటే-

(అశేషచిదచిద్వస్తుశేషిభూత) -సకలచేతనాచేతనాలకు నీవు స్వామివి కనుక, నీ సొత్తు అయిన నా కార్యం నీ ప్రయోజనంగా భావించి చేయాలి - అని భావం.

మూలము

నిఖిలజగదాధార ! అఖిలజగత్స్వామిన్ ! అస్మత్స్వామిన్ ! సత్యకామ ! సత్యసఙ్కల్ప ! సకలేతరవిలక్షణ ! అర్థికల్పక ! ఆపత్సఖ ! శ్రీమన్నారాయణ ! అశరణ్యశరణ్య !

నిఖిలజగదాధార = సకలజగత్తుకు ఆధారమైనవాడా!, అఖిలజగత్ స్వామిన్= సకలజగత్తుకు స్వామీ!, అస్మత్ స్వామిన్ = విశేషించి నాకు స్వామి అయినవాడా!, సత్యకామ = అవాప్తసమస్తకాముడవైనవాడా!, సత్యసంకల్ప = ఎవరు అడ్డగించ డానికి వీలు కాని రీతిలో ఋజువుగా నెరవేఱుగల్గిన సంకల్పాలను కలవాడా!, సకల+ఇతరవిలక్షణ = తనకంటే వేఱయిన అన్నిటికంటే అన్ని రీతులలో గొప్పతనాన్ని (వైలక్షణ్యాన్ని) కలవాడా!, ఆర్థికల్పక = యాచకులకు కల్పవృక్షం వంటివాడా!, ఆపత్సఖ = ఆపత్కాలాలలో మిత్రమై ఉన్నవాడా! (వెంట ఉండేవాడా!), శ్రీమన్ నారాయణ = లక్ష్మీనాథుడవైన నారాయణా! అశరణ్యశరణ్య = ఏగతి లేనివారికి గొప్ప గతి అయినవాడా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(నిఖిలజగదాధార) భగవద్భాగవత విషయఙ్గళిల్ అపరాధమ్ పణ్ణ *జగత్తుక్కుమ్ ఆధారభూతనే ! ఇత్తాల్ -ఎనక్కుమ్ సత్తాధారకనల్లైయో? ఎన్గిఱార్.

(అఖిలజగత్స్వామిన్) అపరాధత్తై త్తవిర్‌ప్పిత్తు, అభిముఖ్యత్తై యుణ్డాక్కి దేవర్ తిరువడికళిలే పుకురనిఱుత్తుకైక్కు వేఱు నిర్వాహకరుణ్డో ? అత ఏవ,

(అస్మత్స్వామిన్) కీழ్‌మ్ శేషిత్వమ్ శొల్లిగీறు. అఙ్గు- సమ్బన్ధపరమ్, ఇఙ్గు- సమ్బన్ధానుగుణ నియమనపరమ్. ఇత్తాల్- ఎన్నై ఇవ్వళవాక పుకుర నిఱుత్తినవన్ నీ యల్లైయో? ఎన్గిఱార్.

(సత్యకామ) కీழ్ గుణచూర్ణియిలే- ఆశ్రితర్‌క్కు అనుభావ్యమాన వழியాలే తనక్కుమ్ ◆ఇనితాన గుణవిభూతియై చ్చొల్లిగీறు. వడువు- "సత్యకామ" ఎన్ఱతు- లీలార్థమాక ప్రకృతి పురుషకాలఙ్గళై స్సృష్టివిషయమాకపుడైయవన్ - ఎన్నైక్కాక.

---

* పాఠాంతరం : జగత్తుక్కుమ్, ◆ కామ్యవిషయమాన.

ఇఙ్గ- "సత్యకామ" ఎన్నతు - ఆశ్రయిక్కుమిడత్తిల్ ఇవనిట్టతు కొణ్డు వయిఱు నిఱైయ వేణ్డాతపడి అవాప్తసమస్తకామతయా వన్ద పూర్తియుడైయన్ -ఎన్నైక్కాక. ఇత్తాల్- "అకిఞ్చనోఽనన్యగతిः" ఎన్ఱ *అకిఞ్చననాన ఎన్ కార్యమ్ పూర్ణనాన ఉనక్కు భరమన్ఱో!- ఎన్గిఱార్.

(సత్యసఙ్కల్ప) కీఴ్ గుణచూర్ణియిలే- "సత్యసఙ్కల్ప" ఎన్నతు- అపూర్వమాన భోగ్యఙ్గళై అమోఘుమాక సృష్టిక్క క్షమమన్నైక్కాక. నడువే- "సత్యసఙ్కల్ప" ఎన్నతు- లీలైక్కు హేతువాన సఙ్కల్పమ్ అప్రతిహత మెన్నైక్కాక. ఇఙ్గ చ్చొన్నతు- అఘటితఙ్గళైయుమ్ సఙ్కల్పమాత్రత్తాలే కర్తుం క్షమన్ -ఎన్నైక్కాక. ఇత్తాల్- నిత్యసంసారియాన ఎన్నైయుమ్ నిత్యసూరికళోడు ఒరు కోవ్వైయాక్క నినైత్తాల్ శెయ్తు ముడిక్క వల్లవరైయో!, నీ- ఎన్గిఱార్.

(సకలేతరవిలక్షణ) చేతనరుడైయ జీవనమ్ శొల్లుకిఱతు. స్వరూపతో గుణతశ్చ విలక్షణ. ఆశ్రితర్క్కు అనుభావ్యమాన స్వరూపరూపగుణఙ్గళై యుడైయవనే! ఇవైతన్నై యారుక్కాక ప్పడైత్తతు? స్వార్థమాకవో? ఎన్గిఱార్. త్రిపాద్విభూతియాక అనుభవిప్పారుమ్, అనుభవిప్పిప్పారుమాయ్ చ్చెల్లానిఱ్ఱ స్వార్థమాక ఎన్గిఱారిత్తే. ఇవరై యొఴ్గియ ఎల్లారు మనుభవిత్తాలుమ్, ఇవరై యొఴ్గియ ఎల్లారైయు మనుభవిప్పిత్తాలుమ్ కుఱైయాయిరుక్కుమిత్తే. ఇవరై అనుభవిప్పిత్తాలాయ్త్తు, అవమడైయ రక్షకత్వమ్ పూర్ణమావతు. పూర్ణానుభవమ్ పణ్ణువార్క్కు ఒన్ఱు కుఱైన్దాలుమ్ పాఴాయ్త్తోన్ఱుమిత్తే. ఆకైయాల్ ఇవరోడుఙ్గూడ అనుభవిత్తాలాయ్త్తు, అవర్కళనుభవమ్ పూర్ణమావతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"అయినా రక్షింపబడే మీరు రక్షణను అపేక్షించవద్దా" అని భగవదభిప్రాయంగా తలచి, "ఆ అపేక్షను కలుగజేసేవాడవు కూడా నీవే కదా" అని అంటున్నారు, ఇకపై.

(నిఖిలజగదాధార) - భగవద్భాగవతవిషయాలలో అపచారాలను చేసే మానవులకు కూడా ఆధారమై ఉండేవాడా! "కస్యాపేక్షయా చిదచిద్వస్తుజాతం ధృతమితి భావः" - "ఎవరు అపేక్షించి నీవు అన్ని లోకాలను ధరిస్తున్నావు?" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. దీనివల్ల "నాకు ఆధారమై ఉండే నీవే నా దోషాలను పోగొట్టి, అపేక్షను కల్గించాలి" అని భావం.

---

* పాఠాంతరం : ఆర్తనాన

(అఖిలజగత్స్వామిన్) లోకంలో ఉండే చేతనుల అందఱి దోషాలను పోగొట్టి, అభినివేశాన్ని కల్గించి, శ్రీచరణాలలో ఆశ్రయింపజేయడానికి ఇంకొక స్వామి ఉన్నాడా! "లోకం అంతా సహజంగానే నీకు శేషభూతమైనా, లోకాన్ని నీ గుణాలతో మళ్ళీ శేషంగా చేసికొనేవాడవు కదా నీవు" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్యానం. "నైసర్గిక శేషత్వే సత్యపి, జగతः స్వగుణైः భూయశ్శేషత్వమాపాదిత మిత్యాశయేనాహ" అని అచటి వివరణం. "గుణైర్దాస్యముపాగతः" (రామా-కిష్కింధ-4-12) (గుణాలవల్ల దాస్యాన్ని పొందాను) అనే ప్రమాణాన్నికూడా వారు ఈ సందర్భంలో ఉట్టంకించారు.

(అస్మత్ స్వామిన్) - అన్ని లోకాలకు స్వామివై ఉన్నందువల్ల, నాకు కూడా స్వామివై ఉండేవాడా!- అని భావం. "అఖిలజగత్స్వామిన్" అని స్వామిగా ఉండే సంబంధం తెలుపబడింది. "అస్మత్ స్వామిన్" అని ఆ సంబంధానికి అనుగుణంగా తమను నియమించే రీతి తెలుపబడింది. నన్ను ఇంత దృఢంగా దాస్యం చేసేటట్లు చేసినవాడవు నీవేకదా!" అని అంటున్నారు. "న కేవలం సామాన్యేన శేషత్వమ్, కింతు జన్మవిశేషరుచివిశేషప్రదానాదిభిర్మమ ఏవమవస్థత్వం త్వయైవోపపాదిత మిత్యభిప్రాయేణాహ" -(పూర్వపదంలో సామాన్యంగా ఉండే శేషత్వం చూపబడింది. ఈ పదంలో గొప్పకులంలో జన్మింపజేసి, తమను ఇంతపరిమితిలో అభినివేశాన్ని కల్గించడం- మొదలైనవానిద్వారా నిన్ను శరణు పొందేట్లు చేసినవాడవు నీవే కదా- అనే భావాన్ని తెల్పుతున్నారు.) అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(సత్యకామ) - ఇదే పదం గుణచూర్ణికలోను, మధ్యలో ప్రస్తావింపబడ్డ ఎనిమిది తిరునామాలలో ఒకటిగాను, తిరిగి మళ్ళీ ఇక్కడ ప్రస్తావింపబడింది. గుణచూర్ణికలో, భక్తులకు అనుభవించదగినది కనుక, భగవానునకు భోగ్యమైన గుణవిభూతులను ఈ పదం తెల్పుతున్నది. మధ్యలో "సత్యకామ" అనేది లీలారసం కోసం ప్రకృతి, పురుష, కాలాలను అభిలషించిన సంపదగా కలవాడు- అనే అర్థాన్ని తెలుపడంకోసం ప్రయోగింపబడింది. ఇక్కడ, "సత్యకామ" అనే ఈ పదం, ఆశ్రయించేటపుడు శరణాగతుడు సమర్పించిన దానితో కడుపు నింపుకోవలసిన (తృప్తి చెందవలసిన) అక్కరలేనట్లు, అన్ని కోరికలు తీరినవాడై ఉండడంవల్ల ఏర్పడిన పూర్ణతను కల్గినవాడు- అని తెలుపడం కోసంప్రయోగింపబడింది. దీనిద్వారా "న ధర్మనిష్ఠోఽస్మి న చాత్మవేదీ న భక్తిమాన్ త్వచ్చరణారవిందే, అకించనోఽనన్యగతిः శరణ్య ! త్వత్పాదమూలం శరణం ప్రపద్యే" (స్తోత్రరత్నం-22) (శరణు పొందదగిన స్వామీ! దాసుడనైన నేను కర్మయోగంలో నిష్ఠను కలవాడను కాను. జ్ఞానయోగంలో నిలకడ

కలవాడను కాను. నీ పదపద్మాలలో భక్తిని కలవాడను కాను. ఏ ఉపాయం లేనివాడను. నీవు తప్ప వేఱుగతి లేనివాడను అయిన నేను నీ శ్రీచరణాపద్మాలనే ఉపాయంగా నిశ్చయించుకొన్నాను.) అనే రీతిలో ఏ సాధనానుష్ఠానం లేనివాడనైన నా కార్యం నిర్వహించడం పూర్ణుడవైన నీ బాధ్యతయే కదా! అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

(సత్యసంకల్ప) - "నా కార్యం నెఱవేర్చడం అడ్డులేని సంకల్పాన్ని కల్గిన నీకు సులభంగా చేయదగినవి కదా!"- అని భావం. మొదట గుణచూర్ణికలోని "సత్యసంకల్ప" అనే పదం "అపూర్వమైన భోగ్యవస్తువులను ఏ ఆటంకం లేకుండా సృష్టించగల్గినవాడు"- అని తెలుపడం కోసం ప్రయోగింపబడింది. మధ్యలో ఎనిమిది తిరునామాలలో ఒకటిగా ప్రయోగింపబడ్డ "సత్యసంకల్ప" అనే పదం "లోకాలను సృష్టించడం మొదలైన లీలారసానికి కారణమైన సంకల్పం అడ్డులేనిది"- అని తెలుపడంకోసం ప్రయోగింపబడింది. ఇక్కడ "సత్యసంకల్ప" అనే ఈ పదం "ఇతరులకు నెఱవేర్చడానికి సాధ్యం కాని కార్యాలను తన సంకల్పమాత్రంలోనే చేయగలవాడు" అని తెలుపడంకోసం ప్రయోగింపబడింది. దీనివల్ల "నిత్యసంసారియై ఉండే నన్ను కూడా నిత్యసూరులతో ఒక వరుసలో చేర్చాలని అనుకొంటే, ఆ పనిని పూర్తి చేయగల్గిన సమర్థుడవు కదా నీవు" అని అంటున్నారు.

(సకలేతరవిలక్షణ) - "ఏవంభూతస్త్వం న రక్షసి చేత్, కస్తవాన్యేభ్యోఽ పీదృగ్భూయో విశేష ఇత్యాశయః" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య. "ఇటువంటి నీవు నన్ను రక్షించలేదు- అంటే, నీవు మిగిలిన అందఱికంటే విలక్షణుడవు- అనే గొప్పతనం ఏవిధంగా సిద్ధిస్తుంది ?"- అని భావం. "భక్తులకు అనుభవించదగిన రీతిలో స్వరూపాన్ని, గుణాలను మిగిలిన అందఱికంటే గొప్పగా కల్గినవాడా !" అని హృదయం. "చేతనుల జీవనం చెప్పబడుతున్నది" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య. జీవనమంటే- "ఉణ్ణుమ్ శోఱు పరుకుమ్ నీర్ తిణ్ణుమ్ వెఱ్ఱిలై" (తిరువాయ్-6-7-1) (భుజించే అన్నం, తాగేనీరు, అనుభవించే భోగ్యవస్తువులు) అనబడే ధారకపోషక భోగ్యాలే. "నీ స్వరూపాన్ని, గుణాలను నీవు ఎవరికోసం కల్గి ఉన్నావు? నీ కోసమా?" అని అంటున్నారు. నిత్యవిభూతిలో ఉండే నిత్యముక్తులు అందఱు వాటిని అనుభవించేవారై, భగవానుడు, లక్ష్మీదేవి అనే దంపతులు అనుభవింపజేసేవారై ఉండగా, "నీవు వాటిని నీ కోసం కల్గి ఉన్నావా?" అని అంటున్నారు కదా! వీరు లేకుండా నిత్యులు, ముక్తులు అందఱు అనుభవించినా, వీరిని (శ్రీరామానుజులను)

తప్ప మిగిలినవారిని అందఱిని వారు (దివ్యదంపతులు) అనుభవింపజేసినా కొఱత గానే ఉంటుంది కదా! వీరిని కూడా అనుభవింపజేసినపుడే అతని రక్షకత్వం పూర్ణమవుతుంది. పూర్ణానుభవాన్ని పొందగోరేవారికి ఒకటి కొఱతపడినా చాలా లోటుగా తోస్తుందికదా! అందువల్ల, వీరితో కూడా కలసి అనుభవించినపుడే అనుభవించే నిత్యముక్తులకు, అనుభవింపజేసే దివ్యదంపతులకు వారి అనుభవం పూర్ణమవుతుంది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అతుక్కు హేతు శొల్లుకిఱతు మేల్.

(అర్థికల్పక) తన్దలైయాలే ఇరన్దు కొడుక్కుమవనుక్కు, ఇరన్దార్‌క్కుక్కొడాతొళికై కుఱై యన్నో ? అర్థిప్పార్‌క్కు కడక్కనిన్ఱు తన్నైయొళిన్ద శిలనిరై క్కొడుత్తువిడుమ్ పూణ్డుపోలేయో! అర్థికళైయు ముణ్డాక్కి, త్తానే ఇరన్దు సకలఫల ప్రదనాన ఉన్నైయుమ్ తరుకిఱ నీ. "ఎన్నై యాక్కి యెనక్కే తన్నై త్తన్ద కల్పకమ్" ఎన్నక్కవతితే. అతుపోలే నారుమ్ నరమ్బుమాయిరుక్కై యన్ఱిక్కే, "అపారసౌన్దర్య మహోదధే" ఎన్నుమ్బడియితే ఇరుప్పతు. ఇరన్దు కొడుక్కు మత్తనైయొళియ ఇరన్దార్‌క్కు క్కొడుక్కలాకాతు ఎన్ఱుణ్డో?

(ఆపత్సఖ) అపత్తు వన్దవాతే తోళనాయిరుక్కై. అతావతు- తుణైయా యిరుక్కై. సర్వరక్షకనానవనే, అఱిచ్చెయ్యవేణ్డుమ్బడియాన ఆపత్తిలుమ్ తానే తుణైయాయిరుక్కై. మాతాపితాక్కళుమ్, బన్ధుక్కళుమ్ తళ్ళి క్కతనై యడైక్కుమ్ దశైయిలుమ్, "ప్రణత ఇతి దయాళుః" ఎన్ఱుమ్, "తమేవ శరణం గతః" ఎన్ఱుమ్ దేవరే తుణైయా యిరుక్కై.

(శ్రీమన్) ఇప్పడి యిరుక్కిఱ ఉన్నైయుమ్ అశిర్త్తు, పురుషకారభూతైయాన పిరాట్టియై ప్పార్త్తు రక్షిక్కవేణుమ్.

(నారాయణ) ఇవళ్ పురుషకారమావతఱ్కు మున్నే సృష్ట్యర్థానుప్రవేశత్తాలే సత్తైయై నోక్కినవనల్లైయో? ఇత్తాల్- ఎనక్కు సత్తాధారకనానవనల్లైయో- ఎన్ఱపడి.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, భగవానుడు మిగిలినవారికంటె విలక్షణుడు - అని పలికే ముందు తిరునామానికి కారణాన్ని తెల్పుతున్నారు.

(అర్థికల్పక) - యాచించేవారికి కల్పవృక్షంవలె వేడినదానిని అంతటినీ ఇచ్చేవాడా!- అని అర్థం. "యాచించే నాకు ఇవ్వకపోవడం పొసగుతుందా ? కల్పవృక్షం యాచించేవారికి దూరంగా ఉండి, తనను తప్ప, మిగిలిన వానిలో కొన్నిటిని ఇస్తుంది. నీవుమాత్రం, యాచించేవారిని సృష్టించి, నీవే యాచించి, అన్ని ఫలాలను అనుగ్రహించడమే కాక, అటువంటి నిన్ను కూడా ఇచ్చేవాడవు కదా" - అని భావం.

"పల్పనాబన్ ఉయర్వఱ వుయరుమ్ పెరుమ్ తిఱలోన్ ఎల్పరన్ ఎన్నై యాక్కి క్కొణ్డు ఎనక్కే తన్నై త్తన్ద కఱ్పకమ్" (తిరువాయ్-2-7-11) అని చెప్పబడుతున్నది కదా! ఆ కల్పవృక్షంవలె నారను, పీచును కల్గి ఉండడం కాకుండా, "అంతులేని అందానికి మహాసముద్రంవంటివాడా!" అని పిలిచేటట్లునవాడు కదా! "తాను యాచించి ఇవ్వడం తప్ప, తనను యాచించినవారికి ఇవ్వకూడదు" అనే నియమం ఏమైనా నీకు ఉన్నదా? అని హార్దభావం. "అథ మధ్యమకక్ష్యాయాం సమాగచ్ఛత్ సుహృజ్జనైః, స పర్వానర్థినో దృష్ట్వా సమేత్య ప్రతినంద్య చ" (రామా-అయో-16-37) (ఆ శ్రీరాముడు యాచించేవారిని చూచి వారికి ఎదురేగి, వారిని ఆనందింపజేసి, తరువాత గృహం మధ్యమ భాగంలోకి స్నేహితులతో పాటు వెళ్ళాడు) అని, "ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్, అస్థిత స్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్" (గీత-7-18) (వీరు అందఱు గొప్ప ఔదార్యాన్ని కలవారు. ఇక, జ్ఞాని అయితే, నాకు ఆత్మ- అని నా సిద్ధాంతం. నాతో కలసి ఉండాలని కోరుకొనే అతడు వన్నే సాటి లేని ప్రాప్యంగా కల్గిఉన్నాడు కదా !) అనే ఈ రెండు ప్రమాణాలను శ్రీసుదర్శనభట్టర్ ఇక్కడ చూపి, "నీవు నన్ను రక్షించలేదంటే నీ ఈ కీర్తి లేకుండా పోతుంది- అని భావం" అని వ్యాఖ్యానించారు.

(ఆపత్సఖ) - ఆపద రాగానే దానిని తీర్చే స్నేహితుడవై, అంటే- తోడువై ఉండేవాడా !- అని భావం. కాకాసురునకువలె, తల్లి, తండ్రి, బంధువులు గెంటి వేసి, తలుపులు మూసిన దశలో కూడా, "రఘువర! యదభూస్త్వం తాదృశో వాయసస్య ప్రణత ఇతి దయాళు యస్య చైద్యస్య కృష్ణ!, ప్రతిభవమపరాద్ధుః ముగ్ధ! సాయుజ్యదోఽభూః వద కిమపద మాగ స్తస్య తేఽస్తి క్షమాయాః" (స్తోత్రరత్నమ్- 63) (రఘుకులంలో గొప్పవాడైన శ్రీరామునిగా అవతరించినవాడా! అటువంటి మహాపాపాన్ని చేసిన కాకాసురుని విషయంలో, అతడు శరణాగతుడని భావించి అనుగ్రహించావుకదా! దోషాలను తెలియ లేని ముగ్ధుడవైన ఓ శ్రీకృష్ణా! ప్రతిజన్మలోను అపరాధాలను చేసిన, చేది కూలానికి చెందినవాడైన శిశుపాలునకు

మోక్షాన్ని ప్రసాదించావుకదా! అటువంటి నీ క్షమతో సహించలేని ఏ పాపం నావద్ద ఉన్నది ? అనుగ్రహించు) అనే స్తోత్రరత్నశ్లోకంలోను, "స పిత్రా చ పరిత్యక్తః సురైశ్చ సమహర్షిభిః, త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతః, స తం నిపతితం భూమౌ శరణ్యః శరణాగతమ్, వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్" (రామా-సుందర- 38-34,35) (ఆ కాకాసురుడు, తండ్రిచేత, (తల్లిచేత), మహర్షులతో కూడిన దేవతలచేత విడువబడినవాడై, ముల్లోకాలను చుట్టి తిరిగి వచ్చి, శ్రీరామునే శరణు పొందాడు. ఆ విధంగా శరణు పొందినవాడు, భూమిపై పడినవాడు అయిన అతడు, వధింపవలసినవాడైనా, శరణ్యుడైన శ్రీరాముడు తన కృపతో అతనిని కాపాడాడు) అనే రీతిలో భగవానుడే తోడు- అని తెలుపుతున్నారు. "గజేంద్రుడు మొదలైనవారినివలె ఆపదయే కారణంగా రక్షించేవాడు" అని వివరించారు శ్రీసుదర్శనభట్టర్. "గజేంద్రాదీనామివ ఆపన్నత్వమేవ రక్ష్యత్వే హేతు మాహ" అని అచటి సూక్తి.

(శ్రీమన్) - లక్ష్మీదేవితో కూడి ఉండేవాడా! "ఈవిధంగా ఉండే నీ గొప్పతనాన్ని లెక్కపెట్టకపోయినా, పురుషకారంగా ఉండే లక్ష్మీదేవిని చూచి అయినా రక్షించాలి"- అని ఇక్కడ హార్దభావం. "ముందు తిరునామంలో చెప్పిన రీతిలో ఆపద అనే హేతువు లేకపోయినా, జగన్మాత అయిన లక్ష్మీదేవిని చూచి అయినా రక్షించాలి" అని వివరించారు శ్రీసుదర్శనభట్టర్. "ఉక్తహేత్వభావేఽపి మాతరమవేక్ష్య రక్షితవ్య మిత్యాహ" అని అచటి వివరణం.

(నారాయణ) - నరసమూహాలకు అన్నిటికి ధారకుడవై, వ్యాపకుడవై, ప్రాప్యభూతుడవై ఉండేవాడా! "తయా ఉపేక్షితోఽపి త్వామపేక్ష్య రక్షణీయ ఇత్యాహ"- "లక్ష్మీదేవి ఉపేక్షించినా, నీ గొప్పతనాన్ని చూచి అయినా రక్షించాలి" అని వివరించారు శ్రీసుదర్శనభట్టర్. "పిరాట్టి పురుషకారం కావడానికిముందే సృష్టించేటపుడే వ్యాపకుడవై, ధారకుడవై ఉండి, నా సత్తను రక్షించిన వాడవు కదా! ఇటువంటివాడవు నన్ను కాపాడి తీరాలి" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం.

మూలము

అనన్యశరణ స్త్వత్పాదారవిన్దయుగళం శరణమహం ప్రపద్యే ॥

అత్ర ద్వయమ్ ॥

అనన్యశరణः అహం త్వత్పాదారవిందయుగళం శరణం ప్రపద్యే =ఏగతి లేని నేను శ్రీచరణపద్మాల వద్ద వేఱు ఏ గతి లేనివాడనై శరణాగతి చేస్తున్నాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అశరణ్యశరణ్య) కిమ్పునః? అశరణ్యశరణ్యత్వమ్. అతాకిఱతు - ఇప్పుడి యిరుక్కిఱ దేవరీర్‌క్కుమ్ పుఱమ్బాయ్, పిన్నైయుమ్ దేవరీరైయొళ్గియ పుఱమ్బు పుకల*ర్‌న్‌ద*ార్‌క్కు శరణ్యనానవనే ! ఎన్గిఱార్. ఇప్పుడి యిరుప్పారుణ్డో? ఎన్నిల్,

(అనన్యశరణోఽహమ్) తథావిధోఽహమ్. అన్ద అనన్యశరణ్యనానవన్ నాన్- ఎన్గిఱార్. "ప*ర్‌న్‌ద*ిలార్ ప*ర్‌న్‌ద* నిన్ఱానే".

(త్వత్పాదారవిన్దయుగళం శరణం ప్రపద్యే) ఇప్పుడి యిరుక్కిఱ నాన్ నిరతిశయభోగ్యమాన దేవరీర్ తిరువడికళైయే ఉపాయమాక అధ్యవసిక్కిఱేన్.

(అత్ర ద్వయమ్)

ఆంధ్రవివరణం (భావదీపిక)

(అశరణ్యశరణ్య)- "సంబంధాభావేఽపి రక్షకాంతరాభావాత్ రక్షణీయోఽహమ్, త్వం హి అగతీనాం గతి రిత్యాహ" -"నారాయణుడై ఉన్నందున ఏర్పడిన సంబంధం లేకపోయినా, వేఱు గతి లేకుండా ఉండే నా స్థితి చూచి అయినా రక్షించవద్దా ! గతి లేని వారికి అందఱికి గతి అయినవాడవు కదా నీవు" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. "ఈవిధంగా ఉండే నీచేత కూడా విడువబడినవారికి కూడా నిన్ను తప్ప వేఱు గతిని లేనందున, వారికి నీవే రక్షకుడవు" అని వివరించారు పెరియవాచ్చాన్ పిళ్ళై. ఆ విధంగా ఎవరైనా ఉన్నారా? అని అంటే-

(అనన్యశరణోఽహమ్) -"ఈవిధంగా గతి లేనివాడై ఉన్నవాడను నేనే" అని అంటున్నారు. "ప*ర్‌న్‌ద*ిలార్ ప*ర్‌న్‌ద* నిన్ఱానే" (ఏ రక్షణలేని వారు ఆశ్రయించే టట్లున్నవాడా!) (తిరువాయ్-7-2-7) అని అన్నారు నమ్మాళ్వార్లు కూడా.

(త్వత్పాదారవిందయుగళం శరణ మహం ప్రపద్యే) - "ఈ విధంగా ఉండే నేను అత్యంతభోగ్యమైన దేవరవారి శ్రీచరణ పద్మయుగ్మాన్నే ఉపాయంగా విశ్వసిస్తున్నాను"- అని భావం.

"త్వచ్ఛబ్దేన ప్రాగుక్తాకారవిశిష్టతయా యోగ్యత్వ మభిప్రేతమ్. అవశ్యకర్తవ్య త్వాయ పాదగ్రహణమ్. అరవిందశబ్దశ్చ ఇహ భోగ్యత్వాయ. యుగళశబ్దేన ద్వివచనాఖ్యానమ్. "అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽగతిః" - ఇత్యాదిక

మభిప్రేత్యాహ -(అహమితి) "ప్రపద్యే" ఇత్యంతేన పూర్వఖండో వ్యాఖ్యాతః"- అని శ్రీసుదర్శనభట్టర్ వివరించారు - "త్వత్" అనే పదంతో ఇంతవరకు చెప్పిన గొప్ప తనాలను అన్నిటిని కలవాడు కనుక, శరణు పొందదగినవాడు- అని తెలుపబడుతున్నది. 'పాద" శబ్దంతో- కాలును పట్టుకొంటే కాదనడానికి వీలు లేదు- అని తెలుపబడుతున్నది. తామరను తెలిపే "అరవింద" శబ్దంతో శ్రీచరణాల భోగ్యత తెలుపబడింది. యుగళశబ్దం చేత ద్వయంలోని "చరణా" అనే పదంలోని ద్వివచనం సూచింపబడింది. "అహమ్" శబ్దంద్వారా - "అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽగతిః, త్వమేవోపాయ భూతో మే భవేతి ప్రార్థనామతిః, శరణాగతి రిత్యుక్తా సా దేవేఽస్మిన్ ప్రయుజ్యతామ్" (అహిర్బుధ్న్యసంహి-37-30) ("నేను దోషాలకు నిలయమై ఉన్నాను. నన్ను రక్షించుకోవడానికి తగిన ఏ ఉపాయాన్ని లేనివాడనై ఉన్నాను. నిన్ను తప్ప వేఱు గతిని లేనివాడనై ఉన్నాను. నీవే నాకు ఉపాయంగా కావాలి" అని ప్రార్థించే బుద్ధియే శరణాగతి అనబడుతున్నది. అది ఈ భగవానుని విషయంలో ప్రయోగింపబడుగాక) అనే ప్రమాణం ఇక్కడ తెలుపబడుతున్నది. ఈ విధంగా దీనివల్ల "ప్రపద్యే" అనే పర్యంతం గల ద్వయంలోని పూర్వఖండం వివరింపబడింది. అని ఈ వివరణ సారం.

ఇక్కడ "ద్వయమంత్రాన్ని అనుసంధించాలి- అనే విషయాన్ని "అత్ర ద్వయమ్" అనే వాక్యం తెల్పుతున్నది.

మూలము

6. పితరం మాతరం దారాన్ పుత్రాన్ బన్ధూన్ సఖీన్ గురూన్ ।
రత్నాని ధనధాన్యాని క్షేత్రాణి చ గృహాణి చ ॥
సర్వధర్మాంశ్చ సన్త్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్ ।
లోకవిక్రాన్తచరణౌ శరణం తేఽవ్రజం విభో ॥

విభో = ప్రభూ, పితరం మాతరం దారాన్ బంధూన్ పుత్రాన్ సుఖీన్ గురూన్= తండ్రిని, తల్లిని, భార్యను, బంధువులను, పుత్రులను, మిత్రులను, గురువులను, రత్నాని = రత్నాలను, ధనధాన్యాని = ధనాన్ని, ధాన్యాన్ని, క్షేత్రాణి చ = క్షేత్రాలను, గృహాణి చ = గృహాలను,

సర్వధర్మాన్ చ = అన్ని ధర్మాలను, సాక్షరాన్ సర్వకామాన్ చ = కైవల్యంతో పాటుగా అన్ని కోరికలను, (స్వర్గలోకాధిపత్యం, బ్రహ్మలోకాధిపత్యం మొదలైన

వానిలోని ఆశను - అని భావం) సంత్యజ్య = వాసనతోపాటుగా వదలిపెట్టి, తే లోకవిక్రాంతచరణౌ = లోకాలను కొలిచిన నీ శ్రీచరణ యుగ్మాన్ని, శరణం అవ్రజం= శరణు పొందుతున్నాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

శరణమ్ పుకుమ్బోతు తదనుగుణమాన ప్రాప్యరుచియుమ్, ప్రాపకత్తిల్ కనత్త వ్యవసాయము ముణ్డాకవేణ్డుకైయాలే అతినుడైయ సిద్ధ్యర్థమాక ముతల్ చూర్ణియిలే పిరాట్టితిరువడికళిలే శరణమ్ పుక్కు. ఇరణ్డామ్ చూర్ణియిలే పిరాట్టి ప్రసాదత్తాలే పెఱ్ఱార్. అనన్తరమ్, "శ్రయణీయనావాన్ ఆర్?" ఎన్నుమపేక్షైయిలే, నారాయణనే ఆశ్రయణీయనాకవేణ్డుకైయాలే, నారశబ్దవాచ్యఙ్గళుక్కుమ్ అయన మాన దివ్యాత్మస్వరూపత్తై "అఖిలహేయ" ఎన్గిఱ చూర్ణియిలే శొల్లి, పిన్ను, నారశబ్దవాచ్యఙ్గళై "నిఖిలజగదుదయవిభవలయలీల" ఎన్నుమళవాక అవనుడైయ ఉభయవిభూతినాథత్వమ్ శొల్లి, అనన్తరమ్, అవనే ప్రాప్యముమ్, ప్రాపకము మెన్ఱధ్యవసిత్తు, ఇప్పడి మేన్మైయుడైత్తాన వస్తువై నమ్మాల్ కిట్టప్పోమో? ఎన్నుమపేక్షైయిలే, ఇరున్దతే కుడియాక ఎల్లార్క్కుమ్ కిట్టుమ్బడియాన శీలాదికళై మున్నిట్టు పిరాట్టిపురుషకారమాక శరణమ్ పుక్కు నిన్ఱార్- ఇవ్వళవాల్.

అనన్తరమ్, "శరణమ్ పుక్కోమ్ నామన్ఱో" ఎన్ఱు తమ్మై ఆశిర్త్తు, పూర్వర్ కళుడైయ ప్రక్రియైయై మున్నిట్టు శరణమ్ పుకుకిఱార్. అనన్తరమ్, శరణమ్ పుకుమ్బోతు విడవేణ్డువన మున్నాక విట్టు వకుత్త విషయత్తై ప్పఱ్ఱవేణ్డియిరుప్పతు ఓరాకారముణ్డాయిరుక్కైయాలే, అతు కీళ్ఱిరణ్డిడత్తిలుమ్ శెయ్యుమైయాలే, "అత్తాల్ ఏతేనుమ్ కుఱైయుణ్డాకిఱతో?" ఎన్ఱు పార్త్తు, పురాతనపురుషర్‌కళుడైయ శరణాగతి ప్రక్రియైయాన ఇతిహాసపురాణవచనఙ్గళై మున్నిట్టు శరణమ్ పుకుకిఱార్.

* (ఆనాల్ కీళ్ఱే శెయ్యాతవఱ్ఱుక్కు క్కుఱై యుణ్డాకిఱతో? ఎన్నిల్, కుఱై ఇల్లామైయే అన్ఱు, ఇత్తాల్ ఏఱ్ఱముణ్డాకిఱతు. ఎఙ్గనే? ఎన్నిల్- ద్వయత్తిల్ త్యాగపూర్వకమాక స్వీకరిక్కవేణ్డిఱ్ఱాకిల్ సర్వాధికారమాకమాట్టాతు. ఆకైయాల్, ఏఱ్ఱ ముణ్డాకిఱతు. పూర్వపురుషర్‌కళుడైయ హృదయమ్- "వకుత్త విషయత్తిల్ స్వరూపానురూపమాక శరణాగతియై ప్పణ్ణుమతొళ్ళియ ఇవన్ విడవేణ్డువతుణ్డో? పఱ్ఱ వేణ్డువతుణ్డో?" ఎన్ఱాయ్త్తిరుప్పతు. ఈశ్వరవిషయీకారత్తుక్కు

* ఈ వ్యాఖ్యానభాగం కొన్నిప్రతులలోనే కన్పిస్తున్నది.

దృష్టప్రపత్తియే అమైయుమ్; అధికారియాకైక్కు సంసారభీతనాయ్క్కొణ్డు తిరువడికళిలే శరణమ్ పుకువతువే అమైయుమ్; ఇవర్ ప్రాప్యరుచి శెయ్విక్క మాట్టిత్తిల్లామైయాలే రుచి ప్రేరిక్క చ్చెయ్వర్. ఆకైయాలే, ఇవర్ శెయ్యాతతెల్లామ్ కుత్తైయాక క్కడవతు. ఇవర్ తామ్, ఇతుక్కువ్వరుకు శరణమ్ పుక క్కూణామైయాలే మీణ్డార్ అత్తనైయల్లతు, అమైయుమెన్ఱు మీణ్డారల్లర్. ఆకైయాలే శరణమ్ పుకుకిఱార్)

ఆంధ్రవివరణం (భావదీపిక)

6. అవతారిక :- భగవానుని శరణు వేడేవానికి, శరణ్యుడైన భగవానుని వద్ద అతనిని పొందాలి- అనే అభినివేశాతిశయమనే ప్రాప్యరుచి, అతడే ప్రాపకుడు (పొందించేవాడు) అనే నిశ్చయం- అనే ఈ రెండు ఉండాలి కనుక, అవి రెండు కల్గడంకోసం మొదటి చూర్ణికలో లక్ష్మీదేవి శ్రీచరణాలలో శ్రీరామానుజులు శరణు పొందారు. రెండవ, మూడవ, నాల్గవ చూర్ణికలలో లక్ష్మీదేవి కరుణతో ఆ రెండిటిని పొందిన విషయాన్ని తెలిపారు. అయిదవ చూర్ణికలో, ఆశ్రయింపబడేవాడు ఎవడు? అనే ప్రశ్న కల్గినందున, "అతడు నారాయణుడే" అనే విషయాన్ని వివరించగోరి, "నార" శబ్దంతో చెప్పబడే అర్థాలకు ఆశ్రయభూతుడైన భగవానుని ఆత్మస్వరూపాన్ని "అఖిలహేయ" అని ప్రారంభమవుతున్న వాక్యంతో పల్కి, దానికి తరువాత "నార" శబ్దంచే చెప్పబడుతున్నవానిని "నిఖిలజగదుదయ విభవలయలీల" అనేవరకు గల వాక్యంతో తెలుపడంద్వారా అతడు ఉభయవిభూతులకు నాథుడై ఉండేవాడు- అనే విషయాన్ని పల్కి, దానికి పిమ్మట గల పలు సంబోధనలద్వారా అతడే ప్రాప్యంగాను, ప్రాపకంగాను ఉన్నాడు- అనే నిశ్చయాన్ని పొంది, ఈవిధంగా పరత్వాన్ని కల్గిన ఆ భగవానుని మనం దరి చేరగలమా ? అనే ప్రశ్న కలుగగా, గొప్పవారు, అధములు- అనే భేదం లేకుండా అందఱు ఆశ్రయించదగిన శీలం మొదలైన భగవానుని గుణాలను పురస్కరించుకొని, లక్ష్మీదేవిని పురుషకారంగా చేసికొని శరణు పొందారు.

ఇక, ఈ ఆఱవ చూర్ణికలో- "శరణు పొందినవారం, దుర్బలులమైన మనం కదా" అని తమలో సందేహాన్ని పొంది, పూర్వులు శరణు పొందిన క్రమాన్ని అనుసరిస్తూ శరణు పొందుతున్నారు. అంటే- శరణు పొందేటపుడు విడువవలసిన వానిని విడచిపెట్టి, ప్రాప్తవిషయమైన భగవానుని ఆశ్రయించవలసి ఉన్నందున, దానిని ఇంతవరకు తాము చేయనందువల్ల, దానివల్ల ఏదయినా కొఱత కల్గుతుందో

ఏమో? అని చూచి, పురాణపురుషులు శరణు పొందిన క్రమాన్ని చూపే ఇతిహాస-పురాణవచనాలను పురస్కరించుకొని శరణు పొందుతున్నారు. "అథ- అనన్యశరణः శరణమహం ప్రపద్యే - ఇతి శబ్దానాం మర్థం వివృణోతి పౌరాణికవచనముఖేన" అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య.

అయితే, ఇంతకుముందు విడువవలసినవానిని విడిచిపెట్టి, ప్రాప్తమైన విషయాన్ని ఆశ్రయించకపోవడంవల్ల ఏదయినా కొఱత కల్గుతుందా? అని అంటే, ఏ కొఱత లేకపోవడమే కాదు. ఈ విధంగా, త్యాగపూర్వకంగా ఆశ్రయించడంవల్ల ఒక ఆధిక్యం కల్గుతుంది. ఏవిధంగా? అంటే, ద్వయంలో త్యాగ పూర్వకంగా శరణ్యుని ఆశ్రయించవలసి వస్తే, అది సర్వాధికారం కాబోదు. అందువల్ల, త్యాగ పూర్వకంగా ఆశ్రయించడంవల్ల ఆశ్రయణానికి ఒక విధమైన వైలక్షణ్యం కల్గుతుంది. పురాణ పురుషుల మనస్సు - "ప్రాప్తవిషయమైన భగవానుని విషయంలో స్వరూపానికి అనుగుణంగా శరణాగతి చేయాలి తప్ప, శరణాగతి చేసేవాడు త్యజించవలసినది ఏదయినా ఉన్నదా ? ఆశ్రయించవలసినది ఏమయినా ఉన్నదా ? లేదు కదా !" అని భావిస్తుంది. భగవానుడు అనుగ్రహించాలంటే దృష్టప్రపత్తియే చాలు. అధికారి కావాలంటే- సంసారంపట్ల భీతిని పొంది, శరణ్యుని శ్రీచరణాలలో శరణు పొందడమే చాలు. అయితే మఱి, శ్రీరామానుజులు పురాణ పురుషుల క్రమంలో మళ్ళీ ఎందుకు శరణాగతి చేస్తున్నారు? అని అంటే, వీరికి ప్రాప్యంపట్ల గల రుచి చేయకపోతే నిలువలేనందువల్ల, ప్రాప్యరుచి ప్రేరేపించగా శరణాగతిని మళ్ళీ చేస్తున్నారు. అందువల్ల, వీరు చేయనిది అంతా కొఱతయే కాగలదు. వీరు ఈవిధంగా చేయకపోతే వీరి ప్రాప్యరుచికి కొఱతయే కాగలదు. పూర్వులు ఇంతకుమించి శరణు పొందే క్రమం కన్పించలేదు కనుక, శ్రీరామానుజులు ఇంతటితో విరమించారుతప్ప, చేసిన శరణాగతి చాలు- అని విరమించలేదు. అందువల్ల ప్రాప్యరుచి ప్రేరేపించినందున మళ్ళీ మళ్ళీ శరణు పొందుతున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పితరం మాతర మిత్యాది) పూర్వార్ధత్తాలే చేతనరైయుమ్, ఉత్తరార్ధత్తాలే అచేతనజ్ఞరైయుమ్ శొల్లుకిఱతు. ఇవైతాన్ ఉపాయాన్తరసహకారియుమాయ్, స్వయమ్ప్రయోజనమాకైయాలే ఉపేయముమాయ్, ఇరణ్డుక్కుమ్ పొతువాయిరుక్కుమ్. "సర్వధర్మాంశ్చ" ఎన్ఱ ఉపాయాన్తరమాన కర్మయోగాదికళై చ్చొల్లుకిఱతు. "సర్వకామాంశ్చ సాక్షరాన్" ఎన్ఱ- ఉపేయాన్తరమాన ఐశ్వర్యకైవల్యజ్ఞళై

చ్చొల్లుకిఱతు. "సన్తజ్య" ఎన్నతు- సవాసనమాక విట్టు -ఎన్నపడి, "సర్వధర్మాంశ్చ", "సర్వకామాంశ్చ" ఎన్ను ఇరణ్టైయుమ్ కూడ ఎడుత్తు విడచ్చొల్లుకైయాలే ఉపాయాన్తరజ్గళ్ స్వరూనాశకమామోపాతి ఉపేయాన్తరజ్గళుమ్ స్వరూపనాశకమెన్ను కరుత్తు.

ఇవ**న్నీర్మై** స్వరూపనాశకమెన్నలామో? ఎన్నిల్; అవ**న్నీర్మి**ల్ స్వయప్రయోజన మాక ఇఱ్ఱైయే స్వరూపమ్. ఇత్తై యిఱ్ఱిన్దతెల్లామ్ స్వరూపనాశపర్యాయమ్. ఇత్తైతాన్ స్వరూపోజ్జీవన మాకిఱతిర్తైయో ? ఎన్నిల్, ఇవన్ ఇవైతన్నై సాధనమాక్కినాప్పోలే, "ఇతుక్కు ప్పుఱమ్బొన్ఱై ప్రయోజనమాక్కాతే నమ్మై ప్రయోజనమాక్కప్పె**న్నీర్మో**మే" ఎన్ను మీశ్వరన్ నినైవాలే ఉజ్జీవనమాకిఱతు. ప్రయోజనాన్తరత్తుక్కు మడియేఱ్ఱాయైయుమ్ "ఉదారాः" ఎన్నుమవన్ స్వభావత్తాలే ఉజ్జీవనమాకిఱతు; అత్తనై.

మేల్, ప**న్నీర**ప్పడుమ్ విషయమ్ శొల్లుకిఱతు.

(లోకవిక్రాన్తచరణౌ శరణం తే వ్రజం విభో) శీలాదిగుణయుక్తనుమాయ్, వకుత్త స్వామియుమాయ్, జ్ఞానశక్త్యాది గుణపూర్ణనుమాన ఉన్ తిరువడికళైయే ఉపాయమాక ప్ప**న్నీర**ుకిఱేన్ ఎన్గిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

వ్యాఖ్యానమ్ - (పితరం మాతరమ్)- అని ప్రారంభమవుతున్న శ్లోకంలోని మొదటి సగంతో విడువవలసిన చేతనాలు, రెండవ భాగంతో విడువవలసిన అచేతనాలు తెలుపబడుతున్నవి. అవి మిగిలిన ఉపాయాలకు సహకారంగా ఉండేవై, స్వయంప్రయోజనాలు కనుక, వీటికి ఉపాయత్వంలోను, ఉపేయత్వంలోను అన్వయమున్నది. రెండవ శ్లోకంలో, "సర్వధర్మాంశ్చ" అని మిగిలిన ఉపాయాలైన కర్మయోగం, జ్ఞానయోగం, భక్తియోగం మొదలైనవానిని తెల్పుతున్నారు. "సర్వకామాంశ్చ సాక్షరాన్" అని అంటూ మిగిలిన ఉపాయాలై, అచిదనుభవరూపాలై ఉండే ఐశ్వర్యాన్ని, కేవలాత్మానుభవరూపమైన కైవల్యాన్ని తెల్పుతున్నారు. "సంత్యజ్య" అని అంటూ వాటిని సవాసనగా విడచిన విషయాన్ని తెలియజేస్తున్నారు. "సర్వధర్మాంశ్చ సర్వకామాంశ్చ" - అని అంటూ రెండిటిని ఒకేసారి ప్రస్తావించి, వాటిని విడచివేయాలని పల్కినందువల్ల మిగిలిన ఉపేయాలు మన స్వరూపానికి విరుద్ధాలు- అని తెలిపుతున్నారు.

ఉపాయాంతరాలు స్వరూపాన్ని నశింపజేస్తాయని చెప్పవచ్చునా? అని అంటే, కర్మం, జ్ఞానం, భక్తి- మొదలైన వానిని స్వయంప్రయోజనా లుగా తలచి గ్రహించాలి తప్ప, వాటితో మోక్షాన్ని పొందదగి ఉన్నా, అవి, భర్తయొక్క భోగానికి కూలి అడిగిన రీతిలో, స్వరూపాన్ని నశింపజేస్తాయి. ఇవి స్వరూపాన్ని ఉజ్జీవింపజేయగల్గినవి- అని భగవానునిచే గీతాది శాస్త్రాలలో చెప్పబడ్డాయి కదా! - అని అంటే, "జీవుడు, స్వయం ప్రయోజనరూపాలైన వీనికి సాధనంగా చేసికొన్నట్లే, తనను తప్ప ఇంకొక ఫలాన్ని వాటి ద్వారా పొందాలని చూడకుండా, నన్నే ప్రయోజనంగా గ్రహించాడు కదా" అనే భావనతో వీటిని అతడు శాస్త్రాలలో ఉపాయాలుగా పలికాడు. **"ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్" (గీత-7-18)** (వీరు అందఱు ఉదారులే. జ్ఞాని అయితే, నాకు ఆత్మస్థానీయుడు (ధారకుడు) అని నా మతం) అని గీతలో ప్రయోజనాంతరాలను ఆశించేవారిని ఉద్దేశించి, ఉదారులని పొగడే భగవానుని స్వభావానుసారం ఈ ఉపాయాంతరాలు ఉజ్జీవనోపాయాలుగా చెప్పబడ్డాయి అంతే.

రెండవ శ్లోకంలోని ద్వితీయార్ధం ద్వారా, విడువవలసినవానినిగూర్చి పల్కిన తరువాత, "ఆశ్రయింపబడే విషయం ఇది" అని తెలుపబడుతున్నది.

(లోకవిక్రాంతచరణౌ శరణం తేఽవ్రజం విభో!) - సర్వేశ్వరా! లోకం అంతటినీ కొలిచిన నీ శ్రీచరణాలను శరణంగా ఆశ్రయించాను- అని భావం. **"లోకవిక్రాంత చరణౌ"** అని అన్నందువల్ల గొప్పవారు, తక్కువవారు- అనే భేదం చూడకుండా లోకాన్ని అంతటిని కొలిచే రీతిలోని శీలగుణాన్ని కలవాడు- అని తెలుపబడుతున్నది. **"విభు"** (సర్వేశ్వరుడు) - అనే పదం ద్వారా ప్రాప్తశేషి -అని, జ్ఞానశక్త్యాదిగుణపూర్ణుడని తెలుపబడుతున్నది. **"లోకవిక్రాంతవిభుశబ్దౌ సౌలభ్య పరత్వపరౌ"- "లోకవిక్రాంత, విభు"**శబ్దాలు క్రమంగా పరత్వ, సౌలభ్యగుణాలను తెల్పుతున్నాయి- అని శ్రుతప్రకాశికాచార్యుల వారి వ్యాఖ్యానం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పితరం మాతరమ్) "మాతృదేవో భవ", "పితృదేవో భవ" ఎన్ను ఈశ్వరనో పాతి మాతాపిత్రనువర్తనత్తై ఉపాసనాఙ్గమాక శాస్త్రమ్ విధిక్కైయాలే, ఉపాయాన్తర సహకారికళుమాయ్ ఉళ్ళతనైయుమనువర్తిత్తు విడుకైయన్నియే, ఇవర్‌కళుడైయ వియోగమ్ అసహ్యమాయిరుక్కైయాలే స్వయమ్ప్రయోజనమా యిరుప్పర్‌కళ్.

(దారాన్) స్త్రీయుమ్ సహధర్మచారిణియాకైయాలే ఉపాయాన్తర సహకారిణి యుమాయ్, అభిమతవిషయమాకైయాలే ఉపేయాన్తర్భూతైయు మాయిరుక్కుమ్.

(పుత్రాన్) పుత్రహీననానాపోతు "పుత్- ఎన్గిఱ నరకదర్శనమ్ పణ్ణవేణ్డుగైయాలే పుత్రోత్పాదనమ్ "పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి పుత్రః" ఎన్గిఱపడియే అన్ద నరకదర్శనత్తుక్కడియాన పాపవిమోచన హేతువాగిఱ ముఖత్తాలే ఉపాయాన్త రసహకారియుమాయ్, అవ్వళవట్టియే, తద్విషయోగమ్ అసహ్యమాయిరుక్కైయాలే ఉపేయముమాయిరుక్కుమ్.

(బన్ధూన్) అవర్కళాకిఱార్- ఇవనై క్కుడిప్పుఱియాక వర్తియాతపడి నియమిత్తు, నల్వళియే నడత్తుమవర్కళాకైయాలే, ఉపాయాన్తర సహకారికళు మాయ్, ఇన్న పెరుఙ్గుడిప్పాటిలే పిఱన్దానెన్గిఱ శెరుక్కాలే ఉపేయభూతరు మాయిరుప్పర్కళ్.

(సఖీన్) తోళనుమ్, ఇవనుక్కు హితైషియాయ్, హితత్తైయే ప్రవర్తిప్పిక్కైయాలే ఉపాయాన్తరసహకారియుమాయ్, అభిమతనాకైయాలే ఉపేయభూతనుమా యిరుక్కుమ్.

(గురూన్) అవర్కళాకిఱార్- భగవత్ప్రాప్తియాగిఱ ఉపేయత్తు క్కుఱిత్తు ఉపాయాన్తరఙ్గళై ఉపదేశిత్తుమ్, ఉపేయాన్తరఙ్గళై క్కుఱిత్తు ఉపాయాన్తరఙ్గళై ఉపదేశిత్తుమ్ పోరుకైయాలే ఉపాయాన్తర సహకారికళుమాయ్, హితపరరాకైయాలే ఉపేయభూతరుమాయిరుప్పర్.

(రత్నానీత్యాది) రత్నమ్ తుడక్కమానవైయుమ్, ఉపాయాన్తరఙ్గళుక్కు ఇతికర్తవ్యతయా సహకారికళుమాయ్, అవఱ్ఱై అఱియమాఱియుమ్ వినియోగిక్క లామాకైయాలే ఉపేయముమాయిరుక్కుమ్.

(గృహాణి చ) గృహఙ్గళుమ్, కీళ్ చ్చొన్నపఱ్ఱుక్కెల్లా మావాసస్థానమాగిఱ రక్షకముఖత్తాలే ఉపాయాన్తరసహకారముమాయ్, మాడమాళికైయాక ఎడుక్కు మ్బడియాన అభిమతత్వత్తాలే ఉపేయముమా యిరుక్కుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇకపై ఈ రెండు శ్లోకాలు వివరంగా వ్యాఖ్యానింపబడుతున్నాయి. "గురు పర్యంతానాం సాధనత్వ ముక్తమ్" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(పితరం మాతరమ్) - "మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ, అతిథిదేవో భవ" (తైత్తి.శిక్షా-11-2) (తల్లిని దైవంగా కలవాడవు కావాలి, తండ్రిని దైవంగా కలవాడవు కావాలి, ఆచార్యుని దైవంగా కలవాడవు కావాలి, అతిథిని

దైవంగా కలవాడవు కావాలి) అని భగవానునివలెనే తల్లిని తండ్రిని గౌరవించి నడచుకోవాలి - అని వేదం పల్కినందువల్ల, ఈ తల్లిదండ్రులు భగవానుని ఉపాసించేవారికి కర్మయోగం, జ్ఞానయోగం మొదలైనవానికి సహకరిస్తాయి- అని తెలుస్తున్నది. అందువల్ల వీరిని విశ్లేషించడం సహించరాదని అయినందున, వీరు (తల్లి, తండ్రి మొదలైనవారు) స్వయంప్రయోజనమైన ఉపేయంగాకూడా ఉన్నారని తెలుస్తున్నది. (అంటే- తల్లిదండ్రుల సేవను స్వయం ప్రయోజనంగా తలచి, దానివల్ల ఇంకొక ప్రయోజనాన్ని ఆశించకుండా అదే ప్రయోజనమని భావించి, చేయాలి- అని తెలుస్తున్నది.)

(దారాన్) - భార్యకూడా ఇతనితో పాటు వెంట ఉండి ధర్మాలను అనుష్ఠిస్తుంది. కనుక, మిగిలిన ఉపాయాలకు సహకారిణియై, ఇతని ప్రీతికి పాత్రురాలై ఉంటుంది. కనుక ఉపేయమై ఉన్నది. **"దారాశ్చ దృష్టసాధనమ్"** అని సుదర్శన భట్టర్ వ్యాఖ్య.

(పుత్రాన్) - **పున్నామ్నో నరకాత్ త్రాయత ఇతి పుత్రః" ('పుత్'** - అనే నరకంలో పడకుండా కాపాడుతున్నాడు కనుక, పుత్రుడు అనబడుతున్నాడు) అనే రీతిలో పుత్రుడు లేనివాడు **"పుత్"** అనే నరకాన్ని పొందవలసి వస్తుంది. దానికి కారణమైన పాపంనుండి తండ్రిని పుత్రుడు విడిపిస్తున్నందున, పుత్రుడు ఉపాయాంతరాలకు సహకారియై ఉంటాడు. అందువల్ల ఇతనిని విడువడం సహించరానిది కనుక, ఇతడు ఉపేయభూతుడై ఉంటాడు.

(బంధూన్) - తనతో సంబంధాన్ని కలవారైన బంధువులు, ఇతడు పుట్టిన వంశానికి నింద కలిగేటట్లు ప్రవర్తించకుండా, ఉపదేశాదుల ద్వారా ఇతనిని తీర్చిదిద్ది, సన్మార్గంలో నడిపిస్తారు కనుక, ఉపాయాంతరాలకు వీరు సహకారులై ఉంటారు. "ఇటువంటివారిని బంధువులుగా కలిగేటట్లు పుట్టాడు" అనే గొప్పతనాన్ని వీరివల్ల పొందుతున్నందున వీరు ఉపేయభూతులై ఉంటారు.

(సఖీన్) - స్నేహితుడు కూడా, ఇతనికి హితాన్ని చేసేవాడై, సన్మార్గంలో ప్రవర్తింపజేస్తాడు కనుక ఉపాయాంతరాలకు ఇతడు సహకారాన్ని చేస్తాడు. మనస్సుకు ప్రీతిని కల్గించేవాడైనందున ఇతడు ఉపేయభూతుడుగా కూడా ఉంటాడు.

(గురూన్) - ఆచార్యులు, భగవానుని ఆశ్రయించడమనే ఉపేయాన్ని గూర్చి అన్యోపాయాలను ఉపదేశించి, ఫలాంతరాలనే ఉపేయాలనుగూర్చి ఉపాయాంతరా

లను ఉపదేశించి- ఈ విధంగా రెండు రీతులలోను ఉపాయాంతరాలకు సహకారియై ఉంటారు. ఇతనిని సన్మార్గంలో నడిపిస్తారు కనుక ఉపేయంగా కూడా ఉంటారు.

(రత్నాని ధనధన్యాని క్షేత్రాణి చ) - రత్నాలు, ధనం, ధాన్యం, క్షేత్రాలు- మొదలైనవి ఉపాయాంతరాలకు కావలసిన ధనాదులను అందించడంద్వారా సహకరిస్తాయి. వాటిని అమ్మి, దానివల్ల వచ్చిన ధనంతో ఆనందాన్ని పొందవచ్చు. కనుక, ఉపేయంగా కూడా ఇవి ఉంటాయి.

(గృహాణి చ) - గృహాలు కూడా పూర్వం తెల్పిన అన్నిటికి ఆశ్రయమై ఉండి రక్షిస్తున్నందువల్ల ఉపాయాంతరాలకు సహకారులై ఉంటాయి. మేడలు, మిద్దెలుగా నిర్మింపబడి ఆనందాన్ని పొందదగినవిగా ఉంటాయి. కనుక ఉపేయంగా కూడా ఉంటాయి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సర్వధర్మాంశ్చ) ధర్మశబ్దత్తాలే - ఉపాయరూపమాన కర్మయోగాదికళై చ్చొల్లుకిఱతు. సర్వశబ్దత్తాలే అధికారసమ్పత్తి ధర్మజ్ఞళై చ్చొల్లుకిఱతు.

(సర్వకామాంశ్చ) ఎన్ఱ- పుత్రపశ్వన్నాది తొడక్కమాక, స్వర్గైశ్వర్యమ్ నడువాక, బ్రహ్మైశ్వర్యపర్యన్తమానవ*ర్*రై యెల్లామ్ శొల్లుకిఱతు.

(సాక్షరాన్) ఎన్ఱతు- కైవల్యత్తై.

(సన్న్యజ్య) లజ్జాపురస్సరమాక విట్టు.

(లోకవిక్రాన్తచరణౌ) తుడజ్గి ప*ర్*రుకిఱ విషయమ్. వరైయాతే నైత్త తిరువడి కళాకైయాలే సౌశీల్యమ్ శొల్లుకిఱతు. ఉఱజ్గుకిఱ ప్రజైయై త్తాయ్ ముతుకిలే అణైత్తు క్కొణ్డు కిడక్కుమాపోలే, తానటిన్ద సమ్బన్ధమే హేతువాక విడమాట్టాతే విముఖరానార్ తలైయిలుమ్ తిరువడికళై వైక్కైయాలే వాత్సల్యమ్ శొల్లుకిఱతు. ఇత్తనైయుమ్ అవతరిత్తు మున్నే నిన్ఱ కార్యమ్ శెయ్‌కైయాలే సౌలభ్యమ్ శొల్లి*ర్*రు.

(తే) ఎన్ఱ వకుత్త శేషి - ఎన్ఱ స్వామిత్వమ్ శొల్లుకిఱతు.

(విభో) ఎన్తైయావతు - ప్రభుత్వమ్. అతాకిఱతు- జ్ఞానశక్త్యాదిగుణపూర్తి. ఇత్తాల్- అహంశబ్దవాచ్యముమ్ ఇతిలే అనుసన్ధేయమ్. ఆక, ఇత్తనైయుమ్ నారాయణశబ్దార్థమ్.

(తే) ఎన్గిఱ ఇవ్విడత్తిల్ స్వరూపానుబన్ధియాన లక్ష్మీసమ్బన్ధము మనుసన్ధేయమ్. ఇత్తాల్- పురుషకార భావమ్ శొల్లుకిఱతు.

(చరణౌ) ఎన్తెయాలే విగ్రహయోగమ్ శొల్లుకిఱతు.

(శరణమ్) ఎన్తెయాలే ఉపాయభావమ్ శొల్లుకిఱతు.

(అవ్రజమ్) అధ్యవసిత్తేన్- ఎన్ఱపడి. ఆక, ఇశ్శ్లోకజ్గళాలే విడుమవ*నీర్*ై విట్టు ప*నీర్*ుమవ*నీర్*ై ప్ప*నీర్*ి నిన్ఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, పరలోకంలో పొందే ప్రయోజనాలను, వాటికి తగిన సాధనాలను గూర్చి పల్కి, ఇవి అన్నీ విడువతగినవి- అని అంటున్నారు- రెండవ శ్లోకంలోని పూర్వార్ధం ద్వారా-

(సర్వధర్మాంశ్చ)- ధర్మశబ్దంతో కర్మయోగం, జ్ఞానయోగం మొదలైనవి తెలుపబడుతున్నాయి. "సర్వ" శబ్దంతో వాటిని అనుష్ఠించడానికి యోగ్యతను కల్గించే సంధ్యావందనాదులు తెలుపబడుతున్నాయి.

(సర్వకామాంశ్చ) - ఈ ప్రయోగంద్వారా ఈ లోకంలో అనుభవింపబడే పుత్ర - పశు - అన్నాది భోగ్యవస్తువులు, పరలోకంలో అనుభవింపబడే స్వర్గం, శివలోకం, బ్రహ్మలోకం మొదలైన ప్రార్థింపబడే విషయాలు తెలుపబడుతున్నాయి.

(సాక్షరాన్)- ఈ పదంద్వారా అచిత్తు యొక్క అనుభవమైన ఐశ్వర్యంలో చేరకుండా చిదనుభవంతోనే ముగిసిపోయే అత్యంతహీనమైన కైవల్యానుభవం తెలుపబడుతున్నది. "అక్షరశబ్దేన కేవలాత్మని పర్యవసానమ్" (అక్షరశబ్దంతో కైవల్యాత్మానుభవంలో ముగిసిపోయే కైవల్యం తెలుపబడుతున్నది) అని శ్రుతప్రకాశికాచార్యస్వామివారి వ్యాఖ్యానం. "ఈ కైవల్యం విరజానదికి ఆవలి తీరంలో పరమపదమనే నగరానికి ముందు గల ఒక స్థానంలో అనుభవింపబడే నీచమైన మోక్షం" అనేది కొందఱు పూర్వాచార్యుల అభిప్రాయం. "ఇది లీలావిభూతిలోనే అనుభవింపబడే ఐశ్వర్యాలలో ఒకటి. దీనిని దాటిన తర్వాత పరమపదాన్ని చేరవచ్చు" అని శ్రీదేశికుల అభిప్రాయం.

(సంత్యజ్య) - "స్వరూపానికి తగని ఈ ఉపాయ-ఉపేయాలను ఇన్నాళ్ళుగా ఆశ్రయించిఉన్నాము కదా !" అనే లజ్జతో వీటిని సమూలంగా వదలిపెట్టాలి- అని తెలుపబడుతున్నది.

(లోకవిక్రాంతచరణౌ) - ఇత్యాదిగా గల శ్లోకంలోని మిగిలిన భాగంతో తాము ఆశ్రయించే భగవానుని శ్రీచరణాలనుగూర్చి పల్కుతున్నారు. ఉన్నతులు,

అధములు- అనే భేదాన్ని చూడకుండా లోకాలను అన్నిటిని కొలిచిన శ్రీచరణాలు కనుక సౌశీల్యగుణం తెలుపబడింది. నిద్రించే బిడ్డను తల్లి వీపుకు కట్టుకొని తిరిగేటట్లుగా, తాను తెలిసిన సంబంధమే కారణంగా విడువకుండా, తనను కోరని వారి శిరస్సులపైకూడా స్వామి తన శ్రీచరణాలను పెట్టడంవల్ల వాత్సల్యగుణం చెప్పబడింది. త్రివిక్రముడై అవతరించి, కంటి ముందే నిలచి కార్యాన్ని చేసినందువల్ల సౌలభ్యం తెలుపబడింది.

(తే) - ఈ పదం ద్వారా ప్రాప్తశేషి- అనే స్వామిత్వం తెలుపబడింది.

(విభో) - అని అన్నందువల్ల ప్రభువై ఉండే స్వభావం తెలుపబడింది. అంటే- జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం, వీర్యం, తేజస్సు- మొదలైన గుణాలు నిండుగా కలవాడని భావం. గీతాచరమశ్లోకంలోని ఉత్తరార్ధంలోగల **"అహమ్"** అనే శబ్దంయొక్క అర్థం ఇక్కడ అనుసంధేయం. ద్వయంలో గల **"నారాయణ"**పదం యొక్క అర్థం కూడా పదంతో తెలుపబడుతున్నది.

"తే" అనే పదంలో భగవానుని స్వరూపాన్ని నిరూపించే పెరియపిరాట్టియార్ అనబడే లక్ష్మీదేవియొక్క సంబంధం అనుసంధేయం. దీనివల్ల లక్ష్మీదేవిని పురుషకారంగా పురస్కరించుకొనే శరణు పొందాలి- అని తెలుపబడుతున్నది. **"లోకవిక్రాంతవిభుశబ్దౌ సౌలభ్యపరత్వపరౌ"** అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(చరణౌ) - అని అంటూ శ్రీచరణాలనుగూర్చి పల్కడం వల్ల భగవానుని దివ్యమంగళ విగ్రహం తెలుపబడినట్లయింది.

(శరణమ్) -అని అన్నందువల్ల భగవానునకు, అతని శ్రీచరణాలకు గల ఉపాయత్వం తెలుపబడింది.

(అవ్రజమ్) - "అధ్యవసాయాన్ని పొందాను" అని అర్థం. ఈవిధంగా అయిదవ చూర్ణిక చివరలో "అనన్యశరణ:... శరణమహం ప్రపద్యే" (వేఱు గతి లేని వాడనై నీ శ్రీచరణ పద్మాల జంటనే శరణు పొందుతున్నాను) అని అనుసంధించిన విషయాన్ని పురాణవాక్యం ద్వారా వివరించారు. ఈ రెండు శ్లోకాలతో విడువవలసిన వానిని విడచి, గ్రహించవలసినవానిని గ్రహించినవారయ్యారు.

మూలము

7. త్వ మేవ మాతా చ పితా త్వమేవ త్వమేవ బన్ధుశ్చ గురు స్త్వమేవ ।
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం మమ దేవదేవ ! ॥

దేవదేవ = ఓ దేవదేవా!, మాతా చ త్వ మేవ పితా చ త్వమేవ = తల్లివి నీవే, తండ్రివి కూడా నీవే, బంధుశ్చ త్వమేవ గురుశ్చ త్వమేవ = బంధువు నీవే, గురువు నీవే, విద్యా త్వమేవ ద్రవిణం త్వమేవ = జ్ఞానం నీవే, అర్థం నీవే, మమ సర్వం త్వమేవ = నాకు సర్వం నీవే.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఆనాల్, కీழ్‌విట్టవై యెల్లామ్ ఇழవే యాకిఱతో? ఎన్నిల్, అజ్ఞనే యిరుప్పతొరు సాపేక్షతైయుణ్డో, సర్వప్రకారపరిపూర్ణవిషయత్తై ప్పరిహరినవనక్కు?

అనన్తరమ్, కీழ్ విట్టవై యెల్లా మీశ్వరనే- ఎన్గిఱార్.

(త్వ మేవ మాతా చ) పిఱన్ద పిన్బు హితపరనాన పితావైప్పోలట్టియే, గర్భవాసమే తొడఙ్గి రక్షిత్తుప్పోరుమవళితే, మాతావానవళ్. ఇత్తాల్ ఇవర్ నినైక్కిఱతెన్ ? ఎన్నిల్, మేల్ సృష్టిక్కుఱుప్పాక ముతలழియాతవడి తాయిరుక్కుమ్ వణ్ణమే తిరువయిరిలే వైత్తు రక్షిత్తుప్పోన్దవన్- ఎన్గిఱార్.

(పితా త్వమేవ) మాతావుక్కు మున్నే పిఱక్క కృషిపణ్ణువాన్ పితావితే. ఇత్తాల్- "పూర్వజ" ఎన్గిఱతై నినైక్కిఱతు. "పిఱప్పిత్త తన్నై నీ".

(త్వమేవ బన్ధుశ్చ) బన్ధుక్కళుమ్, ఇవన్ వழிకెడ వర్తియాతపడి నియమిత్తు నల్వழியే నడత్తుమవర్‌కళితే. అప్పడియే నాన్ వழிకెడ వర్తియాతపడి అన్తరాత్మతయా ఇరున్దు నియమిత్తు నల్ వழியాక్కుమ్ బన్ధువుమ్ నీయే

(గురుస్త్వమేవ) "గుశబ్దస్త్వన్ధకార స్స్యాత్... గురురిత్యభిధీయతే" "ఇరుళ్ తరుమాఞాలత్తై, ప్పోక్కి తెళివిశుమైప్ప క్కొడుక్కైయాలే ఎనక్కు అజ్ఞాతజ్ఞాపనమ్ పణ్ణు మాచార్యనుమ్ నీయే. "అతియాతన అతివిత్త అత్తా!" ఎన్నక్కడవతితే. ఆచార్యరిల్ వైత్తుక్కొణ్డు ప్రథమాచార్యనావాన్ ఈశ్వరనితే. "లక్ష్మీనాథసమారమ్భామ్" ఎన్నక్కడవళితే. "ఇశైవిత్తైన్నై" ఎన్గిఱపడియే ముతలడియే రుచిజనకనాకైయాలే ప్రథమాచార్యనెన్న క్కుఱై యిల్లై.

(త్వమేవ విద్యా) ఉపదేశిత్త జ్ఞానముమ్ నీయే. అతావతు- "ఞానక్కుఱైక్కళుక్కెల్లా మావియు మాక్కైయుమ్" ఎన్గిఱపడియే జ్ఞానత్తినుడైయ సత్తాదికళ్ అవనధీనమాకైయాలుమ్, జ్ఞానప్రతిపాద్యనాకైయాలుమ్, జ్ఞానముమ్ నీయే- ఎన్గిఱతు.

(ద్రవిణం త్వమేవ) ద్రవిణమాకిఱతు- ద్రవ్యమ్. అతావతు- భోగత్తుక్కు ఉపకరణమాయిరుక్కై. ఇత్తాల్ - భోగోపకరణమాన పరభక్త్యాదికళుమ్ నీయే- ఎన్గిఱార్. అట్టిక్కే, "ధనం మదీయమ్" ఎన్గిఱపడియే ప్రాప్య ప్రాపకజ్గళిరణ్డుమ్ నీయే - ఎన్గిఱారాకవుమామ్.

(త్వమేవ సర్వమ్) శొల్లి చ్చొల్లాతవై ఎల్లామ్ నీయే.

(మమ దేవదేవ) సర్వత్తైయుమ్ విట్టు ఉన్నైయే పఱ్ఱిన ఎనక్కు ఎల్లాముమ్ "అయర్వఱు మమరర్కళదిపతి"యాన నీయే- ఎన్గిఱార్. ఇతుతాన్ ఉమక్కొరు వర్క్కుమేయో? ఎన్గిల్; ఎన్నళవే యన్ఱు, ఇతుతాన్ సకలలోకజ్గళుమ్ వర్తిక్కిఱ సకలచేతనర్క్కుమ్ సకలవిధబన్ధువుమ్ సర్వాధికనాన నీయే -ఎన్గిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

7. అవతారిక :- గడచిన చూర్ణికలో -తల్లి, తండ్రి మొదలైనవారిని విడచిపెట్టాలని అన్నారు. "ఆవిధంగా అయితే, వారివల్ల కలిగే ప్రయోజనాలను అన్నిటినీ కోల్పోవలసి వస్తుంది కదా !" అని అంటే- "అందఱికి అన్ని రీతులలో బంధువై ఉండి రక్షించే భగవానుని ఆశ్రయించినవారికి దేనినీ విడువనక్కరలేదు. అందువల్ల ఇతఃపూర్వం విడచినవి అన్నీ భగవానుడే"- అని అంటున్నారు.

వ్యాఖ్యానమ్ : (త్వమేవ మాతా చ) జన్మించిన తరువాత మంచిని చేసే తండ్రి వలె కాకుండా, గర్భంలో ఉన్నప్పటినుండి రక్షిస్తుంది కదా తల్లి. అటువంటి తల్లివి నీవే. "తాయిరుక్కుమ్ వణ్ణమే ఉమ్మై త్తన్ వయిఱ్ఱిలిరుత్తి ఉయ్యక్కొణ్డాన్" (తల్లి ప్రవర్తించే రీతిలో మిమ్ములను తన కడుపులో పెట్టుకొని రక్షించాడు) (పెరియ తిరు-11-6-6) అనే రీతిలో సృష్టికాలానికి ముందే సృష్టించడానికి వీలుగా ఇతడు రూపుమాసిపోకుండా ఉండేటట్లు తల్లివలె తన గర్భంలో పెట్టుకొని కాపాడే విషయాన్ని ఈ ప్రయోగంద్వారా స్మరిస్తున్నారు. "పిత్రాది కార్యరక్షణస్య అస్మిన్నేవ పుష్కలత్వాత్ అయమేవ బంధుః, న తు పిత్రాదయ ఇత్యభిప్రాయేణ త్వమేవేత్యాప్తిః" అని సుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(పితా త్వమేవ) - తల్లికంటే ముందుగా ఇతడు జన్మించడానికి తగిన ప్రయత్నాన్ని వహించేవాడు కదా తండ్రి. "జితం తే పుండరీకాక్ష ! నమస్తే విశ్వభావన!, నమస్తేఽస్తు హృషీకేశ ! మహాపురుష ! పూర్వజ !" (జితంతే -1) (పుండరీకాక్షా ! నీచే ఈ ఆత్మవస్తువు జయింపబడింది. ఇది నాది కాదు. నీదే అయినది కదా !

లోకాన్ని అతటినీ సృష్టించినవాడా ! ఇంద్రియాలను నియమించేవాడా ! ఇవ్వడంలో గొప్పవాడా ! ముందుగా అవతరించినవాడా ! ఈ ఆత్మవస్తువు నాకు చెందినది కాదు. నీ స్వంతమే కావాలి) అనే జితంతే స్తోత్ర శ్లోకంలో "పూర్వజ" (ముందుగా అవతరించిన వాడా!) అని పలుకబడ్డ విషయాన్ని స్మరిస్తున్నారు. ఈ రెండు ("మాతా త్వమేవ, పితా త్వమేవ" అనే ఈ రెండు) ప్రయోగాలద్వారా చెప్పబడిన అర్థాన్ని "పెఱ్ఱ తాయ్ నీయే పిఱప్పిత్త తన్నై నీ" (పెరియతిరువన్దాది-5) (కన్న తల్లి నీవే, జన్మనిచ్చిన తండ్రి కూడా నీవు) అని నమ్మాళ్వార్లు వివరించారు. "మఱ్ఱై యారావారుమ్ నీ పేశిల్" (పెరియతిరువన్దాది-5) (వివరంగా పల్కితే, మిగిలిన బంధువర్గమంతా నీవే) అనే దానిని ప్రకృతశ్లోకంలో గల తరువాత ప్రయోగాలు తెలుపుతున్నాయి.

(త్వమేవ బంధుశ్చ) - దగ్గర బంధువుకూడా నీవే ! బంధువులు ఇతడు దారి తప్పకుండ ఉండేటట్లు ఉపదేశాదులద్వారా సంస్కరించి సన్మార్గంలో ప్రవర్తించేట్లు చేస్తారు కదా ! ఆ రీతిలోనే, నేను క్రమాన్ని ఉల్లంఘించి ప్రవర్తించకుండా ఉండేటట్లు నాకు అంతర్యామియై, నియమించి, మంచి దారిలో నడపించే బంధువులు నీవే.

(గురుస్త్వమేవ) - "గురువు అనే ఆచార్యుడవు కూడా నీవే. "గు శబ్దస్త్వంధకారः స్యాత్ రుశబ్దస్తన్నిరోధకः, అంధకారనిరోధిత్వాత్ గురురిత్యభిధీయతే" (గుశబ్దం అంధకారమనే అర్థాన్ని ఇస్తుంది. "రు" శబ్దం దానిని నిరోధించడాన్ని తెల్పుతుంది. అంధకారాన్ని నిరోధించేవాడు కనుక ఆచార్యుడు గురువు అనబడుతున్నాడు.) అనే రీతిలో, "ఇరుళ్ తరు మాఞాలమ్" (తిరువాయ్-10-6-1) (అజ్ఞానాన్ని కల్గించే విశాలలోకం) అని చెప్పబడే ఈ లోకంలో కలిగే అజ్ఞానాలను అన్నిటిని పోగొట్టి, "తెళి విశుమ్బు" (తిరువాయ్-9-7-75) (జ్ఞానపూర్ణమైన పరమపదం) అని చెప్పబడే జ్ఞానాన్ని కల్గించే పరమపదాన్ని ఇతడు పొందేటట్లు చేయడం వల్ల, "నాకు తెలియని అర్థాలను అన్నిటిని తెలిపిన ఆచార్యుడవు కూడా నీవే"- అని అంటున్నారు. "అఱియాదన అఱివిత్త అత్తా !" (తిరువాయ్-2-3-2) (అజ్ఞాత జ్ఞానాన్ని చేసిన తండ్రీ !) అని అన్నారు కదా నమ్మాళ్వార్లు కూడా. ఆచార్యపరంపరలో మొదటి ఆచార్యుడు కదా భగవానుడు. "లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్, అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్" (కూరేశులు అనుగ్రహించిన తనియన్‌శ్లోకం) (శ్రియःపతితో ప్రారంభమవుతున్నది, నాథముని, యామునులను

మధ్యలో కల్గినది, మన ఆచార్యులతో పూర్తి అవుతున్నది. అయిన గురుపరంపరను నమస్కరిస్తున్నాను) అని చెప్పబడుతున్నది కదా. **"ఇశైవిత్తు ఎన్నై ఉన్ తాళిణైక్కీళ్ ఇరుత్తుమ్ అమ్మానే !"** (తిరువాయ్-5-8-9) (మొదట నన్ను అంగీకరింపజేసి నన్ను నీచరణ ద్వంద్వం సమీపంలో నిలిపే స్వామీ !) అనే రీతిలో, మొట్టమొదటగా తనపట్ల రుచిని కల్గించే ప్రథమాచార్యుడై ఉండేవాడు శ్రియఃపతియే కదా !

(త్వమేవ విద్యా) - ఆచార్యుడు ఉపదేశించిన జ్ఞానంకూడా నీవే. **"నావినుళ్ నిన్ఱ మలరుమ్ ఞానక్కలైకళైక్కిల్లామ్ ఆవియుమ్ ఆక్కైయుమ్ తానే"** (తిరువాయ్-1-9-8) (జిహ్వలో నుండి వికసించే జ్ఞాన శాస్త్రాలకు శబ్దార్థస్వరూపుడవు నీవే) అని ఆళ్వార్లు అనుగ్రహించిన రీతిలో జ్ఞానం యొక్క సత్త (ఉత్పత్తి), స్థితి (నిరంతరానువృత్తి) ప్రవృత్తి (ఉపయోగపడడం) - అనే ఇవి అన్నీ భగవానునకు వశపడినవి కనుక, జ్ఞానం ద్వారా తెలియబడేవాడు అతడే కనుక, **"జ్ఞానముమ్ నీయే"** అని అంటున్నారు.

(ద్రవిణం త్వమేవ) - ద్రవిణ మంటే ద్రవ్యం. ఈ లోకంలో ద్రవ్యం ఈ లోకంలోని అనుభవాలకు సహాయపడుతుంది- అనేది ప్రసిద్ధం. ఇక్కడ భగవదనుభవానికి సహాయపడే పరభక్తి-పరజ్ఞాన- పరమభక్తులను ఈ **"ద్రవిణ"** శబ్దం తెలుపుతున్నది- అని భావించవచ్చు. ఆవిధంగా కాకుండా, ఆళవందార్స్తోత్ర రత్నంలోని 30వ శ్లోకంలో- **"ధనం మదీయం తవ పాదపంకజమ్"** అని అంటూ ప్రాప్యప్రాపకాలై ఉన్నందువల్ల, దానిని పురస్కరించుకొని భగవానుని శ్రీచరణపద్మాలను **"ధనమ్"** అని సూచించినట్లే, ఇక్కడ కూడా "ప్రాప్యప్రాపకాలు రెండు నీవే" అని సూచించినట్లుగా కూడా చెప్పవచ్చు.

(త్వమేవ సర్వమ్) - ఇంతవరకు చెప్పబడిన వానినే కాక, మిగిలిన పలు విధాలైన, హితాన్ని చేసే విషయాలు అన్నీ నీవే- అని అంటున్నారు.

(మమ దేవదేవ) - అన్నిటిని విడచి నిన్నే ఆశ్రయించిన నాకు, విడచిన అన్నీ **"అయర్వఱు అమరర్కళ్ అధిపతి"** (తిరువాయ్-1-1-1) (అజ్ఞానాన్ని లేని నిత్యసూరులకు నాథుడు) అని చెప్పబడ్డ నిత్యసూరినాథుడవైన నీవే.

ఈ చూర్ణికద్వారా - అయిదవ చూర్ణికలో ఉండే **"శరణమ్"** అనే పదాన్ని వివరిస్తున్నారు. తల్లి, తండ్రి మొదలైనవారు చేసే రక్షణం ఇతనిలోనే నిండుగా ఉన్నందువల్ల, ఇతడే సర్వవిధబంధువై ఉన్నాడు. తల్లి, తండ్రి మొదలైనవారు కారు- అనే భావంతో **"ఏవ"** అనే పదాన్ని మాటిమాటికి పల్కుతున్నారు.

మూలము

8. పితాఽపి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురు ర్గరీయాన్
న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యో లోకత్రయేఽప్యప్రతిమప్రభావ! ॥

అప్రతిమప్రభావ = సాటి లేని మేటి వైభవాన్ని కలవాడా!, త్వమ్ అస్య చరాచరస్య లోకస్య పితా అపి = స్థావర జంగమాత్మకమైన ఈ లోకానికి అంతటికి తండ్రివై ఉన్నావు, అస్య లోకస్య పూజ్యః గురుశ్చ అపి = ఈ లోకానికి పూజింప దగిన ఆచార్యుడవై ఉన్నావు; కనుక, ఈ లోకానికి అంతటికి పూజ్యతముడవు నీవే, లోకత్రయే అపి త్వత్ సమః అన్యః నాస్తి = కారుణ్యం మొదలైన గుణాలలో నీతో సమానుడు ముల్లోకాలలోను వేఱొకడు లేడు, అభ్యధికః కుతః = సమానుడే లేడు అనినపుడు, గొప్పవాడు లేడు అనే విషయం చెప్పాలా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పితాపి లోకస్య చరాచరస్య) సర్వలోకజ్ఞులుమున్దాన జఙ్గమ స్థావరాత్మక మాన సకలత్తుక్కుమ్ ఉత్పాదకనానవనే!

(త్వమస్య పూజ్యశ్చ) ఆకైయాలే సర్వత్తుక్కుమ్ పూజ్యన్ నీయలైయో?

(గురుర్గరీయాన్) శ్రేష్ఠనాన ఆచార్యనుమ్ నీయే. కీళ్ చ్చొన్న పూజ్యతై పితృత్వత్తళవిలే నిఱ్ఱుమ్; ఇత్తాల్- "గరీయాన్ బ్రహ్మాదః పితా" ఎన్ఱు పూజ్యతైయిల్ ఎత్తై శొల్లుకిఱతు.

(న త్వత్సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యః) "సర్వలాభాయ" ఆకైయాలే త్వద్వ్యతిరిక్త సమస్తపదార్థజ్ఞులుమ్ ఉనక్కు సదృశరిలై ఎన్దాల్, అధికరిలై యెన్నుమిడమ్ శొల్లవేణుమో ? "ఒత్తార్ మిక్కారై యిలై యాయ" విత్తే.

(లోకత్రయేఽప్యప్రతిమప్రభావ) ఆకైయాలే త్రివిధచేతనరిలుమ్ కాట్టిల్ ఒప్పిల్లాత ప్రభావత్తైయుడైయవనే !

ఆంధ్రవివరణం (భావదీపిక)

8. అవతారిక :- "ఈవిధంగా అన్నీ నేనే కావడం మీకు ఒక్కరికేనా?" అని భగవానుని అభిప్రాయంగా తలచి, "నాకు మాత్రమే కాదు. అన్ని లోకాలలోను జీవించే అందఱు జీవులకు అన్నివిధాలైన బంధువు- సర్వాధికుడవైన నీవే" అని అంటున్నారు ఈ శ్లోకం ద్వారా. "న పరం మమ, సర్వస్య లోకస్యచేత్యాహ" అని శ్రుతప్రకాశికావ్యాఖ్య.

వ్యాఖ్యానమ్ : **(పితాఽపి లోకస్య చరాచరస్య)** - అన్ని లోకాలలో ఉండే చేతనాచేతనాలు అన్నిటినీ సృష్టించినవాడవు నీవే.

(త్వమస్య పూజ్యశ్చ) - అందువల్ల ఈవస్తువులన్నిటికి పూజించదగినవాడవు నీవే కదా.

(గురుర్గరీయాన్) - గొప్ప ఆచార్యుడవు కూడా నీవే. **"పూజ్యశ్చ"** అని అనడం అందటికి తండ్రియైనందువల్ల పూజించదగినవాడై ఉన్నాడు- అనే పర్యంతం అర్థం సిద్ధిస్తుంది. ఇక్కడ "ఆచార్యుడవు కూడా నీవే"- అని అన్నందువల్ల, **"ఉత్పాదక బ్రహ్మపిత్రోః గరీయాన్ బ్రహ్మదః పితా"** (జనింపజేసిన తండ్రి. బ్రహ్మోపదేశం చేసిన తండ్రి- అనే వీరిలో బ్రహ్మోపదేశాన్ని చేసిన తండ్రి గొప్పవాడు) అనే రీతిలో పూజ్యుడై ఉండే విషయంలోని పరమావధిని తెల్పుతుంది.

(న త్వత్ సమోఽస్త్యభ్యధికః కుతోఽన్యః) - **"పితృమాతృసుతభ్రాతృదార మిత్రాదయోఽపి వా, ఏకైక ఫలలాభాయ సర్వలాభాయ కేశవః"** (తల్లి, తండ్రి, కుమారులు, సోదరులు, భార్య, స్నేహితులు మొదలైన అందఱు ఒక్కొక్కరు ఒక్కొక్క ఫలాన్ని ఇవ్వగలరు. కాని, కేశవుడు మాత్రం అన్ని ఫలాలను ఇస్తాడు.) అనే రీతిలో నీవే అన్ని ఫలాలను చేతనులకు కల్గించడంలో అనుగ్రహించినందువల్ల, నిన్ను తప్ప మిగిలిన అన్ని విషయాలలోను నీలో సాటి వచ్చేవారు ఇంకొకరు లేరు కనుక, నీకు మించినవారు అనే విషయాన్ని చెప్పాలా! **"ఒత్తూర్ మిక్కారై ఇలైయాయ మామాయా"** (తిరువాయ్-2-3-2) (సాటి వచ్చేవారు, మించినవారు ఎవరూ లేని మహాశ్చర్యభూతుడా!) అని నమ్మాళ్వార్లు కూడా పలికారు కదా!

(లోకత్రయేఽపి అప్రతిమప్రభావ) - అందువల్ల బద్ధులు, ముక్తులు, నిత్యులు- అని మూడు విధాలైన మిగిలిన చేతనులందఱి కంటే సాటి లేని మేటి మహిమను కలవాడవు నీవే- అని భావం. **"లోకత్రయ"** అనే శబ్దం అర్థస్పారస్యాన్నిబట్టి మూడు విధాలైన చేతనులు- అనే అర్థాన్ని ఇస్తుంది. శ్రీసుదర్శన భట్టర్ ఈ శ్లోకం ఉత్తరార్ధం- **"రక్షకత్వేన సమాభ్యధికరాహిత్యముక్తమ్. సౌలభ్యే వా అప్రతిమభావేతి- పరత్వస్యోక్తి"** (రక్షకుడై ఉండేవిషయంలో సాటి మేటి లేనివాడు" అని గాని, "సౌలభ్యంలో సాటి, మేటి లేనివాడు) అని గాని తెల్పుతున్నదని చెప్పవచ్చు అని, **"అప్రతిమప్రభావ"** అనే పదం పరత్వాన్ని తెల్పుతున్నది - అని వివరించారు.

మూలము

9. తస్మాత్ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయేత్వా మహ మీశ మీడ్యమ్।
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి దేవ ! సోఢుమ్ ॥

తస్మాత్ = పూర్వశ్లోకంలో చెప్పిన రీతిలో నీవు సర్వస్మాత్పరుడవై ఉన్నందు వల్ల, అహం =లోటు పాట్లు మూర్తీభవించినవాడనై ఉండే నేను, ఈశమ్ ఈడ్యమ్ త్వాం = సర్వనియంతవుగాను, స్తోతార్హుడవుగాను ఉండే నిన్ను, కాయం ప్రణిధాయ ప్రణమ్య = (వేఱు తెగిన చెట్టువలె), శరీరాన్ని నేలపై మోపి, సాష్టాంగంగా నమస్కరించి, ప్రసాదయే = క్షమను అభ్యర్థిస్తున్నాను, దేవ = దేవా!, పుత్రస్య (దోషం) పితా ఇవ = పుత్రుని దోషాన్ని తండ్రి క్షమించినట్లు, సఖ్యుః దోషమ్ సఖా ఇవ = మిత్రుని అపరాధాన్ని మిత్రుడు సహించినట్టు, ప్రియాయ (మహ్యమ్) = ప్రియుడనైన నాపట్ల, ప్రియః (త్వమ్) సోఢుమ్ అర్హసి = ప్రియుడవైన నీవు (నా అపరాధాలను) క్షమించు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనన్తరమ్, కీழ் శరణమ్ పుక్కవతుక్కు క్షామణమ్ పణ్ణుకిఱార్. క్షామణమ్ పణ్ణుకిఱతు ఆరుడైయ హృదయత్తాలే? ఎన్నిల్, స్వహృదయత్తాలే. అతెన్ ? ఎన్నిల్, అనాదికాలమ్ అపరాధత్తై ప్పణ్ణి క్కూడు పూరిత్తవన్ ఇన్దాక అభిముఖ్యమ్ పణ్ణినానే యాకిలుమ్, "రిపూణామపి వత్సలః", "యది వా రావణస్స్యయమ్" ఎన్గిఱ అవన్బడి పార్త్తాల్, ఇవనై క్కైక్కొళ్ళుకైక్కు ఒరు కుఱై యిల్లై. ఆకిలుమ్, పతివ్రతైయా యిరుప్పాల్ నెడునాళ్ వ్యభిచరిత్తు, పిన్బు భర్తావానవన్ పழியాళనెన్గిఱ ఇతువే ఆలమ్బన మాక వన్దు, "ఎన్నై రక్షిక్క వేణుమ్" ఎన్ఱు మున్నే నిన్దాల్, వరుకైతానే అపరాధమ్; అతుక్కు మేలే "ఎన్నై రక్షిక్కవేణుమ్" ఎన్నైయావతు- అపరాధత్తుక్కు మేలెల్లైయాయ్, స్త్రీత్వహానియుమాయిరుక్కుమిఱే. అప్పడియే ఇవనుమ్ అనన్యార్హ శేషభూతనుమాయిరున్దువైత్తు, కనక్క అపరాధత్తై ప్పణ్ణిప్పోన్దు, ఇన్ఱు వన్దు శరణమ్ పుకురుకైయావతు- అపరాధత్తుక్కు మేలెల్లైయుమాయ్, శేషత్వహానియుమా యిరుక్క క్కడవతిఱే.

ఆనాల్, శరణమ్ పుకురుకైయుమ్ అపరాధత్తుక్కు మేలెల్లైయాకిల్, శరణమ్ పుకుకిఱతెన్? క్షామణమ్ పణ్ణుకిఱతెన్? ఎన్నిల్, "తమేవ శరణం గతః" ఎన్ఱ కాకత్తోపాది పుఱమ్బు పుకలిల్లామైయాలే శరణమ్ పుకవుమ్ వేణుమ్; పూర్వవృత్తత్తై

ప్పారా, "పణ్ణిన ఇతువుమ్ అపరాధమ్" ఎన్ను భయహేతువాకైయాలే క్షామణమ్ పణ్ణవుమ్ వేణుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

9వ చూర్ణిక

అవతారిక :- ఈ తొమ్మిదవ చూర్ణిక ద్వారా, పూర్వం అయిదవ చూర్ణికలో శరణు పొందిన- దానికి మన్నించమని వేడుతున్నారు. "ఎవరి మనస్సుతో చూచి ఈవిధంగా మన్నించమని అడుగుతున్నారు ?" అని అంటే, తమ మనస్సుతో గమనించమని మన్నించ గోరుతున్నారు. అంటే- అనాదికాలంగా అపరాధాలనే చేసి దోషాలతో పూర్ణుడైనవాడు ఇపుడు వచ్చి, ఎంతో భక్తిని ఉన్నవానివలె శరణు పొందినా, **"ఆనయైనం హరిశ్రేష్ఠ ! దత్తమస్యాభయం మయా, విభీషణో వా సుగ్రీవ ! యది వా రావణ స్స్వయమ్"** (రామా-యుద్ధ- 18-34) (వానరులలో గొప్పవాడవైన ఓ సుగ్రీవా ! ఇతనిని తీసికొని రా. ఇతడు విభీషణుడైనా, రావణుడైనా, ఇతనికి నేను అభయం ఇచ్చాను) అని, **"సఖే ! రాఘవ ! ధర్మజ్ఞ ! రిపూణామపి వత్సల, అభ్యనుజ్ఞాతు మిచ్ఛామి గమిష్యామి యథాసుఖమ్"** (రామా-యుద్ధ- 50-56) (స్నేహితుడవైన రాఘవా ! ధర్మాలను తెలిసినవాడా ! శత్రువుల విషయంలో కూడా వాత్సల్యాన్ని కలవాడా ! నీ అనుమతిని పొందగోరుతున్నాను. వచ్చిన రీతిలో సుఖంగా పోయివస్తాను) అని పల్కిన రీతిలో భగవానుడు శత్రువులను సైతం పరిగ్రహించే స్వభావాన్ని గమనిస్తే, శరణు పొందిన ఇతనిని పరిగ్రహించడంలో ఏ లోటు లేదు. అయినా, పతివ్రతయై ఉండే భార్య చిరకాలం పరపురుషునితో సంబంధాన్ని కల్గి ఉండి, తరువాత భర్త నిందకు భయపడేవాడు- అనే విషయాన్ని ఆధారంగా చేసికొని, "నన్ను రక్షించాలి" అని అతని ముందుకు వచ్చి నిలిస్తే, ఆవిధంగా ముందుకు రావడం - అనే విషయమే మహాదోషమై, దానికి మించి "నన్ను రక్షించాలి" అని అనడం ఆ దోషానికి మించిన దోషమై, స్త్రీత్వాన్ని నశింపజేసేదై ఉంటుంది కదా ! ఆ విధంగా ఉండే ఈ చేతనుడు, వేఱెవ్వరికీ చెందినవాడు కాకుండా, భగవానునకు ఒక్కనికే శేషభూతుడై ఉన్నా, కనబడిన చోట అంతా తిరిగి, మహాపరాధాలను చేసి, ఏమాత్రం లజ్జ లేకుండా ఇపుడు ముందుకు వచ్చి శరణు పొందడం, అన్ని దోషాలకు మించిన దోషమై, ఇతని శేషత్వాన్ని నశింపజేసేదై ఉంటుంది కదా !

అయితే, శరణు పొందడం కూడా మహాదోషమైనపుడు, వీరు శరణు పొందడం ఎందుకు ? మన్నించమని అడగం ఎందుకు ?- అని అంటే, **"స పిత్రా చ పరిత్యక్తః**

సురైశ్చ సమహార్షిభిః, త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతః, స తం నిపతితం భూమౌ శరణ్యః శరణాగతమ్, వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్" (రామా-సుందర-38-34,35) (ఆ కాకాసురుడు తండ్రిచేత, తల్లిచే కూడా, మహర్షులతో పాటు కూడిన దేవతలచేత విడువడిన వాడై, మూడు లోకాల చుట్టి తిరిగి, ఆ శ్రీరాముని శరణు పొందాడు. శరణు పొందినవాడు, భూమిపై పడినవాడు అయిన అతనిని, అతడు వధింపబడదగిన వాడైనా, శరణ్యుడైన శ్రీరాముడు తన కృపతో కాపాడాడు) అని పల్కిన రీతిలో కాకాసురునకువలె ఇతనికి రక్షకులు వేఱెవ్వరు లేనందువల్ల, ఇతడు (జీవుడు) శరణు పొందాలి, తన పూర్వపు నడవడికను చూచిన వెంటనే శరణు పొందడంకూడా అపరాధంగా తోచి భయం కల్గుతుంది కనుక, దానికి మన్నించమని కూడా వేడాలి. స్తోత్రరత్నంలో ఆళవందార్ 52వ శ్లోకంలో "అహమద్యైవ మయా సమర్పితః" (ఈ ఆత్మవస్తువు నీ శ్రీచరణ పద్మాలలో ఈ క్షణంలోనే నాచే సమర్పింపబడింది) అని ఆత్మ సమర్పణాన్ని చేసి, అనంతర శ్లోకంలో "అన్నీ నీ సొత్తు అయినపుడు, నీకు నేను ఏమి సమర్పించగలను ?" అని ఆ ఆత్మసమర్పణానికి అనుతాపాన్ని తెల్పినట్లే, వీరుకూడా ఇక్కడ శరణు పొందినందులకు అనుతాపాన్ని తెల్పుతున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తస్మాత్) "త్వమేవ" ఇత్యాదిప్పడియే నీయే సకలవిధబన్ధువుమాకైయాలే. శెయ్‌త కు*న్రి*రమ్ పొఱుక్కుమ్బొతు సకలవిధబన్ధువుమాక వేణుమ్బొలే కాణుమ్. అతుతన్నిలుమ్, భర్తా ఎన్దాప్పోలే ఒరుముత్తైయేయాయ్ ఒరువ*ళ్*ళి ప్పట్టిరుక్కుమాకిల్ కు*న్రి*మేయాయ్ త్తలైక్కట్టుకైయన్టిక్కే, సకలవిధబన్ధువుమా యిరుక్కైయాలే ఇవనుక్కు చ్చెయ్యలాకాతతిల్లై. అవనుక్కు ప్పొఱుక్కలాకాతతు మిల్లై - యెన్నై.

(ప్రణమ్య) మానసమాన దణ్డన్.

(ప్రణిధాయ కాయమ్) కాయికమాన దణ్డన్. ఇరణ్డైయుమ్ శొల్లుకైయాలే వాచికమ్ అర్థాత్సిద్ధమ్. ఆక- త్రివిధకరణఙ్గళాలుమ్ శరణమ్ పుక్కపడి శొల్లి*న్రి*ఱు. ఎతుక్కాక? ఎన్నిల్;

(ప్రసాధయే) ప్రసాదిప్పిక్కైక్కాక. ఆరై? ఎన్నిల్,

(ఈశమీడ్యం త్వామ్) శేషియుమాయ్, స్తుత్యనుమాయిరున్దుళ్ళ ఉన్నై. ఆర్? ఎన్నిల్,

(అహమ్) అనన్యార్హశేషభూతను మాయిరున్నువైత్తు అపరాధత్తై ప్పణ్ణిప్పోన్ను, ఇన్ను వన్ను శరణమ్ పుక్క నాన్. ఈశన్- ఎన్నెయాలే, ఉడైయవనెన్నపడి. ఈడ్యనెన్నతు- స్తుత్యనెన్నపడి. నినైత్తపడి శెయ్యప్పుక్కాల్ నివారకరిల్లామైక్కాక ఉడైయవనెన్గిఱతు. స్తుతిక్కవేణ్డుమ్ విషయత్తిలే ద్వేషిత్తు ప్పోన్దేనెన్ను తమ్ముడైయ ఇళవు తోన్ఱ ఈడ్యనెన్గిఱార్. పాఱుక్కు హేతు శొల్లుకిఱతు, మేల్

(పితేవ పుత్రస్య) పుత్రన్ పణ్ణిన కుఱ్ఱత్తై ప్పితా పొఱుక్కుమాపోలవుమ్.

(సఖేవ సఖ్యుః) తోళన్ శెయ్త కుఱ్ఱత్తై త్తోళన్ పొఱుక్కుమాపోలవుమ్.

(ప్రియః ప్రియాయాః) ప్రియైయినుడైయ కుఱ్ఱత్తై ప్రియనానవన్ పొఱుక్కుమాపోలవుమ్. సన్ధిరార్షః.

(సోఢుమ్) పొఱుక్కైక్కు సర్వవిధబన్ధువుమాయిరుక్కైయాలే.

(దేవ! అర్హసి) దేవరుమ్ అప్పడిక్కు అర్హర్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

వ్యాఖ్యానమ్ : **(తస్మాత్)** - "త్వమేవ" అని ఆరంభమవుతున్న ఏడవ చూర్ణిక లోను, "పితాఽసి" అని ప్రారంభమవుతున్న ఎనిమిదవ చూర్ణికలోను చెప్పబడిన రీతిలో నీవే చేతనులకు అన్నివిధాలైన బంధువు కనుక- అని భావం. చేసిన అపరాధాన్ని సహించాలి అంటే, అన్నివిధాలైన బంధువుగా (సంబంధాలను కల బంధువుగా) ఉండాలి - అని దీనివల్ల స్ఫురిస్తున్నది. అందులోను, భర్తవంటి ఒకే విధమైన సంబంధమై ఒకే రీతిలో ఉన్నట్లయితే, ఒక దోషం దోషంగానే పర్యవసించవచ్చు. ఆ రీతిలో కాకుండా, అన్నివిధాలైన సంబంధాలు ఉన్నందువల్ల, ఇతనికి (జీవునకు) చేయతగని అపరాధం ఏదీ లేదు. అతనికి (భగవానునకు) సహించరాని అపరాధం ఏదీ లేదు- అని స్ఫురిస్తున్నది.

(ప్రణమ్య) - నమస్కరించి. ఇది మనస్సుతో చేయబడే నమస్కారాన్ని సూచిస్తున్నది.

(ప్రణిధాయ కాయమ్) - శరీరంతో దండం పెట్టి- అని అర్థం. ఇది శరీరంతో చేయబడే నమస్కారాన్ని తెల్పుతున్నది. ఈ విధంగా రెండు విధాలైన నమస్కారాలను తెలుపడంవల్ల (పరిశేషన్యాయం ద్వారా) నోటితో చేసే నమస్కారం తనకు తానే స్ఫురిస్తున్నది. అందువల్ల, మనస్సు, శరీరం, వాక్కు- అనే మూడు కరణాలతో శరణు పొందిన రీతి తెలుపబడింది.

(ప్రసాదయే) - ఆనందింపజేయడానికి శరణు పొందాను- అని భావం. ఎవరిని? అంటే-

(ఈశమ్ ఈడ్యం త్వామ్) - నాకు స్వామివై, స్తుతింపదగినవాడవై ఉండే నిన్ను- అని భావం. సంతోషింపజేసేవారెవరు ? అంటే-

(అహమ్) - నీకు తప్ప వేఱు ఎవరికి చెందని దాసుడనై ఉన్నా, లెక్కలేనన్ని దోషాలను చేసి, ఇపుడు ఇక్కడకు వచ్చి శరణు పొందిన నేను- అని భావం. "ఈశమ్" అనే పదం ద్వారా సొత్తుదారుడు (శేషి) అని తెలుపుతున్నారు. "ఈడ్యమ్" అనే పదం స్తుతింపదగినవాడని తెలుపుతున్నది. "ఈశవ్" అని అంటూ స్వామి అని అన్నందువల్ల, సొత్తు అయిన నన్ను నీవు మన్నించడం ఆరంభిస్తే దానిని అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదు- అని సూచింపబడింది. "ఈడ్యమ్" అని అన్నందువల్ల "స్తుతించదగిన విషయంలో అనాదికాలంగా వ్యతిరేకతను కల్గి ఉన్నాను" అని తమ కొఅత స్ఫురించేటట్లుగా పల్కుతున్నారు. అతడు (భగవానుడు) ఇతని (జీవుని) దోషాలను సహించడానికి, క్షమించడానికి కారణాన్ని గూర్చి ఇకపై మూడు ప్రయోగాలద్వారా పల్కుతున్నారు.

(పితేవ పుత్రస్య) - పుత్రడు చేసిన అపరాధాన్ని తండ్రి సహించేటట్లు, "పితా త్వమేవ" అని చెప్పబడ్డ నీవు నా దోషాన్ని సహించాలి.

(సఖేవ సఖ్యుః) - స్నేహితుడు చేసిన తప్పును అతని మిత్రుడు సహించినట్లు, నా సఖుడవైన నీవు నా దోషాన్ని సహించాలి.

(ప్రియః ప్రియాయాః) - ప్రియపత్ని దోషాన్ని ఆమెకు వల్లభుడైన భర్త సహించేటట్లు, నా భర్తవైన నీవు నీతో భర్తృభార్యాసంబంధాన్ని కల నా దోషాన్ని సహించాలి. "ప్రియాయాః +అర్హసి" అనే చో సంధి చేయబడడం, "ప్రియాయార్హసి" అనే రూపాన్ని పొందడం ఆర్షమని వ్యాఖ్యానించారు, పెరియవాచ్చాన్‌పిళ్ళై. ఈ శ్లోకం భగవద్గీతలో (11-44) ఉన్నది. దీనికి భాష్యాన్ని అనుగ్రహించేటపుడు శ్రీరామానుజులు "ప్రియః ప్రియాయ మే" అని ఆర్షంగా గ్రహించకుండా, వ్యాఖ్యానించగా, ఆర్షంగా గ్రహించి పెరియవాచ్చాన్‌పిళ్ళై ఈ రీతిలో వ్యాఖ్యానించడం సరి కాదు- అని కొందఱు అంటారు. ఇక్కడ, దీనికి ముందున్న శ్లోకంలో "పితరం మాతరమ్" అని, "త్వమేవ మాతా చ" అని, వీరు తమకు భగవానుడు అన్నివిధాలైన బంధువై ఉన్నాడు-అని అనుసంధించినందువల్ల, "తస్మాత్ ప్రణమ్య" అని ఈ శ్లోకంలో కూడా, పితృ-పుత్ర మిత్ర సంబంధాలతో పతి- పత్నీసంబంధం కూడా

అనుసంధించడం సరసమై ఉన్నందువల్ల, నాయక- నాయకీభావంలోనే దృష్టిని కల్గి ఉండే ఆళ్వార్ల క్రమంలో వ్యాఖ్యానించే భగవద్రామానుజుల మనస్సుకు పొసగుతున్నది కనుక, ఆ విధంగా వ్యాఖ్యానింపబడినది. తరువాత పల్కిన ప్రకరణ స్వారస్యం గీతలో లేనందువల్ల, "హే కృష్ణ హే యాదవ" అని అర్జునుడు నాయకీ నాయక భావాన్ని కలవాడు కానందువల్ల భగవద్రామానుజుల వేఱు రీతిలో భాష్యాన్ని అనుగ్రహించారు- అందువల్ల విరోధం ఏమీ లేదు.

(సోఢుమ్) - సహించడానికి తగిన అన్నివిధాలైన బంధువై ఉన్నందువల్ల, నీవు నా అపరాధాన్ని సహించడానికి తగినవాడవు- అని భావం.

శ్రుతప్రకాశికాచార్యులవారు ఈ చూర్ణిక ప్రపత్తిని వివరిస్తున్నదని వ్యాఖ్యానించారు. **"ఈశమ్, ఈడ్యమ్"** అనే దానికి **"న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః"** (తైత్తి-నారా-1-9) (ఆ పరమాత్మను నియమించేవాడెవడూ లేదు. అతని కీర్తి చాలా గొప్పది) అనే ఉపనిషద్వాక్యాన్ని ప్రమాణంగా చూపారు. "తండ్రి మొదలైనవారు తమ సంబంధంతోనే కదా పుత్రాదులను క్షమిస్తున్నారు. "అన్ని విధాలైన బంధువై ఉన్నందువల్ల నీవు నన్ను క్షమించాలి- అని అర్థం." అని శ్లోకం యొక్క అర్థాన్ని తెలిపారు. ("నీవే ఉపాయం కావాలి"- అనే) ప్రార్థనలో పర్యవసించే మహావిశ్వాసం ప్రపత్తి-అని కాని, మహావిశ్వాసంతో కూడిన, ముందు తెల్పిన ప్రార్థన ప్రపత్తి- అని కాని చెప్పవచ్చు" అని ప్రపత్తికి రెండు విధాలైన లక్షణాలను చెప్పారు.

శ్రీవేదాంతదేశికులు తమ వ్యాఖ్యలో- **"ప్రణమ్య ప్రణిధాయ కాయమ్"** అనే ప్రయోగాలు అయిదవ చూర్ణికలోని "ప్రపద్యే" అని చేయబడిన ప్రపత్తియొక్క వివరణం. గొప్పదైన ప్రహ్వీభావాన్ని (నమస్కారాన్ని) తెల్పుతున్నది. ప్రకరణాను గుణంగా ప్రపత్తి రూపంగా ఇది పర్యవసిస్తున్నది. **"ప్రణమ్య ప్రసాదయే"** అనే ప్రయోగం భగవానుని ఆనందింపజేసే ప్రపత్తి అనే ఉపాయాన్ని అనుష్ఠిస్తున్నాను"అనే అర్థాన్ని ఇస్తుంది. "భక్తివలె ప్రపత్తికూడా భగవానుని ఆనందింప జేసే సాధనం" అని అంటూ ఈ చూర్ణిక యొక్క సారార్థాన్ని తెలిపారు.

(అర్హసి దేవ! సోఢుమ్)- అని అంటూ క్షమను ప్రార్థించడం- తరువాతి చూర్ణికలో వివరంగా తెలుపబోయే పాపాలనుండి క్షమించమని ఇక్కడ సంగ్రహంగా తెలుపడమే - అని కూడా వివరించారు. ఈ సందర్భంలోని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య, శ్రీదేశికుల వ్యాఖ్య - ఆ యా సంప్రదాయాలకు (**తెన్‌కలై - వడకలై సంప్రదాయాలకు**) అనుగుణంగా భేదిస్తున్నవి.

మూలము

10. మనోవాక్కాయై రనాదికాలప్రవృత్తానన్తాకృత్యకరణ కృత్యాకరణ భగవదపచార భాగవతాపచారాసహ్యాపచారరూప నానావిధానన్తాపచారాన్ ఆరబ్ధకార్యాన్ అనారబ్ధకార్యాన్ కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ సర్వానశేషతః క్షమస్వ.

మనోవాక్కాయైః = మనస్సు, వాక్కు, శరీరం = అనే మూడు కరణాలతో, అనాదికాలప్రవృత్త = మొదలు తెలియనినాటినుండి ప్రవృత్తమైన, అనవరత= నిలుపులేని, అకృత్యకరణ = చేయకూడని కార్యాలను చేయడం, కృత్య + అకరణ= చేయవలసిన కార్యాలను చేయకపోవడం, భగవత్+అపచార = భగవానునిపట్ల అపచారపడడం, భాగవత+అపచార = భగవద్భక్తుల విషయంలో అపచారపడడం, అసహ్య+అపచార = సహించడానికి సాధ్యం కాని రీతిలో అపచారపడడం - అనే రీతిలోని, నానావిధ+అనంత+అపచారాన్ = పలు రీతులలోని, అపరిమితాలైన అపచారాలను (దీనికి "అశేషతః క్షమస్వ" అనే దానితో అన్వయం) అశేషతః = అణువు అంతకూడా శేషించకుండా పూర్తిగా, సర్వాన్ క్షమస్వ = అన్నిటిని క్షమించు, (ఈ అపచారాలు ఎటువంటివి? అంటే), ఆరబ్ధకార్యాన్ = ఫలాన్ని ఇవ్వడం ఆరంభించిన అపచారాలను, అనారబ్ధ కార్యాన్ = ఇంక ఫలాన్ని ఇవ్వడం ఆరంభించని పాపాలను, కృతాన్ = గడచిన కాలంలో చేయబడిన పాపాలను, క్రియమాణాన్ = వర్తమానకాలంలో చేయబడు తున్న పాపాలను, కరిష్యమాణాన్ చ = భవిష్యత్కాలంలో చేయబడే పాపాలను, (క్షమస్వ = క్షమించు).

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఆక, ముతల్ చూర్ణియాలే ప్రాప్యరుచిక్కుమ్, ప్రాపకవ్యవసాయత్తుక్కుమాక ప్పిరాట్టి అడికళిలే శరణమ్ పుక్కు, ఇరణ్డామ్ చూర్ణియిలే పిరాట్టి ప్రసాదత్తాలే పెఱ్ఱు, అనన్తరమ్, ఆశ్రయిక్కైక్కుఉప్పాన ఉభయవిభూతినాథత్వమ్ శొల్లి, అనన్తరమ్, ఆశ్రయిక్కైక్కు తుత్తైయాన శీలాదిగుణజ్ఞనై మున్నిట్టు ప్పిరాట్టి పురుషకారమాక త్తామ్ శరణమ్ పుక్కు, అనన్తరమ్, పూర్వర్‌కళుడైయ ప్రక్రియై యాలే శరణమ్ పుక్కు, అనన్తరమ్, ఇతిహాసపురాణప్రక్రియైయాలే శరణమ్ పుక్కు, అనన్తరమ్, కీళ్ విట్టవై యడైయ ఈశ్వరనేయాక ప్పఱ్ఱి, "ఇతుతాన్ ఎన్నళవే యన్ఱు, సకల చేతనర్క్కు మొక్కుమ్" ఎన్ఱు కీళ్ పణ్ణిన ప్రపత్తిక్కు క్షామణమ్ పణ్ణి నిన్తార్. పూర్వర్‌కళుడైయ రుచిపరిగృహీతమాన అర్థమేయాకిలుమ్, అవర్‌కళ్

పాశురత్తై మున్నిడవే ఈశ్వరన్ తిరువుళ్ళమ్ ప్రసన్నమా మెన్ను పార్త్తు, అవర్‌కళ్ పాశురత్తాలే శరణమ్ పుకున్దార్. అథవా, "సకృదేవ ప్రపన్నాయ" ఎన్ను సకృత్ప్ర పత్తిక్కు క్కార్యమ్ శెయ్‌కైక్కు ఈశ్వరన్ శమైన్దిరుక్క, ప్రాప్యత్వరాతిశయత్తాలుమ్, ఇతొ్ళియ చ్చెల్లామైయాలుమ్, యార్ పాశురత్తుక్కు ఈశ్వర ఇరజ్గుమెన్నటియాతే బహుముఖమాక ప్రపత్తి పణ్ణినార్. ఆక, ఇత్తనైయాలుమ్ పూర్వఖణ్డార్థత్తై అనుసన్ధిత్తారాయ్ నిన్దార్.

ఇని, ఉత్తరఖణ్డార్థత్తై అరుళిచ్చెయ్‌కిఱార్. అతిల్, అనిష్టనివృత్తి యుణ్డానా లల్లతు ఇష్టప్రాప్తి కిడైయామైయాలే, మున్దుఱ నమళ్ళబ్ధార్థత్తై అరుళిచ్చెయ్‌కిఱార్. అతుతనక్కు, దేహాత్మాభిమానమ్ తుడక్కమాక కైఙ్కర్యత్తిల్ మమతాబుద్ధి ఈఱాక నడువుళ్ళ విరోధియై యడైయ ప్పోక్కి త్తర వేణుమెన్ఱిలే అర్థమాక నిర్వహిత్తుప్పోరు వతు. అతుతాన్ సకలకర్మక్షయత్తాలేయాయ్త్తు ఉణ్డావతు. ఆకైయాలే, మున్దుఱ కర్మత్తై అరుళిచ్చెయ్‌కిఱార్.

ఆళ్వార్, "పాయ్‌న్ఱిన్ఱ ఞానమ్" ఎన్ను అవిద్యైయై ముతలాక అరుళిచ్చెయ్ తార్. ఇవర్, "కర్మమ్, కర్మత్తుక్కుడి- అజ్ఞానమ్; అజ్ఞానత్తుక్కుడి -దేహసమ్బన్ధమ్" ఎన్ను కర్మత్తై మున్దుఱ అరుళిచ్చెయ్‌కిఱార్. ఆళ్వారుక్కు స్వానుభవమాయిరుక్కై యాలే దేహాత్మాభిమానద్వారా నిన్ను అహఙ్కారమ్ నలికిఱ ప్రకారత్తాలే అవిద్యై మున్నాక అరుళిచ్చెయ్‌తార్. ఇవర్‌క్కు స్వానుభవ మాయిరుక్కచ్చెయ్‌తే, దర్శనత్తుక్కు కర్మప్రాధాన్యమ్ శొల్లిప్పోరువతొరు నిర్బన్ధముణ్డాకైయాలే, అతినుడైయ స్థితిక్కు ఉఱుప్పాకవుమ్, మాయావాది, "అవిద్యానివృత్తి- మోక్షమ్" ఎన్ను అవిద్యైయై ప్రధానమాక చ్చొల్లుకైయాలే అతినుడైయ ప్రతిక్షేపార్థమాకవుమ్, ఇవర్ కర్మమ్ ముతలాక అరుళిచ్చెయ్‌కిఱార్. అవర్ కారణపరమ్వైయై అరుళిచ్చెయ్‌తార్. ఇవర్ కార్యపరమ్వైయై అరుళిచ్చెయ్‌కిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

10. అవతారిక : ఈ రీతిలో మొదటి చూర్ణికద్వారా ప్రాప్యమైన కైంకర్యంలో రుచి, భగవానుడే ఉపాయమనే నిశ్చయం (నమ్మిక) కల్గడంకోసం లక్ష్మీదేవి శ్రీచరణాలలో శరణు పొందారు. 2,3,4 చూర్ణికల ద్వారా లక్ష్మీపురుషకార పురస్సరంగా వాటిని పొందారు. దానికి పిమ్మట గల (అయిదవ) చూర్ణికద్వారా, భగవానుని ఆశ్రయించడానికి తగిన ఉభయవిభూతికి నాథుడై ఉండే భగవానుని గొప్పతనాన్ని గూర్చి పల్కి, ఆ పిమ్మట, భగవానుని ఆశ్రయించడానికి సహాయపడే అతని

శీలాదిగుణాలను పురస్కరించుకొని లక్ష్మీపురుషకారపూర్వకంగా తాము శరణు పొంది, ఆ పిమ్మట, పూర్వుల ప్రక్రియలో శరణు పొంది, ఆ తరువాత, పూర్వం విడిచి పెట్టిన ప్రాప్య- ప్రాపకాలు అన్నీ భగవానుడే- అని ఆశ్రయించి, ఆ పిమ్మట, "ఇది నాకు మాత్రమే కాదు; చేతనులందటికి వర్తిస్తుంది" అని పల్కి, తొమ్మిదవ చూర్ణికలో తాము చేసిన ప్రపత్తికి క్షమను అర్థించారు. ఈ విధంగా ఇంతవరకు శ్రీరామానుజులు ద్వయంలోని పూర్వఖండార్థాన్ని అనుసంధించారు. ఇకపై, ప్రాప్యాన్ని ప్రార్థించే ఉత్తరఖండంలోని అర్థాన్ని అనుసంధిస్తున్నారు.

ప్రాప్యం- ఇష్టప్రాప్తి (ఆశ పడిన కైంకర్యంయొక్క ప్రాప్తి), అనిష్టనివృత్తి (తొలగించుకొనదగినవి అయిన పాపాలను తొలగించుకోవడం) అని రెండు విధాలు. ఈ రెండిటిలో, అనిష్టాలైన పాపాలు మొదలైనవి తొలగిపోతే తప్ప, ఇష్టమైన కైంకర్యలాభం సంభవించదు కనుక, అనిష్టనివృత్తిని పలికే ఉత్తరఖండంలోని "నమః" అనే పదం యొక్క అర్థాన్ని మొదట తెల్పుతున్నారు. ఆ "నమః" శబ్దానికి- "శరీరాన్నే ఆత్మగా భావించే దేహాత్మాభిమానం మొదలు, కైంకర్యం తన ఆనందానికి అనువైనది- అని భావించే భావనవరకు మధ్యలో కలిగే అంతరాయాలను అన్నిటిని పోగొట్టి అనుగ్రహించాలి" అనికదా అర్థాన్ని చెప్పడం సంప్రదాయం. ఆ అంతరాయాలు తీరినా, తమ కర్మలు తొలగిపోవాలి- అనే విషయాన్ని మొదట ఈ పదవ చూర్ణికద్వారా ప్రార్థిస్తున్నారు.

నమ్మాళ్వార్లు కూడా, "పొయ్‌న్నిన్ఱ ఞానముమ్ పొల్లా వొళుక్కుమ్ అళుక్కుడమ్బుమ్, ఇన్నిన్ఱ నీర్మై ఇని యామువామై" (తిరువిరుత్తమ్-1) అని అంటూ అవిద్య అనబడే అజ్ఞానం తీరడాన్నిగూర్చి ముందుగా పలికారు. అవిద్య, కర్మ, వాసన, రుచి, ప్రకృతిసంబంధం- అనే ఈ రీతిలో కర్మకు కారణం అజ్ఞానం కనుక, అజ్ఞానానికి కారణం దేహసంబంధం కనుక, వీరు మొదట కర్మనివృత్తిని గూర్చి ప్రార్థిస్తున్నారు. ఆళ్వార్లు తాము (ముందు) అనుభవించినదానిని తెలియజేసినందువల్ల, దేహాత్మాభిమానమనే అజ్ఞానమూలం "నేను" (అహం) అని, "నాది" (మమ) అనే భావనారూపంలో ఏర్పడి దుఃఖాన్ని కల్గిస్తుంది కనుక, ఆ అజ్ఞానాన్నిగూర్చి మొదట తెలియజేశారు. వీరు (శ్రీరామానుజులు) కూడా తాము అనుభవించినదానిని తెలియజేసినా, ఈ దర్శనానికి కర్మయొక్క ముఖ్యత్వాన్ని చెప్పవలసిన నిర్బంధం ఉన్నది కనుక, ఈ కర్మను స్థిరంగా నిలుపడంకోసం, మాయావాదులు "అవిద్యానివృత్తి మోక్షం" అని అంటూ అవిద్యను ప్రధానంగా

పల్కినందున, ఆ ఆవిద్యను నిరసించడం కోసం, వీరు కర్మనివృత్తిని మొదట అనుగ్రహిస్తున్నారు. నమ్మాళ్వార్లు ఒకదానికి ఒకటి కారణంగా ఉండే- (కార్య-కారణాలైన) మూడిటిని ("పొయ్‌నిన్ఱ ఞానమ్, పొల్లా ఒళుక్కు, అళుక్కుడమ్బు"- అనే మూడిటిని) పలికారు. వీరు, ఒకదానికొకటి కార్యంగా ఉండే క్రమాన్ని అనుసరించి పల్కుతున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(మనోవాక్కాయైः) కర్మత్తుక్కు ప్పరికరమేదెన్ఱు పార్త్తాల్, మనోవాక్కాయఙ్గళ్. ఇవైతాన్ ఈశ్వరనై లభిక్కిక్కుమ్, అవనై యిళ్ళన్దు అనర్థప్పడుకైక్కుమ్ ఉడలాయిరుక్కుమ్. "మన ఏవ మనుష్యాణాం కారణం బన్ధమోక్షయోः" ఎన్ఱిదే యిరుప్పతు.

(అనాదికాలప్రవృత్త) అనాదికాలమ్ పణ్ణిప్పోన్ద,

(అనన్త) ఇవైతాన్ అళవు ఇఱన్దిరుక్కై. ఇవైతాన్ ఇరుక్కుమ్బడియెన్ ? ఎన్నిల్;

(అకృత్యకరణ) ఇతువెన్న,

(కృత్యాకరణ) ఇతువెన్న,

(భగవదపచార) ఇతువెన్న,

(భాగవతాపచార) ఇతువెన్న;

(అసహ్యాపచార) ఇతువెన్న;

(నానావిధ) ఇప్పడి బహువిధమాయ్,

(అనన్తాపచారాన్) ఇవ*ర్‌ర్‌*ిల్ ఒరో విధమే అనన్తమాయ్, ఇప్పడి యుళ్ళవైతాన్ అపఙ్ఞాతమాయిరుక్కై. ఇతిఱే అపచారత్తినుడైయ అనల్పనై యిరున్దపడి. "యద్బ్రహ్మాకల్పనియతానుభవేఽ ప్యనాశ్యం తత్కిల్బిషం సృజతి జన్తురిహ క్షణార్ధే" ఎన్ఱు నూఱాయిరమ్ బ్రహ్మాకల్పమ్ కూడినాలుమ్ అనుభవిత్తు ముడిక్కవొణ్ణాత పాపత్తైయిఱే, ఇచ్చేతనన్ ఒరు క్షణార్ధత్తిలే పణ్ణువతు.

(ఆరబ్ధకార్యాన్) ఫలప్రదానత్తిల్ ఒరుప్పట్టవై.

(అనారబ్ధకార్యాన్) ప్రబలకర్మతిరోధానత్తాలే అవసర ప్రతీక్షమాణవై.

(కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాం శ్చ) కాలత్రయత్తిలుళ్ళవైయెయుమ్,

(సర్వాన్) ఇవైతాన్ శిలవ*ర్‌ర్‌*ై శిల్లి*ర్‌ర్‌*ు; ఇత్తనై. ఎన్నాల్ శిల్లి ముడిక్కవొణ్ణాత ఎల్లా పాపఙ్గళైయుమ్,

(అశేషతः క్షమస్వ) సవాసనమాక ప్పాఱుత్తరుళవేణుమ్. అకృత్యకరణ మావతు - శాస్త్రవిరుద్ధమానవ**ర్గ**ై అనుష్ఠిక్క్రే. కృత్యాకరణమావతు- శాస్త్రవిహిత మానవ**ర్గ**ై అనుష్ఠియాతొళ్గికై. "విదుషోఽతిక్రమే దణ్డభూయస్త్వమ్", "శక్తస్యాతీవ దోషవత్" ఎన్ఱ శక్తనాయిరుక్క అనుష్ఠియాతొళ్గిన్దాల్ దోషమ్ కనత్తిరుక్కుమిఱే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

వ్యాఖ్యానమ్ : (మనోవాక్కాయైः) - కర్మ అనేది- మనస్సు, వాక్కు, శరీరమనే త్రికరణాలతో చేయబడేది కనుక, ఆ త్రివిధకరణాలను ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. ఈ మూడు కరణాలు భగవానుని పొందడానికి, అతనిని కోల్పోయి దుఃఖపడడానికి కూడా కారణాలు. "మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోः బంధాయ, విషయాసంగి ముక్త్యై నిర్విషయం మనः" (విష్ణుపురాణం- 6-7-28) (మానవులకు సంసారానికి, మోక్షానికి మనస్సే కారణం. శబ్దాదివిషయాలలో ఆసక్తినికల మనస్సు సంసారహేతువు విషయాలలో సంబంధం లేని మనస్సు ముక్తిహేతువు) అని చెప్పబడింది కదా!

(అనాదికాలప్రవృత్త) - ఈ కర్మలు అనాది కాలంగా ప్రవృత్తాలు - అంటే- సంభవించినవి- అని భావం.

(అనంత)- ఇవి అంతు లేనివిగాకూడా ఉంటాయని భావం. "అనంతకాల ప్రవృత్తత్వ మానంత్యహేతుः"- "అనాదికాలంగా చేయబడినవి కనుక అంతు లేనివై ఉంటాయి" అని సుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(అకృత్యకరణ) - శాస్త్రాలలో "చేయరానివి" అని నిషేధింపబడిన కార్యాలను చేయడం.

(కృత్యాకరణ) - శాస్త్రాలలో "చేయవలసినవి" అని విధింపబడిన కార్యాలను చేయకుండా ఉండడం- అనే ఇవి రెండు సామాన్యాలైన అపచారాలు. ఇకపై, మూడు పదాలద్వారా విశేషాలైన అపచారాలను గూర్చి పల్కుతున్నారు.

(భగవదపచార) -భగవానుని విషయంలో చేయబడే అపచారాలు.

(భాగవతాపచార) - భగవానుని భక్తుల విషయంలో చేయబడే అపచారాలు భగవదపచారాలనుగూర్చి పల్కుతున్నారు.

(భాగవతాపచార) - భగవానుని భక్తుల విషయంలో చేయబడే అపచారాలు- అని అర్థం. భగవదపచారాలకు శిశుపాలాదులు చేసిన అపచారాలు ఉదాహరణాలు. భాగవతాపచారాలు అంటే - భక్తుల విషయంలో ద్రవ్యాదుల కారణంగా హానిని

కలుగజేయడం. హిరణ్యకశ్యపుడు చేసినవి భాగవతాపచారాలు భాగవతులపట్ల చేసే అపచారాలే భగవానునకు మిక్కిలి ఆగ్రహాన్ని కల్గిస్తాయి. (కనుక, వానినే భగవదపచారాలని చెప్పవచ్చు" - **"భాగవతాపచారో భగవదపచారः, భగవదపచారో భాగవతాపచారः"** అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.)

(అసహ్యాపచార) - ఏకారణం లేకుండా భగవద్భాగవతుల విషయంలో హానిని కలుగజేయడం సహించలేనిది కనుక, అది అసహ్యాపచారం. భగవద్భక్తులకు భక్తులైనవారి విషయంలో చేయబడే అపచారం అసహ్యమైనది- అని కాని, ఆచార్యుని విషయంలో చేయబడే అపచారం అసహ్యాపచారం- అని కాని, ఒక భాగవతునిపట్ల ఇంకొక భాగవతుడు కానివానివలె ప్రవర్తించడం అసహ్యాపచారం- అని కాని, అర్చావతారాన్ని చూచి, "రాగి, బంగారం, మన్ను మొదలైన వానితో ఇది చేయబడిన దని భావించడం అసహ్యాపచారమని గాని చెప్పవచ్చు"- **"ఆచార్యవిషయాపరాధో వా, భగవతే అభాగవతత్వనిమిత్తాపరాధో వా, అర్చావతార విగ్రహస్య అవైలక్షణ్య ప్రతిపత్తిర్వా"**, అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య.

(నానావిధ)- ఈ రీతిలో అపచారాలు పలు రీతులలో ఉన్నాయి - అని భావం. **"ఏకైకకోట్యవాంతరభిదాపరో నానావిధశబ్దः"**- "ఒక్కొక్క అపచారంలోని అవాంతరభేదాలను **"నానావిధశబ్దం"** తెల్పుతున్నది" అని శ్రీసుదర్శనభట్టర్.

(అనంతాపచారాన్) పలు రీతులలోని ఈ అపచారాలు ఒక్కొక్కటి అంతు లేనివై ఉంటాయి. అటువంటి ఈ అపచారాలు కూడ లెక్కకు మించినవై ఉంటాయి- అని తెల్పుతున్నది ఈ పదం. ఈ రీతిలోనే చేతనుడు చేసే అపచారాలు అపరిమితంగా ఉంటాయి. **"యద్బ్రహ్మకల్పనియుతానుభవేఽప్యనాశ్యం, తత్ కిల్బిషం సృజతి జంతురిహ క్షణార్ధే"** (శ్రీవైకుంఠస్తవం-60) (ఏ పాపం వేలాదివేల బ్రహ్మకల్పాల పాటు అనుభవించినా తీరదో, అటువంటి పాపాన్ని ఈ ప్రాణి ఈ లోకంలో అఱక్షణంలో చేస్తున్నాడు) అని వందలవేల బ్రహ్మకల్పాలు అనుభవించినా తీరని పాపాన్ని కదా ఈ చేతనుడు ఒక అఱక్షణంలో చేస్తున్నాడు.

(ఆరబ్ధకార్యాన్)- వీటిలో ఒక వర్గం. ఫలాన్ని ఇవ్వడం ఆరంభమైనవి ఇవి. (ప్రారబ్ధకర్మలు)

(అనారబ్ధకార్యాన్) - మిక్కిలి ప్రబలాలైన కర్మలచేత అడ్డగింపబడినవి ఇవి. అందువల్ల, ఫలాన్ని ఇవ్వడం ఇంకా ఆరంభం కానివై, ప్రారబ్ధకర్మలు ముగిసిన తరువాత తమ ఫలాన్ని ఇవ్వబోయేవి.

(కృతాన్ క్రియమాణాన్ కరిష్యమాణాంశ్చ) - "గడచిన కాలంలో చేయబడినవి, వర్తమానకాలంలో చేయబడుతున్నవి, రాబోయే కాలంలో చేయబడేవి" అని మూడు కాలాలలోను గల కర్మలను తెల్పుతున్నవి, ఈ పదాలు.

(సర్వాన్) - ఈవిధంగా ఏవో కొన్ని చెప్పబడ్డాయి తప్ప, నాచే చెప్పి పూర్తికాని అన్ని పాపాలను - అని దీని భావం. "సర్వ" శబ్దం పలు రీతులలోని శక్తిని కల అన్ని కర్మలను తెల్పుతున్నది. "కర్మణాం వైదికకర్మానర్థతాపాదనశక్తిః, ప్రత్యవాయ కరత్వశక్తిః, వాసనాజనకత్వశక్తిశ్చ అస్తి. తత్ర, అన్యతమశక్తిమాత్రం క్షమావిషయో మాభూదితి అశేషత- ఇత్యుక్తమ్" (కొన్ని కర్మలు ఇతనికి దుఃఖాన్ని కల్గించే శక్తిని కల్గినవి. కొన్ని కర్మలు ఇతనికి వాసనను కల్గించే శక్తిని కల్గినవి వీటిలో ఒక్కొక్క కార్యాన్ని మాత్రం క్షమిస్తే చాలదు. అన్నిటిని క్షమించాలి)- అని "అశేషతః" అనే శబ్దానికి అర్థాన్ని చెప్పారు, శ్రీసుదర్శనభట్టర్.

(అశేషతః క్షమస్వ) - వీటిని వాసనతోపాటుగా క్షమించాలని భావం. కనుక, దానినే భాగవతాపచారాలుగా చెప్పవచ్చు. భగవానునిపట్ల చేసే అపచారాలు భాగవతులకు మిక్కిలి వేదనను కల్గిస్తాయి.

చేయదగనివానిని చేయడం అనేది "అకృత్యకరణం". చేయవలసినవానిని చేయకపోవడం అనేది "కృత్యాకరణమ్". ఈ సామాన్యాపచారాలు రెండిటిలో క్రమంగా "విదుషోఽతిక్రమే దండభూయస్త్వమ్" (జ్ఞానియైనవాడు విధిని మీటితే అతనికి దండన అధికం), "శక్తస్యాతీవ దోషవత్" (శక్తిని కలవాడు శాస్త్రవిధిని అనుష్ఠించకపోతే దోషం అధికం) అనే రీతిలో చేయదగనిదని తెలిసి చేసినా, శక్తిని కల్గినవాడై ఉండి చేయకపోయినా దోషం అధికమై ఉంటుంది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

భగవదపచారమావతు- అముతుపడి, శాత్తుప్పడిక్కు అర్థమానవై విచ్ఛేదమ్ పణ్ణుకై. అతావతు- అవర్‌గళై త్తాన్ వాఙ్గి జీవిత్తలుమ్, పిఱర్‌క్కు ఉపకరిత్తల్, అత్తాలే జీవిప్పార్ పక్కలిలే యాచితమాయాతల్, అయాచితమాయాతల్ జీవిత్తలుమ్, అవతారఙ్గళిల్ సజాతీయబుద్ధిపణ్ణుకైయుమ్ అర్చావతారత్తిల్ ఉపాదానస్మృతియుమ్, ఈశ్వరన్‌పక్కల్ దేవతాన్తరఙ్గళోడు సజాతీయతా బుద్ధియుమ్, అవనతాన వస్తుక్కళిల్ మమతాబుద్ధియుమ్. ఇతువుమ్ అకృత్య కరణఙ్గళిల్ ఒన్ఱాయిరుక్క, పిరియ ఎడుక్కవేణ్డిర్‌ఱు- ఇతినుడైయ క్రౌర్యాతిశయ మిరున్దపడి.

భాగవతాపచారమావతు - అర్థకామాభిమాననిమిత్తమాక శ్రీవైష్ణవర్కళోడు వివాదమ్ పణ్ణుక్కైయుమ్, జన్మవృత్తాదికళాలే కుత్తైయ నిన్తైక్కైయుమ్, వికలకరణర్ పక్కల్ క్షేపోక్తి పణ్ణుక్కైయుమ్.

అసహ్యాపచారమావతు- నిర్నిబన్ధనమాక భగవద్భాగవత సమృద్ధియైక్కణ్డాల్ పొఱుక్కమాట్టాతే ముట్టిక్కొళ్ళుతల్, నాన్ను కొళ్ళుతల్ శెయ్కై. శ్రీవైష్ణవనెన్నుమతువే హేతువాక, ప్రద్వేషమ్ పణ్ణుకై. పుత్రవాత్సల్యమ్ శెల్లానిఱ్ఱ, త్తిరునామమ్ శాన్నతువే హేతువాక, అగ్నిదాహమ్ ముతలాన హింసైయై పణ్ణినానిఱే పితావానవన్.

శిశుపాలాదికళ్ పణ్ణినవై భగవదపచారమ్. రావణాదికళ్ పిరాట్టిపోల్వార్ విషయత్తిల్ పణ్ణినవై భాగవతాపచారమ్. హిరణ్యాదికళ్ శ్రీప్రహ్లాదాదికళ్ విషయత్తిల్ పణ్ణినవై అసహ్యాపచారమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

భగవదపచారం అనేది- భగవానుని నివేదన చేసే ప్రసాదానికి తగినవానిని తాను పొంది ఉపయోగించడం, వానిని ఇతరులకు ఇవ్వడం, వాటిని పొంది ఉపయోగించేవారివద్ద యాచించి గాని, యాచించకుండా గాని పొంది ఉపయోగించడం, భగవానుని అవతారాలను మనవంటి ఒక మానవుడు- అని గాని, లేక జంతువు- అనిగాని భావించడం, భగవానుని అన్యదేవతలతో సమానునిగా భావించడం, అతనికి స్వంతమైన ద్రవ్యాలను తనవి అని భావించడం- ఇవి అన్నీ చేయదగనివానిని చేయడం అనే అకృత్యకరణాలలో చేరినవే అయినా, ఇవి క్రూరమైన పాపాలు కనుక, ఈ భగవదపచారాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

భాగవతాపచారం అంటే- అర్థం (ధనం), కామం- అనే వీటిలోని అభినివేశ కారణంగా శ్రీవైష్ణవులలో వివాదం చేయడం, జన్మవృత్తం జ్ఞానం- మొదలైనవానిని బట్టి, గూని, చెవిటి, గుడ్డి మొదలైన వైకల్యాలను కల భాగవతులను ఆ వైకల్యం కారణంగా తక్కువ మాటలాడడం, మొదలైనవి.

అసహ్యాపచారమంటే- భగవానునియొక్క కాని, అతని దాసులయొక్క కాని, గొప్పతనాన్ని చూస్తే, దానిని సహించలేక మఱుగుపరచడం, తక్కువ జేసి పల్కడం- మొదలైనవి, "శ్రీవైష్ణవుడు" అనే కారణంగా వారిపట్ల వెగటును పొందడం- ఇత్యాదులు. "బిడ్డ" అనే ప్రేమ ఉన్నా, "నారాయణ నామానుసంధానాన్ని చేశాడు" - అనే కారణంగా నిప్పులో పడవేయడం, పర్వతంనుండి కిందకు తోయడం,

పాములతో కటిపించడం, ఏనుగు కాళ్ళతో తొక్కించడం, రాయిని కట్టి సముద్రం లోకి తోసివేయడం- మొదలైన అకృత్యాలను హిరణ్యుడు పరమభాగవతుడైన ప్రహ్లాదుని విషయంలో చేశాడుకదా !

శిశుపాలుడు మొదలైనవారు భగవానుని గూర్చి "కేట్పార్ శెవి శుడుమ్ కీళ్ళై వశవుకళై" (వినేవారి చెవులను దహించే చాలా నీచమైన నిందలను) పల్కడం భగవదపచారంలోకి చేరుతాయి. రావణుడు మొదలైనవారు పిరాట్టివంటివారి పట్ల చేసినవి భాగవతాపచారాలలో అన్వయిస్తాయి. హిరణ్యుడు మొదలైనవారు శ్రీప్రహ్లాద్వాన్ మొదలైనవారి పట్ల చేసినవి అసహ్యాపచారాలలోకి చేరుతాయి.

మూలము

11. అనాదికాలప్రవృత్తవిపరీతజ్ఞాన మాత్మవిషయం, కృత్స్నజగద్విషయఞ్చ విపరీతవృత్తఞ్చాశేషవిషయ మద్యాపి వర్తమానం వర్తిష్యమాణం చ సర్వం క్షమస్వ.

అనాదికాలప్రవృత్త = ఆది తెలియని కాలంనుండి ఆరంభమైన, ఆత్మ విషయం కృత్స్నజగద్విషయం చ విపరీతజ్ఞానం = ఆత్మకు చెందినది, సమస్త జగత్తును గూర్చినది అయిన విపరీతజ్ఞానాన్ని (క్షమించాలి), అశేష విషయం= అన్నిటిని విషయంగా కల్గినది, అద్యాపి వర్తమానం = ఇంకా ఈనాటికీ అనువర్తించి ఉన్నది, వర్తిష్యమాణం చ = ఇకపైకూడా వాసనాబలంవల్ల సంభవించబోయేది, సర్వం చ విపరీతవృత్తం క్షమస్వ = సర్వమైన నిషిద్ధాను ష్ఠానాన్ని క్షమించు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అనాదికాలప్రవృత్త) కీళ్ - "పొల్లా వొళుక్కుమ్" ఎన్గిఱపడియే అకృత్య కరణాద్యపరాధజ్ఞళై ప్పొఱుక్కవేణుమెన్దార్. ఇఙ్గు -అతుక్కడియాన విపరీతవృత్తత్తా లుణ్డాన అపరాధత్తై ప్పొఱుక్క వేణుమెన్గిఱార్. వృత్తహాని కీళ్ శొల్లిన్‌ఱనో? తిరియ ఇఙ్గే శొల్లుకై పునరుక్తమన్నో? ఎన్నిల్, అఙ్గు- "అకృత్యకరణకృత్యాకరణమ్" ఎన్ఱు- శాస్త్రవిరుద్ధమానవ నిన్ఱు అనుష్ఠిక్కైయుమ్, విహితానుష్ఠానమ్ పణ్ణాతొళిక్కైయు మాకిఱ వృత్తహాని శొల్లిన్‌ఱు. వేదాన్తవిషయజ్ఞానాభావత్తాల్ వరుమ్ శిల వృత్తహానికళుణ్డు, అవ నిన్ఱియాయ్త్తు ఇఙ్గు చ్చొల్లుకిఱతు. ఆకైయాలే పునరుక్తిదోష మిల్లై.

(అనాదికాలప్రవృత్త) అనాదికాలమ్ పణ్ణిప్పోన్ద,

(విపరీతజ్ఞానమ్) ఇతు స్వరూపస్పర్శియన్టు. ఆనాల్, ఒరునాళవిలే వన్దేఱి*నిన్ఱో*? ఎన్నిల్; అజ్గన్ శొల్లవొణ్ణాతు; అనాది యెన్నుమత్తనై. స్వరూపస్పర్శి యెన్నలామ్బడి యిత్తే, ఇతిన్ అనాదిత్వమిరుప్పతు. భగవత్ప్రసాదత్తాలే ఒరునాళ్ కళ్ళియ క్కాణ్ఱియాలే వన్దేఱి ఎన్టఱిన్ద విత్తనై.

విపరీతజ్ఞానమావతు- ఓరర్థత్తిల్ అర్థాన్తరబుద్ధి పణ్ణుగై. అతావతు- రజ్జుపిలే సర్పబుద్ధియుమ్, శుక్తియిలే రజతబుద్ధియుమ్. ఇతుక్కు విషయమేతు? ఎన్నిల్.

(ఆత్మవిషయం కృత్స్నజగద్విషయఞ్చ) ఆత్మవిషయమాకవుమ్, కృత్స్న జగద్విషయ మాకవుమ్. ఆత్మవిషయమాన విపరీతజ్ఞానమావతు- దేహాత్మాభి మానమ్. కృత్స్నజగద్విషయమాన విపరీత జ్ఞానమావతు- దేవతిర్యఙ్మనుష్యస్థావర శరీరఙ్గళిలే తత్తద్బుద్ధి పణ్ణుగై.

(విపరీతవృత్తఞ్చ) అతావతు- విరుద్ధమాక అనుష్ఠిక్కుఱ. కృత్స్న జగద్విషయ మాన విపరీతవృత్తమావతు- ఒరువన్ తనక్కు ఓరపకారమ్ పణ్ణినాల్, స్వకర్మఫల మెన్టుమ్, తత్తత్కర్మానుగుణమాక ఈశ్వరన్ ప్రవర్తకనెన్టుమ్ నినైయాతే, నిమిత్త మాత్రనాన చేతననై స్వతన్త్రనాక బుద్ధి పణ్ణి, అవన్ శెయ్తానెన్టు అవనుక్కు అపకరిక్కుఱ. ఆత్మవిషయమాన విపరీతవృత్తమావతు-పరతన్త్రనాన తన్నై స్వతన్త్రనెన్టు నినైత్తు త్తాన్ ప్రవర్తిక్కుఱ.

(అశేషవిషయమ్) - ఐశ్వర్యాదిపురుషార్థఙ్గళై అపేక్షిక్కుయుమ్,

(అద్యాపి వర్తమానమ్) ఇప్పోతు శెయ్కిఱవ*నిన్ఱు*యుమ్

(వర్తిష్యమాణఞ్చ) మేల్ శెయ్యప్పుకుకిఱవ*నిన్ఱు*యుమ్.

(సర్వం క్షమస్వ) అజ్ఞనాకైయాలే ఎన్నాలఱిన్దు తలైక్కట్ట వొణ్ణాతు. సర్వజ్ఞరాన దేవరీర్ అఱిన్దరుళిన ఎల్లావ*నిన్ఱు*యుమ్ పొఱుత్తరుళవేణుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

11. పదకొండవ చూర్ణిక

అవతారిక :- పదవ చూర్ణికలో "పొల్లా ఒళుక్కుమ్" (తిరువిరుత్తమ్-1) (తగని వర్తనం) అని చెప్పబడిన విపరీతాచారాలను "అకృత్యకరణమ్" ఇత్యాదిగా ప్రస్తావించి, వాటిని క్షమించాలని అర్థించారు. ఇందులో, ఆ అకృత్యకరణాలకు హేతువైన, విపరీతాచారాలవల్ల కలిగే దోషాలను సహించమని ప్రార్థిస్తున్నారు. పూర్వం

తెల్పినవానినే మళ్ళీ ప్రస్తావించడమనే పునరుక్తిదోషం ఇక్కడ రాదా ! అని అంటే, అక్కడ, అకృత్యకరణమనబడే విధింపబడినవానిని చేయకపోవడమనే విపరీతాచారాలు చెప్పబడ్డాయి. ఇవియే కాక, వేదాంతాలతో చెప్పబడిన విషయాలలో అజ్ఞానంవల్ల సంభావ్యాలైన కొన్ని విపరీతాచారాలు కూడా ఉన్నాయి. వాటిని ఈ చూర్ణికలో ప్రస్తావిస్తున్నారు. అందువల్ల ఇక్కడ పునరుక్తి దోషం లేదు.

"మోక్షానికి అడ్డుగా ఉండే పుణ్యాలు, పాపాలు- అనే విరోధులనుగూర్చి మన్నించమని ప్రార్థిస్తున్నారు" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్యలోని అవతారిక. "అథ మోక్షవిరోధిపాపపుణ్యరూపం క్షామయతి- అనాదీతి" అని అక్కడి వాక్యం.

వ్యాఖ్యానమ్ : (అనాదికాలప్రవృత్త) - ఈ అజ్ఞానం, విపరీతాచారం అనాదికాలంగా అనువర్తిస్తూ వస్తున్నవి- అని భావం.

(విపరీతజ్ఞానమ్) - "నేను, ఈలోకం భగవానునకు లోబడినవి కావు, స్వతంత్రమైనవి" అని భావించడం,దేవతాంతరాలకు శేషమని భావించడం, భగవానునకు శేషభూతాలైన వస్తువులను తనకు శేషమని భావించడం- మొదలైనవి విపరీతజ్ఞానం", "**ఆత్మనో జగతశ్చ స్వాతంత్ర్యధీ:, దేవతాంతరశేషత్వధీ:, భగవచ్ఛేషవస్తుని స్వశేషత్వధీశ్చ**" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. ఈ విపరీతజ్ఞానం స్వరూపానికి సహజంగా ఉండేది కాదు. "అయితే ఏదో ఒకనాడు వచ్చి చేరిందా?" అని అంటే, ఆ విధంగా కూడా చెప్పడానికి వీలులేదు. అనాది కాలంగా ఆత్మతో కలసి ఉన్నది- అని చెప్పవచ్చు. అంతే. ఇది అనాదికాలంగా ఆత్మలో ఉండడాన్ని చూస్తే, స్వరూపంలో సహజంగా ఉన్నదా? ఏమి! - అని సందేహపడేటట్లు ఉన్నది. భగవానుని అనుగ్రహంవల్ల మోక్షాన్ని పొందేటపుడు ఈ విపరీతజ్ఞానం మొదలైనవి తొలగడం కన్పిస్తున్నందువల్ల, ఇవి ఆత్మలో సహజంగా ఉన్నవి కావు, ఎపుడో వచ్చి చేరినవే- అని తెలుస్తున్నది.

విపరీతజ్ఞానం అంటే- ఒక విషయాన్ని ఇంకొక విషయంగా భావించడం. అంటే - దారాన్ని చూచి పాము అని అనుకోవడం, ముత్యపు చిప్పను చూచి వెండి అని అనుకోవడం -విపరీతజ్ఞానం. (ఇక్కడ) ఈ విపరీతజ్ఞానం దేనినిగూర్చి అంటే-

(ఆత్మవిషయం కృత్స్నజగద్విషయం చ) - ఆత్మనుగూర్చి, లోకం అంతటిని గూర్చి- అని భావం. ఆత్మనుగూర్చిన విపరీతజ్ఞానం అంటే- దేహమే ఆత్మ- అని భావించడం. లోకాన్నిగూర్చిన విపరీతజ్ఞానం అంటే -దేవ, తిర్యక్, మనుష్య, స్థావరాలనే శరీరాలనే ఆయా ఆత్మలుగా భావించడం.

(విపరీతవృత్తం చ) - విపరీతవృత్తం - అంటే- విపరీతమైన -విరుద్ధమైన అనుష్ఠానం. లోకాన్ని గూర్చిన విపరీతవృత్తం అంటే- తనకు ఒకడు ఒక హానిని చేస్తే, అది తన కర్మవల్ల సంభవించిందని, ఆయా కర్మలనుబట్టి, భగవానుడు ఈ హానిని కలిగేటట్లు చేశాడని భావించకుండా, ఆ హానిని చేసిన వ్యక్తిని స్వతంత్రునిగా తలచి, "అతడు ఈ హానిని చేశాడు" అని తలచి, అతనికి తిరిగి హానిని చేయడం, తనను గూర్చిన విపరీతజ్ఞానం అంటే- శేషభూతుడైన తనను స్వతంత్రుడు- అని భావించి కర్మను చేయడం.

(అశేషవిషయమ్)- "సంపద మొదలైన ఇహలౌకికాలైన ప్రయోజనాలను కోరడం" - "శెల్వమ్ ముదలాన ఇవ్వులకప్పయన్‌కళై విరుమ్బుకై" అని పెరియ వాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యాన పాఠాంతరం. "అశేషవిషయ విపరీతవృత్తం- భగవద్భాగవత దేవతాంతర భజనరూపం స్వార్థం, స్వపుత్రాద్యర్థం చ యత్పుణ్యమ్ అశేషవిషయమ్ విపరీతవృత్తమిత్యుచ్యతే"- "తనకోసం, తన పుత్రులు మొదలైన వారికోసం భగవానుని, అతని దాసులను, అన్యదైవాలను స్తుతించడమనే ఏ పుణ్యం ఉన్నదో అది అశేషవిషయవిపరీతవృత్తమనబడుతుంది- అని శ్రుతప్రకాశికాచార్య వ్యాఖ్య.

(అద్యాపి వర్తమానమ్) - ఇపుడు చేసేవానిని - అని అర్థం. "ఇప్పడి సర్వవిషయ మాకవుమ్ ముఱ్కాలత్తిల్ శెయ్‌దవర్‌గళోడు ఇప్పోదు శెయ్‌దవర్‌గళై క్కూట్టుకిఱార్" (ఈవిధంగా అన్ని విషయాలలోను గడచిన కాలంలో చేసినవానిని, ఇపుడు చేసినవానిని కలిపి పల్కుతున్నారు) అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానం. "ఆచార్య సేవాదినా శాస్త్రజన్యజ్ఞానే సంపన్నేఽపి వాసనావశాత్ అనువర్తమానమిత్యభిప్రాయేణాహ" - "ఆచార్యసేవాదులద్వారా శాస్త్రజన్యజ్ఞానం (శాస్త్రాలద్వారా కలుగవలసిన జ్ఞానం) కల్గిన, తరువాతకూడా, వాసనాబలం వల్ల ఇంతకుముందే ఉన్న విపరీత జ్ఞానం, విపరీతం అనువర్తిస్తున్నవి"- అనే అభిప్రాయంతో "అద్యాపి వర్తమానమ్" అని అంటున్నారని శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య.

(వర్తిష్యమాణం చ) - ఇకపై చేయబోయేవానినికూడా కలిపి పల్కుతున్నారు.

(సర్వం క్షమస్వ)-"జ్ఞానశూన్యుడను అయినందువల్ల వీనిని అన్నిటినీ తెలియడం నాకు సాధ్యం కాదు- అన్నిటినీ తెలిసిన నీవే అన్నిటినీ క్షమించాలి"- అని భావం.

మూలము

12. మదీయానాదికర్మప్రవాహప్రవృత్తం, భగవత్స్వరూపతిరోధానకరీం, విపరీతజ్ఞానజననీం, స్వవిషయాయాశ్చ భోగ్యబుద్ధేర్జననీం, దేహేన్ద్రియత్వేన

భోగ్యత్వేన సూక్ష్మరూపేణ చావస్థితాం, దైవీం గుణమయీం మాయాం, దాసభూతం "శరణా గతోఽస్మి తవాస్మి దాస" ఇతి వక్తారం మాం తారయ.

మదీయ+అనాది కర్మ ప్రవాహప్రవృత్తాం = చిరకాలంగా నేను చేస్తూ వచ్చిన కర్మపరంపరలచే ఏర్పడినది, భగవత్స్వరూప తిరోధానకరీం = భగవానుని స్వరూపాన్ని తెలిసికోనీయకుండా మఱుగుపరచేది, విపరీతజ్ఞాన జననీం = దేహాత్మ భ్రమ మొదలైన విపరీతజ్ఞానాలను కల్గించేది, స్వవిషయాయాः భోగ్యబుద్ధేः + చ జననీం = స్వకార్యరూపమైన శబ్దాదివిషయాలలో భోగ్యబుద్ధిని కల్గించేది, దేహేంద్రియత్వేన భోగ్యత్వేన సూక్ష్మరూపేణ చ అవస్థితామ్ = భోగస్థానమైన దేహరూపంతోను, భోగోపకరణాలైన ఇంద్రియాల రూపంతోను, భోగ్యమైన శబ్దాదుల రూపంతోను - వీటికి అన్నిటికి మూలకారణమైన సూక్ష్మ ప్రకృతిరూపంతోను - ఈ విధంగా నాల్గు విధాలైన పరిణామాలను కల్గినదై ఉండే, దైవీం = దేవుడనే పేరును కల నీచే క్రీడాపరికరంగా గ్రహింపబడినదైన, గుణమయీం= సత్త్వరజస్తమోగుణ రూపమైన, మాయామ్= విచిత్రకార్యకరం కనుక మాయ అనే పేరును పొందిన ప్రకృతిని, (దీనికి "మామ్ తారయ" అనే దానితో అన్వయం) దాసభూతం=దాసుడను, శరణాగతఃస్మి ఇతి వక్తారం = ద్వయం పూర్వఖండంలోని క్రమంలో శరణాగతుడను అని, ఉత్తరఖండంలో చెప్పబడ్డ రీతిలో కైంకర్యనిష్ఠుడను - అని నోఱు తెఱచి చెబుతున్న, మామ్= నన్ను, తారయ = (ప్రకృతిని) దాటినవాడనుగా చేయాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(మదీయానాది) కీழ్ - కర్మత్తైయుమ్ శొల్లి, అతుక్కుడియాన అజ్ఞానత్తైయుమ్ శొల్లి నిన్ఱార్. ఇవ్వజ్ఞానత్తుక్కుడియాన దేహానమ్బన్ధత్తైక్కడత్తియరుళవేణుమెన్గిఱార్- ఇఱ్ఱు. కీழ్- "క్షమస్వ" ఎన్ఱార్, ఇఱ్ఱు- "తారయ" ఎన్గిఱార్. ఇఱ్ఱనే వేణ్డువానేన్? ఎన్గిల్, కర్మముమ్, అజ్ఞానముమ్ నిగ్రహరూపమాయ్క్కొణ్డు అవన్ తిరువుళ్ళత్తిలే కిడప్పతొన్ఱాకైయాలే అవన్ క్షమిక్క నశిక్కుమ్. ఇవ్వచిత్తుత్తాన్ నిత్యమాకైయాలే నశిక్క ఎన్బతొన్ఱిలై. ఇని, ఇతిల్ నిన్ఱుమ్ కழలుకైయే యాయిఱ్ఱు ఉళ్ళతు. ఆకైయాలే "తారయ" ఎన్గిఱార్. ఈశ్వరవిభూతియై అழిక్కవేణు మెన్ఱాలే ఇవరుక్కు క్కురుత్తు. ఇతిల్ నిన్ఱుమ్ తమ్మై యెడుక్కవిటే యుళ్ళతు. పిరిక్క ఎన్ఱుతల్, విడువిక్క ఎన్ఱుతల్

శెయ్యలావతు- స్వరూపమ్ తో நிற்கక్కిడక్కిలితే. స్వరూపమ్ నేరాక నశిత్తు దేహమాయ్ క్కిడక్కైయాలే ఎడుక్కవేణు మెన్గిఱార్.

పాలుమ్, నీరుమ్ తన్నిలే కలన్దాల్, "పాల్ ఇతు; నీర్ ఇతు" ఎన్ఱు పిరిత్తు క్కాణవొణ్ణాతపడియుమ్, అతు- ఒరు పదార్థత్తిన్ కైప్పట్టవాతే సారమాన పాలై గ్రహిత్తు ఋజీషమాన నీరై క్కళిక్కుమాపోలే, ఒరు సర్వశక్తి పిరిత్తల్, ఇల్లైయాకిల్ నశిత్తల్ పోలే కాణుముళ్ళతు. "మమ మాయా దురత్యయా" ఎన్ఱుమ్, "మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తి తే" ఎన్ఱుమ్ నాన్ పణ్ణిన మాయై ఒరువరాల్ కడక్కవొణ్ణాతెన్ఱుమ్, ఎన్నైయే పற்றி క్కడక్క వేణుమెన్ఱు మరుళిచ్చెయ్కైయాలే, నీయే కడత్తి యరుళవేణుమెన్గిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

12. పన్నెండవ చూర్ణిక

అవతారిక : ముందు చూర్ణికలో, కర్మలను, దానికి కారణమైన అజ్ఞానాన్నిగూర్చి పల్క, వాటిని క్షమించాలి- అని అన్నారు. ఈ అజ్ఞానానికి కారణమైన దేహసంబంధాన్ని పోగొట్టి అనుగ్రహించాలి- అని ఈ చూర్ణికలో అనుగ్రహిస్తున్నారు. గడచిన రెండు చూర్ణికలలో "క్షమస్వ" (క్షమించాలి) అని అన్నారు. ఇక్కడ "తారయ" (దాటించాలి) అని అంటున్నారు. ఈ విధంగా ప్రార్థించడంలో అభిప్రాయమేమి ? అని అంటే- ఇతడు చేసిన (జీవుడు చేసిన) కర్మలవల్ల, అజ్ఞానం వల్ల, భగవానునకు ఒక నిగ్రహం (కోపం) కలిగి, అది అతని మనస్సులో నిలచి ఉంటుంది. ఆ కర్మలను, అజ్ఞానాన్ని అతడు క్షమించినపుడు ఆ నిగ్రహం పోతుంది. దేహసంబంధానికి కారణమైన ఈ అచిత్తు నిత్యమైనది అయినందువల్ల దానికి నాశం లేదు. దానినుండి ఈ ఆత్మదూరం కావడం మాత్రమే సాధ్యం. కనుక "తారయ" అని అంటున్నారు. భగవానుని సొత్తు అయిన అచిత్తును నశింపజేయాలని వీరు భావించరు. దీనినుండి తమను దాటించమని కదా వీరు వేడుతున్నారు. "విశ్లేషింపజేయాలి" అని, లేక, "విడిపించాలి" అని అనకుండా, "దాటించాలి"- అని పల్కడంలోని అభిప్రాయం ఏమంటే- "దేహాన్ని, ఆత్మను విడదీయడం, లేక, విడిపించడం వాటి స్వరూపం స్పష్టంగా తెలిసినపుడే సాధ్యం. "స్వరూపం నశించింది" అని చెప్పే రీతిలో ఉన్నదై, దేహరూపంగానే మిగిలి ఉన్నందువల్ల "తారయ"- "దానినుండి దాటించాలి" అని అంటున్నారు.

పాలు, నీరు ఒకటిగా కలిస్తే, "ఇది పాలు- ఇది నీరు" అని విభజించి చూడడం సాధ్యం కాదు. అయితే, హంస, సారమైన పాలను తాగి అసారమైన నీటిని విడుస్తున్నది. ఆ రీతిలోనే "సర్వశక్తి అయిన భగవానుడు విడదీస్తే విడదీయవచ్చు; లేకపోతే స్వరూపమే నశించి పోతుంది" అనే రీతిలో కదా ఉన్నది. "దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే" (గీత-7-14) (దేవశబ్దవాచ్యుడనైన నాచే నిర్మింపబడినది, సత్త్వరజస్తమస్సులనబడే మూడు గుణాలను కల్గినది అయిన ఈ నా మాయను దాటడం సాధ్యం కాదు. నన్నే ఎవరు శరణు పొందుతారో, వారు ఈ మాయను దాటుతున్నారు) అని అంటూ "నా మాయ అనే ప్రకృతి ఎవరికీ దాటడానికి సాధ్యం కానిది" అని, "దాని నన్నే ఆశ్రయించి దాటాలి" అనే నీవే పల్కినందువల్ల "నీవే దాటించాలని" అంటున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అనాదికర్మప్రవాహప్రవృత్తామ్) అనాదికాలమ్ పణ్ణి ప్పోన్ద కర్మపరమ్పరై యాలే ఉణ్డానతాయ్, ఇతుతాన్ పిఱరుణ్డాక్కినతు ఒన్ఱన్ఱిక్కే భగవత్ప్రసాదత్తాలే వన్దతన్ఱు -ఎన్ఱటిక్కై.

(మదీయ) ఎన్నాలే సమ్పాదిక్కప్పట్టతు- ఎన్ఱై. ఇతు శెయ్యుమ్ కార్యమెన్? ఎన్నిల్,

(భగవత్స్వరూపతిరోధానకరీమ్) వకుత్త దేవరీరుడైయ స్వరూపత్తుక్కు తిరోధానత్తై ప్పణ్ణక్కడవతాయ్, అతావతు- మఱ్ఱైక్కై- ఎన్ఱపడి. భగవత్స్వరూపత్తై ఇతు మఱ్ఱైక్కైయావతెన్ ? ఎన్నిల్. శ్రియఃపతియాయ్, పురుషోత్తమనాయ్, సమస్త కల్యాణగుణాత్మకనాయ్, "అయర్వఱుమమరర్ కళతిపతియాయ్", ఉభయవిభూతి నాథనాయితే ఈశ్వరనిరుప్పతు. ఇప్పడి యిరుక్క, కుదృష్టిముఖత్తాలే "నిర్విశేష చిన్మాత్రమ్ ఒరు వస్తు ఉణ్డు; అల్లాతతెల్లామ్ అపరమార్థ" మెన్నుమ్ మాయావాది; "చిదచిదీశ్వరతత్త్వఙ్గళ్ మూన్ఱు ఉణ్డు, అతిల్ చిదచిత్తుక్కళ్ తచ్ఛేషమాయ్ ఈశ్వరన్ శేషియాయిరుక్కిఱానల్లన్. ఎల్లామ్‌కూడ ఏకద్రవ్యపరిణామ" మెన్నుమ్ భేదాభేదవాది; కర్మమ్ పణ్ణుకైక్కు త్తానుణ్డాకిల్, కర్మఫలమ్ భుజిప్పిక్కైక్కు కర్మ ముణ్డాకిల్, ఇని ఈశ్వరాపేక్షైతాన్ ఎన్? అతొన్ఱిలై కాణెన్నుమ్ పాఙ్క్యవైశేషికర్‌కళ్, ఆక, "ఇదాయ్త్తు మఱ్ఱైక్కైయావతు. ఇతుక్కడి దేహమాయితే యిరుప్పతు.

(విపరీతజ్ఞానజననీమ్) అతుక్కు మేలే విపరీతజ్ఞానత్తుక్కు ఉత్పాదకైయాయ్. విపరీతజ్ఞానమాకైయావతు- అనాత్మన్యాత్మబుద్ధి. అతావతు- దేహత్తిల్ ఆత్మబుద్ధి పణ్ణుకై. ఇత్తాల్ స్వరూపత్తై మఱైత్తపడి శొల్లిన్ఱ్ఱు. ఆక, తన్నైయుమ్ మఱైత్తు, అవనైయుమ్ మఱైత్తతిఱే. ఇని, దేహమేయిఱే ఉళ్ళతు. ఇత్తాల్ తన్నరశు నాడాయ్త్తు- ఎన్నపడి.

ఆంధ్రవివరణం (భావదీపిక)

వ్యాఖ్యానమ్ : (అనాదికర్మప్రవాహప్రవృత్తామ్) అనాదికాలంగా చేస్తూ వచ్చే కర్మపరంపరవల్ల ఏర్పడిన ఈ ప్రకృతి సంబంధం- అని భావం.

(మదీయ) - ఈ సంబంధం ఇతరులు కల్గించినది కాదు. నా వల్లనే ఏర్పడినది- అని భావం. విత్తనం ముందా? మొలక ముందా? అనే ప్రశ్నను సమాధానించడం సాధ్యం కాదు. కనుక, ఇవి రెండూ ఒక దానివెంట ఒకటి అనువర్తిస్తూ వస్తున్నవి- అని భావించడం బీజాంకురన్యాయం. అదే రీతిలో, కర్మ, దేహసంబంధం - అనే రెండిటిలో ఏది ముందు? అనే విషయాన్ని నిర్ణయించడం సాధ్యం కాదు. కనుక, ఇవి రెండు ఒకటి తరువాత ఇంకొకటి అనువర్తిస్తూ వస్తున్నవి- **"బీజాంకురన్యాయాదనాదితా"** అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. ఈ దేహసంబంధం చేసే పని ఏమి? అంటే-

(భగవత్స్వరూపతిరోధానకరీమ్) - "ఆత్మస్వరూపానికి తగిన స్వామివి నీవు"- అనే నీ స్వరూపాన్ని ఆత్మకు తెలియకుండా మఱుగుపరచడమే ఇది చేసే పని- అని భావం. భగవత్స్వరూపాన్ని ఇది ఏవిధంగా మఱుగుపరుస్తున్నది? అని అంటే, శ్రియఃపతియై, పురుషోత్తముడై, సమస్త కల్యాణగుణాలకు ఆశ్రయమై, **"అయర్వఱు మమరర్కళ్"** అనబడే నిత్యసూరులకు నాథుడై, ప్రకృతిమండలం, పరమపదమనబడే ఉభయవిభూతులకు నాయకుడైకదా సర్వేశ్వరుడున్నాడు. ఈ విధంగా వేదశాస్త్రాలు తెల్పుతూ ఉండగా, తద్విరుద్ధంగా అపార్థాలను పలికే ఒక్కొక్క మతవాదులద్వారా ఈ వేదార్థాన్ని మార్చి పలికేటట్లుగా చేయడం ఇతరులకు ఈ స్వరూపాన్ని తెలియకుండా మఱుగుపరచడమే. అంటే -మాయావాదులైన అద్వైతులు -"ఏ విశేషం (భేదం) లేనిదై (నిర్విశేషమై), జ్ఞానమాత్రమై (చిన్మాత్రమై) ఉండే బ్రహ్మం ఒక్కటే సత్యం, మిగిలినది అంతా అసత్యం" అని అంటున్నారు. భేదాభేదవాది అయిన యాదవ ప్రకాశులు మొదలైనవారు- "అచిత్ చిదీశ్వరులనే మూడు తత్త్వాలు ఉన్నాయి. వాటిలో, చిత్తు, అచిత్తు ఈశ్వరుని అధీనంలో ఉంటాయి. ఈశ్వరుడు

వాటికి స్వామి- అని పల్కడం సరికాదు. ఈ మూడు తత్త్వాలు ఒకే ద్రవ్యంయొక్క పరిణామం" అని వాదిస్తారు. సాంఖ్యులు, వైశేషికులు- "కర్మను చేసే జీవుడొకడున్నాడని, దాని ఫలాన్ని అనుభవించడంకోసం ఆ కర్మ ఉన్నదని అనడం సరియే కాని, ఈశ్వరుడనే తత్త్వంవల్ల చేయదగిన (సాధించదగిన) కార్యం ఏమీ లేనందువల్ల అతడు అనావశ్యకం" అని అంటున్నారు. ఈ రీతిలో ఈశ్వరస్వరూపాన్ని చేతనులు తెలిసికోలేని రీతిలో మఱుగుపడేటట్లుగా ప్రకృతిసంబంధం చేస్తున్నది- అని భావం. "గుణమాయాసమావృతः-ఇత్యస్యార్థమాహ"-"గుణమాయాసమావృతः"(జితంతే-1-3) (త్రిగుణాత్మకమైన మాయ అనబడే ప్రకృతిచేత సర్వేశ్వరుడు ఆవరింపబడి ఉన్నాడు) అనే జితంతే స్తోత్రశ్లోకభాగాన్ని ఇక్కడ ప్రమాణంగా శ్రీసుదర్శనభట్టర్ చూపారు.

(విపరీతజ్ఞానజననీమ్) - ఈ విధంగా భగవానుని స్వరూపాన్ని మఱుగు పరచడమే కాకుండా, విపరీతజ్ఞానాన్ని కూడా ప్రకృతిసంబంధం కల్గిస్తున్నదని భావం. విపరీతజ్ఞానం అంటే -ఆత్మకంటే వేఱయిన దేహాన్ని ఆత్మ- అని భావించడం. ఈ విధంగా భగవత్స్వరూపాన్ని మఱుగుపరచడమే కాక, ఆత్మకు దాని స్వరూపాన్ని కూడా తెలియకుండా చేస్తున్నదని భావం. చివరకు, దేహం ఒకటే ఉన్నది- అని తలుస్తారు. దేహం చూపిన దారిలోనే ప్రవర్తిస్తారు కనుక, ఇష్టారాజ్యంగా "తన్నరశునాడు" (తానే ప్రభువైన రాజ్యం) అయినది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వవిషయాయాశ్చ భోగ్యబుద్ధేర్జననీమ్) తన్నరశునాడాయ్‌త్తే, ఇని, కళ్ళర్, పళ్ళికళ్ సామ్రాజ్యమ్ పణ్ణుమిత్తనైయిత్తే. స్వకార్యభూతమాన శబ్దాదికళిలే భోగ్యబుద్ధియై పుణ్ణు విప్పుతుమాయ్,

(దేహేన్ద్రియత్వేన భోగ్యత్వేన సూక్ష్మరూపేణ చావస్థితామ్) భోగాయతనమాన దేహరూపత్తాలుమ్, భోగోపకరణమాన ఇన్ద్రియరూపత్తాలుమ్, భోగ్యమాన శబ్దాది రూపత్తాలుమ్, ఇత్తనైక్కుమ్ కిళ్ఞాన సూక్ష్మ ప్రకృతిరూపత్తాలుమ్ అవస్థైయుమాయ్, నాలువకైప్పట్ట పరిణామత్తై యుడైయత్తాయ్.

(దైవీమ్) దేవరీరుక్కు క్రీడాపరికరభూతైయాయ్.

(గుణమయీమ్) గుణత్రయప్రచురైయాయ్. అతావతు-*సూక్ష్మరూపవత్తాను గుణత్రయాత్మకమా యిరుక్కైయుమ్. ఇతిల్, చేతనర్ పరిగ్రహిత్త శరీరఙ్గళ్ తమः ప్రచురమాయుమ్, రజःప్రచురమాయుమ్, (సత్త్వప్రచురమాయు) మిరుక్కుమ్.

* ఈభాగం అధికపాఠం.

(మాయామ్) విచిత్రకార్యకరత్వత్తాలే మాయాశబ్దవాచ్యైయాయ్, విచిత్ర పరిణామిని యాకైయాలే ఆశ్చర్యత్తైయుడైత్తాయ్. ఆశ్చర్యమ్ ఎత్తాలే? ఎన్నిల్, పఞ్చభూతద్రవ్యఙ్గళుమ్ ఏకద్రవ్యపరిణామమాయిరుక్క, అన్యోన్యమ్ భిన్నరూప మాయుమ్, భోగ్యభోగోపకరణభోగస్థానఙ్గళాయుమ్, చిత్రపటమ్పోలే ఆశ్చర్యమా యిరుక్కై.

(మాం తారయ) ఇప్పడిప్పట్ట ప్రకృతియిలే అకప్పట్ట ఎన్నై క్కడప్పిత్తరుళ వేణుమ్. కడప్పిక్కవేణుమెన్రవాఱే "నామ్ కడప్పిక్కైక్కు నమక్కు నీర్ శెయ్తతెన్? ఎన్గొణ్డు తాన్ కడప్పిక్క చ్చొల్లుకిఱతు?" ఎన్ఱు పెరియపెరుమాళ్ కేట్టరుళ,

(దాసభూతః) ఎన్పక్కల్ ఏతేనుముణ్డాయ్ చొల్లుకిఱేనో? అనాదికాలమ్ దుష్కర్మఙ్గళైయే పణ్ణిప్పోన్దేనాకిలుమ్, దేహాత్మాభిమానియాయ్ పోన్దేయాకిలుమ్, శబ్దాదివిషయ ప్రవణనాయ్ పోన్దేనేయాకిలుమ్, స్వరూపత్తై నిరూపిత్తవాఱే, ఉనక్కు అనన్యార్హ శేషమాయన్ఱో ఇరుక్కిఱతు; అత్తాలే శొల్లుకిఱేన్. అతు వార్తై యన్ఱు కాణుమెన్న; అతు వార్తై యన్ఱిక్కే యొళ్ళికిఱతెన్? అప్పడియేయన్ఱో! ఎన్న; అతు ఉమక్కేయన్ఱు కాణుమ్, సకలచేతనరుడైయ స్వరూపత్తై ప్పార్త్తాలుమ్ నమక్కు అనన్యార్హ మాయన్ఱో ఇరుప్పతు. అఙ్గనే యానాల్ సర్వర్క్కుమ్ కార్యమ్ శెయ్య వేణుమ్ కాణుమెన్న; అతుక్కు మేలే ఒరు వ్యావృత్తియుణ్డు - ఎన్గిఱార్. అతు ఏతు? ఎన్న,

(శరణాగతోఽస్మి తవాస్మి దాస ఇతి వక్తారమ్) "శరణాగతోఽస్మి" ఎన్ఱుమ్, "తవాస్మి" ఎన్ఱుమ్ "దాసः" ఎన్ఱుమ్ శొన్నేన్. దేవరే ఉపాయమెన్ఱుమ్, దేవరే ఉపేయమెన్ఱుమ్, దేవర్క్కు అనన్యార్హ శేషమెన్ఱుమ్,

(వక్తారం మామ్) ఇప్పడి ఉక్తిప్రదనాయిరున్దుళ్ళ ఎన్నై,

(తారయ) ఇవ్వుక్తిమాత్రత్తైయే పత్రిరాశాక క్కొణ్డు కడప్పిత్తరుళవేణుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(స్వవిషయాయాశ్చ భోగ్యబుద్ధేర్జననీమ్) - ఇష్టారాజ్యమైనందువల్ల దొంగలు, అనాగరికులు (అహంకార-మమకారాలు) రాజ్యాన్ని చేసే స్థితి ఏర్పడుతుంది. అంటే- ప్రకృతివల్ల కలిగే శబ్దాది విషయాలే భోగ్యాలు- అనే భావాన్ని ఈ చేతనునకు కల్గిస్తుంది- అని భావం.

(దేహేంద్రియత్వేన భోగ్యత్వేన సూక్ష్మరూపేణ చావస్థితామ్) - శబ్దాది విషయాలను అనుభవించడానికి స్థానమైన ఈ దేహంగాను, ఈ అనుభవానికి సహకరించే ఇంద్రియాలుగాను, అనుభవింపబడే శబ్దాది విషయాలుగాను, వీటికి అన్నిటికి మూలకారణమైన సూక్ష్మప్రకృతి రూపంగాను- ఈ విధంగా నాల్గు విధాలైన పరిణామాలను కల్గినదై ఈ మూలప్రకృతి ఉంటుంది- అని భావం.

(దైవీమ్) - దేవుడవైన నీ లీలకు సాధనమై ఉంటుంది- ఈ మూలప్రకృతి - అని భావం. "దివు-క్రీడా" అనే ధాతువు నుండి పుట్టినందువల్ల "దేవ" శబ్దం ఇక్కడ లోకాన్ని అంతటిని సృష్టించి, కాపాడి, లయం చేసే లీలను కలవాడనే అర్థాన్ని ఇస్తుంది.

(గుణమయీమ్) - సత్త్వరజస్తమస్సులనే త్రిగుణాలతో నిండినది మూల ప్రకృతి-అని భావం. అంటే -మూలప్రకృతి ఈ మూడు గుణాలను కల్గి ఉంటుంది. అందులో చేతనులు కర్మానుగుణంగా పొందిన శరీరాలలో కొన్ని తమోగుణాన్ని అధికంగా కల్గినవై, కొన్ని రజోగుణాన్ని అధికంగా కల్గినవై, (కొన్ని సత్త్వగుణాన్ని అధికంగా కల్గినవై) ఉంటాయి.

(మాయామ్) - మాయాశబ్దం ఆశ్చర్యాన్ని కల్గించే వస్తువులను ఉద్దేశించి శాస్త్రాలలో వ్యవహరింపబడుతున్నది. మూలప్రకృతికూడా ఆశ్చర్యకరమైన కార్యాలను కలుగ జేస్తున్నందున, ఆశ్చర్యకరమైన పరిణామాలను కల్గి ఉన్నందున **"మాయా"** అనే పదంతో వ్యవహరింపబడుతున్నది. ఇది ఆశ్చర్యకరమై ఉండడం ఎందువల్ల ? అని అంటే, ప్రకృతివల్ల జనించే భూతాలు అయిదు దానినుండే పుట్టినవి అయినా, ఒక్కొక్కటి వేఱ్ఱేఱు విధంగాను, భోగ్యాలుగాను పరిణమించేవిగాను, భోగానికి ఉపకరణాలుగాను, భోగస్థానాలుగా, పరిణమించేవిగాను ఉన్నందున, పలు వర్ణాలను కల వస్త్రం వలె (చిత్రవర్ణపటంవలె) తోస్తున్నది- అని భావం.

(మాం తారయ) - ఇటువంటి ప్రకృతిలో చిక్కుకొన్న నన్ను దీనిని నేను దాటే రీతిలో చేయాలి- అని అంటున్నారు.

"నేను మిమ్ములను ఈ ప్రకృతినుండి దాటించడానికి కారణంగా మీరు చేసినది (అనుష్ఠించినది) ఏమయినా ఉన్నదా ? దేనిని పురస్కరించుకొని దీనినుండి విడిపించమని నన్ను అంటున్నారు?" అని శ్రీరంగనాథుని అభిప్రాయంగా తలచి, నేను ఏదయినా సాధనానుష్ఠానాన్ని చేసినవాడను కాను. అనాదికాలంగా దుష్కర్మ లనే చేస్తూ వస్తున్నాను. దేహమే ఆత్మ- అని భావించేవాడను అయినా, శబ్దాది

విషయాలలోనే అభినివేశాన్ని కల్గి ఉన్నవాడనైనా, ఇపుడు నా స్వరూపాన్ని గమనించ గానే, వేఱొకరికి శేషం కాకుండా, నీకే శేషమై ఉన్నాననే కారణంవల్ల ఈ విధంగా ప్రకృతినుండి నన్ను దాటించమని అంటున్నాను'' అని- **"దాసభూతమ్"** అని పల్కడం ద్వారా అంటున్నారు, **"దాసభూతమ్"** - అనేది చేతనులందఱికీ సాధారణ మైనది కదా ! అందువల్ల, నేను మిమ్ములను ప్రకృతినుండి దాటించేటట్లుగా మీవద్ద ఏదయినా ఒక వైలక్షణ్యం ఉండాలి కదా'' అని పెరియపెరుమాళ్ అభిప్రాయం కాగా, దానికి బదులు పల్కుతున్నారు.

(శరణాగతోఽస్మి తవాస్మి దాస ఇతి వక్తారమ్) - "నేను నిన్నే శరణు పొందినవాడైన ఉన్నాను"అని, "నీకు శేషభూతుడను'' అని పలికాను. అంటే- "నీవే ఉపాయం'' అని, "నీవే ఉపేయం'' అని, "నేను ఇంకొకరి శేషం కాకుండా, నీకే శేషభూతుడనై ఉన్నాను'' అని అన్నాను.

(వక్తారమ్ మామ్) - ఇటువంటి మాటను పల్కిన నన్ను,

(తారయ) - "ఈ మాటను మాత్రమే నావద్ద ఉండే వైలక్షణ్యంగా గ్రహించి, నన్ను ప్రకృతినుండి దాటించాలి"- అని భావం. **"శరణాగతోఽస్మి, తవాస్మి"** అనే రెండు ప్రయోగాలు క్రమంగా ద్వయంలోని పూర్వఖండ, ఉత్తరఖండార్థాలను తెలుపుతున్నాయి'' అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. **"శరణాగతోఽస్మి, తవాస్మి దాసः"** -**ఇతి పూర్వోత్తరఖండార్థः"** అని వారి వ్యాఖ్య. **"వక్తారమ్"** అనేటపుడు **"భవ శరణమ్ ఇతీరయంతి యే వై త్యజ భట దూరతరేణ తానపాపాన్"** (విష్ణు.పు.-3-7-33) (ఓ భటుడా ! "భగవన్ ! నీవే నాకు శరణు కావాలి'' అనే మాటను ఎవరు పల్కుతున్నారో, ఆ కారణం వల్ల పాపాలు లేని వారిని విడచిపెట్టి దూరంగా తొలగిపొండి) అని శ్రీవిష్ణుపురాణంలో యముడు పల్కిన మాటను ప్రమాణంగా శ్రీసుదర్శనశభట్టర్ ఉట్టంకించారు. "కేవలం మాటమాత్రమే నా వద్ద ఉన్నది'' అని అన్నందున "శరణాగతి ఉపాయం కాదు, అధికారివిశేషణం మాత్రమే'' అని ఇక్కడ తెలుపబడింది.

మూలము

13. తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహం స చ మమ ప్రియः ॥
ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।
అస్థిత స్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥

బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే ।
వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥
- ఇతి శ్లోకత్రయోదితజ్ఞానినం మాం కురుష్వ ॥

తేషాం = ఆ ముగ్గురిలో, జ్ఞానీ విశిష్యతే = జ్ఞాని విశేషింపబడుతున్నాడు. అతని వైలక్షణ్యానికి ఏమి కారణం? అంటే, నిత్యయుక్తః ఏకభక్తిః = నిత్య యుక్తుడై, ఏకభక్తిగా అతడు ఉండడంవల్ల. "జ్ఞానినః అత్యర్థం ప్రియః అహమ్" = జ్ఞానికి నాపట్ల గల ప్రీతి వాచామ గోచరం, స చ మమ ప్రియః = ఆ రీతిలోనే ఆ జ్ఞానిపట్ల నాకు గల ప్రీతికూడా వాచామగోచరమే.

ఏతే సర్వే ఏవ ఉదారాః = పూర్వం తెల్పిన అధికారులు అందఱు నన్నే ఉపాసిస్తున్నందువల్ల వారు ఔదార్యాన్ని కలవారు. "జ్ఞానీ తు ఆత్మైవ మే మతమ్" = జ్ఞాని అయితే నా ఆత్మయే అని నామతం, (ఎందుకు? అంటే), స హి యుక్తాత్మా మామ్ ఏవ అనుత్తమాం గతిమ్ ఆస్థితః = నాతో కలిసి సదా ఉండాలి - అని భావించే ఆ అధికారి నన్నే గొప్ప ప్రాప్యంగా భావించడంవల్ల.

(బహూనాం జన్మనామ్ అంతే -అనే రాబోయే శ్లోకంలోకూడా జ్ఞానియొక్క గొప్పతనమే చెప్పబడుతున్నది) బహూనాం జన్మనామ్ అంతే = పలు పలు జన్మలు గడచిన పిదప, జ్ఞానవాన్ సన్ = నాకు శేషమై ఉండడమే ఆత్మస్వరూప మని తెలిసినవాడై, మామ్ ప్రపద్యతే = జ్ఞాని అయినవాడు నన్ను సేవిస్తున్నాడు. (ఏవిధంగా సేవిస్తున్నాడు? అని అంటే), వాసుదేవః సర్వమ్ ఇతి = భుజించే అన్నం, తాగే నీరు, అనుభవించే తాంబూలం అంతా- ధారక, పోషక, భోగ్యాలు అన్నీ- శ్రీకృష్ణుడే - అనే భావనతో సేవిస్తున్నాడు. సః మహాత్మా సుదుర్లభః= అటువంటి మహాత్ముడు నాకు దొరకడం అరుదు.

ఇతి శ్లోకత్రయోదిత జ్ఞానినం మాం కురుష్వ = అని ఈ విధంగా ఈమూడు శ్లోకాలలోను గొప్పగా తెలుపబడ్డ జ్ఞానిని అయేటట్లుగా నన్ను చేయాలి- (అని ప్రార్థించినట్లయినది.)

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తేషాం జ్ఞానీ) కీழ்- నమళ్వార్థమ్ శొల్లినార్‌కాయ్ నిన్రతు. నమళ్వత్తుక్కర్థమ్ - విరోధినివృత్తియితే; అవ్వళవుమ్ పోరాతే; ఇవర్‌క్కు పరమపురుషార్థ లక్షణమోక్ష మాన కైఙ్కర్యసిద్ధియుమ్ వేణుమే. ఇక్కైఙ్కర్యోపయోగియుమాయ్, ఇక్కైఙ్కర్యత్తో

పాతి ప్రియవిషయముమాయ్, ప్రాప్యభూమియిలు మనువర్తిక్కుక్కైయాన పరభక్తిపరజ్ఞానపరమభక్తియై అపేక్షిక్క నినైత్తు, అవైతానుణ్డావతు- అవ*నీ*ర్ుక్కు పూర్వభావియాయిరున్దుళ్ళ అనన్యప్రయోజనతయా భక్తిరూపాపన్నజ్ఞానముడైయార్ క్కాకైయాలే, అతినుడైయ సిద్ధ్యర్థమాక, గీతోపనిషదాచార్యన్ అరుళిచ్చెయ్తశ్లోకత్రయత్తైయుమ్ మున్నిట్టు, అన్ద జ్ఞానత్తై యుముణ్డాక్కి యరుళవేణుమెన్గిఱార్.

(తేషామ్) "ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ !" ఎన్ఱ శొల్లుకిఱ ఐశ్వర్యకైవల్య భగవచ్చరణార్థికళిల్ వైత్తుక్కొణ్డు.

(జ్ఞానీ) జ్ఞానియానవన్. అవనెన్? ఎన్నిల్,

(విశిష్యతే) విశేషముణ్డు. అవనుక్కే*నీ*ర్ుమెన్ ? ఎన్నిల్.

(నిత్యయుక్తః - ఏకభక్తిః) ఇతు ఏ*నీ*ర్ుమ్. నిత్యయుక్తనాకైయావతు- ప్రయోజనత్తుక్కాక ఎన్నై ప్ప*నీ*ర్ి ప్రయోజనమ్ కైప్పట్టవాతే అకన్ఱ పోకైయన్ఱిక్కే, ఎన్నైయే ప్రయోజనమాక ప్ప*నీ*ర్ినవన్.

(ఏకభక్తిః) ప్రయోజనత్తిలే స్నేహత్తై ప్పణ్ణి ప్రయోజనశ్రద్ధైమికుతియాలే స్నేహత్తుక్కుమ్ నానే విషయమాకై.

(ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహమ్) జ్ఞానినోఽహమత్యర్థం ప్రియోఽహి- జ్ఞానిక్కు నాన్ అత్యర్థప్రియనాయిరుప్పన్. ఎన్ఱక్కుల్ అవనుక్కుణ్డాన ప్రియత్తుక్కు ప్పాశురమిడప్పోకాతు. అభిధేయవచనోఽర్థశబ్దః.

(స చ మమ ప్రియః) అవనుమ్ ఎనక్కు ప్రియనాయిరుక్కుమ్. అవనుక్కు నాన్ అత్యర్థప్రియనెన్ఱుమ్, అవనుమ్ ఎనక్కు ప్రియనెన్ఱుమ్, అవన్ఱక్కుల్ తనక్కుణ్డాన ప్రియత్తై క్కుఱైయ చ్చొల్లవేణ్డుకిఱతు ఎన్ ? అవనుడైయ ప్రియత్తిల్ తన్నుడైయ ప్రియమ్ కుఱైన్దో ఇరుప్పతు? ఎన్నిల్; అజ్ఞనన్ఱు. అవన్ తన్నళవిలే ప్రియన్, నాన్ ఎన్నళవిలే ప్రియన్, అణువుక్కుళ్ళతన్తే విభువుక్కుళ్ళతు. కుళప్పడి కలజ్గినాప్పోలన్తే కడల్ కలజ్గువతు. ఇప్పడి యిరుక్క తన్ వాత్సల్యత్తాలే అవనుడైయ ప్రియత్తుక్కు ఎన్నుడైయ ప్రియమ్ ఎజ్గే కిడక్కుమెన్నుమ్ నినైవాలే శొల్లుకిఱాన్. అజ్ఞనన్ఱియిలే, సర్వశక్తియాలుమ్ పరిహరిక్క వొణ్ణాత భయత్తై విళైప్పతాన ప్రియమాకైయాలే అతుతానే అత్యర్థమెన్నవుమామ్, "భయానా మపహారి"యాలుమ్ పరిహరిక్కవొణ్ణాత భయత్తై విళైప్పిప్పతొరు ప్రియమిఱే. భయనివృత్తిహేతుక్కుళ్ తానే భయప్రవృత్తి హేతుక్కళాయ్త్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

13. పదమూడవ చూర్ణిక

అవతారిక :- పదవ చూర్ణికనుండి పన్నెండవ చూర్ణిక వరకు ద్వయం ఉత్తరఖండంలోని నమశ్శబ్దార్థం వివరింపబడింది. నమశ్శబ్దానికి విరోధినిరసనమేకదా అర్థం. కైవల్యనిష్ఠనకు విరోధులు తొలగితే చాలు. ఆత్మానుభవరూపమైన కైవల్యమోక్షం సిద్ధిస్తుంది. వీరికి తావన్మాత్రం చాలదు. పరమపురుషార్థాలైన కైంకర్యం లభించడమనే పరమమోక్షం కూడా వీరికి కావాలి. ఈ కైంకర్యానికి సహాయపడే కైంకర్యంవలె అధికరించదగిన, తాను చేరబోయే పరమపదంలోకూడా అనువర్తించే పరభక్తి-పరజ్ఞాన - పరమభక్తులను వేడడంకోసం దానికి ముందు కలిగే ప్రయోజనాంతరాలను ఆశించని భక్తిరూపాపన్నజ్ఞానాన్ని, శ్రీగీతోపనిషత్తును ఉపదేశించిన శ్రీకృష్ణుడు పల్కిన శ్లోకాలు మూడింటిద్వారా, ప్రార్థిస్తున్నారు.

"అథ, చతుర్థ్యర్థమిష్ట ప్రాప్తిం ప్రార్థయతే"- "ద్వయమంత్రం ఉత్తరఖండంలోని చతుర్థిద్వారా తెలుపబడే ఇష్టప్రాప్తిని **"తేషామ్"** అని ప్రారంభమవుతున్న శ్లోకంద్వారా ప్రార్థిస్తున్నారు - అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్యలోని అవతారిక. దీనిని గూర్చి వారు ఇంకా ఈ క్రింది విధంగా పల్కుతున్నారు. "ఉపాసకునకు ఉపాయం పరభక్తి. దాని స్థానంలో ప్రపన్నునకు ప్రపత్తి ఉపాయమవుతున్నది. ఉపాసనకునకు ఆ ప్రపత్తికి తరువాత కలిగే పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులు అతడు దేహంతో కూడి ఉన్నపుడే ఉపాయాలు అవుతున్నవి. ప్రపత్తిని ఉపాయంగా భావించే ప్రపన్నునకు (అంటే - స్వగతస్వీకారనిష్ఠనకు) అవి ఉపేయాలుగాకూడా అవుతున్నాయి. ప్రపత్తిలో ఉపాయబుద్ధిని కల్గి ఉండకుండా, భగవానుడే ఉపాయమని తలచే పరగతస్వీకారనిష్ఠనకు అవి స్వయంప్రయోజనాలుగా అవుతున్నవి.

వీరు అటువంటివారైనందువల్ల **"తేషామ్"** అని ప్రారంభమవుతున్న మూడు గీతాశ్లోకాలద్వారా పరజ్ఞానాన్ని ప్రార్థిస్తున్నారు. **"చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున, ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ పురుషర్షభ!"** (గీత-7-13) (అర్జునా! పుణ్యాత్ములైన నాల్గు విధాలైన జనులు నన్ను అర్థిస్తున్నారు. వారు- సంపదను కోల్పోయి ఆర్తిని పొందినవారు, (నూతనమైన) సంపదను ఆశించేవారు, ఆత్మస్వరూపాన్ని పొందగోరేవారు, భగవానునే పొందాలని కోరే జ్ఞాని -అనే నల్గురు) అని చెప్పబడిన

(భ్రష్ట-అపూర్వ) ఐశ్వర్యార్థులు, కైవల్య మోక్షార్థులు, భగవానుని శ్రీచరణాలలో కైంకర్యాన్ని కోరేవారు - అనే ముగ్గురిలో,

(జ్ఞానీ)- జ్ఞాని అంటే- పరమపురుషార్థాన్ని కోరే జ్ఞాని,

(విశిష్యతే) - వైలక్షణ్యాన్ని కలవాడుగా చెప్పబడుతున్నాడు. అతనికి గల గొప్పతనం ఏమి ? అని అంటే -

(నిత్యయుక్తः ఏకభక్తిः) - ఈ రెండేకదా ఇతనికి గల వైలక్షణ్యాలు. నిత్యయుక్తుడంటే- ఒక ప్రయోజనాన్ని పొందగోరి నన్ను ఆశ్రయించి నిలచి, ఆ ప్రయోజనం పొందగానే నన్ను విడచి తొలగిపోవడం కాకుండా, నన్నే ఎల్లప్పుడూ ప్రయోజనంగా కల్గి ఉన్నవాడు. ఏకభక్తి అంటే- ప్రయోజనాంతరంలో ఆసక్తిని కల్గి, ఆ అభినివేశాతిశయంవల్ల ఆ ప్రయోజనం సిద్ధించడంకోసం నాపట్ల ఆసక్తిని కల్గి ఉండడం కాకుండా, నన్నే ప్రయోజనంగా కల్గినవాడయినందువల్ల తన అభినివేశానికి నన్ను ఒక్కని మాత్రమే విషయంగా కల్గి ఉండడం.

(ప్రియో హి జ్ఞానినోఽత్యర్థ మహమ్) - **"జ్ఞానినः అహమత్యర్థం ప్రియోఽహి"**- జ్ఞానికి నేను మాటలతో చెప్పడానికి సాధ్యం కానంత అవధిలో ప్రియుడనై ఉంటానుకదా! నాపట్ల అతనికి కల ప్రేమ వాక్కుతో వివరించడానికి సాధ్యం కానిది- అని భావం. **"అత్యర్థమ్"** అనే పదంలోని **"అర్థ"** శబ్దం అభిధేయాన్ని మాటతో వివరించడాన్ని తెల్పుతుంది.

(స చ మమ ప్రియः) - అతడుకూడా నాకు ప్రియుడై ఉంటాడు. "నాపట్ల అతనికి గల ప్రేమ మాటతో చెప్పలేనిది" అని పల్కి, అతనిపట్ల తనకు గల ప్రేమను ఎందువల్ల తక్కువగా భగవానుడు పలికాడు, భక్తుని ప్రేమకంటే తక్కువ అయినదా భగవానుని ప్రేమ ? -అని అంటే, అణుస్వరూపుడై ఉండే భక్తుని భక్త్యతిశయాన్ని చూస్తే, విభుస్వరూపుడైన తన ప్రేమ తక్కువ- అని భగవదభిప్రాయం. ఒక చిన్న గోష్పాదంలో నిలచి ఉండే నీరు కలత చెందే అవధిలో సముద్రంలోని నీరు కలత చెందదుకదా! అందువల్ల, "అతని ప్రేమకు నా ప్రేమ సాటి కాదు" అని అంటున్నాడు, భగవానుడు; అతనిపట్ల తనకు గల వాత్సల్యాతిశయంవల్ల, లేక, సర్వసమర్థుడనైన నా వల్ల కూడా పోగొట్టడానికి సాధ్యం కాని అస్థానే భయశంకను (భగవానునకు ఏమి కీడు మూడుతుందో !- అనే భయాన్ని) కల్గిస్తుంది. కనుక, భక్తుని ప్రేమయే అధికం" అని భగవానుడు అభిప్రాయ పడుతున్నాడని కూడా చెప్పవచ్చు. **"భయానా**

మహాహరి" (విష్ణు.పు. 1-17-36) (భక్తుల భయాలను అన్నిటిని పోగొట్టేవాడు) అని చెప్పబడిన నాచే కూడా పోగొట్టడానికి సాధ్యం కాని భయాన్ని కల్గించి, నాకు మంగళాశాసనం చేసే రీతిలో చేస్తుంది కదా, భక్తుని ప్రేమ. పెరియాళ్వార్లకు కల్గిన ఈ భయాన్ని పోగొట్టడంకోసం భగవానుడు, తన "మల్లాణ్డ తిణ్ తోళ్" (మల్లులను జయించిన బలమైన బాహువుల) అందం, మణివర్ణుడై ఉండే అందం- మొదలైనవానిని ప్రదర్శించినా, అవియే ఇంకా ఇంకా వారికి (ఆళ్వార్లకు) భయాన్ని కల్గించే రీతిలో కదా, వారి ప్రేమ ఉన్నది. అటువంటి భక్తుల ప్రేమయే తన ప్రేమకంటే ఎక్కువ- అని ఇక్కడ భగవానుడు సూచిస్తున్నాడు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

"ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్, అస్థిత స్స హి యుక్తాత్మా మా మేవానుత్తమాం గతిమ్".

(ఉదారా స్సర్వ ఏవ) యాతొన్ఱై యావర్ శిలర్ అపేక్షిక్కుమిడత్తు దేవతాన్తరజ్ఞళై ప్పరిహరియాతవర్, మనుష్యాన్తరజ్ఞళై ప్పరిహరి యాతలన్ఱిక్కే ఎన్ఱైయే పరిహరి అపేక్షిక్కిఱార్కళ్. అవర్కళ్ ఇత్తనైవరు ముదారర్. అవర్కళిల్ వైత్తుక్కొణ్డు,

(జ్ఞానీ తు) జ్ఞానిక్కు విశేషముణ్డు, విశేషమెన్? ఎన్ఱిల్,

(ఆత్మైవ) జ్ఞానియానవన్ ఎనక్కాత్మా. ఎనక్కు ధారకనెన్ఱపడి. "ఏవ" ఎన్ఱిఱ అవధారణత్తాలే ఒరు కాలత్తిలే ఇవనుక్కు ధారకనాయ్, కాలాన్తరత్తిలే వేఱొన్ఱు ధారకమాయిరుక్కుమో? ఎన్ఱిల్, సర్వకాలముమ్ ఇవన్ ఎనక్కు ధారకన్.

భగవద్ జ్ఞానమ్ పిఱన్దానొరువన్ "ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిన్నుమ్ వెఱ్ఱిలైయు మెల్లామ్ కణ్ణన్" ఎన్ఱు ధారకపోషకభోగ్యజ్ఞళైయ ఈశ్వరనెన్ఱన్ఱో నినైత్తిరుప్పతు. అతు విపరీత మాయిరున్దతీ ! ఎన్న,

(మే మతమ్) అవన్ నినైత్తపడి నినైత్తిరుక్కిఱాన్. ఎనక్కు నినైవు ఇప్పడియే.

(అస్థిత స్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్) అనుత్తమాం గతిం మామేవ యుక్తాత్మా అస్థిత స్స హి- ఇప్పడి ఆస్థానమ్ పణ్ణ అనుత్తమగతియాన ఎన్ఱై. అనుత్తమమాన గతియాకిఱతు- తనక్కు మేలుత్తమత్తై యుడైత్తన్ఱిక్కే యిరుప్పతొన్ఱు. పరమప్రాప్యనాన ఎన్ఱైయే (యుక్తాత్మా) కూడుకిఱవన్. (అస్థిత స్సహి) ఇప్పడి ఆస్థానమ్ పణ్ణనిఱ్ఱుమ్; ధ్యానమ్ పణ్ణనిఱ్ఱుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఉదారా స్సర్వ ఏవైతే) - ఏచేతనులు, ఏదయినా ఒక ప్రయోజనాన్ని కోరినపుడు, వాటిని దేవతాంతరాలవద్దనో, లేక, మానవులవద్దనో కోరకుండా, నావద్దనే కోరుతున్నారో, వారు ఐశ్వర్యార్థులై ఉన్నా, కైవల్యార్థులై ఉన్నా, భగవచ్చరణార్థులై ఉన్నా, వారు అందఱు నా ఔదార్య గుణాన్ని ప్రకాశింపజేస్తున్నారు కనుక, నాకు గొప్పతనాన్ని కల్గించే గొప్ప ఔదార్యాన్ని కలవారే.

(జ్ఞానీ తు) వారిలో, నా శ్రీచరణాలలో కైంకర్యాన్ని కోరే జ్ఞాని గొప్పతనాన్ని పొంది ప్రకాశిస్తున్నాడు. అతనికి గల గొప్పతనం ఏమి ? అని అంటే-

(ఆత్మైవ)- జ్ఞాని నాకు ఆత్మ. అంటే- నన్ను ధరింపజేసేవాడు- అని భావం. "నాకు ఆత్మగానే ఉన్నాడు" అనే ఏవకారం ద్వారా "ఒక కాలంలో నాకు ఇతడు ధారకుడై, వేఱొక కాలంలో ఇంకొకటి ధారకుడై ఉండడం అనేది లేదు. అన్ని కాలాలలోను ఇతడే నాకు ధారకుడు" అని తెలుపబడుతున్నది.

ఈ సందర్భంలో ఒక ఆక్షేపం కల్గుతున్నది. "తన స్వరూపాన్నిగూర్చి యథాతథంగా తెలిసిన చేతనుడొకడు, **"ఉణ్ణుమ్ శోఱు పరుకుమ్ నీర్ తిన్నుమ్ వెఱ్ఱిలైయుమ్ ఎల్లామ్ కణ్ణన్"** (తిరువాయ్-6-7-1) అనే రీతిలో ధారక- పోషక- భోగ్యాలనే అన్నీ ఆ భగవానుడే అని భావించడం తగినది. వస్తుస్థితి ఆవిధంగా ఉన్నపుడు, ఇక్కడ "చేతనుడే తనకు ధారకుడు"- అని భగవానుడు పల్కడం తారుమాఱై ఉన్నది కదా" అనేది ఆ సందేహం. ఇక, దీనికి బదులు పల్కుతున్నాడు భగవానుడు.

(మే మతమ్) - "నా అభిప్రాయం. అతడు నన్నే తనకు ధారకునిగా భావించినా, నేను అతనినే నాకు ధారకునిగా భావిస్తున్నాను"- అని భావం. దీనికి హేతువును శ్లోకంలోని తరువాతి భాగంద్వారా తెల్పుతున్నాడు.

"అనుత్తమాం గతిం మామేవ యుక్తాత్మా ఆస్థిత స్స హి" అని అన్వయించి శ్లోకంలోని ఉత్తరార్ధానికి అర్థం చెప్పాలి. తనకంటే మిగిలినవానిలో తనకు మించినది ఏదీ లేనివాడనై ఉండే, గొప్పప్రాప్యమైన నన్నే కూడినవాడై, ఈ రీతిలోనే ధ్యానం చేసేవాడుకదా, అతడు- అని భావం. **"అనుత్తమాం గతిమ్"** అంటే -తనకు మించినది ఇంకొకటి లేని, గొప్ప ప్రాప్యమైన నన్ను- అని అర్థం. **"యుక్తాత్మా"** అంటే -"కూడినవాడు" -అని అర్థం. **"ఆస్థితః"** అంటే - ధ్యానం చేసేవాడు- అని అర్థం. మిగిలినవారివలె కాకుండా ఇతడు నన్నే గొప్ప ప్రాప్యంగా ఎల్లప్పుడు భావిస్తాడు

కనుక, లభించడానికి అరుదైన ఇటువంటి జ్ఞాని ఒకడు నాకు లభిస్తే, అతనినే నాకు ధారకునిగా నేను భావిస్తాను - అని భగవానుని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(బహూనాం జన్మనా మంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే, వాసుదేవ స్సర్వమితి స మహాత్మా సుదుర్లభః) యావనొరువన్ అనేకజన్మజ్ఞళ్ కూడ ఎన్నియే ఆరాధిత్తు జన్మాన్తరత్తిలే,

(జ్ఞానవాన్) మదేకవిషయ జ్ఞానవానాయ్,

(మామ్) ఎన్నై.

(వాసుదేవ స్సర్వమ్) "శేలేయ్ కణ్ణియరుమ్ పెరుమ్ శెల్వముమ్ నన్మక్కళుమ్ మేలా త్తాయ్ తన్దైయు మవరే యిని యావార్" ఎన్నుమ్, "మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతి ర్నారాయణః" ఎన్నుమ్ సర్వవిధబన్ధువుమాక,

(ప్రపద్యతే) యావనొరువన్ పఱ్ఱుకిఱాన్.

(ఇతి) ఇప్పడి యిరుక్కిఱవన్.

(సః) అవన్, (మహాత్మా) అఱుప్పెరియవనన్ఱో? అవనై యెప్పారిత్తై. అవనుక్కు నాముమొప్పల్లోమ్. ఆవతెన్ ? ఇతు ప్రశంసైయో? ఎన్నిల్; అన్ఱు. ఉణ్మై. ఇతుక్కు హేతువెన్? ఎన్నిల్, నమక్కు సంసారదురితమాకిఱ కలక్కమ్ తట్టాతిరుక్కైయాలే సమ్బన్ధత్తై ఉణర్న్దిరుక్కలామ్. అజ్ఞనన్ఱిక్కే, సంసారత్తిలే బద్దనాయ్ క్కలఙ్గి యిరుక్కిఱవన్ సమ్బన్ధత్తై ఉణర్న్దిరుక్కైయాలే అవనుక్కు నాముమ్ ఒప్పల్లోమ్.

(దుర్లభః) అవనై సంసారత్తిల్ కిడైయాతు.

(సుదుర్లభః) పరమపదత్తిలుమ్ కిడైయాతు. ఇప్పడి కలక్కత్తిలుమ్ తెళిన్దిరుక్కుమవనై ఉభయవిభూతియిలుమ్ కిడైయాతు కాణెన్ఱపడి. నాముమ్ ఆశైప్పట్టే పోమిత్తనై యల్లతు, అవనై నమక్కుఙ్గూడ క్కిడైయాతుకాణ్ -ఎన్గిఱాన్. అతావతెన్ ? ఎన్నిల్; "తెళివిశుమ్బు" ఎన్గిఱపడియే తెళివిక్కైయే స్వభావమాయితే యిరుప్పతు- అద్దేశమ్. ఇతు- "ఇరుళ్ తరు మాఞాలమ్" ఎన్గిఱపడియే అద్దేశికర్ ఇఙ్గే వరిలుమ్ కలక్కుకైయే స్వభావముమాయితే యిరుప్పతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే),

(బహూనాం జన్మనా మంతే) -నన్నే భక్తియోగంద్వారా ఆరాధించే పలు జన్మలు గడచిన తరువాత, చివరిది అయిన ఒక జన్మలో ఎవడు నన్ను శరణు పొందుతున్నాడో-

అని భావం. శ్లోకంలోని ఉత్తరార్ధంలో "సः" అని ఉన్నందువల్ల, ఇక్కడ "యः" అనే పదాన్ని అధ్యాహరించుకోవాలి. "అంతే" అనే పదంద్వారా ఈ జన్మకు పిమ్మట ఇతనికి ఇంకొక జన్మ లేదు - అని తెలుపబడుతున్నది. "ఈ విధంగా భక్తినిష్ఠుడై ఉండేవానికి ప్రారబ్ధకర్మయొక్క అంతంలో మోక్షం లభిస్తుంది" అని శాస్త్రాలలో చెప్పబడి ఉండగా, "ఇతనికి ఇదే చివరి జన్మ" అని పల్కడం ఏవిధంగా పొసగుతుంది? -అనే ప్రశ్నకు ఇకపై బదులు పల్కుతున్నాడు, గీతాచార్యుడు.

(జ్ఞానవాన్) ఇంతవరకు నన్ను సిద్ధోపాయంగాను, భక్తిని సాధ్యోపాయంగాను తలచిన ఆ జ్ఞాని భక్తి స్వయం ప్రయోజనమని తెలిసినవాడు కనుక, "నేను ఒక్కడనే ఉపాయం" అనే జ్ఞానం అతనికి కల్గుతుంది. దానివల్ల అతడు చేసేది ఏమి ?- అని అంటే,

(మాం వాసుదేవ స్సర్వమితి ప్రపద్యతే) - "వాసుదేవుడే అన్నీ" అని భావించి నన్ను ఆశ్రయిస్తున్నాడు. అంటే- నిశ్చయించుకొంటున్నాడు. **"మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతిः నారాయణः"** (సుబాల-16) (నారాయణుడు తల్లిగా, తండ్రిగా, తోబుట్టువుగా, నివసించే ఆశ్రయంగా, మోక్షోపాయంగా, స్నేహితునిగా, మోక్షంలో పొందే ఫలంగా ఉన్నాడు) అని సుబాలోపనిషత్తు, **"శేలేయ్ కణ్ణియరుమ్ పెరుమ్ శెల్వముమ్ నన్మక్కళుమ్ మేలా త్తాయ్ తన్నైయుమ్ అవరే యిని యావారే"** (అందమైన చేపలవంటి నేత్రాలను కల స్త్రీలు, గొప్ప సంపద సత్పుత్రులు, తల్లి తండ్రి, ఇంకా మిగిలిన వారంతా భగవానుడే) (తిరువాయ్- 5-1-9) అని, **"ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిణ్ణుమ్ వెற்றிలైయు మెల్లామ్ కణ్ణన్ ఎమ్బెరుమాన్ ఎన్నైత్తే కణ్గళ్ నీర్ మల్కి"** (తిరువాయ్-6-7-71) (భుజించే అన్నం, తాగే పానీయం, అనుభవించే భోగ్యవస్తువులు- అన్నీ శ్రీకృష్ణుడైన భగవానుడే- అని తలచి కంటినిండా నీరు నిండి) అని నమ్మాళ్వార్లు పల్కినందువల్ల, ఇతనిచే విడవబడిన ఉపాయోపేయాలు అన్నీ శ్రీకృష్ణుడే -అని స్థిరమైన నిశ్చయాన్ని పొందుతున్నాడు- అని భావం.

"వాసుదేవ స్సర్వమ్ ఇతి మాం ప్రపద్యతే" అనే ప్రయోగానికి "వాసుదేవ ఏవ మమ పరమప్రాప్యమ్ ప్రాపకం చ, అన్యదపి యన్మనోరథవర్తి, స ఏవ మమ తత్ సర్వమితి మాం ప్రపద్యతే" (వాసుదేవుడే నాకు పరమప్రాప్యం, ప్రాపకం, తినే అన్నం, తాగే నీరు, భుజించే తాంబూలం అందమైన చేపలవంటి కన్నులను కల స్త్రీలు, గొప్ప సంపద, సత్సంతానం, గొప్ప తల్లి, తండ్రిమొదలైన ఆశపడే వస్తువులన్నీ

నేనే- అని నన్ను సమస్తంగా భావించి ఆశ్రయిస్తున్నాడు) అని గీతాభాష్యంలో శ్రీభాష్యకారులు అనుగ్రహించిన సూక్తి ఇక్కడ అనుసంధేయం. దీనివల్ల భక్తిని సాధ్యోపాయంగా (గ్రహించిన) కల్గి ఉండే ఉపాసకుడు దానిని స్వయం ప్రయోజనంగాను, భగవానుని ఒక్కని మాత్రమే ఉపాయంగాను భావించే ప్రపన్నునిగా పరిణమిస్తున్నాడు- అని, దానివల్లనే అతనికి ఈ జన్మ చివరి జన్మ అవుతున్నది- అని తెలుస్తున్నది. ఇక, శ్లోకంలోని చివరి పాదంద్వారా భగవానుడు ఈ జ్ఞానియొక్క మహిమను పల్కుతున్నాడు.

(స మహాత్మా) - అతడు చాలా గొప్పవాడు. అతనితో సాటి వచ్చేవారెవరూ లేరు. నేను కూడా అతనికి సాటి రాను. "ఇది పొగడ్తగా తోస్తున్నదే" అని అంటే, "ఇది కేవలం పొగడ్త కాదు. వాస్తవమే". దీనికి కారణమేమి ? అని అంటే, నాకు సంసారపాపమనే కళంకం లేనందువల్ల నేను జీవునితోగల సంబంధాన్ని తెలిసికోవడం సహజమే. ఆ విధంగా కాకుండా, సంసారంలో బంధింపబడి కలత చెందినవాడు నాకు, తనకు మధ్యగల సంబంధాన్ని తెలిసికొన్నాడు. కనుక, అతడు చాలా దుర్లభుడు. అటువంటివాడు ఇంతవరకు ఈ సంసారమండలంలోను, పరమపదంలోను లేరు- అని అంటున్నాడు. నేనుకూడా ఆశపడ్డాను. అంతే తప్ప, అటువంటివాడు నాకు కూడా దుర్లభుడే సుమా ! అని అంటున్నాడు. అంటే- **"తెళి విశుమ్బు"** (తిరువాయ్9-7-5) అనే రీతిలో జ్ఞానాన్ని కల్గించడమే స్వభావంగా కల్గినది పరమపదం. **"ఇరుళ్ తరు మాఞాలమ్"** (తిరువాయ్-10-6-1) (అజ్ఞానాన్ని కల్గించే విశాలమైన భూలోకం) అనే రీతిలో పరమపదంలో ఉన్నవారు ఇక్కడకు వచ్చినా, వారిని సైతం (జ్ఞానంలో) కలత పొందేటట్లు చేయడమే స్వభావంగా కల్గినది, ఈలోకం- అని భావం. శ్రీకృష్ణుడు, తాను జీవించిన కాలం అంతా ఇటువంటి జ్ఞాని తనకు లభించలేదనే తన కొఱత తీరడంకోసం నమ్మాళ్వార్లు మొదలైన ఆళ్వార్లకు తన నిర్హేతుకకటాక్షంతో **"మయర్వఱ మదినలమ్"**ను అనుగ్రహించి, ఇటువంటి జ్ఞానులనుగా చేసి, అవతరింపజేశాడు- అని గ్రహించాలి. భగవద్గీతలోని ఏడవ అధ్యాయంలోని 17,18,19 వ శ్లోకాలు ఇక్కడ ఉట్టంకింపబడ్డాయి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఇతి శ్లోకత్రయోదితజ్ఞానినం మాం కురుష్వ) ఇప్పడి శ్లోకత్రయత్తిలుమ్ శొల్లుకిఱ జ్ఞానత్తైయుడైయేనామ్బుడి పణ్ణియరుళవేణుమ్. ముతల్ శ్లోకత్తాలే - అవన్ ఎనక్కు ప్రియన్- ఎన్దాన్. ఇరణ్డామ్ శ్లోకత్తాలే -అవన్ ఎనక్కు ధారకనెన్దాన్.

మూన్టామ్ శ్లోకత్తాలే -అవై యిరణ్డుక్కుమ్ విషయముళ్ళతు అవనై క్కిడక్కిలన్టో! అవనై క్కిడైయాతుకాణ్ -ఎన్టాన్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఇతి శ్లోకత్రయోదిత జ్ఞానినం మాం కురుష్వ) - ఈ విధంగా మూడు శ్లోకాలలో చెప్పబడ్డ జ్ఞానాన్ని కల్గినవాడను అయే రీతిలో నన్ను చేయాలి- అని భావం. మొదటి శ్లోకంలో "అతడు నాకు చాలా ప్రియుడు" అని అన్నాడు. రెండవ శ్లోకంలో "అతడు నన్నే ధరింపజేస్తున్నాడు" అని అన్నాడు. మూడవ శ్లోకంలో "నాకు మిక్కిలి ప్రియుడై, నన్నే ధరింపజేసేవాడై, నన్నే సర్వస్వంగా కల్గినవాడై ఉండే వాడొకడు ఉంటేకదా నేను అతనినిగూర్చి పల్కడంలో ప్రయోజనమున్నది. అటువంటివాడొకడు ఎవడూ లేదే" అని బాధపడ్డాడు. ఈ బాధ తీరేటట్లుగా, ఆళ్వార్లను జ్ఞానులనుగా అవతరింపజేసినట్లే, నీ నిర్హేతుకకృపతో నన్నుకూడా జ్ఞానిగా చేయాలి- అని అర్థిస్తున్నారు భగవద్రామానుజులు.

మూలము

14. పురుష స్స పరః పార్థ ! భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
భక్త్యా త్వనన్యయా శక్యః ॥
మద్భక్తిం లభతే పరామ్ ॥

- ఇతి స్థానత్రయోదిత పరభక్తియుక్తం మాం కురుష్వ ॥

పార్థ = అర్జునా !, సః= ఆ, పరః= గొప్పవాడైన, పురుషః= భగవానుడు, అనన్యయా= వేఱొకరిపట్ల కల్గి ఉండని, భక్త్యా = భక్తిచేత, లభ్యః= పొందదగిన వాడు,

అనన్యయా= వేఱు ప్రయోజనాన్ని కోరని, భక్త్యా తు= భక్తిచేతనే, శక్యః= పొందసాధ్యమైనవాడు,

పరాం = గొప్పదైన, మద్భక్తిం = నా విషయంలో గల భక్తిని, లభతే= పొందుతున్నాడు.

ఇతి = అనే, స్థాన త్రయోదిత= మూడు చోట్లచెప్పబడ్డ, పరభక్తి యుక్తం= పరభక్తిని కల్గినవానినిగా, మాం= నన్ను, కురుష్వ= చేయాలి.

(పరభక్తి కలుగగానే పర్యాప్తి (తృప్తి) కలుగదు కదా. పరభక్తి-పరజ్ఞానం-పరమభక్తి- అనే ఈ మూడు మూర్తీభవించినవానినిగా నన్ను చేయాలని భావం.)

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పురుష స్స పరः) ఆక, క్కీళ్ పరభక్త్యాదికళుక్కు పూర్వభావియాన భక్తి రూపాపన్న జ్ఞానత్తై అపేక్షిత్తార్. ఇని, అనన్తరమ్ కైఙ్కర్యత్తుక్కు పూర్వభావికళాన పరభక్త్యాదికళై అపేక్షిక్కిఱార్. అతిల్, పరజ్ఞాన పరమభక్తికళ్ పరభక్తికార్యమాయ్, ఇతు ఉణ్డానాల్ అతు తనక్కు త్తానే యుణ్డామ్. ఆకైయాలే, అత్తైయే ప్రధానమాయ్, ఎట్టామోత్తిలుమ్, పతినోరామోత్తిలుమ్, పతినెట్టామోత్తిలు మాక మూన్ఱు ప్రదేశత్తిల్ పరభక్తియినుడైయ వేషత్తై గీతోపనిషదాచార్య అరుళిచ్చెయ్తపడి, "పురుష స్స పరः పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా", "భక్త్యా త్వనన్యయా శక్యः", "మద్భక్తిం లభతే పరామ్" ఎన్ఱుమ్ ఉపాదానమ్ పణ్ణి, (ఇతి స్థాన త్రయోదిత). ఇప్పడి మూన్ఱు ప్రదేశత్తిలుమ్ శొల్లుకిఱ.

(పరభక్తియుక్తం మాం కురుష్వ) పరభక్తియుక్తనాక ఎన్నై పణ్ణియరుళవేణు మెన్గిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

14. పదు నాల్గవ చూర్ణిక

అవతారిక :- గడచిన చూర్ణికలో, పరభక్తి- పరజ్ఞాన పరమభక్తులకు ముందు కలిగే భక్తిరూపమైన జ్ఞానాన్ని అర్థించారు. ఇక్కడ, ఆభక్తికి తరువాత కలిగేవి, కైంకర్యానికి ముందు ఆవశ్యకమైనవి అయిన పరభక్తి పరజ్ఞాన పరమభక్తులను వేడుతున్నారు. గడచిన చూర్ణికలో "పరజ్ఞానాన్నే వేడారు- అని పల్కిన సుదర్శనభట్టర్, "అథ పరమభక్తిప్రార్థనమ్" ఈ చూర్ణికలో పరమభక్తిని వేడుతున్నారు- అనే అవతారికను అనుగ్రహించారు.

వ్యాఖ్యానమ్ : ఈ మూడిటిలో, పరజ్ఞాన, పరమభక్తులు - అనేవి పరభక్తి కార్యాలు. ఇవి పరభక్తికి పిమ్మట, దానివల్ల కలిగేవి కనుక, ఈ పరభక్తినే భగవద్గీతలో "పురుష స్స పరः పార్థ! భక్త్యా లభ్యస్త్వనన్యయా" (8-22) అని ఎనిమిదవ అధ్యాయంలోను, "భక్త్యా త్వనన్యయా శక్యः" (11-54) అని పదకొండవ అధ్యాయంలోను, "మద్భక్తిం లభతే పరామ్" (18-54) అనే పదునెనిమిదవ అధ్యాయంలోను ముఖ్యంగా గీతోపనిషదాచార్యుడు అనుగ్రహించిన రీతిలో, "పరభక్తి కల్గినవానినిగా నన్ను చేయాలి" అని అంటున్నారు.

(ఇతి స్థానత్రయోదితపరభక్తి యుక్తం మాం కురుష్వ) - ఈ రీతిలో మూడుచోట్ల గీతాచార్యునిచే చెప్పబడిన పరభక్తితో కూడిన వానినిగా నన్ను చేయాలి అని భావం. "వ్యవహితత్వాత్ (స్థానత్రయ) ఇత్యుక్తమ్" -"ఒక్కొక్కటి వేర్వేరు అధ్యాయాలలో ఉన్నందువల్ల "శ్లోకత్రయ" అని అనకుండా "స్థానత్రయ" అని అన్నారు- అని సుదర్శనభట్టర్ వివరించారు.

మూలము

15. పరభక్తి పరజ్ఞాన పరమభక్త్యైకస్వభావం మాం కురుష్వ.

పరభక్తి పరజ్ఞాన పరమభక్త్యైకస్వభావం మాం కురుష్వ = పరభక్తి-పరజ్ఞానం-పరమభక్తి - అనే ఈ మూడు మూర్తీభవించిన వానినిగా నన్ను చేయాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పరభక్తిపరజ్ఞాన పరమభక్త్యైక స్వభావం మాం కురుష్వ) ఇప్పరభక్తియుమ్, పరభక్తికార్యమాన పరజ్ఞానముమ్, పరజ్ఞానకార్యమాన పరమభక్తియుమ్ ఎనక్కు స్వభావమాక వేణుమెన్నప్పేక్షిక్కిఱార్. యావదాత్మభావి ఒరుపడిప్పడ ఉణ్డాకవేణు మెన్ఱు అపేక్షిక్కిఱార్. అతువెన్? అద్దేశవిశేషత్తిల్ అనుభవమ్ పరమభక్తికృత మాయిరుక్కుమాకిల్, అతువే అమైయాతో? పరభక్తిపరజ్ఞానఙ్గళుమ్ యావదాత్మ భావియాక వేణుమెన్నప్పేక్షిక్కిఱ ఇతుక్కు హేతువెన్ ? ఎన్నిల్, అద్దేశ విశేషత్తిల్ అనుభూతాంశమే నాళ్‌తోఱు మనుభవిత్తు పోరుకిఱతాకిల్ అతువే అమైయుమ్. తమ్ విడాయాలే అతువుమ్ నిత్యమాకవుమ్ తట్టిల్లై. ఎతుపోలే? ఎన్నిల్, నాళ్ తోఱుమ్ శోర్‌త్రైయే జీవియానిఱ్కచ్చెయ్‌తే, అతిల్ రసాన్తరమన్ఱిక్కే యిరుక్కచ్చెయ్‌తేయుమ్, తన్ విడాయాలే అతు నిత్యానుభవమాకిఱాప్పోలే.

అఙ్గనన్ఱు భగవద్విషయమ్. త్రిపాద్విభూతియుమ్ యావదాత్మభావియా యనుభవియానిన్ఱాలుమ్ అనుభూతాంశమ్ అల్పమాయ్, అనుభావ్యాంశమ్ విఞ్ఞియిరుక్కుమ్బడియాన అపరిచ్ఛేద్యతై అవ్విషయత్తుక్కు ఉణ్డాగైయాలే అనుభావ్యాంశమ్ అపూర్వమాయిరుక్కుమ్. అతిల్, ఈశ్వరన్ అనుభవార్థమాక ఇవనుక్కుమ్ అపూర్వదర్శనత్తై ప్పణ్ణువిక్కుమ్. అప్పోతు కణ్డపోతే మేల్‌విళుగైయుమ్, అనన్తరమ్ ఇతిలే జ్ఞానమ్ సఞ్చరిక్కైయుమ్, పిన్బు పెఱావిడిల్ ముడియుమ్బడియాన దశై పిఱక్కైయుమాన ఇప్పాకమ్ అపూర్వదర్శనత్తిలే ఉణ్డామవైయాగైయాలే, ఇప్పరభక్తి పరజ్ఞానపరమభక్తికళుడైయ స్వభావమ్ యావదాత్మభావి ఒరుపడిప్పడ ఎనక్కు ఉణ్డాక వేణుమెన్ఱు అపేక్షిక్కిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

15. పదిహేనవ చూర్ణిక

అవతారిక :- ఇక, "అథ బంధనివృత్తేరనంతరభావినీ: పరభక్తి పరజ్ఞాన పరమభక్తీ: ప్రార్థయతే (పరభక్తీతి). అత ఏవ హి (ఏక స్వభావమ్) ఇత్యుక్తమ్" - "సంసారబంధం తీరిన తరువాత కలిగే పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులను ఈ చూర్ణికద్వారా తెలుపుతున్నారు. దీనివల్లనే వీనినే స్వభావంగా కల్గినవాడనుగా నన్ను చేయాలి- అని ప్రార్థిస్తున్నారు" అని శ్రీసుదర్శనభట్టర్ అవతారిక- పెరియవాచ్చాన్ పిళ్ళై" "ఇవి మూడు నాకు ఆత్మ ఉన్నంతవరకు (శాశ్వతంగా) కలగాలి" అని అంటున్నారు- అని అనుగ్రహించినందువల్ల, "ఇక రాబోయే కాలం అంతా ఈ మూడిటిని సహజంగా కల్గినవానినిగా నన్ను చేయాలి- అని ప్రార్థిస్తున్నారు" అనే అవతారికను ప్రసాదించారు. "ఇక్కడ పరభక్త్యాదులను అపేక్షించడం కైంకర్యోపకరణ రూపంగా తప్ప, నిరపేక్షోపాయస్వీకారాన్ని చేసినవారు కనుక ఉపాయరూపేణ కాదు" - "ఇజ్గు పరభక్త్యాదికళై అపేక్షిక్కిఱతు కైంకర్యోపకరణతయా అల్లతు, నిరపేక్షోపాయ స్వీకారమ్ పణ్ణినవరాకైయాలే ఉపాయతయా అల్ల"- అని పెరియవాచ్చాన్ పిళ్ళై (పాఠాంతరంగా) అనుగ్రహించినందువల్ల, పన్నెండవ చూర్ణిక వ్యాఖ్యానంలో "ఇతి వక్తారం మాం తారయ" అనే చోట "ఇతిల్ స్వామి ఎమ్బెరుమానార్ తన్నై రక్షిత్తరుళవేణ్డుమ్- ఎన్ను ఎమ్బెరుమానై ప్రార్థిక్క, అవనుమ్ ఇదఱ్కు ఉరియ కారణమ్ ఏతావదు ఉణ్డో? ఎన్ను కేట్క, స్వామి ఎమ్బెరుమానారుమ్ కడైశియిల్ తక్కదొరు (కారణమ్) కాట్ట, అతువే కారణమాక క్కొణ్డు ఎమ్బెరుమాన్ స్వామి ఎమ్బెరుమానారై రక్షిత్తరుళాకిఱాన్ ఎన్బదాల్, నిర్హేతుకమాక ఎమ్బెరుమాన్ రక్షిక్కమాట్టాన్, కారణమ్ కొణ్డుదాన్ రక్షిప్పాన్ ఎమ్బెరుమాన్- ఎన్ట సిద్ధాంతమ్ స్థాపిక్కప్పట్టదాకిఱతు, ఇజ్గు- ఎన్బదై ఎల్లోర్ అఱియవేణ్డుమ్. ఇతువరై పెరియవాచ్చాన్‌పిళ్ళై అరుళియ ఉరైయిల్ ఉళ్ళ విషయజ్గళ్ విళక్కప్పట్టన" అని కొందఱు పల్కిన అపార్థాలు నిరసింపబడ్డాయి. "అధికారి విశేషణమ్ (యోగ్యతై) పార్త్తు ఎమ్బెరుమాన్ రక్షిక్కిఱానే యెన్బతియ, ఇవనిడముళ్ళ కైమ్ముదలాకిఱ ఉపాయత్తై ప్పార్త్తు రక్షిప్పదిల్లై" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై పలు గ్రంథాలలో పలుచోట్ల పల్కినపుడు వారి శ్రీసూక్తులకు అపార్థాలను పల్కడం పెద్దలు చేయదగిన పని కాదు- "నిరపేక్షోపాయమ్" (చేతనుని వద్దనుండి ఏ ఉపాయాన్ని అపేక్షించని ఉపాయం) అని భగవానుని గూర్చి పల్కినందున ఆ కారణవాదం క్షణకాలం కూడా నిలువలేదు- అని అంటూ శ్రీకృష్ణస్వామి అయ్యంగార్ తమ ద్రావిడ వివరణంలో తెలిపారు.

వ్యాఖ్యానమ్ : (పరభక్తి -పరజ్ఞాన -పరమభక్త్యైక -స్వభావం మాం కురుష్వ) గడచిన చూర్ణికలో ప్రార్థింపబడిన పరభక్తి, ఆ పరభక్తిచే నాకు సహజంగా కావాలి- అని ఇందులో అంటున్నారు. అంటే- యావదాత్మభావిగా ఈ మూడు నాకు సహజంగా ఉండాలి- అని ప్రార్థిస్తున్నారు. "పరమపదంలోని అనుభవంలో పరమభక్తివల్ల కలుగబోతూ ఉండగా, అదే చాలదా ? పరభక్తి పరజ్ఞానం యావదాత్మభావిగా నాకు కలగాలని ప్రార్థిస్తున్నారే ! దీనికి ఏమి కారణం ?" అనే ప్రశ్న ఇక్కడ కలుగుతున్నది. "పరమపదంలో ఒకనాడు అనుభవించే అంశమే ప్రతిదినం అనుభవింపబడినట్లయితే ఆ పరమభక్తియే చాలు. అనుభవించే వానియొక్క ఆర్తి నిత్యంగా ఉన్నందువల్ల ఆ అనుభవం కూడా నిత్యంగా ఉండడంలో కొఱత లేదు. ఏవిధంగా అంటే-ఈ లోకంలో మనం ప్రతిదినం అన్నాన్నే భుజించినా, దానిరుచి ఒకనాటికి ఇంకొకనాడు వేఱ్ఱేరుగా ఉండకపోయినా, మన అభిలాషవల్ల అది ఎల్లప్పుడు ఆశతో అనుభవింపబడేటట్లే, పరమపదంలోకూడా పరమభక్తివల్ల కలిగే అనుభవం ఎల్లప్పుడు ఆశతో అనుభవింపబడుతున్నదని చెప్పవచ్చు.

కాని, ఈలోకంలో అనుభవింపబడే అన్నంవంటిది కాదు, భగవద్విషయం. పరమపదంలో ఉండేవారు అందఱు ఎల్లప్పుడు అనుభవించినా, అనుభవింపబడిన అంశం చాలా తక్కువది గాను, అనుభవింపవలసిన అంశమే మిక్కిలిగాను ఉండే రీతిలో అంతులేనిదై ఉండడం భగవద్విషయంయొక్క స్వభావం కనుక, అనుభావ్యమైన అంశం- అపూర్వంగానే (ఇంతకు ముందు అనుభవింపబడనిదిగానే) ఉంటుంది. భగవానుడు దానినికూడా అనుభవింపజేయడంకోసం, ఆ అపూర్వమైన అంశాన్ని ఇతనికి దర్శింపజేస్తున్నాడు. దానిని చూచినపుడే అందులో అభినివేశాన్ని పొందడమనే పరభక్తి ఇతనికి కల్గుతుంది. దానికి పిమ్మట ఇతని జ్ఞానం అందులో ఉపయోగపడుతున్నది కనుక పరజ్ఞానం కల్గుతుంది. ఆ పిమ్మట దానిని కూడా పొందకపోతే ప్రాణాలు ధరించలేని స్థితి కల్గుతుంది. కనుక పరమభక్తికూడా కల్గుతుంది. ఈ రీతిలో, ప్రతిదినం అనుభవింపబడే అంశంలో ఇవి మూడు ఉంటాయి కనుక, ఈ పరభక్తి -పరజ్ఞాన- పరమభక్తులను మనం ఎల్లప్పుడు సహజంగా పొందాలి- అని వీరు వేడడంలో ఏ లోటు లేదు.

మూలము

16. పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్య ప్రయోజనానవధికాతిశయప్రియ భగవదనుభవోఽహం, తథావిధ భగవ

దనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేషశేషతైక రతిరూప నిత్యకింకరో భవాని.

పరభక్తి = పరభక్తి, పరజ్ఞాన= పరజ్ఞానం, పరమభక్తి= పరమభక్తి- అనే వీటిచే, కృత= కల్గింపబడిన, పరిపూర్ణ= స్వరూపరూప గుణాదులతో పూర్ణమైన, అనవరత= నిరంతరమైన, నిత్య= నిత్యమైన, విశదతమ= చాలా విశదమైన, అనన్య ప్రయోజన= ఈ అనుభవం తప్ప వేఱొక ఆనందాన్ని ప్రయోజనంగా కల్గి ఉండని, అనవధిక+అతిశయ = అంతులేని గొప్పతనాన్ని కల్గినదైన, భగవత్+అనుభవ:= భగవానుని అనుభవాన్ని పొందినవాడనైన, అహం= నేను, తథావిధ= అటువంటి, భగవదనుభవ= అనుభవంచేత, జనిత= కల్గిన, అనవధిక+అతిశయ= అంతులేని గొప్పతనాన్ని కల్గిన, ప్రీతి= ఆనందంచేత, కారిత= చేయించబడిన, అశేష+ అవస్థోచిత= అన్ని సన్నివేశాలకు తగిన, అశేష= సమస్తమైన, శేషతైకరతిరూప= కైంకర్యాలలో మాత్రమే ఉండే ఆశయే, మూర్తీభవించినవాడనై, నిత్యకింకర:= నిత్యం కైకర్యాన్ని చేసేవాడనై, భవాని= కావాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

పరభక్తితన్నై కైఙ్కర్యోపకరణతయావల్లతు ఉపాయబుద్ధ్యా అపేక్షిక్కిఱార్లర్- "త్వత్పాదారవిన్దయుగళం శరణమహం ప్రపద్యే" ఎన్ఱు సాధనాన్తర నిరపేక్షమాక ఉపాయత్తై ప్పఱ్ఱినవరాకైయాలుమ్, "స్వభావం మాం కురుష్వ" ఎన్ఱు భక్తితన్నైయన్ఱిక్కే స్వభావత్తై అపేక్షిక్కిఱారాకైయాలుమ్. పరభక్తి పరజ్ఞానపరమభక్తి కృత కైఙ్కర్యస్వరూపత్తై ఇరణ్డామ్ చూర్ణియిలే పరక్క అరుళిచ్చెయ్‌తు, ఇజ్గేయుమ్ శొల్లుగై పునరుక్తమన్ఱో? ఎన్ఱిల్, పరోపదేశమాక అరుళిచ్చెయ్‌కిఱారల్లామైయాలే పునరుక్తిదోషమిల్లై. దోషమిల్లామైయే యన్ఱు; గుణమాక బుద్ధిపణ్ణ త్తట్టిల్లై. అజ్ఞనన్ఱిక్కే, అర్థ వినియోగభేదముముణ్డు, కీళ్ -పిరాట్టి తిరువడికళిలే శరణమ్ పుక్కు క్కైఙ్కర్య రుచియై అపేక్షిక్కిఱారాకైయాలే, ఇప్పడిపట్ట కైఙ్కర్యత్తిలే రుచియై త్తవ్వరుళవేణు మెన్ఱెక్కాక కైఙ్కర్యస్వరూపత్తై అరుళిచ్చెయ్‌తార్. ఇజ్గు- రుచి పూర్వకమాక పెరియపెరుమాళ్ తిరువడికళిలే శరణమ్ పుక్కు, అక్కైఙ్కర్యన్దన్నైయే అపేక్షిక్కిఱారాకైయాలే పునరుక్తి దోష మిల్లై.

(పరభక్తిపరజ్ఞానపరమభక్తికృత) ఇప్పరభక్త్యాదికళాలే పణ్ణప్పడువతాన,

(పరిపూర్ణ) పరిపూర్ణమావతు- స్వరూపరూపగుణ విభూతికళిత్తైయుమ్ ఒరుపోకియాక అనుభవిక్కై.

(అనవరత) అవిచ్ఛిన్నమాయిరుక్కై. విషయాన్తరఙ్గళ్ కలశాతొళిగై.

(నిత్య) యావదాత్మభావియాయిరుక్కై.

(విశదతమ) పరమభక్తికృతమాయిరుక్కై. విశదమావతు- పరభక్తిదశైయిల్ అనుభవమ్. విశదతరమావతు- పరజ్ఞానదశైయిల్ అనుభవమ్, విశదతమమావతు- పరమభక్తిదశైయిల్ అనుభవమ్.

(అనన్యప్రయోజన) ఇవ్వనుభవత్తాలే పిఱక్కుమ్ ప్రీతియుమ్ వేణ్డా, ప్రీతికారితమాన కైఙ్కర్యముమ్ వేణ్డావెన్నుమ్బడి తానే రస్యమాయిరుక్కై.

(అనవధికాతిశయప్రియభగవదనుభవోఽహమ్) అనవధికమాన అతిశయిత్తై యుడైత్తాన ప్రీతియాలే అనుభవిప్పతాన భగవదనుభవత్తై నాన్ ఉడైయనాయ్,

(తథావిధభగవదనుభవజనితానవధికాతిశయప్రీతి) అప్పడిప్పట్ట అనుభవత్తాలే పిఱప్పతాయ్, అనవధికమాన అతిశయత్తై యుడైత్తాన ప్రీతి,

(కారితాశేషావస్థోచిత) ఇప్పడిప్పట్ట ప్రీతికారితమాయ్. ఎల్లా అవస్థైకళిలుమ్ అనుకూలమాయిరుక్కై.

(అశేషశేషతైకరతిరూప) సకలశేషవృత్తి యొన్ఱిలుముణ్డాన అభినివేశత్తై వడివాకవుడైయేనాయ్ క్కొణ్డు,

(నిత్య) పునరావృత్తిరహితమాన దేశత్తిలే.

(కిఙ్కరో భవాని) కైఙ్కర్యత్తై ప్పెఱ్ఱనుభవిప్పేనాక వేణుమ్. అఙ్గనన్ఱిక్కే, నిత్యశబ్దమ్ కైఙ్కర్యవిశేషణమాయ్, నిత్యకైఙ్కర్యత్తై ప్పెఱ్ఱు అనుభవిక్కప్పెఱ వేణుమెన్నవుమామ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

16. పదహారవ చూర్ణిక

అవతారిక :- "అథ భగవజ్జనితప్రీతితత్కారిత కైంకర్యాణి ప్రార్థయతే"- ఇక, "పదహారవ చూర్ణికలో, భగవానుని అనుభవించడంవల్ల కలిగే ఆనందాన్ని, దానివల్ల చేసే కైంకర్యాలను ప్రార్థిస్తున్నారు" అని సుదర్శన భట్టర్ అనుగ్రహించిన అవతారిక. పరభక్తిమొదలైన వానిచేత కలిగే కైంకర్యం యొక్క స్వరూపాన్ని "పారమార్థిక" అని ప్రారంభమయిన రెండవ చూర్ణికలోనే విస్తృతంగా అనుగ్రహించి నపుడు, ఈ చూర్ణికలో మళ్ళీ పల్కడంవల్ల పునరుక్తి అనే దోషం రాదా?" అని అంటే, ఆ రెండవ

చూర్ణికలో. "కైంకర్యంలో నాకు రుచిని కల్గించాలి" అని లక్ష్మీదేవి శ్రీచరణాలలో శరణు పొందాలని భావించి, ఎటువంటి కైంకర్యంలో తమకు రుచిని కల్గించాలో, దానిని ప్రార్థించడంకోసం కైంకర్యస్వరూపాన్ని విస్తృతంగా అనుగ్రహించారు. ఈ చూర్ణికలో- ఆ రుచిని పురస్కరించుకొని శ్రీరంగనాథుని శ్రీచరణాలలో శరణు పొంది, ఆ కైంకర్యాన్నే ప్రార్థిస్తున్నారు కనుక, దాని స్వరూపాన్ని తిరిగి పల్కడం పునరుక్తి కాబోదు. అంతేకాక, ఇతరులకు ఉపదేశించడంకోసంగా ఈ రీతిలో కైంకర్య స్వరూపాన్ని మళ్ళీ అనుగ్రహిస్తున్నారు అందువల్ల కూడా ఈ పునరుక్తి దోషం రాదు. ఇది గుణంగానే గ్రహించవచ్చు.

వ్యాఖ్యానమ్ : **(పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత)** - ఈ పరభక్తి- పరజ్ఞాన-పరమభక్తులవల్ల కలిగే -అని అర్థం.

(పరిపూర్ణ) - అంటే- స్వరూపరూపగుణ విభూతులనే అన్నిటిని ఒక్కసారి అనుభవించడం.

(అనవరత) -నిరంతరంగా ఆ అనుభవం కల్గడం. అంటే -ఈ అనుభవం మధ్యలో వేఱు విషయాలు ఏవీ కలువకుండా ఉండడం.

(నిత్య) నిత్యమైన ఆత్మ ఉన్నంతకాలం ఉండడం- యావదాత్మభావిగా ఉండడం.

(విశదతమ) - ఈ అనుభవం పరమభక్తివల్ల కలిగేదిగా ఉండడం. పరభక్తిదశలో అనుభవం విశదంగా ఉంటుంది. పరజ్ఞానదశలోని అనుభవం విశదతరంగా ఉంటుంది. పరమభక్తిదశలోని అనుభవం విశదతరంగా ఉంటుంది.

(అనన్యప్రయోజన) - "ఈ అనుభవంవల్ల కలిగే ఆనందంకూడా అక్కరలేదు. ఆ ఆనందం వల్ల కలిగే ప్రయోజనంకూడా అక్కఱలేదు". అనే రీతిలో ఈ అనుభవమే పరమరస్యమై ఉండడం.

(అనవధికాతిశయ ప్రియ భగవదనుభవోఽహమ్) - అంతు లేని గొప్పతనాన్ని కల్గినదైన ఆనందంచేత అనుభవింపబడే భగవదనుభవాన్ని కల్గినవాడనైన నేను.

(తథావిధభగవదనుభవజనిత అనవధికాతిశయ ప్రీతి) - అటువంటి భగవదనుభవంచేత కల్గిన, అంతు లేని గొప్పతనాన్ని కల్గిన ప్రీతి-అంటే-ఆనందం-అని అర్థం.

(కారిత అశేషావస్థోచిత) -ఇటువంటి ఆనందంచేత కల్గినదై, అన్ని స్థితులలోను అనుకూలమై ఉండే- అని అర్థం.

(అశేషశేషతైకరతిరూప) - శేషభూతుడు చేయవలసిన అన్ని కైంకర్యాలలోను "అభినివేశం" అనే గొప్ప ఆసక్తి (ఆశ) యొక్క రూపంగా కలవాడనై,

(నిత్యకింకరో భవాని) - నిత్యకైంకర్యాన్ని - ఎల్లప్పుడు చేసే కైంకర్యాన్ని చేసేవాడనై, ఆనందించేవాడను కావాలి- అని అర్థం. ఈ విధంగా కాకుండా, నిత్యశబ్దం పునరావృత్తి లేని పరమపదాన్ని తెల్పుతున్నదని భావించి, "ఆ నిత్యవిభూతిలో కైంకర్యాన్ని చేయాలి" అని తెల్పుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు. "కైంకర్యాన్ని పొంది అనుభవించేవాడను కావాలి" అని భావం.

మూలము

17. ఏవమ్భూత మత్ప్రాప్త్యుపాయతయాఽవక్లృప్త సమస్తవస్తువిహీనోఽపి, అనన్తతద్విరోధి పాపాక్రాంతోఽపి, అనన్తమదపచారయుక్తోఽపి, అనన్తమదీయాపచారయుక్తోఽపి, అనన్తాసహ్యాపచార యుక్తోఽపి, ఏతత్కార్య కారణభూతానాది విపరీతాహఙ్కార విమూఢాత్మస్వభావోఽపి, ఏతదుభయకార్య కారణభూతానాది విపరీతవాసనాసమ్బద్ధోఽపి, ఏతదనుగుణ ప్రకృతి విశేషసమ్బద్ధోఽపి, ఏతన్మూలాధ్యాత్మికాధిభౌతికాధి దైవిక సుఖదుఃఖతద్ధేతు తదితరోపేక్షణీయ విషయానుభవజ్ఞాన సఙ్కోచరూపమచ్చరణారవిన్ద యుగళైకాన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తి విఘ్నప్రతిహతోఽపి, యేన కేనాపి ప్రకారేణ ద్వయవక్తా త్వం, కేవలం మదీయయైవ దయయా, నిశ్శేషవినష్ట సహేతు కమచ్చరణారవిన్ద యుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తివిఘ్నః, మత్ప్రసాదలబ్ధ మచ్చరణారవిన్ద-యుగళైకాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తిః, మత్ప్రసాదాదేవ సాక్షాత్కృతయథావస్థిత మత్స్వరూపరూప గుణవిభూతి లీలోపకరణవిస్తారః, అపరోక్షసిద్ధమనన్నియామ్యతా మద్దాస్యైకస్వభావాత్మస్వరూపః, మదేకానుభవః, మద్దాస్యైకప్రియః, పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్య ప్రయోజనానవధికాతిశయప్రియ మదనుభవస్యమ్, తథావిధ మదనుభవ జనితా నవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవ.

ఏవం భూత = ఇటువంటి, మత్ కైంకర్యప్రాప్తి= నా కైంకర్యాన్ని పొందడానికి, ఉపాయతయా = ఉపాయంగా, అవక్లృప్త= ఏర్పాటు చేయబడిన, సమస్త వస్తువిహీనః+ అపి = ఏ వస్తువును లేనివారైనా, అనంత = అంతులేని, తద్విరోధి = ఆ (నా) కైంకర్యాన్నిచేయడంలో విరోధులైన, పాప = పాపాలచే, ఆక్రాంతః+అపి = ఆక్రమింపబడినవారైనా, అనంత= అవధిలేని, మదపచారయుక్తః+అపి = నాపట్ల

అపచారాలను చేసినవారైనా, అనంత = అంతులేని, మదీయ+ అపచారయుక్తः+ అపి = నాభక్తులపట్ల అపచారాలనుచేసినవారైనా, అనంత= అంతు లేని, అసహ్య+అపచారయుక్తः+అపి = సహించడానికి సాధ్యంకాని అపచారాలను చేసినవారైనా, ఏతత్ = దీనికి, కార్యకారణ భూత= కార్యాలుగాను, కారణాలుగాను ఉండే, అనాది= అనాదియైన, విపరీత= విరుద్ధమైన, అహంకార = అహంకారంచేత, విమూఢ = మఱుగుపరచబడ్డ, ఆత్మస్వభావः+ అపి = ఆత్మస్వభావాన్ని (ఆత్మకు సంబంధించిన జ్ఞానాన్ని) కల్గినవారైనా, ఏతదుభయ= ఈ రెండింటికి, కార్యకారణభూత= కార్యాలుగాను, కారణాలుగాను ఉండే, అనాది = అనాదియైన, విపరీతవాసనా= విరుద్ధాలైన సంస్కారాలతో, సంబద్ధः+అపి = దృఢంగా కూడుకొన్నవారైనా, ఏతత్+అనుగుణ = వీటికి అనుగుణమైన, ప్రకృతివిశేష సంబద్ధः+ అపి = రజస్తమస్సులతో కలసిన ప్రకృతివిశేషంతో దృఢంగా కూడుకొన్నవారైనా, ఏతన్మూల = వీటికి కారణమైన, ఆధ్యాత్మిక = శరీరంవల్ల కలిగేవి, ఆధిభౌతిక = ప్రాణులవల్ల కలిగేవి, ఆధిదైవిక = గాలి, వర్షం మొదలైన దైవాలవల్ల కలిగేవి అయిన, సుఖదుఃఖ = సుఖాలు, దుఃఖాలు, తద్ధేతు= వాటికి కారణాలు, తదితర = ఆసుఖదుఃఖాలకంటే వేఱయిన, ఉపేక్షణీయ విషయ= ఉపేక్షించదగిన వస్తువులు- అనే వీటి విషయంలోని, అనుభవ = అనుభవం, జ్ఞానసంకోచ= జ్ఞానం యొక్క సంకోచం, రూప = అనే వీటిరూపంలోని, మచ్చరణారవిందయుగళ = నారెండు పాద పద్మాలలోని, ఐకాంతిక = ఒకే నిశ్చయాన్ని కల్గినవి, ఆత్యంతిక = అంతంలేనివి అయిన, పరభక్తి పరజ్ఞాన పరమభక్తి = పరభక్తి, పరజ్ఞానం, పరమభక్తి - అనే వీటియొక్క, విఘ్న = అంతరాయాలచేత, ప్రతిహతः+అపి = అడ్డగింపబడినవారైనా, యేనకేన+ అపిప్రకారేణ = ఏదోఒకరీతిలో, ద్వయవక్తా = ద్వయాన్ని ఉచ్చరించే వారైన, త్వం= మీరు, కేవలం = వేఱొకటి ఏదీలేని, మదీయమైన దయయా = నా దయచేతనే, నిశ్శేష = ఏదీ శేషించకుండా, వినష్ట = పూర్తిగా నశించిన, సహేతుక = కారణాలతో కూడిన, మచ్చరణారవిందయుగళ = నా తామర పూలవంటి రెండు పాదాలలో, ఐకాంతిక = ఒకే నిశ్చయాన్ని కల్గిన, ఆత్యంతిక = అంతులేని, పరభక్తి పరజ్ఞాన పరమభక్తి విఘ్నుः = పరభక్తి, పరజ్ఞానం, పరమభక్తుల విఘ్నాలను కలవారై, మత్ ప్రసాద = నా అనుగ్రహించే, లబ్ధ = పొందబడిన, మచ్చరణారవిందయుగళ = నా తామరపూలవంటి శ్రీచరణాలు రెండిటిలో, ఐకాంతిక = ఒకే నిశ్చయాన్ని కల్గిన, ఆత్యంతిక = అంతులేని, పరభక్తి, పరజ్ఞాన పరమభక్తిः = పరభక్తిపరజ్ఞానం, పరమభక్తి- అనే వీటిని కలవారై, మత్+ప్రసాదాదేవ = నా అనుగ్రహంవల్లనే,

సాక్షాత్కృత = సాక్షాత్కరించుకొన్న, యథావస్థిత= యథాతథమైన, మత్స్వరూప = నా దివ్యాత్మస్వరూపం, రూప = దివ్యమంగళవిగ్రహం, గుణ = కల్యాణగుణాలు, విభూతి = నిత్య విభూతి, లీలోపకరణ = లీలావిభూతి- అనే వీటియొక్క, విస్తారः = విస్తృతిని కలవారై, అపరోక్షసిద్ధ = ప్రత్యక్షంగా అనుభవింపబడిన, మన్నియామ్యతా = నాచే తనే నియమింపబడేవారై ఉండడం, మద్దాస్య = నాకు దాసులై ఉండడం, ఏక స్వభావ = అనే వీటిని మాత్రమే స్వభావంగా కల్గిన, ఆత్మస్వరూపः = జీవాత్మ స్వరూపాన్ని కలవారై, మదేక+అనుభవः = నా అనుభవాన్ని మాత్రమే కలవారై, మద్దాస్యైక ప్రియः = నాకు కైంకర్యాన్ని చేయడంలోనే ప్రీతిని కలవారై, పరిపూర్ణ = కల్యాణగుణాదులతో పూర్ణమైన, అనవరత = నిరంతరమైన, నిత్య = నిత్యమైన, విశదతమ = చాలా మిక్కిలి విశదమైన, అనన్య ప్రయోజన = వేటొక ప్రయోజనాన్ని లేని, అనవధిక = ఇంతకంటే మించిన అవధి ఇంకొకటిలేని, అతిశయ = గొప్పదైనరీతిలో, ప్రియ = ప్రియంగా ఉండే, మదనుభవः = నా అనుభవాన్ని కలవారైన, త్వం = మీరు, తథావిధ = అటువంటి, మదనుభవజనిత= నా అనుభవం వల్ల కల్గిన అధికమైనది ఇంకొకటిలేని రీతిలోని గొప్పతనాన్ని కల్గిన, ప్రీతి = ప్రీతిచేత, కారిత = చేయింపబడిన, అశేష+ అవస్థోచిత = అన్ని విధాలైన సన్నివేశాలకు తగిన, అశేషతా+ ఏకరతిరూప = అన్నివిధాలైన కైంకర్యాలలో మాత్రమే ఆశను కల్గి ఉండడాన్ని స్వరూపంగా కల, నిత్యకింకరः = నిత్యసేవకులుగా, భవ = కాగలరు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి ద్వయమ్ వ్యాఖ్యాతమ్. ద్వయమ్ వ్యాఖ్యాతమాయి*న్ఱ*ాకిల్, ఇనిమేల్ శెయ్‌కిఱతెన్? ఎన్నిల్, ఇప్పడి ఉపాయోపేయాధ్యవసితనాన ఇవ్వధికారిపక్కల్ "శోమ్బుగై యుకత్తిప్పోలుమ్" ఎన్గిఱపడియే పెరియపెరుమాళ్ తమక్కుణ్డాన ప్రీత్యతిశయత్తాలే కీళ్ చ్చొన్నవ*న్ఱ*ై ప్పరక్క అనుభాషిత్తుక్కొణ్డు, ఉమక్కు మత్ప్రసాదత్తాలే సర్వముమ్ కుఱైవఱ ఉణ్డాక వేణుమెన్దరుళిచ్చెయ్తు, ఇవరుడైయ హృదయత్తై సన్తుష్టమాక్కుకిఱార్. "ఇప్పడి పెరియపెరుమాళ్ అరుళిచ్చెయ్తారెన్ఱు నాఙ్గళ్ విశ్వసిత్తిరుక్కుమ్బడి ఎన్?" ఎన్ఱు ఎమ్బార్ కేట్టరుళ, "ఎనక్కు పెరియపెరుమాళ్ తమ్ముడైయ శీలాదిగుణఙ్గళై హస్తామలకమాక క్కాట్టి త్తన్దార్. అఙ్ఙు త్తిరువుళ్ళమాకాతతు ఎన్ వాయాల్ పుఱప్పడాతే? అవర్ శొల్లువిక్క చ్చొన్న వార్తైయాకైయాలే అవరరుళిచ్చెయ్త వార్తై-ఎన్ఱు విశ్వసిత్తిరుక్క త్తట్టిఱ్ఱే" ఎన్ఱు ఉడైయవర్ అరుళిచ్చెయ్తార్.

(ఏవమ్భూతమత్కైఙ్కర్యప్రాప్తి) ఇప్పుడిప్పట్ట ఎన్నుడైయ కైఙ్కర్యప్రాప్తిక్కు.

(ఉపాయతయావక్లుప్త) ఉపాయమాక వేదాన్తత్తిలే శొల్లప్పట్ట ఉపాసనాత్మక మాన కర్మజ్ఞానభక్తికళ్ ఉమక్కిలైయేయాకిలుమ్.

(సమస్తవస్తువిహీనోఽపి) ఇవ్వుపాసనాఙ్గమాన జీవపరయాథాత్మ్యజ్ఞానమెన్న; ఇతుక్కడియాన వర్ణాశ్రమానుష్ఠానమెన్న; ఇతుక్కు ఎల్లాత్తుక్కుమడియాన అమానిత్వాద్యాత్మగుణఙ్గళెన్న - ఇప్పడి చ్చొల్లుకిఱ సర్వముమ్ ఉమక్కిలైయే యాకిలుమ్,

(అనన్తవిరోధి పాపాక్రాన్తోఽపి) ఇవై యిల్లామైయే యన్టియే, ఇవ*నిత్య*ముక్కు విరోధియాన అనన్తపాపఙ్గళాలే ఆక్రాన్తరాయిరున్దీరే యాకిలుమ్. ఇవ*నిత్య*నిల్ విళ్*మ్ప*య వొట్టాతేయిరుక్కిఱ సకలపాపఙ్గళాలే నెరుక్కుణ్డిరున్దీరేయాకిలుమ్;

(అనన్తమదపచారయుక్తోఽపి) ముడివిల్లాత నమ్ విషయమాన అపచారత్తోడే కూడియిరున్దీరాకిలుమ్. కీ*ళ్*ఙ్ చ్చొన్న విరోధిపాపఙ్గళుమ్ అపచారమాకిఱన. అవైయాకిఱతు- శాస్త్రవిరుద్ధమానత్తై చ్చెయ్*గై*యుమ్, విహితమానవ*నిత్య*త్తై చ్చెయ్యా తొ*ళ్*గిక్కైయుమ్. అవైతాన్ ఈశ్వరాజ్ఞాతిలఙ్ఘనమాకైయాలే మదపచారమాకక్కడవతు. అతిల్, భగవదపచారాదికళుడైయ క్రౌర్యాతిశయత్తాలే పిరియచ్చొల్లుక్కైక్కాక అకృత్యకరణకృత్యాకరణఙ్గళై కీ*ళ్*ఙ్ పాపశబ్దత్తాలే శొన్నార్.

(అనన్తమదపచారయుక్తోఽపి, అనన్తమదీయాపచారయుక్తోఽపి, అనన్తాసహ్యాపచార యుక్తోఽపి) ఇప్పడి మద్విషయత్తిలుమ్, మదీయర్పక్కలిలుమ్ అసహ్యామాయుముళ్ళ అసఙ్ఖ్యాతమాన అపరాధఙ్గళై యుడైయీరాయిరున్దీరే యాకిలుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

17. పదిహేడవ చూర్ణిక

అవతారిక :- ఇంతవరకు ద్వయమంత్రం పూర్తిగా వివరింపబడింది. ఇంతటితో ద్వయ వివరణం పూర్తి అయినపుడు, ఇక తరువాత చూర్ణికలు ఎందుకోసంగా అవతరించాయి? అనే ప్రశ్న ఇక్కడ తల ఎత్తుతుంది. దానికి సమాధానం ఈ రీతిలో తెలుపబడుతున్నది. "ఈవిధంగా ఉపాయం, ఉపేయం భగవానుడే- అనే నిశ్చయాన్ని కల్గిన ఈ అధికారి విషయంలో "నిన్*క*డైత్తలై ఇరున్దు వా*ళ్*మ్ శోమ్బుగై యుకత్తి పోలుమ్ శూ*ళ్*పునల్ అరఙ్గత్తానే !" (తిరుమాలై-37) (శ్రీ రంగనాథా ! నీ

వాకిటిలో నిలచి ఉండే సోమరులను- అనన్యార్హభక్తిని కలవారిని- నీవు అభిమానిస్తావు కదా!) అనే రీతిలో, శ్రీరంగనాథుడు తనకు కల ప్రేమాధిక్యంచేత గడచిన చూర్ణికలలో వీరు పల్కిన వానిని విశదంగా తిరిగి పల్కి, "నా అనుగ్రహంవల్ల అన్నీ ఏ కొఱత లేకుండా మీకు లభిస్తాయి" అని తెలిపి, వీరి మనస్సును ఆనందింప జేస్తున్నాడు. "ఈవిధంగా శ్రీరంగనాథుడు అనుగ్రహించాడు"- అని మనం విశ్వసించడం ఏవిధంగా?" - అని ఎమ్బార్ ప్రశ్నించగా, "నాకు పెరియ పెరుమాళ్ తమ శీలాది గుణాలను కరరతలామలకంగా నాకు అనుగ్రహించాడు. శ్రీరంగనాథుని మనస్సులో లేనిది నా నోటినుండి వెలువడదుకదా. అతడు పల్కించగా నేను పల్కిన మాట కనుక, ఆ శ్రీరంగనాథుడు అనుగ్రహించిన సూక్తి- అని విశ్వసించడంలో అడ్డు లేదు". అని ఉడైయవర్ అనుగ్రహించారు- అనే ఈ ఐతిహ్యాన్ని పెరియవాచ్చాన్‌పిళ్ళై తమ వ్యాఖ్యలో ఉట్టంకించారు.

వ్యాఖ్యానమ్ : **(ఏవంభూతమత్కైంకర్యప్రాప్తి)** గడచిన చూర్ణికలో చెప్పబడ్డ నా కైంకర్యాన్ని పొందడానికి,

(ఉపాయతయా అవక్లుప్త) -ఉపాయంగా వేదాంతాలలోను, గీతోపనిషత్తులోను చెప్పబడ్డ కర్మజ్ఞానభక్తులు మీకు లేకపోయినా,

(సమస్తవస్తువిహీనోఽపి) ఈ ఉపాసనకు అంగమైన జీవాత్మ పరమాత్మ స్వరూపాలను గూర్చి యథార్థజ్ఞానం, దానికి కారణమైన తమ తమ వర్ణాశ్రమాలకు తగిన ఆచారం, ఇవి అన్నిటికి కారణమైన "అమానిత్వమ్, అదంభిత్వమ్" మొదలైన (గీతో 13వ అధ్యాయంలో ఏడునుండి పన్నెండువరకు గల ఆఱు శ్లోకాలలో చెప్పబడ్డ) గుణాలు మొదలైనవి ఏమీ మీకు లేకపోయినా,

"22వ చూర్ణికలో ప్రస్తావించబోయే గీతాచరమ శ్లోకంలోని ప్రారంభంలో గల "సర్వధర్మాన్ పరిత్యజ్య" అనే పదాలలో "సర్వధర్మ" శబ్దార్థం, "త్యాగ" శబ్దార్థం- అనేవి ఇంతవరకు వివరింపబడ్డాయి. తరువాత "అనంత" అని ప్రారంభమవుతున్న మూడు పదాలతో "పరి" అనే ఉపసర్గం యొక్క అర్థం వివరింపబడుతున్నది. ఆటంకాలు మిక్కిలిగా ఉన్నందువల్ల రాబోయే కాలంలో కూడా ఈ సాధనాలను స్వీకరించడానికి సాధ్యం కాని రీతిలో- అనికదా పరిశబ్దార్థం" - **"పరిశబ్దార్థమభిప్రయన్నాహ (అనంతేతి). విరోధిభూయస్తథా కాలాంతరేఽపి తన్నైరాశ్యం హి తదర్థ:"** అని శ్రీసుదర్శన భట్టర్‌వ్యాఖ్య.

(అనంతతద్విరోధిపాపాక్రాంతోఽపి) - ఆ ఉపాయాలు లేకుండా పోవడమే కాక, ఈ సాధనాలు రాబోయే కాలంలోకూడా కలుగని రీతిలో వాటికి అడ్డు అయిన అంతులేని పాపాలవల్ల ఆవరింపబడి, బాధింపబడినవారైనా,

(అనంతమదపచారయుక్తోఽపి) -ముందు పదంచేత చెప్పబడ్డ విరోధి పాపాలు మాత్రమేకాక, నా విషయంలో చేసిన లెక్కలేనన్ని అపచారాలతో కూడినవారైనా -అని అర్థం. ఇక్కడ భగవదపచారం, తరువాత గల ప్రయోగాలలో భాగవతాపచారం, అసహ్యాపచారం ప్రత్యేకంగా ప్రస్తావింపబడుతున్నాయి. పూర్వప్రయోగంలో "విరోధిపాప" అని ప్రస్తావింపబడినది ఏమి? అని అంటే- అవి, "కృత్యాకరణమ్, అకృత్యకరణమ్" (చేయవలసినవానిని చేయక పోవడం, చేకూడనివానిని చేయడం) మొదలైనవి అక్కడ విరోధిపాపాలు అనబడ్డాయి. అవికూడా, భగవానుని ఆజ్ఞ అయిన శాస్త్రాన్ని మీరడమే అవుతుంది కనుక, భగవదపచారంలోకే చేరినా, తరువాత భగవానునిపట్ల, భాగవతులపట్ల చేయబడే ఆచారాలు చాలా క్రూరమైనవి కనుక వాటినిగూర్చి ప్రత్యేకంగా పల్కి, అకృత్యకరణ-కృత్యాకరణాలను మొదట పాపశబ్దంతో నిర్దేశించారు.

(అనంతమదీయాపచారయుక్తోఽపి) - నా విషయంలో అపచారాలను చేయడమే కాక, నాచే "మనవారు వీరు" అని అభిమానింపబడినవారివిషయంలో అంతులేని అపచారాలను చేసినవారైనా,

(అనంతఅసహ్యాపచారయుక్తోఽపి) భగవద్విషయంలోను, భాగవత విషయంలోను ఏ కారణం లేకపోయినా చేయబడే లెక్కలేనన్ని అసహ్యాపచారాలతో కూడినవారైనా.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏతత్కార్యకారణభూతానాదివిపరీతాహఙ్కార) ఇప్పడిప్పట్ట పాపజ్ఞుక్కు క్కార్యముమ్, కారణముమాయిరుక్కుమ్ అనాదియాన విపరీతాహఙ్కారమ్. దేహాత్మాభిమానమాకైయాలే కారణముమాయిరుక్కుమ్. విపరీతాహఙ్కార మావతు- అహమల్లాతతిలే అహమ్బుద్ధి పణ్ణుకై. అతావతు- అహమర్థమ్ జ్ఞానానన్దస్వరూపమాయ్, ఏకరూపమాయ్, ప్రకృతేః పరమాయిరుక్క, దుఃఖరూపమాయ్, జడరూపమాయ్, సతతపరిణామినియాన ప్రకృతియిలే అహమ్బుద్ధి పణ్ణుకై.

ఇత్తాల్ ఫలిత్త కార్యమేతు? ఎన్నిల్,

(విమూఢాత్మస్వభావోఽపి) ఆత్మావుక్కు స్వభావమాన శేషత్వమ్ మట్రైయుణ్డతు. శేషత్వమ్ ఆత్మావుక్కు అన్తరఙ్గస్వరూపమాయిరుక్క, స్వభావమెన్బానెన్? ఎన్నిల్, శేషత్వమ్ స్వరూపమే; అత్తై ఇవనాల్ శెయ్యలావతిల్లై; అవన్కైయిలే కిడక్కైయాలే, ఇని, స్వరూపమ్ శేషత్వమానాల్, స్వభావముమ్ "శేషోఽహమ్" ఎన్ఱిరుక్కై, అత్తై త్తవిర్న్దు స్వతన్త్రోఽహమెన్నప్పణ్ణుకై. ఇప్పడిప్పట్ట విపరీతాహఙ్కారత్తాలే మట్రైక్కప్పట్ట ఆత్మస్వరూపత్తై యుడైయీరా యిరున్దీరే యాకిలుమ్,

(ఏతదుభయకార్యకారణభూతానాది విపరీతవాసనా సమ్బద్ధోఽపి) ఇప్పడిప్పట్ట పాపఙ్గళుక్కుమ్, అహఙ్కారత్తుక్కుమ్ కార్యముమాయ్, కారణము మాయిరున్దుళ్ళ విపరీతవాసనైయాలే సమ్బద్ధరాయిరున్దీరేయాకిలుమ్. పాపత్తిలుమ్, అహఙ్కారత్తిలుమ్ పఴకిప్పోన్ద పఴక్కత్తాలే వాసనై, కార్యముమాయ్, పాపత్తిలుమ్ అహఙ్కారత్తిలుమ్ మూట్టువతు- వాసనైయాకైయాలే కారణముమా యిరుక్కుమ్. విపరీతవాసనైయావతు- దుర్వాసనై. ఇప్పడిప్పట్ట దుర్వాసనైయాలే కట్టుణ్డిరున్దీరే యాకిలుమ్.

(ఏతదనుగుణప్రకృతివిశేషసమ్బద్ధోఽపి) ఏతదనుగుణమావతు- ఇవన్దైగళ్ ఎల్లామ్ విళైప్పతాయిరుక్కై. విశేషప్రకృతియావతు- దుష్ప్రకృతి- ఎన్ఱపడి. బద్ధోఽపి ఎన్నవమైన్దిరుక్క, "సమ్బద్ధోఽపి" ఎన్ఱతు- ఒరు సర్వశక్తి పిరిక్కప్పార్త్తా లుమ్ పిరిక్క అరితామ్బడియాక ప్పిణైయుణ్ణ వుడైప్పై చ్చొన్నపడి. ఇప్పడిప్పట్ట దుష్ప్రకృతియిలే సమ్బన్ధిత్తిరున్దీరే యాకిలుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఏతత్ కార్యకారణభూతానాదివిపరీత + అహంకార) ఇంతవరకు చెప్పబడ్డ నాల్గు విధాలైన పాపాల వల్ల ఏర్పడేది, అనంతపాపాలను ఇంకా ఇంకా చేయించేది, అనాదికాలంగా ఉండేదైన విపరీతాహంకారం- అని అర్థం. విపరీతాహంకారమంటే- తాను (ఆత్మ) కాని శరీరంలో తాను (ఆత్మ) అనే భావనను కల్గి ఉండడం. ఇటువంటి భావనకు కారణం- ముందు తెల్పిన పాపాలు కనుక, ఈ అహంకారం పాపంవల్ల కలిగేదిగాకూడా ఉంటుంది. ఈ పాపాలకు కారణం- దేహాన్నే ఆత్మగా భావించే అహంకారం కనుక, ఇది ఇంకాఇంకా ఏర్పడే పాపాలకుకూడా కారణమై ఉంటుంది.

"అహమ్" అని చెప్పబడే (ఆత్మ) విషయం జ్ఞానానందాలను స్వరూపంగా కల్గి ఉంటుంది. కనుక, జ్ఞానరహితమైన అచిత్తు (దేహం) కంటే విలక్షణమై, వేఱుగా ఉండగా, దుఃఖాన్ని కల్గించేది, స్వయంప్రకాశకం కాని జడమై, ఎల్లప్పుడు విపరిణామాన్ని పొందుతూ ఉండేదైన అచిత్తుపట్ల ఆత్మ అనే భావనను కల్గి ఉండడం పాపాలవల్ల ఏర్పడుతున్నదై, ఇంకా ఇంకా పాపాలను చేయించేదై ఉంటుందికదా.

బీజాంకురన్యాయంద్వారా (విత్తు, మొలక ఒకదానికి ఇంకొకటి కార్యకారణమై ఉండడమనే న్యాయం ద్వారా) విపరీతాహంకారంవల్ల ఏర్పడే నైచ్యం ఏమి ? అని అంటే,

(విమూఢాత్మస్వభావోఽపి) -ఇటువంటి విపరీతాహంకారంవల్ల మఱుగు పఱచబడిన (ఆవరింపబడిన) ఆత్మయొక్క, భగవచ్ఛేషత్వస్వరూపాన్ని కల్గినవారై ఉన్నా- అని అర్థం. "ఆత్మస్వభావమ్" అని అంటూ శేషత్వాన్ని నిర్దేశించి, "అది ఆవరింపబడింది" - అని చెప్పబడింది. స్వరూపాన్ని నిరూపించే (అసాధారణ) స్వభావం స్వరూపమనియే చెప్పబడుతున్నది. మిగిలిన స్వభావాలు (ధర్మాలు) స్వభావమనబడుతున్నాయి కదా! మఱి, శేషత్వం ఆత్మకు అటువంటి అంతరంగస్వరూపమై ఉండగా, దానిని స్వభావమని అంటున్నారేమి? అని అంటే, శేషత్వం సామాన్యమైన స్వభావం కాకుండా అంతరంగమైన స్వరూపంగానే ఉన్నది. ఇతని (జీవుని) ఆత్మ భగవానుని సొత్తు కనుక, ఈ శేషత్వస్వరూపం ఇతనిచే నశింపజేయడం సాధ్యం కాదు. శేషత్వం స్వరూపమైనా, "నేను శేషభూతుడను" అని ఉండడం చేతనుని స్వభావం. ఆ స్వభావాన్ని విడచి, "నేను స్వతంత్రుడను" అనే భావన విపరీతాహంకారాన్ని కల్గిస్తుంది కనుక, "శేషత్వస్వరూపం మఱుగు పఱచబడి ఉండడాన్నే స్వభావంగా కలవారై ఉన్నా"- అనే అర్థంలో స్వభావ శబ్దాన్ని ఇక్కడ ప్రయోగిస్తున్నారు.

(ఏతదుభయకార్యకారణభూతానాదివిపరీతవాసనాసంబద్ధోఽపి) - **"ఉభయ శబ్దః పాపాజ్ఞానపరః"** అని శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య. ముందు ప్రస్తావింపబడ్డ నాల్గు రీతులలోని పాపాలకు, విపరీతాహంకారానికి కార్యమై, అంటే- వాటివల్ల ఏర్పడేదై, కారణమై, అంటే- ఇంకా ఇంకా వాటిని కల్గించేదై ఉండే విపరీతవాసనలచేత అనాదికాలంగా బంధింపడి ఉన్నవారైనా- అని అర్థం. పాపంలోను, అహంకారంలోను బాగా అలవాటు పడినందువల్ల వాసన కల్గుతుంది. అందుచేత, ఇది పాపం వల్ల అహంకారం వల్ల కలిగేదై ఉంటుంది. ఇదే ఇంకా ఇంకా పాపంలోను, అహంకారంలోను

ప్రవర్తింపజేస్తున్నది కనుక, వాటికి కారణమై ఉంటుంది. మానవులతో సహవాసం- మంచివారితో సహవాసం చేస్తే సత్సహవాసమని, చెడ్డవారితో సహవాసం చేస్తే దుస్సహవాసమని చెప్పబడుతుంది. వాసనకూడా అదే రీతిలో, మంచి విషయాలలోని వాసన- అని, చెడ్డ విషయాలలోని వాసన- అని రెండు విధాలుగా ఉంటుంది. ఈ రెండిటిలో, ఇక్కడ దుస్సహమైన వాసన చేత బంధింపబడినవారై ఉన్నా- అని అంటున్నాడు, శ్రీరంగనాథుడు.

(ఏతదనుగుణ ప్రకృతివిశేషసంబద్ధోఽపి) - ముందు పల్కినది అంతా కల్గడానికి కారణమైన చెడ్డ ప్రకృతిచేత బాగా బంధింపబడిన వారై ఉన్నా- అని అర్థం. ఇక్కడ "ప్రకృతి" అనే పదం శరీరాన్ని తెల్పుతున్నది. నిత్యముక్తులకు శుద్ధసత్త్వమయమైన శరీరం ఉంటుంది కనుక, అది సత్ ప్రకృతియై ఉంటుంది. ఈ లోకంలో ఉండేవారి శరీరాలు రజస్తమస్సులు కలిగిన శరీరాలు కనుక, అవి దుష్ప్రకృతియై ఉంటాయి. దానినే ప్రకృతివిశేషమని ఇక్కడ అంటున్నారు. "బద్ధోఽపి" అని పలుకకుండా, "సంబద్ధోఽపి" అని అన్నందువల్ల అన్నిటికి సమర్థుడైన భగవానుడే విడదీయాలని చూచినా, విడదీయడం సాధ్యం కానట్లుగా ప్రాకృతశరీరంతో ఆ జీవుని బంధిస్తున్నది- అని తెలుపుతున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏతన్మూలాధ్యాత్మకా భౌతికాధిదైవిక) ఇప్రకృతియడియాక వరుకిఱ తాపత్ర యఙ్గళ్. ఆధ్యాత్మికమావతు- ఆధియాయుమ్, వ్యాధియాయుమిరుక్కుమ్. ఆధి యావతు- "కామక్రోధభయద్వేషలోభమోహ విషాదజ:, శోకాసూయావమానేర్ష్యా మాత్సర్యాదిమయ స్తథా" ఎన్గిఱ ఇవై. వ్యాధియావతు- "శిరోరోగప్రతిశ్యాయజ్వర శూలభగన్దరై:, గుల్మార్శశ్వయథుశ్వాసచ్ఛర్ద్యాదిభి రనేకథా, తథాఽక్షిరోగాతిసార కుష్ఠాఙ్గామయసంఙ్గిభై:"- ఎన్గిఱ ఇవై. ఆధిభౌతికమావతు- "పశుపక్షిమనుష్యాద్యై: పిశాచోరగరాక్షసై:, సరీసృపాద్యైశ్చ నృణాం జాయతే చాధిభౌతిక:" ఎన్గిఱ- ఇవై. అధిదైవికమావతు- "శీతోష్ణవాతవర్షామ్బువైద్యుతాది సముద్భవ:"- ఎన్గిఱ ఇవై.

(సుఖదు:ఖతద్ధేతు) ఇవై సుఖదు:ఖహేతువాయిరుక్కుమ్. ఇవై హేతువానాల్, విషయత్తై ప్పర్రియన్ఱో సుఖదు:ఖఙ్గళుణ్డావతు- అతుక్కు విషయమేతు ? ఎన్నిల్,

(తదితరోపేక్షణీయ) స్వవిషయముమ్, ఇతరవిషయముమ్, ఉపేక్షణీయ విషయముమ్. స్వవిషయత్తిల్ సుఖదు:ఖప్రకారమేతు ? ఎన్నిల్, స్వవిషయత్తిల్

కామమ్- అన్వయత్తిల్ సుఖహేతువాయ్, వ్యతిరేకత్తిల్ దుఃఖహేతువాయిరుక్కుమ్. స్వవిషయత్తిల్ క్రోధమానతు- ఎతిరియై నియమిత్తల్ ముడిత్తల్ శెయ్యుమ్పొతు సుఖహేతువాయ్, ఎతిరియై క్కాణాతొళిత్తల్, కణ్డు మేల్ విళువొణ్ణాతొళిత్తల్ శెయ్తాల్ క్రోధమ్ విళ్ళి త్తన్నైయే నలికైయాలే దుఃఖహేతువాయిరుక్కుమ్. ఒరు రోగాదికళిల్ కనత్త వ్యాధి దుఃఖహేతువాయ్, అతై క్కుఱైత్తు నొయ్య వ్యాధి సుఖహేతువాయిరుక్కుమ్. ఒరువన్ నోయ్ కొణ్డు కిడన్దాల్, అతుక్కుమేలే తణ్డలిలే యిట్టుక్కనక్క నలియప్పుక్కు నోయెన్ఱు విట్టుప్పోన్దాల్, అన్నోయ్ సుఖహేతువా యిరుక్కుమ్. ఇతర విషయత్తిల్- సుఖదుఃఖజ్ఞళిల్ వన్దాల్ అనుకూలవిషయత్తిల్ వ్యసనమ్ దుఃఖహేతువాయ్, ప్రతికూలవిషయత్తిల్ వ్యసనమ్ సుఖహేతు వాయిరుక్కుమ్. మధ్యస్థజ్ఞళిల్ ఉపేక్షావిషయమాయిరుక్కుమ్.

(తదితరోపేక్షణీయవిషయానుభవజ్ఞానసజ్కోచరూప) ఇప్పడి, స్వవిషయమా యుమ్, అనుకూలవిషయమాయుమ్, ప్రతికూల విషయమాయుమ్, మధ్యస్థ విషయ మాయుమిరున్దుళ్ళ అనుభవమ్- జ్ఞానసజ్కోచ రూపమా యిరుక్కుమ్. ఎతుక్కు సజ్కోచమెన్? ఎన్నిల్, భగవద్విషయమాన జ్ఞానత్తుక్కు సజ్కోచరూపమా యిరుక్కుమ్. ఇన్న జ్ఞానన్దానేతు? ఎన్నిల్, పరభక్త్యాదికళుక్కుమ్ పూర్వకాలీనమాన అనన్య ప్రయోజనతయా భక్తిరూపాపన్నజ్ఞానమ్. ఇన్న జ్ఞానత్తుక్కు సజ్కోచ రూపమాకైయాలే, ఇతడియాక ప్పిఱప్పతాన భక్త్యాదికళుక్కు విళ్ళుమాయ్ ముడియుమ్. ఆకైయాలే,

(మచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తికపరభక్తి పరజ్ఞాన పరమభక్తి విళ్ళుప్రతిహతోఽపి) ఎన్ఱుడైయ నిరతిశయభోగ్యమాన తిరువడికళిలే నిత్యమాయ్, ఏకరూపమాయిరున్దుళ్ళ పరభక్త్యాదికళుక్కుమ్ విళ్ళుమాయ్ ముడియుమ్.

(ప్రతిహతోఽపి) హతమాకైయావతు- నశిక్కై. అతావతు- నష్టకల్పమాకై. ఆక, మచ్చరణారవిన్దజ్ఞళిలే ఐకాన్తికమాయ్, ఆత్యన్తికమాయిరున్దుళ్ళ పరభక్త్యాది కళుక్కు విళ్ళుమాయిరున్దుళ్ళ తదితరోపేక్షణీయమాన ఇతరవిషయ జ్ఞానజ్ఞళాలే నష్టకల్పరాయిరున్దీరేయాకిలుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఏతన్మూలాధ్యాత్మిక+ఆధిభౌతిక+ఆధిదైవిక) - ఈ దేహసంబంధం కారణంగా వచ్చే మూడు విధాలైన తాపాలు ఇవి. ఆధ్యాత్మిక తాపం అంటే-

"ఆధ్యాత్మికోఽపి ద్వివిధ: - శారీరో మానస స్తథా" (విష్ణుపురాణం- 6-5-7) (ఆధ్యాత్మిక తాపమనేది - శరీరంవల్ల కలిగేది (వ్యాధి) అని, మనస్సు వల్ల కలిగేది- (ఆధి) అని రెండు విధాలు. వీటిలో ఆధి అనబడే మానసిక తాపం. వ్యాధి అనబడేది శారీరక తాపం. ఆధి అనేది మానసికతాపం. "కామక్రోధభయద్వేషలోభ మోహవిషాదజ:, శోకోసూయావమానేర్ష్యామాత్సర్యాదిమయస్తథా"(విష్ణు.పు-6-5-5) (కామం, కోపం, భయం, ద్వేషం, లోభం, మోహం మొదలైనవాటిచేత కలిగే బాధ, అసూయ, అవమానం, ఈర్ష్య, మాత్సర్యం మొదలైనవాని రూపంలో మనస్సులో కలిగే తాపాలు పలు రీతులలో ఉంటాయి) అని చెప్పబడినది. వ్యాధులంటే- "శిరోరోగ ప్రతిశ్యాయ జ్వరశూల భగంధరై:, గుల్మార్శశ్వయథు శ్వాసచ్ఛర్ద్యాదిభి రనేకథా, తథాఽ క్షిరోగాతి సారకుష్ఠాంగామయసంజ్ఞితై:" (విష్ణువు-6-5-2,3) (తలనొప్పి, ప్రతిశ్యాయం, జ్వరం, శూలం, భగంధరం, గుల్మం, అర్శం, శ్వయథు (తెల్లబొల్లి), శ్వాసచ్ఛర్ది మొదలైన పలు రీతులలో ఉంటుంది. ఆ రీతిలోనే కంటి వ్యాధి అతిసారం, కుష్ఠం, అంగవ్యాధి- అనే పలు పేర్లతో వ్యాధులు వివిధంగా ఉన్నాయి) ఇక, ఆధిభౌతిక తాపాలంటే- "పశుపక్షిమనుషాద్యై: పిశాచోరగరాక్షసై:, సరీసృపాద్యైశ్చ నృణాం జన్యంతే చాధిభౌతికా:" (విష్ణు.పు.6-5-7) (పశువులు, పక్షులు, మానవులు మొదలైన వానివల్ల పిశాచాలు, సర్పాలు, రాక్షసులు మొదలైనవానివల్ల, తిర్యక్కులు, పాకే జంతువులు మొదలైనవానివల్ల మానవులకు ఆధిభౌతికాలైన తాపాలు కల్గుతాయి) అని చెప్పబడినది. ఆధిదైవికాలంటే- "శీతోష్ణవాత వర్షాంబువైద్యుతాది సముద్భవ:, తాపో ద్విజవరశ్రేష్ఠై: కథ్యంతే చాధిదైవిక:" (విష్ణు-పు-6-5-8) (చలి, వేడిమి, గాలి, వర్షం, మెఱుపులు మొదలైనవానివల్ల కలిగే తాపాలు ఆధిదైవికాలని బ్రాహ్మణ శ్రేష్ఠులు అంటారు) అని చెప్పబడినవి.

(సుఖదు:ఖతద్ధేతు) - పూర్వం తెల్పిన మూడు విధాలైన తాపాలచేత కలిగే మూడు విధాలైన సుఖదు:ఖాలుగాను, వాటికి కారణాలుగాను ఉన్నవి- అని అర్థం. ఇటువంటి మూడు విధాలైన సుఖదు:ఖాలుగాను, వాటికి కారణాలుగాను ఉన్నవి ఏవి? సుఖదు:ఖాలు (ఇహలోక) విషయాల కారణంగాకదా కల్గుతాయి. ఆ విషయాలు ఏవి? అని అంటే -

(తదితరోపేక్షణీయవిషయ) తనకు, ఇతరులకు ఉపయోగపడడానికి తగనివి- ఉపేక్షించదగినవి, మధ్యస్థులకుకూడా కలిగేవి అయిన కామం, కోపం మొదలైన విషయాలయొక్క- అని భావం. ఈ ప్రయోగాన్ని తరువాత ఉండే "అనుభవ"

అనే పదంతో కలిపి అర్థాన్ని చెప్పాలి. తన కోరిక నెఱవేరితే అది సుఖానికి కారణంగాను, నెఱవేఱకపోతే అది దుఃఖానికి కారణంగాను, తనకు కోపం, శత్రువును బాధించేటపుడు, సుఖానికి కారణంగాను, అదే శత్రువును ఏమీ చేయలేకపోతే దుఃఖానికి కారణంగాను ఉంటుంది. తనకంటే ఇతరులు అనుకూలురని, ప్రతికూలురని రెండు విధాలుగా ఉంటారు. వీరిలో, అనుకూలురకు కామం నెఱవేరితే అది సుఖానికి కారణంగాను, నెఱవేరకపోతే దుఃఖానికి కారణంగాను ఉంటుంది. ప్రతికూలురకు కోరిక నెఱవేరితే అది దుఃఖానికి కారణంగాను, నెఱవేరకపోతే సుఖానికి కారణంగాను ఉంటుంది. లెక్కించదగని మధ్యస్థులైనవారి కామం, కోపం మొదలైనవి నెఱవేరడంవల్లగాని, నెఱవేరకపోవడం వల్లగాని ఏర్పడి సుఖదుఃఖాలు లెక్కించ దగనివిగా ఉంటాయి. ఇంతేకాక, వ్యాధి మొదలైనవానిలో, పెద్ద వ్యాధి దుఃఖానికి కారణంగాను, దానితో పోల్చినపుడు చిన్నవ్యాధి సుఖానికి కారణంగాను ఉంటుంది. ఒకనికి రాజదండనను విధించేటపుడు అతడు రోగగ్రస్తుడనే కారణంచేత విడిచిపెట్టడం జరిగితే, ఆ వ్యాధియే సుఖానికి కారణమై ఉంటుంది.

(విషయానుభవజ్ఞానసంకోచరూప) -ఈవిధంగా తనకు సంబంధించినవి, ఇతరులకు చెందినవి, లెక్కించదగని ఉపేక్షణీయులకు సంబంధించినవిగా ఉండే విషయాల అనుభవం తన జ్ఞానాన్ని సంకోచింపజేసేదై ఉంటుంది. అందువల్ల, ఈ సంకుచితజ్ఞానం, పొందదగిన పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులకు విషయానుభవం అంతరాయంగా (అడ్డంకిగా) ఉంటుంది. దానినిగూర్చి ఇక్కడ పల్కుతున్నారు.

(మచ్చరణారవిందయుగళైకాంతిక +ఆత్యంతికపరభక్తి పరజ్ఞాన పరమభక్తి విఘ్నప్రతిహతోఽపి) - ఈ విఘ్నాలు జ్ఞానాన్ని సంకోచింపజేస్తాయి కనుక -అని అర్థం. పరభక్తి మొదలైనవానికి ముందు కలిగే ప్రయోజనాంతరాలను ఆశించని భక్తిరూపమైన జ్ఞానాన్ని ఇవి సంకోచింపజేస్తాయి కనుక, దానివల్ల (భక్తిరూపాపన్న జ్ఞానం వల్ల) కలిగే పరభక్తి -పరజ్ఞాన-పరమభక్తులు మొదలైనవానికి అంతరాయాలుగా ఉండే- అనే భావాన్ని కూడా గ్రహించవచ్చు. "మిక్కిలి భోగ్యాలైన శ్రీచరణపద్మాలలో నిత్యంగా, స్థిరంగా ఉండేవి, ఏకరూపమైన పరభక్తి మొదలైనవానికి అంతరాయాలై ఉండే విషయానుభవాలచేత ఎదురొడ్డబడినవారైనా- అని భావం.

ప్రతిహతులు కావడం అంటే - పాడయిపోవడం - అంటే - ఆత్మ నశించి పోయిందా? అనే రీతిలోని స్థితిని పొందడం. దీని సారార్థం ఏమంటే- భక్తిరూపమైన

జ్ఞానానికి, దానివల్ల కలిగే పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులకు శబ్దాది (లౌకిక) విషయానుభవం, జ్ఞానసంకోచం అంతరాయాలు అవుతున్నాయి. ఈ రెండు, ఆధ్యాత్మిక-ఆధిభౌతిక-ఆధిదైవికాలనే మూడు విధాలైన తాపాలను, వాటివల్ల కలిగే సుఖదుఃఖాలను కల్గిస్తాయి. ఇవి అన్నీ దేహసంబంధంచేత కలిగేవి. ఈ దేహ సంబంధానికి కారణం విపరీతవాసన. దానికి కారణం విపరీతాహంకారం. దానికి కారణం అకృత్యకరణం, కృత్యాకరణం, భగవదపచార-భాగవతాపచార- అసహ్యాపచారాలనే అపచారాలు. వీటి అన్నిటితో కూడినవారైనా- అని ఇంతవరకు తెలుపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(యేన కేనాపి ప్రకారేణ) ఆక, వేదాన్తసిద్ధమాన కర్మజ్ఞానభక్తికళ్ ఉమక్కిల్లైయే యాకిలుమ్, ఇవ*ర్*క్కు అఙ్గమాన అమానిత్వాద్యాత్మగుణఙ్గళ్ ఉమక్కిల్లైయే యాకిలుమ్, ఇవై ఇల్లామైయేయన్రియే, ఇవ*ర్*క్కు విరోధియాన మదపచారాది సకలపాపఙ్గళాలే నెరుక్కుణ్డిరున్దీరేయాకిలుమ్, ఇవ*ర్*క్కడియాన విపరీతాహఙ్కారత్తాలే మత్తైయుణ్డిరున్దీరే యాకిలుమ్, ఇవై ఇరణ్డుక్కు మడియాన విపరీతవాసనైయాలే కట్టుణ్డిరున్దీరేయాకిలుమ్, ఇవై యెల్లాత్తుక్కు మడియాన దుష్ప్రకృతియిలే సమ్బన్ధిత్తిరున్దీరేయాకిలుమ్, మచ్చరణారవిన్దఙ్గళిలే ఏకాన్తిక మాయ్, ఆత్యన్తిక మాయిరున్దుళ్ళ పరభక్తిపరజ్ఞాన పరమభక్తికళుక్కు విఘ్నమా యిరున్దుళ్ళ ఇతర విషయజ్ఞానఙ్గళాలే నష్టకల్పరాయిరున్దీరే యాకిలుమ్.

(యేన కేనాపి ప్రకారేణ) ఏతేనుమొరు ప్రకారత్తాలే ఎన్నతు- అహృదయమాకవుమామ్- సహృదయమాకవుమామ్. ఆర్తరాకవుమామ్- దృప్తరాకవు మామ్, అర్థసహితమాకవుమామ్- అర్థవిధురమాకవుమామ్- అతిలొరు నిర్బన్ధ మిల్లై. ద్వయమామిత్తనైయే వేణ్డువతు. మన్త్రాన్తరఙ్గళాక వొణ్ణాతు. అతా*ల్*నాల్, - మోక్షసాధనఙ్గళే యాకిలుమ్, అర్థపూర్తియుణ్డాన వ్యాపకాన్తరఙ్గళుమాక వొణ్ణాతు.

అతువుమొ*ల్*నాల్, తిరుమన్త్రమాకవుమ్ పోరాతు. ద్వయమే యాకవేణుమ్. అతు తన్నిలుమ్, పూర్వార్ధమే యాకైయుమ్ పోరాతు. ఉత్తరార్ధమాకైయుమ్ పోరాతు. ద్వయమేయాక వేణుమ్. అతనాల్ వరువతెన్ ? ఎన్నాల్, పూర్వార్ధత్తైయే శొన్నానాకిల్ అతు సకలపురుషార్థసాధారణమాకైయాలే పురుషార్థమేతో? ఎన్నవేణ్డివరుమ్. ఉత్తరార్ధమ్ శొన్నానాకిల్, సాధనాన్తరఙ్గళుమ్ సఞ్చరిక్కైయాలే సాధనమేతో? ఎన్న వేణ్డివరుమ్. అవై ఇరణ్డు కుత్రైయుమ్ తీరుమ్బొతు ద్వయమేయాకవేణుమ్.

(ద్వయవక్తా త్వమ్) ఇప్పడి ద్వయత్తై వాయాలే ఉచ్చరిత్త నీర్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(యేన కేనాఽపి ప్రకారేణ) - ఈ విధంగా, వేదాంతాలలో విధింపబడిన కర్మజ్ఞాన భక్తులనే ఉపాయాలను మీరు అనుష్ఠించకపోయినా, వీటి అనుష్ఠానంలో అంగంగా చెప్పబడిన అమానిత్వాది ఆత్మగుణాలు మీకు లేకపోయినా, ఇవి లేక పోవడం మాత్రమే కాక, వీటికి విరోధియైన, నేను చేసిన అపచారాలు మొదలైన సకల పాపాలతో నిండి ఉన్నా, వీటికి మూలమైన విపరీతాహంకారంచేత ఆవరింపబడిన వారైనా, ఈ రెండిటికి మూలమైన విపరీతసంస్కారంచేత బంధింపబడినవారైనా, వీటికి అన్నిటికి మూలమైన దుస్స్వభావంతో సంబంధాన్ని కలవారైనా, నా చరణార విందాల విషయంలో కలిగే ఏకాంతమైన, అత్యంతమైన పరభక్తి-పరజ్ఞాన- పరమ భక్తులకు ఆటంకాలుగా ఉండే లౌకిక విషయజ్ఞానాల చేత నష్టప్రాయులై ఉన్నా- అని అర్థం.

(యేన కేనాఽపి ప్రకారేణ) - ఏదైనా ఒక రీతిలో -అని అర్థం. అంటే- మనఃపూర్వకంగా పల్కినా సరే మనఃపూర్వకంగా కాక, వాఙ్మాత్రంగా అయినా సరే; సంసారంలో క్లేశాన్ని పొంది, భగవత్ప్రపత్తిలో త్వర మొదలైనవానిని కల్గిన ఆర్తులై పల్కినా సరే- ఇవి వేటినీ లేకుండా దృప్తులై పల్కినా సరే; అర్థాన్ని తెలిసికొని పల్కినా సరే- అర్థాన్ని తెలిసికోకుండా పల్కినా సరే; వీటిలో ఏ రీతిలో పల్కినా సరే. ఈ రీతిలోనే పలకాలి- అనే నిర్బంధం లేదు. మఱి ఏమి కావాలి ? అని అంటే,

(ద్వయవక్తా) - మంత్రరత్నమైన ద్వయమహామంత్రాన్ని పలకాలి- అనే ఇంతమాత్రమైన నియమమే ఉన్నది. మిగిలిన మంత్రాలను వేటినీ పలుక నక్కరలేదు. అర్థపూర్తిని కల్గినదై, మోక్షసాధనమై ఉండే మంత్రరాజం **(అష్టాక్షరి), "ఓమ్ నమో భగవతే వాసుదేవాయ"** అనే ద్వాదశాక్షరి, **"ఓమ్ నమో విష్ణవే"** అనే షడక్షరి- అనే మూడు వ్యాపకమంత్రాలను పల్కినా ఉపయోగం లేదు.

అంతేకాదు. తిరుమంత్రం కూడా అక్కరలేదు. ద్వయమంత్రాన్ని అనుసంధించాలి. ఆద్వయమంత్రంకూడా పూర్వార్ధం మాత్రమే చాలదు. ఉత్తరార్ధంకూడా సరిపోదు. ద్వయమే పూర్తిగా అనుసంధించాలి. ద్వయాన్ని పూర్తిగా అనుసంధిస్తే కలిగే లాభమేమి? అంటే, పూర్వార్ధాన్ని మాత్రమే పల్కితే, అది సకలపురుషార్థాలకు సాధారణం కనుక- శరణాగతి ఏ పురుషార్థాన్ని ఉద్దేశించి చేయబడింది ? అనే సందేహం కల్గుతుంది. ఉత్తరార్ధం మాత్రమే పల్కితే ఆ ఉత్తరార్ధంలో పురుషార్థం మాత్రమే ప్రార్థింపబడినందువల్ల, ఆ పురుషార్థం మాత్రమే

ప్రార్థింపబడినందువల్ల, ఆ పురుషార్థప్రాప్తికి కర్మజ్ఞాన భక్త్యాదులు కూడా ఉపాయాలుగా చెప్పబడినందువల్ల, ఆశించిన పురుషార్థాన్ని పొందడానికి సాధనమేది? అనే సందేహం కల్గుతుంది. ఆ రెండు సందేహాలు తీరాలంటే ద్వయాన్ని పూర్తిగా అనుసంధించాలి.

"వ్యాపకాంతరజ్ఞాకవొణ్ణాతు, అదు ఒళ్ళిన్దాలుమ్ తిరుమంత్రముమాక వొణ్ణాతు, ద్వయత్తలేయాయ్త్తు ఇళైప్పాఅవేణ్డువతు. అతుతన్నిలుమ్, పూర్వఖండానుసంధానముమ్ అమైయాతు. ఉత్తరఖండానుసంధానముమ్ అమైయాతు. ఉపాయముమ్, ఉపేయముమ్ (ఇరణ్డుమ్) ఆకవేణుమ్. ఎదుక్కాక? ఎన్నిల్, పూర్వఖండమాత్రమ్ అనుసంధిత్తీరాకిల్, అతిల్ శొన్న శరణవరణమ్ సర్వసాధారణమ్ (అనైవర్క్కుమ్ పొతు), ఆకైయాల్, "ఉమక్కు పురుషార్థమేదో ?" ఎన్న వేణ్డివరుమ్. ఉత్తరఖండమాత్రమ్ అనుసంధిత్తీరాకిల్, అదిల్ శొన్న ప్రాప్యమ్ సాధనాంతరసాధారణమ్ (భక్తిముదలాన ఉపాయజ్ఞళుమ్ అడైయత్తక్కతు) ఆకైయాల్, ఉమక్కుసాధనమ్ ఏదో? ఎన్నవేణ్డివరుమ్. ఇక్కుత్తైకళెల్లామ్ తీరవేణ్డియిరున్దీరేయాకిల్, ద్వయత్తిలే యాయ్త్తు ఇళైప్పాఅవేణ్డువతు" అని అంటూ పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన (పాఠాంతరంలోని) వ్యాఖ్యాన సూక్తులు ఇక్కడ అనుసంధేయాలు.

(ద్వయవక్తా త్వమ్) - ఈ విధంగా ద్వయాన్ని అనుసంధించిన మీరు - అని అర్థం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(కేవలం మదీయమైవ దయయా నిశ్శేషవినష్టనహేతుక) ద్వయవచన-ప్రేరితైయాయిరున్దుళ్ళ కృపైయిన్నాలుమ్ సహేతుకమాకవుమ్, నిశ్శేషమాకవుమ్, నష్టమాక వుడైయిరాయిరుక్కక్కడవీర్. ద్వయవచనమ్ ప్రేరిక్కుమిడత్తిల్ స్వకృత్యముమ్ కూడియిరుక్కుమో? ఎన్నిల్;

(కేవలం మదీయమైవ) వెఱుమ్ ఇద్ద్వయవచనమే పుక్కు ప్రేరిత్తు పుఅపడవిట్ట ఎన్నుడైయ కృపైయొన్టినాలుమ్ సహేతుకమాకవుమ్, నిశ్శేష మాకవుమ్ వినష్టమాకవుడైయిరాక క్కడవీర్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, ఈద్వయోచ్చారణంచేత కలిగే ఫలాన్నిగూర్చి పల్కుతున్నారు- చూర్ణికలోని మిగిలిన భాగంలో.

(కేవలం మదీయమైవ దయయా) కేవలం నా కరుణవల్లనే- అని అర్థం. "కేవల" శబ్దం ముందు తెలిపిన అపచారాలకు శాస్త్రాలలో విధింపబడిన పశ్చాత్తాపం కూడా ఆవశ్యకం కాదు- అని తెల్పుతున్నది. "ఏవ" కారం, కరుణయే మీరు పొందే ప్రయోజనానికి పూర్ణమైన కారణమని తెల్పుతున్నది. "ద్వయవచనమ్ వ్యాజమాత్రమ్" అని భావం. ఈవిధంగా అది పూర్ణమైన కారణమై ఉండడానికి కారణం నా కృపయై ఉండడమే - "ఏవకారः కృపాయాः పుష్కలకారణత్వపరः" అని శ్రీసుదర్శనభట్టర్వ్యాఖ్య. ఆ కృప చేసే కార్యం ఏమి? - అని అంటే దానిని గూర్చి ఇక తెల్పుతున్నారు.

మీరు అనుసంధించిన ద్వయమంత్రంచేత ఉద్బుద్ధమైన నాకృపచేతనే సమస్తవిఘ్నాలు, వాటికి హేతువులైన పాపాదులతో పాటుగా నిశ్శేషంగా తొలగినవారు కాగలరు. ద్వయవచనం ఆవిధంగా భగవత్కృపను ప్రేరేపించాలంటే శాస్త్రాలలో విధింపబడ్డ పశ్చాత్తాపాదులు ఆవశ్యకాలా? అంటే -

(కేవలం మదీయమైవ) - కేవలం ద్వయవచనానుసంధానం మాత్రమే ప్రేరేపింపబడి, ఉద్బుద్ధమై వెలువడిన నా కృపచేత మాత్రమే సహేతుకంగా- అంటే హేతువులైన పాపాలు, వాసనమొదలైన వానితో పాటుగా, పూర్తిగా విఘ్నాలను పోగొట్టుకొంటారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

వినష్టమావతు ఏతు? ఎన్నిల్,

(మచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరభక్తివిఘ్నः) ఎన్నుడైయ నిరతియశయభోగ్యమాన తిరువడికళిలే ఐకాన్తికమాయ్, ఆత్యన్తిక మాయిరున్దుళ్ళ పరభక్తి- పరజ్ఞాన- పరభక్తికళుక్కు విఘ్నమాయిరున్దుళ్ళ ఇతర విషయజ్ఞానఙ్గళ్? ఇవ్విడత్తిల్ నిశ్శేషమాక వినష్టమాకక్కడవతు. ఎతుతాన్ నిశ్శేష మాకవినష్టమాకిఱతు? ఇతరవిషయజ్ఞానమేయో? ఎన్నిల్,

(సహేతుక) ఇతరవిషయజ్ఞానముమ్, ఇతుక్కుడియాయిరున్దుళ్ళ ప్రకృతి సమ్బన్ధముమ్, ఇతుక్కుడియాయిరున్దుళ్ళ విపరీతవాసనైయుమ్, ఇతుక్కుడియా యిరున్దుళ్ళ విపరీతాహఙ్కారముమ్, ఇతుక్కుడియాయిరున్దుళ్ళ భగవదపచారాది సకల విరోధిపాపఙ్గళుమ్, ఎన్నుడైయ నిరతిశయభోగ్యమాన తిరువడికళిలే ఐకాన్తికమాయ్, అత్యన్తికమాయిరున్దుళ్ళ పరభక్తి-పరజ్ఞాన-పరమభక్తికళుక్కు

విఘ్నమాయిరున్నుళ్ళ ఇతరవిషయజ్ఞానజ్గళుమ్, ఇద్ద్వయవచనమొన్నుమే *పుక్కు పుఱప్పడవిట్ట ఎన్నుడైయ కృపైయొన్నినాలుమే.

(సహేతుక) సహేతుకమాకవుమ్ వినష్టమాకవుడైయీరాకక్కడవీర్.

(మచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞానపరమభక్తి: ఇవర్గళుక్కు విరోధియాన సకలపాపజ్గళుమ్ నిశ్శేషమాక నష్టమాయ్త్తే. ఇని ఇవై యుణ్డామ్; అత్తనైయిత్తే.

ఇవై యుణ్డామిడత్తు ఇవర్గళుక్కు విరోధియాన పాపజ్గళ్ పోనవాత్తే తనక్కు త్తానే యుణ్డాకిఱనవో? ఎన్నిల్;

(మత్ప్రసాదలబ్ధ) అతుక్కు మేలే ఇతువుమ్ ఎన్నుడైయ నిరతిశయభోగ్యమాన తిరువడికళిల్ ఐకాన్తికమాయ్, ఆత్యన్తిక మాయిరున్నుళ్ళ పరభక్తి -పరజ్ఞాన-పరమభక్తికళ్ ఎన్నుడైయ ప్రసాదత్తాలే యుడైయీరాకక్కడవీర్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(నిశ్శేషవినష్టసహేతుక) - ద్వయానుసంధానమే కారణంగా, రెండు తీరాలను (ఆవలి తీరాన్ని, ఈవలి తీరాన్ని) కూలగొట్టేటట్లు ప్రవహించే నా ప్రవాహం వంటి కరుణ ఒక్కదాని చేతనే కారణాలతో కూడిన, ముందు ప్రస్తావింపబడిన అంతరాయాలు అన్నీ సమూలంగా నశిస్తున్నాయి. నశించేవానినిగూర్చి ఇక అనంతర ప్రయోగంద్వారా తెల్పుతున్నారు.

(మచ్చరణారవిందయుగళ+ ఐకాంతిక +ఆత్యంతికపరభక్తిపరజ్ఞాన పరమభక్తివిఘ్నుః) - మిక్కిలి భోగ్యాలైన నాశ్రీచరణారవింద యుగళంలో ఎల్లప్పుడు స్థిరంగా ఉన్నవై, ఒకేరీతిలో ఉన్నవై, కొనసాగేవి అయిన పరభక్తి- పరజ్ఞాన-పరమభక్తులకు అంతరాయాలైనవి, ముందు ప్రస్తావింపబడినవి అన్నీ తీరినవారై- అని భావం. ఈవిధంగా అంతరాయాలు అన్నీ తీరగానే పరభక్తి మొదలైనవి తామే కల్గుతాయా? - అని అంటే,

నిశ్శేషంగా నశించిపోయేది కేవలం ఇతరవిషయ జ్ఞానమేనా? అని అంటే,

(సహేతుక) - స్వరూపానికి తగని ఇహలోకవిషయ జ్ఞానం, దీనికి కారణమైన ప్రకృతిసంబంధం, దీనికి కారణమైన విపరీత సంస్కారం, దీనికి కారణమైన

* పాఠాంతరం : అడియాక ఇరుకరైయుమళ్గియప్పెరుకిన.

విపరీతాహంకారం (దేహాత్మభ్రాంతి) దీనికి కారణమైన భగవదపచారాలు, భాగవతాపచారాలు, అసహ్యాపచారాలు మొదలైన, విరోధులైన అన్ని పాపాలు, నా నిరతిశయ భోగ్యమైన శ్రీచరణాలలో శ్రీమాత్రమే కల్గినవి, ఇంత అని అవధి లేనివి అయిన పరభక్తి - పరజ్ఞాన - పరమభక్తులకు విఘ్నాలైన లౌకిక విషయజ్ఞానాలు అన్నీ, ఈ ద్వయానుసంధానంవల్ల ప్రేరేపింపబడి వెల్లువగా బహిర్గతమైన నా కృపచేతనే తీరిపోయాయి.

(సేహతుక) - హేతువులతో పాటుగా అన్ని విఘ్నాలు తీరినవారు కాగలరు.

(మత్ప్రసాదలబ్ధ) - విరోధులు తీరన తరువాత పరభక్తి, పరజ్ఞాన పరమభక్తులు మొదలైనవి నా కరుణవల్లనే కల్గుతాయి- అని అంటున్నారు. ఇకపై వాటిని వివరిస్తున్నారు.

(మచ్చరణారవిందయుగళ+ ఐకాంతికాత్యంతికపరభక్తి పరజ్ఞాన పరమభక్తి:) - ముందు తెల్పిన నా శ్రీచరణారవింద యుగళంలోనే నిత్యమై, ఒకేరీతిలో ఉండే పరభక్తి -పరజ్ఞాన -పరమభక్తులను కలవారై - అని అర్థం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(మత్ప్రసాదాదేవ సాక్షాత్కృత యథావస్థితమత్స్వరూపరూప గుణవిభూతిలీలోపకరణవిస్తార:)

(మత్ప్రసాదాదేవసాక్షాత్కృత) ఎన్నుడైయ ప్రసాదత్తాలే సాక్షాత్కరిక్కప్పట్ట. "ఏవ" ఎన్గిఱ అవధారణత్తాలే ఇవ*ర్‌ర్‌ర్‌* సాక్షాత్కరిక్కుమిడత్తిల్ ఇప్ప్రసాదమ్ సహకారిసాపేక్షమన్ఱు -ఎన్గిఱతు. సహకారికళ్ తానుణ్డో ప్రసాదత్తుక్కు? ఉణ్డానాలన్ఱో వ్యావర్తిక్కవేణ్డుకిఱతు? ఎన్గిల్, ప్రసాదవాన్ సహకారియాకలామ్; అవనుమ్ వేణ్డా; ప్రసాదమే శెయ్యవ*ర్‌ర్‌ర్‌*- ఎన్గై.

(యథావస్థిత) యథావాక సాక్షాత్కరిక్కప్పట్ట. "యథా" ఎన్గిఱతెన్? సాక్షాత్కారమాకిల్ అయథావాన సాక్షాత్కారముముణ్డో? ఎన్గిల్, ఉణ్డు; ఎజ్గనే? ఎన్గిల్, * వేదాన్తత్తిలే ఒరు ప్రదేశత్తిలే "వారుణీ భార్గవీ విద్యా" ఎన్గిఱ విద్యైయిలే ఎల్లుత*ర్‌ర్‌ర్‌*; అజ్గనన్గియే, యథావాక సాక్షాత్కరిక్కప్పట్ట. నీయడియాక ఇ*ర్‌ర్‌ర్‌*న్దవన్గితే దుఃఖ మెల్లాముళ్ళతు, నానడియాక వరుకిఱతాకైయాలే ఇరున్దపడియే అనాయాసేన సాక్షాత్కరిక్కై. ఎతై త్తాన్ సాక్షాత్కరిక్కిఱతు ? ఎన్గిల్,

* పాఠాంతరం : గార్గివిద్యైయిలే.

(మత్స్వరూపరూపగుణవిభూతి లీలోపకరణవిస్తారః) ఎన్నుడైయతాన స్వరూపమెన్న, రూపమెన్న, గుణమెన్న, ఉభయ విభూతియుమెన్న- ఇవన్నినుడైయ సర్వత్తైయుమ్, ఎన్నుడైయ ప్రసాదమొట్టినాలుమ్ ఎన్నుడైయ స్వరూపరూపగుణ విభూతికళినుడైయ సర్వత్తిలుమ్ యథావాన సాక్షాత్కారత్తైయుముడైయీరాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ద్వయ వచనాన్ని వ్యాజంగా చేసికొని, నా కరుణతోనే నేను అనుగ్రహించే ప్రయోజనం ఇదేకదా- అని అంటున్నారు. ఇంతమాత్రమే కాదు, ఇంకా ఉన్నది- అని అంటున్నారు, ఇకపై.

(మత్ప్రసాదాదేవ సాక్షాత్కృతయథావస్థిత మత్స్వరూప- రూపగుణవిభూతి లీలోపకరణవిస్తారః)- దానికి మించి ఇంకొక సహాయాన్ని ఎదురు చూడని నా కరుణవల్లనే సాక్షాత్తు దర్శింపబడినదై, యథావస్థితంగా ఉండే నా స్వరూపం, గుణాలు, నిత్యవిభూతి అనే గొప్పలోకం, లీలలకు అనుగుణంగా ఉండే ఈ విభూతి- అనే వీటినిగూర్చిన జ్ఞాన విస్తృతిని కలవారై- అని భావం. విస్తారశబ్దం స్వరూపరూప గుణవిభూతులు చాలా విస్తృతమైనవి- అనే విషయాన్ని తెల్పుతున్నవి. "క్వాచిత్క స్వరూపాద్యనుభవవ్యుదాసాయ విస్తారశబ్దः"- "స్వరూపం మొదలైన వానిలోని ఒక భాగాన్ని మాత్రమే వీరు అనుభవించగల్గడం లేదు, మొత్తం అంతటిని అనుభవిస్తున్నారు- అనే విషయాన్ని "విస్తార" శబ్దం తెల్పుతున్నది- అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. "ప్రసాదాదేవ" అనే ఏవకారంతో, వీరు స్వరూపాదులను నేరుగా దర్శించేటపుడు భగవానుని కృప తప్ప వేటు సహాయం ఆవశ్యకం కాదు- అని తెలుపబడుతున్నది. భగవానుని కృపకు సహాయంగా ఏమీ లేనపుడు, "ఏవ" కారంతో మిగిలినవానిని వ్యవచ్ఛేదించవలసిఉన్నదా? అని అంటే, అనుగ్రహించే భగవానుడు కూడా అక్కరలేదు; కృప ఒక్కటే దీనిని చేస్తుంది- అని దీని హార్దభావం.

"యథావస్థిత" అనే పదం ఉన్నదానిని యథాతథంగా దర్శించిన విషయాన్ని తెల్పుతున్నది. యథాతథంగా కాకుండా దర్శింపబడడం కూడా ఉన్నదా? అని అంటే, "సైషా భార్గవీ వారుణీ విద్యా పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా" (తైత్తి-భృగు-6) (వరుణుని చేత భృగువుకు చెప్పబడిన ఈ విద్య పరమపదంలో ప్రతిష్ఠింపబడింది) అని ఉపనిషత్తులో గార్గి విద్య - అనే ఒక విద్య ఉన్నది. అందులో ఉన్న రీతిలో కాకుండా దర్శించడంకూడా వివరింపబడింది. ఆ రీతిలో కాకుండా, యథాతథంగా దర్శించడం. "నీ ప్రయత్నంద్వారా శ్రమపడి దర్శించడమే యథావస్థితంగా కాకుండా

దర్శించడం. నా అనుగ్రహంవల్ల దర్శించినందున యథావస్థితంగా వీటిని దర్శించడంలో ఏకొఱత లేదు" అనే భావంతో పల్కుతున్నట్లుగా కూడా చెప్పవచ్చు.

(మత్స్వరూపరూప గుణవిభూతి లీలోపకరణవిస్తారః) - నా స్వరూపం, రూపం, కల్యాణగుణాలు, ఉభయవిభూతి- అనే వీనిని అన్నిటిని దర్శించగలరు. నా అనుగ్రహంచేతమాత్రమే నా స్వరూప-రూప-గుణ -విభూతులలో అన్నిటిలో యథాతథమైన సాక్షాత్కారాన్ని పొందగలరు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అపరోక్షసిద్ధ) అపరోక్షసిద్ధమాకైయావతు- శ్రవణమననాదికళాలే సిద్ధమాకై యన్నిక్కే; సాక్షాత్కారసిద్ధమాకై. ఎతుతాన్ సాక్షాత్కార సిద్ధమాకిఱతు? ఎన్నిల్,

(మన్నియామ్యతామద్దాస్యైక స్వభావాత్మస్వరూపః) ఎన్నుడైయతాన నియమనత్తైయుమ్, ఎన్నుడైయతాన దాస్యత్తైయుమ్ స్వభావమాకవుడైత్తాన ఆత్మస్వరూపమ్. "మద్దాస్యైక" ఎన్గిఱ అవధారణమ్ ప్రథమపదత్తిల్ చతుర్థిక్కుమేలే అవధారణమ్వెలే యిరుక్కిఱతు. ఎన్నుడైయ నియమనత్తైయుమ్, ఎన్నుడైయ దాస్యత్తైయుమే స్వభావమాక వుడైత్తాన ఆత్మస్వరూపసాక్షాత్కారత్తై యుడైయీరాయ్. స్వరూపసాక్షాత్కారమ్ పిఱన్దాల్, తద్గతమాన ఈశ్వరైక నియామ్యత్వముమ్, ఈశ్వరైకదాసత్వముమ్ తన్నుడైయే వెళియామిత్తే.

(మదేకానుభవః) స్వరూపసాక్షాత్కారమ్ పిఱన్దాల్, అవనై విషయీకరిత్తు క్కొణ్డల్లతు నిల్లాతే. స్వరూపమాత్రత్తైయన్టే సాక్షాత్కరిప్పతు; స్వరూప యాథాత్మ్యత్తై యిత్తే. అతావతు- భగవదత్యన్తపారతన్త్ర్యాదికళిత్తే. జ్ఞానానన్దజ్ఞళైయన్టో సాక్షాత్కరిప్పతు. "మన్నియామ్యతామద్దాస్యైక" ఎన్ఱిత్తే సాక్షాత్కరిప్పిత్తతు. ఆకైయాలే, కైవల్యమ్వెలన్ఱిక్కే ఎన్ఱై ఒరువనైయుమే అనుభవ విషయమాకవుడైయీరాయ్. ఇన్ద అవధారణత్తాల్ ఆరై వ్యావర్తిక్కిఱతు? ఎన్నిల్, స్వరసత్తుక్కుడలాక అనుభవిక్కుమ్ అధికారియై వ్యావర్తిక్కిఱతు. *తానుమ్ అవన్ పక్కలిలే పుకుమిత్తై. అల్లాతపోతు కైవల్యత్తోపాతియామత్తై.

ఆక, ఇత్తాల్ శొల్లుకిఱతెన్? ఎన్నిల్; స్వరూపదర్శనత్తిల్ వన్దాల్ ఎనక్కు. శేషియెన్ఱు అవనై దర్శిక్కైయన్టియే, అవనుక్కు శేషమెన్ఱు తన్నై దర్శిక్కైయుమ్,

* పాఠాంతరం : తన్నై అనుభవిక్కు మత్తోడు, తనక్కెన్ఱు ఈశ్వరనై అనుభవిక్కు మనుభవత్తోడు వాశియిల్లై.

దర్శిత్తాల్, అనుభవత్తిల్ అవనే విషయమాయిరుక్కైయుమ్.* "అహమన్నమ్" ఎన్నతువే అర్థమ్; అతు పురుషార్థమాకైక్కాక "అన్నాదः" ఎన్న ఇత్తనై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"ఏవం నారాయణ శబ్దార్థానుభవ ఉక్తः, తదంతర్గతజీవస్వరూపావిర్భావ మాహ"- "ఇంతవరకు నారాయణశబ్దార్థం వివరింపబడింది. ఆ నారాయణశబ్దంలోని భాగమైన నారశబ్దంయొక్క అర్థం అయిన జీవస్వరూపం మోక్షదశలో ఆవిర్భావాన్ని పొందడాన్నిగూర్చి తరువాత పల్కుతున్నారు"- అని శ్రీసుదర్శనభట్టర్ తరువాత భాగానికి అవతారికను అనుగ్రహించారు.

(అపరోక్షసిద్ధమన్నియామ్యతా మద్దాస్యైక స్వభాత్మస్వరూపः) - అపరోక్షసిద్ధం కావడం అంటే- శ్రవణమననాదులద్వారా పొందే జ్ఞానం కాకుండా, నేరుగా దర్శించడంద్వారా పొందే జ్ఞానమై ఉండడం. ఆవిధంగా సాక్షాత్తుగా దర్శించేది ఏది ? అని అంటే-

(మన్నియామ్యతామద్దాస్యైకస్వరూపాత్మస్వభావः) - నాచే నియమింపబడే వారై ఉండడం, నాకు శేషభూతులై (దాసభూతులై) ఉండడమే స్వభావంగా కల మీ ఆత్మస్వరూపాన్ని సాక్షాత్తు దర్శించగలరు- అని భావం. "వ్యాప్తి ధరించి ఉండడం- ఈరెండు నియమనశబ్దంలో అంతర్భవిస్తాయి. "వ్యాప్తిः ధారణా చ నియమ నాంతర్గతే" అని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. దీనికి ప్రమాణంగా "ప్రశాసనే గార్గి" (బృహ-5-8-9) (ఓ గార్గి ! పరమాత్మయొక్క నియమనం వల్లనే అన్నీ ధరింపబడి నిలచి ఉన్నాయి) "అంతఃప్రవిష్టः శాస్తా జనానాం సర్వాత్మా" (తైత్తి-ఆరణ్య- 3-11-2) (సర్వాంతర్యామి అయిన పరమాత్మ అందఱి లోపల ప్రవేశించి నియమిస్తున్నాడు) అనే ఉపనిషద్వాక్యాలను శ్రీసుదర్శనభట్టర్ ఉట్టంకించారు. "దీనిచేత జీవుడు తన రక్షణకోసం తనకు తానే ప్రయత్నించడం (స్వప్రపత్తి) అని మొదలైన సకలభ్రమలు తీరుతున్నాయి"- 'ఏతేన స్వాధీనప్రవృత్తిత్వాద్యశేష భ్రమవ్యుదాసः" అనికూడా వివరించారు. ఆత్మస్వరూపసాక్షాత్కారం కల్గితే, ఆ ఆత్మ భగవానుని చేతనే నియమింపబడుతున్నది అనేది, అతనికే ఆత్మ శేషభూతం అనేది తనకు తానే వ్యక్తమవుతుంది కదా ! "మద్దాస్యైక" అనే చోట, ఏవకారార్థాన్ని కల ఏకశబ్దం-

---

* పాఠాంతరం: ఆనాల్ అన్నమ్బోలేయాక వొణ్ణాతు. చేతననావశి సిద్ధిక్క 'అహమన్నాదः' ఎన్నతు చేతనుక్కిఱే ఉపేయత్తిలుక పుణ్డావతు. ఇల్లావిడిల్ పురుషార్థ మాకాతే.

తిరు అష్టాక్షరీ మహామంత్రంలోని మొదటి పదం ప్రణవంలోని మొదటి అక్షరమైన అకారంపైన వచ్చి లోపించిన చతుర్థీవిభక్తిపై గల ఏ వకారార్థాన్ని కల ఉకారంవలె ఉన్నది- అని పెరియవాచ్చాన్‌పిళ్ళైవ్యాఖ్య.

(మదేకానుభవ:) - ఈరీతిలో ఆత్మస్వరూపాన్ని నేరుగా దర్శిస్తే ఆ ఆత్మనుగూర్చిన అనుభవం కలిగి తీరుతుంది. తన ఆత్మను స్పష్టంగా దర్శిస్తే, తన స్వరూపంలో ఉండే జ్ఞానానందాలతోమాత్రం నిలువకుండా ఆత్మస్వరూపాన్ని గూర్చిన యాథాత్మ్యజ్ఞానం కల్గుతుందికదా! ఆత్మస్వరూపాన్ని గూర్చిన యథార్థజ్ఞానం అంటే -తన ఆత్మలో ఉండే భగవానునకే పూర్ణంగా శేషమై ఉండడం మొదలైనవానిని తెలియడమే కదా. అందువల్ల, కైవల్యమోక్షంలోవలె తన ఆత్మను గూర్చిన అనుభవంమాత్రమే కాకుండా, నన్నుగూర్చిన అనుభవాన్నే కలవారై ఉంటారు- అని భావం. ఏకారార్థాన్ని కల **"ఏక"** శబ్దంచేత తన ఆనందానికి తగినట్లుగా అనుభవించే స్వార్థమోక్షం నిషేధింపబడుతున్నది. తన ఆనందంకోసం తనను తాను అనుభవించే కైవల్యానుభవానికి, తన ఆనందంకోసం ఈశ్వరుని అనుభవించే భగవదనుభవానికి మధ్య, ఈరెండూ అధమమోక్షాలే అనే అంశంలో తేడా లేదు. దీనివల్ల తేలిన అర్థం ఏమంటే- తన స్వరూపాన్ని దర్శించేటపుడు, **"నాకు శేషి"** అని కైంకర్యాన్ని స్వీకరించేవానినిగా భగవానుని దర్శించడానికి ప్రయత్నిస్తే, ఆ కైంకర్యంచేత కలిగే ఆనందం తనకు ఉద్దేశ్యమవుతుంది. "అతనికి శేషం" అనే భావనతో కైంకర్యాన్ని చేసేవానినిగా తనను చూడడానికి ప్రయత్నిస్తే, ఈ కైంకర్యంవల్ల భగవానునకు కలిగే ఆనందమే ఉద్దేశ్యమవుతుంది. ఈ విషయంలో- **"ఏతత్ సామ గాయన్నాస్తే హావు హావు హావు, అహ మన్న మహామన్న మహామన్నమ్, అహ మన్నాదోఽహమన్నాదోఽహమన్నాద:"** (తైత్తి-భృగు- 10-6) (ముక్తుడు పరమాత్మను పొంది ఈ సామాన్ని గానం చేస్తూ ఉంటాడు. **హావు హావు హావు**- నేను పరమాత్మకు అన్నమై ఉండేవాడను, అన్నమై ఉండేవాడను, అన్నమై ఉండేవాడను, నేను పరమాత్మయొక్క ఆనందమనే అన్నాన్ని భుజిస్తున్నాను, అన్నాన్ని భుజిస్తున్నాను, అన్నాన్ని భుజిస్తున్నాను) అనే ఉపనిషద్వాక్యం ప్రమాణం. ఈ వాక్యంలో "అన్నంవలె పరమాత్మకు భోగ్యుడైన జీవుని చూచి పరమాత్మకు కలిగే ఆనందమే జీవునకు ఉద్దేశ్యం" అని తెలుపడంకోసం మొదట **"అహమన్నమ్"** (నేను పరమాత్మకు అన్నంవలె భోగ్యమైనవాడను) అని చెప్పబడింది. అయితే, "అచిత్తు అయిన అన్నానికి ఆనందం లేదు కనుక, దానివలె ఇతడుకూడా ఆనందం లేనివాడై ఉండకూడదు. ఆ రీతిలో ఉంటే, పరమాత్మకు ఆనందం కలుగదు" అని తెలుపడంకోసం, తరువాత

"అహమన్నాదः" (నేను పరమాత్మయొక్క ఆనందం అనే అన్నాన్ని భుజించేవాడను) అని చెప్పబడింది. చేతనుడు జ్ఞానాన్ని కలవాడు కనుక, కైంకర్యాన్ని చేసేటపుడు అతనికి ఆనందం లేదు -అని చెప్పడం వీలుకాదు. ఆ ఆనందం లేదు అంటే, అది ఇతనికి ప్రయోజనం కాబోదు. పరమాత్మకుకూడా ఆనందం కలుగదు. చేతనుని (జీవుని) ఆనందం పరమాత్మ యొక్క ఆనందానికి అనురూపమై ఉండాలి- అని దీని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(మద్దాస్యైకప్రియ) అవనై అనుభవిత్తాల్ అవనళవిలే పర్యవసిక్కుమ్బడియాయన్టే యిరుప్పతు. "ఒళివిల్ కాల మెల్లా ముడనాయ్"చ్చెయ్‌వతెన్? ఎన్టాల్, వళువిల్లాతే అనుభవిక్క వేణుమెన్గిఱార్టే. వళువిల్లాతే అడిమై శెయ్యవేణుమెన్టితే ప్రార్థనై. "ఎమ్మీట్టు త్తిఱముమ్ శెప్పమ్ నిన్ శెమ్మా పాతపఱ్ఱు త్తలై శేర్త్తు" ఎన్టితే స్వరూపమిరుప్పతు. అనుభవజనిత ప్రీతికారితమిదే, కైఙ్కర్యమ్. ఇన్ద అవధారణత్తాల్ తనక్కినితాన కైఙ్కర్యమ్ అహఙ్కారగర్భ మెన్ఱె. ఇత్తై కళిత్తతితే ఉత్తరక్షణత్తిల్ నమశ్శబ్దమ్. ఎన్నుడైయ దాస్యత్తైయే ప్రియవిషయమాక వుడైయీరాయ్,

(పరిపూర్ణానవరతనిత్య విశదమానవ్యప్రయోజనానవధికాతిశయ ప్రియమదనుభవ స్వరూపమ్) పరిపూర్ణమాయ్, క్షణన్తోఱుమిడైవిడాతే నిత్యమాయ్, ప్రత్యక్ష సమానాకారమాయ్, అనన్యప్రయోజనమాయ్, బ్రహ్మాదికళతిశయత్తైయుమ్ కాఱ్కుడైకొణ్ణ ఎన్నుడైయ అనుభవత్తై నీరుడైయీరాయ్.

(తథావిధమదనుభవజనితానవధికాతిశయప్రీతికారిత) అప్పడిప్పట్ట ఎన్నుడైయ అనుభవత్తాలే పిఱప్పతాన అనవధికమాన అతిశయత్తై యుడైత్తాన ప్రియత్తాలే పణ్ణప్పడువతాయ్,

(అశేషావస్థోచితాశేషశేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవ) ఎల్లా అవస్థైకళిలుమ్ అనుకూలమాయ్, ఎల్లా అడిమైకళిలుముణ్డాన అభినివేశత్తైయే వడివాక వుడైయీరాయ్‌క్కొణ్డు, యావదాత్మభావి అనుభావ్యమాన కైఙ్కర్యత్తై పెఱ్ఱిరు అనుభవవిక్కక్కడవీర్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(మద్దాస్యైకప్రియः) - నాకు కైంకర్యాన్ని చేయడంలోనే ఆనందాన్ని పొందేవారై- అని భావం, భగవానుని అనుభవిస్తే ఆ అనుభవం తన్మాత్రంతో నిలిచేటట్లుగా ఉండదు. "ఒళివిల్ కాలమెల్లా ముడనాయ్ మన్ని వళువిలా వడిమై శెయ్యవేణ్డుమ్

నామ్" (తిరువాయ్-3-3-1) (విచ్ఛేదం లేని కాలం అంతా వెంట స్థిరంగా ఉండి ఏ అంతరాయం లేని కైంకర్యాన్ని మనం చేయాలి) అనే పాశురంలో నమ్మాళ్వార్లు ఇక రాబోయే అన్నికాలాలలోను అతనితో కలసి ఉండాలి- అని పల్కినపుడు, కలసి ఉండి చేయవలసినది ఏమి? అనే ప్రశ్న తల ఎత్తగా, **"వళువిల్లామల్ అనుభవిక్క వేణ్డుమ్"** (నిరంతరంగా అనుభవించాలి) అని అనకుండా, **"వళువిల్లామల్ అడిమై శెయ్యవేణ్డుమ్"** (నిరంతరం కైంకర్యం చేయాలి) అని ప్రార్థించారు. భగవానుడు ఆళ్వార్లకు మోక్షాన్ని ఇవ్వాలని రాగా, **"ఎమ్మాపీట్టు త్తిఱముమ్ శెప్పమ్, నిన్ శెమ్మా పాదపఱ్ఱు త్తలై శేర్త్తు"** (తిరువాయ్- 2-9-1) (గొప్పస్థానమైన పరమపదప్రకారాన్ని గూర్చి ప్రస్తావించను. నీ అందమైన, భోగ్యమైన, ఎట్టని పాదపద్మాలను తలదాల్చి) అని అంటూ "నా ఆనందానికి తగినట్లుగా ఇస్తే, అది ఎంత గొప్ప మోక్షానందమై ఉన్నప్పటికీ, నాకు వద్దు" అని పల్కి **"తనక్కేయాక ఎనై క్కొళ్ళుమీదే"** (తిరువాయ్-2-9-4) (నీకోసంగానే నను స్వీకరించు) అని "అతని ఆనందానికి తగినదైన, అనురూపమైన మోక్షాన్నే కోరుతున్నాను" అని ఆళ్వార్లు పలికారు కదా ! **"మదేకానుభవ:"** అని పల్కిన తరువాత, **"మద్దాస్యైక ప్రియ:"** అని పల్కినందువల్ల, భగవానుని అనుభవించడంవల్ల కలిగే ఆనందంచేత కలిగేదే కైంకర్యం- అని తెలుస్తున్నది. ఇక్కడ గల **"ఏక"** శబ్దం చేత తన ఆనందానికి తగినట్లు చేయబడే కైంకర్యాలు నిషేధింపబడుతున్నాయి. ద్వయమంత్రం ఉత్తరఖండంలో చివరలో గల **"నమ"** శబ్దం తన (జీవుని) ఆనందానికి తగినట్లుగా కైంకర్యాన్ని చేయడాన్ని నిషేధిస్తున్నది కదా!

(పరిపూర్ణానవరత నిత్యవిశదతమ+అనన్యప్రయోజన+అనవధికాతిశయ ప్రియమదనుభవ స్యమ్) - క్షణం అయినా ఎడబాటులేకుండా, నిత్యమై నేరుగా సాక్షాత్కరించేటట్లుగా, మిక్కిలి స్పష్టమై, ప్రయోజనాంతరాన్ని కోరనిదై, "బ్రహ్మ మొదలైన దేవతల గొప్పతనంకూడా ఒక లెక్కకాదు"- అని పలికే రీతిలోని చాలా గొప్ప ఆనందాన్ని కల్గించేది అయిన నా అనుభవాన్నే కల్గినవారు కాగలరు- అని భావం.

(తథావిధమదనుభవజనిత + అనవధికాతిశయప్రీతికారిత) - అటువంటి నా అనుభవంవల్ల కలిగే, అంతు లేని గొప్పతనాన్ని కల్గిన ప్రీతిచేత చేయించబడిన- అని అర్థం. ఇది తరువాత చెప్పబడే కైంకర్యానికి విశేషణం.

(అశేషావస్థోచిత + అశేషశేషతైక రతిరూపనిత్యకింకరో భవ) - అన్ని స్థితులలోను అనుకూలమై, అన్ని శేషవృత్తులలోను కలిగే గొప్ప రతినే (ప్రీతినే) రూపంగా కలవారై,

యావదాత్మభావిగా-అంటే-నిత్యంగా-అనుభవించదగిన కైంకర్యాన్ని పొంది, ఆనందిస్తారు-అని భావం.

మూలము

18. ఏవమ్భూతోఽసి.

ఏవం భూతఃఅసి = ఇది కూడా భగవానుని శ్రీసూక్తియే. పూర్వం నేను అనుగ్రహించిన రీతిలోనే మీరు కావడం ఆరంభించారు- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏవమ్భూతోఽసి) పరభక్తిపరజ్ఞానపరమభక్తికళుక్కు విళ్ళుమాన ఇతర విషయజ్ఞానముమ్, ఇతుక్కడియాన ప్రకృతిసమ్బన్ధముమ్, ఇతుక్కడియా యిరున్దుళ్ళ విపరీతవాసనైయుమ్, ఇతుక్కడియాయిరున్దుళ్ళ విపరీతాహఙ్కార ముమ్, ఇతుక్కడియాయిరున్దుళ్ళ మదపచారాదిసకలవిరోధిపాపఙ్గళుమ్ సహేతుకమాకవుమ్, నిశ్శేషమాకవుమ్ వినష్టమాకవుముడైయీరాయ్, అతుక్కు మేలే పరభక్తి -పరజ్ఞాన- పరమభక్తికళైయుడైయీరాయ్, ఎన్నుడైయ స్వరూప రూపగుణ విభూతికళుడైయ సర్వత్తైయుమ్ యథావాక సాక్షాత్కరిక్కక్కడవీరాయ్, స్వరూప సాక్షాత్కారత్తై యుడైయీరాయ్, ఎన్నై ఒరువనైయుమే అనుభవ విషయమాక ఉడైయీరాయ్, ఎన్నుడైయ దాస్యత్తైయే ప్రియవిషయ మాకవుడైయీ రాయ్, పరిపూర్ణదివిశేషణవిశిష్టమాన ఎన్నుడైయ అనుభవత్తైయుడై యీరాయ్, అనుభవజనితప్రీతికారితమాన నిత్యకైఙ్కర్యత్తైయుడైయీరాకక్కడవీర్- ఎన్ను పెరియపెరుమాళ్ అరుళిచ్చెయ్‌తవాఱే, ఇవై ఎల్లాత్తుక్కుమ్ హేతువేతెన్ను పార్త్తార్. "ద్వయవక్తా" ఎన్ను ద్వయత్తై వాయాలే ఉచ్చరిత్త ఇతువే హేతువా యిరున్దతు. ఇతిరున్ద పడి యెన్? ఎన్న, "ఏవమ్భూతోఽసి" ఎన్గిఱార్ పెరియ పెరుమాళ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

18. పద్దెనిమిదవ చూర్ణిక : వ్యాఖ్యానమ్

(ఏవంభూతోఽపి) మీరు ఇటువంటివారు కాగలరు - అని భావం. "నన్ను పొందడానికి ఉపాయంగా చెప్పబడిన ఉపాసనకు అంగమై ఉండే వర్ణాశ్రమాలకు తగిన ప్రవర్తన మొదలైనవానిని లేనివారైనా, ఆ అంగానికి ఆటంకమైన అంతు లేని పాపాలతో కూడినవారై ఉన్నా, నా విషయంలోని అంతు లేని అపచారాలను కల్గినవారై

ఉన్నా, నా భక్తుల విషయంలో అంతులేని అపచారాలను చేసినవారైనా, అంతు లేని అసహ్యాపచారాలను కలవారైనా, వీటికి కారణమై, అనాదికాలంగా కల్గి ఉండే విపరీతాహంకారంవల్ల మీ ఆత్మస్వరూపం ఆవరింపబడినవారైనా, ఈ రెండిటికి కారణమైన అనాదివిపరీతవాసనలచేత అడ్డగింపబడి బాధింపబడిన వారైనా, దానికి కారణమైన ప్రకృతిసంబంధంతో కూడినవారైనా, దానికి కారణమైన ఆధ్యాత్మిక- ఆధిభౌతిక- ఆధిదైవికాది తాపాలచేత కలిగే సుఖదుఃఖాలు, వీటికి కారణమైన పలు విధాలైన విషయానుభవాలు, వీటి అనుభవంచేత కలిగే భగవానుని (నన్ను) గూర్చిన అజ్ఞానమనే (పరభక్తిమొదలైనవానికి) అవరోధాలచేత ఆత్మనాశాన్ని పొందినవారైనా, ఏదైనా ఒక రీతిలో ద్వయానుసంధానాన్ని చేసినవారైతే, వేఱొక సహాయాన్ని ఎదురుచూడని నా కరుణచేత నా శ్రీచరణాల విషయంలోని పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులకు అంతరాయమై ఉండేవి అన్నీ సకారణంగా, సమూలంగా తీరినవారై, నా శ్రీపాదాలలోనే పరభక్త్యాదులను కలవారై, నా స్వరూపాదులను పూర్తిగా యథాతథంగా సాక్షాత్తుగా దర్శించి, నాచే నియమింపబడడం మొదలైనవానినే స్వభావంగా కల ఆత్మను నేరుగా దర్శించి, నన్నే అనుభవించేవారై, నా దాస్యంలోనే భోగ్యతను కలవారై, భగవదనుభవాన్నే అన్నివిధాలైన ప్రేమకు విషయంగా చేసికొని, అటువంటి భగవదనుభవంవల్ల కలిగే అంతు లేని ప్రీతి చేత చేయింపబడిన, అన్ని అవస్థలకు ఉచితమైన అన్నివిధాలైన కైంకర్యమే ఉజ్జీవనక్రమంగా కలవారు కాగలరు"- అని శ్రీరంగనాథుడు పలికాడు.

ఈవిధంగా శ్రీరంగనాథుడు అనగానే, వీటికి అన్నిటికి కారణం ఏమి? అని శ్రీరామానుజులు గమనించారు. "ద్వయవక్తా" అని ద్వయాన్ని నోటితో ఉచ్చరించడమే దీనికి అంతటికి కారణం. ఇది ఏవిధంగా జరిగింది ? అని ఆశ్చర్యపడి ప్రశ్నించారు; అపుడు (ఏవంభూతోఽపి) - "ఈవిధంగా అయినవారుగా మీరు అయ్యారు" అని శ్రీరంగనాథుడు అన్నాడు. "తత్ కదేత్యాహ- (ఏవం భూతోఽపి) -కదేతి త్వరా తవ యథా స్యాత్, తథా త్వమీదృగవస్థోఽసి, అయం హి తవ మహాలాభ ఇత్యర్థః" అని శ్రుతప్రకాశికాచార్యవ్యాఖ్య.

మూలము

19. ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవిక దుఃఖవిఘ్నగన్ధరహితస్త్వం ద్వయమర్థాను సన్ధానేన సహ సదైవం వక్తా యావచ్ఛరీరపాతమ్ అత్రైవ శ్రీరఙ్గే సుఖమాస్వ.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

"ఏవమ్భూతోఽసి" ఎన్నతు ఎన్? ఎన్నాల్, ఇతు ద్వయవచనమాత్రమేయాయ్, ఇత్తాలే ఎల్లాముణ్డాకక్కడవతెన్ఱు శొల్లవేణ్డుమ్బడియాయో ఉమక్కిరుక్కిఱతు. ఎల్లామ్ కుఱైవఱ పుణ్డా యన్ఱో యిరుక్కిఱతు. ఇచ్చరీరత్తోడే ఒరు దేశవిశేషత్తిలుళ్ళారైప్పోలే అడిమై శెయ్యుమ్* ప్రకారమిల్లైయో? ఉమక్కెన్న, తాపత్రయాదికళుక్కడియాన శరీరసమ్బన్ధమ్ కిడన్దతు. ఇచ్చరీరత్తినుడైయ అవసానమట్టిక్కిట్టిలేన్. ఇచ్చరీరత్తోడే యిరుక్కుమ్ నాళైక్కు కాలక్షేపమ్ పణ్ణుమ్ ప్రకార మట్టిక్కిట్టిలేన్. వస్తవ్యభూమియే తెన్ను మట్టిక్కిట్టిలేన్. ఇప్పడి యిరుక్క, ఎల్లామ్ కుఱైవ*ఱ్ఱ*ేనాక అరుళిచ్చెయ్తతు ఉపచ్ఛన్దవాక్యమ్మోలే యిరానిన్నతీ! ఎన్న, ఇవైయే నీర్ శొల్లి*ఱ్ఱు*. ఇవై శెయ్యుమ్ ప్రకారమ్ కేళీర్- ఎన్గిఱార్, పెరియపెరుమాళ్.

(ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవిక దుఃఖవిఘ్నగన్ధరహితస్వమ్) తాపత్రయాది కళాల్ వన్ద దుఃఖమాకిఱ విఘ్నత్తినుడైయ గన్ధమిల్లైయామ్బడి వర్తియుమ్. తాపత్రయాదికళాల్ వరుమ్ దుఃఖమ్ భగవదనుభవతుక్కు విఘ్నమాకక్కడవతిఱే. శరీరసమ్బన్ధత్తోడే యిరుక్కచ్చెయ్తే దుఃఖగన్ధమిల్లైయామ్బడి వర్తిక్కప్పోమో? ఎన్న,

(స్వమ్) నీర్ వర్తియు- మెన్గిఱార్. నీర్ వర్తియుమెన్ఱతు? ఏతు? ఎన్నిల్, "ఏవమ్భూ తోసి" ఎన్నుమ్, "స్వమ్"ఎన్నుమ్ నాన్ ❖శొల్లప్పట్ట నీర్ వర్తియుమెన్గిఱార్. అతావతు- కాలమ్ కుఱుకానిన్నతు. కర్మమ్ క్షయియానిన్నతు. కర్మమ్ క్షయిక్క క్షయిక్క ప్రాప్యముమ్ ముకమ్ కాట్టానిన్నతెన్ఱుకొణ్డు, అనన్తరమ్ పెఱప్పుకుకిఱ పే*ఱ్ఱి*న్ శీర్మైయై అనుసన్ధిత్తు, ఇవ*ఱ్ఱి*ఱాల్ వరుమ్ దుఃఖజ్ఞైయుమ్ మతియాతే వర్తియుమెన్ఱపడి. ఎతుపోల? ఎన్నిల్, అభిషేకప్పట్టినిపోలే.

అజ్ఞనే పోనాలుమ్ శరీరత్తోడిరుక్కుమ్ నాళ్ పోతుపోక్కు ఏతాకక్కడవతు? ఎన్నిల్,

(ద్వయమర్థానుసన్ధానేన సహ) ద్వయత్తినుడైయ అర్థానుసన్ధానత్తై ప్పణ్ణికొణ్డు, అతువే తుణైయాక ఇరుమ్. "నాట్టారోడియల్ వాళ్గిన్ఱ" ఎన్ఱు సంసారత్తిల్ వ్యావృత్తనాయ్, *కైఙ్కర్యత్తిల్ దూరస్థనాయ్, "నారణనై నణ్ణినమ్" ఎన్ఱు- భగవతి న్యస్తభరనాయిరుక్కుమవనుక్కు ద్వయత్తినుడైయ అర్థానుసన్ధాన మేయాయ్త్తు

---

* పాఠాంతరం : పడియాయిరుక్కిఱతన్ఱో, ❖ శొల్లుక్కెక్కడియానపిఱుడైయ,

* కైఙ్కర్యప్రార్థనైయే యామ్బడి

త్తుతైయా యిరుప్పతు. కీళ్, "ద్వయవక్తా" ఎన్ను శొల్లి వైత్తు, ఇఙ్గు "ద్వయమర్థాను సన్ధానేన సహ" ఎన్బాన్ ఎన్? ఎన్నిల్, భగవద్విషయీకారత్తుక్కు ప్రాశురమాత్రమే అమైయుమ్; కాలక్షేపత్తుక్కు అర్థసహితమాకవేణుమ్.

(ఏవం వక్తా) "ఏవమ్" ఎన్నతు- ఇప్ప్రకారత్తాలే- ఎన్ఱపడి.

ఇప్ప్రకారత్తాలే యావతెన్? ఎన్నిల్, కీళ్తామ్ ఒరుప్రకారత్తాలుమ్, పూర్వర్ కళుడైయ ప్రకారత్తాలుమ్, ఇతిహాసపురాణప్రక్రియైయాలుమాక మూన్ఱు ప్రకారత్తాలే శరణమ్ పుక్కార్. ఇతిల్, పూర్వర్కళుడైయ ప్రకారముమొళియ, ఇతిహాసపురాణ ప్రక్రియైయు మొళియ, ఇగ్గద్యప్రకారత్తాలే- ఎన్ఱపడి. ఇన్నుమ్ ఇరుపతుపడి శరణమ్ పుక్కాలుమ్ మటిత్తు మటిత్తు శరణమ్ పుకానిఱ్కుమత్తై పోక్కి, ఉపాయాన్తర మిల్లైయే, ఇవర్క్కు. ఇప్పడి శరణమ్ పుకుకిఱతు అవన్ ప్రసాదత్తుక్కాకవితే. అతిల్ ప్రసాదాతిశయమ్ ఇతనాలే యుణ్డాకైయాలే ఏవం ప్రకారత్తాలే - ఎన్గిఱార్.

(వక్తా) నెఞ్చుక్కుళ్ళే అనుసన్ధిక్కవేణుమెన్నుమ్ నిర్బన్ధముణ్డో? ఎన్న, అతువేణ్డా, అనుభవమ్ వళిన్దు వాయాలే శొల్లవుమామెన్గిఱార్. అఙ్గనన్ఱియే-

(ఏవంవక్తా ద్వయమర్థానుసన్ధానేన) ఇగ్గద్యత్తై వాయాలే శొల్లిక్కొణ్డు, ద్వయత్తినుడైయ అర్థత్తై అనుసన్ధియు మెన్గిఱార్. ఇరణ్డుమ్ అర్థమొన్ఱాయిత్తే యిరుప్పతు, అతుక్కు ప్రాశురమ్ ఇతువామిత్తనైయిత్తే. "సదా" ఎన్ఱతు- ఎప్పోతు మెన్ఱపడి. ఎప్పోతు మెన్ఱతెన్ ? ఎన్నిల్, ఉపాయాన్తరఙ్గళుమ్, ఉపేయాన్తరఙ్గళుమ్ పఞ్చిక్కిఱ సంసారమాకైయాలే అవై నెఞ్జిల్ పుకురామైక్కాక ఎప్పోతు మెన్గిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

19. పందొమ్మిదవ చూర్ణిక

అవతారిక :- గడచిన చూర్ణికలో "ఏవంభూతోఽసి" (మీరు ఇటువంటివారుగా అయ్యారు) అని శ్రీరంగనాథుడు పల్కినందువల్ల, "ద్వయాన్ని ఉచ్చరించిన మాత్రంచేత అన్నీ మీకు కలిగాయి- అని నేను పల్కి, ఆ తరువాత మీకు కలుగవలసినట్లుగా ఉన్నదా? ఇతఃపూర్వమే మీకు ఏ కొఱత లేకుండా అన్నీ కలిగాయి కదా! ఈ శరీరంతో పరమపదంలో ఉన్నవారివలె నాకు దాస్యం చేసే అతిశయాన్ని గొప్పతనాన్ని పొందారు కదా మీరు" అని శ్రీరంగనాథుని మనోభిప్రాయంకాగా, దానికి భగవద్రామానుజులు "త్రివిధతాపాలను కల్గించే ప్రాకృతశరీరసంబంధం ఇంకా నాకు మిగిలి ఉన్నది. ఈ శరీరం ఎపుడు ముగిసి పోతుందో నాకు తెలియదు.

ఈ శరీరంతో ఉండే కాలంలో ఏవిధంగా కాలక్షేపాన్ని చేయడం- అనేదానినికూడా తెలియలేను. అంతవరకు ఎక్కడ జీవించడం? అనే విషయాన్నికూడా తెలియలేను. ఈవిధంగా ఉన్నపుడు- "అన్నీ మీకు ఏలోటు లేకుండా ఇప్పటికే కలిగాయి" అని గడచిన చూర్ణికలో నీవు పల్కడం నా సంతోషం కోసం పల్కిన వాక్యంగా కదా ఉన్నది" అని భగవద్రామానుజులు పలుకగా, "మీకు ఈ విషయంలో సందేహం ఉంటే, వీటిని నేను నిర్వహించే క్రమాన్ని గమనించండి" అని శ్రీరంగనాథుడు ఇందులో అంటున్నాడు.

వ్యాఖ్యానమ్ : (ఆధ్యాత్మిక-ఆధిభౌతిక-ఆధిదైవిక-దుఃఖవిష్ణుగంధరహితః)- ఆధ్యాత్మికం, ఆధిభౌతికం, ఆధిదైవికం- అనే మూడు రీతులలోని తాపాలవల్ల కలిగే దుఃఖాలనే అంతరాయాల వాసననుకూడా లేనివారై- అని అర్థం. ఈ శరీరంతో ఉన్నపుడే త్రివిధతాపాలచేత కలిగే దుఃఖాల వాసన లేకుండా జీవించడం సాధ్యమా? అని అంటే ,

(త్వమ్) - మీరుకదా! ఈ లోకంలో మిగిలిన అందఱికంటే వైలక్షణ్యాన్ని కల మీరు ఆవిధంగా ఉజ్జీవించడంలో ఏమి కొఱత ? "మీరు ఇంతకుముందే ఆ విధంగా అయినారు"- అని నేను చెప్పే రీతిలోని గొప్పతనాన్ని కలవారు కదా మీరు. అంటే- "భగవానుని చేరే కాలం సమీపిస్తున్నది. మన కర్మ నశించబోతున్నది. కర్మ తీరేకొలది ప్రాప్యం దగ్గరకు వస్తున్నది - అని ఈ శరీరం ముగియగానే పొందబోయే ప్రాప్యాన్ని గూర్చి తలచి, తాపత్రయాలచేత కలిగే దుఃఖాలను గూర్చి లెక్కించకుండా ఉజ్జీవించండి"- అని దీని భావం. ఇపుడు దుఃఖాన్ని పొందడం ఎటువంటిది ?- అని అంటే, మఱునాడు పట్టాభిషేకాన్ని చేసికొని, ప్రభువుగా కాబోయేవాడు దానికి ముందురోజు అభిషేకానికి తగినట్లు ఉపవాసం చేసినపుడు, ఆ ఉపవాసంవల్ల కలిగే శ్రమను లెక్కించకపోవడం వంటిది- అని భావం.

"ఆ విధంగా అయినా, ఈ శరీరంతో ఉండే కొన్ని దినాలను నేను గడపం ఏవిధంగా?" అని శ్రీరామానుజుల అభిప్రాయం కాగా, దానికి సమాధానాన్ని ఇక శ్రీరంగనాథుడు అనుగ్రహిస్తున్నాడు.

(ద్వయమర్థానుసంధానేన సహ) - ద్వయమహామంత్రం యొక్క అర్థాన్ని అనుసంధిస్తూ, దానినే కాలక్షేపంగా కల్గి ఉండండి. **"నాట్టారోడు ఇయల్వాழ్నిన్ద"** (తిరువాయ్-10-6-2) (లోకులతో సంబంధాన్ని వీడి) అని మీరు ఈ సంసార

మండలంలో ఉండే మిగిలిన వారికంటే విలక్షణులై, కైంకర్య ప్రార్థననే చేసేవారు కనుక, కైంకర్యం చేతికి లభించే దూరంలో ఉన్నవారై, **"నారణనై నణ్ణినమ్"** (తిరువాయ్-10-6-2) (నారాయణుని దరిచేరాము) అనే రీతిలో భగవానుని వద్ద తమ భారాన్ని అప్పగించే అధికారికి ద్వయంయొక్క అర్థాన్ని అనుసంధించడమే కదా, కాలక్షేపానికి సహకారిగా ఉంటుంది. పదిహేడవ చూర్ణికలో **"యేన కేనాపి ప్రకారేణ ద్వయవక్తా"** అని "ఏదో ఒక రీతిలో ద్వయాన్ని అర్థంతోపాటు అనుసంధిస్తూ, ఎల్లప్పుడూ ఉండాలి" - అని వీరినిగూర్చియే పలికారు. ఈ వ్యత్యాసానికి ఏమి కారణం ? అని అంటే, భగవానుడు వీరిని అనుగ్రహించడానికి అతని కరుణయే ఉపాయం కనుక, ఆ స్థితిలో ద్వయాన్ని నోటితో పల్కితే చాలు అని, కాలక్షేపం చేసేటపుడు ద్వయంయొక్క అర్థాన్ని కూడా అనుసంధించాలి- అని ఈరెండు ప్రయోగాలు తెల్పుతున్నాయి.

(సదైవం వక్తా) - ఎల్లప్పుడు ఈవిధంగా పలికేవారై- అని భావం.

(ఏవంవక్తా) - **"ఏవంవక్తా"** అనేది ఈవిధంగా అర్థానుసంధానంతో ద్వయాన్ని పల్కడాన్నిగూర్చి సూచిస్తున్నది. అంటే- ఇతఃపూర్వం అయిదవ చూర్ణికలో తాము ఒక రీతిలో శరణు పొందారు. ఆఱవ చూర్ణికనుండి ఆరంభించి పూర్వులు శరణు పొందిన రీతిలోను, ఇతిహాసపురాణప్రక్రియలోను- మూడు రీతులలో శరణు పొందారు. ఇక్కడ పూర్వులు శరణు పొందిన రీతిలోను, ఇతిహాస పురాణ ప్రక్రియలోను కాకుండా, ఈ గద్యలో పల్కిన రీతిలోనే ద్వయమంత్రంతో శరణు పొందడాన్ని పల్కుతున్నారు. ఈ విధంగా పలుమార్లు శరణు పొందవచ్చునా? అని అంటే, ఈ రీతిలో ఒకమారు కాకుండా పలుమార్లు శరణు పొందినా భగవానునే రక్షకునిగా శరణు పొందడం తప్ప, వేఱు ఉపాయం ఏదీ లేదు కదా, వీరికి. ఈవిధంగా పలుసార్లు శరణు పొందడంకూడా అతని కరుణను పొందడానికేకదా! ఉపాయమై ఉండే ఆ కరుణను, ద్వయమంత్రాన్ని పల్కి శరణు పొందడం ద్వారా లభించడంవల్ల, "ఈవిధంగా ద్వయాన్ని పలికేవారై" (**"నదైవంవక్తా"**) అని అంటున్నారు.

(వక్తా) - "మనస్సుతో అనుసంధించి శరణు పొందాలి" -అనే నిర్బంధం లేదు. మన అనుభవంద్వారా నోటితో పల్కినా చాలు- అని అంటున్నారు. ఆ రీతిలో కాకుండా, **"ఏవం వక్తా ద్వయమ్ అర్థానుసంధానేన సహ"**అని అన్వయించి, "ఈ గద్యను అనుసంధించినవారైతే, ద్వయంలోని అర్థాన్ని అనుసంధించినవారు కాగలరు. గద్యంలోని అర్థం, ద్వయంలోని అర్థం ఒక్కటే కదా !" అనే అర్థాన్ని

కూడా గ్రహించవచ్చు. అయితే, ఒక మాట అనుసంధిస్తే చాలునా మఱి ? అని అంటే, (సదా) - ఎల్లప్పుడు అనుసంధించాలి. ఎల్లప్పుడు అనుసంధించవలసిన ఆవశ్యకత ఏమి ? అని అంటే, ఇతరాలైన ఎన్నో ఉపాయాలు, ఉపేయాలు నిండుగా ఉండే ఈ లోకజీవనంలో అవి మనస్సులో ప్రవేశించకుండా ఉండడంకోసం ఎల్లప్పుడు దీనిని (ద్వయాన్ని) అనుసంధించాలి- అని చెప్పబడింది. అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అజ్ఞనన్టిక్కే, ప్రకృతిస్పర్శముమ్, భగవత్ స్పర్శముమ్ కలశి పోరుకైయాలే, ఇప్రకృతిస్పర్శముమ్- ప్రకృత్యనుకూలమాన విషయాన్తరజ్ఞిలే మూట్టక్కడవతా యిరుక్కుమ్. భగవత్స్పర్శముమ్ - స్వరూపానురూపమాన కైఙ్కర్యత్తిలే మూట్టక్కడవతాయిరుక్కుమ్, అడియిలే విషయాన్తరజ్ఞుక్కఞ్జి భగవద్విషయత్తై ప్పర్‌ణ్‌ణినవరాకైయాలే అతిలన్వయమిల్లై. ఇని, కైఙ్కర్యమ్ ఒరు దేశవిశేషత్తిలే యాకైయాలే దూరస్థమాయిరున్దతు. ఇని, యిరుక్కుమ్ నాళైక్కు పోతుపోక్కు ఇతువే యాకైయాలే ఎప్పోతు మెన్గిఱతు. అతు ఎఙ్గనేయానాలుమ్ ఇవ్విరుప్పు తనక్కు అవసానమేతు ? ఎన్న; యావచ్ఛరీరపాతమెన్గిఱార్, పెరియపెరుమాళ్.

ఇవర్‌తామ్ ఇప్పడి కేట్కిఱతు ఉపాయాన్తరపరిగ్రహత్తై ప్పణ్ణి ఉపాసన సమాప్తియిలేయో? అజ్ఞనన్టియిలే, ఉపాసనమ్ సమాపిత్తాలుమ్, "ప్రతీక్షన్తే" ఎన్ఱు కర్మావసానమ్ పార్‌త్తిరుక్కవేణ్డుకైయాలుమ్, కర్మావసానత్తిలేయో? ఎన్ఱు సంశయిత్తు కేట్కిఱార్లర్. ఉపాయాన్తరత్తిలన్వయమిల్లామైయాలే. అతా‌ల్‌నాల్ ఇవ్వధికారితనక్కు శరీరావసానత్తిలేయో? ఎన్ఱు కేట్క వేణ్డాతపడి "మరణమానాల్ వైకున్దమ్ కొడుక్కుమ్ పిరాన్" ఎన్ఱు పరమాచార్యర్ అరుళిచ్చెయ్‌తువైత్తార్. ఇని, ఇవర్‌తాన్ కేట్పాన్ ఎన్? ఎన్నిల్, ప్రాప్యత్వైయాలుమ్, కాలమ్ నెడుకి త్తో‌ర్‌ణ్‌ణ కైయాలుమ్. పరిగ్రహిత్త ఉపాయత్తై ప్పార్‌త్తవాఱే కణ్ణ‌ఴివ‌ర్‌ణ్‌ణిరున్దతు. రుచియై ప్పార్‌త్తవాఱే కణ్ణ‌ఴిన‌ర్‌ణ్‌ణిరున్దతు. ఇని ఇవ్విరుప్పు ఈశ్వరనిబన్ధనమిత్తనైయిఱే, ఆకైయాలే నిర్బన్ధిత్తు అవట్టైయే కేట్కుమిత్తనైయిఱే.

(యావచ్ఛరీర పాతమ్) శరీరమేయన్ఱో విళమ్బుమ్. ఆరమ్భిత్త కర్మమెల్లామ్ పార్‌త్తిరుక్కవేణుమో? అతుతాన్ నాళుక్కు నాళ్ క్షయిత్తన్ఱో శొల్లుకిఱతు. ఆకైయాలే శెట్టన్ఱో నిట్కిఱతెన్ఱు పెరియపెరుమాళ్ అరుళిచ్చెయ్య, ఆనాల్

అవ్వళవుమ్ "ప్రతీక్షన్తే" ఎన్దిరుక్కిఱేన్; ఇరుక్కిఱతు సంసారమాయిరానిన్ఱతు; నాన్ వర్తిక్కుమ్ దేశమేతు ? ఎన్నిల్,

(అత్రైవ శ్రీరఙ్గే సుఖమాస్వ) లీలావిభూతియాన సంసారమన్ఱిక్కే, నిత్య విభూతియాన పరమపదమన్ఱిక్కే, తృతీయావిభూతియాయ్ సంసారత్తుక్కు భరణమాన కోయిలిలే సుఖమేవర్తియుమ్. లీలావిభూతి సంసారిక్కు దేశమ్, నిత్యవిభూతి ముక్తర్క్కు దేశమ్. ఇని, క్కోయిలిలేయిఱే ముముక్షుక్కళుక్కు దేశమ్, అతిలుమ్, సంసారికళిలుమ్ నిత్యముక్తరిలుమ్ వ్యావృత్తరాయ్, విరోధియాన ఇవ్వుడమ్బోడే భగవదనుభవమ్ పణ్ణప్పెఱ్ఱ ఉమక్కు ప్పోర వస్తన్యభూమి ఇతువే యిఱే. "అత్రైవ శ్రీరఙ్గే" ఎన్ఱతు- ఇన్ద క్కోయిలిలే -ఎన్ఱపడి. "వడివుడైవానోర్ తలైవన్ వణ్తిరువరఙ్గన్" ఎన్ఱతిఱే. ఇన్ద క్కోయిలిలే ఎన్ఱతు- ఎన్? ఎన్ఱాల్, నామ్ పరమపదత్తైయుమ్ కాట్టుక్కైకొణ్డు వన్ద పడుకాడు కిడక్కిఱకోయిలిలే -ఎన్ఱపడి.

(సుఖమాస్వ) సుఖమే వర్తియుమ్, సుఖమ్ ఎత్తాలే? ఎన్నిల్, ముక్తప్రాయరా కైయాలే సుఖమేవర్తియు మెన్గిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

లేక, "సదా" అనే పదానికి ఇంకొక రీతిలో ఈ క్రింది విధంగా అర్థాన్ని గ్రహించవచ్చు. "ఈ అధికారికి ప్రకృతిసంబంధం, భగవానునితో సంబంధం- అనే రెండు కలసి ఉన్నందున, ప్రకృతిసంబంధం శబ్దాదివిషయాలలో ప్రవేశించేటట్లు చేస్తుంది; భగవత్సంబంధం స్వరూపానికి తగిన కైంకర్యాలలో అన్వయించేటట్లు చేస్తుంది. ఈ రీతిలో ఉన్నపుడు, వీరు శబ్దాదివిషయాలకు భయపడి భగవద్విషయాన్ని ఆశ్రయించినవారు కనుక, శబ్దాదివిషయాలలోను సంబంధం లేనివారయ్యారు. కైంకర్యం సంగతి ఏమి ? అని అంటే, అది పరమపదాన్ని చేరిన తరువాత లభించేది కనుక, చాలా దూరంలో ఉన్నది. ఇక, ఇక్కడ ఉండే కాలంలో ద్వయాన్ని అర్థాలతో పాటు అనుసంధించడమే కాలక్షేపంగా ఉండడంవల్ల ఇక్కడ ఇక్కడ ఉండే అన్ని దినాలలో ద్వయాన్ని అనుసంధించాలి" అని తెల్పుతున్నట్లుగా అర్థాన్ని చెప్పవచ్చు.

అయినా, ఇక్కడ ఉండే కాలానికి అవధి ఏది? అనే ప్రశ్న కలుగగా, **(యావచ్ఛరీరపాతమ్)** - అని అంటున్నారు. అంటే- ఈ శరీరం పతనం చెందేవరకు-

అని అర్థం. వీరు భక్తివంటి ఇంకొక ఉపాయాన్ని ఆశ్రయించి, అది ఎపుడు ముగుస్తుంది? అని ప్రశ్నించేవారు కారు. లేక, ఆ ఉపాసనం ముగిసిన తరువాత, **"ప్రాయశ: పాపకారిత్వాత్ మృత్యోరుద్విజతే జన:, కృతకృత్యా: ప్రతీక్షంతే మృత్యుం ప్రియమివాతిథిమ్" (ఇతిహాస సముచ్చయమ్)** (సామాన్యంగా, పాపాన్ని చేసిన వారైనందువల్లనే, మానవులు మరణాన్నిగూర్చి భయపడుతున్నాడు. చేయవలసిన దానిని చేసి ముగించినవాడు మరణాన్ని ప్రియమైన అతిథినివలె ఎదురుచూస్తాడు) అని చివరి కాలాన్ని ఎదురుచూచే రీతిలోని కర్మావధియొక్క కాలాన్నిగూర్చి భయపడి ప్రశ్నించేవారు కారు. వీరికి ఉపాయాంతరాలతో సంబంధం లేదు. అదిలేకుండా ఉండే వారికి ఎపుడు అంతిమ కాలం వస్తుంది ? అనే భయపడనక్కర లేనట్లుగా పరమాచార్యులైన నమ్మాళ్వార్లు **"మరణమానాల్ వైకుంఠమ్ కొడుక్కుమ్ పిరాన్" (తిరువాయ్- 9-10-5)** (మరణం సంభవిస్తే వైకుంఠాన్ని అనుగ్రహించే ఉపకారకుడు) అని అంటూ మరణం వచ్చే కాలాన్నే అంతిమకాలంగా నిర్ణయించారు. అందువల్ల, అంతిమకాలం ఏది?- అనే వీరి ప్రశ్నకు ఏమి భావం ? అని అంటే, "భగవానుని త్వరగా పొందాలి"- అనే వేగాతిశయంవల్ల, **"ఎన్నాళ్ యాన్ ఉన్నై ఇని వందు కూడువనే" (తిరువాయ్-3-2-1)** (ఏనాడు నేను నిన్ను కలువగలను?) **"కూవిక్కొళ్ళుమ్ కాలమ్ ఇన్నమ్ కుఱుకాతో" (తిరువాయ్-6-9-9)** (నీదగ్గరకు పిలుచుకొనే సమయం ఇంకా సమీపంచలేదా?) అనే రీతిలో కాలం చాలా దీర్ఘంగా ఉన్నట్లు తోచడంచేత, వీరు ఆశ్రయించిన ఉపాయమైన భగవానుడు ఏ కొఱత లేని ఉపాయమైనందున, ఆలస్యం చేయదగినివాడైనందువల్ల ఈ విధంగా ప్రశ్నిస్తున్నారు. "నాకు రుచి ఉన్నది. ఆశ్రయించిన ఉపాయం లోటు లేనిదిగా ఉన్నది. ఈ విధంగా ఉన్నా, ఇంకా నేను ఈ లోకంలో ఉండడానికి కారణం భగవానుని సంకల్పమే అయి ఉండాలి" అని భావించి, ఆ స్వామిని నిర్బంధంగా ప్రశ్నిస్తున్నారు.

దానికి బదులు నా భగవానుడు పల్కుతున్నాడు- **"యావచ్ఛరీరపాతమ్"** అని అంటూ, "ఈ శరీరం నిలచి ఉన్నంతవరకు మాత్రమే ఆలస్యమవుతుంది. ఉపాసనకునకువలె ప్రారబ్ధకర్మం ముగిసేవరకే ప్రార్థిస్తూ ఉండాలి. అంతేకాక, దినం తరువాత దినం కాలం తగ్గుతూ వస్తుంది. అందువల్ల అల్పకాలమే ఇక మిగిలి ఉన్నది" అని శ్రీరంగనాథుడు బదులివ్వగా, దానికి శ్రీరామానుజులు, "అయినా, **"ఇరుళ్ తరు మాఞాలమ్" (తిరువాయ్-10-6-1)** (అజ్ఞానాన్ని కల్గించే విశాలభూమి)

అనబడే ఈలోకంలో ఉండడం నాకు సహించరానిదిగా ఉన్నది. ఇంకా కొంతకాలం ఇక్కడ నేను ఉండాలని సంకల్పించిన నీవే నేను ఉండవలసిన చోటునుగూర్చి కూడా అనుగ్రహించాలి" అని ప్రార్థించగా, శ్రీరంగనాథుడు బదులిస్తున్నాడు.

(అత్రైవ శ్రీరంగే సుఖమాస్వ) - ఎల్లపుపడూ నన్నుగూర్చిన అనుభవ కైంకర్యాలను నిర్వహిస్తున్నందువల్ల సంసారమండలంలో చేరకుండా, దుఃఖాలు అనువర్తిస్తున్నందువల్ల, నిత్యవిభూతి అనబడే పరమపదంలోను చేరకుండా, రెండిటి కంటే విలక్షణమై, మూడవ విభూతి అనదగినట్లుండే శ్రీరంగదివ్యాలయంలో సుఖంగా జీవించండి- అని అర్థం. ఈ లీలావిభూతిలో ఉండే సంసారులతో చేరకుండా, నిత్యవిభూతిలో ఉండే నిత్యముక్తులతోను చేరకుండా, వీరందటికంటే వేఱుగా ఉండే మీకు తగిన ఉజ్జీవించే చోటు శ్రీరంగమే కదా ! మోక్షవిరోధి అయిన ఈ శరీరంతోనే కూడి ఉన్నవారైనా, నన్ను అనుభవించే ప్రాప్యాన్ని పొందిన మీకు ఈ రెండు విభూతులలో ఉన్నవారు సాటి రారు. అదే రీతిలో పరమపదాన్ని లెక్కించకుండా నేను నిరంతరం వాసం చేసే ఈశ్రీరంగానికి ఉభయవిభూతులు సాటి రావు.

"అత్రైవ శ్రీరంగే"- అంటే- ఈ శ్రీరంగంలోనే- అని అర్థం. "వడివుడైవానోర్ తలైవనే వణ్ తిరువరఙ్గనే" (గొప్ప దివ్యరూపాన్ని కల్గిన నిత్యసూరులకు నాథా ! గొప్పదైన శ్రీరంగాన్ని నివాసంగా కలవాడా !) అని అంటూ శ్రీరంగనాథుడు పరమపదనాథుడుగా సంభావింపబడ్డాడు కదా ! శ్రీరంగంలోనే అని అనడం ఎందుకు? అంటే, "నేను పరమపదాన్నికూడా కాదని, వచ్చి భక్తరక్షణలోని ఆర్తితో భగవానుడు శయనించి ఉండే క్షేత్రం శ్రీరంగం కనుక.

(సుఖమాస్వ) - ఇంచు మించుగా ముక్తులతో సాటి వచ్చేవారు కనుక, మీరు సుఖంగా జీవించడంలో అడ్డు లేదుకదా ! "అత్రైవ శ్రీరంగే !" అని అంటూ శ్రీరంగాన్ని పల్కడం, భగవానుడు అభిమానించి వేంచేసి ఉండే మిగిలిన దివ్యదేశాలకు, అతని భక్తులతో సంబంధాన్ని కల దేశాలకు ఉపలక్షణం. "అత్రైవ- ఇత్యుపలక్షణమ్. భగవదభిమానతదీయసంబంధవద్దేశవిశేషేష్విత్యర్థః"- అని శ్రీసుదర్శన భట్టర్ వ్యాఖ్య.

మూలము

20. శరీరపాతసమయే తు కేవలం మదీయయైవ దయయాఽతిప్రబుద్ధో మామేవావలోకయన్, అప్రచ్యుతపూర్వసంస్కార మనోరథః, జీర్ణమివ వస్త్రం

సుఖేనేమాం ప్రకృతిం స్థూలసూక్ష్మరూపాం విసృజ్య, తదానీమేవ మత్ప్రసాద లబ్ధ మచ్చరణారవిన్ద యుగళైకాన్తికాత్యన్తిక పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత పరిపూర్ణానవరత నిత్యవిశదతమానన్యప్రయోజనానవధికాతిశయ ప్రియ మదనుభవస్త్వం, తథావిధమదనుభవ జనితావధికాతిశయ ప్రీతికారితా శేషావస్థోచితాశేష శేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవిష్యసి.

శరీర పాతసమయే తు = శరీరం పతనం చెందేటపుడు, కేవలం మదీయ యైవ దయయా అతిప్రబుద్ధ: = నా సహజమైన కృపతో చాలా గొప్ప జ్ఞానాన్ని కలవారై, మామ్ ఏవ అవలోకయన్ = దీనికి ముందు చింతించిన నన్నే భావించే వారై, అప్రచ్యుత పూర్వసంస్కారమనోరథ: = "భగవానుడే నాకు పరమభోగ్య భూతుడు" అనే సంస్కారంలో, ప్రాప్తిలో కలిగే అభినివేశం తగ్గనివారై (లోపించని వారై), స్థూలసూక్ష్మరూపామ్ ఇమాం ప్రకృతిం జీర్ణం వస్త్రమివ సుఖేన విసృజ్య= స్థూలం, సూక్ష్మం అయిన ఈ ప్రకృతిని, జీర్ణమైన వస్త్రాన్ని విడచినట్లు, సులభంగా విడచి, తదానీమ్ ఏవ = అపుడే, (ఏ ఆలస్యం లేకుండా), మత్ప్రసాద.... భవిష్యసి= నా అనుగ్రహంవల్లనే నిత్యకైంకర్య సామ్రాజ్యాన్ని పొందినవారుగా కాగలరు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

"ఏవమ్భూతోఽసి" ఎన్ఱ తొడఙ్గి ఇవ్వళవుమ్ వర శరీరసమనన్తరమ్ పెఱుమ్ పేఱ్ఱైయుమ్, శరీరత్తోడే యిరుక్కుమ్ నాళ్ పణ్ణుమ్ కాలక్షేపత్తైయు మరుళిచ్చెయ్ తారాకిల్, ఇనిమేల్ శెయ్‌కిఱతెన్? ఎన్నిల్, శరీరవిశ్లేషదశైయిలే అన్తిమస్మృతి ఒన్ఱణ్డాక వేణ్డియిరున్దతు; అతు శెయ్యుమ్బడి యెన్ ? ఎన్న, "అతుక్కు నీరెన్? నామన్ఱో కడవోమ్ !" ఎన్ఱ శరీరవిశ్లేషదశైయిలే ఇవ్వధికారిక్కుచ్చెయ్యు మేఱ్ఱైజ్ఞై అరుళిచ్చెయ్‌కిఱార్.

(శరీరపాతసమయే తు కేవలం మదీయయైవ దయయాఽతిప్రబుద్ధ:) శరీరపాతముణ్డు - ఇన్ద శరీరత్తిన్ ముడివు, అన్ద సమయత్తిల్, శరీరవిశ్లేషదశైయిలే,

(తు) ఉమక్కు విశేషముణ్డు. విశేషమేతు? ఎన్న,

(అతిప్రబుద్ధ:) స్పష్టదశైయిల్కూట్టిల్ ప్రబోధముణ్డామ్. ఇవ్వతిప్రబోధన్దాన్ కీళ్ పిఱన్ద పాకవిశేషఙ్గళాలే తనక్కుత్తానే యుణ్డా కిఱతో? ఎన్నిల్,

(కేవలం మదీయయైవ దయయాఽతిప్రబుద్ధ:) ఇప్పోతు పిఱన్ద ప్రసాదమే, త్తానేతానే, ఉపాసకనైప్పోలే కర్మయోగమ్ జ్ఞానహేతువాయ్, కర్మజ్ఞానఙ్గళిరణ్డుమ్

భక్తిహేతువాయ్, భక్త్యుపాయమ్ మున్నిన్ని పరమభక్తియాయ్, అతు మున్నిన్ని ప్పరజ్ఞానమాయ్, అతు మున్నిన్ని ప్పరభక్తియుమ్- ఇప్పడి అవస్థై అవస్థాన్తరత్తుక్కు హేతువాయిరుక్కిఱాప్పోలే యిరుక్కిఱతన్ఱు. ఇవనుక్కు కీళ్ పిఱన్ద పాకవిశేషఙ్గళడైయ భోగోపకరణమాయ్ కార్యమ్ శెయ్కైక్కు ఉఱుప్పాకిఱతో? ఎన్నిల్,

(కేవలమ్) వెఱుమ్ ఇప్పోతు పిఱన్ద ప్రసాదమే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

20. ఇరవైయవ చూర్ణిక

అవతారిక :- "ఏవంభూతోఽపి" అని పదునెనిమిదవ చూర్ణికలోను, "ఆధ్యాత్మిక" అని ప్రారంభమవుతున్న పందొమ్మిదవ చూర్ణికలోను, ఈ శరీరాన్ని విడచిన తరువాత పొందే ప్రాప్యాన్ని, ఇక్కడ ఉండే దినాలలో కాలక్షేపం చేసే రీతిని తెలిపారు. ఇక, ఈ రాబోయే చూర్ణికతో- ఈ అధికారికి శరీరం విడచేటపుడు అంతిమస్మృతి అనబడే మరణసమయంలో తనను (భగవానుని) స్మరించడాన్ని ఎదురుచూడకుండా తాను చేసే (అనుగ్రహించే) గొప్పతనాలనుగూర్చి పల్కుతున్నాడు, శ్రీరంగనాథుడు.

వ్యాఖ్యానమ్ : (శరీరపతనమయే తు కేవలం మదీయమైవ దయయాఽతి ప్రబుద్ధ:) - ఈ శరీరం పతనం చెందేటపుడు మిగిలినవారికంటే మీకు నేను చేసే ఒక విలక్షణమైన అనుగ్రహం ఉన్నది. అది ఏది ? అంటే,

(అతిప్రబుద్ధ:) - మరణానికి ముందు, ఆరోగ్యంగా ఉండే స్థితిలో కంటే మిక్కిలి స్పష్టమైన జ్ఞానాన్ని కలవారు కాగలరు. దానికి కారణం ఏమి ? అంటే,

(కేవలం మదీయమైవ దయయా) - "కేవలమ్- త్వయ్యకించిత్కరేఽపీతి భావ:" (దయయైవేతి) ఏవకార: పుష్కలత్వద్యోతక:. (అతిప్రబుద్ధ:)- జీవద్దశాయాం ప్రబోధ: అంధతమసస్థానీయ ఇతి భావ:"- కేవలశబ్దం ఈ జ్ఞానవైలక్షణ్యానికి కారణంగా వీరివద్ద ఏమీ లేదు- అని తెల్పుతున్నదని, "దయయా ఏవ" అనే ఏవకారం ఈ కరుణయొక్క పూర్తిని తెల్పుతున్నది -అని, "అతిప్రబుద్ధ:" అనే పదం ప్రాణం విడిచేటపుడు ఉండే జ్ఞానం ఈ గొప్ప జ్ఞానంతో పోల్చినపుడు కారుచీకటితో సమానంగా ఉంటుందని శ్రీసుదర్శనభట్టర్ వ్యాఖ్య. ఇంతేకాక, "ఈ జ్ఞానవైలక్షణ్యం మరణకాలంలో జీవాత్మ పరమాత్మతో చేరిన తరువాత కల్గుతుంది. దానికి ముందే

ఉపాసన చివరలో ఉపాసకులకు ఆవశ్యకమైన అంతిమ స్మృతి కల్గుతుంది. ఆ స్థితిలో కట్టెవలె, రాయివలె పడి ఉండే ప్రపన్నుని వరాహచరమశ్లోకంలో చెప్పిన రీతిలో భగవానుడే స్మరిస్తాడు. తనవద్దకు జీవుడు చేరిన తరువాత ఈ జ్ఞానవైశద్యాన్ని, ఇతనికి కల్గిస్తాడు. "తేన ప్రద్యోతేన ఆత్మా నిష్క్రామతి" (బృహ-6-4-2) (ఆ ఉపాసకుడైన జీవుని స్థానమైన హృదయం, ఎదురుగా నాడీద్వారం ఉండే చోట చీకటి తొలగి, వెంటనే ప్రకాశిస్తుంది. ఈ రీతిలో భగవానుని అనుగ్రహంవల్ల ప్రకాశించే ద్వారాన్ని చూచి, బ్రహ్మజ్ఞాని విషయం ఉన్నది. అది ఏది ? అంటే,

(కేవలమ్) - ఇది మీపట్ల ఇతఃపూర్వమే చూపిన కరుణవల్ల కల్గినది కాదు. దానికంటే వేఱయినదై, ఇపుడు చూపిన దయ. "కర్మయోగం కారణంగా జ్ఞానయోగం ఏర్పడుతున్నది. ఈ జ్ఞానయోగంవల్ల భక్తి కల్గుతున్నది. దీనివల్ల ప్రపత్తి కల్గుతున్నది" అనే సందర్భాలలో వలె ఒక కారణం వల్ల వచ్చినది కాదు, ఈ జ్ఞానవైశద్యం నిర్హేతుకంగా (ఏ కారణం లేకుండా) నా కరుణ వల్లనే ఇపుడు కలిగింది- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

కీழ்ప்పేయుమ్, "కేవలం మదీయయైవ దయయా నిశ్శేషవినష్టసహేతుక" ఎన్ఱరుళిచ్చెయ్‌తు, ఇఱ్ఱేయుమ్, "కేవలం మదీయయైవ దయయాఽతిప్రబుద్ధः" ఎన్న వేణ్డువాన్ ఎన్? ఎన్నిల్, విషయీకారదశైయోడు, విషయీకృతదశైయోడు, ఇవనుడైయ విరోధికళై ప్పోక్కుమ్ దశైయోడు, అనుకూలఙ్గళై యుణ్డాక్కుమ్ దశైయోడు వాశియఱ ఇవనుక్కు ప్పరికరమాక ఉళ్ళతు వెఱుమైయే. కార్యమ్ శెయ్‌వైక్కు ఉఱుప్పు అత్తలైయిల్ ప్రసాదమే- ఎన్ఱె ఉణర్‌త్తి యుణ్డెన్ఱెక్కు "ప్రబుద్ధ" ఎన్న అమైన్దిరుక్క, "అతిప్రబుద్ధः" ఎన్గిఱతు- పూర్వావస్థైయిలేగ్గ ముణ్డు ఎన్ఱెక్కాక.

(మామేవావలోకయన్) పూర్వావస్థైయిల్ ఉణర్‌త్తిక్కు ఇరణ్డు శిరస్సు విషయమా యిరుక్కుమ్. ప్రకృతిస్పర్శముమ్, భగవత్స్పర్శముమ్ కలశిప్పోరు కైయాలే ఇరణ్డు విషయ మాయిరుక్కుమ్. అఙ్గనట్టియిలే, ఎన్నుడైయ ప్రసాదత్తాలే పిఱన్ద వుణర్‌త్తి యాకైయాలే ఎన్ఱె యొరువనైయుమ్ విషయమాక వుడైయీరాయ్.

(అప్రచ్యుతపూర్వసంస్కారమనోరథ:) పూర్వసంస్కారత్తుక్కు ప్రచ్యుతి యిల్లాత మనోరథత్తై యుడైయిరాయ్క్కొణ్డు. పూర్వసంస్కారమాకిఱతు- భగవత్ప్రమాశ్రయణమ్ పణ్ణివైత్తు, ప్పిన్బుళ్ళ కాలమ్ అన్యపరనాయ్ త్తిరిన్దు, శామ్మోతాక "నామో శాకప్పుకానిన్ఱోమ్, నమ్ముడైయ తిఱత్తిల్ ఈశ్వరహృదయమ్ ఎఱ్ఱనే యిరుక్కిఱతు? నమక్కు ప్పేఱు ఎఱ్ఱనే యిరుక్కిఱతు? నామ్ అనన్తరమ్ ఎన్నమ్బుతాక ప్పుకుకిఱోమ్? ఇతుక్కు నమ్మాలే శెయ్యలావతెన్ ?" ఎన్ఱ కలఙ్గుకై యన్ఱిక్కే, భగవత్ప్రసాదత్తాల్ పిన్బు భగవద్విషయత్తిల్ పిఱక్కుమ్ వ్యవసాయ ముమ్, వ్యవసాయత్తినుడైయ అనన్తరమ్ ఈశ్వరన్ పిఱప్పిక్కుమ్ పాకవిశేష ఙ్గళైయు మనుసన్ధియా నిన్ఱక్కొణ్డు, "కీళ్ నిన్ఱనిలై యితు; మేలుళ్ళపాక విశేషఙ్గళైయుమ్ పిఱప్పిత్తు ప్పేఱ్ఱైయుమ్ తరుకైక్కు ఒరు కుఱై యిల్లై" ఎన్ఱు మనోరథిక్కిఱ ఇమ్మనోరథత్తుక్కు ప్రచ్యుతియిల్లాతే సన్తుష్టమనోరథరాయ్క్కొణ్డు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

పదిహేడవ చూర్ణికలో, "కేవలం మదీయయైవ దయయా నిశ్శేషవినష్ట సహేతుక" అని పల్కినపుడు ఇక్కడ కూడా "కేవలం మదీయయైవ దయయా అతిప్రబుద్ధ:" అని మళ్ళీ పలకాలా ?- అని అంటే, అక్కడ, వీరిని కటాక్షించేటపుడు నిర్హేతుకంగా కటాక్షించడం తెలుపబడింది. ఇక్కడ, కటాక్షించిన తరువాత, మరణం పొందే సమయంలో జ్ఞాన వైశద్యాన్ని అనుగ్రహించడం నిర్హేతుకమని తెలుపబడుతున్నది. "విషయీకరిక్కుమ్ దశైయోడు, విషయీకరిత్త దశైయోడు, విరోధిపోక్కుమ్ దశైయోడు అనుకూలఙ్గళై ఉణ్డాక్కుమ్ దశైయోడు వాశియఱ ఎల్లా దశైకళిలుమ్ ఇవనుక్కు ప్పరికరమాయుళ్ళతు వెఱుమై. కార్యమ్ శెయ్కైక్కు అడి అవన్ ప్రసాదమే ఎన్ఱదాయిఱ్ఱు" అని పెరియ వాచ్చాన్ పిళ్ళై (వ్యాఖ్యాన పాఠాంతరం) ఈ సందర్భంలో అనుగ్రహించిన శ్రీసూక్తి "భగవానుని దయసహేతుకం" అని వాదించే వాదాన్ని సమూలంగా నిర్మూలిస్తున్నది- అని గ్రహించాలి. "ప్రబుద్ధ:" అని అంటేనే చాలి ఉండగా, "అతిప్రబుద్ధ:" అనే ప్రయోగం "దీనికి ముందున్న స్థితులలోని జ్ఞానం కంటే ఇప్పటి స్థితిలోని జ్ఞానానికి వైలక్షణ్యం ఉన్నది- అని తెలుపడంకోసం చేయబడింది. ఈ గొప్పతనం ఏమి ? అని అంటే-

(మామేవ అవలోకయన్) - నన్నే దర్శించేవారై-అని అర్థం. ఇదే దీనికి గల గొప్పతనం. ఇత: పూర్వం కల్గిన జ్ఞానాలు ఒక ప్రక్క శరీరాన్ని, ఇంకొక ప్రక్క భగవద్విషయాన్ని- ఈ రీతిలో రెండిటిని అనుభవించేవిగా ఉన్నాయి. ఇపుడు

వీరినుండి దేనినీ ఎదురుచూడకుండా, భగవానుని దయయే కారణంగా కల్గిన జ్ఞానం కనుక, అతనిని ఒక్కని మాత్రమే అనుభవించేదై ఉంటుంది- అని భావం. తరువాత,

(అప్రచ్యుతపూర్వసంస్కారమనోరథః) - పూర్వం ఉన్న సంస్కారాలకు ప్రచ్యుతి- నాశం లేని మనోరథాన్ని (ఆశను) కలవారై- అని అర్థం. అంటే- భగవానుని ఆశ్రయించి, దానికి పిమ్మట వేఱు లౌకికవిషయాలలో అభినివేశం పొంది, అతిశయించిన అపచారాలను చేసి, మరణాన్ని పొందే సమయం రాగానే, "నేను మరణించబోతున్నానే ! నన్ను గూర్చి భగవానుడు ఏమని చింతిస్తున్నాడో ! ఏమో! నేను మరణించిన తరువాత ఏమి కాబోతున్నాను ? దీనికి నాచేత చేయదగిన ప్రతి క్రియ ఏదయినా ఉన్నదా ?" అని కలత చెందకుండా, భగవానుని కరుణవల్లనే కల్గిన ఆచార్యసంబంధం, ఆ ఆచార్యసంబంధంవల్ల పొందిన ఉపదేశం, దానికి పిమ్మట దాని ఫలంగా భగవానుని ఆశ్రయించి, ఆవిధంగా ఆశ్రయించిన తరువాత భగవానుని విషయంలో కల్గి ఉండే స్థిరమైన నమ్మిక, ఆ తరువాత భగవానుడు కల్గించి పలు పరిణామాలు- మొదలైనవానిని అనుసంధిస్తూ- "ముందున్న దశ ఇది; తరువాత భవిష్యత్తులో సంభవించవలసిన పరిణామాలను కల్గించి, భగవానుడు ప్రాప్యాన్ని అనుగ్రహించడంలో ఏలోటు లేదు" అనే సంస్కారానికి నాశం లేని, గొప్ప మనోరథాన్ని కలవారై- అని ఈ ప్రయోగంలోని తాత్పర్యం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(జీర్ణమివ వస్త్రం సుఖేనేమాం ప్రకృతిమ్) స్థూలసూక్ష్మరూపామిమాం ప్రకృతిం- జీర్ణమివ వస్త్రం సుఖేన విసృజ్య- ఎట్ట అన్వయమ్. స్థూలసూక్ష్మరూపైయా యిరున్దుళ్ళ ఇన్ద ప్రకృతియై జీర్ణమాన వస్త్రత్తై క్కழిక్కుమాపోలే సుఖేన విట్టు. జీర్ణమాన పుడవైయై ప్పాకడుమాపోలే యెన్బాన్ ఎన్? ఎన్నిల్, పుతుప్పుడవైయు మాయ్న. వెళుత్తిరుక్కుమాకిల్, అతిలే ప్పుళైయుణ్డాకవుమ్ కూడుమే, అజ్ఞనట్టియిలే- జీర్ణమాకైయాలే తుణియుమాయ్, అழుక్కుమాయిరుక్కైయాలే జుగుప్సైయోడే పాకడవేణ్డివరుమ్; అప్పడియే ఇచ్చరీరముమ్ మాంసాస్థగాది జుగుప్సైయై యుడైతాయిరుక్కైయాలే జుగుప్సైయోడే విట్ట వస్త్రత్తై దృష్టాన్తమాక చ్చొల్లిన్ఱార్.

ఉడమ్బోడు వస్త్రత్తుక్కుణ్డాన సమ్బన్ధమే, ఉడమ్బుక్కుమ్ ఆత్మావోడు ఉళ్ళత్తైక్కాక- సుఖేన విట్టు-ఎన్నతు. ప్రకృతియుమ్, ఆత్మావుమ్ కూడ పిరిత్తై

యుణ్డ వురప్పాలే విడువిక్కప్పుక్కాల్ మహాదుఃఖముణ్డాకక్కడవతు; అజ్ఞనట్టియే, ఎన్నుడైయ ప్రసాదత్తాలే కళ్ళికిఱతాకైయాలే తలైయిలే భారమ్ పాకడుమాపోలే అనాయాసేన విట్టు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(జీర్ణమివ వస్త్రం సుఖేన ఇమాం ప్రకృతిం స్థూలసూక్ష్మరూపాం విసృజ్య) - మూలప్రకృతియొక్క వికారాలైన స్థూలశరీరాన్ని, సూక్ష్మశరీరాన్ని, చినిగిన వస్త్రాన్ని విడచి పెట్టినట్లుగా సుఖంగా విడచిపెట్టి- అని అర్థం. చినిగినది, ముటికి పట్టినది అయిన వస్త్రాన్ని విడిచిపెట్టేటపుడు, వెగటుతో విడచిపెట్టే రీతిలోనే, మాంసం, రక్తం మొదలైనవానివల్ల ఏర్పడే ఈ శరీరాన్ని విడచేటపుడు వెగటు కల్గుతుంది- అని ఇక్కడ జీర్ణ వస్త్రాన్ని దృష్టాంతంగా చూపించారు - అని తెలుస్తున్నది.

వస్త్రానికి, శరీరానికిమధ్య ఉండే సంబంధంవలె, ఆత్మకు శరీరానికి మధ్య గల సంబంధం స్థిరంగా నిలువనిది, అందువల్ల 'సుఖంగా విడచి" "సుఖేన విసృజ్య" అని అన్నారు. ఆ రీతిలో కాకుండా, "వస్త్రానికి శరీరానికి ఉండే సంబంధం కంటే, దేహంతో ఆత్మకు గల సంబంధం బలమైనదే అయినా, నా అనుగ్రహంవల్ల విడచిపెట్టడంచేత, తలపై నుండి బరువును కిందకు దించి వేసినట్లుగా, అనాయాసంగా విడచిపెట్టి- అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి శరీరత్తోడే పిఱక్కుమ్ పాకవిశేషఙ్గళై అరుళిచ్చెయ్‌తవాతే, ఇప్పాక విశేషమ్ ఎల్లార్‌క్కుముణ్డాకాతే; ఇవ్వళవిల్లాతార్ ఇప్పేర్పట్ట యిఴక్కు మత్తనైయో? ఇవ్వళవుణ్డానాలుమ్ ఇన్నముమ్ మేలే శిల పాకవిశేషఙ్గళ్ అవశ్యాపేక్షితఙ్గళాక క్కడవతు. అవై యుణ్డామ్బడి ఎఙ్గనే? ఎన్నిల్,

(తదానీమేవ) శరీరసమనన్తరత్తిల్ తత్కాలత్తిలే పరమభక్తిపర్యన్తమాక మున్బిల్లాత పాకవిశేషమెల్లామ్ ఉణ్డాకక్కడవతు; కీళ్ శిలవుణ్డాకైయుమ్, ఇల్లైయాకైయుమ్ పేర్పట్టుక్కు అప్రయోజకమ్; ఉణ్డాన అంశమ్ ఉణ్డాకిల్ భోగత్తుక్కు ఉఱుప్పాకిఱతు. ఇల్లైయాకిల్ శరీరసమన్తరత్తిల్ క్షణకాలత్తిలే ఎల్లాత్తైయు ముడైయనా మెన్గిఱార్.

ఉపాసకనుక్కు ఉపాసనసమాప్తియళవిలే ఒరు కుఱై వరిలుమ్ "యోగభ్రష్టోఽభిజాయతే" ఎన్ఱ కొణ్డు కీళ్‌తు మేలతాక జన్మాన్తరమ్ ఫలియానిన్ఱతు, నడువే ఒరు కుఱై వరిలుమ్ అతువే కుఱైయాయ్ అనర్థప్పడానిన్ఱతు; ఇత్తనైయు

మిల్లైయాకిలుమ్, అన్తిమస్మృతి యిల్లాతపోతు వళ్ళైయనిలైయేయాయ్ ఫలియానిన్తతు, ఆనపిన్పు ఇతు ఇజ్ఞనే కూడుమో? ఎన్నిల్,

(మత్ప్రసాదలబ్ధ) తన్ తలైయిలే ఉపాయభావమ్. కిడక్కుమవనుక్కు అవై యెల్లామ్ అవస్యనక్కే ఉణ్డాకవేణ్డి యిరుక్కుమ్, ఎన్తలైయిలే ఉపాయభావమ్ కిడత్తియిరుక్కు మవనుక్కు ఎన్నుడైయ ప్రసాదత్తాలే ఎల్లా పాకవిశేషజ్ఞనై యుముడైయనాయ్, పేరిన్బముమ్ లభిక్కిక్కు ఒరు కుఱై యిల్లై-ఎన్గిఱార్. తన్ తలైయిలే సాధనభావమ్ కిడత్తినవన్కార్యమ్ తనక్కు భారమానవోపాతి, ఎన్ తలైయిలే సాధనభావత్తై క్కిడత్తిన ఇవన్కార్యమ్ ఎనక్కే భరమ్. ఎజ్గేనుమాక ఉపాయభావమ్ వుక్క విడత్తేయిఱే ఉపాయకార్యముమ్ కిడప్పతు. పురుషార్థలాభత్తుక్కొరు తట్టిల్లై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో ఈ శరీరంతో ఉన్నపుడు సంభవించే పరిణామాలనుగూర్చి తెల్పిన తరువాత, "ఈ పరిణామ దశలు అందఱికి కల్గుతాయా? ఈ అవధిలో నీ కటాక్షానికి లక్ష్యం కానివారు ప్రాప్యాన్ని కోల్పోవలసినదేనా ? ఈ అవధికి గొప్పతనం (వైలక్షణ్యం) కల్గినా, దీనికి తరువాత తప్పక కావలసిన పరిణామదశలు ఏమైనా ఆవశ్యకాలవు తాయా? అవి ఏవిధంగా కల్గుతాయి ?" అని శ్రీరామానుజులు ప్రశ్నించగా, దానికి శ్రీరంగనాథుడు ఇక బదులు పల్కుతున్నారు.

(తదానీమేవ) - "ఈ శరీరాన్ని విడువగానే, పరమభక్తివరకు ఉండే ముందు లేని పరిణామ దశలు సంభవించవచ్చు. సంభవించకపోవచ్చు. కాని, వీటివల్ల ప్రాప్యసిద్ధికి ఏ లోపం, లోటు లేదు. వీటిలో కొన్ని సంభవిస్తే, అవి అనుభవానికి ఉపయోగపడతాయి. లేకపోతే శరీరం విడిచిన వెంటనే క్షణమాత్ర కాలంలోనే వీటిని అన్నిటిని ప్రపన్నుడైన ఈ అధికారి కల్గినవాడవుతున్నాడు- అనేది ఈ సమాధానంలోని సారం.

ఉపాసనకు, ఉపాసన ముగిసే సమయంలో ఏ లోపం కల్గినా "**ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీ స్సమాः, శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోऽభిజాయతే**" **(గీత-6-41)** (యోగంనుండి భ్రంశాన్ని పొందినవాడు పుణ్యం చేసినవారు పొందే లోకాలను చేరి, పలు ఏండ్లు అక్కడ నిలచి ఉండి, పరిశుద్ధుడై, యోగ్యతను కలవారై ఉండే ఇంటిలో జన్మిస్తాడు) అని గీతలో చెప్పబడిన రీతిలో అనంతర జన్మ

ఉంటే, అందులో ఈ ఉపాసన అనువర్తిస్తుంది. ఉపాసనమధ్యలో ఏదైనా లోపం వస్తే, దానివల్ల ఉపాసనం లేకుండా పోయే ప్రమాదసంభావన కూడా ఉన్నది. ఆ రీతిలో కాకుండా, ఉపాసనం చివరివరకు నెఱవేరినప్పటికీ శరీరం విడిచే సమయంలో అంతిమస్మృతి కలుగకపోతే, తిరిగి ప్రారంభించాలి. ఉపాసనకు క్రమం ఈవిధంగా ఉంటే, ప్రపన్నునకు మాత్రం ఈ వైలక్షణ్యం ఏవిధంగా కల్గింది ? అని అంటే-

(మత్ప్రసాదలబ్ధ) - నా అనుగ్రహంవల్ల లభించిన- అని అర్థం. స్వప్రయత్నం వల్ల సాధ్యోపాయమైన భక్తిమొదలైన వానిని నెఱవేర్చుకోవలసినవానికి, ఇవి అన్నీ అతని ప్రయత్నంవల్లనే కలుగవలసి ఉన్నాయి. కాని, తన ప్రయత్నాన్ని వీడి, నన్ను ఒక్కని మాత్రమే ఉపాయంగా కల్గినవాడు, నా అనుగ్రహంవల్ల అన్ని పక్వదశలను పొందినవాడై, నన్ను పొందడమనే ప్రాప్యాన్ని పొందడంలో ఏలోపం, లోటు లేదు- అని అంటున్నారు. "స్వప్రయత్నంతో నన్ను పొందాలని భావించేవానికి కార్యం అతనిచేతనే నెఱవేర్చుకోవలసి ఉన్నట్లే, నన్నే ఉపాయంగా పరిగ్రహించిన ఈ ప్రపన్నుని కార్యసిద్ధి నా బాధ్యతయే అవుతున్నది. ఎవనికి నాపట్ల ఉపాయబుద్ధి కల్గుతున్నదో అతడే ఫలాన్ని నెఱవేర్చవలసిన బాధ్యతకూడా ఉన్నది. అందుచేత నా వద్ద ఉపాయబుద్ధిని కల్గిన వానికి పురుషార్థం లభించడంలో ఏ లోటు లేదు కదా! అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

దేవరీరుడైయ ప్రసాదత్తాలే లభిక్కిఱవైతాన్ ఎవై? ఎన్నిల్,

(మచ్చరణారవిన్దయుగళైకాన్తికాత్యన్తికపరభక్తి- పరజ్ఞాన- పరమభక్తి) ఎన్ఱు డైయ నిరతిశయభోగ్యమాన తిరువడికళిలే ఐకాన్తికమాయ్, ఆత్యన్తిక మాయిరున్దుళ్ళ పరభక్తి- పరజ్ఞాన -పరమభక్తికళ్,

(కృతపరిపూర్ణానవరతనిత్యవిశదతమానన్య ప్రయోజనానవధికాతిశయ ప్రియమదనుభవ) ఇప్పడి పరభక్త్యాదికళాలే పణ్ణప్పడువతాయ్, పరిపూర్ణాది విశేషణవిశిష్టమాయ్, అవధికమాన అతిశయత్తై యుడైత్తాన ప్రీతియాలే అనుభవిప్పతాన ఎన్ఱుడైయ అనుభవముమ్-

(జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేషశేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవిష్యసి) అవ్వనుభవత్తాలే పిఱప్పతాయ్, అనవధికమాన అతిశయత్తై యుడైత్తాన ప్రీతియాలే పణ్ణప్పడువతాయ్, ఎల్లా అవస్థైకళిలుమ్ అనుకూలమాయ్, ఎల్లా అడిమైకళిలుముణ్డాన అభినివేశత్తైయే వడివాక వుడైత్తాయ్, అపునరావృత్తి

లక్షణమాన కైఙ్కర్యమ్ ఉమక్కుణ్డాకక్కడవతెన్ఱు పెరియపెరుమాళ్ అరుళిచ్చెయ్కిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

"నా అనుగ్రహంవల్ల పొందే ప్రాప్యం ఏమి?" అని అంటే-

(మచ్చరణారవిందైకాంతికాత్యంతిక పరభక్తిపరజ్ఞానపరమభక్తి) - నాయొక్క, మిక్కిలి భోగ్యాలైన శ్రీచరణాలలో ప్రయోజనంతరాన్ని దేనినీ ఆశించని, నిత్యమైన పరభక్తి పరజ్ఞానపరమ భక్తులను -అని అర్థం.

(కృతపరిపూర్ణానవరత నిత్యవిశదతమ+ అనన్యప్రయోజన+ అనవధికాతిశయ ప్రియమదనుభవ) - "పూర్వం పల్కిన పరభక్తి మొదలైనవానిచేత కల్గినది, పూర్ణమైనది, నిరంతరంగా కొనసాగేది, నిత్యమైనది, చాలా స్పష్టమైనది. వేఱొక ప్రయోజనాన్ని ఆశించనిది, అంతు లేని గొప్పతనాన్ని కల్గినదైన ప్రీతిచే అనుభవించే నా అనుభవం- అని అర్థం.

(జనిత + అనవధికాతిశయప్రీతికారిత+ అశేషావస్థోచిత + అశేషశేష తైకరతిరూప నిత్యకింకరో భవిష్యసి) - ఆ అనుభవంచేత కల్గినది, అంతు లేని గొప్పతనాన్ని కల్గినదైన ప్రీతిచేత కల్గినది, అన్ని దశలలోను అనుకూలమై, అన్ని దాస్యాలలోను కలిగే గొప్ప ఆసక్తి ఆర్తినే రూపంగా కల్గినది, ఏకాలంలోను ముగియని నిత్యమైన కైంకర్యం మీకు కలగాలి" అని శ్రీరంగనాథుడు పలికాడు.

మూలము

21. మా తే భూదత్ర సంశయుः.

మా తే భూదత్ర సంశయుः = "నిత్యకింకరో భవిష్యసి" అని నేను అనుగ్రహించిన ఈ విషయంలో మీకు సంశయం కలుగనక్కర లేదు - అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

పేఱ్ఱై ప్పార్త్తవాఱే కనత్తిరానిన్ఱతు; ప్రవృత్తియై ప్పార్త్తవాఱే అనాయాసమా యిరానిన్ఱతు. క్షుద్రఫలజ్ఞుక్కు కనత్త ప్రవృత్తికళాలే పేఱాయిరానిన్ఱాల్, కనత్త పేఱ్ఱుక్కు ఒరు కైముఱి యవిళ్న్దాలుమ్ కిడైయాతెన్నుమ్బడి యిరుక్క, ఎల్లాముణ్డాకక్కడవతెన్ఱు అరుళిచ్చెయ్‌త వితు, ఇజ్ఞనుణ్డాకక్కూడుమో? ఎన్ఱు తమ్మై ప్పార్త్తు సంశయిక్క,

(మా తే భూదత్ర సంశయుः) ఎన్గిఱార్.

(అత్ర) ఇవ్వర్థత్తిల్,

(తే) ఉమక్కు

(మా సంశయః) సంశయమిల్లై. ఉమక్కెన్నతు ఎన్? ఎన్నాల్, ఉమ్ముడైయ కైయిలొరు ముతలిట్టిక్కే ఎన్ పక్కలిలే న్యస్తభరరాన ఉమక్కు ప్పేర్ర్రుక్కొరు సంశయమిల్లై.

(మాభూత్సంశయః) ఇతుతాన్ నాన్ శొన్న వార్తైయాకైయాలేయుమ్ సంశయ మిల్లై

ఆంధ్రవివరణం (భావదీపిక)

21. ఇరవై ఒకటవ చూర్ణిక-వ్యాఖ్యానమ్

"పరిశీలించి చూడగా, పొందే ప్రాప్యం చాలా గొప్పదిగా ఉన్నది. మన ప్రయత్నాన్ని చూస్తే అనాయాసమైనది- శ్రమలేనిది- అని చెప్పవలసినట్లున్నది. ఐశ్వర్యం మొదలైన అల్పఫలాలను పొందడానికి చేసే ప్రయత్నాలే చాలా గొప్పవై ఉండగా, చాలా గొప్ప ప్రాప్యమైన ఇది ప్రయత్నం లేకుండా లభిస్తుందని అనడం తగునా?" అని భగవద్రామానుజుల అభిప్రాయం కాగా, దానికి సమాధానాన్ని శ్రీరంగనాథుడు పల్కుతున్నారు.

(మా తే భూదత్ర సంశయః) - ఈ విషయంలో మీకు సందేహం కలుగనక్కర లేదు. మిగిలినవారికి కల్గినా కలుగవచ్చు. ఏ అన్యోపాయాన్ని అనుష్ఠించకుండా, నావద్ద మీ రక్షణ బాధ్యతను అప్పగించిన మీరు ఈ ప్రాప్యాన్ని పొందడంలో ఏ సందేహం పడనక్కరలేదు. ఇది నేను పల్కిన మాట కనుక కూడా సందేహానికి చోటు లేదు- అని భావం.

మూలము

22. అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన ॥
రామో ద్విర్నాభిభాషతే ।

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే ।
అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ ॥
సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశు చః ॥
ఇతి మయైవ హ్యుక్తమ్ ॥

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఉమ్ముడైయ వార్తైక్కు ఏ*న్ఱ*మెన్? ఎన్నిల్,

(అనృతం నోక్తపూర్వం మే న చ వక్ష్యే కదాచన) (మే) నమక్కు,

(ఉక్తపూర్వమ్) మున్బు శొన్న వార్తైకళిల్,

(అనృతం న) అసృత మిల్లై, అసృతమిల్లై ఎన్ఱతు- అనృతమ్ శొల్లో మెన్ఱపడియో? ఎన్నిల్, అన్ఱు; అనృతత్తిల్ వాసనైయుమిల్లై, ముతలిలే యటియో మెన్ఱపడి.

(న చ వక్ష్యే కదాచన) ఆకైయాలే, మేలుళ్ళకాలత్తిలుమ్ అనృతభాషణమిల్లై.

ఇతు "కోవలనాయ్ వెణ్ణెయుణ్ణ వాయ"నాన ఉమ్ముడైయ వార్తైయన్ఱో ! ఎన్న; "రామో ద్విర్నాభిభాషతే", ఇతు నమ్ గోష్ఠియిల్ వార్తైయన్ఱే. అనృశంస్య ప్రధానరాన ఋషికళ్ గోష్ఠియోడు, నమ్ గోష్ఠియోడు వాశియఱ ఇప్పడియేయన్ఱో ప్రసిద్ధమ్. "రామనాకిల్ ఇరణ్డు వార్తై శొల్లాన్" ఎన్నుమిడమ్ ఎఱ్ఱుమ్ ప్రసిద్ధమన్ఱో! ఎన్న, ఆనాల్ ఇరణ్డు వార్తై యిల్లైయాకిఱతు. *అన్ద వార్తైతాన్ ఏతు? ఎన్నిల్, "వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః" ఎన్గిఱపడియే వేదోప బృంహణ మాయ్, చతుర్వేదఙ్గళోడేకూడ "ఇతిహాసమ్", "పురాణం పఞ్చమమ్" ఎన్గిఱపడియే పఞ్చమవేద మెన్నలామ్బడియుమాయ్, ఇతిహాసశ్రేష్ఠముమాన శ్రీరామాయణ త్తిలుమ్, మహాభారతత్తిలుమ్ కడఱ్ఱుగైయిలుమ్ తేర్ త్తట్టిలుమ్ నామ్ శొన్నతాక ఎ*డు*తివైత్త "సకృదేవ", "సర్వధర్మాన్" ఇత్యాది వార్తైకళ్.

(ఇతి మయైవ హ్యుక్తమ్) ఇతుతాన్ శ్రుతిముఖత్తాలేయాతల్, వైదిక ముఖత్తాలేయాతలన్ఱిక్కే శరణ్యనాన ఎన్నాలే శొల్లప్పట్టతు.

---

* పాఠాంతరం : చక్రవర్తిత్తిరుమకనాయ్ అరుళిచ్చెయ్తతు ఎఙ్గే? ఎన్న, 'సకృదేవ' ఎన్ఱు నామ్ కడఱ్ఱుగైయిల్ శొన్నతై శీవాల్మీకి భగవాన్ శ్రీరామాయణత్తిల్ ఎ*డు*తివైత్తపడి కణ్డీరే ఎన్న, ఆనాల్, ఇదొరుక్తిమాత్రమేయో? ఎన్న, ఇతువుమన్ఱిక్కే, ఇత్తోడు సగోత్ర త్తి యన్ఱో, కణ్ణనాయ్ అవతరిత్తు త్తిరుత్తేర్ త్తట్టిల్ 'సర్వధర్మాన్' ఎన్ఱు నామ్ శొన్నతై శ్రీవేదవ్యాసభగవాన్ మహాభారతత్తిల్ ఓతివైత్తపడిపారీరెన్న, ఆకిల్ , అవతారభేదముణ్డె ఎన్న, ఉణ్డానాలుమ్ రామావతారత్తిల్ మెయ్యుమ్, కృష్ణావతారత్తిల్ పొయ్యుమ్ ఒక్కుమిత్తే ఆశ్రితర్క్కు త్తఞ్జమాకైక్కు. ఇరణ్డుమొరు వార్తై యాకైయాల్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

22. ఇరవై రెండవ చూర్ణిక-వ్యాఖ్యానమ్

"నీ మాటలోని గొప్పతనం, ప్రత్యేకత ఏమున్నది ?" అనే ప్రశ్న కలుగగా,

(అనృతం నోక్త పూర్వం మే న చ వక్ష్యే కదాచన)

(మే) - నాకు, (ఉక్తపూర్వం) పూర్వం పల్కిన మాటలలో, (అనృతం న) అసత్యమన్నది ఏదీ లేదు. "అబద్ధం చెప్పలేదు- అనేది ఇపుడే చెప్పే మాటా ?" అని అంటే, "అసత్యవాసన కూడాలేదు, అసత్యాన్ని పలుకడంకూడా తెలియను" అని భావం. ఇకపై అసత్యాన్ని పలుకవచ్చును కదా ?- అని అంటే,

(న చ వక్ష్యే కదాచన) - అసత్యవాసనయే లేదని అంటే, ఇక ఏవిధంగా అసత్యం చెప్పడానికి అవకాశం ఉన్నది ? కాబోయే కాలంలోకూడా అసత్యాన్ని పలుకను- అని అనగానే అయినా, **"కోవలనాయ్ వెణ్ణెయ్ ఉణ్ణ వాయన్"** (అమలనాది-10) (గోపాలుడై వెన్నను ఆరగించిన నోటిని కలవాడు) అనే రీతిలో శ్రీకృష్ణుడవైన నీ మాట కదా ! - అని అనగా-

(రామో ద్విర్నాభిభాషతే)- ఇది నేను పలికే మాత్రమే కాదు. ఆనృశంస్యాన్ని (దయను) ముఖ్యంగా కల ఋషుల గోష్ఠిలో కూడా **"రామో ద్విర్నాభిభాషతే"** (రాముడు రెండు మాటలు పలుకడు) అనేది ప్రసిద్ధం కదా !- ఆ రీతిలో చక్రవర్తి కుమారుడవై ఎపుడు పలికావు? - అని అంటే- **"సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ"** (ఒక మాఱు శరణు పొందిన వానిపట్ల, "నీకు నేను శేషభూతుడను" - అని యాచించినవాని పట్ల, అన్ని ప్రాణులవల్ల నేను అభయాన్ని ఇస్తున్నాను. ఇది నా వ్రతం) అని శ్రీరామావతారంలో నేను సముద్రతీరంలో పల్కిన మాటగా ఇతిహాసాలలో ప్రాధాన్యాన్ని పొందిన శ్రీరామాయణంలో శ్రీవాల్మీకి భగవాన్ వ్రాశారు కదా ! **"స తు మేధావినౌ దృష్ట్వా వేదేషు పరినిష్ఠితౌ, వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః"** (రామా-బాల- 4-6) (ఆ వాల్మీకిభగవానుడు మేధావులు, వేదాలలో నిష్ణాతులైన కుశలవులను గొని, వేదాన్ని వివరించడంకోసం వారికి శ్రీరామాయణాన్ని బోధించాడు) అనే రీతిలో ఇది వేదాన్ని వివరించడంకోసం అవతరించిన గ్రంథం కదా ! **"ఇతిహాసపురాణం పంచకమ్"** (ఛాందోగ్య-7-2) (ఇతిహాసాలు, పురాణాలు అయిదవ వేదం) అని అయిదవ వేదంగా ఉపనిషత్తులలో పఠింపబడినది కదా- అని శ్రీరంగనాథుడు పల్కుతూ- "ఇంత మాత్రమేనా ! అయిదవ వేదమైన

మహాభారతంలోకూడా శ్రీకృష్ణావతారంలో రథం తొట్టిలో వేంచేసి ఉండి నేను పల్కిన మాటగా వేదవ్యాసభగవాన్ పలికాడుకదా చూడండి'' అని అంటున్నారు. "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః" (మోక్షసాధనాలైన అన్ని ధర్మాలను సవాసనగా విడచిపెట్టి, నన్ను ఒక్కని మాత్రమే మోక్షోపాయంగా ఆశ్రయించు. నేను నిన్ను అన్ని పాపాలనుండి విడిపిస్తాను; శోకించకు) అనే వచనాలు.

(ఇతి మయైవ వ్యాఖ్యాతమ్) - నాచేతనే చెప్పబడ్డాయి కదా ! వేదమూలంగా పల్కడమే కాదు, వైదికుల మూలంగా చెప్పబడడమేకాదు, శరణు పొంద దగినవాడనైన నా చేతనే చెప్పబడిందికదా ఈ మాట.

మూలము

23. అత స్త్వం తవ తత్త్వతో మద్జ్ఞానదర్శనప్రాప్తిషు నిస్సంశయ స్సుఖమాస్వ.

శ్రీభగవద్రామానుజవిరచితమ్ - శరణాగతిగద్యమ్ సమాప్తమ్

అతః = సత్యవాదిని, సత్యవ్రతుడను అయిన నేను పల్కిన వార్త చాలా విశ్వసించదగినది కనుక, త్వం = ప్రామాణికులైన మీరు, తవ = నాచే పొందింప బడిన సకలగుణాలను కల్గినవారైన మీయొక్క, తత్త్వతః మత్ జ్ఞాన దర్శనప్రాప్తిషు= యథాతథంగా నన్ను తెలిసికోవడం, దర్శించడం, నిత్యకైంకర్యం చేయడం - అనే వీటిలో, నిస్సంశయః = ఏ సందేహాన్ని లేనివారై, సుఖమ్ ఆస్వ= ఆనందంగా ఉండగలరు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అతః) ఆకైయాలే,

(త్వమ్) ఇప్పడిప్పట్ట నమ్ముడైయ "మెయ్‌మ్మైపెరు వారైయై" క్కేట్టు, నమ్మై విశ్వసిత్తిరుక్కిఱ మెయ్యడియారాన నీర్.

(మత్) ఎన్ విషయమాక,

(తవ) ఉమక్కు,

(తత్త్వతః) మెయ్యాక వుణ్డాన,

(జ్ఞానదర్శనప్రాప్తిషు) "జ్ఞాతుం ద్రష్టుంచ తత్త్వేన ప్రవేష్టుఞ్చ" ఎన్గిఱ జ్ఞానదర్శన ప్రాప్తికళిల్.

(నిస్సంశయ స్సుఖమాస్వ) నిస్సంశయరాయ్‌క్కొణ్డు సుఖమే వర్తియుమ్.

పరమకారుణికరాన పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్‌త

శరణాగతిగద్యవ్యాఖ్యానమ్ సమ్పూర్ణమ్

పెరియవాచ్చాన్ పిళ్ళై తిరువడికళే శరణమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

23. ఇరవై మూడవ చూర్ణిక- వ్యాఖ్యానమ్

(అతః) - అందువల్ల.

(త్వమ్) - నన్నే నమ్మిన మీరు- అని అర్థం. "శెమ్మైయుడైయ తిరువరఙ్గర్ తామ్ పణిత్త మెయ్‌మ్మై పెరు వార్‌త్తై" (నాచ్చి.తిరు.11-10) (ఋజుత్వాన్ని కల శ్రీరంగనాథుడు స్వయంగా పల్కి సత్యమైన గొప్ప సూక్తి) అని చెప్పడిన నా సత్యమైన గొప్ప సూక్తిని విని నన్ను నమ్మిన భక్తులైన శేషభూతులైన మీరు.

(తవ) - మీకు

(తత్త్వతః) - యథార్థంగా కల్గిన.

(మత్‌జ్ఞానదర్శనప్రాప్తిషు) - నన్ను గూర్చిన వాస్తవమైన జ్ఞానం, దర్శనం, ప్రాప్తి- అనే వానిలో- అని అర్థం. "భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవంవిధోఽర్జున! జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!" (గీత-11-54) (అర్జునా! శత్రువులకు తాపాన్ని కల్గించేవాడా! అర్జునా! ఏ ప్రయోజనాన్ని ఎదురుచూని భక్తిచేతనే ఇటువంటి నేను యథార్థంగా తెలియడానికి, దర్శించడానికి, పొందడానికి సాధ్యమైనవాడను) అని గీతలో ప్రయోజనం ఆశించని భక్తిచేతనే ఈ జ్ఞానదర్శనప్రాప్తులు కల్గుతాయని చెప్పబడడం గమనించదగినది.

(నిస్సంశయ స్సుఖమాస్వ) ఏ సందేహం లేనివారై సుఖంగా జీవించగలరు.

శరణాగతిగద్య పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానానికి ఆంధ్రవివరణం (భావదీపిక) సంపూర్ణమ్

అన్త్యకాలే స్మృతి ర్యాతు తవ కైఙ్కర్యకారితా ।
తామేనాం భగవన్ ! అద్య క్రియమాణాం కురుష్వ మే ॥

(భగవన్! నీ కైంకర్యం వల్ల లభించే అంతిమస్మృతి అనేది ఏది ఉన్నదో, ఆస్మృతి నాకు ఇపుడే కలిగేటట్లుగా చేయాలి.)

ఆంధ్రవివరణం (భావదీపిక) - సంపూర్ణమ్

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శ్రీరంగగద్యమ్

చిదచిత్పరతత్త్వానాం తత్త్వయాథాత్మ్యవేదినే ।
రామానుజాయ మునయే నమో మమ గరీయసే ॥

(చిత్తు, అచిత్తు, పరమాత్మలనే మూడు తత్త్వాల యథార్థస్వరూపాన్ని తెలిసినవారు, నాకు గొప్ప ఆచార్యులు అయిన శ్రీరామానుజమునికి నమస్కారం)

(శరణాగతిగద్య ప్రారంభంలో గల "యో నిత్యమచ్యుత", "వందే వేదాంత కర్పూర" ఇత్యాది శ్లోకాలవలె శ్రీరామానుజుల మహిమను తెలిపే శ్లోకం ఇది. ఇది వారి శిష్యులలో ఎవరో ఒకరిచే రచింపబడి ఉండవచ్చు.)

శ్రీరంగగద్యమ్

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అవతారికై

(స్వాధీనేతి) ఇగ్గద్యత్తాల్ శెయ్‌తతాకిఱతు- ప్రాప్యమాన కైఙ్కర్యత్తై ప్రథమత్తిలే ప్రార్థిత్తు, తత్సిద్ధ్యర్థమాక ఆకిఞ్చన్యత్తై మున్నిట్టు, స్వదోషఖ్యాపనపూర్వకమాక త్తిరువడికళైయే ఉపాయమాక స్వీకరిత్తు. అనన్తరమ్ అర్థనామాత్రత్తాలే ఇవ్విలక్షణమాయిరున్నుళ్ళ దాస్యత్తై త్తన్దరుళవేణుమెన్ఱు విశ్వాసపూర్వకమాక ప్రాప్యమ్ తన్నైయే పిన్నైయుమ్ ప్రార్థిత్తు, ఇవ్విశ్వాసన్దన్నైయుమ్ కారుణ్యాదికల్యాణ గుణ పరిపూర్ణరాన దేవరే ఎనక్కు త్తన్దరుళ వేణుమెన్ఱు అపేక్షిత్తు, దేవరీర్‌క్కే అనన్యార్హ శేషమాన ఇవ్వస్తువై స్వరూపానుకూలమాన వృత్తిపర్యన్తమాక దేవరీరే పణ్ణియరుళ వేణుమెన్ఱు పెరియపెరుమాళ్ తిరువడికళిలే అపేక్షిత్తు త్తళైక్కట్టుకిఱార్.

ఇప్రపత్త్యధికారత్తిలే యిళ్ళిన ముముక్షుక్కళ్ యావదాయుషమ్ కాలక్షేపమ్ పణ్ణుమ్బడి ఎఙ్గనే? ఎన్నిల్, "వణఙ్గి వళిపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కినేన్ పోతు" ఎన్గిఱ పడియే ఉకన్దరుళిన నిలఙ్గళిలే అనుకూలవృత్తియోడే కాలక్షేపమ్ పణ్ణుతల్,

"మన్నిగవరై చ్చాత్తియిరుప్పార్ తవమ్" ఎన్నుమ్, "తదీయారాధనం పరమ్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఉకన్దరుళిన నిలఙ్గళిలే ప్రవణరాన శ్రీవైష్ణవర్కళ్తిఱత్తిల్ అనుకూలవృత్తియోడే కాలక్షేపమ్ పణ్ణుతల్, అతిలే అశక్తరాయిరుప్పార్, "పామ్బణైయాన్ శీర్ కలన్ద శొల్ నినైన్దు పోక్కారేల్ శూళ్వినైయిన్ ఆళ్తుయరై ఎన్ నినైన్దు పోక్కువరిప్పీతు?" ఎన్ఱిఱపడియే భగవద్గుణానుభవత్తోడే కాలక్షేపమ్ పణ్ణుతల్, అవ్వళవుమ్ ప్రావణ్యమ్ పోరాతవర్కళ్, "ద్వయమర్థానుసన్దానేన సహ" ఎన్ఱిఱపడియే ద్వయత్తినుడైయ అర్థానుసన్దానత్తై పుణ్ణానిన్ఱుకొణ్డు కాలక్షేపమ్ పణ్ణుతలాయాయ్ త్తిరుప్పతు.

అతిల్, ఇవర్, ద్వయత్తినుడైయ అర్థానుసన్దానత్తోడే కాలక్షేపమ్ పణ్ణ నినైత్తు. అతిల్, పెరియగద్యత్తిల్ విస్తృతమాక అనుసన్ధిత్త అర్థత్తై శ్రోతాకళుక్కు సుగ్రహమాకవుమ్, పెరుమాళుక్కు త్తిరుచ్చెవిశాత్తుకైక్కు ఏకాన్తమాకవుమాయ్, అన్ద ద్వయత్తినుడైయ అర్థత్తైయే పాశురప్పరప్పఱ త్తిరుమున్నే విణ్ణప్పమ్ శెయ్యలామ్బడి సఙ్గ్రహేణ అరుళిచ్చెయ్కిఱార్.

శ్రీరంగ గద్యమ్
పెరియవాచ్చాన్పిళ్ళై వ్యాఖ్యానమ్ - అవతారిక
ఆంధ్రవివరణం- (భావదీపిక)

అవతారికలో ముందుగా ఈ శ్రీరంగగద్యంలో చెప్పబడిన విషయాల వివరం తెలుపబడు తున్నది.

1. శ్రీరామానుజులు, చేతనుడు పొందవలసిన కైంకర్యాన్ని మొదటి చూర్ణికలో ప్రార్థించారు.

2. రెండవ చూర్ణికలో ఆ కైంకర్యం సిద్ధించడంకోసం తమవద్ద ఏ ఉపాయానుష్ఠానం లేదని చూపుతూ, తమకు గల కొఱతలనుగూర్చి విన్నపించి, భగవానుని శ్రీచరణాలనే ఉపాయంగా ఆశ్రయించారు. మూడవ, నాల్గవ, అయిదవ చూర్ణికలలో- "దాసుని ప్రార్థనను మాత్రమే ఆలంబనంగా చేసికొని పూర్వం తెల్పిన చాలా గొప్పదైన కైంకర్యాన్ని అనుగ్రహించాలి" అని మహావిశ్వాసపూర్వకంగా కైంకర్యంకోసం మళ్ళీ ప్రార్థించారు. ఆఱవ, ఏడవ చూర్ణికలలో "ఈ మహావిశ్వాసాన్ని, కరుణ మొదలైన కల్యాణగుణాలతో పూర్ణుడవైన నీవే అనుగ్రహించాలి" అని వేడి, "వేఱెవ్వరికీ కాకుండా

నీకే శేషభూతమైన ఈ ఆత్మవస్తువును స్వరూపానికి తగిన కైంకర్యంవరకు పొందే రీతిలో నీవే చేసి, అనుగ్రహించాలి" అని శ్రీరంగనాథుని సన్నిధిలో విన్నపించి, ఈ గద్యను పూర్తిచేశారు.

ఈ విధంగా జీవునకు యోగ్యతను తెలిపే అధికారి విశేషణమైన ఈ ప్రపత్తిని మోక్షాన్ని కోరి ఆశ్రయించిన చేతనులు వారి శరీరం పతనం చెందేంతవరకు కాలక్షేపం చేసే రీతులు అనేక విధాలుగా ఉంటాయి.

1. **"వణఙ్గి వழிపట్టుమ్ పూశిత్తుమ్ పోక్కినేన్ పోతు"** (నాన్ముకన్ తిరు-63) (నమస్కరించి, కైంకర్యం చేసి, పూజించి కాలాన్ని గడిపాను) అనే రీతిలో భగవానుడు అభిమానించి వేంచేసి ఉండే దివ్యదేశాలలో కైంకర్యాన్ని చేసి కాలాన్ని గడపడం.

2. **"వేఱొక ఏత్తి యిరుప్పారై వెల్లుమే మఱ్ఱవరై చ్చాత్తియిరుప్పార్ తవమ్"** (నాన్ముకన్ తిరు-18) (హిరణ్యకశ్యపుని సంహరించిన నృసింహస్వామిని విలక్షణునిగా ఆరాధించేవారి గొప్పతనాన్ని, వారిని ఆరాధించేవారి గొప్పతనం జయిస్తుంది.) అని, **"ఆరాధనానాం సర్వేషాం విష్ణోరారాధనం పరమ్, తస్మాత్ పరతరం ప్రోక్తం తదీయారాధనం పరమ్"** (ఆరాధనలు అన్నిటిలోను విష్ణువును ఆరాధించడం గొప్పది. దానికంటే అతని భక్తులను ఆరాధించడం మిక్కిలి గొప్పది- అని చెప్పబడింది) అని చెప్పబడిన రీతిలో ముందు తెల్పిన దివ్యదేశాలలో అభినివేశాన్ని కల్గిన మనస్సును కల భగవద్భక్తులను ఆరాధించి కైంకర్యాన్ని చేసి కాలక్షేపం చేయడం.

3. ముందు తెల్పిన రెండిటిని చేయలేనివారు, **"పామ్బణైయాన్ శీర్ కలన్ద శొల్ నినైన్దు పోక్కారేల్ శూழ்వినైయిన్ ఆழ்తుయరై ఎన్ నినైన్దు పోక్కువరిప్పోదు?"** (పెరియ తిరు-86) (నాగపర్యంకశాయి అయిన భగవానుని కల్యాణగుణాలతో కూడిన సూక్తులను తలచి కాలాన్ని గడపకపోతే, ఎల్లప్పుడు అనువర్తించే ప్రాప్తకర్మలవల్ల కలిగే దుఃఖాన్ని ఇక దేనిని స్మరించి పోగొట్టుకోవడం?) అనే రీతిలో భగవానుని గుణాలను అనుభవిస్తూ కాలాన్ని గడపడం.

4. భగవానునిపట్ల అంతగా అభినివేశాన్ని లేనివారు "ద్వయమర్థానుసంధానేన సహ" (ద్వయాన్ని అర్థానుసంధానంతో పాటుగా) అని శరణాగతిగద్యలో పల్కిన రీతిలో ద్వయంయొక్క అర్థాన్ని అనుసంధానం చేస్తూ కాలాన్ని గడపడం- అనే నాల్గు రీతులను గమనించవచ్చు.

ఈ నాల్గు రీతులలో, చివరిగా చెప్పబడిన రీతిలో అర్థానుసంధానంతో ద్వయాన్ని అనుసంధించి కాలక్షేపం చేయాలని తలచి, శ్రీరామానుజులు పృథుగద్య అనబడే శరణాగతిగద్యలో విరివిగా అనుసంధించిన అర్థాన్ని వినేవారికి సులభం తెలిసేటట్లు, భగవానునకు ఆలకించడానికి అనువుగా ఉండేటట్లు ఆ ద్వయంయొక్క అర్థాన్ని మిక్కిలి విస్తృతంగా కాకుండా, సమక్షంలో విన్నపించేటట్లుగా సంగ్రహంగా అనుగ్రహిస్తున్నారు- ఈ శ్రీరంగగద్యలో.

మూలము

1. స్వాధీనత్రివిధ చేతనాచేతన స్వరూపస్థితి ప్రవృత్తిభేదం, క్లేశకర్మాద్యశేష దోషా సంస్పృష్టం, స్వాభావికానవధి కాతిశయ జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తి తేజస్సౌశీల్య వాత్సల్య మార్దవార్జవ సౌహార్ద సామ్యకారుణ్య మాధుర్య గామ్భీర్యౌదార్య చాతుర్య స్థైర్య ధైర్యశౌర్య పరాక్రమసత్యకామ సత్యసఙ్కల్ప కృతిత్వకృతజ్ఞతాద్యసఙ్ఖ్యేయ కల్యాణ గుణగణౌఘ మహార్ణవం, పరబ్రహ్మ భూతం, పురుషోత్తమం, శ్రీరఙ్గశాయినమ్, అస్మత్స్వామినం ప్రబుద్ధనిత్యనియామ్య నిత్యదాస్యైకరసాత్మస్వభావోఽహం తదేకానుభవ స్తదేకప్రియः పరిపూర్ణం భగవన్తం విశదతమానుభవేన నిరన్తర మనుభూయ, తదనుభవ జనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేషశేషతైక రతిరూప నిత్యకిఙ్కరో భవాని ॥

స్వాధీన = తన అధీనంలో ఉండే, త్రివిధ = మూడు విధాలైన, చేతన+అచేతన- చేనాల, అచేతనాలయొక్క, స్వరూప = స్వరూపం, స్థితి = స్థితి, ప్రవృత్తి =వ్యాపారాలు - అనే వీటియొక్క, భేదం = ప్రకారాలను కలవాడు, క్లేశ = అవిద్య మొదలైన క్లేశాలు, కర్మ = పుణ్యపాపరూపకర్మలు, ఆది = మొదలైన, అశేష = సమస్త, దోష+అసంస్పృష్టం = దోషాల స్పర్శను లేనివాడు, స్వాభావిక = సహజమైన, అనవధిక+అతిశయ =తనతో సాటి, మించినది లేని గొప్పతనాన్ని కల్గినవి అయిన, జ్ఞాన = అన్నిటినీ ఒకేసారి యథాతథంగా తెలియగల్గడం అనే జ్ఞానం, బలం = సంకల్పమాత్రంతో అన్నిటిని ధరించగల్గడం అనే బలం, ఐశ్వర్య = అన్ని వస్తువులను నియమించడం అనే ఐశ్వర్యం, వీర్య = జగత్తుకు ఉపాదానమై ఉన్నా, స్వరూపవికారాన్ని కల్గి ఉండకపోవడం- అనే వీర్యం, శక్తి = అఘటిత ఘటనా సామర్థ్యం, తేజः = దేనికీ ఏ సహాయాన్ని అపేక్షించకపోవడం- అనే తేజస్సు, సౌశీల్య = తనకంటే తక్కువవారితో ఏ భేదం లేకుండా వర్తించడమనే సౌశీల్యం, వాత్సల్య = దోషభోగ్యత్వం అనే వాత్సల్యం, మార్దవ= ఆశ్రితుల విశ్లేషాన్ని సహించలేకపోవడం

అనే మార్దవం, ఆర్జవ = మనస్సు, వాక్కు, శరీరం -అనే మూడు కరణాలలోను సారూప్యాన్ని కల్గి ఉండడం అనే ఆర్జవం, సౌహార్ద = ఎల్లప్పుడు మంచిని భావించే హృదయాన్ని కల్గి ఉండడం అనే సౌహార్దం, సామ్య = జాతిగుణ వృత్తాలలోని తారతమ్యాలను గమనించకుండా, అందటిపట్ల సమానంగా ప్రవర్తించడం అనే సామ్యం, కారుణ్య = దయ, మాధుర్య = తనను చంపాలని వచ్చిన శత్రువుకు కూడా భోగ్యమై ఉండడం అనే మాధుర్యం, గాంభీర్య = లోతైన మనస్సును కల్గి ఉండడం అనే గాంభీర్యం, ఔదార్య = ప్రతిఫలాన్ని ఆశించకుండా, కోరిన వానిని అన్నిటిని సమృద్ధిగా ఇవ్వడం అనే ఔదార్యం, చాతుర్య = ప్రతికూలురను కూడా వశీకరించుకోగల్గిన సామర్థ్యం అనే చాతుర్యం, స్థైర్య = భక్తులను ఏ దశలోను విడువక పోవడం అనే స్థైర్యం, ధైర్య = ప్రతిపక్షం బలమైనది అయినా లెక్కించకపోవడం ధైర్యం, శౌర్య = శత్రువులలో ఏజంకు లేకుండా ప్రవేశించడం అనే శౌర్యం, పరాక్రమ = ఒంటరిగా అవలీలగా శత్రువులను సంహరించడం అనే పరాక్రమం, సత్యకామ = కోరినవానిని అన్నిటిని ఏ కొఱత లేకుండా పొందడం అనే సత్యకామత్వం, సత్యసంకల్ప = దేనిని చేయాలని తలచినా, వానిని ఏ ఆటంకం లేకుండా పూర్తి చేయగల్గడం అనే సత్యసంకల్పత్వం, కృతిత్వ = భక్తుల రక్షణ కార్యాలను చేస్తూ ఉండడం అనే కృతిత్వం, కృతజ్ఞతా = భక్తులు చేసిన కొద్దిపాటి మంచినికూడా మఱువకపోవడం అనే కృతజ్ఞత, ఆది+అసంఖ్యేయ = మొదలైన, లెక్క లేనన్ని, కల్యాణగుణగణ+ఓఘ = కల్యాణగుణాల సమూహాలకు, మహా+ఆర్ణవం = గొప్ప సముద్రం వంటివాడు, పరబ్రహ్మ భూతం = పరబ్రహ్మ అయినవాడు, పురుషోత్తమం = పురుషోత్తముడు, శ్రీరంగశాయినం = శ్రీరంగంలో శయనించి ఉండేవాడు, అస్మత్ స్వామినం = మనకు స్వామి, పరిపూర్ణం = ఏ కొఱత లేని, అన్ని విధాలుగా పూర్ణమైనవాడు అయిన, భగవంతం = భగవానుని, ప్రబుద్ధ = చక్కగా తెలియబడిన, నిత్య నియామ్య = భగవానునిచే నిత్యంగా నియమింపబడదగినది, నిత్యదాస్య = నిత్యమైన దాస్యాన్ని కల్గినది అయిన, ఆత్మ = ఆత్మయొక్క, స్వభావః +అహం = స్వభావాన్ని కల్గిన నేను, తత్+ఏక+అనుభవః = ఆ భగవానుని మాత్రమే నా జ్ఞానభక్తులకు విషయంగా కలవాడనై, విశదతమ+అనుభవేన = మిక్కిలి స్పష్టమైన అనుభవంతో, నిరంతరం = నిరాటంకంగా, అనుభూయ = అనుభవించి, తత్+అనుభ జనిత = ఆ భగవదనుభవం వల్ల కల్గిన, అనవధిక +అతిశయ= నిస్సమాభ్యధికమైన, సాటి మేటి లేని గొప్పతనాన్ని కల్గిన, ప్రీతి = ఆనందంచేత, కారిత = చేయించబడిన,

అశేష అవస్థా+ఉచిత్ = అన్ని సన్నివేశాలకు తగిన, అశేషశేషతా +ఏకరతిరూప = సమస్త కైంకర్యాలను చేయడంలోనే ఆనందాన్ని కల్గి ఉండే రీతిలోని, నిత్యకింకరః = నిత్యకింకరుడను, భవాని = కావాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతిల్, ముతల్ చూర్తెయిలే పురుషార్థమాక నిర్ణీతమాన కైఙ్కర్యత్తై అపేక్షిక్కిఱార్. కైఙ్కర్యప్రతిసమ్బన్ధియావాన్ నారాయణనిఱే. అన్నారాయణశబ్దత్తుక్కర్థమ్- ఉభయవిభూతియోగముమ్, హేయప్రతిభటత్వముమ్, సమస్తకల్యాణ గుణాత్మక తైయుమిఱే. అతిల్, ఉభయవిభూతియోగత్తై ప్రథమత్తిలే అరుళిచ్చెయ్‌కిఱార్.

(స్వాధీనత్రివిధచేతనాచేతనస్వరూపస్థితిప్రవృత్తిభేదమ్) స్వాధీనమాన, త్రివిధచేతనవర్గఙ్గళెన్న, త్రివిధాచేతనవర్గఙ్గళెన్న, ఇవ*ర్‌*నిత్యనుడైయ స్వరూపభేదమెన్న; స్థితిభేదమెన్న, ప్రవృత్తిభేదమెన్న- ఇవ*ర్‌*నిత్యర్ యుడైయవనై. చేతనత్తైవిధ్యమావతు- బద్ధముక్తనిత్యభేదేన. అచేతనత్తైవిధ్యమావతు- శుద్ధసత్వమాన అచిత్తుమ్, గుణత్రయాత్మికైయాన ప్రకృతియుమ్, సృష్ట్యాదికళుక్కు నిర్వాహకమాన కాలముమ్. ఆక, త్రివిధమాయిరుక్కుమ్.

ఇతిల్, బద్ధాత్మాకళ్- జ్ఞానసఙ్కోచార్హస్వరూపరాయ్, పుణ్యపాపఫలమాన సుఖదుఃఖానుభవత్తిలే స్థితియైయుడైయరాయ్, తద్ధేతువాన పుణ్యపాపకర్మ ప్రవృత్తికరాయిరుప్పర్‌కళ్. ముక్తాత్మాక్కళ్ - జ్ఞానసఙ్కోచ రూపమాన దేహసమ్బన్ధాది కళిల్ నిన్ఱు భగవత్ప్రసాదత్తాలే నివృత్తరాకైయాలే ఆవిర్భూతస్వరూపరాయ్, కైఙ్కర్య సుఖత్తిలే స్థితియైయుడైయరాయ్, తదనురూపమాక, "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ" ఎన్ఱిఱపడియే భగవద్గుణానుభవ ప్రవృత్తికరాయుమ్, "యేన యేన ధాతా గచ్ఛతి తేన తేన సహ గచ్ఛతి" ఎన్ఱిఱపడియే కాయికమాన కైఙ్కర్యప్రవృత్తికరాయుమ్, అత్తాలే కళిత్తు, "హోవు హోవు హోవు" ఎన్ఱిఱపడియే వాచికప్రవృత్తికరాయిరుప్పర్‌కళ్. నిత్యసిద్ధర్- అస్పృష్టసంసారగన్ధస్వరూపరాయ్, ముక్తర్‌పోలే పాశ్చాత్యరట్టిక్కే అనాద్యనన్తకైఙ్కర్య సుఖత్తిలే స్థితియైయుడైయరాయ్, సదా దర్శనప్రవృత్తికరాయ్, నిత్యాఞ్జలిపుటరాయ్, నిత్యస్తుతిప్రవృత్తికరాయుమిరుప్పర్‌కళ్. ఆకైయాలే యాయి*ర్‌*నిత్యరు నిత్యరెన్ఱు ఇవర్‌కళుక్కు పేరాయి*ర్‌*నిత్యరు.

ఇని, ప్రకృతితత్త్వముమ్-గుణత్రయాత్మకమాయ్ సతతపరిణామ స్వరూప మాయ్, చేతననుడైయ కర్మానుకూలమాన పరిణామత్తిలే స్థితియైయుడైత్తాయ్,

చేతనర్క్కు *స్వస్వరూపపరస్వరూపతిరోధాన ప్రవృత్తికరమాయిరుక్కుమ్. పళ్చోపనిషణ్మయమాన అచిత్తు- శుద్ధసత్వమాయ్, "సదైకరూపరూప"మాయ్, నిత్యముక్తాదికళుడైయ కైఙ్కర్యత్తుక్కు ఉపకరణరూపేణవుమ్, ఈశ్వరనుడైయ రక్షణకార్యత్తుక్కు అనుకూలమాక వ్యూహ విభవరూపేణవుమ్ స్థితియైయుడైత్తాయ్ సర్వత్ర ప్రకాశప్రవృత్తికమాయిరుక్కుమ్. కాలముమ్- ప్రకృతియిఱ్కాట్టిల్ వ్యావృత్తమాయ్, ఏకరూపస్వరూపమాయ్, నిమేషకాష్ఠాద్యవస్థాయుక్తమాయ్క్కొణ్డు, ప్రాకృత పదార్థఙ్గళెన్న, తత్సంసృష్టచేతనరెన్న- ఇవ*ర్*నిడైయ నిర్వాహత్తిలే స్థితియైయుడైత్తాయుమ్, సకలత్తినుడైయ ఉత్పత్తివినాశాది ప్రవృత్తికమాయు మిరుక్కుమ్. ఇవ*ర్*ఱై స్వాధీనమాకవుడైయనాకైయావతు- అన్తరాత్మయా నిన్ఱు నియమిక్కై.

ఆక, సకలచేతనాచేతనఙ్గళుడైయ సత్తాస్థితిప్రవృత్తికళ్ ఈశ్వరాధీన మాకైయాలే, ఇవ*ర్*నిడైయ శరీరత్వముమ్, అవనుడైయ ఆత్మత్వముమ్ శొల్లి*ర్*ఱాయి*ర్*ఱు. శరీరత్తినుడైయ సత్తాస్థితిప్రవృత్తికళ్ ఆత్మాధీనమాయిత్తే యిరుప్పతు. ఆక, ఇత్తాల్ ఈశ్వరనుడైయ విభూతియోగమ్ శొల్లి*ర్*ఱు.

ఆంధ్రవివరణం - (భావదీపిక)

1. మొదటి చూర్ణిక-అవతారిక : ఈ గద్యలోని ఈ మొదటి చూర్ణికలో ఉత్తమ పురుషార్థంగా నిర్ణయింపబడిన కైంకర్యాన్ని ప్రార్థిస్తున్నారు. కైంకర్యాన్ని స్వీకరించేవాడు నారాయణుడే కదా ! ఆ "నారాయణ" శబ్దానికి అర్థం- నిత్యవిభూతి, లీలావిభూతి- అనే రెండు ఐశ్వర్యాలతో కూడి ఉండడం, దోషాలకు హేయగుణాలకు ప్రతిభటంగా ఉండడం, అన్ని కల్యాణగుణాలకు ఆకరంగా ఉండడమే. ఇందులో, భగవానుడు ఉభయ విభూతులతో కూడి ఉండడాన్నిగూర్చి ముందుగా పల్కుతున్నారు.

వ్యాఖ్యానమ్ : (స్వాధీనత్రివిధచేతనా చేతనస్వరూపస్థితి ప్రవృత్తిభేదమ్) - (1) నిత్యులు, ముక్తులు, బద్ధులు- అనే మూడు విధాలైన చేతనులు, (2) శుద్ధసత్వం, మిశ్రసత్వమనే మూలప్రకృతి, దాని కార్యాలు, (3) సత్వశూన్యమనబడే త్రిగుణాలు లేని కాలం- అనే మూడు విధాలైనవి అచేతనాలు, వీటికి మూడు విధాలైన భేదాలున్నాయి. అవి ఏవి ? అంటే- 1. స్వరూపభేదం, 2. స్థితిభేదం, 3. ప్రవృత్తిభేదం- అనేవి. ఇవి అన్నీ తనకు అధీనంగా కల్గినవానిని- అని అంటున్నారు.

---

*అధికపాఠం : పురుషార్థ స్వరూప ఉపాయస్వరూప విరోధిస్వరూప సమ్బన్ధస్వరూప.

మూడు విధాలైన చేతనాలలో బద్ధులు - కర్మచేత, దానివల్ల కలిగే దేహసంబంధంచేత కట్టుబడి ఉంటారు. ముక్తులు అనబడేవారు- ఈ బంధం నుండి విడివడినవారు. నిత్యులు అనేవారు- ఏనాడూ ఏబంధాన్ని లేకుండా నిత్యంగా స్వరూపప్రకాశాన్ని పొందినవారై, భగవానునకు కైంకర్యం చేస్తూ ఉండేవారు. మూడు విధాలైన అచేతనాలలో, నిత్యవిభూతి అనే పరమపదంలో ఉండేది - శుద్ధసత్త్వం. ఈ సంసారమండలంలో ఉండేది, రజస్తమస్సులనే గుణాలతోకూడినది - మిశ్రసత్త్వం. సృష్టిమొదలైనవానికి సహాయపడేది, త్రిగుణాలను లేనిది - కాలం అనే మూడవ భేదమైన అచేతన తత్త్వం. ఇంకా కొంచెం విశదంగా చూచినపుడు- బద్ధులనబడేవారు- జ్ఞానసంకోచాన్ని పొందిన స్వరూపాన్ని కలవారు. వారు, అనాది కాలంగా చేసిన పుణ్యపాపాల ఫలమైన సుఖదుఃఖాల అనుభవంతో స్థితి అనబడే జీవనాన్ని నిర్వహించేవారు. తత్కారణంగా తిరిగి పుణ్యపాపాలనే కర్మప్రవృత్తిని కలవారై ఉంటారు. ముక్తులు అనబడేవారు - ఏకారణం లేకుండా ప్రసరించే భగవానుని అనుగ్రహంచేత జ్ఞానసంకోచానికి కారణమైన దేహసంబంధం, కర్మ మొదలైనవానిని తీర్చుకొని, తత్కారణంగా స్వరూప ప్రకాశాన్ని పొందినవారై, కైంకర్యసుఖంలో స్థితిని కలవారు, దానికి తగినట్లుగా **"సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా"** (తైత్తి.ఆనంద-1-2) (ముక్తుడు అన్ని కల్యాణగుణాలను సర్వజ్ఞుడైన బ్రహ్మతో కలసి అనుభవిస్తున్నాడు) అనే రీతిలో భగవానుని గుణాలను అనుభవించడమనే ప్రవృత్తిని, **"యేన యేన ధాతా గచ్ఛతి తేన తేన సహ గచ్ఛతి, తత్ యథా తరుణవత్సా వత్సం వత్సో వా మాతరం, ఛాయా వా సత్త్వమనుగచ్ఛేత్, తథా ప్రకారమ్"** (పరమసంహిత) (ఏ రీతిలో, లేగ దూడను కల గోవు లేగదూడను, దూడ పశువును, నీడ ప్రాణిని అనుసరిస్తున్నాయో, ఆ రీతిలోనే, ఏయే విధంగా పరమపురుషుడు వెడుతున్నాడో, ఆయా రీతిలోనే ముక్తుడుకూడా అనుసరిస్తున్నాడు) అనే రీతిలో శరీరంతో చేయబడే కైంకర్యరూపమైన ప్రవృత్తిని, దానివల్ల ఆనందాన్ని పొంది, **"ఏతత్ సామ గాయన్నాస్తే హావు హావు హావు"** (ముక్తుడు ఈ సామాన్ని గానం చేస్తూ ఉంటాడు- **"హావు హావు హావు"** అని) అనే ప్రమాణానుసారం, నోటితో చేయబడే సామగానమనే ప్రవృత్తిని, ఎల్లప్పుడు భగవానుని స్తుతిస్తూ ఉండే ప్రవృత్తిని కలవారై ఉంటారు. నిత్యులనబడేవారెవరు? అంటే, ఏనాడూ సంసార వాసనను లేనివారు. ముక్తులవలె ఏదో ఒకనాడు పరమపదాన్ని చేరేవారు కారు. ఇది వీరి స్వరూపం. అనాదికాలంగా ఉండేది, ఇకపై రాబోయే అనంతకాలంలో నిత్యమైన, అనంతమైన కైంకర్యం వల్ల ఆనందాన్ని నిరంతరంగా పొందే స్థితిని

కలవారై, "సదా పశ్యంతి సూరయః" అనేరీతిలో భగవానుని దర్శిస్తూ ఉండే ప్రవృత్తిని కలవారై, ఎల్లప్పుడు "నిత్యాంజలి పుటాః" అనేరీతిలో అంజలిని చేసే ప్రవృత్తిని కలవారై, భగవానుని నిత్యం స్తుతించే ప్రవృత్తిని కలవారై ఉంటారు. అందువల్లనే వీరికి నిత్యులనే పేరు కల్గింది.

ఇక, మూడు విధాలైన అచేతనాలలో, ప్రకృతితత్త్వం- సత్త్వం, రజస్సు, తమస్సు- అనే మూడు గుణాలను కల్గినదై, ఎల్లప్పుడూ వికారాన్ని పొందుతూ ఉండడాన్ని స్వభావంగా కల్గినదై ఉండే స్వరూపాన్ని కల్గినది. జీవుల కర్మలను బట్టి పలు దేహాలుగా పరిణామాన్ని పొందడమనే స్థితిని కల్గినది. దీని ప్రవృత్తి ఈ క్రింది విధంగా ఉంటుంది, జీవులకు తమ స్వరూపాన్నిగూర్చిన, పరమాత్మ స్వరూపాన్ని గూర్చిన, పురుషార్థ స్వరూపాన్ని గూర్చిన, ఉపాయస్వరూపాన్ని గూర్చిన, విరోధిస్వరూపాన్ని గూర్చిన, పరమాత్మకు, జీవాత్మకు మధ్యగల సంబంధాన్ని గూర్చిన యథార్థజ్ఞానాన్ని మఱుగుపరచడం అనేది దీని ప్రవృత్తి. నిత్యవిభూతిలో ఉండే అచేతనద్రవ్యం అయిదు ఉపనిషత్తులవల్ల ఏర్పడుతుంది. రజస్తమోగుణాలు కలువని శుద్ధసత్త్వమయమై ఉంటుంది. ఎల్లప్పుడు ఒకే విధంగా ఉంటుంది. ఇది దీని స్వరూపం. నిత్యముక్తుల కైంకర్యానికి ఉపకరణాలైన పడిగం, గిన్నె, మొదలైనవాని రూపంగా మాఱడం, భగవానుని రక్షణకార్యానికి తగినట్లు వ్యూహ- విభవరూపాలను కల్గి ఉండడం- మొదలైనవి, దీని స్థితి. అన్నిచోట్ల ప్రకాశించడమే- దీని ప్రవృత్తి. మూడవ అచేతన ద్రవ్యమైన సత్త్వశూన్యం అనబడే కాలం- ప్రకృతికి ఉండే త్రిగుణాలను లేనిదై ఉంటుంది. ఎల్లప్పుడు ఒకేరీతిలో ఉంటుంది. ఇది దీని స్వరూపం. నిమిషం, కాష్ఠ, ముహూర్తం, మొదలైన స్థితులను కల్గినదై, ప్రకృతివల్ల పుట్టే వస్తువులను, ప్రకృతితో చేరిన చేతనులను నిర్వహిస్తూ ఉండడం దీనిస్థితి. అన్ని వస్తువుల ఉత్పత్తి, వినాశం మొదలైనవానిని ప్రవృత్తిగా కల్గి ఉంటుంది. ఈ విధంగా మూడు విధాలైన చేతనాల, అచేతనాల సత్తా-స్థితి-ప్రవృత్తులను భగవానుడు తన అధీనంలో కలవాడై ఉండడమంటే- వాటికి అంతర్యామియై ఉండి నియమించడం, ఈ రీతిలో, సమస్తచేతనాచేతనాల సత్త-స్థితి-ప్రవృత్తులు భగవానునకు వశమై ఉన్నందువల్ల, చేతనాచేతనాలు భగవానునకు శరీరమై ఉంటాయి- అని, భగవానుడు వాటికి ఆత్మగా ఉంటాడని చెప్పబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(క్లేశకర్మాద్యశేషదోషాసంస్పృష్టమ్) చేతనాచేతనఙ్గళ్ శరీరమాయ్, ఈశ్వరన్ శరీరియాయిరుక్కిఱానాకిల్, శరీరసమ్బన్ధ ప్రయుక్తమాన దోషమ్ శరీరిక్కు వారాతో?

ఎన్నిల్, - తద్గతదోషైరసంస్పృష్ట నెన్గిఱతు. క్లేశమావతు - అవిద్యాస్మితాభినివేశ రాగద్వేషాः పఞ్చక్లేశాः- ఇవై యెన్న, ఇన్ద క్లేశాదికళుక్కు క్కారణముమాయ్, ఇవ*ర్గిర్గి*నుడైయ కార్యముమాన పుణ్యపాపరూపకర్మముమ్, ఆదిశబ్దోక్తమాన విపాకాశయజ్గళెన్న- ఇవ*ర్గిర్గా*లే స్పర్శిక్కప్పడాతవన్. విపాకమాకిఱతు- దేవాది జాతియోగమెన్న, ఆయుస్సెన్న- ఇత్యాదికళ్. ఆశయమాకిఱతు- తత్పుజ్ఞానానుకూలమాన బుద్ధిభేదజ్గళ్. అశేషశబ్దత్తాలే- అచిద్గతమాన పరిణామత్తైయుమ్, చేతనగమాన దుःఖాజ్ఞానాదికళైయుమ్ నినైక్కిఱతు. అసంస్పర్శత్తాలే ప్రాగభావత్తై నినైక్కిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(క్లేశకర్మాది-అశేషదోష-అసంస్పృష్టమ్) - చేతనాచేతనాలు రెండు భగవానునకు శరీరమై, భగవానుడు వాటిని శరీరంగా కలవాడై ఉంటే, శరీరం యొక్క సంబంధంవల్ల కలిగే దోషాలు వాటిని శరీరంగా కల భగవానునకు సంక్రమించవా, మఱి? అని అంటే, శరీరంలో ఉండే దోషాలతో భగవానుడు సంబంధాన్ని పొందడు- అని అంటున్నారు. "క్లేశకర్మాదివిపాకాశయై రపరామృష్టः పురుష విశేష ఈశ్వరः" (పాతంజల యోగ సూత్రమ్-1-24) (క్లేశం, కర్మ, విపాక, ఆశయం మొదలైనవానిచేత పరామర్శింపబడని, వాటి సంబంధాన్ని పొందని ఒకానొక పురుషుడు ఈశ్వరుడన బడుతున్నాడు) అని పతంజలియోగసూత్రంలో ఈ విషయం చెప్పబడింది. వీటిలో క్లేశం అంటే- "అవిద్యా - అస్మితాభినివేశరాగద్వేషాः పంచక్లేశాः" (పాతంజల యోగ సూత్రమ్-2-3) (అవిద్య, అహంకారం, పేరాశ, రాగం, ద్వేషం- అనే అయిదు క్లేశాలు) అని యోగసూత్ర గ్రంథంలో తెలుపబడింది. ఈ క్లేశాలకు కారణంగాను, వీటివల్ల కలిగేవిగాను పుణ్యపాపరూపకర్మలు ఉంటాయి. "ఆది" శబ్దం చేత యోగసూత్రంలోని "క్లేశకర్మవిపాకాశయై రపరామృష్టः పురుషవిశేష ఈశ్వరः" అనే యోగసూత్రంలో చెప్పబడిన విపాకం, ఆశయం - అనే రెండు తెలుపబడ్డాయి. ఈ దోషాలతో భగవానుడు సంబంధం లేనివాడు- అని అంటున్నారు. విపాకమంటే -దేవతాది జాతులకు చెంది ఉండడం, వారి వారి ఆయుస్సు -మొదలైనవి. ఆశయమంటే - ఆయా జాతులకు చెందిన పలు విధాలైన బుద్ధులు.

(అశేష) - అనే ఈ పదం అచిత్తులో ఉండే పరిణామాలు, చేతనులకు కలిగే దుःఖం, అజ్ఞానం మొదలైనవానిని పరామర్శిస్తున్నది.

(అసంస్పృష్టమ్) - అని అన్నందువల్ల ఈ దోషాలచేత అనాదికాలంగా, ఇకపై రాబోయే అనంతకాలంలోను స్పృశింపబడనివాడు- భగవానుడు- అని తెలుపబడుతున్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వాభావికేత్యాది) సర్వసాధారణమాయుమ్, ఆశ్రితవిషయమాయుమ్, ఆశ్రితవిరోధి విషయమాయుమ్ -మూన్టు వకైప్పట్ట గుణజ్ఞళై చ్చొల్లుకిఱతు. స్వాభావిక మాకిఱతు- జలత్తుక్కు శైత్యమ్పోలేయుమ్, అగ్నిక్కు ఔష్ణ్యమ్పోలేయుమ్ యావద్ద్రవ్యభావియాయిరుక్కై.

(అనవధికాతిశయ) "ఏకైకగుణావధీప్సయా సదా స్థితాः" ఎన్గిఱపడియే తనిత్తనియే నిస్సీమమాయ్, ఆశ్చర్యావహముమా యిరుక్కై.

(జ్ఞాన) ఈశ్వరజ్ఞానమాకిఱతు- "యో వేత్తి యుగపత్సర్వం ప్రత్యక్షేణ సదా స్వతः" ఎన్గిఱపడియే సర్వకాలముమ్ సర్వవస్తుక్కళైయుమ్ యుగపదేవ సాక్షాత్కరిక్కుమ్ సామర్థ్యమ్, అతావతు- విషమసృష్టియిలే కర్మీభవిత్తిరున్దుళ్ళ అసఙ్ఖ్యాతమాన ఆత్మాక్కళుడైయ స్వరూపభేదత్తైయుమ్, నామభేదత్తైయుమ్ సాక్షాత్కరిక్కుమ్ శక్తి,

(బల) సృష్టమాన సకలపదార్థఙ్గళైయుమ్ స్వసఙ్కల్పైక దేశత్తిలే ధరిక్కుమ్ ధారణసామర్థ్యమ్.

(ఐశ్వర్య) ధృతరాన సర్వాత్మాక్కళైయుమ్ కర్మానుకూలమాక నియమిక్కుమ్ నియమనసామర్థ్యమ్.

(వీర్య) సృష్ట్యాది సకలవ్యాపారఙ్గళైయుమ్ పణ్ణినిన్ఱాల్ అనాయాసరూపమాన అవికారిత్వమ్. "యథా సన్నిధిమాత్రేణ గన్ధः క్షోభాయ జాయతే, మనసో నోపకర్తృత్వా త్తథాసౌ పరమేశ్వరः".

(శక్తి) ప్రవృత్తున్ముఖరాన చేతనర్క్కు శక్తియైక్కొడుత్తు ప్రవర్తిప్పిక్కుమ్ ప్రవర్తకత్వ సామర్థ్యమ్. అఘటితఘటనాసామర్థ్యమాకవుమామ్. జగదుపాదాన శక్తి ఎన్నవుమామ్.

(తేజः) పరాభిభవనసామర్థ్యమ్. "కురూన్ ప్రచ్ఛాదయన్ శ్రియా", "తమేవభాన్త మనుభాతి సర్వమ్". ఇన్ద జ్ఞానాదిషడ్గుణఙ్గళ్ సర్వవిషయమ్.

ఆంధ్రవివరణం - (భావదీపిక)

"స్వాభావిక" - అని అంటూ ప్రారంభమవుతున్న అనంతరప్రయోగం ద్వారా అందటికి ఉపయోగపడే, భక్తుల విషయంలో కార్యకరాలుగా ఉండే మూడు విధాలైన గుణాలను గూర్చి తెలుపుతున్నారు.

(స్వాభావిక) - ఈ గుణాలు స్వాభావికాలుగా ఉండడం అంటే- నీటికి చల్లదనంవలె, అగ్నికి వేడిమివలె, ఆవస్తువు ఉన్నప్పుడు అంతా దాని స్వభావమై ఉండడం.

(అనవధికాతిశయ) - "ఉపర్యుపర్యబ్జభువోఽపి పూరుషాన్ ప్రకల్ప్య తే యే శత మిత్యనుక్రమాత్, గిర స్త్వదేకైక గుణావధీప్సయా సదా స్థితా నోద్యమతోఽతిశేరతే" (స్తోత్రరత్నమ్- 19) (బ్రహ్మాలకు పైన ఇంకా ఇంకా "తే యే శతమ్" అని మాటిమాటికి పఠించడం ద్వారా బ్రహ్మాలను కల్పించి, నీ ఒక్కొక్క గుణం యొక్క అవధిని దర్శించడంలోని కోరికచేత ఎల్లప్పుడు ప్రయత్నిస్తున్న వేదవాక్యాలు, ఆరంభదశనుండి పైకి వెళ్ళలేకపోయాయి) అనే రీతిలో భగవానుని ఒక్కొక్క గుణం అంతు లేనివై, ఆశ్చర్యాన్ని కల్గించేవై ఉండడం.

(జ్ఞాన) - "యో వేత్తి యుగపత్ సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః, తం ప్రణమ్య హరిం శాస్త్రం న్యాయతత్త్వం ప్రచక్ష్మహే" (నాథముని విరచితమైన న్యాయతత్త్వం) (ఎవడు, ఎల్లప్పుడు అన్ని వస్తువులను ఒకే సమయంలో స్వయంగానే తెలిసి కొంటున్నాడో, ఆ హరిని నమస్కరించి న్యాయతత్త్వమనే గ్రంథాన్ని రచిస్తున్నాను) అనే రీతిలో అన్ని కాలాలలోను, అన్ని వస్తువులను, ఒకే సమయంలో చూడ గల్గిన సామర్థ్యం కలవాడై ఉండడం- భగవానుని జ్ఞానగుణం. అంటే- పలు భేదాలను, ప్రకారాలను కల వస్తువులను సృష్టించేటపుడు, సృష్టింపబడిన అంతు లేని ఆత్మలయొక్క స్వరూపభేదాలను, వారివారికి తగిన (నామ) భేదాలను దర్శించగల్గిన శక్తి.

(బల) -బలమంటే- సృష్టించిన అన్ని వస్తువులను తన సంకల్పంలోని సహస్రాంశంతో ధరించగల్గిన ధారణసామర్థ్యం.

(ఐశ్వర్య) -ఐశ్వర్యమంటే - అన్ని ఆత్మలను వారి వారి కర్మలను అనుసరించి అవి ఫలించేటట్లుగా నియమించే సామర్థ్యం.

(వీర్య)- వీర్యమంటే- సృష్టించడం మొదలైన అన్ని కార్యాలను చేసేటపుడు వికారాన్ని పొందకుండా, అవలీలగా చేసే సామర్థ్యం. "యథా సన్నిధిమాత్రేణ గంధః క్షోభాయ జాయతే, మనసో నోపకర్తృత్వాత్ తథాఽసా పరమేశ్వరః" (విష్ణుపురా-1-2-30) (తాను వికారాన్ని పొందకపోయినా, సువాసన తన సమీపంలో ఉన్న మాత్రంతోనే ఏవిధంగా మనస్సుకు వికారాన్ని కలత పొందిస్తుందో, ఆ రీతిలోనే పరమేశ్వరుడు కూడా తాను వికారాన్ని పొందకుండా ఇతరవస్తువులను వికారాన్ని పొందేటట్లు చేస్తాడు) అని శ్రీవిష్ణుపురాణంలో కూడా ఇది చెప్పబడింది కదా !

(శక్తి) - శక్తి అంటే ప్రవృత్తికి. అంటే- కార్యనిర్వహణానికి ఉన్ముఖుడైన జీవునకు దానికి తగిన సామర్థ్యాన్ని ఇచ్చి, ప్రవర్తింపజేసే ప్రవర్తకత్వ సామర్థ్యం. ఇతరులు చేయడానికి సాధ్యం కానివానిని సులభంగా చేయగల సామర్థ్యం- అఘటితఘటనా సామర్థ్యమనికూడా చెప్పవచ్చు. లోకరూపంలో పరిణమించి, లోకానికి ఉపాదానకారణమవుతున్న శక్తి- అని కూడా చెప్పవచ్చు.

(తేజః) - తేజస్సు అంటే - ఇతరులను నియమించే శక్తి. "జ్యోతింష్యాదిత్యవత్ రాజన్! కురూన్ ప్రచ్ఛాదయన్ శ్రియా" (భారత-ఉద్యో-94-45) (శ్రీకృష్ణభగవానుడు కౌరవులను తన తేజస్సుతో, సూర్యుడు మిగిలిన జ్యోతిస్సులనువలె మసకబారేటట్లు, వెలవెల పోయేటట్లుచేశాడు) అని మహాభారతంలోను, "న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః, తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వ మిదం విభాతి" (కఠ-2-5) (ఆ పరమపురుషునివద్ద సూర్యుడు ప్రకాశించడం లేదు; చంద్రుడు, నక్షత్రాలు ప్రకాశించడం లేదు; విద్యుత్తు కూడా ప్రకాశించడం లేదు. ఇక, ఈ అగ్నినిగూర్చి చెప్పవలసినది ఏమున్నది? ప్రకాశించే అతనిని అనుసరించియే అన్నీ ప్రకాశిస్తున్నాయి. అతని ప్రకాశంచేతనే ఇవి అన్నీ భాసిస్తున్నాయి) అని కఠోపనిషత్తులో కూడా వివరింపబడింది. ఈ ఆఱు గుణాలు అన్ని వస్తువులకు సామాన్యంగా ఉపకరించే గుణాలు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి సర్వోత్కృష్టనుక్కు ఆశ్రితవిషయమాక అనన్తరమ్ పన్నిరణ్డు గుణమ్ శొల్లుకిఱార్.

(సౌశీల్య) శీలమావతు- మహతో మన్దైస్సహ వీరద్వేణ సంశ్లేషస్వభావత్వమ్. సౌశీల్యమావతు- అన్ద మహత్వమ్ తిరువుళ్ళత్తిలుమిన్నిక్కే యిరుక్కై. "ఆత్మానం మానుషం మన్యే".

(వాత్సల్య) ఆశ్రితగతమాన దోషముమ్ గుణమాయ్ త్తోన్రుమ్ ప్రేమమ్. అతావతు- ఆశ్రితరుడైయ దోషత్తై త్తన్ పేఱాక ప్పోక్కి స్వగుణజ్ఞళాలే ధరిప్పిక్కై. "శెయ్‌త కున్రమ్ నన్రమాకవే" కొణ్డు, "పాలే పోల్ శీరిల్" ధరిప్పిక్కై. అతావతు -అద్యజాతమాన వత్సత్తిన్పక్కల్ ధేనువిరుక్కుమ్బడి. "గోపాలత్వం జుగుప్సితమ్".

(మార్దవ) ఇతు రూపగుణమాయిరుక్క, ఆత్మగుణప్రకరణమాకైయాలే మానసమార్దవత్తై నినైక్కిఱతు. అతావతు- ఆశ్రితవిశ్లేషత్తై ప్పొఱుక్కమాట్టాత మెన్మై. "సంస్మరామ్యస్య వాక్యాని", "అనిద్ర స్సతతం రామ:".

(ఆర్జవ) సంశ్లేషార్థమాక త్తన్నుడైయ మనోవాక్కాయజ్ఞళ్ ఏకరూపమాయిరుక్కై. అతావతు- అవర్‌కళుడైయ శైవ్యక్కేడే శైవ్యాయ్ విళుమ్బుడితాన్ శెవ్వియనాకై.

(సౌహార్ద) "సు -శోభనం, శంసతీతి సుహృత్" ఎన్ఱు ఆశ్రితరుడైయ సన్నిధియోడు, అసన్నిధియోడు వాశియఱ అవర్‌కళుడైయ సర్వమజ్ఞళజ్ఞళైయుమ్ అన్వేషియానిక్కై.

(సామ్య) జాతిగుణవృత్తాదికళాలుణ్డాన తాళ్‌వు ఏన్రజ్ఞళైప్పారాతే ఆభిముఖ్యమే హేతువాక ఆశ్రయణీయత్వే సమనాయిరుక్కై. "గుహేన సహిత:", "శబర్యా పూజిత:".

(కారుణ్య) స్వార్థనిరపేక్షమాక ప్పరదు:ఖాసహిష్ణుత్వమ్. "భృశం భవతి దు: ఖిత:", "స్త్రీ ప్రణష్టేతి కారుణ్యమ్".

(మాధుర్య) స్వరూపరూపగుణవిభూతికళాలే సర్వతోముఖమాన సారస్యమ్. హన్తం ప్రవృత్త నావాలుమ్ రసావహనాయిరుక్కై. "అసూర్యమివ సూర్యేణ నివాతమివ వాయునా, కృష్ణేన సముపేతేన జహర్షే భారతం పురమ్", "ఏహ్యేహి పుల్లామ్బుజపత్రనేత్ర", "సర్వగన్ధ స్సర్వరస:".

(గామ్భీర్య) ఆశ్రితర్‌క్కు చ్చెయ్యవినైత్తిరుక్కుమవై ఒరువరాల్ ఫరిచ్ఛేదిక్క వొణ్ణాతిరుక్కై. అతాకిఱతు- తన్నుడైయ కొడైయిన్ శీర్మైయైయుమ్, కొళ్ళుకిఱవన్ శిఱుమైయైయుమ్ పారాతే యిరుక్కైయుమ్, ఎల్లామ్ శెయ్‌తాలుమ్ ఒన్ఱుమ్ శెయ్యాతానాయిరుక్కై. "య ఆత్మదా బలదా", "ఉన్నడియార్‌క్కెన్ శెయ్‌వన్ ఎన్ఱే యిరుత్తి నీ".

(ఔదార్య) ఆశ్రిరుడైయ అపేక్షితజ్ఞళై త్తానిరన్దుకొడుక్కై. "స సర్వానర్థినో దృష్ట్వా సమేత్య ప్రతినన్ద్య చ", "ఉదారా స్సర్వఏవై తే".

(చాతుర్య) ఆశ్రితరుడైయ దోషఙ్గళై పురుషకారభూతైయాన పిరాట్టి యుటి యాతపడి మట్రైక్కై. ఆశ్రితర్ తన్నుడైయ రక్షణత్తిలే అతిశఙ్కై పణ్ణినాల్ అవ్వతిశఙ్కైయై ప్పోక్కి రక్షిక్కై- ఎన్నవుమామ్. "సమ్పూర్ణం దశ యోజనమ్, బిభేద చ పునస్సాలాన్".

(స్థైర్య) ప్రత్యూహశతఙ్గళుణ్డానాలుమ్ ఆశ్రితరక్షణప్రతిజ్ఞైయిల్ కుట్రైయా తొళ్గైకై. మహారాజప్రభృతికళ్ అనేకర్ విరోధిక్కచ్చెయ్తేయుమ్ "న త్యజేయం కథఞ్చన" ఎన్దానితే. ఆక, ఇప్పన్నిరణ్డు గుణఙ్గళుమ్ ఆశ్రితవిషయమ్.

ఆంధ్రవివరణం - భావదీపిక

ఈ విధంగా మిగిలిన గుణాలకంటే ప్రాముఖ్యాన్ని కల్గిన, పూర్వం తెలుపబడిన ఆఱు గుణాలను కల ఈశ్వరునకు, భక్తులకే ఉపయోగపడే పన్నెండు గుణాలను ఇకపై ప్రస్తుతిస్తున్నారు.

(సౌశీల్య) - శీలమంటే - "మహతో మందైస్సహ నీరంధ్రేణ సంశ్లేషస్వభావత్వం శీలమ్" (శీలమంటే- గొప్పవాడు చాలా తక్కువవానితో ఏ తేడా లేకుండా కలసి మెలసి వర్తించే స్వభావం) అనే రీతిలో గొప్పవాడు చాలా తక్కువ వానితో కలసి మెలసి వర్తించే స్వభావం. సౌశీల్యమంటే- ఆ గొప్పతనాన్ని గూర్చి తన మనస్సులో కూడా భావించకపోవడం (ఏ తేడా లేకుండా నేను వీరితో ప్రవర్తిస్తున్నానని మనస్సులో భావించకపోవడం) "అబ్రవీత్ త్రిదశశ్రేష్ఠాన్ రామో ధర్మభృతాం వరః, ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్" (రామా-యుద్ధ-120-11) (నేను, నన్ను మానవునిగాను, దశరథుని పుత్రుడైన రామునిగాను భావిస్తున్నాను - అని ధర్మాత్ములలో గొప్పవాడైన రాముడు దేవశ్రేష్ఠులను ఉద్దేశించి పలికాడు) అనే రీతిలో శ్రీరామునివద్ద ఈ గుణం గొప్పగా వెల్గుతున్నది.

(వాత్సల్య) వాత్సల్యమంటే - భక్తుల వద్ద గల దోషాలు గుణాలుగా తోచే ప్రేమ. దాని ఫలంగా భక్తుల దోషాన్ని తన కార్యంగా భావించి పోగొట్టి తన గుణాలతో వారిని ధరించేటట్లు చేస్తున్నాడని భావం. తిరుచ్చందవిరుత్త ప్రబంధంలో 11వ పాశురంలో "శెయ్ద కుఱ్ఱమ్ నఱ్ఱమాకవేకొళ్" (చేసిన దోషాలను గుణాలుగానే గ్రహించు) అని పల్కినట్లుగా చేసినవారి దోషాన్ని గుణంగానే గ్రహించి, పెరియ తిరువన్దాదిలో 58వ పాశురంలో పల్కినట్లుగా "పాలేపోల్ శిరిల్ పழుత్తొழిన్దేన్" (పాలవలె భోగ్యాలైన కల్యాణగుణాలలో పండిపోయాను) అనే రీతిలో తన గుణాలతో

ధరించేటట్లు చేసే స్వభావం. అపుడే ఈనిన గోవు లేగ దూడపట్ల ఈ గుణాన్ని ప్రదర్శించడంవల్ల దీనికి వాత్సల్య మనే పేరు కల్గింది- అని పెద్దలంటారు- "గోపాలత్వం జుగుప్సితమ్" (గర్హించదగిన గోపాలత్వాన్ని భగవానుడు పరిగ్రహించాడు) అని శ్రీకృష్ణావతారంలో ఈ గుణం చాలా ప్రకాశించింది.

(మార్దవ) - అంటే- మృదుత్వం. ఇది తిరుమేనిలోని గుణమైనా, ఇక్కడ ఆత్మస్వరూపంయొక్క గుణాలతో చేర్చి పఠింపబడడం వల్ల, ఇక్కడ మనస్సులో ఉండే సౌకుమార్యాన్ని తెల్పుతున్నది. అంటే- భక్తులను విశ్లేషిస్తే సహించలేకుండా ఉండడం. "సంస్మరామ్యస్య వాక్యాని ప్రియాణి మధురాణి చ, హృదయాన్యమృత కల్పాని మనఃప్రహ్లాదనాని చ" (రామా-ఆరణ్య-16-39) (ప్రియం గాను, తీయగాను, హృదయంనుండి వ్యక్తమవుతున్నవి గాను, అమృతసమానాలు గాను, మనస్సును ఆనందింప జేసేవిగాను ఉండే ఈ భరతుని వాక్యాలను స్మరిస్తున్నాను) అనే రీతిలో భరతుని విషయంలో శ్రీరాముడు ఈ గుణాన్ని ప్రదర్శించాడు. "అనిద్ర స్సతతం రామః సుప్తోఽపి చ నరోత్తమః, సీతేతి మధురాం వాణీం వ్యాహరన్ ప్రతిబుద్ధ్యతే" (రామా-సుందర- 36-44) (సీతకు దూరమైన శ్రీరాముడు ఎల్లప్పుడు దుఃఖాన్ని పొందినవాడై ఉన్నాడు. నరశ్రేష్ఠుడైన అతడు నిద్రించినప్పుడుకూడా "సీతా!" అని ఈమె పేరును ఉచ్చరిస్తూ నిద్రలేస్తున్నాడు) అనే రీతిలో సీతావిషయంలో కూడా ఈ గుణాన్ని ప్రదర్శించాడు.

(ఆర్జవ) - ఆర్జవమంటే -ఋజుత్వం. ముక్కుసూటితనం. అంటే- ఇతరులు త్రికరణాలు ఏకరూపంలో లేకపోయినా, వారిని ఋజువుగా ప్రవర్తింపజేసేటట్లు తాను ఋజుత్వంతో ఉండడం.

(సౌహార్ద) - మంచిని కోరేవాడు - అని అర్థం. "సుహృత్" అనబడే వాడు స్నేహితుడు. అతని స్వభావం సౌహార్దం. భక్తులు సమక్షంలో ఉన్నపుడు, లేనపుడు సమానంగా వారికి అన్ని శుభాలను అన్వేషించి ఇవ్వడం.

(సామ్య) - సామ్యమంటే - జాతి, గుణం, వర్తనం మొదలైనవానిలోని తారతమ్యాలను గమనించకుండా, భక్తులు తనపట్ల అభినివేశాన్ని పొందడమే కారణంగా చేసికొని, వారు తనను ఆశ్రయించే విషయంలో సముడై ఉండడం. "గుహేన సహితో రామో లక్ష్మణేన చ సీతయా" (రామా-బాల-1-30) (శ్రీరాముడు గుహునితో, లక్ష్మణునితోను, సీతతోను కూడినవాడయ్యాడు) "శబర్యా పూజితః సమ్యక్ రామో దశరథాత్మజః" (రామా-బాల-2-58) (దశరథకుమారుడైన

శ్రీరాముడు శబరిచేత చక్కగా పూజింపబడ్డాడు) అని శ్రీరామాయణంలో గుహుని పట్ల, శబరిపట్ల ఈ గుణాన్ని ప్రదర్శించాడు.

(కారుణ్య) - కారుణ్యమంటే - "స్వార్థనిరపేక్షపరదుఃఖాసహిష్ణుత్వమ్" (తనకు ప్రయోజనాన్ని ఎదురు చూడకుండా, ఇతరుల దుఃఖాన్ని చూచి సహించలేని స్వభావం దయ) అని శ్రీభాష్యాదులలో ఈ గుణంయొక్క లక్షణం చెప్పబడింది. "**వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః, ఉత్సవేషు చ సర్వేషు పితేవ పరితుష్యతి**" (రామా-అయో-2-40) (శ్రీరాముడు మానవుల దుఃఖాలలో వారికంటే ఎక్కువగా దుఃఖిస్తున్నాడు. వారి ఉత్సవాలన్నింటిలో వారి తండ్రివలె సంతోషిస్తున్నాడు) అని, "**ఇయం సా యత్కృతే రామశ్చతుర్భిః పరితప్యతే, కారుణ్యేనానృశంస్యేన శోకేన మదనేన చ, స్త్రీ ప్రణష్టేతి కారుణ్యాత్ ఆశ్రితేత్యానుశంస్యతః, పత్నీ నష్టేతి కారుణ్యాత్ ప్రియేతి మదనేన చ**" (రామా-సుందర-5-49,50) (ఎవరికోసం శ్రీరాముడు కరుణ, జాలి, శోకం, కామం- అనే నాల్గింటివల్ల గొప్పగా తపిస్తున్నాడో, ఆ సీత ఈమెయే. శ్రీరాముడు, ఒక స్త్రీ అపహరింపబడింది- అనే కరుణవల్ల, ఈమె నన్ను ఆశ్రయించినది కదా- అనే జాలివల్ల, నా భార్య నష్టమైనది -అనే శోకంవల్ల, నా ప్రేయసి అపహరింపబడింది - అనే కామం వల్ల బాధపడుతున్నాడు.) అని శ్రీరామాయణంలో ఈ గుణాన్ని చాలా గొప్పగా శ్రీరామచంద్రుడు చూపించాడు.

(మాధుర్య) మాధుర్యమంటే తీయనిదనం. అంటే- స్వరూప రూపగుణ విభూతులు- అనే అన్నిటిచేత మధురంగా ఉండడం. ఒకడు తనను చంపాలని ప్రయత్నించినా, అతనికి కూడా మాధుర్యాన్ని కల్గించడం- ప్రియంగా ఉండడం. "**ఏహ్యేహి పుల్లాంబుజపత్రనేత్ర! నమోఽస్తు తే దేవవరాప్రమేయ, ప్రసహ్య మాం పాతయ లోకనాథ! రథోత్తమాత్ భూతశరణ్య ! పంక్ష్యే**" (భారత-భీష్మపర్వ- 59-98) (వికసించిన తామరరేకులవంటి తిరునేత్రాలను కలవాడా! రా రా! సమస్త ప్రాణులకు శరణ్యుడైనవాడా! యుద్ధంలో నన్ను ఈ గొప్ప రథం నుండి బలాత్కారంగా కిందకు పడవేయి. లోకనాథా ! దేవతాశ్రేష్ఠా !, ఇంతటివాడవు అని పరిచ్ఛేదించడానికి సాధ్యం కానివాడా ! నీకు నమస్కారం) అని మహాభారతం భీష్మపర్వంలో భీష్ముని విషయంలో దీనిని గమనించవచ్చు. "**అసూర్య మివ సూర్యేణ నివాతమివ వాయునా, కృష్ణేన సముపేతేన జవ్యాషే భారతం పురమ్**" (సూర్యుడు లేనిచోట సూర్యుడు ఉదయించినట్లుగా, గాలి లేనిచోట గాలి వీచినట్లుగా, శ్రీకృష్ణుడు వచ్చినపుడు భారతరాజధాని ఆనందించింది) అని అందటికి మధురంగా ఉంటాడని తెలుపబడింది. "**సర్వగంధః సర్వరసః**" (ఛాందో-3-14-2) (పరమాత్మ అన్ని

గంధాలను కలవాడు, అన్ని రసాలను కలవాడు) అని ఉపనిషత్తులలోను ఇతడు మాధుర్యమే మూర్తీభవించినట్లుగా చెప్పబడింది.

(గాంభీర్య) గాంభీర్యమంటే -భక్తులకోసం ఇతడు చేయదలచినవానిని గూర్చి ఇంత అని తెలియడానికి ఎవరికీ సాధ్యం కాకుండా ఉండడం. అంటే- తాను ఇచ్చే దానం యొక్క గొప్పతనాన్ని, ఇచ్చేవాని తక్కువదనాన్ని చూడకుండా ఇవ్వడం. అన్నీ చేసినా ఏమీ చేయనివానివలె ఉండడం. **"య ఆత్మదా బలదాः"** (యజు-కాఠక-5-36) (ఏ పరమపురుషుడు తనను అనుగ్రహించి, తనను అనుభవించడానికి తగిన బలాన్ని కూడా ఇస్తున్నాడో) అని వేదంకూడా ఈ గుణాన్ని వివరించింది. **"ఉన్నడియార్క్కు ఎన్ శెయ్‌వన్? ఎన్ఱే ఇరుత్తి నీ"** (పెరియతిరువన్దాది-53) (నీ భక్తులకు ఇంకా ఏమేమి చేయగలను? అని భావిస్తూ ఉంటావు) అని అన్నారు, ఆళ్వార్లు కూడా.

(ఔదార్య) - ఔదార్యమంటే - భక్తుల మనోరథాలను తానే అడిగి ఇవ్వడం. **"అథ మధ్యమకక్ష్యాయాం సమాగచ్ఛత్ సుహృజ్జనైः, స సర్వానర్థినో దృష్ట్వా సమేత్య ప్రతినంద్య చ"** (రామా-అయో- 16-27) (ఆ శ్రీరాముడు యాచించేవారిని చూచి, వారికి ఎదురేగి, ఆనందింపజేసి, తరువాత గృహం నడుమ భాగంలో ఉండే స్నేహితులతో కలిశాడు) అని శ్రీరామాయణంలోను, **"ఉదారా స్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్"** (గీత-7-18) (వీరు అందఱు ఉదారులే. జ్ఞాని అయితే నాకే ఆత్మ- అంటే- ధారకుడు అని నా సిద్ధాంతం) అని భగవద్గీతలోను ఈ గుణం చూపబడింది.

(చాతుర్య) - చాతుర్యమంటే- భక్తుల దోషాలను పిరాట్టి (లక్ష్మీదేవి) కూడా తెలియని రీతిలో మఱుగుపరచే సామర్థ్యం. లేక, భక్తులను రక్షించే సామర్థ్యంలో సందేహాన్ని పొందితే ఆ సందేహాన్ని పోగొట్టి రక్షించడం. **"ఉత్స్మయిత్వా మహా బాహుः ప్రేష్య చాస్థి మహాబలः, పాదాంగుష్ఠేన చిక్షేప సంపూర్ణం దశ యోజనమ్"** (రామా-బాల- 1-65) (గొప్ప బలాన్ని కలవాడు, విశాలమైన బాహువులను కలవాడైన శ్రీరాముడు చిఱునవ్వు నవ్వి ఆ దుందుభియొక్క ఎముకల పోగును చూచి, పది యోజనాల దూరానికి ఆవలివైపున పడేటట్లు దానిని తన కాలి బొటనవేలితో ఎగురగొట్టాడు), **"బిభేద చ పునస్సాలాన్ సప్తైకేన మహేషుణా, గిరిం రసాతలం చైవ జనయన్ ప్రత్యయం తదా"** (రామా-బాల-1-66) (దుందుభియొక్క ఎముకల పోగును ఎగురగొట్టిన తరువాత, ఇంకా సుగ్రీవునకు నమ్మిక కలుగడంకోసం, ఏడు

సాలవృక్షాలను, పర్వతాన్ని, రసాతలాన్ని ఒక గొప్ప బాణంతో శ్రీరాముడు పగుల గొట్టాడు) అని సుగ్రీవుని విషయంలో ఈ గుణాన్ని శ్రీరాముడు ప్రదర్శించాడు కదా!

(స్థైర్య) - స్థైర్యమంటే -స్థిరంగా ఉండడం. అంటే- వేయి ఆటంకాలు వచ్చినా, భక్తులను కాపాడతాను- అనే గొప్పతనం పాడుకాకుండా ఉండడం. సుగ్రీవుడు మొదలైనవారు తన అభిప్రాయానికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని పల్కినపుడు కూడా, "మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన, దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేతదగర్హితమ్" (స్నేహితుని భావంతో నన్ను సమీపించిన ఈ విభీషణుని ఏ రీతిలోను విడచిపెట్టను. అతని వద్ద దోషం ఉంటే ఉండనీ. ఉండాలి కూడా. ఇతనిని నేను స్వీకరించడం సత్పురుషులకు నిందించదగినది కాదు, సమ్మతించదగినదే) అని విభీషణుని విషయంలో దీనిని చూపించాడు కదా శ్రీరాముడు. ఈ రీతిలో ఈ పన్నెండు గుణాలు భక్తులకోసం ఏర్పడినవి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనన్తరమ్ మూన్ను గుణమ్ ఆశ్రితప్రతిపక్షవిషయమ్.

(ధైర్య) ఎతిరియై మతియాతొళిలై. లఙ్కైయిలే రావణనుమ్ బలముమెల్లామ్ కుఱి యళియాతిరుక్కచ్చెయ్‌తే అవన్ తమ్బియై క్కడఱ్కైయిలే లఙ్కా రాజ్యత్తుక్కు రాజావాక అభిషేకత్తై ప్పణ్ణువిక్కై. 'అబ్దిం న తేరిథ". మూలబలమ్ సన్నిహితమాన వన్ను పెరుమాళుడైయ తిరువుళ్ళమ్ పూర్వరక్షణత్తిఱ్కాట్టిల్ ఒరు వికృతియన్ఱియిలే యిరున్దపడియై చ్చొల్లినారకవుమామ్.

(శౌర్య) పరబలత్తిలే శెన్ఱు పుకుమ్బోతు స్వబలమ్బోలే శెన్ఱు పుకుకైయుమ్; "ఛిన్నం భిన్నం శరైర్దగ్ధమ్" ఎన్గిఱపడియే ప్రహర్తా వాకైయుమ్.

(పరాక్రమ) శారికై వరుమ్బోతు కైయుమ్ విల్లుమాయ్ సఞ్చరిక్కుమ్ సఞ్చారత్తిలే ఎతిరికళ్ తువక్కుణ్డు, శత్రు- ఎన్ఱటియ మాట్టాతపడి సఞ్చరిక్కై. "ప్రహర్తారం శరీరేషు".

ఆంధ్రవివరణం - భావదీపిక

తరువాత చెప్పబోయే మూడు గుణాలు భక్తుల విరోధులను లక్ష్యంగా కల్గినవి.

(ధైర్య) - ధైర్యమంటే -శత్రువులను ఒక వస్తువుగా లెక్కించకపోవడం. లంకలో రావణుడు, అతని సేనలు ఇంకా ఏమాత్రం నశింపబడకపోయినా, అతని తమ్ముడు విభీషణుని, సముద్రానికి ఈవలి తీరంలోనే లంకారాజ్యానికి ప్రభువుగా పట్టాభి

షేకాన్ని చేశాడు కదా శ్రీరాముడు. "అబ్ధిం న తేరిథ న జిగ్యిథ రాక్షసేంద్రం నైవాస్య జజ్ఞిథ యదా చ బలాబలం త్వమ్, నిస్సంశయ స్సపది తస్య పదేఽభ్యషించ: తస్యామజం కథమిదం హి విభీషణం చ" (అతిమానుషస్తవమ్-24) (స్వామీ! నీవు సముద్రాన్ని దాటనే లేదు. రాక్షసప్రభువును జయించనేలేదు. అతని బలాబలాలను గూర్చి కూడా తెలియలేదు. అయినా, అతని తమ్ముడైన విభీషణుని వెంటనే ఏవిధంగా అతని స్థానంలో ఏ సందేహం లేకుండా అభిషేకించావో ! చెప్పు) అని అంటూ ఈ గుణాన్ని కూరేశులు అనుభవించారు కదా !

శ్రీరామునితో రావణుని మూలబలసేన సముద్రంవలె అంతా ఒకటిగా చేరి, తలపడినపుడు, అతడు దానికి ముందున్న స్థితి కంటే ఏవిధమైన మార్పును మనస్సులో పొందకపోవడాన్ని ఈ గుణానికి ఉదాహరణంగా గ్రహించవచ్చు.

(శౌర్య) - శౌర్యమంటే -శత్రువులసేనలోపలకు ప్రవేశించేటపుడు తన సేనలో ప్రవేశించేటట్లుగా ఉండే శూరత్వం. "ఛిన్నం భిన్నం శరైర్దగ్ధం ప్రభగ్నం శస్త్రపీడితమ్, బలం రామేణ దదృశు ర రామం శీఘ్రకారిణమ్" (రామా-యుద్ధ-94-22) (రాక్షససేన బాణాలతో ఖండింపబడి, బద్దలు చేయబడి, దహింపబడి, బాగా భిన్నం చేయబడి, శస్త్రాలచేత ఆయుధాలచేత బాగా పీడింపబడి ఉండడాన్ని అందఱు గమనించారు. కాని, మిక్కిలి వేగంగా యుద్ధాన్ని చేసే శ్రీరాముని (అతని వేగాతిశయంవల్ల) చూడలేకపోయారు) అనే రీతిలో శత్రువుల సేనను చెదఱగొట్టే స్వభావం- అని కూడా చెప్పవచ్చు.

(పరాక్రమ) - పరాక్రమమంటే -ఇతరులను జయించగలిగే స్వభావం. అంటే- యుద్ధరంగంలో చేతిలో ధనుర్బాణాలను దాల్చివచ్చేటపుడు సంచరించే సంచారంలో కూడా శత్రువులు అభినివేశాన్ని పొంది, "ఇతడు శత్రువు" అని తెలియలేని రీతిలో సంచరించడం. "ప్రహర్తారం శరీరేషు న తే పశ్యంతి రాఘవమ్, ఇంద్రియార్థేషు తిష్ఠంతం భూతాత్మాన మివ ప్రజా:" (రామా-యుద్ధ-94-23) (తమ శరీరంలో ప్రహరించే రాఘవుని ఆ రాక్షసులు చూడలేకపోయారు. ఏవిధంగా అంటే- ఇంద్రియాలను అనుభవించే పంచభూతాత్ముడైన జీవాత్మను మానవులు దర్శించలేనట్లుగా) అని ఈ విషయం శ్రీరామాయణంలో తెలుపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సత్యకామ) అనన్తరమ్, ఆశ్రితవిషయమాయుమ్, ఉపేయవిషయమాయుమ్, ఉపాయవిషయమాయుమిరుక్కుమ్ నాలు గుణజ్గళుమ్ శొల్లుకిఱతు. నిత్యమాన

కామ్యజ్ఞళై యుడైయవనెన్నపడి. అతావతు- ఆశ్రితర్క్కు అనుభావ్యమాన గుణజ్ఞళైయుమ్, విభూతియైయుమ్ శొల్లుకిఱతు. "కామ్యన్త ఇతి కామాः". ఆశ్రితరక్షణవిషయమాన మనోరథమ్ కామమెన్గిఱతు. అతు- అప్రతిహతమా యిరుక్కై- ఎన్నుమామ్.

(సత్యసఙ్కల్ప) అపూర్వమాన భోగ్యజ్ఞళై సఙ్కల్పిత్తు అనుభవిక్కుమిడత్తిల్ అమోఘమాయిరుక్కై, "కాణ వారాయ్" ఎన్ఱిరుక్కుమవర్కళుక్కు క్కణ్ణాలే కణ్డనుభవిప్పిక్కైక్కు దేవమనుష్యాద్యవతార సఙ్కల్పమ్ అప్రతిహతమాయిరుక్కు మెన్నుమామ్,

(కృతిత్వ) ఆశ్రితరపేక్షితమ్ పెఱ్ఱాల్ లాభమ్ తన్నతాయిరుక్కై. "అభిషిచ్య చ లఙ్కాయామ్". ఇవర్కళుడైయ కర్తవ్యజ్ఞళై త్తానేటిట్టుక్కొణ్డు. శెయ్కై- ఎన్నవుమామ్. ఆదికర్మణి క్తిన్నన్తः.

(కృతజ్ఞతా) ఒరు కాల్ శరణమెన్ఱ ఉక్తిమాత్రత్తాలే పిన్బు శెయ్యుమ్ కుఱ్ఱమ్ పారాతే అత్తైయే నినైత్తిరుక్కై ఆశ్రితవిషయత్తిల్ తాన్ శెయ్తవఱ్ఱై యొழిన్దు అవర్కళ్ శెయ్తవఱ్ఱైయే నినైత్తిరుక్కై- ఎన్నవుమామ్. ఆశ్రితర్క్కెల్లామ్ శెయ్తాలుమ్, అత్తై మఱన్దు అవర్కళ్ శెయ్తతై యొழియ త్తాన్ శెయ్యాతవఱ్ఱైయే నినైత్తిరుక్కై- ఎన్నవుమామ్. "శిరసా యాచత స్తస్య వచనం న కృతం మయా".

(అపజ్ఞేయకల్యాణగుణగణౌఘమహార్ణవమ్) ఎన్నుడైయ మనస్సుక్కు గోచరమాయిరుప్పన శిల కల్యాణగుణజ్ఞళ్ శొల్లప్పట్ట ఇత్తనై. అనుక్తమాన గుణజ్ఞళ్ ఒరు మహార్ణవత్తిల్ జలపరమాణువుక్కు సంఖ్యెయుణ్డాకిలాయ్త్తు, భగవద్గుణ జ్ఞళుక్కుమ్ సంఖ్యెయుణ్డావతు. "వర్షాయుతైర్యస్య గుణా న శక్యాः", "చతుర్ముఖా యుర్యది కోటివక్త్రः'.

ఆంధ్రవివరణం- (భావదీపిక)

ఇక, భక్తుల విషయంగాను, ఉపాయవిషయంగాను, ఉపేయవిషయంగాను ఉండే నాల్గు గుణాలు తెలుపబడుతున్నాయి.

(సత్యకామ)-నిత్యమైన కామాలను కలవాడని అర్థం."కామ్యంత ఇతి కామాः" (కోరబడుతున్నాయి కనుక కామాలని అనబడుతున్నాయి) అనే వ్యుత్పత్తిద్వారా భక్తులచే అనుభవింపబడే గుణాలను, విభూతులను కామశబ్దం తెల్పుతున్నది.

(సత్యసంకల్ప) - సత్యసంకల్పత్వమంటే- భక్తులకు వారు ఏనాడూ అనుభవించని భోగ్యవస్తువులను సంకల్పమాత్రంతోనే సృష్టించి, వారిని వాటిని అనుభవింపచేసే విషయంలో ఏ అడ్డు లేకుండా ఉండడం. వ్యర్థం కాని సంకల్పాన్ని కలవాడని భావం. **"కాణ వారాయ్ ఎన్నెన్ను కణ్ణుమ్ వాయుమ్ తువర్ న్దు"** (తిరువాయ్-8-5-2) (స్వామీ! దర్శించేటట్లు వేంచేయాలి - అని బాధపడి కళ్ళు, నోరు ఎండిపోయి నొప్పిపుట్టి) అని ఇతనిని దర్శించాలని ఆశపడే భక్తులకు దేవుడుగా, మానవునిగా అవతరించే సంకల్పం అడ్డు లేనిదిగా ఉండడం- అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు.

(కృతిత్వ) - కృతిత్వం అంటే- ఆశ్రితుల కార్యం చేయడం తన ప్రయోజనంగా భావించడం. **"అభిషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రం విభీషణమ్, కృతకృత్య స్తదా రామో విజ్వరః ప్రముమోద హ"** (రామా-బాల-1-85) (లంకలో రాక్షసరాజుగా విభీషణుని అభిషేకించి, తన కార్యాన్ని పూర్తిచేసి కృతకృత్యుడైన రాముడు అపుడే చింతను తొలగినవాడయ్యాడు) అనే రీతిలో విభీషణుని కార్యాన్ని చేయగానే తన కార్యం చేసినట్లుగా శ్రీరాముడు ఆనందించాడు కదా. భక్తుల కార్యాలను, తనపై ఆరోపించుకొని, వాటిని నిర్వహించడం అని కూడా చెప్పవచ్చు.

(కృతజ్ఞతా) - కృతజ్ఞత అంటే - చేసిన మంచిని మఱువకుండా ఉండడం. అంటే- భక్తులు ఒక పర్యాయం నీవే రక్షకుడవని పల్కితే, తావన్మాత్రంతోనే వారు తరువాత చేసే దోషాలను లెక్కించకుండా, శరణు పొందిన విషయాన్నే భావించడం. భక్తుల కోసం తాను చేసిన సత్కార్యాలను లెక్కించకుండా, వారు చేసిన అత్యల్పమైన అనుకూల కార్యాలనే గొప్పగా భావించడం- అని కూడా చెప్పవచ్చు. భక్తులకు అన్నీ చేసినా, మొదట **"శరణ"** మని పల్కిన మాటనే స్మరించి, మనస్సులో ఏమీ చేయనట్లు బాధపడడం- అని కూడా చెప్పవచ్చు. భక్తులకు తాను అన్నీ చేసినప్పటికీ, దానిని మఱచి, వారు చేసిన దుష్కార్యాలను లెక్కించకుండా, తాను చేయవలసిన హితాన్నే భావించడం- అని కూడా చెప్పవచ్చు. **"తం తు మే భ్రాతరం ద్రష్టుం భరతం త్వరతే మనః, మాం నివర్తయితుం యోఽసౌ చిత్రకూటముపాగతః, శిరసా యాచత స్తస్య వచనం న కృతం మయా"** (రామా-యుద్ధ-124-19) (నన్ను తిరిగి తీసికొని పోవాలని ఎవడు చిత్రకూటానికి వచ్చాడో, ఆ నా తమ్ముడు అయిన భరతుని చూడాలని నా మనస్సు త్వరపడుతున్నది. తలతో యాచించిన అతని మాటను నేను పూర్తిచేయలేకపోయాను కదా !) అని భరతుని విషయంలో ఈ గుణం ప్రదర్శింపబడింది.

(ఆది) ఈ గుణాలకు ఒక అంతం లేనందువల్ల "మొదలైన" అని అంటున్నారు.

(అసంఖ్యేయ కల్యాణగుణ గణౌఘమహార్ణవమ్) - నా మనస్సుకు తోచిన ఏవో కొన్ని గుణాలను పలికాను తప్ప, చెప్పని గుణాలకు ఒక లెక్క అనేది లేదు. "ఒక పెద్ద జలాశయంలో ఉండే జలపరమాణువులకు లెక్క ఉంటే, భగవానుని గుణాలకు లెక్కఉండవచ్చు" అనే భావాన్ని "గుణార్ణవ" శబ్దప్రయోగంతో తెల్పు తున్నారు. "వర్షాయుతైర్యస్య గుణా న శక్యా వక్తుం సమేతైరపి సర్వలోకైः, మహాత్మనः శంఖచక్రాసిపాణేः విష్ణోः జిష్ణోः వసుదేవాత్మజస్య" (భారతం-భీష్మపర్వం- కర్ణ వాక్యమ్), (మహాపురుషుడు, శంఖం చక్రాల, ఖడ్గం మొదలైనవానిని చేతిలో దాల్చినవాడు, సర్వవాపి, జయశీలుడు, వసుదేవునికుమారుడు అయిన ఎవని గుణాలు పదివేల సంవత్సరాల పాటు అన్నిలోకాలు కలిసినా స్తుతించలేరో) అని, "చతుర్ముఖాయుర్యకోటివక్త్రో భవేన్నరः క్వాపి విశుద్ధచేతాः, స తే గుణానామయుతైక దేశమ్ వదేన్నవా దేవవర! ప్రసీద" (పలు బ్రహ్మల ఆయుస్సును కలవాడై, కోట్ల సంఖ్యలోని నోళ్ళను కలవాడై, చాలాశుద్ధమైన మనస్సును కలవాడైన ఒక మానవుడు ఉంటే, అతడు కూడా నీ గుణాలలోని పదివేల భాగంలోని ఒక అంశను అయినా పదివేల భాగంలోని ఒక అంశను అయినా పలుకగలడో లేడో తెలియలేము! దేవత లలో గొప్పవాడా! అనుగ్రహించు) అని గల ప్రమాణాల అర్థాలు అనుసంధేయాలు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పరబ్రహ్మభూతం పురుషోత్తమమ్) పరబ్రహ్మశబ్దత్తాలుమ్, పురుషోత్తమ శబ్దత్తాలుమ్ వేదాన్తజ్ఞలిలే ప్రసిద్ధమానవన్. పరబ్రహ్మమావతు- బృహత్త్వ, బృంహణత్వ గుణయోగత్తాలే బ్రహ్మశబ్దవాచ్యత్వమ్. బృహత్త్వమావతు- తాన్ పెరియనాకై. బృంహణత్వమావతు- "తమ్మైయేయొక్క అరుళ్ శెయ్‌వర్" ఎన్నుమ్, "మమ సాధర్మ్యమాగతాः" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఆశ్రితరై తన్నైప్పోలే యాక్కుకై. "తన్నాకవే కొణ్డు శన్మమ్ శెయ్యుమైయుమ్ కొళ్ళుమ్". పురుషోత్తమత్వమావతు- "యస్మాత్ క్షరమతీతోఽహ మక్షరాదపి చోత్తమాः, అతోఽస్మి వేదే లోకే చ ప్రథితాः పురుషోత్తమాः" ఎన్ను సర్వాధికనెన్నుమ్, "పురు-బహు, సునోతి- దదాతీతి- పురుషాः" ఎన్నుమ్, సర్వాపేక్షితఫలప్రదనాకైయాలే పరమోదారనెన్నుమ్ శొల్లుకిఱతు.

(శ్రీరఙ్గశాయినమ్) ఇప్పడి శ్రుతిస్మృతికళిల్ కేట్టుప్పోకైయన్టిక్కే కణ్ణాలే కణ్డనుభవిక్కలామ్బడి కోయిలిలే కణ్వళర్న్దరుళుకిఱ నీర్మైమై చ్చొల్లుకిఱతు.

(అస్మత్ స్వామినమ్) "కిడన్ద తోర్ కిడక్కై" ఎన్గిఱపడియే కోయిలిలే వన్ద కణ్ణఱర్న్దరుళుకిఱ వలకాలుమ్ శీలత్తాలుమ్ తమ్మోడు ఎనక్కుణ్ణాన ముఱైయై యుణర్త్తినవరై. "గుణైర్దాస్యముపాగతః" ఎన్గిఱపడియే.

ఆంధ్రవివరణం- భావదీపిక

(పరబ్రహ్మభూతం పురుషోత్తమమ్) - "పరబ్రహ్మ" శబ్దంతోను, "పురుషోత్తమ" శబ్దంతోను వేదాలలో ప్రసిద్ధి చెందినవాడు- అనే భావం వ్యక్తమవుతున్నది. పరబ్రహ్మ అంటే - బృహత్వం, బృంహణత్వం- అనే గుణాలు ఉన్నందున బ్రహ్మశబ్దంతో చెప్పబడే పరమాత్మ. బృహత్వమంటే- మిగిలిన అందఱికంటే తాను పెద్దవాడై ఉండడం. బృంహణత్వమంటే- "తమ్మైయేయొక్క అరుళ్ శెయ్వర్" (పెరియ తిరుమొళి-11-3-5) (తనతో సామ్యాన్ని అనుగ్రహిస్తాడు) అని, "ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాः, సర్గేఽపి నోపజాయంతే ప్రళయే న వ్యథంతి చ" (గీత-14-2) (ఈ జ్ఞానాన్ని పొంది, నా సాధర్మ్యాన్ని పొందిన అందఱు సృష్టికాలంలోసైతం జన్మించడం లేదు, ప్రళయంలో నశించడం లేదు) అని పలికే రీతిలో భక్తులను తనవలె గొప్పవారినిగా చేయడం. "తన్నాకవే కొణ్డు శన్మమ్ శెయ్యామైయుమ్ కొళ్ళుమే" (తిరువాయ్-39-4) (తనతో సామ్యాన్ని పొందించి, జన్మరాహిత్యాన్ని కల్గిస్తాడు) అని నమ్మాళ్వార్లు కూడా ఈ విషయాన్ని తెలిపారు. పురుషోత్తమత్వమంటే- "ద్వా విమౌ పురుషా లోకే క్షరశ్చా క్షర ఏవ చ, క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే, ఉత్తమः పురుషస్త్వన్యः పరమాత్మేత్యుదాహృతः, యో లోకత్రయ మావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరः, యస్మాత్ క్షరమతీతోఽహ మక్షరాదపి చోత్తమः, అతోఽస్మి లోకే వేదే చ ప్రథితः పురుషోత్తమः" (గీత-15-16,17,18) (క్షరుడని, అక్షరుడని లోకంలోని పురుషులు రెండు విధాలుగా ఉంటారు. సమస్తభూతాలు క్షరశబ్దవాచ్యాలు. కూటస్థుడైన ముక్తాత్మ అక్షరశబ్దవాచ్యుడు. ఎవడు, ముల్లోకాలలోను అంతర్యామిగా ప్రవేశించి, వాటిని ధరించేవాడుగా, దోషరహితుడుగా నియమించేవాడుగా ఉన్నందున పరమాత్మ- అని చెప్పబడుతున్నాడో, ఆ పురుషోత్తముడు (పూర్వం తెలుపబడ్డ పురుషశబ్దవాచ్యులైన జీవులకంటే) విలక్షణుడు. నేను జ్ఞానంలో తారతమ్యాలను కల క్షరపురుషుని మించి ఉన్నందున, జ్ఞానంలో తారతమ్యాలు లేని ముక్తపురుషులకంటే గొప్పవాడనై ఉన్నందున, శ్రుతిలోను, స్మృతులలోని పురుషోత్తముడనే పేరుతో ప్రసిద్ధుడనయ్యాను) అనే రీతిలో అందఱికంటే గొప్పవాడని, "పురు-బహు, సునోతి- దదాతీతి పురుషः" (పురు-

అధికంగా, సునోతి- ఇస్తున్నాడు కనుక, పురుషుడనబడుతున్నాడు) అనే వ్యుత్పత్తివల్ల కోరినవారు కోరినవానిని అన్నిటిని-ఇచ్చేవాడు కనుక చాలా ఔదార్యాన్ని కలవాడు- అని చెప్పబడడం.

(శ్రీరంగశాయినమ్) - పూర్వం పల్కిన రీతిలో ఎల్లప్పుడు శ్రుతిస్మృతి ఇతిహాస పురాణాది ప్రమాణ గ్రంథాలవల్ల విని తెలిసే దశలోనే కాకుండా, కంటితో సాక్షాత్తుగా దర్శించి అనుభవించేటట్లుగా శ్రీరంగం దివ్యాలయంలో శయనించి ఉండే సౌలభ్యం దీనిద్వారా తెలుపబడింది.

(అస్మత్ స్వామినమ్) - ఈ పదం ద్వారా "కిడన్దదోర్ కిడక్కై" (తిరుమాలై-23) (పరుండి ఉండే అద్వితీయమైన శయనం) అనే రీతిలో శ్రీరంగంలో శయనించిఉండే అందంతోను, సౌలభ్యంతోను, తనతో నాకు గల సంబంధాన్ని తెలిపినవాడు- అని భావం. "అహమస్యావరో భ్రాతా గుణైర్దాస్య ముపాగతః" (రామా-కిష్కింధ-4-12) (నేను ఇతని అభిప్రాయానుసారం ఇతనికి తమ్ముడను. వాస్తవానికి ఇతని గుణాలకు దాసుడను) అని శ్రీరామాయణంలో చెప్పబడిందికదా!

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతుక్కుకీழ్ - కైఙ్కర్యప్రతిసమ్బన్ధియై చ్చొల్లినీర్‌మైయ్, ఇతుక్కుమేల్ - కైఙ్కర్యత్తుక్కాశ్రయమాన స్వరూపత్తై చ్చొల్లుకిఱతు.

(ప్రబుద్ధనిత్యనియామ్య నిత్యదాస్యైకరసాత్మస్వభావోఽహమ్) ప్రబుద్ధమాన, నిత్యనియామ్యమాయ్ నిత్యదాస్యైకరసమాయిరున్దుళ్ళ ఆత్మస్వభావత్తైయుడైయ నాన, నాన్. ఇత్తాల్- స్వాతన్త్ర్యముమ్, విషయాన్తరప్రావణ్యముమ్ ఆత్మవినాశకమెన్గై.

(తదేకానుభవ స్తదేకప్రియః) భగవద్విషయమొన్ఱుమే జ్ఞానత్తుక్కుమ్ విషయమాయ్, భక్తిక్కుమ్ విషయమాగై. ఇత్తాల్ -భగవదనుభవహేతువాయిరున్దుళ్ళ పరభక్త్యాదికళై నినైక్కిఱతు.

(పరిపూర్ణం భగవన్తం విశదతమానుభవేన నిరన్తర మనుభూయ) భగవానై ప్పరిపూర్ణమాక విశదమానుభవత్తాలే ఇడైవిడాతే అనుభవిత్తు. పరిపూర్ణానుభవమాకిఱతు- స్వరూపరూపగుణవిభూతికళెల్లామ్ అనుభవత్తుక్కు విషయమాగై. విశదానుభవమాకిఱతు- ప్రత్యక్షానుభవమెన్నలామ్బడి తత్సమమాయిరుక్కై. అతుతాన్ పరభక్తియిల్ అనుభవమ్. విశదతరానుభవమ్- పరజ్ఞానదశైయిల్

అనుభవమ్. విశదతమానుభవమ్- పరమభక్తియుక్తనా యనుభవిక్కు మనుభవమ్. నిరన్తరానుభవమాకిఱతు- నడువు విషయాన్తరస్పర్శ మన్తిక్కే యొళ్గిరై.

ఆంధ్రవివరణం - భావదీపిక

ఇంతవరకు కైంకర్యాన్ని స్వీకరించేవాడైన భగవానునిగూర్చి పలికారు. ఇకపై, కైంకర్యాన్ని చేసే తమ స్వరూపాన్ని గూర్చి పల్కుతున్నారు.

(ప్రబుద్ధనిత్యనియామ్యనిత్యదాస్యైకరసాత్మస్వభావోఽహమ్) - ఎల్లప్పుడు భగవానునిచే నియమింపబడేది, ఎల్లప్పుడు దాస్యాన్ని చేయడమే గొప్ప ఆనందంగా కల్గినదైన ఆత్మస్వభావం యథాతథంగా ప్రకాశించే (తెలిసిన) వాడనైన నేను-అని అర్థం. దీనివల్ల తనను స్వతంత్రునిగా భావించడం, శబ్దాదివిషయాలలో అభినివేశాన్ని పొందడం ఆత్మను అసత్తుగా చేస్తుంది- అని తెలుపబడింది.

(తదేకానుభవస్తదేకప్రియః) - భగవద్విషయం ఒక్కటే నా జ్ఞానానికి విషయంగా కల్గినవాడనై, అన్యవిషయాలను వేనిని లెక్కించనివాడనై ఉండేవాడనై- అని అర్థం. దీనివల్ల భగవదనుభవానికి కారణమైన పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులను స్మరించాలి.

(పరిపూర్ణం భగవంతం విశదతమానుభవేన నిరంతర మనుభూయ) - జ్ఞానం మొదలైన గుణాలలో ఏలోటు లేని భగవానుని పరిపూర్ణమైన, చాలా స్పష్టమైన అనుభవంతో నిరంతరం అనుభవించి, ఆనందించి- అని అర్థం. పరిపూర్ణానుభవ మంటే- భగవానుని స్వరూపం, రూపం, గుణాలు, విభూతులు -అనే ఐశ్వర్యాలను అన్నిటిని అనుభవానికి విషయంగా కల్గిఉండడం. విశదానుభవమంటే- స్పష్టమైన అనుభవం. అంటే- ప్రత్యక్షంగా అనుభవించినట్లుండడం. ఇదే పరభక్తిదశలోని అనుభవం. విశదతరానుభవమంటే - చాలా స్పష్టమైన అనుభవం. ఇది పరజ్ఞాన దశలోని అనుభవం. విశదతమానుభవమంటే- చాలా చాలా స్పష్టమైన అనుభవం. ఇది పరమ భక్తి దశలోని అనుభవం. నిరంతరంగా అనుభవించడమంటే- మధ్యమధ్యలో మిగిలిన విషయాలు ఏవీ కలువకుండా ఉండడం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తదనుభవజనితేత్యాది) అన్న అనుభవత్తాలే పిఱన్న ప్రీతియాలే పణ్ణప్పడుమ తాయ్, సర్వావస్థైయిలుముచితమాన సకలశేషవృత్తి యొన్రైయుమే పరిగిన ఆశైయై

వడివాక వుడైత్తాయ్, యావదాత్మభావియాయిరున్నుళ్ళ కైఙ్కర్యత్తుక్కాశ్రయ భూతనాక వేణుమ్. అనవధికాతిశయత్వమావదు - యావదాత్మభావియాన కైఙ్కర్య త్తుక్కు అడియాయిరుక్కైయుమ్, పరభక్త్యాదికళిల్కాట్టిల్ అతిశయిత్తిరుక్కైయుమ్.

(అశేష) అశేషావస్థైయావతు - అన్తఃపురమెన్న, తిరువోలక్కమెన్న, పూఞ్జోలై, నీర్వావి- ఇవై ముతలానవై - ఎన్నుతల్, పరవ్యూహ విభవార్చావతారఙ్గళాకిఱ ఇవై ముతలాన అవస్థైకళ్ - ఎన్నుతల్.

(అశేషశేషతైకరతిరూప నిత్యకిఙ్కరో భవాని) అశేషశేషతైక రతియాకిఱతు - "నివాస శయ్యాసన" ఎన్నుమ్, "శెన్రాల్ కుడైయామ్" ఎన్నుమ్, "యదా యదా హి" ఎన్నుమ్ శొల్లుకిఱ అడిమైకళ్.

ఆంధ్రవివరణం- భావదీపిక

(తదనుభవజనిత+అనవధికాతిశయప్రీతికారిత+అశేషావస్థోచిత- అశేష శేషతైకరతిరూప నిత్యకింకరో భవాని) - ఆ అనుభవంచేత కలిగే అంతు లేని గొప్పతనాన్ని కల ప్రీతితో చేయబడేది, అన్ని దశలలోను ఉచితమైన, అన్ని దాస్యాలలో మాత్రమే ఆశయే రూపంగా కల్గినదై, యావదాత్మభావిగా- నిత్యంగా ప్రవర్తించే కైంకర్యాన్ని చేసేవాడనై ఉండాలి. అనవధికాతిశయంగా ఉండడమంటే- నిత్యమై ఉండే కైంకర్యానికి మూలమై ఉండడం. ముందు పల్కిన పరభక్తి మొదలైన దానికంటే మించి ఉండడం.

(అశేష)- అశేషావస్థలు ఏవి? అంటే - అంతఃపురం, తిరుమామణి మండపం, పూలతోట, నీరు నిండిన జలాశయం మొదలైనవానిలోని సన్నివేశాలు- అని చెప్పవచ్చు. లేక, పర-వ్యూహ-విభవ- అర్చావతారాది దశలు- అని కూడా చెప్పవచ్చు. "అశేషశేషతైక రతిరూప నిత్యకింకరో భవాని" - అంటే - "శెన్రాల్ కుడైయామ్ ఇరున్దాల్ శిఙ్గాశనమామ్ నిన్రాల్ మరవడియామ్ నీళ్కడలుళ్ ఎన్నుమ్ పుణైయామ్ మణివిళక్కామ్ పూమ్ పట్టామ్ పుల్కుమ్ అణైయాయ్ తిరుమాల్కరవు" (ముదల్ తిరు-53) (భగవానునకు అతడు సంచరించేటపుడు గొడుగుగా, కూర్చుని ఉంటే ఆసనంగా, నిలిస్తే పాదుకలుగా, విశాలమైన సముద్రంలో శయ్యగా, మణిదీపంగా, పీతాంబరంగా తలదిండుగా ఆదిశేషుడు కాగలడు.) అని, ఇదే అర్థాన్ని తెలిపే భగవద్యామునులురచించిన స్తోత్రరత్నంలోని శ్లోకమైన "నివాసశయ్యాసన పాదుకాంశుకోపధానవర్షాతపవారణాదిభిఃశరీరభేదై స్తవ శేషతాం గతైఃయథోచితం

శేష ఇతీరితే జనైః" (నివాసం, శయ్య, ఆసనం, పాదుకలు, పీతాంబరం, తలదిండు, గొడుగు మొదలైన పలు రూపాలతో నీకు శేషవృత్తిని చేసి, దానికి తగినట్లు అందజేసే శేషుడని పిలువబడే) అనే ప్రమాణంలోను, "కిం చైనాం ప్రతివక్ష్యామి కృత్వా విప్రియ మీదృశమ్, యదా యదా హి కౌసల్యా దాసీవచ్చ సఖీవ చ, భార్యావత్ భగినీవచ్చ మాతృవచ్చోపతిష్ఠతి" (రామా-అయో-12-68) (కౌసల్య, దాసివలె, సఖివలె, భార్యవలె, సహోదరివలె, తల్లివలె, శుశ్రూషను చేసేటపుడు అంతా, ఇటువంటి అనిష్ట మైన కార్యాన్ని చేసి, ఆమెకు ఏమి బదులు పలుకగలను?) అని శ్రీరామాయణంలోను పల్కిన రీతిలో పలు రీతులలోని శేషవృత్తులు; అంటే- దాస్యాలు.

మూలము

2. స్వాత్మనిత్యనియామ్య నిత్యదాస్యైకరసాత్మస్వభావానుసన్ధానపూర్వక భగవదనవధికాతిశయ స్వామ్యాద్యఖిల గుణగణానుభవజనితానవధికాతిశయ ప్రీతికారితాశేషావస్థోచితాశేషశేషతైకరతిరూప నిత్యకైఙ్కర్యప్రాప్త్యుపాయభూత భక్తి తదుపాయ సమ్యక్ఙ్ఞాన తదుపాయ సమీచీనక్రియా తదనుగుణ పాత్త్వికతాప్తిక్యాది సమస్తాత్మగుణవిహీనః, దురుత్తరానన్తతద్విపర్యయ ఙ్ఞానక్రియానుగుణానాది పాపవాసనా మహార్ణవాన్తర్నిమగ్నః, తిలతైలవద్దారువహ్నివ ద్దుర్విభేచత్రిగుణక్షణక్షరణ స్వభావాచేతన ప్రకృతివ్యాప్తిరూప దురత్యయ భగవన్మాయాతిరోహిత స్వప్రకాశః, అనాద్యవిద్యాసఞ్చితానన్తాశక్య విస్రంసన కర్మపాశప్రగ్రథితః అనాగతానన్తకాల సమీక్ష యాప్యదృష్టసంతారోపాయః, నిఖిలజన్తుజాతశరణ్య! శ్రీమన్నారాయణ! తవ చరణారవిన్దయుగళం శరణ మహం ప్రపద్యే.

స్వాత్మ = నాయొక్క (నా ఆత్మయొక్క), నిత్యనియామ్య = ఎల్లప్పుడు భగవానునిచే నియమింపబడదగి ఉండడం, నిత్యదాస్య = ఆ భగవానునకు నిత్యం కైంకర్యంచేయడం- అనే, ఏకరస = వీటిలో మాత్రమే సారంగా కల్గిన, ఆత్మస్వభావ= (నా) ఆత్మస్వభావం యొక్క, అనుసంధానపూర్వక = అనుసంధానంతో కూడిన, (దానివల్ల కలిగే), భగవదనవధిక+ అతిశయ = భగవానునియొక్క, సాటి మేటి లేని గొప్పతనాన్ని కల్గిన, స్వామ్య = స్వామిత్వం, ఆది+అఖిల = మొదలైన సమస్తమైన, గుణగణ = కల్యాణగుణాల సమూహంయొక్క, అనుభవజనిత = అనుభవం వల్ల పుట్టిన, అనవధిక+అతిశయ = సాటి మేటి లేని గొప్పతనాన్ని కల్గిన, ప్రీతి కారిత = ఆనందంచేత చేయింపబడిన, అశేష+అవస్థా+ఉచిత = అన్ని అవస్థలకు తగిన, అశేషశేషతా+ఏక రతిరూప = అన్ని కైంకర్యాలను చేయడం అనే ఒక్కటిలో మాత్రమే

ఆనందాన్ని కల్గి ఉండడమనే రూపాన్ని కల్గిన, నిత్యకైంకర్య = నిత్యమైన కైంకర్యాన్ని, ప్రాప్తి+ఉపాయభూత = పొందడంలో ఉపాయంగా ఉండే, భక్తి = భక్తి, తదుపాయ= ఆ భక్తికి ఉపాయమైన- అంగమైన, పరిపక్వ జ్ఞాన యోగం, తదుపాయ సమీచీన క్రియా = ఆ జ్ఞానయోగానికి అంగమైన చక్కని కర్మయోగం, తదనుగుణ = ఆ కర్మయోగానికి తగిన, సాత్త్వికతా = సాత్త్వికత్వం, ఆస్తిక్య+ఆది = ఆస్తిక్యం మొదలైన, సమస్త+ఆత్మగుణ విహీనః = అన్ని ఆత్మగుణాలలో దేనినీ లేనివాడనై, దురుత్తర = దాటలేని, అనంత = అంతులేని, తద్విపర్యయ =కర్మయోగ, జ్ఞానయోగాలకు విరుద్ధమైనది, జ్ఞానక్రియా = జ్ఞానానికి, క్రియలకు, అనుగుణ=తగినది, అనాది = అనాది అయినది అయిన, పాపవాసనా = దుష్కర్మల సంస్కారమనే, మహా+ అర్ణవాంతర్నిమగ్నః = మహాసముద్రం లోపల మునిగిపోయిన వాడనై, తిలతైలవత్ = నూవుగింజలో నూనెవలె, దారువహ్నివత్ = అరణికాష్ఠంలోని అగ్నివలె, దుర్వివేచ = వేఱు చేసి చూడడానికి వీలు కాని, త్రిగుణ = సత్త్వరజస్తమస్సులనే మూడు గుణాలను కల్గినది, క్షణక్షరణ స్వభావ = ప్రతిక్షణం నశించే స్వభావాన్ని కల్గినది, అచేతన = చైతన్యం లేనిది అయిన, ప్రకృతి = ప్రకృతిలో, వ్యాప్తిరూప = వ్యాపించడమనే రూపాన్ని కల, దురత్యయ = దాటడానికి సాధ్యం కాని, భగవన్మాయా = భగవానుని మాయచేత, తిరోహిత = ఆవరింపబడిన, స్వప్రకాశః = నా ప్రకాశాన్ని కలవాడనై, అనాది =అనాది అయిన, అవిద్యా = అజ్ఞానంచేత, సంచిత =పేరుకొన్న, అనంత = అంతు లేని, అశక్యవిస్రంసన = ఎవరివల్ల విడిపించడానికి వీలుకాని, కర్మపాశ = కర్మలనే దారాలతో, ప్రగ్రథితః = పూర్తిగా బంధింపబడినవాడనై, అనాగత = ఇంతవరకు రాని, ఇకపై రాబోయే, అనంతకాల = అంతు లేని కాలం, సమీక్షయా+అపి = ఎదురు చూచినా, అదృష్టసంతార+ఉపాయః = తరించే ఉపాయాన్ని చూడని వాడనైన, అహం= నేను, నిఖిల జంతుజాతశరణ్య = సమస్త ప్రాణిసమూహానికి శరణుపొందదగినవాడా!, శ్రీమన్నారాయణ = లక్ష్మీదేవితో నిత్యం కూడి ఉండే నారాయణా!, తవ చరణారవింద యుగళం =నీ పాదపద్మాల జంటను, శరణమహం ప్రపద్యే = నేను శరణంగా ఆశ్రయిస్తున్నాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(స్వాత్మనిత్యనియామ్యేతి) ప్రాప్యత్వే ప్రార్థితార్, కీఴ్ ఇతిల్- అనన్యగతిత్వమెన్న, ఆకిఞ్చన్యమెన్న, స్వదోషఖ్యాపనమెన్న- ఇవఱ్ఱై మున్నిట్టుక్కొణ్డు ఇన్ద క్కైఙ్కర్యత్తి నుడైయ సిద్ధ్యర్థమాక త్తిరువడికళిలే శరణమ్ పుకుకిఱార్.

స్వస్వరూపానుసన్ధాన ప్రీతియాలుమ్ భగవద్గుణానుభవ ప్రీతియాలుమ్, కైఙ్కర్యస్వరూపకథనప్రీతియాలుమ్, "స్వాత్మనిత్యనియామ్య" ఎన్ఱు తుడఙ్గి "నిత్యకైఙ్కర్య" ఎన్ఱుమళవుమ్ శెల్ల ఉక్తత్తై అనుభాషిక్కిఱార్. పారతన్త్ర్యరసత్తాలే స్వరూపానుసన్ధానముమ్, భగవద్వైలక్షణ్యత్తాలే తద్గుణానుభవముమ్, ఉభయానుకూలమాయ్ ప్రీతికారితమాకైయాలే, కైఙ్కర్యముమ్ అభిమతమా యిరుక్కుమిఱే.

"అనవధికాతిశయస్వామ్య" ఎన్ఱ - ఔపాధికస్వామిత్వఙ్గళై వ్యావర్తిక్కిఱతు. మాతాపితాప్రభృతికళుడైయ స్వామిత్వమ్ ఓరో రక్షణఙ్గళుక్కుఱుప్పాయ్, ఒరునాళిలే ముడియవుమ్ కడవతాయిరుప్పతు. అఙ్గనన్ఱిక్కే, ఇన్ద స్వామిత్వమ్ సర్వరక్షణఙ్గళుక్కుముఱుప్పాయ్, సత్తాప్రయుక్తమాయితే యిరుప్పతు. స్వామిత్వప్రయుక్తమాన గుణఙ్గళై చ్చొల్లినీర్మై, క్కీళిల్ చూర్త్తైయిలే. అవనీర్మైక్కడియాన స్వామిత్వత్తైయడియాక చ్చొల్లుకిఱతిఙ్గు. కైఙ్కర్యప్రాప్త్యుపాయభూతభక్తియాకిఱతు- పరభక్తి.

ఆంధ్రవివరణం- భావదీపిక

2. రెండవ చూర్ణిక

అవతారిక :- మొదటి చూర్ణికలో ప్రాప్యాన్ని ప్రార్థించారు. ఈ చూర్ణికలో తమను రక్షించడానికి వేఱెవ్వరు లేకపోవడమనే అనన్యగతిత్వం, ప్రాప్యాన్ని పొందడానికి తమవద్ద ఏవిధమైన సాధనానుష్ఠానం లేకపోవడమనే ఆకించన్యం, తమ వద్దగల దోషాలు మొదలైనవానిని పురస్కరించుకొని భగవానుని శ్రీచరణాలలో శరణు పొందుతున్నారు.

వ్యాఖ్యానమ్ : తమ స్వరూపాన్నిగూర్చి అనుసంధించిన ఆనందం చేత, భగవద్గుణాలను అనుభవించిన ఆనందంచేత, కైంకర్యస్వరూపాన్ని గూర్చిన ఆనందంచేత, "స్వాత్మనిత్యనియామ్య" అని ప్రారంభించి, "నిత్యకైంకర్య" అనే పర్యంతం మొదటి చూర్ణికలో పల్కిన అర్థాలనే మళ్ళీ తిరిగి పల్కుతున్నారు. పారతంత్ర్యరసం చేత స్వరూపాన్ని అనుసంధించడం, భగవానుని వైలక్షణ్యం కారణం చేత అతని గుణాలను అనుభవించడం- అనే ఈ రెండిటివల్ల కల్గిన ఆనందం చేత చేయింపబడేదైన కైంకర్యం వీరికి చాలా ఇష్టంగా ఉంటుంది కదా!

(అనవధికాతిశయస్వామ్య) - అంతు లేని గొప్పతనాన్ని కల్గిన స్వామిత్వం- అని అనడంవల్ల, కర్మకారణంగా స్వామిత్వం నిషేధింపబడుతున్నది. తల్లి,తండ్రి మొదలైనవారి స్వామిత్వం ఒక్కొక్క రక్షణానికి కారణమై, ఒక దినంలో ముగిసి

పోయేదిగా ఉంటుంది. ఆ రీతిలో కాకుండా, ఈ స్వామిత్వం అన్నివిధాలైన రక్షణలకు కారణమై, సహజమైనదిగా ఉంటుందికదా ! స్వామిత్వంవల్ల కలిగే గుణాలు గడచిన చూర్ణికలో అనుహ్రించారు. మిగిలిన అన్ని గుణాలను గూర్చి పలికేటపుడు ఈ గుణాలకు కారణమైన స్వామిత్వాన్ని మొదట ఇక్కడ పల్కుతున్నారు. "నిత్యక్తైంకర్య" అనే పర్యంతం గల మిగిలిన పదాలకు గడచిన చూర్ణికలో అర్థం తెలుపబడింది. ప్రాప్త్యుపాయ(భూత)భక్తి - నిత్యక్తైంకర్యాన్ని పొందడానికి ఉపాయమై ఉండే భక్తి పరభక్తి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తదుపాయసమ్యక్‌జ్ఞాన) సమ్యక్‌జ్ఞానమాకిఱతు- జీవపరమాత్మయాథాత్మ్య విషయమాయ్, అనవరతభావనారూపమామ్బడి పక్వమాన జ్ఞానమ్.

(తదుపాయ సమీచీనక్రియా) సమీచీనక్రియైయావతు- ఆత్మయాథాత్మ్యజ్ఞానత్తై యుడైత్తాగతాయ్, త్రివిధపరిత్యాగయుక్తమాన కర్మయోగమ్.

(తదనుగుణసాత్త్వికతాస్తిక్యాది సమస్తాత్మగుణవిహీనః) కీళ్‌చ్చొన్న కర్మ యోగజ్ఞళుక్కు అనుగుణమాయ్, సత్త్వోత్తరప్రధానమాయ్, "శమో దమస్తపశ్శౌచం క్షాన్తిరార్జవ మేవ చ, జ్ఞాన మాస్తిక్యమ్" ఎన్గిఱపడియే ఆస్తిక్యపర్యన్తమాన గుణజ్ఞాలుమ్, అమానిత్వాదికళుమాన సమస్తాత్మగుణజ్ఞళాలుమ్ విహీననాయిరుక్కై.

ఆంధ్రవివరణం- భావదీపిక

(తదుపాయ సమ్యక్‌జ్ఞాన) - ఆ పరభక్తికి ఉపాయమైన సమ్యక్‌జ్ఞానం. అంటే- జీవాత్మ - పరమాత్మ- స్వరూపాలను యథాతథంగా తెలిసి నిరంతరం ధ్యానించే టట్లుగా పరిణతిని పొందిన గొప్ప జ్ఞానం.

(తదుపాయసమీచీనక్రియా) - ఆ పరజ్ఞానానికి ఉపాయమైన సమీచీన క్రియ. అంటే- గీతలో చెప్పబడినట్లుగా ఆత్మనుగూర్చిన యథార్థజ్ఞానాన్ని పురస్కరించు కొన్నది, ఫలం, సంగం, కర్తృత్వం- అనేవానిని విడచి పెట్టడమనే త్రివిధపరిత్యాగాలను కల్గినది అయిన కర్మయోగం.

(తదనుగుణసాత్త్వికతాస్తిక్యాది సమస్తాత్మగుణవిహీనః) - పూర్వం పల్కిన కర్మయోగాన్ని అనుష్ఠించడానికి ఆవశ్యకమైనవి, సత్త్వగుణాన్ని ముఖ్యంగా కల్గినవై, "శమోదమ స్తపశ్శౌచం క్షాంతి రార్జవమేవ చ, జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్" (గీత-18-42) (బాహ్యేంద్రియాలను, మనస్సును క్రమంలో

నియంత్రించడమనే శమదమాలు, కాయక్లేశ రూపమైన తపస్సు, పరిశుద్ధి, క్షమ, ఋజుత్వం, జ్ఞానం, విశేషమైన జ్ఞానం, ఆస్తికత్వం- అనేవి బ్రాహ్మణునకు సహజంగా ఉండే స్వభావాలు) అనే రీతిలో శమం, దమం అనబడే ఇంద్రియాల నియంత్రణ నుండి ప్రారంభించి ఆస్తిక్యం (ఆస్తికుడై ఉండడం) వరకు గల గుణాలు, గీతలో 13వ అధ్యాయంలో 7వ శ్లోకం మొదలు 11వ శ్లోకం వరకు గల శ్లోకాలలో తెలుపబడ్డ "అమానిత్వమ్" (గొప్పవారిని అవమానించక పోవడం) మొదలైన గుణాలు- అనే అన్ని గుణాలను కలవాడనై ఉన్నా- అని అర్థం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(దురుత్తరేత్యాది) ఇతుక్కు కీళ్, "అకిఞ్చనः" ఎన్గిఱపడియే తమ్ముడైయ ఆకిఞ్చన్యత్తై చ్చొన్నార్. ఇతుక్కు మేలే, "అహమస్మ్యపరాధానామాలయः" ఎన్గిఱ పడియే స్వదోషఖ్యాపనమ్ పణ్ణుకిఱార్. కడక్క వరితాయ్, అవధియిట్టిక్కే కీళ్ చ్చొన్న కర్మజ్ఞానజ్గళుక్కు విపరీతమాన జ్ఞానవృత్తాదికళుక్కునుగుణమాయ్, అనాదియా యిరున్దుళ్ళ పాపవాసనైయాకిఱ పెరుజ్గడలిలే యళున్దుకై. పాపవాసనై యాకిఱదు- పాపత్తాలే వన్ద వాసనైయాతల్, పాపత్తుక్కు హేతువాన వాసనైయాతల్.

(తిలతైలవదిత్యాది) పాపవాసనైయిలే అకప్పడుకైక్కడియాన ప్రకృతియాల్ వన్ద స్వరూపతిరోధానత్తై చ్చొల్లుకిఱదు.

(తిలతైలవద్దారువహ్నివద్దుర్విచేచ) ప్రకృత్యాత్మవివేకమ్ పణ్ణుమిడత్తు చ్చిలరాల్ పిరియవనుసన్ధిక్క అరితెన్నుమిడత్తుక్కు ఇరణ్డు దృష్టాన్తమ్ శొల్లుకిఱార్. విరకతియు మవనాయ్, శక్తనుమాయిరుక్కుమవన్ పిరిక్కుమతిత్తే- ఎళ్ళిల్ ఎణ్ణెయుమ్, అరణియిలే అగ్నియుమ్, ఇప్పడి జ్ఞానవాసనైయాలుమ్, భగవత్ప్రసాదత్తాలుమ్ ప్రకృతియైయుమ్, ఆత్మావైయుమ్ పిరియ అనుసన్ధిక్కుమతొళీయ, అల్లాతార్క్కు ప్పిరియ అనుసన్ధిక్క అరితామ్బడియిత్తే, ప్రకృతియిలే ఆత్మాతిరోహితమాయ్ క్కిడక్కిఱపడి. "దారుణ్యగ్నిర్యథా తైలం తిలే తద్వత్పుమానపి, ప్రధానేఽవస్థితో వ్యాపీ చేతనాత్మాత్మవేదనः" ఎన్నక్కడవతిత్తే.

(త్రిగుణక్షణక్షరణస్వభావ) సత్వరజస్తమస్సుకళైయుమ్, సతతపరిణామిత్వజ్గళై యుమ్ స్వభావమాకవుడైత్తాయ్.

(అచేతనప్రకృతివ్యాప్తిరూప) జడరూపమాన ప్రకృతియిలే అవర్జనీయమా యిరున్దుళ్ళ సమ్బన్ధత్తైయుడైత్తాయ్.

(దురత్యయభగవన్మాయాతిరోహితస్వప్రకాశః) "దురత్యయా" ఎన్గిఱపడియే కడక్క అరితాయ్, "మమ మాయా" ఎన్గిఱపడియే సర్వేశ్వరనాలే బన్ధిక్క పడుమతాయ్, "మాయాం తు ప్రకృతిం విద్యాత్" ఎన్గిఱపడియే మాయాశబ్ద వాచ్యేయాయిరున్దుళ్ళ ప్రకృతియాలే మత్తైక్కప్పట్ట ఆత్మప్రకాశత్తై యుడైయనాయ్,

ఆంధ్రవివరణం- భావదీపిక

(దురుత్తరానంతతద్విపర్యయ జ్ఞానక్రియానుగుణానాది పాపవాసనా మహార్ణవాంతర్నిమగ్నః) - దీనికి ముందు గల ప్రయోగంలో "అహమస్మ్యపరాధానా మాలయోఽకించనోఽనన్యగతిః, త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిః, శరణాగతి రిత్యుక్తా సా దేవేఽస్మిన్ ప్రయుజ్యతామ్" (అహిర్బుధ్న్య సంహిత- 37-30) (నేను దోషాలకు, అపరాధాలకు నిలయమై ఉన్నాను. నన్ను రక్షించ గల్గిన వేఱు ఏ ఉపాయాన్ని లేనివాడనై ఉన్నాను. నిన్ను తప్ప వేఱొక గతిని లేనివాడనై ఉన్నాను. నీవే నాకు ఉపాయం కావాలి- అని ప్రార్థించే బుద్ధియే శరణాగతి అనబడుతున్నది. అది ఈ భగవానుని విషయంలో ప్రయోగింపబడుగాక) అని పాంచరాత్రశాస్త్రంలో శరణాగతునకు ఉండవలసినవిగా చెప్పబడినది, తమవద్ద నిండుగా ఉన్నది అయిన "ఆకించన్యం" అనబడే విషయాన్నిగూర్చి పలికారు. ఇకపై, ఆ పాంచరాత్రవచనంలోనే "నేను అన్ని అపరాధాలకు అద్వితీయమైన ఆశ్రయమై ఉన్నాను" అని పల్కిన రీతిలో తమ దోషాలను వ్యక్తం చేస్తున్నారు. దీని అర్థం ఏమంటే- దాటడానికి సాధ్యం కానిదై, అంతు లేనిదై, పూర్వం ప్రస్తావించిన కర్మజ్ఞానాలకు సాక్షాత్తు విపరీతంగా ఉండే అసమీచీన జ్ఞానం, అసమీచీన క్రియ- అనేవానిని కల్గినవాడను, వాటివల్ల కలిగే, అనాదిగా ఉండే పాపవాసనలు- అనే మహాసముద్రంలో మునిగి పడి ఉండేవాడను- అని అర్థం. పాపవాసన అనేదానికి పాపాలవల్ల కల్గినవాన- అని కాని, పాపాలకు కారణమైన వాసన- అని కాని అర్థాన్ని చెప్పవచ్చు.

"తిలతైలవత్" అని ఆరంభమవుతున్న అనంతరప్రయోగంతో ఈ పాపవాసన వల్లనే సముద్రంలో పడి ఉండడానికి కారణమైన శరీరసంబంధంచేత స్వరూపం ఆవరింపబడి, ఆచ్ఛాదింపబడి ఉండడాన్ని గూర్చి తెల్పుతున్నారు.

(తిలతైలవత్ దారువహ్నివత్ దుర్వివేచ) - నూపుగింజలో నూనె, అరణికాష్ఠంలో అగ్ని- అనే వాటిని విభాగించి చూచి తెలిసికోవడానికి సాధ్యం కానట్లు, తగిన దారిని తెలిసినవారై, శక్తిని కలవారై ఉండేవారిచేకూడా విభాగించి తెలియరానిది-

అని అర్థం. అదే రీతిలో శరీరాన్ని, ఆత్మను వివేకించి తెలియడం అనేది అందటికి వీలయినది కాదు. వాటిని వివేకించి తెలియడానికి తగిన దారిని తెలిసినవారై, శక్తిని వారిచేతనే దానిని విభాగించి తెలియడం సాధ్యం. అందువల్లనే నూవుగింజలో నూనెవలె, అరణికొష్ఠంలో అగ్నివలె- అని రెండు దృష్టాంతాలను పల్కుతున్నారు. ఈ శరీరాత్మలనుగూర్చిన జ్ఞానంయొక్క వాసనచేత, భగవానుని కృపచేత, శరీరాన్ని ఆత్మను విభాగించి తెలియవచ్చునే తప్ప, మిగిలినవారికి వానిని విభాగించి తెలియడం సాధ్యం కానట్లుగా, శరీరంలో ఆత్మ అణగి మఱుగుపడి ఉంటుంది. **"దారుణ్యగ్ని యథా తైలం తిలే తద్వత్ పుమానపి, ప్రధానేఽవస్థితో వ్యాపీ చేతనాత్మాత్మవేదనః"** (విష్ణుపురాణం- 2-7-28) (జ్ఞానాన్నే స్వరూపంగా కలవాడు, తనకు తానే ప్రకాశించేవాడు అయిన జీవుడు, అరణికొష్ఠంలో అగ్నివలె, నూవుగింజలో నూనెవలె, ప్రకృతిలోపల మఱుగుపడి ఉంటాడు) అని శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడింది కదా.

(త్రిగుణక్షణక్షరణస్వభావ) - సత్త్వం, రజస్సు, తమస్సు- అనే మూడు గుణాలను, ప్రతిక్షణం పరిణామాన్ని పొందడాన్ని సహజంగా కల్గినదై- అని అర్థం.

(అచేతనప్రకృతివ్యాప్తిరూప) - తానే స్వయంగా ప్రకాశించకుండా ఉండడం- స్వయంప్రకాశకమై ఉండకపోవడమనే జడంయొక్క ధర్మాన్ని సహజంగా కల్గినదై, మూలప్రకృతితో విడదీయరాని సంబంధాన్ని కల్గినదై- అని అర్థం. ఈమూడు ప్రయోగాలు తరువాత రాబోయే **"భగవన్మాయా"** అనే ప్రయోగంతో అన్వయిస్తాయి.

(దురత్యయ భగవన్మాయాతిరోహితస్వప్రకాశ) - శరణాగతి గద్యవ్యాఖ్యానంలో పన్నెండవ చూర్ణిక అవతారికలో ప్రస్తావింపబడ్డ **"దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా"** (ఈ క్రీడాత్మకమైన గుణరూపమైన నా మాయ ఎవరికీ దాటడానికి సాధ్యం కానిది) గీతాశ్లోకంలో చెప్పబడ్డ రీతిలో దాటడానికి సాధ్యం కానిదై, సర్వశక్తిని కల పరమాత్మచే బంధింపబడినదై, **"మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్"** (శ్వేత-4-10) (ఆశ్చర్యకరమైన సృష్టికిహేతువై ఉన్నందున మాయను ప్రకృతి అని, ఆమాయను నిర్వహించే వానిని మహేశ్వరుడని తెలియాలి) అనే రీతిలో **"మాయ"** అని చెప్పబడే మూలప్రకృతివికారమైన శరీరంతో ఆవరింపబడిన స్వప్రకాశాన్ని కల్గినవాడై, శరీరంతో ధర్మభూతజ్ఞానసంకోచాన్ని పొంది, తన శేషత్వం మొదలైనవానికి తెలియడానికి సాధ్యం కాకుండా ఉంటుంది- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అనాద్యవిద్యాసంచితానన్తాశక్యవిస్రంసన కర్మపాశప్రగ్రథితః) అనాదియాన అజ్ఞానత్తాలే తిరట్టప్పట్టతాయ్, అసఙ్ఖ్యేయమాయ్, ఎన్నోడు పిఱరోడు వాశియఱ ఒరువరాలుమ్ అవిడ్రిక్క శక్యమన్ఱిక్కే యిరున్దుళ్ళ పుణ్యపాపరూపమాన కర్మమాకిఱ కయిఱ్ఱిరాలే "పుఱ మఱ క్కట్టిక్కొణ్డు" ఎన్గిఱపడియే కట్టుణ్డవనాయ్.

ఇవ్వళవాల్- అపరాధానామాలయత్వమ్ శొల్లిఱ్ఱిరాయ్త్తు. "వాసనామహార్ణవాన్తర్నిమగ్నః" ఎన్దుమ్, "భగవన్మాయాతిరోహితస్వప్రకాశ" ఎన్దుమ్, "కర్మపాశప్రగ్రథితః" ఎన్దుమ్ శొల్లుగైయాలే వాసనాకార్యమ్ స్వరూపతిరోధాన స్వరూపమాన అజ్ఞానమాయ్, తత్కార్యమ్ కర్మమా యిరుక్కిఱపడియై చ్చొల్లుకిఱతు.

(అనాగతానన్తకాలసమీక్షయాఽప్యదృష్టసన్తారోపాయః) ఆగైయాలే, ఇతుక్కు మున్బు పారాతే, మేలుమ్ ముడివిట్టిక్కే యిరున్దుళ్ళ కాలపరమ్పరైకళైయ ప్పార్త్తాలుమ్ కాణప్పడాతే యిరున్దుళ్ళ సంసారోత్తరణోపాయత్తై యుడైయనా యిరున్దుళ్ళ నాన్.

ఆంధ్రవివరణం - భావదీపిక

(అనాద్యవిద్యాసంచితానంతాశక్యవిస్రంసనకర్మపాశప్రగ్రథితః) - అనాది అయిన అజ్ఞానం చేత కూడబెట్టబడినది, నాతో, ఇతరులతో తేడా లేకుండా ఎవరికీ విడిపించుకోవడానికి సాధ్యం కానిదై ఉండే పుణ్యపాపరూపమైన, కర్మరూపంలోని పాశంచేత "పుఱమఱ క్కట్టిక్కొణ్డు ఇరువల్ వినైయార్ కుమైక్కుమ్" (తిరువాయ్-5-1-6) (బయట బాగా గట్టిగా పుణ్యపాపాలనే రెండు కర్మలు బంధించి బాధిస్తాయి.) అనే రీతిలో బంధింపబడినవాడై- అని అర్థం.

ఇంతవరకు ఈ చూర్ణిక వ్యాఖ్యానంలో కొంచెం ముందు ప్రస్తావింపబడ్డ "అహమస్మి అపరాధానామాలయః" ఇత్యాది అహిర్బుధ్న్య సంహితావచనంలో పల్కిన రీతిలో "తాను అన్ని అపరాధాలకు నిలయమై ఉండేవాడు" అనే విషయం చెప్పబడింది. "పావవాసనా మహార్ణవాంతర్నిమగ్నః" - (పావవాసన అనే మహాసముద్రంలో మునిగినవాడు) - అని మొదట పల్కి, "భగవన్మాయాతిరోహితస్వప్రకాశః" (భగవానుని మాయ అనే శరీరంచేత మఱుగుపరచబడిన స్వప్రకాశాన్ని కలవాడు) అని తరువాత పల్కి, ఆ తరువాత, "కర్మవాసనాప్రగ్రథితః" (కర్మ అనే దారంతో బంధింపబడినవాడు)- అని పల్కడంవల్ల పావవాసనచేత

తన స్వరూపం మఱుగుపరచబడడమనే అజ్ఞానం కల్గుతుంది- అని, ఆ అజ్ఞానంవల్ల ఇంకా ఇంకా కర్మ చేయబడుతున్నది- అని చెప్పబడినట్లయినది.

(అనాగతానంతకాలసమీక్షయాఽపి అదృష్టసంతారోపాయ:) -ఈ కారణం వల్లనే, తరువాత రాబోయే అంతు లేని కాలపరంపరలు అన్నిటిలోను పరిశీలించి చూచినా ఈ సంసారసముద్రంనుండి బయటపడడానికి తగిన ఉపాయాన్ని చూడలేని నేను - అని అర్థం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(నిఖిలజన్తుజాతశరణ్య) ఇప్పడి అనుకూలజ్ఞళిల్ ఒన్ఱు మిన్ఱిక్కే, ప్రతికూలజ్ఞళ్ ఇల్లాతతిన్ఱిక్కే జననమాత్రయోగికళాన సకలజన్తుక్కళుక్కుమ్ శరణవరణార్హ నానవనే!

ఇత్తాల్ -ఎనక్కుమ్ శరణవరణార్హనెన్ఱ కరుత్తు. "అఖిలజగత్స్వామిన్" ఎన్ఱాప్పోలే "అస్మత్స్వామిన్" ఎన్ఱుమ్.

(శ్రీమన్) పూర్వవృత్తమ్ పారాతే విషయీకరిక్కుమ్బడి అరుకే యిరున్ద శేర్‌ప్పారుముణ్డు.

(నారాయణ) ఇజ్జన్తుక్కళ్ విముఖరాన కాలత్తిలుమ్ సత్తైయై నోక్కిక్కొణ్డు పోన్దవనల్లైయో? ఆక, అరుకే యిరున్ద పిరాట్టియై ప్పార్త్తు రక్షిత్తరుళవేణుమ్; దేవరీరై ప్పార్త్తాలుమ్ రక్షిక్కవేణుమెన్ఱపడి.

(తవ చరణారవిన్దయుగళం శరణమహం ప్రపద్యే) పరమకారుణికరాన దేవరీరుడైయతాయ్, సర్వసులభమాయ్, నిరతిశయభోగ్యమాయ్, ఒన్ఱుక్కొన్ఱు ఉపమానమామతొళియ వేఱు ఉపమానమిన్ఱిక్కే యిరున్ద తిరువడికళైయే ఉపాయమాక అధ్యవసిక్కిఱేన్.

ఆంధ్రవివరణం- భావదీపిక

(నిఖిలజంతుజాతశరణ్య) - ఈ రీతిలో అనుకూలం (మంచి) ఏదీ లేకుండా, ప్రతికూలాలు లేనివి అనేవి ఏవీ లేకుండా- అంటే- అన్ని ప్రతికూలాలను కలవారై, కేవల శారీరక జన్మను మాత్రం కలిగి ఉండే సమస్తజీవులకు శరణు పొందదగినవాడా! అని అర్థం.

దీనివల్ల నాకు శరణు పొందదగినవాడవు (శరణ్యుడవు) నీవు- అనే భావం స్ఫురిస్తున్నది. శరణాగతిగద్యలోని అయిదవ చూర్ణికలో "అఖిలజగత్స్వామిన్" అని అనగానే, "అస్మత్ స్వామిన్" అని సూచించారు కదా!

(శ్రీమన్) - "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్యజ స్రమశుభానాసురీష్వేవ యోనిషు" అని అంటూ, నన్ను గెంటి వేయడానికి అవకాశం ఇవ్వకుండా సమీపంలోనే ఉండి రక్షించే లక్ష్మీదేవికూడా ఉన్నది- అని అంటున్నారు.

(నారాయణ) - నరసమూహం అంతటికి ధారకుడై ఉండేవాడా!- అని అర్థం. ఈ జంతువు నేను నిన్ను లెక్కించకుండా ఉండే కాలంలోకూడా, నన్ను ధరించి నిలచి, నశించకుండా కాపాడినవాడవు కదా! కనుక, సమీపంలో ఉండే లక్ష్మీదేవిని చూచినా గాని, నిన్ను చూచినా గాని, ఏ రీతిలో అయినా నన్ను రక్షించి తీరాలి- అని భావం.

(తవ చరణారవిందయుగళమ్) - చాలా గొప్ప కరుణను కల్గిన నీకు చెందినవి, అందరికి సులభమైనవి, సాటి లేని ఆనందాన్ని కల్గినవి, ఒక దానితో ఇంకొకటి పోలి ఉంటాయి తప్ప, ఎంతగా వెదకినా వేటొక ఉపమానం లేనివై ఉండే నీ శ్రీచరణాలను.

(శరణం ప్రపద్యే) ఉపాయంగా నిశ్చయించుకొన్నాను- అని అర్థం. "ప్రపద్యే" అనే పదం "పత్ల్- గతౌ" అనే ధాతువునుండి పుట్టినది కనుక, "గతి" అనే అర్థాన్ని కల్గినది అయినా, "గత్యర్థాः బుద్ధ్యర్థాः" గతిని తెలిపే పదాలు బుద్ధిని (జ్ఞానాన్ని) కూడా తెలుపుతాయి- అనేన్యాయం ద్వారా ఇక్కడ జ్ఞానవిశేషరూపమైన నిశ్చయాన్ని తెల్పుతున్నది.

మూలము

3. ఏవమవస్థితస్యాప్యర్థిత్వమాత్రేణ పరమకారుణికో భగవాన్ స్వానుభవ ప్రీత్యోపనీతైకాన్తికాత్యన్తిక నిత్యకైఙ్కర్యైకరతిరూప నిత్యదాస్యం దాస్యతీతి విశ్వాస పూర్వకం భగవన్తం నిత్యకిఙ్కరతాం ప్రార్థయే.

ఏవమ్ అవస్థితస్యాపి = పూర్వం తెల్పిన రీతిలో ఆకించన్యాదులను కల్గినవాడను అయినా, పరమకారుణికः భగవాన్ = గొప్ప కరుణను సహజంగా కల్గిన భగవానుడు, అర్థిత్వమాత్రేణ =నేను ప్రార్థిస్తున్నాను- అనే కారణంచేతనే, స్వానుభవప్రీత్యా = తన అనుభవం వల్ల కల్గిన ప్రీతిచేత, ఉపనీత = కల్గించబడినది, ఐకాంతిక = ఏకాంతమైనది, ఆత్యంతిక = అంతు లేనిది, నిత్య =నిత్యమైనది

అయిన, కైంకర్య+ఏకరతిరూప = కైంకర్యంలో మాత్రమే ఆనందాన్ని కల్గి ఉండడమనే రూపంలోని, నిత్య దాస్యం = (తనయొక్క) నిత్యకైంకర్యాన్ని, దాస్యతి ఇతి = అనుగ్రహిస్తాడు -అనే, విశ్వాసపూర్వకం = విశ్వాసంతో, భగవంతం = భగవానుడైన శ్రీమన్నారాయణుని, నిత్యకింకరతాం = నిత్యకైంకర్యాన్ని (అనుగ్రహించవలసినదిగా) ప్రార్థయే = ప్రార్థిస్తున్నాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏవమవస్థితేత్యాది) ఉపాయవరణానన్తరమ్ అర్థిత్వమాత్రత్తాలే తమక్కు దాస్యరసత్తై త్తన్దరుళవేణుమెన్గిఱ మహావిశ్వాసత్తై మున్నిట్టుక్కొణ్డు ప్రాప్యత్తై ప్రార్థిక్కిఱార్.

(ఏవమవస్థితస్యాపి) ఉక్తప్రకారత్తిలే నిన్ఱ ఎనక్కుమ్. అతావతు- అపరాధానామాలయనాయ్, అకిఞ్చననాయ్‌క్కొణ్డు దేవరీర్ తిరువడికళైయే ఉపాయమాక ప్పఱ్ఱిన ఎనక్కు మెట్టపడి.

(అర్థిత్వమాత్రేణ) విరోధివర్గత్తిల్ ఉపేక్షైయాతల్, ప్రాప్యత్తిల్ త్వరైయాతలిట్టిక్కొయిరుక్క, ప్రాప్యత్తిల్ నిరపేక్షనాయిరాతే అపేక్షిత్తమాత్రత్తాలే.

(పరమకారుణికో భగవాన్) ఎన్నుడైయ సాంసారికమాన దుఃఖత్తై క్కణ్డు, "భృశం భవతి దుఃఖితః" ఎన్గిఱపడియే మికవుమ్ పొఱుక్కమాట్టాత స్వభావత్తైయుడైయనాయ్, ఆత్మోజ్జీవనత్తుక్కు హేతువాన జ్ఞానశక్త్యాదికళాల్ పరిపూర్ణనాయిరున్దుళ్ళ దేవరీర్. ఇవ్విశేషణఙ్గళిరణ్డుమ్ అర్థనామాత్రత్తాలే పురుషార్థప్రదనాకైక్కు హేతుశొల్లుకిఱతు. మేల్ అపేక్షిత్తవ్వై చ్చొల్లుకిఱతు.

(స్వానుభవప్రీత్యోపనీతైకాన్తికాత్యన్తిక కైఙ్కర్యైకరతిరూప) తన్నుడైయ అనుభవప్రీతియాలే యుణ్డావతాయ్, ఒరుపడిప్పట్టు ముడివిన్ఱిక్కే యిరున్దుళ్ళ కిఙ్కరస్వభావత్తై ప్పఱ్ఱియిరుక్కిఱ ఆశైయై వడివాక వుడైత్తాయిరున్దుళ్ళ,

(నిత్యదాస్యం దాస్యతీతి విశ్వాసపూర్వకమ్) యావదాత్మభావియాన దాస్యత్తై త్తన్దరుళ వేణుమెన్గిఱ మహావిశ్వాసత్తై మున్బాకక్కొణ్డు.

(భగవన్తం నిత్యకిఙ్కరతాం ప్రార్థయే) *పూజ్యనాన సర్వేశ్వరనై క్కుఱిత్తు నిత్యకైఙ్కర్యత్తై ప్రార్థిక్కిఱేన్. దాస్యమెన్ఱుమ్, కైఙ్కర్యమెన్ఱుమ్ పర్యాయమ్.

---

* పాఠాంతరం : కల్యాణగుణఙ్గళుక్కెల్లామూ ఱ్ఱిన్ఱు వాయాన జ్ఞానశక్త్యాదిగుణఙ్గళాలుమ్ తన్నై యాశ్రయిత్తు నిఱమ్ పెఱుమ్బడియాన సర్వేశ్వరనై.

ఆంధ్రవివరణం- భావదీపిక

3. మూడవ చూర్ణిక

అవతారిక :- భగవానుని ఉపాయంగా ఆశ్రయించగానే "నేను నిన్ను ప్రార్థించడాన్ని ఆధారంగా చేసికొని, తావన్మాత్రంతో నాకు కైంకర్యాన్ని అనుగ్రహించాలి" అనే మహావిశ్వాసాన్ని ముందుంచుకొని (పురస్కరించుకొని) ప్రాప్యమైన కైంకర్యాన్ని ఇందులో ప్రార్థిస్తున్నారు.

వ్యాఖ్యానమ్ : (ఏవమవస్థితస్యాపి) - పూర్వం తెల్పిన రీతిలో ఉండే నాకు-అనిఅర్థం. అంటే- "అహమస్మ్యపరాధానామాలయః" ఇత్యాది అహిర్బుధ్న్యసంహితావచనంలో పల్కిన రీతిలో దోషాలకు అన్నిటికి ఆశ్రయంగా ఉండేవాడనై, అకించనుడనై, నీ శ్రీచరణాలనే ఉపాయంగా ఆశ్రయించిన నాకు - అని అర్థం.

(అర్థిత్వమాత్రేణ) - ప్రాప్యానికి అడ్డుగా ఉండే దోషాలలో సంబంధాన్ని లేనివాడనుగా నేను లేను. ప్రాప్యమైన కైంకర్యంలో. "దానిని పొందితీరాలి" అనే త్వరను కలవాడనుగాకూడా లేను. అయితే, ఆ కైంకర్యాన్ని కోరకుండా ఉండకుండా, ప్రార్థించినందున నా ప్రార్థననే కారణంగా చేసికొని- అని భావం.

(పరమకారుణికో భవాన్) - లౌకిక జీవనంలో నేను అనుభవించే బాధలను చూచి, "భృశం భవతి దుఃఖితః" అనే శ్రీరామాయణ శ్లోకంలో పల్కిన రీతిలో, ఇతరుల దుఃఖాన్ని చూచి మిక్కిలి సహించలేని స్వభావాన్ని కలవాడవై, ఆత్మోజ్జీవ నానికి హేతువులైన జ్ఞానం, శక్తి మొదలైన ఆఱు గుణాలతో పూర్ణుడవై ఉండడం వల్ల "భగవాన్" అనే పేరును పొందిన నీవు- అని భావం. ఈ రెండు పదాలు, ప్రార్థించినంతలోనే పరమపురుషార్థాన్ని భగవానుడు ఇస్తాడు- అనేదానికి అనుగుణంగా ప్రయోగింపబడ్డాయి. తరువాత తాము కోరే పరమపురుషార్థాన్ని గూర్చి తెల్పుతున్నారు.

(స్వరూపానురూపప్రీత్యా+ఉపనీత+ఐకాంతిక+ఆత్యంతికనిత్యకైంకర్య రతిరూప) - తనను అనుభవించడంవల్ల కలిగే ప్రీతిచేత కల్గింపబడేదై, ఒకే రీతిలో ఉన్నదై, అంతు లేనిదై ఉండే నిత్యకైంకర్యాన్ని గూర్చిన ఆశనే రూపంగా కల్గినదైన- నిత్యకైంకర్యం మూర్తీభవించినట్లుండే- అని అర్థం.

(నిత్య దాస్యం దాస్యతీతి) - "నిత్యమైన నా ఆత్మ ఉన్నంతవరకు దాస్యాన్ని అనుగ్రహిస్తాడు- అనే-

(విశ్వాసపూర్వకమ్) - మహావిశ్వాసాన్ని పురస్కరించుకొని,

(భగవంతం నిత్యకింకరతాం ప్రార్థయే) -మిగిలిన అన్ని కల్యాణగుణాలకు అనురూపాలైన జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం,వీర్యం, తేజస్సు- అనే ఆఱు గుణాలు తనను ఆశ్రయించి ప్రకాశాన్ని పొందేటట్లు ఉండేవాడు కనుక- "భగవాన్" అని అనబడే భగవానుని ఉద్దేశించి, నిత్యమైన కైంకర్యాన్ని ప్రార్థిస్తున్నాను. "దాస్యమ్", "కింకరతా" అనే రెండు శబ్దాలు కైంకర్యమనే ఒకే అర్థాన్ని తెల్పుతున్నాయి.

మూలము

4. తవానుభూతిసమ్భూత ప్రీతికారితదాసతామ్ ।
దేహి మే కృపయా నాథ ! న జానే గతిమన్యథా ॥

5. సర్వావస్థోచితాశేషశేషతైకరతిస్తవ ।
భవేయం పుణ్డరీకాక్ష ! త్వమేవైవం కురుష్వ మామ్ ॥

నాథ =నాథా !, తవ = నీయొక్క, అనుభూతిసంభూత = అనుభవం వల్ల కల్గిన, ప్రీతికారిత =ప్రీతిచే చేయించబడిన, దాసతాం =కైంకర్యాన్ని, మే= నాకు, కృపయా = కృపతో, దేహి = అనుగ్రహించు, అన్యథా= వేఱొక రీతిలో, గతిం = గతిని, న జానే = నేను తెలియను.

పుండరీకాక్ష = ఓ పుండరీకాక్ష!, తవ =నీకు, సర్వ+అవస్థా+ఉచిత = అన్ని సన్నివేశాలకు తగిన, అశేషశేషతా+ఏకరతిః = సమస్తకైంకర్యాలను చేయడంలో మాత్రమే ఆనందాన్ని కలవాడను, భవేయం = కాగలను, త్వమ్+ఏవ =నీవే, మామ్ = నన్ను, ఏవం = ఈవిధంగా, కురుష్వ = చేయాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తవానుభూతీత్యాది) తమ్ముడైయ పాశురత్తాలే ప్రాప్యత్తై ప్రార్థిత్తార్, కీழ్, ఇతిల్ - ఐతిహాసికర్ ప్రార్థిత్త పాశురత్తాలే ప్రార్థిక్కిఱార్; ఎన్ద ప్పాశురత్తుక్కు ఈశ్వరన్ ఇరఙ్గు మెన్నతియాతపడియాన తమ్ముడైయ ప్రాప్యత్వరైయాలే.

(తవానుభూతిసమ్భూత ప్రీతికారితదాసతామ్, దేహి మే కృపయా నాథ న జానే గతిమన్యథా, సర్వావస్థోచితాశేష శేషతైకరతి స్తవ, భవేయం పుణ్డరీకాక్ష త్వమేవైనం కురుష్వ మామ్) ఉన్నుడైయ అనుభూతియాలేయుణ్డాన ప్రీతియాలే పణ్ణప్పట్ట దాస్యత్తై త్తన్దరుళవేణుమ్. రుచిక్కు మేఱ్పడ ఇట్టియిలే యిరుక్కిఱ ఎనక్కు

ఇత్తలైయిల్ దుర్గతియై క్కణ్డు ఇరఙ్గిన ఇరక్కత్తాలుమ్, అవర్జనీయమాన సమ్బన్ధత్తాలుమ్ ఇప్రకారమొళ్గియ వేఱు ఎనక్కు ఓరుపాయమటికిలేన్.

(సర్వావస్థోచితాశేషశేషతైకరతిస్తవ) ఇద్దాస్యత్తుక్కడియాన ప్రీతియు మెనక్కుణ్డామ్బడి దేవరీరే కటాక్షిత్తరుళ వేణుమెన్గిఱార్. దేవర్తిరువడికళిలే సర్వావస్థోచితమాయిరున్దుళ్ళ సర్వశేషత్వత్తై యొన్తైయుమే పరిగియిరున్దుళ్ళ ప్రేమత్తై యుడైయనాక వేణుమ్.

(పుండరీకాక్ష) ఇప్రేమత్తై "జితన్తే పుణ్డరీకాక్ష" ఎన్గిఱపడియే రుచిజనకమాన విశేషకటాక్షత్తాలే పణ్ణియరుళవేణుమ్.

(త్వమేవైవం కురుష్వ మామ్) ఎన్బక్కల్ ఒరు సహకార్యన్తరత్తై అపేక్షియాతే, సర్వాపేక్షితఙ్గళుక్కుమ్ దేవరీరైయే ప్పార్త్తిరుక్కుమెన్నై దేవరీరే ఇప్పడి పణ్ణియరుళ వేణుమ్.

ఆంధ్రవివరణం - భావదీపిక

(4,5) నాల్గవ, అయిదవ చూర్ణికలు

అవతారిక :- శ్రీరామానుజులు తమ సూక్తితో ప్రాప్యమైన కైంకర్యాన్ని ఇంతకుముందు వేడారు. ఇతిహాసాలలో కన్పించే పూర్వులు ప్రార్థించిన సూక్తులతో దానిని ప్రార్థిస్తున్నారు- ఈ రెండు చూర్ణికలలో. ఏ మాటకు భగవానుడు అనుగ్రహిస్తాడో తెలియదు కనుక, తమకు ప్రాప్యంలో గల త్వరచేత ఈ విధంగా చేస్తున్నారు.

నాల్గవ చూర్ణిక-వ్యాఖ్యానమ్ :- (తవానుభూతిసంభూత ప్రీతికారిత దాసతామ్ దేహి) - నీ అనుభవంవల్ల కలిగే ఆనందంచేత చేయబడే దాస్యంయొక్క ఆనందాన్ని నాకు అనుగ్రహించాలి.

(మే) - ఇందులో "రుచి" అనబడే అభినివేశానికి మించి ఏమీ లేని నాకు.

(కృపయా నాథ!) -దాసుని దుర్గతిని చూచి పొందిన కృపవల్ల, దాసునితో గల విడదీయరాని సంబంధంచేత దీనిని నీవే చేసితీరాలి.

(న జానే గతి మన్యథా) -నీవు కృప చూపితే తప్ప వేఱొక గతిని తెలియను.

అయిదవ చూర్ణిక వ్యాఖ్యానమ్ :- (సర్వావస్థోచితాశేష శేషతైకరతిస్తవ) - "ఈ దాస్యానికి కారణమైన ప్రీతి కూడా నాకు కలిగేటట్లుగా నీవే అనుగ్రహించాలి" అని

అంటున్నారు. "నీ శ్రీచరణాలలో అన్ని స్థితులకు తగిన అన్ని విధాలైన కైంకర్యాలనే గూర్చిన ప్రేమను కలవాడను కావాలి" అని అర్థం.

(భవేయం పుండరీకాక్ష!) - "జితం తే పుండరీకాక్ష!" అనే జితంతే స్తోత్రశ్లోకంలో చెప్పబడిన రీతిలో రుచిని కల్గించే కటాక్షంచేతనే, ఆప్రేమను కలవాడను అయేటట్లు చేయాలి.

(త్వమేవైవం కురుష్వ మామ్) - నానుండి ఏ ఉపాయానుష్ఠానాన్ని ఎదురు చూడకుండా నేను కోరే అన్నిటికి నిన్నే ఎదురు చూచే నన్ను నీవే ఈ విధంగా చేయాలి.

మూలము

6. ఏవంభూత తత్త్వయాథాత్మ్యావబోధ తదిచ్ఛారహితస్యాపి, ఏతదుచ్చారణ మాత్రావలమ్బనేన ఉచ్యమానార్థపరమార్థనిష్ఠం మే మనస్త్వమేవాద్యైవ కారయ.

ఏవం భూత = పూర్వం తెల్పిన రీతిలోని, తత్త్వయాథాత్మ్య = ఆత్మతత్త్వం యొక్క యథాతథమైన, అవబోధ = జ్ఞానాన్ని, తదిచ్ఛా = ఆ జ్ఞానాన్ని పొందాలనే ఆశను, రహితస్య+ అపి =లేనివాడను అయినా, ఏతత్+ ఉచ్చారణ మాత్ర+ అవలంబనేన = "నేను నిన్ను శరణు వేడుతున్నాను" అని ఉచ్చరించిన మాటనే ఆలంబనంగా చేసికొని, మే మనః = నామనస్సును, ఉచ్యమానార్థ పరమార్థనిష్ఠం = చెప్పబడుతున్న ఉపాయ ఉపేయాలలోని యథార్థజ్ఞానంలో నిష్ఠను కలవానినిగా, త్వమేవ =నీవే, అద్య ఏవ = ఈనాడే, కారయ = చేయాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఏవమ్భూతేతి) ఉమ్ముడైయ పక్కల్ అపేక్షితత్తై త్తరుకైక్కు ప్రాప్యత్తినుడైయ యథాజ్ఞానముమ్ తద్రుచియుమిన్టిక్కోయిరుక్క, ఉమ్ముడైయ అపేక్షితత్తై త్తరుకైక్కు ముతలేతు? ఎన్న, ఇప్పాశురత్తై చ్చొన్నమాత్రత్తిలే ఇతిఱ్ఱొన్న వాక్యత్తినుడైయ తాత్పర్యత్తిలే ఎన్నుడైయ మనస్సు నిష్ఠమామ్బడి దేవరీరే పార్త్తరుళవేణు మెన్గిఱార్.

(ఏవమ్భూతతత్త్వ యాథాత్మ్యావబోధ) జీవస్వరూపమెన్న, పరస్వరూపమెన్న, ప్రాప్తిఫలమానకైఙ్కర్యమెన్న- ఇవ*ర్*రినుడైయ యథాజ్ఞానమిన్టిక్కే యిరున్దతేయాకిలుమ్.

(తదిచ్ఛారహితస్యాపి) అతిలే ఇచ్చైయిన్టిక్కే యిరున్దతేయాకిలుమ్,

(ఏతదుచ్చారణమాత్రావలమ్బనేన) ఉక్తమాన పాశురత్తినుడైయ ఉచ్చారణ మాత్రత్తైయే పర్రాశాక్కొణ్డు,

(ఉచ్యమానార్థ పరమార్థనిష్ఠం మే మనః) ఇతిలే శొల్లప్పడానిన్ఱుళ్ళ అర్థత్తినుడైయ యాథాత్మ్యత్తిలే నిష్ఠమామ్బడి ఒరు కైమ్ముతలిన్ఱిక్కే యిరుక్కిఱ ఎన్ఱుడైయ * చపలస్వభావమాన మనస్సై.

(త్వమేవాద్యైవ కారయ) సహకారినిరపేక్షరాన దేవరీరే విళమ్బియాతపడి ఇప్పోతే పణ్ణియరుళవేణుమ్.

ఆంధ్రవివరణం- భావదీపిక

6. ఆఱవ చూర్ణిక

అవతారిక :- "నేను మీరు అడిగినదానిని ఇవ్వాలి అంటే, పరమపదాన్నిగూర్చిన యథార్థజ్ఞానం, అందులో అభిరుచి మీకు ఉన్నదా?" అని భగవానుని అభిప్రాయం కాగా, "ఈ మాటను నేను పలుకడమే కారణంగా చేసికొని, దానిలో -ఆ విషయంలో నా మనస్సు స్థిరమైన నిష్ఠను కల్గి ఉండేటట్లు నీవే అనుగ్రహించాలి" అని అంటున్నారు.

వ్యాఖ్యానమ్ : (ఏవంభూతతత్త్వయాథాత్మ్య + అవబోధతదిచ్ఛారహితస్యాపి) - జీవస్వరూపం, పరస్వరూపం, పరమాత్మను చేరి పొందే ఫలమైన కైంకర్యం- అనేవానినియొక్క యథార్థజ్ఞానాన్ని లేకుండా ఉన్నా, అందులో ఇచ్ఛను లేకపోయినా- అని అర్థం.

(ఏతదుచ్చారణమాత్రావలంబనేన) - పూర్వం పల్కిన మాటయొక్క ఉచ్చారణనే ఆలంబనంగా చేసికొని,

(ఉచ్యమానార్థపరమార్థనిష్ఠం మే మనః) - "నిన్ఱవానిల్లా నెఞ్చు" (పెరియతిరు-1-1-4) (నిలచినచోట నిలువని నామనస్సు) అని తిరుమంగైయాళ్వార్ల చేత, "ప్రమాథి" (గీత-6-34) అని గీతలోను చెప్పబడిన రీతిలోనే, ఏమంచిని లేని నా మనస్సును, ఇంతవరకు చెప్పబడ్డ అర్థంలో నిజంగా నిలచి ఉండేటట్లుగా, నిష్ఠను కల్గి ఉండేటట్లుగా-

(త్వమేవ అద్యైవ కారయ) - ఏ సహాయాన్ని ఎదురు చూడని ఉపాయమైన నీవే ఆలస్యం లేకుండా ఇపుడే చేయాలి.

---

* పాఠాంతరం : నిన్ఱవానిల్లా ప్రమాథియాన.

మూలము

7. అపారకరుణాముధే ! అనాలోచితవిశేషాశేషలోకశరణ్య ! ప్రణతార్తిహర! ఆశ్రితవాత్సల్యైకమహోదధే ! అనవరత విదితనిఖిలభూతజాత యాథాత్మ్య ! సత్యకామ! సత్యసఙ్కల్ప ! అపత్సఖ ! కాకుత్స్థ ! శ్రీమన్నారాయణ ! పురుషోత్తమ! శ్రీరఙ్గనాథ! మమ నాథ ! నమోఽస్తు తే.

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితమ్ శ్రీరఙ్గగద్యమ్ సమ్పూర్ణమ్

అపారకరుణా+అంబుధే = అంతులేని కరుణకు సముద్రం వంటివాడా !, అనాలోచిత విశేష = ఆలోచింపబడని (లెక్కింపబడని) గుణదోషాల రూపంలోని విశేషాలను కల, అశేషలోక = సమస్తలోకానికి, శరణ్య = గొప్ప శరణమైనవాడా!, ప్రణత+ఆర్తిహర = భక్తుల ఆర్తిని తీర్చేవాడా!, ఆశ్రిత వాత్సల్య+ఏకజలధే = భక్తుల పట్ల వాత్సల్యానికి అద్వితీయమైన సముద్రంవంటివాడా!, అనవరతవిదిత = నిత్యం తెలియబడిన, నిఖిల భూతజాతయాథాత్మ్య =సమస్త ప్రాణి సమూహాల యథార్థస్వరూపాన్ని కలవాడా!, సత్యకామ =కోరికలను అన్నిటినీ పొందినవాడా!, సత్యసంకల్ప = సత్యమైన సంకల్పాన్ని కలవాడా!, ఆపత్సఖ =ఆపదలలో మిత్రమా!, కాకుత్స్థ = కకుస్థుని వంశంలో పుట్టినవాడా!, శ్రీమన్నారాయణ = శ్రీమన్నారాయణా!, పురుషోత్తమా! = పరమపురుషా !, శ్రీరంగనాథ = శ్రీరంగనాథా!, మమ నాథ = నాస్వామీ !, తే నమః అస్తు = నీకే నా ఆత్మ భోగ్యమై ఉండాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అపారేత్యాది) ఇప్పడి అపేక్షితమ్ శెయ్‌కైక్కు హేతువాన అత్తలైయిల్ స్వభావజ్ఞై అరుళిచ్చెయ్‌కిఱార్

(అపారకరుణాముధే) కరై యిఱన్దుళ్ళ కృపాసముద్రమానవరే! కరుణై యాకిఱతు- పరదుఃఖాసహిష్ణుత్వమ్. అతు అపరిచ్ఛేద్యమాకైయాలే సముద్రమాక ప్పేశుకిఱార్, అతుక్కు అపారత్వమాకిఱతు- "వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః" ఎన్గిఱపడియే ఆశ్రితరళవిన్గియే, మనుష్యసామాన్యత్తిలుమ్ వన్దేఱుకై. ఇత్తాల్- ఎన్నళవుమ్ వర వెళ్ళమ్ కోత్తతు- ఎన్గిఱార్.

(అనాలోచితవిశేషాశేషలోకశరణ్య) జన్మత్తాల్ వన్ద తాழ్ప్వైగళ్ఞగ్గెన్న; గుణత్తాలుమ్ జ్ఞానత్తాలుమ్ వన్ద తాழ్ప్వైగళ్ఞగ్గెన్న,- ఇబ్బేదఙ్గళొన్ఱైయుమ్ పారాతే, యిరున్దతే కుడియాక ఎల్లార్‌క్కుమ్ శరణవరణార్హనానవనే ! ఇత్తాల్ - కీழ్చ్చొన్న కృపాకార్యమాన సర్వలోకశరణ్యత్వమ్ శొల్లిగళ్ఞు.

(ప్రణతార్తిహర) ఉక్తమాన కృపైయైయుమ్, శరణ్యతైయైయు మనుసన్ధిత్తు తిరువడికళిలే తలై శాయ్త్తరుళైయ ఇళ్ళవుకళై త్తీర్క్కుమవనే!

(ఆశ్రితవాత్సల్యమహోదధే) అస్తీన్ట కన్టినుడైయ మలతై స్వయప్రయోజనమాక ప్పోక్కుమ్ ధేనువైప్పోలే, ఆశ్రితరుడైయ దోషత్తై దేవరీరే తన్పేఱాక *ప్పోక్కుకై యాకిఱ ఇస్స్వభావమ్ అనుసన్ధాతాక్కళుక్కు ప్పరిచ్ఛేదిక్కవొణ్ణాతాయిరుక్కుమ్ పెరుమై యైయుడైయవనే! "మహోదధే" ఎన్ఱ - ఉక్తమాన కరుణాముధియిఱ్కాట్టిల్ మికుతి శొల్లుకిఱతు.

ఆంధ్రవివరణం- భావదీపిక

7. ఏడవ చూర్ణిక

అవతారిక :- ఈ విధంగా తమయొక్క ఆ మనోరథాన్ని నెఱవేర్చడానికి కారణమైన భగవానుని స్వభావాలను గూర్చి ఇందులో పల్కుతున్నారు.

వ్యాఖ్యానమ్ : (అపారకరుణాంబుధే) - తీరాన్ని దాటిన కరుణకు సముద్రం వంటివాడా! అని అర్థం. కరుణ అంటే ఇతరుల దుఃఖాన్ని సహించలేకపోవడం. ఇది అపారంగా ఉండడంవల్ల దానిని సముద్రంగా పల్కుతున్నారు. "వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః" (మానవుల దుఃఖాలను చూచి శ్రీరాముడు వారికంటే ఎక్కువ దుఃఖించేవాడు) అనే శ్రీరామాయణ శ్లోకంలో చెప్పబడిన రీతిలో "తన భక్తులుమాత్రమే కాకుండా, ఏమానవుడు దుఃఖాన్ని పొందినా, తాను అతనికంటే ఎక్కువ దుఃఖాన్ని పొందడం ఈ కరుణకు అపారత్వం. ఈ రీతిలో తీరాన్ని దాటినందువల్ల కరుణ నావరకు ప్రవహించి వచ్చింది- అని అంటున్నారు.

(అనాలోచిత విశేష + అశేషలోక శరణ్య) - జన్మవృత్తం, జ్ఞానం మొదలైన వానిచేత ఏర్పడే హెచ్చు తగ్గులు దేనినీ చూడకుండా, ప్రాణంతో ఉండే సమస్తజీవులకు శరణు పొందదగినవాడా! అని అర్థం. దీనివల్ల మొదట చెప్పబడిన కరుణవల్ల సిద్ధించిన "సర్వలోకశరణ్యత్వం" (సమస్తలోకాలకు శరణు పొందదగిన వాడై ఉండడం) చెప్పబడింది.

(ప్రణతార్తిహర) - ముందు పల్కిన కరుణను, సర్వలోక శరణ్యుడై ఉండడాన్ని తలచి శ్రీచరణాలలో శరణు పొందినవారి దుఃఖాలను తీర్చేవాడా!

---

* పాఠాంతరం : పాఱుక్కైయాకిఱ.

(ఆశ్రితవాత్సల్యైకజలధే) - అపుడే పుట్టిన లేగదూడ ఒంటిలో ఉండే మురికి తనకు భోగ్యవస్తువుగా గ్రహించి నాకి దానిని పోగొట్టే గోవువలె, భక్తుల దోషాలను మఱచి, మన్నించడమనే స్వభావం వాత్సల్యం. ఆ గుణాన్ని అనుసంధించే వారికి పరిచ్ఛేదించడానికి సాధ్యం కాకుండా ఉండే గొప్పతనాన్ని కలవాడా ! -అని అర్థం. "మహోదధే" (గొప్ప సముద్రమా !) అని ముందు పల్కిన కరుణాసముద్రంకంటే ఇది ఇంకా చాలా గొప్పది- అని తెలుపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అనవరతేత్యాది) సర్వకాలముమ్ అటియప్పట్టిరున్దుళ్ళ సకలభూత జాతజ్ఞనిముడైయ ఉణ్మైయైయుడైయవనే ! ఇత్తాల్- స్వతస్సర్వజ్ఞరాన దేవరీర్‌క్కు ఎన్నుడైయ తణ్మైయై నానటివిక్కవేణ్డావితే -ఎన్ఱె.

(సత్యకామ) నిత్యమాన కామజ్ఞళై యుడైయనానవనే ! ఇత్తాల్- ఆశ్రితరుడైయ అపేక్షితజ్ఞళై క్కొడుక్కైక్కుడియాన అవాప్తసమస్తకామత్వమ్ శొల్లుకిఱతు.

(సత్యసఙ్కల్ప) అమోఘసఙ్కల్ప. అపూర్వజ్ఞళై సఙ్కల్పిత్తు క్కొడుక్కుమిడత్తిల్ అవై తప్పాతిరుక్కై.

(ఆపత్సఖ) ఆపత్తుక్కు తుణైయానవనే ! తన్నాల్ వన్ద ఆపత్తుక్కుమ్, పిఱరాల్ వన్ద ఆపత్తుక్కుమ్ తుణైయాకైయొళ్ళియ, రక్షకరాన దేవరీర్ కైవిట్టవళవిలుమ్ దేవరీరైయే తుణైయాక ప్ప్రార్థలాయిరుక్కై.

(కాకుత్స్థ) నమ్మాల్ వన్ద అనర్థత్తుక్కుమ్ నామే తుణై ఎన్నుమిడమ్ ఎజ్గే కణ్డీర్? ఎన్న; కకుత్స్థవంశ ప్రసూతరాన దేవరీరాచరిత్ర అర్థమన్ఱో. "వధార్హమపి కాకుత్స్థ: కృపయా పర్యపాలయత్" ఎన్నక్కడవతిత్తే.

(శ్రీమన్) దేవరీరుపేక్షిత్తాలుమ్ దేవరాల్ విడవొణ్ణాతపడి అరుకే యిరున్దు శేరవిడువారుముణ్డెన్ఱె. ఇత్తాల్- అరుకే యిరుక్కిఱ పిరాట్టియై ప్పార్త్తు రక్షిత్తరుళవేణుమెన్ఱె.

(నారాయణ) అవళ్తానే శిల కుఱ్ఱమ్ శొల్లిలుమ్, "ఎన్నడియార్ అతు శెయ్యార్" ఎన్నుమ్ దేవరోడుణ్డాన సమ్బన్ధత్తై ప్పార్త్తు రక్షిత్తరుళ వేణుమ్

(పురుషోత్తమ) అర్థిప్పారై "ఉదారా:" ఎన్నుమ్ దేవరీరుడైయ ఔదార్యత్తై ప్పార్త్తు రక్షిత్తరుళవేణుమ్.

(శ్రీరఙ్గనాథ) కీర్తి చ్చొన్న స్వభావఙ్గళెల్లామ్ శాస్త్రఙ్గళిలే కేట్టుప్పోకామే ప్రత్యక్షిక్కలామ్బుడియన్తో దేవరీర్ కోయిలిలే వన్దు కణ్వళర్న్దరుళుకిఱతు.

(మమ నాథ) కోయిలిలే వన్దు కణ్వళర్న్దరుళుకిఱతు ఎనక్కు ముత్తైయై ఉణర్త్తుగైక్కిఱతే - ఎన్గిఱార్.

(నమోఽస్తు తే) ముత్తైయై యుణర్న్దార్క్కు అపేక్షితమాయ్, స్వరూపాను రూపమాన పురుషార్థత్తై యపేక్షిత్తు త్తలైక్కట్టుకిఱార్. "ఉణ్డిట్టాయ్ ఇని యుణ్ణుమ్బి యాయ్" ఎన్నక్కడవతిఱే. దేవరీర్క్కే శేషమాన ఇవ్వాత్మావస్తు దేవరీర్క్కే భోగ్యమాయ్ త్తలైక్కట్టవేణుమ్.

పెరియవాచ్చాన్బిళ్ళై తిరువడికళే శరణమ్

పెరియవాచ్చాన్బిళ్ళై అరుళిచ్చెయ్త శ్రీరఙ్గగద్యవ్యాఖ్యానమ్ మున్నిన్నిన్రు

ఆంధ్రవివరణం - భావదీపిక

(అనవరత విదితనిఖిలభూతజాత యాథాత్మ్య) - అన్ని ప్రాణిసమూహాలను గూర్చిన యథార్థ తత్త్వాన్ని యథాతథంగా అన్ని కాలాలలోను తెలిసినవాడా ! దీనివల్ల, సహజంగా అన్నిటినీ తెలిసిన నీకు నేను తెలుపవలసిన రీతిలో ఉన్నదా నా నైచ్యం!- అని భావం.

(సత్యకామ) -ఎల్లప్పుడు నెఱవేఱిన కోరికలను కలవాడా ! అని అర్థం. దీనివల్ల భక్తులవద్దనుండి దేనినీ ఎదురు చూడకుండా వారి కోరికలను తీర్చడానికి కారణమైన "అవాప్తసమస్తకామత్వమ్" (అని కోరికలు నెఱవేరడం) చెప్పబడుతున్నది.

(సత్యసంకల్ప) వ్యర్థం కాని సంకల్పాన్ని కలవాడా ! భక్తులకు అపూర్వాలైన భోగాలను సంకల్పమాత్రంతోనే కల్గించి, అనుగ్రహించేటపుడు ఆ సంకల్పం వ్యర్థం కాకుండా ఉండడం దీనిచేత చెప్పబడింది.

(ఆపత్సఖ) - ఆపదలను పోగొట్టే స్నేహితుడా !- అని అర్థం. జీవునివల్ల వచ్చే ఆపదలను, ఇతరుల వల్ల వచ్చే ఆపదలను తీర్చి, కాపాడే భగవానుడే విడచిపెట్టినా భగవానునే రక్షకునిగా ఆశ్రయించేటట్లు ఉండే స్థితి తెలుపబడింది. "జీవునివల్ల వచ్చే ఆపదలకు నేనే రక్షకుడను- అనే విషయాన్ని మీరు ఎక్కడ గమనించారు?" అని అంటే-

(కాకుత్స్థ) - కాకుత్స్థవంశంలో జన్మించిన శ్రీరామా! కకుత్స్థవంశంలో అవతరించిన నీవే - "స పిత్రా చ పరిత్యక్తः సురైశ్చ సమహర్షిభిः, త్రీన్ లోకాన్ సంపరిక్రమ్య తమేవ శరణం గతः, స తం నిపతితం భూమౌ శరణ్యः శరణాగతమ్, వధార్హమపి కాకుత్స్థः కృపయా పర్యపాలయత్" (రామా-సుందర- 38-34,35) (ఆ కాకాసురుడు, తండ్రిచేత, (తల్లిచేత) మహర్షులతో పాటుగా అందఱిచే విడువబడిన ఆ కాకాసురుడు ముల్లోకాలను తిరిగి అతనినే శరణు పొందాడు. శరణ్యుడైన ఆ శ్రీరాముడు భూమిపై పడినవాడు, శరణాగతుడు అయిన కాకాసురుడు వధింపదగినవాడైనా, కృపతో రక్షించాడు.) అని శ్రీరామాయణంలో లిఖింపబడడం చూడలేదా! అని అంటున్నారు.

(శ్రీమన్) - నీవు ఉపేక్షించినా, నీవు కూడా ఉపేక్షించడానికి వీలుకానట్లుగా నీ దగ్గరలో ఉండి శరణాగతుని నీతో చేర్చే లక్ష్మీదేవి ఉన్నది కదా ! అని భావం. దీనివల్ల, నీ దగ్గరలో ఉండే లక్ష్మీదేవిని చూచి అయినా రక్షించాలి- అని అంటున్నారు.

(నారాయణ !)- అతడే కదా **"తన్నడియార్ తిఱత్తకత్తు త్తామరైయాళాకిలుమ్ శితకురైక్కుమేల్, ఎన్నడియార్ అదు శెయ్యార్, శెయ్దారేల్ నన్ఱు శెయ్దార్"** (భగవద్భక్తుల విషయంలోలక్ష్మీదేవి ఒకవేళ దోషారోపణను చేసినా, భగవానుడు - "నా దాసులు తప్పు చేయరు. చేస్తే మంచినే చేస్తారు) అని అనేవాడవు కదా నీవు - దీనివల్ల. మన ఇరువురిమధ్య ఉండే సంబంధాన్ని చూచి అయినా రక్షించాలి- అని అంటున్నారు.

(పురుషోత్తమ)- నీవద్ద అర్థించి తమమనోరథాలను పొందే వారిని సైతం **"ఉదారాస్సర్వ ఏవైతే"** (వీరంతా ఉదారులు) అని పలికావుకదా, నీవు. నీ ఆ ఔదార్యగుణాన్ని చూచి అయినా నన్ను రక్షించాలి- అని అంటున్నారు.

(శ్రీరంగనాథ) - శ్రీరంగనాథా ! పూర్వం పల్కిన నీ గుణాలు అన్నీ ఎల్లప్పుడు శ్రుతి, స్మృతి, ఇతిహాసాది గ్రంథాలలో విని, తావన్మాత్రంతో తృప్తిపడడం కూకుండా, నేరుగా దర్శించేటట్లుగా కదా నీవు శ్రీరంగంలో శయనించి ఉన్నావు.

(మమ నాథ) - శ్రీరంగంలో శయనించి ఉండడం దాసునకు (నాకు) నీతో ఉండే సంబంధాన్ని తెలుపడం కోసమే - అని అంటున్నారు.

(నమోఽస్తు తే) - సంబంధాన్ని తెలిసినవారికి అపేక్షితమై, స్వరూపానికి తగినదై, భగవానుని ఆనందంకోసమే అయిన కైంకర్యమనే పరమపురుషార్థాన్ని

కోరి ఈ గద్యను నిగమనం చేస్తున్నారు. నేను పొందే పరమపురుషార్థం నా ఆనందంకోసం కాదు. నీ ఆనందం కోసమే కావాలి. "తనక్కేయాక ఎనై క్కొళ్ళుమీదే ఎనక్కే కణ్ణనై యాన్ కొళ్ శిఱప్పే" (తిరువాయ్-2-9-4) (నీ కోసమే నన్ను స్వీకరించు) అని, "ఉనక్కే నామ్ ఆట్చెయ్‌వోమ్" (తిరుప్పావై-29) (నీకే కైంకర్యం చేస్తాము) అని పల్కిన రీతిలో "ఉణ్డిట్టాయ్, ఇని ఉణ్ణొఱియాయ్" (తిరువాయ్-10-10-6) (భుజించావు, ఇక పూర్తిగా అనుభవించు) అనే పాశురం, దాని ఈడువ్యాఖ్యలో "నిరన్తరమాక భుజిత్తాయ్, నీ తొడఙ్గిన కార్యత్తైయుమ్ నడువే కుఱై కిడక్కవిడాతే విషయీకరిత్తు విట్టాయ్! నీ ఆరంభిత్త కార్యత్తిల్ కుఱై కిడప్పదుణ్ణో! నీ ఇవ్వళవు పుకుర నిఱుత్తుకైక్కు నాన్ సహకరిత్తదుణ్ణో! ఉన్ కారియత్తుక్కు ఉన్నై వేణ్డిక్కొళ్వేణుమో?" (నిరంతరంగా భుజించావు. నీవు ప్రారంభించిన కార్యాన్ని మధ్యలో అసంపూర్ణంగా వదలివేయకుండా పూర్తిచేశావు. నీవు ఆరంభించిన కార్యంలో కొఱత ఉంటుందా ? నీవు ఇంతవరకు చేసి నిలువడానికి నా సహకారం ఏదయినా ఉన్నదా? నీ పనికోసం నిన్ను అర్థించాలా ?) అని నమ్బిళ్ళై వ్యాఖ్యను అనుగ్రహించడం కూడా ఇక్కడ అనుసంధేయం. "ఈ ఆత్మవస్తువు నీకే భోగ్యంగా ఉండేటట్లు పూర్తిచేయాలి (నిర్వహించాలి)" అని అంటూ ఈ శ్రీరంగగద్యను ఎమ్బెరుమానార్ పూర్తిచేశారు.

శ్రీరంగ గద్యమ్ - పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఆంధ్రవివరణం (భావదీపిక) - సంపూర్ణమ్

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

వైకుంఠగద్యమ్

యామునార్యసుధాంబోధి మవగాహ్య యథామతి ।
ఆదాయ భక్తియోగాఖ్యం రత్నం సందర్శయామ్యహమ్ ॥

(యామునాచార్యులనే అమృతసముద్రంలో మునిగి, నా బుద్ధికి అందినంతలో భక్తియోగమనే రత్నాన్ని ఉద్ధరించి లోకానికి నేను చక్కగా దర్శింపజేస్తున్నాను.)

గడచిన రెండు గద్యల ఆరంభంలో గల శ్లోకాలవలె ఈ శ్లోకం తనియన్ కాదు. "సందర్శయామ్యహమ్" (నేను చక్కగా దర్శింపజేస్తున్నాను) అని పూర్తి అవుతున్నందున ఇది భగవద్రామానుజులు రచించిన శ్లోకమే. పెరియవాచ్చాన్‌పిళ్ళై దీనికి వ్యాఖ్యానం అనుగ్రహించలేదు. కాని, శ్రీవేదాంతదేశికులు దీని భావాన్ని **"ఇహాసౌ భక్తియోగశబ్దః స్వయంప్రయోజన భగవదనుసంధానపరః అన్యథా, తత్ప్రాప్తయే చ తత్పాదాంబుజ ద్వయప్రపత్తేః అన్యం న మే కల్పకోటి సహస్రేణాపి సాధనమస్తీతి మన్వాన- ఇతి వక్ష్యమాణ విరోధాత్"**- "ఇక్కడ భక్తియోగమని చెప్పబడేది స్వయంప్రయోజనంగా భగవానుని అనుసంధించే భక్తికి సంబంధించినదే. ఈవిధంగా భావించకపోతే, ఈ గద్యంలోనే తరువాత, "భగవానుని పొందడానికి అతని శ్రీచరణాలలో ప్రపత్తిని తప్ప వేయి కల్పాల కాలం గడచిన తరువాతకూడా మనకు ఇంకొక సాధనం లేదని తలచేవాడై" అని పల్కడం విరోధిస్తుంది" - అని పల్కడంవల్ల ఈశ్లోకం భగవద్రామానుజకృతమే అని స్థిరపడుతున్నది.

శ్రీవైకుణ్ఠగద్యమ్
పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యానమ్
అవతారికై

భాష్యకారర్, తమ్ తిరువుళ్ళక్కురుత్తిల్ అరుళిచెయిట్ట అర్థమ్ పనైన్దుళ్ళోలే తమ్మళవిలే పర్యవసిక్కైయన్రిక్కే, కల్పవృక్షచ్ఛాయైపోలే పరోపకారార్థమాక

ఉపాయోపేయజ్ఞై అనుష్ఠిప్పానెన్ఱు పరోపదేశమ్ పణ్ణుకిఱార్ -శ్రీవైకుణ్ఠగద్యత్తిల్. పెరియగద్యత్తిల్, సామాన్యభగవద్విషయమాక అవరై నోక్కి స్వప్రార్థనైయాక అరుళిచ్చెయ్తార్. శ్రీరఙ్గగద్యత్తిల్ సౌలభ్యత్తుక్కు ఎల్లైనిలమాన పెరియపెరుమాళ్ విషయమాక అవరై నోక్కి స్వప్రార్థనైయాక అరుళిచ్చెయ్తార్. ఇతిల్- పరత్వత్తుక్కు ఎల్లై నిలమాన శ్రీవైకుణ్ఠనాథన్ విషయమాక ప్పిఱరై నోక్కి క్కర్తవ్యోపదేశమ్ పణ్ణుకిఱార్.

శ్రీభాష్యత్తిల్, లోకత్తిలే దురాచారముపాయమెన్ఱార్, దేవతాన్తరోపాసనమ్ ఉపాయమెన్ఱార్, దేవతైయై యొழிయ కేవలకర్మమ్ ఉపాయమెన్ఱార్, కేవలజ్ఞాన ముపాయమెన్ఱార్, కర్మజ్ఞానసముచ్చయమ్ ఉపాయమెన్ఱారాయ్క్కొణ్డు వేదవాక్యఙ్గళై వికల్పిక్కిఱ బాహ్యకుదృష్టికళై నిరసిక్కైక్కాక, "నీఙ్గళ్ శొల్లుకిఱ వాక్యఙ్గళుక్కు ప్పొరుళ్ నీఙ్గళ్ శొల్లుకిఱపడి యన్ఱు; యుక్తికళిరున్దపడియాలుమ్, ప్రమాణఙ్గళిరున్దపడియాలుమ్ కర్మజ్ఞానసహకృతైయాన భక్తియే ఉపాయమెన్ఱు శొల్లుకిఱ ఇతువే పొరుళ్" ఎన్ఱు సాధిక్కవేణ్డుకైయాలే, ప్రపత్తియుమ్ ఉళ్ళే సూచితమాయ్ కిడక్కచ్చెయ్తేయుమ్, భక్తియిలే నోక్కాక ఉపపాదిత్తరుళినార్.

ఇవ్వళవాలే దుశ్శకైయాన భక్తియే ఉపాయమెన్ఱు భ్రమిత్తు మన్దమతికళ్ భయప్పడామైక్కుమ్, అన్ద భక్తితన్నుడైయ సిద్ధిక్కుమ్, పురుషార్థసిద్ధిక్కుమ్ చరమమాన ఉపాయమ్ ప్రపత్తి యెన్నుమిడత్తై ఉపపాదిత్తరుళినార్- పెరియ గద్యత్తిలే. భక్తిసాద్గుణ్యత్తుక్కుమ్ ప్రపత్తియే వేణుమెన్ఱు ప్రపత్తివైభవమ్ శొన్న ఇవ్వళవాలే "ప్రపత్తియుమ్ అఙ్గమ్, స్వతన్త్రోపాయమ్ భక్తియేయో?" ఎన్ఱు శఙ్కిపిఱవామైక్కాక సుశకమాయ్, స్వరూపానురూపమాయ్, నిరపేక్షమాయ్, స్వతన్త్రమాన ఉపాయమ్ ప్రపత్తి ఎన్నుమిడత్తై వెళియిట్టార్- శ్రీరఙ్గగద్యత్తిల్. ఇతిల్- ఇప్పడి ఉపాయనిష్కర్షమ్ పిఱన్ద పిన్ఱు ఇవ్వుపాయప్రాప్యమాన దేశవైభవత్తైయుమ్, అద్దేశాధిపతియాయ్ అనుభావ్యమాన అవ్యస్తువైభవత్తైయుమ్, అవ్యస్తువైభవాను భవజనితమాన కైఙ్కర్యత్తైయుమ్ శ్రోతాక్కళుక్కు రుచి పిఱక్కుమ్బడియాక అరుళిచ్చెయ్తు, ఇవ్వర్థత్తిల్ రుచియుడైయ భాగ్యవాన్గళ్ ఇప్పేఱు పెఱ్ఱు వాழ்వతెన్ఱు ఉపాయాంశత్తై సఙ్కుచితమాక అనువదిత్తు, ఉపేయాంశత్తై ప్పరక్క అరుళిచ్చెయ్తు తలైక్కట్టుకిఱార్.

శ్రీవైకుణ్ఠగద్యమ్
పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యానమ్
ఆంధ్రవివరణం (భావదీపిక)

అవతారిక

శ్రీరామానుజులు ఇతఃపూర్వమే శరణాగతిగద్యం, శ్రీరంగగద్యం- అని రెండు గద్యలను అనుగ్రహించారు. మళ్ళీ ఈ మూడవ గద్యను అనుగ్రహించడంలో ఏమి ఉద్దేశ్యం? అని అంటే, మొదటి రెండు గద్యలు శ్రీరామానుజులు తమకు తామే అనుసంధించుకొనే రీతిలో రచింపబడ్డాయి. "ఈవిధంగా తమ మనస్సులో నిశ్చయించుకొన్న ఈ శరణాగతి అనే అర్థం, తాటిచెట్టునీడ దానికి మాత్రమే ఉపయోగపడే రీతిలో, తమకు ఒక్కరికి మాత్రమే ఉపయోగపడేటట్లు పర్యవసించ కుండా, కల్పకవృక్షచ్ఛాయవలె అందటికి ఉపయోగపడాలి; అందఱు ఉపాయోపేయాలనుగూర్చిన అనుష్ఠానాన్ని పొందాలి" అని భావించి, ఈ గద్యలో పరోపదేశం చేయడానకి ప్రయత్నిస్తున్నారు. "పృథుగద్య" (పెరియగద్య) అనే శరణాగతిగద్యలో, సామాన్యంగా భగవానునిగూర్చి తమ ప్రార్థనారూపంలో అనుగ్రహించారు. శ్రీరంగగద్యలో, సౌలభ్యానికి పరమావధి అయిన శ్రీరంగనాథుని గూర్చి, ఆ స్వామిని సంబోధిస్తూ తాము ప్రార్థిస్తున్నట్లుగా అనుగ్రహించారు. ఈ వైకుంఠగద్యలో, పరత్వానికి పరమావధి అయిన శ్రీవైకుంఠనాథుని విషయంలో తమ శిష్యులను ఉద్దేశించి చేయవలసిన ఉపదేశాన్ని చేస్తున్నారు.

శ్రీభాష్యంలో భక్తిని మోక్షోపాయంగా నిర్ణయించి, ఈ గద్యప్రబంధాలలో ప్రపత్తిని మోక్షోపాయంగా పల్కడం పరస్పరవిరుద్ధంగా ఉన్నదే !- అనే ప్రశ్న ఇక్కడ కల్గుతున్నది. శ్రీభాష్యంలో భక్తిని ఉపాయంగా నిర్ణయించడం ఎందుకు? అంటే, లోకంలో ఉండే వేదబాహ్యమతాలకు చెందినవారు, వేదాలకు అపార్థాలను పలికే మతాలకు చెందినవారు, మోక్షోపాయాలనుగూర్చి పలు విధాలుగా పల్కడంవల్ల, బ్రహ్మసూత్రాలను అనుసరించి "వేదాంత సిద్ధమైన ఉపాయం ఏది?" అనే విషయాన్ని స్పష్టంగా చూపడంకోసమే. ఆయా మతాలకు చెందినవారు కొందఱు (శాస్త్రవిరుద్ధమైన) స్త్రీ పురుషసంయోగం, నిర్వాణస్త్రీపూజ మొదలైనవానిని మోక్షోపాయాలని అంటున్నారు. ఇంకా కొందఱు, "శివుడు మొదలైన దేవతలను ఉపాసించడమే మోక్షానికి ఉపాయం" అని అంటున్నారు. పూర్వమీమాంసకులు

"దేవతల ఆవశ్యకత లేనే లేదు. కర్మమే మోక్షోపాయం" అని అంటున్నారు. మాయావాదులు "నిర్విశేషచిన్మాత్రరూపమైన బ్రహ్మానుగూర్చిన జ్ఞానమే మోక్షోపాయం" అని అంటున్నారు. ఈ రీతిలో పలు విధాలుగా పలికే వేదవిరోధులను, వేదాలకు అపార్థాలను పలికేవారిని నిరసించడంకోసం, "మీరు పలికే శాస్త్రవాక్యాలకు అర్థం మీరు చెప్పే రీతిలో కాదు. యుక్తులనుబట్టి, స్మృతులు మొదలైన మిగిలిన ప్రమాణాలనుబట్టి చూచినపుడు, "కర్మయోగం, జ్ఞానయోగం- అనే అంగాలచేత ఉపకృతమైన భక్తియే మోక్షానికి ఉపాయం" అని పల్కడమే ఉపనిషత్తులలో కన్పించే ప్రబలంగా కన్పించే నిర్ణయం" అని తెలుపవలసి ఉన్నందున భక్తియోగాన్ని శ్రీభాష్యంలో ఉపాయంగా ప్రదర్శించారు. తమ మనస్సులోని అభిప్రాయమైన ప్రపత్తినికూడా శ్రీభాష్యంలో అక్కడక్కడ తెలిపినా, ప్రచురంగా చెప్పబడే బ్రహ్మవిద్యలను ప్రధానంగా చేసికొని ఈ రీతిలో అనుగ్రహించారు.

దీనిని చూచిన అల్పజ్ఞులు, అనుష్ఠించడానికి అరుదైన, ఉపాసనరూపమైన భక్తి ఒక్కటే మోక్షోపాయమని భ్రమించి, భయపడి విడువకుండా ఉండడంకోసం, ఈమూడు గద్యలలోను వారికికూడా ఉపాయమైనది ప్రపత్తియే- అని తెల్పుతున్నారు. ఈ మూడు గద్యలలో మొదటిది అయిన శరణాగతిగద్యలో- ఉపనిషత్తులలో ప్రచురంగా చెప్పబడ్డ భక్తి కల్గడంకోసం, బ్రహ్మప్రాప్తి రూపమైన పురుషార్థం కల్గడం కోసం అంతిమోపాయం ప్రపత్తియే- అనే విషయాన్ని వివరించారు. భక్తి నెఱవేరడంకోసం కూడా ప్రపత్తియే కావాలి- అని ప్రపత్తియొక్క గొప్పతనాన్ని ఆ గద్యలో తెలిపిన దానినిబట్టి కొందఱు "ప్రపత్తి భక్తికి అంగమై, భక్తియే ప్రధానోపాయమవుతున్నదా ?" అని సందేహించడానికి అవకాశం ఉన్నది. ఈవిధంగా సందేహపడకుండా ఉండడంకోసం రెండవ గద్య అయిన శ్రీరంగగద్యలో, "అనుష్ఠించడానికి మిక్కిలి సులభమై, జీవాత్మయొక్క అత్యంతపారతంత్ర్య స్వరూపానికి తగినదై, వేఱు దేనినీ అంశంగా అపేక్షించనిదై, స్వతంత్రమైన ప్రపత్తియే ఉపాయం" అనే విషయాన్ని వ్యక్తం చేశారు. ఇక, ఈ విధంగా ఉపాయాన్నిగూర్చిన నిర్ణయం చేయబడిన తరువాత, ఈ వైకుంఠగద్యలో, ఈ ఉపాయంద్వారా పొందబడే దేశమైన పరమపదంయొక్క మహిమను, ఆ దేశానికి నాథుడై, అనుభవింప దగినవాడైన శ్రీవైకుంఠనాథుని మహిమను, అతనిని అనుభవించడంవల్ల కలిగే కైంకర్యాన్ని గూర్చి వినేవారికి అభినివేశం కల్గడంకోసం తెల్పి, "ఈ విషయంలో ఆసక్తిని పొందే భాగ్యాన్ని కలవారు ఈ అరుదైన ప్రయోజనాన్ని పొంది ఉజ్జీవించాలి"

అని ముందు రెండు గద్యలలో వివరంగా చెప్పబడిన ఉపాయాన్ని సంగ్రహంగా పల్కి, పొందవలసిన ఉపేయాన్ని వివరంగా అనుగ్రహించి, వైకుంఠగద్యను పరిసమాప్తి చేస్తున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్రబన్ధమ్ ఆఱు చూర్ణియాయ్, అతిల్ -ముదల్ చూర్ణియాలే శరణ్యమాన వస్తువినుడైయ స్వరూపరూపగుణ విభూతివైలక్షణ్యత్తైయు మనుసన్ధిత్తు, ఇతుక్కు ఎతిర్‌త్తట్టాన తన్నుడైయ వైలక్షణ్యత్తైయు మనుసన్ధిత్తు, ఇప్పడియిరున్దుళ్ళ ఎనక్కు అవ్వస్తువై ప్పెఱుకైక్కు ఉపాయమ్ ప్రపత్తియే యెఱ్ఱియ వేటిల్లై - ఎన్ఱఱుతియిట్టు, అవనుడైయ సౌశీల్యాదికళే పఱ్ఱాశాక అవన్‌తిరువడికళిలే శరణమ్ పుకువేన్- ఎన్గిఱార్. ఇరణ్డామ్ చూర్ణియిల్ - ఫలత్తుక్కు సకృదేవ అమైన్దిరుక్కచ్చెయ్‌తేయుమ్, వేఱొన్ఱిల్ మనస్సు కవలైపోకామైక్కుమ్, తనక్కు కాలక్షేపార్థమాకైక్కుమాక నిత్యానుసన్ధానమ్ పణ్ణువానెన్గిఱతు.

మూన్ఱామ్ చూర్ణియిల్ -ఇవ్వుపాయనిష్ఠనానవనుక్కు ఫలప్రాప్తిక్కుఱుప్పాన అర్చిరాదివఴియే పోయ్, ప్రకృతిమణ్డలత్తై క్కడక్కుమ్బడియైయుమ్, కడన్దాల్ శెన్ఱు ప్రవేశిక్కిఱ నిత్యవిభూతి వైభవత్తైయుమ్, దేశిప్పణ్ణియుమ్, అఙ్గళ్ళ అలఙ్కార జ్గళైయుమ్, అప్పడి అలఙ్కృతమాన దేశత్తిల్ * ఉలకుడైయ నాయ్చ్చిమారుమ్ తానుమాయెఴున్దరుళి యిరుక్కిఱ ఇరుప్పైయుమ్, అవర్‌కళాలే పరిచర్య మాణరాయిరుక్కిఱ శ్రీవైకుణ్ఠనాథనైయుమ్, అన్నాయ్చ్చియారుక్కు అనుభావ్యమాన అవయవసౌన్దర్యత్తైయుమ్, దివ్యాభరణవర్గత్తైయుమ్, ఇవ నిత్యర్ క్కా నిత్యూట్టుమ్బడియాన దివ్యాయుధవర్గత్తైయుమ్, ఇస్సముదాయత్తై క్కణ్డనుభవిత్తు కైఙ్కర్యమ్ పణ్ణుకిఱ సూరిపరిషత్తైయుమ్, అవర్‌కళాలే సేవ్యమాననాయ్ ఎఴున్దరుళియిరుక్కిఱ ఇరుప్పైయుమ్ అనుసన్ధిత్తు, "ఇప్పేనిత్యర్ నామ్ ఎప్పోతు పెఱువతు" ఎన్ఱనుసన్ధిత్తు మనోరథానుగుణమాక చ్చెన్ఱు కిట్టి నిత్యకైఙ్కర్యమ్ కొణ్డరుళవేణుమెన్ఱు ఆత్మసమర్పణమ్ పణ్ణువానెన్గిఱతు.

నాలామ్ చూర్ణియిల్- ఇవనపేక్షానుకూలమాక అననాలే స్వీకృతనాయ్ క్కొణ్డు అనుకూలవృత్తియై ప్పణ్ణియిరుప్పానెన్గిఱతు. అఞ్జామ్ చూర్ణియిల్- నెడుఙ్గాలమిఴన్ద ఇఴవు తీర అనన్యపరనాయ్ ఇమైయాత కణ్ణినాయ్ క్కొణ్డు పదారవిన్దమ్

---

* పాఠాంతరం : ఒల్‌కుడైయ

పణ్ణిక్కొణ్డిరుక్కు మిరుప్పై చ్చొల్లుకిఱతు. ఆఱామ్ చూర్ణియిల్ - అవన్, ఇవనై వినవి క్కుళిర క్కటాక్షిత్తు త్తిరువడికళై త్తలైయిలే వైక్క, అడి శూడుమరశాయ్ స్వారాజ్యధురన్ధరనా యిరుక్కుమిరుప్పై చ్చొల్లుకిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ గద్య, ఆఱు చూర్ణికల రూపంలో ఉన్నది. ఇందులోని మొదటి చూర్ణికలో- శరణు పొందదగినవాడైన పరమాత్మయొక్క స్వరూపం, రూపం, గుణం, విభూతి మొదలైనవాని గొప్పతనాన్ని, శరణు పొందే తాను శేషత్వాదిస్వభావాలను కల్గి ఉండడాన్ని అనుసంధించి, "ఈవిధంగా ఉండే నాకు ఆ పరమాత్మను పొందడానికి ప్రపత్తి తప్ప ఏకాలంలోను వేఱొక ఉపాయం లేదు" అనే నిశ్చయాన్ని పొంది, పరమాత్మయొక్క పరత్వసౌలభ్యాది గుణాలనే తమకు ఆలంబనంగా చేసికొని, అతని శ్రీచరణాలలో శరణు పొందాలి- అని అంటున్నారు. రెండవ చూర్ణికలో- ఈ విధంగా శరణు పొందడం ఫలాన్ని పొందడానికి ఒక్కసారే చాలినా, మనస్సు అన్యవిషయాలలో ఆసక్తం కాకుండా ఉండడంకోసం, తమకు కాలక్షేపంకోసం ఈ శరణాగతిని ప్రతిదినం అనుసంధానం చేయాలి- అని అంటున్నారు.

మూడవ చూర్ణికలో- ఈ శరణాగతినిష్ఠుడు- పరమపదాన్ని పొందడంకోసం అర్చిరాదిగతిద్వారా పోయి ప్రకృతిమండలాన్ని దాటే రీతిని, మూలప్రకృతిని దాటిపోయిన తరువాత చేరే నిత్యవిభూతి అనే పరమపదంయొక్క గొప్పతనాన్ని, ఆ దేశంయొక్క సన్నివేశాన్ని, అక్కడ ఉండే అలంకారాలను, ఆ విధంగా అలంకరింపబడ్డ ఆ దేశంలో శ్రీభూనీళాదేవులతో కలసి భగవానుడు వేంచేసి ఉండే సన్నివేశాన్ని, వారిచే సేవింపబడే ఆ వైకుంఠనాథుని దివ్యాయవసౌందర్యాన్ని, ఆ అందానికి సైతం ఉత్కర్షను కల్గించే దివ్యాభరణాల పొందికను, వాటిని రక్షించడంకోసం అమరి ఉండే శంఖం, చక్రం మొదలైన దివ్యాయుధసమూహాన్ని, వీటిని అన్నిటిని చూచి అనుభవించి, ఆ అనుభవంవల్ల కలిగే ఆనందంచేత పలు రీతులలోని రూపాలను పరిగ్రహించి, కైంకర్యం చేసే నిత్యసూరుల సమూహాన్ని, వారిచే ఎల్లప్పుడు శ్రీచరణపద్మాలలో కైంకర్యం చేయబడుతూ వేంచేసి ఉండే సన్నివేశాన్ని అనుసంధించి, "ఈ అరుదైన ప్రాప్యాన్ని మనం ఎపుడు పొందగలము?" అనే మనోరథాన్ని పొంది, ఆ మనోరథానికి తగిన రీతిలో భగవానుని మనస్సు ద్వారా సమీపించి, "స్వామీ! నానుండి నిత్యం కైంకర్యాన్ని నీవు స్వీకరించాలి" అని ప్రార్థించి, తన ఆత్మను అతని శ్రీచరణాలలో సమర్పించాలి" అని ఉపదేశిస్తున్నారు.

నాల్గవ చూర్ణికలో- ఇతడు వేడిన దానికి తగినట్లు అతని అంగీకారాన్ని పొంది కైంకర్యాన్ని చేస్తూ ఉండాలి- అని తెలుపబడుతున్నది. అయిదవ చూర్ణికలో- ఈ గొప్పఫలాన్ని చిరకాలంగా కోల్పోయిన కొఱత తీరేటట్లు, వేఱు దేనిలోను మనస్సు పోనీయకుండా, రెప్పపాటు వేయకుండా భగవానుని సదావీక్షించి అనుభవిస్తూ ఉండే స్థితి తెలుపబడింది. ఆఱవ చూర్ణికలో- పరమాత్మ ఇతనితో సంభాషించి, చల్లగా కటాక్షించి, తన శ్రీచరణాలను ఇతని శిరస్సుపై పెట్టడంవల్ల, "అడిశూడు మరశు" (పెరుమాళ్-10-7) అనే రీతిలో ఇతని కైంకర్య సామ్రాజ్యాన్ని పొంది, అనాదికాలంగా కర్మకు వశుడై ఉండే స్థితినుండి విడుదలను పొంది, పరమపదాన్ని ఏలేవారిలో ఒకడై ఉండే స్థితి తెలుపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్ - అవతారిక

ఆంధ్రవివరణం (భావదీపిక) ముగిసింది

శ్రీమతే రామానుజాయ నమః

భగవద్రామానుజులు అనుగ్రహించిన

శ్రీవైకుణ్ఠగద్యమ్

మూలము

1. స్వాధీన త్రివిధచేతనాచేతన స్వరూపస్థితిప్రవృత్తి భేదమ్, క్లేశకర్మాద్యశేష దోషాసంస్పృష్టం, స్వాభావికానవధికాతిశయ జ్ఞానబలైశ్వర్య వీర్యశక్తి తేజఃప్రభృత్య సఙ్ఖ్యేయ కల్యాణగుణగణౌఘ మహార్ణవం, పరమపురుషం, భగవన్తం, నారాయణం, స్వామిత్వేన సుహృత్వేన గురుత్వేన చ పరిగృహ్య, ఐకాన్తికాత్యన్తిక తత్పాదామ్బుజ ద్వయ పరిచర్యైకమనోరథః, తత్ప్రాప్తయే చ తత్పాదామ్బుజ ద్వయప్రపత్తే రన్యత్ న మే కల్ప కోటిసహస్రేణాపి సాధన మస్తీతి మన్వానః, తస్యైవ భగవతో నారాయణస్య, అఖిల సత్త్వదయైకసాగరస్య, అనాలోచిత గుణాగుణాఖణ్డజనానుకూలామర్యాదశీలవతః, స్వాభావికానవధికాతి శయగుణవత్తయా, దేవతిర్యఙ్మనుష్యాద్యఖిలజనహృదయానన్దనస్య, ఆశ్రిత వాత్సల్యైకజలధేః, భక్తజనసంశ్లేషైకభోగస్య, నిత్యజ్ఞానక్రియైశ్వర్య భోగసామగ్రీసమృద్ధస్య, మహావిభూతేః, శ్రీమతశ్చరణారవిన్దయుగళమ్ అనన్యాత్మ సంజీవనేన తద్గతసర్వభావేన శరణ మనువ్రజేత్.

స్వాధీన = తన అధీనంలో ఉండే, త్రివిధ = మూడు విధాలైన, చేతన+అచేతన= చేతనా చేతనాలయొక్క, స్వరూప = స్వరూపం, స్థితి = స్థితి, ప్రవృత్తి =వ్యాపారాలు - అనే వీటియొక్క, భేదం = ప్రకారాలను కలవాడు, క్లేశ = అవిద్య మొదలైన క్లేశాలు, కర్మ = పుణ్యపాపరూపకర్మలు, ఆది = మొదలైన, అశేష = సమస్త, దోష+అసంస్పృష్టం = దోషాల స్పర్శను లేనివాడు, స్వాభావిక = సహజమైన, అనవధిక+అతిశయ =తనతో సాటి, మించినది లేని గొప్పతనాన్ని కల్గినవి అయిన, జ్ఞాన = అన్నిటినీ ఒకేసారి యథాతథంగా తెలియగల్గడం అనే జ్ఞానం, బలం = సంకల్పమాత్రంతో అన్నిటిని ధరించగల్గడం అనే బలం, ఐశ్వర్య = అన్ని వస్తువులను నియమించడం అనే ఐశ్వర్యం, వీర్య = జగత్తుకు ఉపాదానమై ఉన్నా, స్వరూప

వికారాన్ని కల్గి ఉండకపోవడం - అనే వీర్యం, శక్తి = అఘటిత ఘటనా సామర్థ్యం, తేజః = దేనికీ ఏ సహాయాన్ని అపేక్షించకపోవడం- అనే తేజస్సు, ప్రభృతి = మొదలైన, అసంఖ్యేయ = లెక్కలేనన్ని, గుణ గణ+ఓఘ = కల్యాణగుణాల సమూహానికి, అర్ణవం = సముద్రం వంటివాడు, పరమపురుషం = పురుషోత్తముడైన, భగవంతం నారాయణమ్ = భగవానుడైన శ్రీమన్నారాయణుని, స్వామిత్వేన = స్వామిగా, సుహృత్త్వేన = సుహృత్తుగా (స్నేహితునిగా), గురుత్వేన చ = గురువుగాను, పరిగృహ్య = స్వీకరించి, ఐకాంతిక=అనన్యమైన, ఆత్యంతిక = అవధి లేని, తత్పాదాంబుజ ద్వయ ప్రపత్తేః= ఆ స్వామి పాదారవిందాల జంటలో చేసే ప్రపత్తికంటే, అన్యత్ = వేఱొకటి సాధనం= ఉపాయం, కల్పకోటి సహస్రేణ+అపి = వేలాది కోట్ల కల్పాల కాలానికి కూడా, న అస్తి ఇతి మన్వానః = లేదు అని తలచేవాడై అఖిలసత్త్వ = సమస్త ప్రాణుల పట్ల, దయైక సాగరస్య = దయను కల్గి ఉండడంలో అద్వితీయమైన సముద్రంవంటి వాడు, అనాలోచితగుణాగుణ = (ఆశ్రితుల విషయంలో) గమనించని గుణదోషాలను కల్గినవాడు, అఖండ జన + అనుకూల = సమస్త జనులకు అనుకూలమైన, అమర్యాద= అవధి లేని, శీలవతః = శీలగుణాన్ని కలవాడు, స్వాభావిక = సహజమైన, అనవధిక+అతిశయ గుణవత్తయా = అంతులేని వైభవాన్ని కల్గిన కల్యాణ గుణాలను కల్గి ఉండడం చేత, దేవ + తిర్యక్ + మనుష్య+ ఆది = దేవతలు, తిర్యక్కులు (పశుపక్ష్యాదులు), మానవులు మొదలైన, అఖిలజనహృదయ + ఆనందనస్య = సమస్త ప్రాణుల హృదయాలకు ఆనందాన్ని కల్గించేవాడు, ఆశ్రితవాత్సల్య + ఏకజలధేః = ఆశ్రయించిన వారిపట్ల వాత్సల్యానికి అద్వితీయమైన సముద్రంవంటి వాడు, భక్తజన సంశ్లేష + ఏకభోగస్య = భక్తులతో కలసి ఉండడమే గొప్ప సుఖంగా కలవాడు, నిత్యజ్ఞానక్రియా + ఐశ్వర్య = నిత్యమైన, సకలవిషయాలకు చెందిన జ్ఞానం, (తన) లీలారూపాలైన వ్యాపారాలు, ఐశ్వర్యం, భోగసామగ్రీ సమృద్ధస్య = ఆనందానికి తగిన సాధనాలు- అనే వీటిని నిండుగా కలవాడు, మహావిభూతేః = మిక్కిలి గొప్ప విభూతిని కలవాడైన, తస్య+ఏవ భగవతః నారాయణస్య = ఆ భగవానుడైన శ్రీమన్నారాయణుని యొక్క, శ్రీమత్ చరణారవింద యుగళం = శ్రీచరణారవిందాల జంటను, అనన్యాత్మ సంజీవనేన = ఇది తప్ప ఇంకొకటి ఆత్మను ఉజ్జీవింపజేసేది లేదు - అనే, తద్గతసర్వభావేన = దానిపట్ల అనన్యభావనతో, శరణం = శరణంగా, అనువ్రజేత్ = పొందాలి.

శ్రీవైకుంఠగద్యమ్

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అవతారికై :- అతిల్, ముతల్ చూర్తెయాలే - "స్వాధీన" ఎన్ఱ తుడఙ్గి "నారాయణ" ఎన్ఱఱుతి యాక చేతనాచేతనవిలక్షణరూపత్తైయుమ్, స్వరూపానుగుణమాన గుణఙ్గళైయుమ్ శొల్లుకిఱతు. "స్వాధీన" ఎన్గిఱ పదత్తాల్ పరాధీన వ్యాపారమాన చేతనాచేతనఙ్గళ్ పోలన్టియిలే స్వాధీనస్వవ్యాపారనా యిరుక్కుమెన్గిఱతు; ఇత్తాల్- "జగద్వశే వర్తతేఽదం కృష్ణస్య సచరాచరమ్" ఎన్గిఱపడియే తన్నైయొళిన్దవై యడైయ త్తానిట్టవఴక్కా యిరుక్కుమెన్గిఱతు. అవై ఎవై? ఎన్గిల్,

(త్రివిధచేతనాచేతన) బద్ధముక్తనిత్యరూపమాన ఆత్మవర్గమెన్న, ప్రాకృతా ప్రాకృతకాలరూపమాన అచిత్తెన్న, ఇవై. ఇవైతానేయో పరతన్త్రమాయిరుప్పన? ఎన్గిల్,

(స్వరూపస్థితి ప్రవృత్తిభేదమ్) ఇవనిన్నిడైయ ధర్మియాన స్వరూపమెన్న, ధర్మమాన స్వభావమెన్న, ఇవనిన్నిడైయ వ్యాపారమెన్న, ఇవై. స్థితిః-వ్యవస్థితిః, స్వభావమ్, "నిత్యో నిత్యానామ్", "నిత్యా సతతవిక్రియా" ఎన్ఱుమ్ చేతనాచేతన స్వరూపఙ్గళ్ నిత్యమాకైయాలే "స్వరూపస్థితి" ఎన్ఱ సత్తానువృత్తి శొల్లవేణ్డా. చేతననుక్కు స్వరూపభేదమావతు- మాయావాదికళైప్పోలే ఏకాత్మావాయిరుక్కై యన్టియిలే, "ఏకో బహూనామ్" ఎన్ఱుమ్, "నానాత్మానో వ్యవస్థితాः" ఎన్ఱుమ్ సుఖదుఃఖాదిభేదత్తాలే ఆత్మాక్కళ్ అనేకరాయిరుక్కై. స్వభావభేదమావతు- జ్ఞాతృత్వకర్తృత్వభోక్తృత్వ నిత్యత్వస్వయంప్రకాశత్వ శేషత్వాదికళ్.

ప్రవృత్తిభేదమావతు- జ్ఞానచికీర్షాప్రయత్నాదికళ్. అచేతనత్తుక్కు స్వరూపభేద మావతు- ప్రకృతిమహదహఙ్కార తన్మాత్రాకాశాదిభేదత్తాలుమ్, కలాకాష్ఠా ముహూర్తాది భేదత్తాలుమ్ భిన్నమాన కార్యకారణావస్థావస్తుక్కళ్. స్వభావభేద మావతు- జడత్వపరిణామిత్వనిత్యత్వపరార్థత్వ సత్వాదిగుణాశ్రయత్వాదికళ్. ప్రవృత్తిభేదమావతు-కార్యారమ్భకత్వ-ఉపాదానత్వ-తిరోధాయకత్వ- అప్రకాశ త్వాదికళ్.

గృహోపకరణభృత్యాదికళినుడైయ స్వరూప సమ్పాదనాది వ్యాపారాదికళ్, రాజాదికళుక్కుమ్ స్వాధీనమాయన్ఱో ఇరుప్పతు. అవ్వోమాత్రమో? ఎన్గిల్,

(క్లేశకర్మాద్యశేషదోషాసంస్పృష్టమ్) అవర్కళుక్కు క్లేశకర్మాదిదోషముణ్డా యిరుక్కుమ్. ఇవనుక్కు క్లేశకర్మ విపాకాశయై రపరామృష్టः పురుషవిశేష ఈశ్వర"

ఎన్గిఱపడియే ఈదృశ సమస్తదోషజ్ఞుమిన్టియిలే యిరుక్కుమ్, క్లేశమావతు- రాగద్వేషాభినివేశాः క్లేశాः. కర్మమావతు- పుణ్యపాపరూపకర్మమ్. విపాకమావతు- జాత్యాదిషు విభాగావిపాకాः. ఆశయమావతు- ఆశయో నామ వాసనా. ఇవర్గళుక్కు వశ్యనన్టిక్కే యిరుక్కై. ఇతు హేయజ్ఞుక్కెల్లా ముపలక్షణమాయ్, "సమస్తహేయరహితమ్" ఎన్ఱుమ్, "వినా హేయైర్గుణాదిభిः" ఎన్ఱుమ్ శొల్లుకిఱ పడియే సమస్తహేయప్రత్యనీక మెన్ఱుమిడమ్ శొల్లుకిఱతు.

శ్రీవైకుంఠగద్యమ్

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఆంధ్రవివరణం (భావదీపిక)

1. మొదటి చూర్ణిక

అవతారిక :- ఈ గద్యలోని ఈ మొదటి చూర్ణికలో - "స్వాధీన" అని ప్రారంభించి "నారాయణమ్" అనే పర్యంతం పరమాత్మ మిగిలిన చేతనా చేతనాలకంటే విలక్షణమైన స్వరూపాన్ని, ఆ స్వరూపానికి తగిన గుణాను కల్గి ఉండడం తెలుపబడుతున్నది. తరువాతి భాగంలో- ప్రవేశంలో తెల్పిన రీతిలో భగవానుని శ్రీచరణాలలో శరణు పొందాలి- అని తెలుపబడుతున్నది.

వ్యాఖ్యానమ్ - (స్వాధీన) - ఈ పదంలో చెప్పబడే మూడు విధాలైన చేతనా చేతనాలు ఇతనికి వశపడి ఉంటాయి- అని భావం. దీనివల్ల భగవానునకు వశమై ఉండే అన్ని స్థితులను కల చేతనాచేతనాలవలె కాకుండా, భగవానుడు తన కార్యాలను అన్నిటినీ తనకే వశమై ఉండే స్థితిని కల్గి ఉంటాడు- అని తెలుపబడుతున్నది. దీనివల్ల "ససురాసురగంధర్వం సయక్షోరగరాక్షసమ్, జగద్వశే వర్తతేఽదం కృష్ణస్య సచరాచరమ్" (సహస్రనామాధ్యాయం) (దేవతలతో, అసురులతో, గంధర్వులతో కూడినది, యక్షులతో, నాగులతో, రాక్షసులతో కూడినది, స్థావరజంగమ రూపమైనది ఆయిన ఈ జగత్తు కృష్ణుని వశంలో ఉన్నది) అనే రీతిలో తాను తప్ప అన్ని వస్తువులు తన వశంలో ఉంటాయి- అని తెలుపబడుతున్నది. ఈ రీతిలో ఇతని అధీనంలో ఉండే వస్తువులు ఏవి? అని అంటే,

(త్రివిధచేతనాచేతన) సంసారంలో బంధింపబడి ఉండే బద్ధులు, సంసారం నుండి ముక్తిని పొందిన ముక్తులు, దివ్యదేవేరులు మొదలైన నిత్యులు- అనే ఈ మూడు విధాలైన ఆత్మలు, ప్రకృతియొక్క వికారాలైన లీలావిభూతి, శుద్ధసత్త్వమైన

నిత్యవిభూతి, కాలం - అనేమూడు విధాలైన అచేతనాలు- అనే ఇవి. ఇతనికి వశమై ఉంటాయి. ఇవి మాత్రమేనా? అని అంటే,

(స్వరూపస్థితి ప్రవృత్తిభేదమ్) - వీటియొక్క ధర్మిస్వరూపం, ధర్మాలనబడే స్వరూపాలు, వీటి వ్యాపారాలనే కార్యాలు - అన్నీ ఇతని అధీనాలు అని భావం.

(స్థితి) - వ్యవస్థితంగా - స్థిరంగా ఉండే స్వభావాలను ఈ పదం తెల్పుతుంది. **"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్, ఏకో బహూనాం యో విదధాతి కామాన్"** (కఠ-2-5-13, శ్వేత-6-13) (నిత్యులైన పలువురు జీవులకు, నిత్యుడైన ఏ పరమచేతనుడు మనోరథాలను అనుగ్రహిస్తున్నాడో) అని చేతనుల స్వభావాలను, **"అచేతనా పరార్థా చ నిత్యా సతతవిక్రియా, త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే"** (పరమసంహిత-2) (చైతన్యరహితమని, పరార్థం కోసమే ఉన్నదని, స్వరూపనాశం లేనిదని, ఎల్లప్పుడు మార్పును పొందేది అని, సత్త్వరజస్తమోగుణాలను కల్గినది అని, కర్మలను అనుష్ఠించే జీవులు దానిని అనుభవించే చోటై ఉన్నదని ప్రకృతియొక్క స్వరూపం తెలుపబడుతున్నది) అని అచేతనాల స్వభావాలు కూడా నిత్యాలని తెలుపబడుతున్నవి కదా! "స్వరూప" శబ్దం చేత మొదటి క్షణంలోని స్థితిని, "స్థితి" శబ్దం చేత రెండవ క్షణంనుండి ఉండే క్షణాలలో స్థితిని నిర్దేశించే క్రమం ఉన్నది. చేతనాచేతనాలు నిత్యాలు కనుక, ఆ అర్థం ఇక్కడ పొసగదు. "స్వరూపభేదమ్" అని అనడం ద్వారా మాయావాదులు పలికేటట్లు ఒకే ఆత్మకాదు, ఆత్మలు ఒక్కొక్కరు ప్రత్యేకమని తెలుపబడుతున్నది. **"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్ ఏకో బహూనాం యో విదధాతి కామాన్"** (కఠ-2-5-13) (నిత్యులలో నిత్యుడు, చేతనులలో చేతనుడు, అద్వితీయుడైన ఏ భగవానుడు జీవులకు పలు కామాలను అనుగ్రహిస్తున్నాడో) అనే ప్రమాణంలో కూడా పలువురు జీవులను నియమించే ఒకే పరమచేతనుడై ఉండేవాడు, భగవానుడు- అని సూచింపబడినది కూడా. **"నానాత్మానో వ్యవస్థితాः"** (వైశేషిక సూత్రాణి-3-2-20) (సుఖదుఃఖాది భేదం కన్పిస్తున్నందున ఆత్మలు అనేకం ఉన్నవి- అని సిద్ధిస్తున్నది) అని అంటూ వైశేషిక సూత్రంలో ఆత్మలు పరస్పరం వేఱు వేఱు - అని నిరూపింప బడడంకూడా ఇక్కడ గమనించదగినది. అందువల్ల, సుఖదుఃఖాలు వేఱు వేఱుగా ఉన్నందున ఆత్మలు పలువురై ఉండడమే "స్వరూప"మని తెలుపబడినట్లయింది. స్వభావభేదమంటే- ఈ ఆత్మలు జ్ఞాతలై ఉండడం, కర్తలై ఉండడం, భోక్తలై ఉండడం,

నిత్యులై ఉండడం, స్వయం ప్రకాశకులై ఉండడం, భగవానునకు శేషభూతులై ఉండడం- మొదలైన పలు స్వభావాలను కల్గినవారై ఉండడమే.

ప్రవృత్తి భేదమంటే- ఒక్కొక్కవస్తువును గూర్చి తెలిసికోవడం, ఒక్కొక్క కార్యాన్ని ఆరంభించగోరడం, ఒక్కొక్క కార్యాన్ని చేయడం - మొదలైనవి. అప్రాకృతమైన అచేతనానికి స్వరూపభేదమంటే- ప్రకృతి, దానినుండి పుట్టే మహాన్, దానినుండి పుట్టే అహంకారం, దానినుండి పుట్టే తన్మాత్రలు, పంచభూతాలు, పదకొండు ఇంద్రియాలు- అనే భేదాలను కల్గి ఉండడం. కాలమనబడే అచేతనానికి స్వరూపభేదమంటే- ఒకదానికి ఇంకొకటి కార్యకారణాలై ఉండే కలా,కాష్ఠ, ముహూర్తం, పక్షం, మాసం- మొదలైన పలువిధాలైన స్థితులను కల్గి ఉండడం. ప్రాకృతమైన అచేతనానికి స్వభావభేదం అంటే- స్వయంప్రకాశకం కాకుండా జడమై ఉండడం, పరిణామాన్ని కల్గి ఉండడం, నిత్యమై ఉండడం, ఇతరులకోసమే ఉండడం, సత్త్వరజస్తమోగుణాలకు ఆశ్రయమై ఉండడం- మొదలైనవి. కాలమనే అచేతనానికి సత్త్వరజస్తమోగుణాలకు ఆశ్రయమై ఉండడం- అనేది లేదు. దానికి బదులుగా ఈ మూడు గుణాలు లేకుండా ఉండడాన్ని గ్రహించాలి. అన్ని అచేతనాలకు ప్రవృత్తిభేదమంటే- కార్యాలను ఆరంభించేవిగా ఉండడం, మన్ను కుండకు ఉపాదానకారణమైన రీతిలో, కార్యవస్తువులకు ఉపాదానకారణమై ఉండడం, ఆత్మ-పరమాత్మలను మఱుగుపరచడం, స్వయం ప్రకాశకం కాకుండా ఉండడం- మొదలైనవి.

ప్రభువులు మొదలైనవారికి, తమ అంతఃపురం, ఛత్రం, చామరం మొదలైన ఉపకరణాలు, పరిజనులు మొదలైనవాని స్వరూపస్వభావ వ్యాపారాలు తమ వశంలో కదా ఉంటాయి. ఆ విధంగానే ఇవి కూడా ఉంటాయా? అని అంటే, ఆ ప్రభువులకు లేని ఇంకొక గొప్పతనం భగవానునకు ఉన్నదనే విషయాన్ని తరువాత పదం తెల్పుతున్నది.

(క్లేశకర్మవిపాకాద్యశేషదోష అసంస్పృష్టమ్) - చేతనులకు క్లేశం, పుణ్యం, పాపం - అనే కర్మలు మొదలైన దోషాలున్నాయి. ఇతనికి అవి లేవు- అని భావం. "క్లేశకర్మ విపాకాశయై రపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః" (పాతంజలయోగసూత్రమ్-1-24) (క్లేశం, కర్మ, విపాకం, ఆశయం- మొదలైనవాటిచే స్పృశింపబడని పురుషుడు ఈశ్వరుడు) అని పాతంజలయోగసూత్రంలో చెప్పబడిన రీతిలో, క్లేశం, కర్మ విపాకం, ఆశయం-అనే దోషాలచేత స్పృశింపబడనివాడుకదా ఈశ్వరుడు.

(క్లేశ) - "అవిద్యాస్మితాభినివేశరాగద్వేషాः పంచక్లేశాः" (పాతంజల యోగ సూత్రం-2-3) (అవిద్య, అహంకారం, తీవ్రమైన ఆశ, రాగం, కోపం- అనేవి అయిదు క్లేశాలు) అనేటట్లుగా అజ్ఞానం, అహంకారం, పేరాశ, శబ్దాది విషయాలలో కోరిక, కోపం- అనేవి అయిదు క్లేశాలనబడుతున్నాయి.

(కర్మ)- పుణ్యం, పాపం- అనే ద్వివిధకర్మలు.

(విపాక) - విపాకమంటే -"సతి మూలే తత్ విపాకాజాత్యాయుర్భోగాः" (పాతంజల యోగసూత్రం 2-13) (క్లేశరూపమైన కారణం ఉన్నపుడు దాని ఫలమైన జాతి, ఆయుస్సు, భోగం- అనేవి కల్గుతాయి) అనే రీతిలో క్లేశంయొక్క పర్యవసానాలైన జాతి, ఆయుస్సు, భోగం అనేవి విపాకమనబడుతున్నాయి)

(ఆది) ఈ శబ్దం "ఆశయమ్" అని "క్లేశకర్మవిపాక..." ఇత్యాది యోగసూత్రంలో తెలుపబడ్డ వాసనను తెల్పుతున్నది. "ఆశయో నామ వాసనా" (ఆశ అంటే వాసన) అని చెప్పబడుతున్నది కదా ! ఈ నైచ్యాలకు లోబడనివాడు సర్వేశ్వరుడని భావం. ఇక్కడ క్లేశం మొదలైన నాల్గు హేయాలను నిర్దేశించడం - అన్నివిధాలైన హేయాలకు ఉపలక్షణం. "ఏవం ప్రకారమమలం నిత్యం వ్యాపక మక్షయమ్, సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్" (విష్ణు.పు.1-22-53) (ఇటువంటి విష్ణువుయొక్క పరప్రాప్యమైన స్వరూపం అమలమై, నిత్యమై, సర్వవ్యాపియై కొఱత లేనిదై, హేయాలను వేనినీ లేనిదై ఉంటుంది) అనే శ్లోకంలోను, "జ్ఞానశక్తి బలైశ్వర్యవీర్య తేజాంస్యశేషతः, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిः" (విష్ణు-6-5-75) అనే విష్ణుపురాణసూక్తిలో పరమాత్మ అన్ని విధాలైన హేయగుణాలకు ప్రతిభటుడు- అని చెప్పబడడం- ఇక్కడ అనుసంధేయం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి హేయప్రత్యనీకనాయిరుక్కు మళవేయో? ఎన్నిల్,

(స్వాభావికేత్యాది) సమస్తకల్యాణగుణజ్ఞరుక్కు మొరుసాగర మెన్గిఱతు.

(స్వాభావిక) "స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" ఎన్ఱుమ్, "త ఇమే సత్యాः కామాः" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే ఒరు సాధనానుష్ఠానత్తాలే యాతల్, ఒరుదేవతా ప్రసాదత్తాలే యాతల్, ఒరునాళ్‌వరైయిల్ వరుతల్ పోతల్ శెయ్‌కై యన్ఱిక్కే, గుణజ్ఞళ్ ధర్మిక్కు సత్ప్రయుక్తమెన్ఱె. ఇప్పడి స్వభావసిద్ధమానగుణజ్ఞళ్ పరిచ్ఛిన్న మా యిరుక్కుమో? ఎన్నిల్,

(అనవధికాతిశయ) "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ" ఎన్నుమ్, "ఉయర్వఱ ఉయర్నల ముడైయవన్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే గుణజ్ఞళినుడైయ మికుతిక్కు ఎల్లై యన్నిరుక్కుమ్.

ఉళ్ళ గుణజ్ఞళుక్కు ఎల్లై యన్నిరున్దాలుమ్, ఇల్లాత గుణజ్ఞళు ముణ్డా యిరుక్కుమో? ఉళ్ళ గుణజ్ఞళ్ తానైనై? ఎన్గిఱ అపేక్షైయిలే కిళమ్బుకిఱతు (జ్ఞానబలైశ్వర్య ఎన్ఱ తొడఙ్గి).

(జ్ఞాన) "యో వేత్తి యుగపత్సర్వం ప్రత్యక్షేణ సదా స్వతః" ఎన్గిఱపడియే సర్వకాలముముణ్డాన సర్వపదార్థసాక్షాత్కారమ్.

(బల) "స దాధార పృథివీం ద్యాముతేమామ్" ఎన్నుమ్, "విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఉభయవిభూతియైయుమ్ అక్లేశేన వహిక్కవల్ల మిడుక్కు.

(ఐశ్వర్య) "క్షరాత్మానా వీశతే దేవ ఏకః" ఎన్గిఱపడియే ఇప్పడి ధరిత్త జగత్తైత్తన్ తుడైక్కిఱ్ఱే అముక్కి యాళవల్లనాన నియన్తృత్వమ్.

(వీర్య) "న శ్రమో న చ ఖేదస్తే జగద్ధారణశాసనే" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే జగద్ధారణనియమనఙ్గళాలే శారీరమాన సమానసర్వక్లేశఙ్గళుమిన్ఱియిలే యిరుక్కై.

(శక్తి) "పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే" ఎన్నుమ్, "న హి పాలన సామర్థ్య మృతే సర్వేశ్వరం హరిమ్" ఎన్నుమ్, "చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపినో వ్యాహతాత్మికా" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఏతిట్టుక్కొణ్డతొరు కార్యమ్ తక్కైవు పడాతపడి శెయ్తు తలైక్కట్టవన్నిరాన సామర్థ్యమ్.

(తేజః) "రకరాదీని నామాని రామత్రస్తస్య రావణ, రత్నాని చ రథాశ్చైవ త్రాసం పఞ్చనయన్తి మే" ఎన్గిఱపడియే వ్యాపారాన్తర నిరపేక్షమాక అవన్ పేర్శొన్న పోతే ఎతిరికళ్ కులైయుమ్బడియాన మతిప్పు. ఇత్తాల్- బహుయత్నసాధ్యమానతై అల్పయత్నత్తాలే తలైక్కట్టవల్లనెన్ఱపడి. అన్నియిలే, "తస్య నామ మహద్యశః" ఎన్గిఱపడియే వీర్యశక్త్యాదికళాల్ పిఱక్కుమ్ పుకళ్కళాకవుమామ్. ఆనాల్ ఇప్పడి షాడ్గుణ్యమేయో ఉళ్ళతు? ఎన్గిల్,

(ప్రభృతి) "తవానన్తగుణస్యాపి షడేవ ప్రథమే గుణాః" ఎన్గిఱపడియే ఇవై తొడక్కమాన గుణజ్ఞళ్ పలవు ముళ -ఎన్గిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ విధంగా సమస్తహేయాలకు ప్రతిభటుడై (ఏవిధమైన దోషాలను లేనివాడై) ఉండడమే కాకుండా, భగవానునకు ఏ విధమైన గొప్పతనం ఇంక లేదా? అని అంటే, "సమస్తకల్యాణగుణాలకు ఆశ్రయమై ఉండే గొప్పతనం ఉన్నది" అని అంటున్నారు, తరువాతి పదంతో.

(స్వాభావికానవధికాతిశయజ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజసః) - భగవానుని కల్యాణ గుణాలు "పరాఽస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వేత-6) (ఈ పరమాత్మకు పలు విధాలైనది, గొప్పది అయిన శక్తి, సహజమైన జ్ఞానం, బలం, సృష్ట్యాది కార్యాలు ఉన్నాయని తెలుస్తున్నది) అని, "త ఇమే సత్యాः కామా" (ఛాందో-8-3-1) (అటువంటి ఈ భగవద్గుణాలు ఎల్లప్పుడు ఉండేవి) అనే ఉపనిషత్తులలో చెప్పబడ్డ రీతిలో ఏదో ఒక సాధనాన్ని అనుష్ఠించడంవల్లనో, లేక ఒక దేవత అనుగ్రహంవల్లనో వచ్చినవి కావు, ఒక కాలంలో నశించిపోయేవి కూడా కావు, "సహజమైనవి- అనే దానిని పైశ్రుతిలోని స్వాభావికశబ్దం తెల్పుతున్నది. ఈ గుణాలు భగవత్ స్వరూపం ఉన్నంతకాలం దానితో కూడి ఉండేవి -అని భావం. ఈ రీతిలో సహజంగా ఉండే ఈ గుణాలు అవధిని కల్గి ఉంటాయా? అని అంటే-

(అనవధికాశయ) - "యతో వాచో నివర్తంతే, అప్రాప్య మనసా సహ, ఆనందం బ్రహ్మణో విద్వాన్, న బిభేతి కుతశ్చ నేతి" (తైత్తి.ఆనం-9-1) (ఏ పరబ్రహ్మనుండి మనస్సుతో కూడిన వాక్కులు దానిని పరిచ్ఛేదించలేక వెనుదిరుగుతున్నాయో, ఆ పరమాత్మయొక్క ఆనందాన్ని తెలిసినవాడు దేనివల్ల కూడా భయపడడు) అని ఉపనిషత్తులోను, "ఉయర్వఱ ఉయర్నల ముడైయవన్" (తిరువాయ్-1-1-1) (నిస్సమాభ్యధికమైన, అవధి లేని గొప్ప ఆనందగుణాన్ని కలవాడు) అని ద్రావిడవేదంలోను చెప్పబడిన రీతిలో అవధి లేని పలు గుణాలను కలవాడు పరమాత్మ- అని భావం.

ఉండే గుణాలకు అవధి లేకపోయినా, ఇతనికి లేని గుణాలు కూడా కొన్ని ఉన్నాయా?- ఉండే గుణాలు ఏవి? అనే ప్రశ్నకు సమాధానం ఇక తెలుపబడుతున్నది.

(జ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజఃప్రభృతి అనంఖ్యేయకల్యాణగుణగణౌఘ మహార్ణవమ్) - ఈ గుణాలలో జ్ఞానం-అంటే-"యో వేత్తి యుగపత్ సర్వం ప్రత్యక్షేణ

సదా స్వతః" (ఎవడు, ఎల్లప్పుడు అన్ని వస్తువులను యథాతథంగా ఒకేకాలంలో స్వయంగా సాక్షాత్తుగా తెలిసికొంటున్నాడో) ఇత్యాదిగా గల నాథమునుల న్యాయతత్త్వ శ్లోకంలో తెలుపబడిన రీతిలో అన్ని కాలాలలోను అన్ని వస్తువులను సాక్షాత్తుగా దర్శించడం. బలం అంటే- "స దాధార పృథివీం ద్యాముతే మామ్" (తైత్తి.సంహి-4-2) (ఆ పరమాత్మ ఈ భూమిని, దేవలోకాన్ని ధరిస్తున్నాడు) అని వేదంలోను, "అథవా బహునైకైన కిం జ్ఞానేన తవార్జున!, విష్టభ్యాహమిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్" (గీత-10-42) (అర్జునా! ఈ గుణాన్నిగూర్చి పలు మాటలు ఎందుకు? నేను ఈ లోకాలను అన్నిటిని నేను నా శక్తిలోని ఒక చిన్న భాగంతోనే ధరిస్తున్నాను) అని గీతలోను పల్కినరీతిలో ఉభయవిభూతులను శ్రమలేకుండా ధరించగల్గిన బలం.

(ఐశ్వర్య) - ఐశ్వర్యమంటే- "క్షరం ప్రధాన మమృతాక్షరం హరః, క్షరాత్మానా వీశతే దేవ ఏకః" (శ్వేత-1-10) (క్షరమంటే ప్రకృతి. అమృతం కనుక, జీవుడే అక్షరమనబడుతున్నాడు. ప్రకృతిని జీవులను ఒక దేవుడు నియమిస్తున్నాడు) అనే రీతిలో మూడు విధాలైన చేతనాచేతనాలను తన గొడుగు నీడలో తీసికొనివచ్చి నియమించగల్గిన సామర్థ్యం.

(వీర్య)- వీర్యమంటే- "న శ్రమో న చ ఖేదస్తే జగద్ధారణశాసనే" (జగత్తును ధరించడంలోను, నియమించడంలోను నీకు శ్రమ లేదు, దుఃఖం లేదు) అనే రీతిలో లోకాన్ని ధరించడంలో, నియమించడంలోను శరీరాన్ని కల మిగిలినవారికి కలిగే బాధలు ఏమీ ఇతనికి లేకుండా ఉండడం.

(శక్తి) -శక్తి అంటే- "పరాఽస్య శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" (శ్వేత -6) (ఈ పరమాత్మకు పలు విధాలైనది, గొప్పది అయిన శక్తి, సహజమైన జ్ఞానం, బలం, కార్యాలు ఉన్నాయని వినబడుతున్నది- అంటే- తెలియబడుతున్నది) అనే ఉపనిషద్వాక్యంలోను, "న హి పాలన సామర్థ్య మృతే సర్వేశ్వరం హరిమ్, స్థితౌ స్థితం మహాప్రాజ్ఞ ! భవత్యన్యస్య కస్యచిత్" (విష్ణు.పు.-1-22-21) (గొప్ప బుద్ధిని కలవాడా ! రక్షణలో స్థిరంగా ఉండే సర్వేశ్వరుడైన హరికి తప్ప వేఱేవ్వరికి రక్షించే సామర్థ్యం లేదుకదా) అనే విష్ణుపురాణ శ్లోకంలోను, "చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపినో వ్యాహతాత్మికా" (పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని, సర్వవ్యాపి అయిన అతని చేష్టలు అడ్డు లేనివి) అనే ప్రమాణంలోను పల్కిన రీతిలో, తాను ప్రారంభించిన కార్యాన్ని అడ్డు లేని రీతిలో పూర్తిచేయగల్గిన సామర్థ్యం.

(తేజః) -తేజస్సు అంటే- "రకారాదీని నామాని రామత్రస్తస్య రావణ!, రత్నాని చ రథాశ్చైవ త్రాసం సంజనయంతి మే" (రామా-ఆరణ్య-39-17) (రావణా! రామునివల్ల భయాన్ని పొందిన నాకు "ర" అనే అక్షరంతో ఆరంభం అవుతున్న రత్నాలు, రథాలు మొదలైన పేర్లుకూడా భయాన్ని కల్గిస్తున్నాయి) అని శ్రీరామాయణంలో మారీచుడు పల్కిన రీతిలో, ఇతడు ఏమీ ప్రయత్నించక పోయినా, ఇతని పేరును విన్నంతనే శత్రువులు భయపడే రీతిలోని గొప్పతనం. ఆ విధంగా కాకుండా, గొప్ప ప్రయత్నాన్ని చేసి పూర్తిచేయవలసిన కార్యాలను చాలా చిన్న ప్రయత్నంతో పూర్తి చేయగల్గిన సామర్థ్యాన్ని ఈ పదం తెల్పుతున్నదని చెప్పవచ్చు. ఆ రీతిలోను కాకుండా, "న తస్యేశే కశ్చన తస్య నామ మహాద్యశః" (తైత్తి.నారా-1-9) (ఆ పరమాత్మను నియమించేవాడెవడూ లేడు. అతనికి ఒక్కనికే గొప్ప కీర్తి ఉన్నది) అని ఉపనిషత్తులలో పల్కిన రీతిలో వీర్యం, శక్తి మొదలైన గుణాలవల్ల కలిగే కీర్తిని ఈ తేజః శబ్దం తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు. ఈ ఆఱు గుణాలు మాత్రమేనా ఉన్నాయి ? అని అంటే-

(ప్రభృతి) - మొదలైన అనేక గుణాలున్నాయి. "తవానంతగుణస్యాపి షడేవ ప్రథమే గుణాః, యై స్త్వయేవ జగత్ కుక్షా వన్యేఽప్యంతర్నివేశితాః" (భగవన్! లెక్కలేనన్ని గుణాలను కల్గి ఉన్నప్పటికీ, నీకు ఆఱే గుణాలు ముఖ్యంగా ఉన్నాయి. నీవు లోకాలను నీ ఉదరంలో పెట్టుకొన్న రీతిలో, ఈ గుణాలు మిగిలిన గుణాలను తమలో అంతర్భవించుకొన్నాయి) అనే రీతిలో ముఖ్యమైన గుణాలు కనుక ఇవి ప్రస్తావింపబడ్డాయి. వీనిని ప్రధానంగా కల్గిన గుణాలు అనేకం ఉన్నాయి- అని అంటున్నారు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి పలవుముణ్డానాలుమ్ ఇన్నతనై ఎన్ఱు ఎణ్ణప్పట్టిరుక్కుమో? ఎన్నిల్,

(అసఙ్ఖ్యేయ) "సఙ్ఖ్యాతుం నైవ శక్యన్తే గుణాః" ఎన్ఱుమ్ "న తే గుణానామ యుతైక మంశం వదేన్నవా" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే ఎణ్ణిఱన్దిరుక్కుమ్. ఇప్పడి ఎణ్ణిఱన్దురుక్కైక్కుడి దోషగుణఙ్గళ్ కూడియో? ఎన్నిల్,

(కల్యాణ) "బహవో నృప! కల్యాణగుణాః" ఎన్ఱుమ్, "సఙ్ఖ్యాతుం నైవ శక్యన్తే గుణాదోషాశ్చ శార్ఙ్గిణః, అనన్యాత్ ప్రథమో రాశి రభావాదేవ పశ్చిమః" ఎన్ఱుమ్, "సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యమ్" ఎన్ఱుమ్, "సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే హేయగన్ధరహితమాన గుణఙ్గళుక్కు ముడివిల్లై ఎన్గిఱతు.

(కల్యాణ) ఆశ్రయమానవనన్నన్నోడు, అనుభోక్తాక్కళోడు వాశియఱ మఙ్గళావహమాయ్ సుభావహముమాయిరుక్కుమ్. "కల్యాణం మఙ్గళం శుభమ్" ఎన్నక్కడవతితే. లోకత్తిలుమ్, ఇఙ్గు త్తిరశైన్? దుఃఖమో? కల్యాణమో? ఎన్ఱు దుఃఖప్రతియోగియాక సుఖత్తై చ్చొల్లక్కడవతితే.

(గుణ) కేట్టపోతే శెవి పుత్తైక్క వేణ్డుమ్బడియాయిరుక్కై అన్నిక్కే, "గుణ్యన్త ఇతి గుణాः" ఎన్ఱుమ్, "ఈర్కిన్ఱ కుణఙ్గళై యుడైయాయ్" ఎన్గిఱపడియే "అహో! అహో!" ఎన్ఱు కిళ్ళవి నూఱ్ఱాణ్డు పలకాలుమావర్తిక్కుమ్బడి యాయిరుక్కై.

ఇప్పడి ఓరో గుణఙ్గళేయో సఙ్ఖ్యెయు మవధియుమిన్నిక్కే యిరుప్పతు? ఎన్గిల్,

(గుణగణ) "తేజసాం రాశిమ్" ఎన్ఱుమ్, "ఒణ్శుడర్కనీర్మై" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే స్వామిత్వానుబన్ధియాన శౌర్యమెన్న, వీర్యమెన్న, పరాక్రమమెన్న, చాతుర్యమెన్న, స్థైర్యమెన్న, ధైర్యమెన్న- ఏవమాదికళ్, సౌలభ్యానుబన్ధియాన భవ్యత్తై యెన్న, కృపైయెన్న, అపరాధసహత్వమెన్న, క్లేశాసహిష్ణుత్వమెన్న- ఏవమాదికళ్, సౌశీల్యనిబన్ధనమాన స్వవైభవాజ్ఞానమెన్న, పరహేయత్వాజ్ఞానమెన్న, అకృత్రిమత్వ మెన్న- ఏవమాదికళ్; వాత్సల్యానుబన్ధియాన పక్షపాతమెన్న, దోషత్తిల్ గుణబుద్ధి యెన్న, ఉపకారనైరపేక్ష్యమెన్న- ఏవమాదికళ్; సన్తోషానుబన్ధియాన ప్రియమోద ప్రమోదానన్దఙ్గళెన్న- ఏవమాదియాయ్, ఓరో గుణఙ్గళై ప్పనీర్ త్తిఱమ్ తిఱమాక వరుమ్ గుణఙ్గళుక్కు ఎల్లై యిల్లై -ఎన్గిఱతు.

ఇప్పడిక్కొత్త గుణఙ్గళ్తాన్ తనిత్తని అలకలకాయో ఇరుప్పతు ? ఎన్గిల్,

(ఓఘ) ఊర్ వారియుమ్, కాట్టువారియుమ్, మలైవారియుమ్ ఏరికళ్ ఉడైన్ద వారియుమ్ ఓరిడత్తిలే కూడినాల్, కఙ్గుమ్ కరైయుమ్గిన్ఱ కరై కాణవొణ్ణాతే తిరైమేల్ తిరైయాక ఒరు వెళ్ళమాక వరుమాపోలే, సమస్తగుణఙ్గళుమ్ ఒరు పడిప్పట్టిరుక్కుమెన్గిఱతు. ఎల్లామ్ కూడినాలుమ్ ఆనీర్ఱువెళ్ళమ్పోలే నీర్కళై పిరిత్తరియవొణ్ణాతపడియాలుమ్, కరైయుమ్గియ పెరుకినాలుమ్ ఓరిడత్తిల్ వన్ద నీర్ అవ్విడత్తిల్ నిలైనిల్లాతే కమ్గియక్కడవతుమాయ్, మలైయిలడి యనీర్ఱవాఱే వనీర్ఱక్కడవతుమాయితే యిరుప్పతు. అప్పడి ఇవ్వాశ్రయత్తిల్ నిలైనిల్లాతపడి అస్థిరగుణఙ్గళుమాయ్ అనిత్యగుణఙ్గళుమాయో ఇరుప్పతెన్గిల్,

అర్ణవమెన్గిఱతు, "సముద్ర ఇవ సిన్ధుభిः" ఎన్గిఱపడియే ఎల్లా అఱుకళుమ్ కూడి క్కడలిలే పర్యవసిక్కవుమ్, అవ్విడత్తై విట్టు ప్పోకాతాగ్గియవుమ్,

వర్ణరాశ్రియవుమ్ కడవతాయిరుక్కుమాపోలే, ఇజ్గు ఎల్లా గుణజ్గళుమ్ శేరవిరుక్క క్కడవతుమాయ్, నిత్యముమాయిరుక్కుమ్.

(అర్ణవమ్) అర్ణవమాకిఱతు - జలమాకైయాలే లవణేక్షుసురాసర్పి దధిక్షీరజ్గళాకిఱ ఇవ్వరుకిల్ పరిచ్ఛిన్నజ్గళాన షట్సముద్రజ్గళ్ పోలన్తియిలే, ఇవై ఇత్తనైక్కుమవ్వరుకాయ్ అధికవధికపరిణామ శుద్ధజలమ్పోలే పెరుత్తిరుక్కు మెన్గిఱతు-

ఇప్పడి యెన్తాలుమ్, లోకాలోకశ్శేతద్వీపాదికళాలే పరిచ్ఛిన్నమాయన్తో ఇరుప్పతు. అప్పడియేయో ఇజ్గుమెన్న,

(మహార్ణవమ్) "గుణానా మాకరో మహాన్" ఎన్గుమ్ - "సమస్తకల్యాణగుణామృతోదధిః" ఎన్గిఱపడియే అమృతమయమా యిరుప్పతాల్ 'పెరుమ్బుఱక్కడల్' - ఎన్గిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో పలు గుణాలు ఉన్నా, "అవి ఇన్ని ఉన్నాయి" అనే లెక్క ఉన్నదా ? అని అంటే-

(అసంఖ్యేయ) - "సంఖ్యాతుం నైవ శక్యంతే గుణా దోషాశ్చ శార్ఙ్గిణః, ఆనంత్యాత్ ప్రథమో రాశి రభావాదేవ పశ్చిమః" (శార్ఙ్గమనే ధనుస్సును దాల్చిన భగవానుని గుణాలను, దోషాలను ఇన్ని అని లెక్కించడం సాధ్యం కాదు. ముందు తెల్పిన గుణాలు లెక్కలేనన్ని ఉండడంవల్ల వాటిని లెక్కించడం వీలు కాదు. తరువాత చెప్పబడ్డ దోషాలు అసలు లేనందువల్ల లెక్కించడం సాధ్యం కాదు) అనే ప్రమాణంలో, "చతుర్ముఖా యుర్యది కోటివక్త్రో భవేన్నరః క్వాపి విశుద్ధ చేతాః, స తే గుణానా మయుతైకదేశం వదేన్న వా దేవవర ! ప్రసీద" (పలు బ్రహ్మల ఆయుస్సును కలవాడు, కోట్లసంఖ్యలో నోళ్ళను కలవాడు, చాలా శుద్ధమైన మనస్సును కలవాడు అయిన ఒక మానవుడు ఒకవేళ ఉంటే, అతడు నీ గుణాలలోని పదివేల వంతులోని ఒక చిన్నభాగాన్ని కూడా చెప్పగలడో ! లేడో ! దేవతలలో గొప్పవాడా ! అనుగ్రహించు) ఇతని గుణాలు లెక్కించ వీలులేనివి అని చెప్పబడ్డాయి కదా! ఈ విధంగా ఉండే లెక్కలేనన్ని కల్యాణగుణాలు, హేయగుణాలతో కలిసి ఉంటాయా? అని అంటే,

(కల్యాణ) "సంఖ్యాతుం నైవ శక్యంతే గుణా దోషాశ్చ శార్ఙ్గిణః, ఆనంత్యాత్ ప్రథమో రాశి రభావాదేవ పశ్చిమః" (శార్ఙ్గమనే వింటిని కల స్వామి యొక్క గుణాలను

దోషాలను లెక్కించడం వీలు కాదు. గుణాలు అనంతాలు కనుక, దోషాలు పూర్తిగా లేవు కనుక- రెంటిని లెక్క పెట్టడం సాధ్యం కాదు) అనే ప్రమాణంలోను, "ఏవంప్రకార మమలం నిత్యం వ్యాపక మక్షయమ్, సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్" (విష్ణు-పు-1-22-53) (ఇటువంటి విష్ణువుయొక్క పరమప్రాప్యమైన స్వరూపం ఎటువంటి దోషం లేనిది, నిత్యమైనది, సర్వవ్యాపి, ఏ కొఱత లేనిది, హేయరహితమైనదై ఉంటుంది) అనే ప్రమాణంలోను, "సమస్తకల్యాణ గుణాత్మకోఽసౌ స్వశక్తిలేశోద్ధృతభూతసర్గః, ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః సంపాదితోశేష జగద్ధితోఽసౌ" (ఈ భగవానుడు సకల కల్యాణగుణాలను సహజంగానే కలవాడు. తన శక్తిలోని అల్పం భాగంతోనే భూతరాశిని ధరించేవాడు. ఇచ్ఛతోనే గ్రహింప బడినవి, తనకు ఇష్టమైనవి అయిన పలు గొప్ప రూపాలను కలవాడు. ఇతడు సమస్త జగత్తుకు హితాన్ని కల్గించేవాడు) అనే విష్ణుపురాణ శ్లోకంలోను, "బహవో నృప! కల్యాణ గుణా పుత్రస్య సంతి తే" (రామా-అయో-2-25) (ఓ రాజా! నీ కుమారుడైన శ్రీరామునకు పలు కల్యాణగుణాలున్నాయి) అనే శ్రీరామాయణ శ్లోకంలోను చెప్పబడిన రీతిలో హేయగుణాలు ఏమీ లేకుండా, కల్యాణగుణాలు లెక్కలేనన్ని ఉంటాయి.

(కల్యాణ) - వాటికి ఆశ్రయమైన అతనికి, వాటిని అనుభవించేవారికి మంగళాన్ని కల్గించేదై, సుఖాన్ని కల్గించేవై ఉంటాయి, అవి. "కల్యాణం మంగళం శుభమ్" (అమర-1-4-25) (కల్యాణం, మంగళం, శుభం -అనే పదాలు ఒకే అర్థాన్ని తెలిపే పర్యాయపదాలు) అని అమరకోశంలో తెలుపబడిందికదా! లోకంలో జనసమూహం బాగా గుమిగూడిన చోట్లను చూచి ఇక్కడ ఏమి ఇంత జనసమూహం! ఇక్కడ వివాహం జరుగుతున్నదా ? లేక, దుఃఖం కల్గిందా ?" అని వ్యవహరించడం వల్ల దుఃఖానికి ప్రతిభటమైన సుఖం ఇక్కడ "కల్యాణ" శబ్దంద్వారా తెలుపబడుతున్నది.

(గుణ) - వినగానే చెవులు మూసికొనేటట్లుగా కాకుండా, "గుణ్యంత ఇతి గుణాః" (మాటిమాటికి అనుభవింపబడడంవల్ల గుణాలు అనబడుతున్నాయి) అనే వ్యుత్పత్తిని బట్టి, "ఈర్కిన్ట గుణజ్ఞై యుడైయాయ్" (తిరువాయ్-8-1-8) (ఆకర్షించే గుణాలను కలవాడా !) అనే ద్రావిడవేదసూక్తినిబట్టి, "ఆహా ! ఆహా!" (అని పలుమార్లు తిరిగి తిరిగి పలికే రీతిలో ఇవి ఉంటాయి.

ఈవిధంగా లెక్కకు మించి, అంతు లేని మహిమను కల్గిన గుణాలు ఏవో కొన్ని మాత్రమేనా! అని అంటే-

(గణ) - "తం దృష్ట్వా తే తథా దేవాः శంఖచక్రగదాధరమ్, అపూర్వరూప సంస్థానం తేజసాం రాశిమూర్జితమ్" (విష్ణు.పు.1-9-67) (శంఖచక్రగదాధరుడై, అపూర్వమైన తిరుమేని సన్నివేశాన్ని కలవాడై, గొప్ప తేజోరాశి అయిన ఆ భగవానుని అపుడు చూచి దేవతలు స్తుతించారు) అనే శ్రీవిష్ణుపురాణశ్లోకంలోను, "ఒణ్శుడర్ కది్రై" (తిరువాయ్-7-76) (గొప్పతేజస్సు యొక్క రాశి) అని ఆళ్వార్ల శ్రీసూక్తిలోను పల్కిన రీతిలో శౌర్యం, చాతుర్యం, స్థైర్యం, ధైర్యం మొదలైన గుణాలు- అందఱికంటే అధికుడై ఉండడమనే స్వామిత్వంతో చేరినవి. భవ్యత, కృప, దోషాలను సహించడం, దోషాలను గుణాలుగా భావించడం, ప్రత్యుపకారాన్ని ఆశించకపోవడం- అనే మొదలైన గుణాలు- సౌలభ్యంతో చేరినవి, తన గొప్పతనాన్ని తాను తెలియకపోవడం, ఇతరుల దోషాలను గమనించకపోవడం, కపటం లేకుండా ఉండడం మొదలైన గుణాలు- సౌశీల్యమనే గుణంతో చేరినవి. భక్తులపట్ల పక్షపాతం, దోషాలను గుణాలుగా చూడడం, ప్రత్యుపకృతిని ఆశించకపోవడం మొదలైన గుణాలు- వాత్సల్యంతో చేరినవి. ప్రియం, మోదం, ప్రమోదం, ఆనందం మొదలైన గుణాలు- సంతోషగుణంతో చేరినవి. ఈ విధంగా ఒక్కొక్క గుణంతో కలసి గుంపులు గుంపులుగా ఉండే గుణాలకు లెక్కలేదు, అంతు లేదు- అని భావం.

ఇటువంటి గుణాలు ప్రత్యేక ప్రత్యేకంగా వేఱ్వేరుగా ఉంటాయా ? అని అంటే,

(ఓఘ)- ఊరినుండి వచ్చే కాలువ, అరణ్యంనుండి ప్రవహించే కాలువ, పర్వతంనుండి పారే కాలువ, చెఱువుకట్టను తెంచుకొని వచ్చే కాలువ- అన్నీ ఒకేచోట కలిస్తే, గట్టులు, తీరాలు అన్నీ కూలి, తీరం కనబడని రీతిలో కెఱటం తరువాత కెఱటం నిరంతరంగా ఎగిసి పడుతూ నీరు మహాప్రవాహంగా వచ్చేటట్లే, సమస్తగుణాలకు ఒక అద్వితీయ ప్రవాహమై ఉంటుంది-అని భావం. పలు వాగులు కలిసినా, నదిలోని నీరు ప్రత్యేక ప్రత్యేకంగా విడదీసి, విభజించి చూడడానికి వీలులేనట్లు ఉంటుంది. తీరాన్ని కూలగొడుతూ ప్రవహించినా, ఒకచోట వచ్చిన నీరు అక్కడనే స్థిరంగా నిలువకుండా ప్రవహిస్తుంది. పర్వతంలో నుండి ప్రవహించే వాగు నిలచిపోతే, జలప్రవాహం ఎండిపోతుంది. ఆ రీతిలో ఇతనివద్ద ఉండే గుణాలు కూడా స్థిరంగా ఉండకుండా, ఒక సమయంలో ముగిసిపోయే రీతిలో ఉంటాయా? అని అంటే-

(మహార్ణవ)- సముద్రంవలె స్థిరమై, నిత్యమై ఉంటాయని భావం. "సర్వదాఽభిగత స్సద్భి స్సముద్ర ఇవ సింధుభిः" (రామా-బాల-1-16) (నదులు సముద్రం

దరిచేరేటట్లే, సత్పురుషులచే ఎల్లప్పుడు శ్రీరాముడు దరి చేరబడేవాడు) అని శ్రీరామాయణంలో చెప్పబడిన రీతిలో, అన్ని నదుల నీరు కలసి, సముద్రంలోకి చేరితే, ఆ నీరు ఆ ప్రదేశాన్ని విడచిపోకుండా, ఎండిపోకుండా ఉండేటట్లే, ఇక్కడకూడా అన్నిగుణాలు ఒకటిగా చేరి, నిత్యంగా ఉంటాయి.

(అర్ణవమ్) - జలముద్రం -అంటే- శుద్ధజలసముద్రం. పురాణాలలో జంబూ, ప్లక్ష, శాక, శాల్మలీ, కుశ, క్రౌంచ, పుష్కరాలనబడే ఏడు దీవులున్నాయని, వాటిని బట్టి క్రమంగా ఉప్పుసముద్రం, ఇక్షుసముద్రం, క్షీరసముద్రం, సర్పి (నేయి) సముద్రం, దధి (పెరుగు) సముద్రం, క్షీరసముద్రం, శుద్ధజలసముద్రం,- అనేవి ఉన్నాయని చెప్పబడింది. వీటిలో ముందు ఉండే ఆఱు సముద్రాలవలె అవధిని కల్గినవిగా కాకుండా, చివరలో ఉండే ఆ జలసముద్రంవలె ఇతని గుణాలు కూడా అంతు లేకుండా వ్యాపించి ఉంటాయి- అని భావం.

ఆ విధంగా ఉన్నా, ఆ శుద్ధజలసముద్రం. "లోకాలోకాచలమ్" అనే పర్వతంచేత, శ్వేతద్వీపమనే దీవిచేత పరివేష్ఠింపబడి పరిచ్ఛేదాన్ని కల్గినదైకదా ఉంటుంది. ఇతని గుణాలుకూడా ఆవిధంగానే ఉంటాయా ? అని అంటే,

(మహార్ణవమ్)- "ధాతూనా మివ శైలేంద్రో గుణానా మాకరో మహాన్" (రామా-కిష్కింధ-15-21) (గొప్ప పర్వతం ధాతువులకు అన్నిటికీ ఆశ్రయమై ఉండేటట్లే, శ్రీరాముడుకూడా గుణాలకు అన్నిటికీ ఒక గొప్ప ఆశ్రయం) అని శ్రీరామాయణంలోను, "వశీ వదాన్యో గుణవాన్ బుుజు శ్శుచి ర్మృదుర్దయాళు ర్మధురః స్థిర స్సమః, కృతీ కృతజ్ఞ స్త్వమసి స్వభావత స్సమస్తకల్యాణగుణామృతోదధిః" (స్తోత్రరత్నం- 18) (ఆశ్రితులకు వశుడవై, తననే భక్తులకు అనుగ్రహించే ఉదారుడవై, సౌశీల్యగుణాన్ని కలవాడవై, మనోవాక్కాయాలతో ఒకేవిధంగా ఉండేవాడవై, నిర్హేతుకంగా ఉపకారం చేసే భావశుద్ధిని కలవాడవై, భక్తుల విశ్లేషాన్ని సహించలేనివాడవై, ఆశ్రితుల దుఃఖాన్ని సహించలేని దయను కలవాడవై, అందఱికి ప్రియుడవై, ఆశ్రితులను రక్షించే విషయంలో అవిచాల్యుడవై, స్థిరంగా ఉండేవాడవై, ఆశ్రయించే విషయంలో అందఱికి సమానంగా ఉండేవాడవై, ఆశ్రితుల కార్యాలను భావించి వాటిని చేసేవాడవై, ఆశ్రితులు చేసిన ఆనుకూల్యాన్నే గొప్పగా భావించే వాడవై ఉండే నీవు సహజంగానే అన్ని కల్యాణగుణాలకు అమృతసముద్రమై ఉన్నావు) అని స్తోత్రరత్నంలోను పల్కిన రీతిలో ఇతని గుణాలు అమృతరూపాలుగా ఉండే ఒక "పెఱుమ్ పుఱక్కడల్" (పెరియతిరు.7-10-1) (మహాసముద్రం)

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడిక్కొత్త స్వరూపరూపగుణఙ్గళై యుడైత్తాన వస్తువేతు? ఎన్నిల్,

(పరమపురుషమిత్యాది) ఏవమ్భూతనాన నారాయణనెన్గిఱతు. కీదృగ్భూతన్? ఎన్నిల్,

(పరమపురుషమ్) పురుషశబ్దమ్ జీవనుక్కుమ్ సాధారణమాగైయాలే పరమపురుషమెన్ఱ వ్యావర్తిక్కిఱతు. "పరో మా అస్మాదితి పరమః" ఎన్ఱ ఇవనుక్కు మేలా యిరుప్పారిల్లై ఎన్గిఱతు. ఇప్పడి సర్వాతిశాయియాన వస్తువుక్కు ప్పేరెన్? ఎన్నిల్,

(భగవన్తమ్) "స్వాధీనత్రివిధ" ఎన్ఱ తుడఙ్గి సృష్టిస్థిత్యాదికర్తృత్వమ్ శొల్లుగైయాలుమ్, "జ్ఞానబలైశ్వర్య" ఎన్ఱ షాడ్గుణ్యయోగమ్ శొల్లుగైయాలుమ్, "సమ్భర్తేతి తథా భర్తా భకారోఽర్థద్వయాన్వితః, నేతా గమయితా స్రష్టా గకారార్థస్తథా మునే!" ఇత్యాదిశ్లోకఙ్గళాలుమ్, "జ్ఞానశక్తిబలైశ్వర్య వీర్యతేజాంస్యశేషతః, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిః" ఎన్గిఱ శ్లోకత్తాలుమ్ ప్రతిపాదితమాన నిర్వచనత్తాల్ ఫలితమాన తిరునామమ్ శొల్లుకిఱతు. ఇత్తాల్ - పూర్ణషాడ్గుణ్య నెన్ఱుమ్, జగత్కారణభూతనెన్ఱుమ్ శొల్లినీర్రాయినీర్రు.

బ్రహ్మాదికళుక్కుమ్ తద్గుణలేశత్తాల్ ఔపచారికమాక భగవచ్ఛబ్దవాచ్యత్వ ముణ్డాయిరాతో? ఎన్నిల్, అతుక్కాక,

(నారాయణమ్) అనన్యపరమాన నారాయణానువాక సిద్ధనాయ్, "నారాయణా ద్బ్రహ్మా జాయతే, నారాయణాద్రుద్రో జాయతే" ఎన్గిఱపడియే బ్రహ్మ రుద్రాది కళుక్కుక్కూడ క్కారణనుమాయ్, ప్రాప్యనుమానవనెన్గిఱతు.

(నారాయణమ్) భగవచ్ఛబ్దత్తాలుమ్ షాడ్గుణ్యమాత్రమేయితే శొల్లినీర్రు. "ప్రభృత్యసఙ్ఖ్యేయకల్యాణ గుణగణౌఘమహార్ణవమ్" ఎన్ఱ సమస్తగుణాశ్రయత్వమ్ శొల్లుగైయాలే అత్తాల్ ఫలితమాన తిరునామమ్ శొల్లుకిఱతు.

"నారాయణం పరమపురుషమ్" ఎన్ఱైయాలే శ్రీపురుషసూక్త ప్రతిపాద్యత్వమ్ శొల్లుకిఱతు. "భగవన్తమ్" ఎన్ఱైయాలే "భగవాన్ పవిత్రం వాసుదేవః", "పవిత్రం వాసుదేవో భగవాన్, సఙ్కర్షణో భగవాన్, ప్రద్యుమ్నో భగవాన్" ఇత్యాది రహస్యామ్నాయ ప్రతిపాద్యత్వమ్ శొల్లుకిఱతు. "నారాయణమ్" ఎన్ఱైయాలే నారాయణానువాక ప్రతిపాద్యత్వమ్ శొల్లుకిఱతు. ఆక, ఇత్తాల్- "ఆదౌ మధ్యే

తథాన్తే చ విష్ణుస్సర్వత్ర గీయతే, వేదైశ్చ సర్వైరహమేవ వేద్యः" ఎన్నుమ్ శొల్లుకిఱ పడియే కృత్స్న వేదప్రతిపాద్యన్ నారాయణనెన్నుమర్థత్తై చ్చొల్లుకిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇటువంటి స్వరూపరూపగుణాలను కల్గిన వస్తువు ఏది? - అని అంటే, "పరమపురుషుడై, భగవానుడై శ్రీమన్నారాయణుడే" అని ఇకపై గల మూడు పదాలతో తెల్పుతున్నారు. అతడు ఎటువంటి వాడు? అని అంటే-

(పరమపురుషమ్) - తనకు మించిన ఇంకొకడు లేని పురుషుడు. "పురుష" శబ్దం జీవునకు, ఈశ్వరునకు సమానంగా వ్యవహరింపబడేది కనుక, "పరమ" శబ్దాన్ని విశేషణంగా చేసి, జీవుని కంటే విలక్షణుడని చెప్పాలి. "పరో మా అస్మాది తి పరమः" (తనకు మించి ఇంకొకడు ఎవడూ లేడు కనుక పరమశబ్దవాచ్యుడు) అనేది ఈ శబ్దంయొక్క వ్యుత్పత్తి. అటువంటి అందటిలోను గొప్పవాడైన పరమశబ్దవాచ్యుని పేరు ఏమి? అని అంటే-

(భగవంతమ్) - "భగవాన్" అనే పేరును కలవానిని- అని అర్థం. ఈ చూర్ణికలో "స్వాధీనత్రివిధ" అని ప్రారంభించి లోకాలను సృష్టించి, రక్షించి, లయం చేయడమనే జగత్కారణత్వం చెప్పబడినందువల్ల, దానికి కావలసిన జ్ఞానం, బలం మొదలైన ఆఱు గుణాలు, "జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతः, భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిः" (హేయాలనైన త్రిగుణాలతో కలవని జ్ఞానం, శక్తి, బలం, ఐశ్వర్యం, వీర్యం, తేజస్సు- అనే గుణాలన్నీ భగవాన్- అనే పదంతో చెప్పబడు తున్నాయి) అని, "సంభర్తేతి తథా భర్తా భకారోఽర్థద్వయాన్వితः, నేతా గమయితా స్రష్టా గకారార్థ స్తథా మునే" (ప్రకృతికి కార్యదశను పొందించేవాడు, స్వామి- అనే రెండు అర్థాలతో కూడినది. భకారం, మునివర్యా! ఆ రీతిలోనే- రక్షించేవాడు, సంహరించేవాడు, సృష్టించేవాడు- అనేవి గకారార్థాలు.) ఇతని పేరు "భగవాన్" అనే తిరునామం- అని తెలుపబడుతున్నది. దీనివల్ల జ్ఞానం, బలం మొదలైన ఆఱు గుణాలను నిండుగా కలవాడు- అని, జగత్కారణభూతుడు - అని చెప్పబడింది.

దీనికి పిమ్మట, "బ్రహ్మాదిదేవతలకు కూడా జ్ఞానం మొదలైన గుణాలలో లవలేశం ఉన్నందువల్ల, "భగవాన్" అనే పేరు ఔపచారికంగా ప్రయోగింప బడుతున్నదా?" అనే సంశయం కలుగగా, వేఱెవ్వరిని నిర్దేశించలేని శబ్దాన్ని ఇక తెల్పుతున్నారు.

(నారాయణమ్) - వేఱెవ్వరిని నిర్దేశించలేని నారాయణానువాకం ద్వారా స్పష్టపడేవాడై, "నారాయణాత్ బ్రహ్మా జాయతే నారాయణాత్ రుద్రో జాయతే" (నారాయణోపనిషత్) (నారాయణునివల్ల బ్రహ్మ జన్మిస్తున్నాడు, నారాయణునివల్ల రుద్రుడు జన్మిస్తున్నాడు) అనే రీతిలో బ్రహ్మరుద్రాదులను ఉత్పత్తి చేసినవాడై, వారికికూడా ప్రాప్యుడైన నారాయణుని- అని భావం.

(నారాయణమ్) - "భగవాన్" అనే శబ్దంతో జ్ఞానం, బలం మొదలైన ఆఱు గుణాలు మాత్రమే చెప్పబడ్డాయి. "ప్రభృత్యసంఖ్యేయ కల్యాణగుణ గణౌఘ మహోర్ణవమ్" అని ఈ చూర్ణికలో "అన్ని కల్యాణగుణాలకు ఆశ్రయం" అని చెప్పినందువల్ల ఆ అర్థాన్ని తెలిపే నారాయణనామం ఇక్కడ నిర్దేశింపబడింది.

(నారాయణమ్) - "పరమపురుషమ్" అని అన్నందువల్ల శ్రీపురుష సూక్త ప్రమాణం చేత చెప్పబడేవాడు- అని తెలుపబడింది. "భగవంతమ్" అని అన్నందువల్ల "భగవాన్ పవిత్రం వాసుదేవః, పవిత్రం వాసుదేవో భగవాన్, సంకర్షణో భగవాన్, ప్రద్యుమ్నో భగవాన్" (రహస్యామ్నాయమ్) (పరిశుద్ధుడైన భగవానుడు వాసుదేవుడు, పరిశుద్ధుడైన వాసుదేవుడనబడే భగవానుడు, సంకర్షణుడైన భగవానుడు, ప్రద్యుమ్నుడనే భగవానుడు) అని పాంచరాత్రానికి మూలవేదమైన రహస్యామ్నాయ బ్రాహ్మణంతో చెప్పబడేవాడు - అని తెలుపబడింది. "నారాయణమ్" అని అన్నందువల్ల నారాయణానువాకంద్వారా ప్రతిపాదింపబడేవాడని తెలుపబడింది. ఈ విధంగా దీనిద్వారా- "వేదే రామాయణే చైవ పురాణే భారతే తథా, ఆదౌ మధ్యే తథాఽంతే చ విష్ణు స్సర్వత్ర గీయతే" (వేదాలలోను, రామాయణభారతాలనే ఇతిహాసాలలోను, పురాణాలలోను మొదట, మధ్యలో, చివర, ఇంకా అన్ని చోట్ల విష్ణువును స్తుతింపబడుతున్నాడు) అని, "సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిః జ్ఞాన మపోహనం చ, వేదైశ్చ సర్వై రహ మేవ వేద్యః వేదాంతకృత్ వేదవిదేవ చాహమ్" (గీత-15-15) (అందఱి హృదయాలలోను నేను నిలచి ఉన్నాను. నావల్లనే స్మృతి, జ్ఞానం, మఱపు కల్గుతున్నాయి. వేదాలన్నిటి ద్వారా తెలియబడేవాడను నేనే. వేదంలో చెప్పబడ్డ ఫలాలను చూపేవాడను, వేదాన్ని తెలియజేసేవాడను నేనే) అనే ప్రమాణాన్ని అనుసరించి, వేదాలు అన్నిటిద్వారా ప్రతిపాదింపబడేవాడు నారాయణుడే- అనే అర్థాన్ని తెల్పుతున్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతుక్కు మున్ను ప్రాప్యవిషయవైలక్షణ్యమ్ శొల్లిగొండు. ఇని, ఇవ్విషయత్తిల్ పణ్ణుమ్ కైఙ్కర్యప్రార్థనైయై చ్చొల్లుకిఱతు; "తత్ప్రాప్తయే చ"ఎన్ఱఱుతియాక.

(స్వామిత్వేన గురుత్వేన సుహృత్త్వేన చ పరిగృహ్య) నారాయణశబ్దత్తాల్ ప్రతిపాదిక్కిఱ అర్థత్తై అనుసన్ధిక్కిఱపడి. స్వామిత్వసౌశీల్యసౌలభ్య వాత్సల్యాదికళిలే నారాయణశబ్దార్థమ్. స్వామిత్వేన -ఎన్ఱియాలే స్వామిత్వమ్ శొల్లుకిఱతు. గురుత్వేన, ఎన్ఱియాలే- "పీతకవాడైప్పిరానార్ పిరమకురువాకి" ఎన్గిఱ సౌలభ్యమ్ శొల్లుకిఱతు. సుహృత్త్వేన - ఎన్ఱియాలే- సౌశీల్యమ్ శొల్లుకిఱతు. చకారత్తాలే వాత్సల్యమ్ శొల్లుకిఱతు. అన్ఱియే, చకారత్తాలే సముచ్చయమాయ్, వాత్సల్యమ్ ఉపలక్షిత మాకవుమామ్.

అన్ఱియిలే, స్వామిత్వేన ఎన్ఱు- "పరమపురుషమ్" ఎన్ఱు పరమపురుష శబ్దత్తాలే సూచితమాన పురుషసూక్తత్తిల్ ప్రతిపాదితమాన స్వామిత్వత్తై చ్చొల్లుకిఱతు. గురుత్వేన -ఎన్ఱు, "భగవన్తమ్" ఎన్ఱు భగవచ్ఛబ్ద సూచితమాన రహస్యామ్నాయత్తిల్ "సఙ్కర్షణో భగవాన్" ఎన్ఱు సఙ్కర్షణరూపేణ జ్ఞానప్రదానమ్ పణ్ణిన గురుత్వత్తై చ్చొల్లుకిఱతు. సుహృత్త్వేన - ఎన్ఱు, "నారాయణమ్" - ఎన్ఱు నారాయణశబ్దత్తాలే సూచితమాన నారాయణానువాకత్తిల్, "అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః" ఎన్ఱుమ్, "తస్యా శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః" ఎన్ఱుమ్, ఇవగొండు విడమాట్టాతే ఉళ్ళే పుకున్దు కలన్దిరుక్కుమెన్ఱు ప్రతిపాదితమాన సౌహార్దమ్ శొల్లుకిఱతు.

స్వామిత్వేన - ఎన్ఱియాలే శరణాగతి పణ్ణుక్కెక్కు ప్రగొండుశాన స్వస్వామి సమ్బన్ధమ్ శొల్లుకిఱతు. గురుత్వేన- ఎన్ఱియాలే శిష్యాచార్యసమ్బన్ధమ్ శొల్లుకిఱతు. సుహృత్త్వేన -ఎన్ఱియాలే "శరణం సుహృద్గతిర్నారాయణః" ఎన్ఱు సఖ్యనిబన్ధనమాన సమ్బన్ధమ్ శొల్లుకిఱతు. సౌశీల్యమ్ శొల్లుకిఱతెన్ఱుమ్ శొల్లువర్ కళ్. ఇత్తాల్- సర్వవిధసమ్బన్ధముమ్ అవన్ - ఎన్ఱపడి.

"పరిగృహ్య"- ఎన్ఱు ఒరుత్తరై మాగొండుమాక త్తాన్ ప్రతిపత్తిపణ్ణుకైయట్టిక్కే సర్వావిగీతమాక లోకపరిగృహీతమాన అర్థమెన్ఱై.

(పరిగృహ్య) పరితో గృహీత్వా. శాస్త్రావలోకనత్తాలుమ్, ఆచార్యోపదేశత్తాలుమ్, భగవదనుష్ఠానత్తాలుమాకిఱ సర్వప్రకారత్తాలుమ్ నెఱ్ఱిలే స్వీకరిత్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇంతవరకు పొందదగినవాడైన (ప్రాప్యుడైన) భగవానుని మహిమను తెలుప బడింది. ఇకపై "స్వామిత్వేన" అని ప్రారంభించి, "తత్ప్రాప్తయే" అనే పర్యంతం. అతని సన్నిధిలో చేయబడే కైంకర్యప్రార్థన తెలుపబడుతున్నది;

(స్వామిత్వేన గురుత్వేన సుహృత్త్వేన చ పరిగృహ్య) - నారాయణశబ్దం ద్వారా చెప్పబడే గుణాలను ఇక్కడ అనుసంధిస్తున్నారు. 1. స్వామిత్వం, 2. సౌలభ్యం, 3.సౌశీల్యం, 4. వాత్సల్యం -అనే నాల్గు గుణాలుకదా ద్వయమంత్రంలో పూర్వ ఖండంలోని నారాయణశబ్దంయొక్క అర్థంగా చెప్పబడుతున్నాయి. వీటిలో చివరి మూడు గుణాలు "గురుత్వేన, సుహృత్త్వేన" అనే పదాలతో తెలుపబడుతున్నాయి. "స్వామిత్వేన" అని అన్నందువల్ల తనకు తానే నాథుడై ఉండే స్వామిత్వగుణం చెప్పబడింది. "గురుత్వేన" అని అన్నందువల్ల "పీతకవాడై పిరానార్ పిరమగురువాకి వన్ద" (పెరియాళ్వార్. తిరు-5-2-8) (పీతాంబరధారి అయిన స్వామి పరమాచార్యుడై అవతరించి) అనే సౌలభ్యగుణం చెప్పబడింది. "సుహృత్త్వేన" అని అన్నందువల్ల స్నేహితునివలె ఒక నీరుగా కలసి మెలగడమనే "సౌశీల్యం" చెప్పబడింది. చకారం మిగిలిన వాత్సల్యగుణాన్ని అనుక్తసముచ్చయ క్రమంలో తెల్పుతున్నది. లేక, చకారాన్ని ఉక్తసముచ్చయంగా గ్రహిస్తే, వాత్సల్యగుణం ఈ రెండు గుణాలద్వారా ఉపలక్షణక్రమంలో తెలుపబడింది- అని చెప్పాలి.

వేఱు రీతిలో కూడా వీటికి (ఈ పదాలకు) అర్థాన్ని గ్రహించవచ్చు. "పరమపురుషమ్" అనే పదంద్వారా తెలుపబడే పురుషసూక్తంలో చెప్పబడ్డ స్వామిత్వాన్ని "స్వామిత్వేన" అనే పదం తెల్పుతున్నది. "భగవంతమ్" అనే పదం ద్వారా "సంకర్షణో భగవాన్" అనే రహస్యామ్నాయ వాక్యభాగంద్వారా సంకర్షణునకు తగిన జ్ఞానాన్ని అనుగ్రహించే స్వభావం "గురుత్వేన" అనే పదం ద్వారా చెప్పబడింది. "నారాయణమ్" అనే పదంద్వారా తెలుపబడే, నారాయణానువాకంలో గల "యచ్చ కించిత్ జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా, అంతర్బహిశ్చ తత్ సర్వం వ్యాప్య నారాయణ: స్థిత:" (తైత్తి.నారా-11) (ఈ లోకంలో కన్పించేవి, వినిపించేవి అయిన వస్తువులన్నిటిలో లోపల బయట నారాయణుడు వ్యాపించి ఉన్నాడు) అనే మంత్రంలోను, "తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థిత:, నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా, నీవారశూకవత్తన్వీ పీతాభాస్యా త్తనూపమా, తస్యా: శిఖాయా

మధ్యే పరమాత్మా వ్యవస్థితః, స బ్రహ్మా స శివ స్సేంద్ర సోఽక్షరః పరమః స్వరాట్" (తైత్తి.నారా-11) (ఆ హృదయకమలం మధ్యలో మృదువైనది, ఊర్ధ్వముఖాన్ని కల్గినదొక అగ్నిశిఖ (భగవానుని దివ్యమంగళ విగ్రహం) ఉన్నది. అది నీలమేఘాన్ని కబళించిన మెఱుపుతీగవంటి ప్రకాశాన్ని కల్గినదిగాను, సాటి లేనిదిగాను ఉన్నది. ఆ శిఖ నడుమ పరమాత్మ ప్రకాశిస్తున్నాడు. అతడే బ్రహ్మకు అంతర్యామి అతడే శివునకు అంతర్యామి. అతడే ఇంద్రునకు అంతర్యామి, బ్రహ్మమొదలైన వారికంటే గొప్పవాడు, కర్మకు వశుడు కానివాడు, నాశనం లేనివాడు అయిన ముక్తాత్మకుకూడా అతడే అంతర్యామి) అనే మంత్రంలోను, ఇతడు తన సొత్తులను విడువకుండా వారి లోపల ప్రవేశించి కలసి ఉండే స్నేహస్వభావాన్ని కల్గి ఉండడంద్వారా "సుహృత్త్వేన" అనే పదంయొక్క అర్థం చెప్పబడింది.

వేఱు విధంగాకూడా ఇక్కడ అర్థాన్ని గ్రహించవచ్చు. "స్వామిత్వేన" అని అన్నందువల్ల, భగవానుని శరణు పొందడానికి కావలసిన స్వస్వామి సంబంధాన్ని (మనం సొత్తుగా, అతడు స్వామిగా ఉండే) తెల్పుతున్నది. "గురుత్వేన" అని అన్నందువల్ల మనం శిష్యునిగా, అతడు ఆచార్యునిగా ఉండే సంబంధం తెలుపబడింది. "సుహృత్త్వేన" అని అన్నందువల్ల "మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతి ర్నారాయణః" (తల్లి, తండ్రి, సోదరుడు, నివాసం, శరణం, స్నేహితుడు, గతి- అన్నీ నారాయణుడే) అనే సుబాలోపనిషత్తు వాక్యంచేత చెప్పబడే, స్నేహంవల్ల ఏర్పడే సంబంధం తెలుపబడింది. స్నేహితునకు తగిన సౌశీల్యగుణం తెలుపబడుతున్నదని కూడా చెప్పవచ్చు. దీనివల్ల మనకు అతనితో అన్నివిధాలైన సంబంధాలు ఉన్నాయి- అని తెలుపబడుతున్నది.

(పరిగృహ్య) - ఏకత్ర అనురాగంవలె, తాను మాత్రమే భావించడం కాకుండా, లోకంలో ఉండే గొప్పవారు అందఱు అతనినే సర్వవిధబంధువుగా పరిగ్రహిస్తున్నారు- అని దీనివల్ల తెలుపబడుతున్నది.

(పరిగృహ్య) - "పరితో గృహీత్వా"- అని అర్థం. "పరి" అనే ఉపసర్గ పలు రీతులలో గ్రహించడాన్ని తెల్పుతున్నది. అంటే - శాస్త్రాన్ని పరిశీలించడంవల్ల, ఆచార్యుడు ఉపదేశించడం వల్ల, భగవానుడు అవతారాలలో స్వామిగాను, గురువుగాను, స్నేహితునిగాను ప్రవర్తించడంవల్ల, ఆ భగవానుని అన్ని రీతులలోను స్వామిగాను, గురువుగాను, సుహృత్తుగాను మనస్సులో భావించి-అని అర్థం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి అత్తలైయిల్ స్వామిత్వానుసన్ధానమ్ పణ్ణిన అనన్తరమ్, "ఆత్మదాస్యం హరేస్స్వమ్యమ్" ఎన్ఱు స్వామిత్వ ప్రతిసమ్బన్ధియాన దాస్యానుగుణవృత్తి విశేషత్తై ఆశైప్పడుమ్బడి శొల్లుకిఱతు; "ఐకాన్తిక తత్పాదామ్బుజపరిచర్యైకమనోరథ:" ఎన్గిఱ పదత్తాలే.

(ఐకాన్తిక) ఏకాన్తసమ్బన్ధియాయిరుక్కై. అతావతు- అన్తరఙ్గమెన్ఱపడి. అతావతు - తత్పదత్తోడే అన్వయిక్కవుమామ్. తత్పాదామ్బుజద్వయత్తోడే అన్వయిక్కవు మామ్. పరిచర్యైయోడే అన్వయిక్కవుమామ్. తత్పదత్తోడే అన్వయిత్త పోతు- నిరుపాధిక బన్ధువానన్ - ఎన్ఱపడి. తత్పాదామ్బుజత్తోడే అన్వయిత్తపోతు - "త్వత్పాద పఙ్కజ పరిగ్రహధన్యజన్మా భూయాసమ్", "అఞ్జో నిధాయ కరభోరు యాథా సుఖన్తే సంచాలయామి చరణౌ" ఎన్ఱు బాహ్యావిషయఙ్గళిల్ కాతల్‌పోలే అప్రాప్త మాయిరుక్కై అన్గిక్కే శేషియుడైయ తిరువడికళే శేషభూతనుక్కు స్వత:ప్రాప్తమెన్ఱై. పరిచర్యైయోడే అన్వయిత్తపోతు - స్వరూపప్రాప్తమెన్ఱై.

(తత్పాదామ్బుజద్వయ) తచ్ఛబ్దమ్‌ప్రకృతపరామర్శియాకైయాలే, నారాయణ మెన్ఱు ప్రస్తుతమానవనై ప్పరామర్శిక్కిఱతు. ఇత్తాల్- "నారాయణచరణౌ" ఎన్గిఱపై నినైక్కిఱతు.

(పాదామ్బుజ) "తత్" ఎన్ఱు ధర్మి ప్రస్తుతమా యిరుక్కచ్చెయ్‌తేయుమ్, పాదామ్బుజమెన్ఱు- తిరువడికళై చ్చొల్లుకిఱతు- స్తనన్ధయప్రజైక్కు మాతావినుడైయ ముళైక్కణ్ అపేక్షితమానాప్పోలే శేషభూతనుక్కుమ్ స్వరూపప్రాప్తమాకై. అఙ్గ ముళైక్కణ్ణిల్ పాలూఱుమాపోలే, "విష్ణో: పదే పరమే మధ్వ ఉత్స:", "తవామృత స్యన్దిని పాదపఙ్కజే" ఎన్ఱు ఇవనుక్కుమ్ తిరువడికళిల్ భోగ్యతై యూఱిరుక్కుమ్.

(అమ్బుజ) ఇతుతాన్ వైధమాయ్, కషాయపానమ్పోలే యిరుక్కైయన్గిక్కే రాగప్రాప్తమామ్బడి భోగ్యముమాయిరుక్కుమ్.

(అమ్బుజ) అమరర్ శెన్నిప్పూవాకైయాలే కుళిత్తు మయిరుక్కు పూ వైక్కుమ్పొతు "శిరసా ధారయేత్" ఎన్ఱు విధిక్కవేణ్డావితే.

(ద్వయ) ఉపాయమ్ ద్వయమాయిరుక్కైయాలే ఉపేయముమ్ ద్వయమా యిరుక్కిఱపడి. "చరణద్వన్దం వ్రజామి" ఎన్నక్కడవతితే. ఇత్తాల్ - "చరణౌ" ఎన్గిఱ ద్వివచనత్తై నినైక్కిఱతు.

(పరిచర్యా) పరిచర్యా-చరిత్రమ్, అనుష్ఠానమ్, కైఙ్కర్యమెన్నపడి. పరిచర్యా యావతు- సర్వవిధకైఙ్కర్యమెన్నపడి. ఇవ్వవయవశక్తియై యొళ్ళియ, పరిచర్యా-ఎన్గిఱ రూపియాలే గౌరవవిషయత్తిల్ పణ్ణుమనువృత్తిక్కు ప్పేరాయ్, అత్తాలే కైఙ్కర్యత్తై వివక్షిక్కిఱతాకవుమామ్. అన్దిక్కే, పరితశ్చర్యాయాయ్, అతావతు- "విశ్వతః పరిచర్యేతి" ఎన్గుమ్, "కొణ్డ కోయిలై వలమ్ శెయ్తు" ఎన్గుమ్, "వలమ్ శెయ్తు నాళుమ్ మరువుతల్ వళక్కు" ఎన్గుమ్ శొల్లుకిఱపడియే ప్రదక్షిణాద్యుప లక్షణమాన అనుకూలవృత్తియై చ్చొల్లిన్ఱ్ఱాకవుమామ్.

(ఏకమనోరథః) పుఱమ్బుళ్ళ ఫలఙ్గళైయెల్లామ్ విట్టు కైఙ్కర్యమొన్ఱుమే పెఱవేణుమెన్నుమ్బడియాన అభినివేశత్తై యుడైయేనాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో భగవానునిలో గల స్వామిత్వాన్ని అనుసంధించిన తరువాత, "స్వోజ్జీవనేచ్ఛా యది తే స్వసత్తాయాం స్పృహా యది, ఆత్మదాస్యం హరేః స్వామ్యం స్వభావం చ సదా స్మర" (విష్ణుతత్త్వమ్) (నీ ఉజ్జీవనంలో నీకు ఇచ్ఛ ఉన్నట్లయితే, నీ సత్తలో నీకు ఆశ ఉన్నట్లయితే, ఆత్మయొక్క భగవద్దాస్యాన్ని, హరియొక్క స్వామిత్వాన్ని స్వభావసిద్ధమైనవిగా సదా స్మరించు) అనే రీతిలో ఆ స్వామిత్వానికి ప్రతిసంబంధిగా తన వద్ద ఉండే దాస్యమనే స్వభావానికి తగినదైన కైంకర్యాన్ని ఆశపడే రీతి ఇక "ఐకాంతికతత్పాదాంబుజ ద్వయపరిచర్యైక మనోరథః" అనే ప్రయోగంద్వారా, తెలుపబడుతున్నది-

(ఐకాంతిక) - ఏకాంతమైన సంబంధాన్ని కల్గిన- అని అర్థం. అంటే- అంతరంగమైన, చాలా దగ్గరి సంబంధాన్ని కల్గినది- అని అర్థం. ఈ పదాన్ని "తత్" అనే పదంతో అన్వయించవచ్చు; "పాదాంబుజద్వయ" అనే పదంతోను అన్వయించవచ్చు; చివరలో గల "పరిచర్యా" అనే పదంతోను అన్వయించవచ్చు. "తత్" అనే పదంతో అన్వయించినపుడు - భగవానుడు సహజమైన సంబంధాన్ని కలవాడు- అని తెల్పుతున్నది. "పాదాంబుజద్వయ" అనే పదంతో అన్వయించినపుడు - "త్వత్ పాదపంకజపరిగ్రహధన్యజన్మా భూయాస మిత్యభినివేశకదర్థ్యమానః, భ్రామ్యన్ నృమాంసపణనాయ పరేత భూమా వాకర్ణ్య భీరు రుదితాని తవాగతోఽస్మి" (మాలతీమాధవమ్) (భయాన్ని పొందినదానా ! తామరలవంటి నీ పాదాలను సంవాహనం చేయడంద్వారా జన్మసాఫల్యాన్ని పొందవచ్చు- అనే ఆశతో మనస్సు

క్లేశపడి మానవమాంసాన్ని పొందడంకోసం శ్మశానంలో పరిభ్రమించే నేను, నీ అందమైన కంఠధ్వనిని విని వచ్చాను) అని, **"కిం శీతలైः క్లమవినోదిభిరార్ద్రవాతైः సంచాలయామి నళినీదళతాళవృంతైः, అంకే నిధాయ కరభోరు ! యథా సుఖం తే సంవాహయామి చరణావుత పద్మతామ్రౌ"** (శాకుంతలమ్-3-18) (కరభంవంటి - అంటే- చిటికెనవేలు చివరినుండి మణికట్టువరకు గల భాగంవంటి ఊరువులను కల శకుంతలా! శ్రమను పోగొట్టే చల్లని తామర ఆకులతో చేసిన విసనకర్రతో చల్లని గాలిని నీపై వీచేటట్లు చేయనా! లేక, తామరలవంటి ఎఱ్ఱని నీ పాదాలను నా ఒడిలో పెట్టుకొని సుఖంగా ఒత్తనా!) అని ప్రాకృతులైన స్త్రీపురుషులమధ్య గల కామంవలె, ఆత్మస్వరూపానికి తగనిది కాకుండా, స్వామియొక్క శ్రీచరణాలలో దాసునకు కలిగే కామం (ఆశ) ఆత్మస్వరూపానికి సహజంగానే తగినది- అని తెలుపబడుతున్నది. **"ఐకాంతిక"** అనే పదం పరచర్యకు విశేషణమైనపుడు - అంతరంగకైంకర్యాన్ని తెల్పుతున్నది. (పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యలో **"ఆత్యంతిక"** శబ్దం గ్రహింపబడలేదు)

(తత్‌పాదాంబుజద్వయ) - ఇక్కడ **"తత్"** అనే శబ్దం సమీపంలో ఉండేదానిని నిర్దేశించడంవల్ల, సమీపంలో ఉండే **"నారాయణ"** అనే పదంతో చెప్పబడేవారిని నిర్దేశిస్తున్నది. అందువల్ల, **"నారాయణచరణౌ"** అనే ద్వయమంత్రంలోని పూర్వఖండంలో ఉండే పదాన్ని ఇది పరామర్శిస్తున్నది.

(పాదాంబుజ)- "తత్" అని భగవానుని గూర్చి పల్కినా, **"పాద"** అని అంటూ శ్రీచరణాలను నిర్దేశించడం ద్వారా చంటిబిడ్డకు తల్లిస్తన్యంవలె, దాసుడైన చేతనునకు భగవానుని శ్రీచరణాలు స్వరూపానికి తగినవి- అని తెలుపబడుతున్నది. తల్లిస్తన్యంనుండి పాలు స్రవించేటట్లే, **"తదస్య ప్రియమభి పాథో అస్యామ్ నరో యత్ర దేవయవో మదంతి, ఉరుక్రమస్య స హి బంధు రిత్థా విష్ణోः పదే పరమే మధ్వ ఉత్సः"** (ఋక్-అష్టక- 2-2-24-5) (ఏ గంగాతీర్థ విషయంలో, దేవత్వాన్ని కోరే మానవులు సంతోషిస్తున్నారో, ప్రియంగా ఉండే ఈ భగవానుని ఆ శ్రీపాదతీర్థాన్ని ఆదరంతో పానం చేస్తారు. ఆ విధంగా పానం చేసేవాడు త్రివిక్రమునకు బంధువు కాగలడు. ఈ రీతిలో విష్ణువుయొక్క గొప్ప శ్రీచరణాల నుండి అమృతప్రవాహం స్రవిస్తున్నది) అని, **"తవామృతస్యందిని పాదపంకజే నివేశితాత్మా కథ మన్యదిచ్ఛతి, స్థితేఽరవిందే మకరందనిర్భరే మధువ్రతో నేక్షురకం హి వీక్షతే"** (స్తోత్రరత్నమ్-27) (అమృతాన్ని స్రవించే నీ శ్రీచరణ తామరలలో నీకృప

వల్ల నిలుపబడ్డ నా మనస్సు వేఱొక విషయాన్ని ఏ రీతిలో కోరుతుంది ? తేనె నిండిన ఎఱ్ఱ తామరపూవు ఉండగా, తుమ్మెద ముళ్ళగోరింట పూవును కనీసం చూడనుకూడా చూడదుకదా!) అని పలికే రీతిలో భగవానుని శ్రీచరణాలలోని భోగ్యత అనే మధుప్రవాహం నిరంతరం స్రవిస్తుంది కదా !

(అంబుజ) - తామరపూవు- అని అర్థం. భగవచ్చరణాలను ఆశ్రయించడం శాస్త్రవిధివల్ల సంభవిస్తే, కషాయాన్ని తాగే రీతిలో చేదుగా ఉంటుంది. ఆ రీతిలో కాకుండా ఇతడే (ప్రపన్నుడే) కోరి ఆశ్రయించేటట్లుగా తామరలవలె భోగరూపమై ఉంటుంది- అని ఈ పదంచే తెలుపబడుతున్నది.

(అంబుజ) -"అమరర్శెన్ని పూ" (తిరుక్కుఱు-6) (దేవతల శిరస్సులలోని పూవు) అనే రీతిలో నిత్యసూరులు శిరస్సులపై అలంరించుకొనే శ్రీచరణపద్మం కనుక, దీనిని అలంకరించుకోవడం భోగరూపంగా ఉంటుంది. (ప్రియంగా ఉంటుంది) స్నానం చేసి, తలలో పూవును పెట్టుకొనేటపుడు "తలలో పూవును పెట్టుకోవాలి" అనే ఒక శాస్త్రనియమం ఆవశ్యకం కాదు కదా !

(ద్వయ) -ఉపాయం ద్వయమై (ద్వయమంత్రమై, రెండు శ్రీపాదాలై) ఉన్నందున పొందదగిన ఉపేయం కూడా ద్వయమై (రెండై) ఉన్నది. **"దేవానాం దానవానాం చ సామాన్యమధిదైవతమ్, సర్వదా చరణద్వంద్వం వ్రజామి శరణం తవ"** (జితంతే-1-2) (విష్ణుభక్తిని కలవారు, భగవద్భక్తిని లేనివారు- అందఱు సమానంగా ఆశ్రయించే రీతిలో ఉండే నీ శ్రీచరణద్వయినే ఉపాయంగా నిశ్చయించుకొన్నాను) అని జితంతేస్తోత్రంలోకూడా శ్రీచరణద్వయం ఉపాయంగాను, ఉపేయంగాను చెప్పబడిందికదా ! దీనివల్ల ద్వయమంత్రంలో ఉండే **"చరణౌ"** అనే ద్వివచనం ఇక్కడ పరామర్శింపబడుతున్నది.

(పరిచర్యా) - **"చర్యా"** అనే పదం చరిత్రమనే అర్థాన్ని ఇస్తున్నదై, అనుష్ఠానాన్ని తెల్పుతుంది. ప్రకృతంలో కైంకర్యాన్ని తెల్పుతుంది. **"పరిచర్య"** అనే పదం సకలవిధాలైన కైంకర్యాలను తెల్పుతుంది. ఈవిధంగా పదాలకు విడదీసి అర్థాన్ని చెప్పడమే కాక, **"పరిచర్యా"** అనే పదాన్ని రూఢివాచకంగా గ్రహించి, గౌరవించదగిన వారి విషయంలో చేసే కైంకర్యాన్ని తెల్పుతున్నదని పల్కి, ఆ క్రమంలో భగవత్ కైంకర్యాన్ని తెల్పుతున్నదనే అర్థాన్నికూడా గ్రహించవచ్చు. ఆ విధంగాకాక, **"పరితः చర్యా- పరిచర్యా"** అనే వ్యుత్పత్తిని గ్రహించి, **"విశ్వతः పర్యేతి"** (పరమాత్మకు

చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడు) అని సంస్కృతవేదంలోను, "కొండ్ర కోయిల్ వలమ్ శెయ్తు" (తిరువాయ్-10-1-5) (ఆలయానికి ప్రదక్షిణం చేసి) అని, "వలమ్ శెయ్తు నాళుమ్ మరువుదల్ వళక్కు" (తిరువాయ్-2-10-8) (ప్రతిదినం ప్రదక్షిణం చేసి ఆరాధించడం సంప్రదాయం) అని ద్రావిడవేదంలోను చెప్పబడిన రీతిలో ప్రదక్షిణం చేయడం మొదలైన అనుకూలవృత్తులను కైంకర్యాలను, -తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(ఏకమనోరథ:)- మిగిలిన ప్రయోజనాలను అన్నిటిని విడిచి, కైంకర్యం ఒక్కటినే ప్రయోజనంగా పొందాలి- అనే రీతిలోని మనోరథాన్ని కలవాడై,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తత్ప్రాప్తయే) కీళ్ ప్రస్తుతమాయ్, మనోరథవిషయమాన పరిచర్యైయై పెఱుకైక్కాక. "చ" ఎన్ఱ కీళ్ వేఱొన్ఱినుడైయ ప్రాప్తియై చ్చొల్లి. ఇతినుడైయ ప్రాప్తిక్కుమెన్ఱ సముచ్చయిక్కిఱతల్లవే. చకారత్తుక్కు ప్పొరుళెన్? ఎన్నిల్, అనుక్త నముచ్చయమాయ్, "మహాత్మభి ర్మామవలోక్యతాం నయ" ఎన్ఱమ్, "అడియార్క్కు ఎన్నై యాట్పడుత్త విమలన్" ఎన్ఱమ్ శొల్లుకిఱపడియే తత్ప్రాప్తిఫలమాన తదీయశేషత్వప్రాప్తిక్కుమాక ఎన్ఱ అనుక్తసముచ్చయ మాకవుమామ్.

అన్తియిలే, "చ" ఎన్ఱ - "నిన్ పుకళిల్ వైకుమ్‌తమ్ శిన్నైయిలుమ్ మన్నినితో నీ యవర్క్కు వైకున్దమెన్ఱరుళుమ్ వాన్" ఎన్ఱమ్, "త్వద్గతో మే మనోరథ: యది నాశం న విన్దేత తావతాఽస్మి కృతీ సదా" ఎన్ఱమ్ శొల్లుకిఱపడియే ఇప్పరిచర్యా మనోరథన్దానే పోన్దిరుక్క, అతుక్కు మేలే ఇతు పెఱవేణుమెన్ఱిరున్దేనాకిల్ - ఎన్ఱ ప్రాప్తియై సముచ్చయిక్కిఱతెన్నవుమామ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(తత్ప్రాప్తయే) - (ఇత:పూర్వం చెప్పబడ్డ) ఆ మనోరథానికి విషయమైన పరిచర్య అనే కైంకర్యాన్ని పొందడంకోసం,

(చ)- దీనికి పూర్వం వేఱొక విషయాన్ని పొందడాన్నిగూర్చి పలుకనందున ఈ చకారం ఉక్తసముచ్చాయకంగా చెప్పే అవకాశం లేదు. అందువల్ల ఈ చ కారం అనుక్తసముచ్చాయకంగా (ఇక్కడ చెప్పబడని విషయాన్ని తెలిపే చకారంగానే) గ్రహించాలి. అంటే- "సకృత్ త్వదాకారవిలోకనాశయా తృణీకృతానుత్తమ

భుక్తిముక్తిభిः, మహాత్మభి మా మవలోక్యతాం నయ క్షణేఽపి తే యద్విరహోఽతిదుస్సహः" (స్తోత్రరత్నమ్-56) (ఏ మహాత్ముల విశ్లేషం నీకు ఒక క్షణకాలం అయినా మిక్కిలి సహించరానిది అవుతున్నదో), ఒకసారి నీ తిరుమేనిని దర్శించాలి- అనే ఆశతో గొప్ప భోగాలను, మోక్షాన్ని సైతం తృణప్రాయంగా తలుస్తున్నవారైన ఆ గొప్పవారిచేత కటాక్షించదగిన స్థితిని నాకు కల్గించు) అని, "అడియార్క్కు ఎన్నై ఆట్పడుత్త విమలన్" (భగవద్భక్తులకు నన్ను దాసునిగా చేసిన విమలుడు) (అమలనాది-1) అని పలికే రీతిలో భగవానుని పొందడమే ప్రయోజనంగా కల్గిన దాసులకు శేషభూతుడై ఉండడంకోసం- అని భాగవతపరిచర్యను అనుక్త సముచ్చయ క్రమంలో తెల్పుతున్నది - అని చెప్పవలసి ఉన్నది.

ఆ రీతిలో కాకుండా, "పరిచర్యైకమనోరథः" అని పూర్వం చెప్పబడిన మనోరథమనే అర్థాన్ని ఉక్తసముచ్చాయక న్యాయంలో తెల్పుతున్నదనికూడా చెప్పవచ్చు. అంటే- "నిన్పుకழిల్ వైకుమ్ తమ్ శిన్నైయిలుమ్ మన్ఱినిదో నీ అవర్క్కు వైకున్దమెన్ఱరుళుమ్ వాన్" (పెరియతిరువన్దాది-59) (నీ భక్తులకు నీవు అనుగ్రహించే వైకుంఠమనే పరమపదం, వారు నీ కల్యాణగుణాలను నిలుపుకొనే తమ మనస్సు కంటే గొప్పదా?) అని, "దుర్గతావపి జాతాయాం త్వద్గతో మే మనోరథः, యది నాశం న విందేత తావతాస్మి కృతీ సదా" (జితంతే-1-12) (నీ విషయంలో అభినివేశాన్ని కల్గిన నా మనోరథం, చాలా దుర్గతి కల్గినపుడుకూడా నశించకుండా ఉండేదే అయితే, అంతటితో నేను ఎల్లప్పుడు కృతకృత్యుడను కాగలను) అని పల్కిన రీతిలో కైంకర్యాన్ని చేయాలి- అని ఆశయే చాలి ఉండగా, దానికి మించి "ఇంకా కైంకర్యాన్ని పొందాలి". అని తలచినవాడనైతే- అని కైంకర్య ప్రాప్తిని కైంకర్యమనోరథంతో కలుపుతున్నదని చెప్పవచ్చు.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇతుక్కుక్కీழ్, ఉపేయస్వరూపమ్ శొల్లిన్ఱు. మేల్, ఇతుక్కు సదృశమాన ఉపాయనిష్కర్షముమ్, తదనుష్ఠానప్రకారముమ్ శొల్లుకిఱతు; "శరణమనువ్రజేత్" ఎన్నతఱుతియాక. "తత్పాదామ్బుజద్వయప్రపత్తేः" ఎన్ఱు తుడఙ్గి, "మన్వానः" ఎన్నతఱుతియాక ఉపాయనిష్కర్షమ్ శొల్లుకిఱతు. "తస్య" ఎన్ఱు తుడఙ్గి, "చరణారవిన్ద" మఱుతియాక ఉపాయవేషమ్ శొల్లుకిఱతు. "అనన్యాత్మా" తుడఙ్గి, "అనువ్రజేత్" ఎన్నతఱుతియాక ఉపాయస్వీకారమ్ శొల్లుకిఱతు.

(తత్పాదామ్బుజద్వయ) ప్రాప్యమానతు తానే ప్రాపకమెన్గిఱతు. ప్రాప్య ప్రాపకఙ్గళిరణ్డుమ్ ఒన్ఱాకిల్ కార్యకారణయోరైక్యమ్ ప్రసఙ్గిక్కుమ్. ఐక్యప్రసఙ్గత్తాలే సాధ్యసాధనఙ్గళిట్టియిలే యొళ్ళియుమ్. ఇట్టియిలే ఒళ్ళిన్దవాతే అవ*ర్*గళిల్ ప్రవర్తకరిట్టియిలే యొళ్ళియుమ్. ప్రవృత్తియిల్లామైయాలే ప్రవర్తకశాస్త్రత్తుక్కు వైయర్థ్యముమ్, అప్రామాణ్యముమ్ పిఱక్కుమ్, ఇత్తాల్ అనర్థఙ్గళుణ్డాయిరున్దన; ఇతుక్కు ప్పరిహారమేతు? ఎన్ఱిల్, తత్పాదామ్బుజద్వయ పరిచర్యై ప్రాప్యమ్, తత్పాదామ్బుజద్వయప్రపత్తి ఉపాయ మెన్ఱిట్టు భేదముణ్డాకైయాలే ఒరు విరోధము మిల్లై.

పరిచర్యా - ప్రపత్తికళ్ ఉపాయోపేయఙ్గళాకిల్, "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" ఎన్ఱుమ్, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఎన్ఱుమ్, "మామేకం శరణం వ్రజ" ఎన్ఱుమ్, "త్వమేవోపాయభూతో మే భవ" ఎన్ఱుమ్ ప్రాప్యప్రాపకఙ్గళిరణ్డుమ్ ఒన్ఱెన్ఱుమ్, ఎమ్బెరుమానే ఉపాయోపేయఙ్గళెన్ఱుమ్ శొల్లుకిఱ ప్రమాణవ్యవహారఙ్గళ్ శెయ్యుమ్బడి ఎన్? ఎన్ఱిల్, పరిచర్యావిషయముమ్, ప్రపత్తివిషయముమ్ ఒన్ఱాకైయాలే.

విషయమ్ ఒన్ఱానాల్, భేదమ్ నడక్కుమో? ఎన్ఱిల్, భేదకమ్ - విశేషణమ్, భేద్యమ్ - విశేష్యమెన్గిఱ న్యాయత్తాలే పరిచర్యాజనితప్రీతివిశిష్టవిషయముమ్, ప్రపత్తిజనిత ప్రసాద విశిష్టవిషయముమ్ విశేషణభేదత్తాలే వేఱాకైయాలే, వస్తు ఒన్ఱానాలుమ్ భేదత్తుక్కు క్కుఱైయిల్లై.

ఆనాల్, "అజో గజో మహిషః" ఎన్గిఱ విడత్తిల్ విశేషణ భేదాధీనమాక విశేష్యస్వరూపత్తుక్కుమ్ భేదమ్ పిఱన్దతిల్లైయో? ఎన్ఱిల్, విరుద్ధవిశేషణమాన అవ్విడత్తిల్ అప్పడియాకిలుమ్, "దేవదత్తశ్శ్యామో- యువా సమపరిమాణః" ఎన్గిఱ విడమ్బోలే అవిరుద్ధ విశేషణమాసవిడత్తిల్ విశేషణ భేదాయత్తవిశిష్టాకారభేదమ్ వరచ్చెయ్తేయుమ్, స్వరూపభేదమ్ పిఱవాతు, "స ఏవ సృజ్య స్స చ సర్గకర్తా" ఎన్ఱు బ్రహ్మమొన్ఱుమే కార్యకారణమామిడత్తిల్, సూక్ష్మచిదచిద్విశిష్టబ్రహ్మమ్ కారణమ్, స్థూలచిదచిద్విశిష్ట బ్రహ్మమ్ కార్యమెన్ఱు అవిరోధేన నిర్వహిక్కిఱాప్పోలే.

(ప్రపత్తేః) "తదేకోపాయతాయాచ్చా ప్రపత్తిః" ఎన్ఱు దురమ్పేయమాన ఉపాయఙ్గళిల్ ఎనక్కన్వయమిల్లై. రక్షకనానవనే ఉపాయమాకవేణు మెన్ఱు పిఱక్కిఱ ప్రార్థనాధ్యవసాయమ్ ప్రపత్తి.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇంతవరకు పొందదగిన ఉపేయమైన కైంకర్యాన్నిగూర్చి తెలుపబడింది. ఇక, ఈ చూర్ణికలోని మిగిలిన భాగంద్వారా ఈ ఉపేయాన్ని పొందడానికి తగిన ఉపాయాన్ని నిర్ణయం చేసి, దానికి తగిన అనుష్ఠానం తెలుపబడుతున్నది. **"తత్ పాదాంబుజ ద్వయప్రపత్తేः"** - అని ప్రారంభించి, **"మన్వానः"** అనే పర్యంతం. ఉపాయం నిర్ణయింపబడుతున్నది. **"తస్యైవ"** అని ప్రారంభించి, **"చరణారవింద యుగళమ్"** అనే పర్యంతం "ఉపాయం ఇది" అని నిర్ణయింపబడుతున్నది. **"అనన్యాత్మ"** అని ప్రారంభించి **"అనువ్రజేత్"** అనే పర్యంతం ఉపాయాన్ని ఆశ్రయించడమనే స్వీకారం తెలుపబడుతున్నది.

ఇక్కడ ఒక సందేహం కల్గుతున్నది. ప్రాప్యం, ప్రాపకం- అనే రెండు ఒకటి అయితే, కారణం, దానివల్ల కలిగే కార్యం- రెండూ ఒకటి కావలసివస్తుంది కదా! ఆ విధంగా అంగీకరిస్తే, కారణం కార్యాన్ని సాధిస్తున్నదని చెప్ప వీలు లేదు. ఆ దోషాన్ని అంగీకరిస్తే, కారణమనే ఉపాయంలో ఎవరూ ప్రయత్నించరు. ఆ విధంగా అనుష్ఠించేవారెవరూ లేనందువల్ల "శరణు పొందాలి" అనే శాస్త్రం వ్యర్థంగాను, అప్రమాణంగాను అయిపోతుంది. ఇన్ని అనర్థాలు రాకుండా ఉండేటట్లు ఏవిధంగా ఏవిధమైన పరిహారాన్ని చేయాలి ? అనేది ఇచటి ఆక్షేపం. భగవానుని శ్రీచరణపద్మాలే ఉపాయగాను, ఉపేయంగాను అయినా, శ్రీచరణపద్మాలలోని కైంకర్యం ప్రాప్యం, ఆ శ్రీచరణపద్మాలలో చేయబడే ప్రపత్తి ఉపాయం- అనే భేదం ఉన్నందువల్ల ఏ విధమైన విరోధం లేదు- అనేది ఇచటి సమాధానం.

ఇక్కడ మళ్ళీ ఇంకొక ఆక్షేపం కల్గుతున్నది. అది ఏమంటే- కైంకర్యం ఉపేయం, ప్రపత్తి ఉపాయం అయితే, **"బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి"** (ముండక-3-2-9) (పరబ్రహ్మను ఉపాసించేవాడు పరబ్రహ్మవలె అవుతున్నాడు) అని, **"బ్రహ్మవిదాప్నోతి పరమ్"** (తైత్తి-ఆనంద-1) (పరబ్రహ్మను తెలిసినవాడు గొప్ప ఫలాన్ని పొందుతున్నాడు) అని వేదవాక్యాలలోను, **"సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచः"** (అన్ని ధర్మాలను విడిచిపెట్టి నన్నే శరణంగా ఆశ్రయించు. నేను అన్ని పాపాలనుండి నిన్ను విడిపిస్తాను. శోకించకు), **"త్వమేవోపాయభూతో మే భవేతి ప్రార్థనామతిः శరణాగతిः"** (నీవే నాకు ఉపాయం కావాలి- అనే ప్రార్థించే భావనయే శరణాగతి.) అహిర్బుధ్న్య సంహితా వాక్యంలోను ప్రాప్యం, ప్రాపకం ఒకటే అని, భగవానుడే ఉపాయంగాను,

ఉపేయంగాను అవుతున్నాడు- అని తెలిపే ప్రమాణవచనాలకు తగినట్లుగా ఏవిధంగా అర్థాన్ని చెప్పాలి ? - అని అంటే- పరిచర్య (కైంకర్యం) అనే ఉపేయానికి విషయమై ఉండేవాడు భగవానుడే. ప్రపత్తి అనే ఉపాయస్వీకారానికి విషయమై ఉండేవాడు భగవానుడే. ఈ విధంగా రెండు విషయాలు ఒకటిగా ఉన్నందువల్ల ఉపాయోపేయాలు ఒకటే- అని చెప్పడంలో అడ్డు లేదు. ఈవిధంగా రెండూ ఒకటే అంటే, రెండిటికి అభేదం సిద్ధిస్తుందికదా! అని అంటే, విశేషణాలైన కైంకర్యం, ఉపాయస్వీకారం భేదాన్ని తెల్పుతున్నాయి. వీటిచే వేఱు చేయబడే భగవత్ స్వరూపం విశేష్యంగా గ్రహించడంవల్ల, కైంకర్యంవల్ల కలిగే ఆనందంతో కూడిన భగవానుడే ఉపాయస్వీకారమనడే ప్రపత్తిచేత కలిగే కృపతోకూడిన భగవానుడవుతున్నాడు. అందువల్ల, భగవానుడనే విషయం ఒకటే అయినా, విశేషణాలలోని భేదాన్ని బట్టి వేఱు కనుక, భేదాన్ని అంగీకరించడంలో- లోటు లేదు.

ఆ విధంగా అయితే, "ఖండో ముండో పూర్ణశృంగో గౌ:" (ఖండింపబడిన సగం కొమ్ములను కల్గినది, కొమ్ములను లేనిది, పూర్తిగా కొమ్ములను కల్గినది అయిన గోవు) అనే వాక్యంలో సగం కొమ్ములు ఉండడం, కొమ్ములే లేకపోవడం, పూర్తిగా కొమ్ములు ఉండడం- అనే విశేషణాలోని భేదంవల్ల విశేష్యమైన గోవులు వేఱ్ఱేరు అని తెలుస్తున్నదికదా! అని అంటే, ఇవి ఒకటితో ఇంకొకటి విరుద్ధంగా ఉండే విశేషణాలు కనుక, విశేష్యాలు ఇక్కడ వేఱ్ఱేరు అయినా, "దేవదత్త: శ్యామో యువా సమపరిమాణ:" (దేవదత్తుడు నల్లనివాడు, యువకుడు, సమమైన పరిమాణాన్ని కలవాడు) అనే వాక్యంలోవలె పరస్పరవిరుద్ధాలు, వాని విశేషణాలు ఉండే చోట విశేషణాల భేదంద్వారా ఆ విశేషణాలతో కూడిన వస్తువుల ఆకారంలో భేదం ఉన్నా, విశేష్యస్వరూపంలో భేదం ఉండదు. "స ఏవ సృజ్య స్సచ సర్గకర్తా స ఏవ పాత్యత్తి చ పాల్యతే చ, బ్రహ్మాద్యవస్థాభి రశేషమూర్తి: విష్ణుర్వరిష్ఠో వరదో వరేణ్య:" (విష్ణు-పు-1-2-70) (సృష్టి చేయబడేవాడు అతడే, బ్రహ్మ మొదలైన స్థితులలో సృష్టిని చేసేవాడు అతడే. అతడే లోకాన్ని రక్షిస్తున్నాడు, లోకాలను గ్రహిస్తున్నాడు, అతడే రక్షింపబడుతున్నాడు; అన్నిటిని శరీరంగా కల విష్ణువే గొప్పవాడు. వరాలను ఇచ్చేవాడు, వరించదగినవాడు) అని శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడినట్లే బ్రహ్మ ఒక్కటే కార్యరూపమైన లోకంగాను, దానికి కారణంగాను అయేటపుడు, సూక్ష్మచేతనా చేతనాలతో కూడిన బ్రహ్మం కార్యం - అని విశేషణంలో వ్యత్యాసం (భేదం) ఉన్నప్పటికీ, విశేష్యమైన బ్రహ్మం ఒక్కటే- అని ఏవిరోధం లేకుండా నిర్వహించేటట్లే ఇక్కడకూడా గ్రహించాలి.

(ప్రపత్తేः) - "అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాసపూర్వకమ్, తదేకోపాయతా యాచ్ఞా ప్రపత్తిः శరణాగతిः" (తన అభీష్టం ఇతరులెవ్వరివల్ల సిద్ధించనపుడు, మహావిశ్వాసాన్ని పురస్కరించుకొని అతనిని ఒక్కని మాత్రమే ఉపాయంగా యాచించాలి - అనేది ప్రపత్తి. అదే శరణాగతి)అనే ప్రమాణ క్రమంలో "అనుష్ఠించ డానికి అరుదైన ఉపాయాలలో నాకు అన్వయం లేదు. రక్షకుడైన భగవానుడే ఉపాయంగా కావాలి" అని కలిగే నిశ్చయరూపమైన ప్రార్థనయే ప్రపత్తి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అన్యత్) ఇప్రపత్తియై యొళ్గియ మన్త్రం. ఉపాయాన్తరజ్ఞళిల్లైయో? ఎన్నిల్; "అన్యత్" తుడఙ్గి, "మన్వానः" అఱుతియాక, అవై యెల్లామ్ నెఞ్ఞుడైయార్‌క్కు నల్లతీర్థమ్. నమక్కధికారమిల్లై ఎన్ఱిరుప్పన్- ఎన్గిఱార్.

(అన్యత్) భక్తి, తద్భేదమాన సద్విద్యై తుడక్కమానవై, తదఙ్గమాన జ్ఞానకర్మఙ్గళ్ తుడక్కమాన ప్రపత్తివ్యతిరిక్తమాన ఉపాయమ్;

ఇప్పడి శాస్త్రఙ్గళిలే తాత్పర్యమ్ పణ్ణి విధిక్కిఱవై ఉపాయఙ్గళన్ఱో? ఎన్నిల్,

(న మే) ఇఙ్గే అస్తియై క్కూట్టి, న మేఽస్తి- ఇవై యెల్లామ్ శక్తాధికారమ్; అజ్ఞనాయ్ అశక్తనాయ్, కర్మప్రవాహత్తిలే యఴుందు, అతడియాక "మాటి మాటి ప్పల పిఱప్పుమ్ పిఱన్దు", "మాతరార్ వనములై ప్పయనే పేణి", ఇప్పడి విపరీతప్రవృత్తి పణ్ణి, "క్షిపామి, న క్షమామిక్కు" ఇలక్కాయిరుక్కిఱ ఎనక్కు ఉపాయమల్ల.

ఇప్పడి "మాటి మాటి ప్పల పిఱప్పుమ్" పిఱక్కిఱ పిఱవికళిల్ ఇతుక్కు మున్పిలైయే యాకిలుమ్, ఇని ప్పిఱక్కుమ్ పిఱవికళిలే యాకిలుమ్ సాధనాను ష్ఠానమ్ పణ్ణత్తట్టెన్? ఎన్నిల్,

(కల్పకోటిసహస్రేణాపి) ఒట్టియై ఆయిరనాళ్ నీరిలే యిట్టువైత్తాలుమ్ ముళైయాతాప్పోలే, కాలతత్త్వముళ్ళతనైయుమ్ తిరిన్దాలుమ్ అధికారముణ్డాక మాట్టాతు.

(సాధనమస్తి) ఇత్తై క్కీழ్ క్కూట్టినాప్పోలే, కీழ్యతాన నళ్ళై ఇఙ్గే కూట్టి "సాధనం నాస్తి" ఎన్ఱాకిఱతు. ఎల్లామ్ శెయ్‌తాలుమ్ కృతప్రాయశ్చిత్తమా మత్తనైపోక్కి అభిమతఫలత్తై సాధిత్తుత్తరమాట్టాతు. సాధనం నాస్తి -ఎన్ఱాల్ స్వరసమాకత్తోన్ఱు వతు- సాధన మిల్లై యెన్ఱిత్తే; అజ్ఞనల్ల

(సాధనం భవతి) ఎనక్కు సాధనమాకమాట్టాతు - ఎట్టపడి.

(ఇతి మన్వానః) ఇప్పకారత్తిలే యఱుతియిట్టు. (మన్వానః) ఇన్నినైవు ఉరువనడక్క వేణుమెన్గిఱతు- వర్తమానత్తాలే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(అన్యత్)-ఈ ప్రపత్తికంటే కర్మ జ్ఞానభక్త్యాదులు పలు పలు ఉపాయాలున్నాయి కదా! అని అంటే, "అన్యత్" అనే ఈ పదం నుండి "మన్వానః" అనే పదం వరకు "అవి అన్నీ స్థిరమైన మనస్సు కలవారికి శుద్ధజలంవలె పవిత్రమైన ఉపాయాలు. నావంటి, చంచలమైన మనస్సును కలవారికి వాటిలో ప్రవేశించే యోగ్యత లేదు." అని అంటున్నారు.

(అన్యత్) - భక్తి, దాని పలు రూపాలైన సద్విద్య, ఉపకోసలవిద్య మొదలైనవి, ఆ ప్రపత్తికి అంగాలైన జ్ఞానయోగ, కర్మయోగాలు మొదలైన ప్రపత్తికంటే వేఱయిన ఉపాయాలను ఇది తెల్పుతుంది. ఈ విధంగా శాస్త్రాలలో గట్టిగా విధింపబడిన ఇవి ఉపాయాలే కదా!" అని అంటే-

(న మే) నాకు లేదు- అని అర్థం. "అస్తి" అనే పదాన్ని ఇక్కడ అధ్యాహరించుకొని (కలుపుకొని), "న మేఽస్తి" (నాకు లేదు) అనే అర్థాన్ని గ్రహించాలి. ఇవి అన్నీ శక్తిని కలవారు మాత్రమే అనుష్ఠించదగినవి. జ్ఞానం లేనివాడను, శక్తి లేనివాడను, కర్మ ప్రవాహంలో (మాటిమాటి పలుజన్మలను ఎత్తి) అనే రీతిలో పలు జన్మలు ఎత్తి, "మాదరార్ వనములై ప్పయనే పేణినేన్" (పెరియ తిరు-1-6-1) (స్త్రీల అందమైన స్తనాలను ప్రయోజనంగా ఆదరించాను) అనే రీతిలో నీచవిషయాలలో అభినివేశాన్ని పొంది, ఈ విధంగా శాస్త్రవిరుద్ధమైన పలు కార్యాలను చేసి, "తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్, క్షిపామ్యజస్రమశుభా నాసురీష్వేవ యోనిషు" (గీత-16-19) (నన్ను ద్వేషించేవారు, క్రూరులు, మానవులలో అధములు, మంచిలేని వారైన జనులను సంసారంలోకి, అందులోను, ఆసురజాతిలోకి గెంటివేస్తాను) అని, "మద్భక్తం శ్వపచం వాపి నిందాం కుర్వంతి యే నరాः, పద్మ కోటిశతేవాపి న క్షమామి వసుంధరే!" (వరాహపురాణం) (ఓ భూదేవీ! చండాలజాతికి చెందిన వాడైనా, అతడు నా భక్తుడైతే, అతనిని నిందించే నరులను నేను కోట్లాది సంవత్సరాలు గడిచినా క్షమించను) అని గల ప్రమాణాల రీతిలో, భగవానుని ఆగ్రహానికి లక్ష్యభూతుడనై ఉండే నాకు ఇవి ఉపాయాలు కావు- అని భావం. "ఈ విధంగా

'మాటి మాటి ప్పల పిఱప్పుమ్ పిఱన్దు' (మాటి మాటి పలుజన్మలు ఎత్తి) అని జన్మించే పలు జన్మలలో, దీనికి ముందు ఉపాయాంతరాలలో యోగ్యత లేకపోయినా, ఇక రాబోయే జన్మలలో అయినా ఈ సాధనాలను అనుష్ఠించవచ్చునుకదా" -అని భగవానుని అభిప్రాయం కాగా, దానికి బదులు పల్కుతున్నారు.

(కల్పకోటిసహస్రేణాపి) - వేలకోట్ల కల్పాలకాలం గడిచినా- అని అర్థం. పాల్లువిత్తనాన్ని వేయి దినాలు నీటిలో ఉంచినా, అది మొలవని రీతిలో, కాలతత్త్వం ఉన్నంతవరకు జన్మించి పరిభ్రమించినా, నాకు వీటిని అనుష్ఠించే యోగ్యత కలుగదు.

(సాధనమస్తి) - అనే ఈ ప్రయోగాన్ని "న మే" అనే ప్రయోగంతో కలిపి పూర్వం అర్థం చెప్పబడింది. అదే రీతిలో "న" అనే పదాన్ని దీనితో కలిపి "సాధనం నాస్తి" అని గ్రహించి అర్థం చెప్పవచ్చు. ఎంతగా ఉపాయాలను అనుష్ఠించినా, అవి నేను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం కాగలవేతప్ప, నేను కోరే ఫలమైన మోక్షాన్ని అవి సాధించి ఇవ్వలేవు. "సాధనం నాస్తి" అంటే- "సాధనం లేదు" అనియే సామాన్యంగా అర్థం వస్తుంది. ఆ విధంగా గ్రహించకుండా, "సాధనం న భవతి" అనే అర్థాన్ని గ్రహించినపుడు "నాకు సాధనాలు కావు" అని భావం వస్తుంది.

(ఇతి మన్వానః) - ఈ విధంగా నిశ్చయించుకొని- అని అర్థం. "మన్వానః" అనే వర్తమానకాలికరూపంతో ఈ భావనను ఇక్కడ (ఈలోకంలో) ఇతడు ఉన్నంతవరకు కలిగి ఉండాలి- అని తెలుపబడింది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తస్యైవ భగవతో నారాయణస్య) కీழ్ - "పరమపురుషం భగవన్తం నారాయణమ్" ఎన్ఱ ప్రస్తుతమానవన్ తన్నుడైయ "భగవంతమ్ నారాయణమ్" ఎన్ఱ "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" ఎన్గిఱపడియే ప్రాప్యత్వోపయోగియాన గుణజ్ఞత్వయుమ్, గుణాశ్రయమాన ధర్మిత్వయుమ్ శొల్లిన్ఱది. ఇఙ్గు - "భగవతో నారాయణ్య" ఎన్ఱ ప్రాపకత్వోపయోగి యాన గుణజ్ఞత్వయుమ్, గుణిత్వయుమ్ శొల్లుకిఱతు. ఇనిమేల్ - భగవన్నారాయణ శబ్దజ్ఞాల్ సూచితమాన గుణజ్ఞత్వయుమ్, గుణిత్వయుమ్ వివరిక్కిఱతు.

(అఖిలసత్త్వదయైకసాగరస్య) సకలసత్త్వవిషయమాన దయైక్కు ఒరు కడలా యిరుక్కుమ్.

(అఖిలసత్త్వ) ఇన్నాన్ ఇనైయానెన్ను వరైయాతే సకలజన్తువిషయమెన్నపడి.

(దయా) స్వార్థనిరపేక్షపరదుఃఖాసహిష్ణుత్వమ్- తానొరు ప్రయోజనత్తై క్కణిశియాతే పిఱర్ నోవు కణ్డాల్ ఐయో ! ఎన్ది.

(ఏకసాగరస్య) దయైయాకిఱ జలత్తుక్కు వేఱొరాశ్రయమిన్ఱిక్కే ఇవనే ఆశ్రయమాయిరుక్కై. "అఖిలసత్త్వదయైకసాగరస్య" ఎన్నతు- పరపీడానిరూపణమ్ పణ్ణియో? ఎన్నిల్,

(అనాలోచితగుణాగుణాఖణ్డజనానుకూలామర్యాదశీలవతః) ఇప్పడి గుణదోషనిరూపణమ్ పణ్ణవొణ్ణాతపడియాన శీలగుణముడైయవన్- ఎన్గిఱతు. తిరువుళ్ళత్తాల్ ఆరాయప్పడాతపడియాన నన్మైతీమైకళైయుడైయరాయిరుక్కిఱ అఖణ్డజనముణ్డు- పిరియప్పడాత మనుష్యర్కళ్, అవర్కళ్ ఉజ్జీవిక్కైక్కు ఈడామ్బడియాన నిరవధికశీలత్తై యుడైయవనుడైయ. దోషమ్ తిరువుళ్ళత్తిల్ పడాత అంశమ్ ఏ*నీ*రమాకిఱతు. ఉళ్ళ గుణజ్గళై అజ్గీకరిత్తిలన్ - ఎన్నాల్, ఇతోరే*నీ*రమో? ఎన్నిల్; నిగ్రహిక్కైక్కుడియాన దోషజ్గళై నిరూపియాతమాత్రమ్. రక్షిక్కైక్కు ప్ప*నీ*రాశాన గుణజ్గళైయుమ్ అపేక్షియానెన్నపడి. తాన్ రక్షిక్కుమ్పొతు గుణాపేక్షైయిలై -ఎన్ఱు కరుత్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(తస్యైవ భగవతో నారాయణస్య) - ఈ చూర్ణికలోనే పూర్వం "భగవంతం నారాయణమ్" అని చెప్పబడ్డ ఆ భగవానుని- అని భావం. పూర్వం చెప్పబడ్డ "భగవంతం నారాయణమ్" అనే పదాలతో "**సో**ఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" - (ముక్తుడు అన్ని కల్యాణగుణాలను, సర్వజ్ఞుడైన పరబ్రహ్మతో కూడి అనుభవిస్తున్నాడు) అయిన తైత్తిరీయ ఆనందవల్లీవాక్యంలో చెప్పబడ్డ, భగవానుని ప్రాప్యత్వానికి తగిన గుణాలను, స్వరూపాన్ని ఈ ప్రయోగం తెల్పుతున్నది. ఇకపై గల పదాలు ఈ "భగవన్నారాయణ" అనే శబ్దాలతో తెలుపబడే గుణాలను, ఆ గుణాలను కల స్వరూపాన్ని వివరిస్తున్నది.

(అఖిలసత్త్వదయైకసాగరస్య) - "జీవులందఱి విషయంలోని కరుణకు అద్వితీయమైన సముద్రమై ఉన్నవానియొక్క" అని అర్థం.

(అఖిలసత్త్వ) - "వీడు, ఇటువంటివాడు" అని అంటూ ఒకని జన్మ, శీలం, గుణం మొదలైనవానిలోని హెచ్చు తగ్గులను చూడకుండా, జీవులందఱి విషయం లోను - అని భావం.

(దయా) - స్వార్థనిరపేక్షమైన పరానర్థాన్ని సహించలేని గుణం దయ. తనకొక ప్రయోజనాన్ని ఆశించకుండా ఇతరుల క్లేశాన్ని చూచి "అయ్యో !" అని భావించడం దయ- అని అర్థం.

(ఏకసాగరస్య) -దయ అనే నీటికి వేఱొక ఆశ్రయం లేకుండా, ఇతడే ఆశ్రయమనే రీతిలో ఉండేవానియొక్క- అని భావం. ఈ గొప్పతనం ఇతరుల దుఃఖాలలోని తారతమ్యాలను చూచి, వానినిబట్టి ప్రవర్తిస్తుందా ?- అని అంటే-

(అనాలోచితగుణాగుణాఖండజనానుకూలామర్యాద శీలవతః) - ఈ విధంగా ఇతరులలో ఉండే గుణాలను దోషాలను విచారించని రీతిలోని శీలగుణం కలవాడని భావం. "మనస్సుతో విచారించని రీతిలోని మంచి చెడ్డలను కలవారై ఉండే సమస్తజీవులు ఉజ్జీవించడానికి తగిన, అంతు లేని శీలగుణాన్ని కలవాని యొక్క" - అనేది ఈప్రయోగం అర్థం. "ఉండే గుణాలను గ్రహించవలసి ఉండగా, అవికూడా మనస్సులో తోచడం లేదు- అని అంటే, అది ఏవిధంగా గొప్పతనం అవుతుంది?" అని అంటే, అది జీవుని కాదని గెంటివేయడానికి కారణమైన దోషాలను గమనించ నట్లే, జీవుని కాపాడడానికి తగిన గుణాలనుకూడా భగవానుడు ఎదురుచూడడు. తాను జీవుని రక్షించేటపుడు, ఇతనివద్ద ఉండే గుణాలను ఎదురు చూచి, రక్షించడు- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అనాలోచిత) ఆలోచితమావతు- ఇవ్వాశ్రయత్తిలే నన్మైయుణ్డో? తీమైయుణ్డో? ఎన్ఱు విడుత్తారాయ్‌కై, అతువిన్ఱిక్కే యొళ్గికై.

(గుణాగుణ) అవై యావన - నన్మై తీమైకళ్. అతావతు - "అజ్ఞనో? ప్రాజ్ఞనో? నాస్తికనో? ఆస్తికనో? ధార్మికనో? అధార్మికనో? వినీతనో? అవినీతనో" ఎన్ఱు ఏవమాదికళ్.

(అఖణ్డజన) దేవమనుష్యర్‌కళోడు బ్రాహ్మణక్షత్రియాద్యనులోమజాతి యోడు, ప్రతిలోమజాతియోడు వాశి యఱ సర్వవిషయమాక,

(అనుకూల) ఇవై కుమార్గజ్ఞళై త్తవిర్‌న్దు నల్వళిపోయ్ క్కైమరమ్ శేరుకైక్కుఱు ప్పామ్బడియిరుక్కై.

(అమర్యాద) మర్యాదైయాకిఱతు-అవధి; నిరవధికమెన్ఱపడి.

(శీల) పెరియవన్ తాళ్‌న్దవనోడు కలక్కుమిడత్తిల్, తన్‌మేన్మై పార్త్తు ఇఱుమాత్తల్. మత్తరైయవన్ తన్మై పార్త్తు క్కూశుతల్ శెయ్యాతపడి పురైయఱ ప్పరిమాఱుకిఱ నీర్మై.

(శీలవతः) మతుప్పాలే "భూమనిన్దాప్రశంసాసు నిత్యయోగేఽతిశాయినే సమ్బన్ధేఽస్తి వివక్షాయాం భవన్తి మతుబాదయः" ఎన్ఱ నిత్యయోగే మతుప్పాయ్, ఇగ్గుణమ్ ఇవనుక్కు నిత్యసిద్ధమెన్ఱిఱుతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(అనాలోచిత)- "ఆలోచిత"- అని అంటే ఈ చేతనునివద్ద మంచి ఉన్నదా? చెడ్డ ఉన్నదా ? అని పరిశీలించి చూడడం. "అనాలోచిత" అనే శబ్దం ఆ విధంగా పరిశీలన చేయకుండా ఉండడాన్ని తెల్పుతుంది. అవి ఏవి ? అంటే-

(గుణాగుణ)- మంచి,చెడ్డలు-అని అర్థం. అజ్ఞానియా ?, మహాజ్ఞానియా? శాస్త్రవిశ్వాసం లేని నాస్తికుడా ? దానిని కలవాడా ?, ధర్మమార్గంలో నడచేవాడా?, అధర్మవర్తనుడా?, అణకువను కలవాడా ?, అణకువను లేనివాడా?-అని గమనించడని భావం.

(అఖండజన) - దేవతలు, మనుష్యులు, బ్రాహ్మణ, క్షత్రియాది నాల్గు వర్ణాలు, వాటిలో అనులోమవిలోమ వివాహాలద్వారా ఏర్పడే అనులోమ, ప్రతిలోమ జాతులు- అనే భేదం లేకుండా, అందఱి విషయంలోను.

(అనుకూల) వీరు దుర్మార్గాన్ని వీడి, సన్మార్గంలో సంచరించి, సంసారం నుండి దరిచేరడానికి తగినట్లుగా ఉండడం.

(అమర్యాద) -మర్యాద అనబడే అవధి అనేది లేదు- అని భావం. "అమర్యాద" అంటే అవధి లేని -అని భావం. ఈ రీతిలో "అవధి లేనిది ఏది ? అని అంటే-

(శీల) - గొప్పవాడు చాలా తక్కువవానితో కలిసేటపుడు, తన గొప్పతనాన్ని చూచి గర్వంతో దూరంగా మెలగడం, అతని తక్కువదనాన్ని చూచి, జంకి దూరంగా మెలగడం చేయకుండా, ఒకే నీరువలె ప్రవర్తించే గుణం.

(శీలవతः) - ఇటువంటి శీలగుణాన్ని ఎల్లప్పుడు కలవానియొక్క- అని అర్థం. "భూమనిందాప్రశంసాసు నిత్యయోగేఽతిశాయనే, సంపర్గేఽస్తి వివక్షాయాం భవంతి మతుబాదయः" (వార్తికం-5-2-14) (మతుప్ మొదలైన ప్రత్యయాలు ఈ క్రింది

అర్థాలలో ప్రయోగింపబడుతున్నాయి. అవి ఏవి ? అంటే- 1. అధికం అనే అర్థంలో. "గోమాన్" -గొప్ప గోసంపదను కలవాడు. 2. నింద- "రోగవాన్"- రోగాన్ని కలవాడు, 3. స్తోతం- "రూపవతీ" అందమైన రూపాన్ని కల్గినది, 4. నిత్యయోగం - ఎల్లప్పుడు కల్గి ఉండడం- "క్షీరిణో వృక్షాः" -ఎల్లప్పుడు పాలను కల వృక్షాలు. 5. అతిశాయనం అధికగుణాన్ని కల్గి ఉండడం- "శక్తిమాన్- అధికశక్తిని కలవాడు, 6. సంసర్గం- చేరికను- అసంబంధాన్ని కల్గి ఉండడం- "దండీ" - (దండాన్ని కలవాడు), 7. అస్తివివక్షా - ఉన్న విషయాన్ని తెలుపడం- "పర్వతో వహ్నిమాన్" - పర్వతంలో నిప్పు ఉన్నది) అనే పలు అర్థాలలో ఇక్కడ "మతుప్" ప్రత్యయం నిత్యయోగమనే అర్థంలో ప్రయోగింపబడడాన్ని తెల్పుతుంది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి అవన్ నన్నీర్మైయాలే ఎల్లారోడుమ్ కలన్దాలుమ్, అవర్‌కళ్ తన్నై క్కణ్డాల్ వెరువుమ్బడియాయిరుక్కుమో? ఎన్నిల్,

(దేవతిర్యఙ్మనుష్యాద్యఖిల జనహృదయానన్దనస్య) వివేకికళోడు అవివేకికళోడు వాశియఱ ఎల్లారుడైయ నెఞ్జుమ్ ఉరుకుమ్బడియాయిరుక్కుమ్. ఇప్పడి శెయ్‌కై క్కడియెన్? ఎన్నిల్. ఒరు విశేషముణ్డు. అతుతానేతు? ఎన్నిల్,

(స్వాభావికానవధికాతిశయగుణవత్తయా) స్వతస్సిద్ధమాన ఎల్లై యిల్లాత మికుతియైయుడైత్తాయిరుక్కిఱ గుణవత్తైయాలే. అడియే తొడఙ్గి ఒరుపడిప్పడ గుణఙ్గళై చ్చొల్లి వరచ్చెయ్‌తే పుతుమైపోలే "గుణవత్తయా" ఎన్ఱ శొల్లుకిఱతు ఎన్నమ్బుతు? ఎన్నిల్, అవై యెల్లామ్ ఆత్మగుణ ఙ్గళై చ్చొల్లుకిఱతు. ఇఙ్గు, "రామ రామ నయనాభిరామ తామాశయస్య సదృశీం సముద్వహన్, సర్వదేవ హృదయఙ్గ మోఱసి" ఎన్గిఱపడియే కణ్డుక్కుప్పిడిక్కుమ్బడి యాన కాన్తిసౌకుమార్యాదికళాన విగ్రహగుణఙ్గళై చ్చొల్లుకిఱతు.

(దేవతిర్యఙ్మనుష్యాద్యఖిలజనహృదయానన్దనస్య)

(దేవ) "బభూవేన్ద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా", "తరుణౌ రూప సమ్పన్నౌ" ఎన్ఱ దేవయోనియాన రాక్షసియుమ్ అకప్పట్టాళితే. అన్దిక్కే, "అధిజ్యధన్వాన మవేక్ష్య రామఞ్చరన్తమేకాన్త విలాసినీభిः, నూనం బభూవుర్వన దేవతాశ్చ మర్త్యాఙ్గనాజన్మకుతూహలిన్యः" ఎన్ఱ వనదేవతైకళ్ అకప్పట్టతాకవు మామ్.

(తిర్యక్) "రామః కమలపత్రాక్ష స్సర్వసత్వమనోహరః" ఎన్ను తిరువడియుమ్ అకప్పట్టానిత్తే. "వాతమామకన్ మర్క్కటమ్ విలఙ్గు" ఎన్ను మూన్ట్టుక్కుమ్ ఇతుతానే ఉదాహరణమాకవుమామ్.

(మనుష్య) "రూపసంహాననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతామ్, దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినః" ఎన్ను ఋషికళ్ అకప్పట్టార్కళ్.

ఆదిశబ్దత్తాలే స్థావరఙ్గళ్. అతావతు- "పాషాణగౌతమవధూవపురాప్తిహేతుః" ఎన్ను కల్లురుకి ప్పెణ్ణామ్బడియాయిరుక్కై.

(అఖిలజన) అనుకూలరోడు ప్రతికూలరోడు వాశియఱ,

(హృదయానన్దనస్య) కణ్ణుక్కు అழகియనాయ్, అనభిమతవిషయమాయ్ నెఞ్చుక్కు ప్పిడియాతిరుక్కై యన్నిక్కే, "చిత్తాపహారిణమ్" ఎన్నుమ్, "కణ్డవర్తమ్ మనమ్ వழఙ్గుమ్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఎల్లార్ నెఞ్జై యురుక్కుమ్బడియాయుమ్, నెఞ్చుడైయార్ నెఞ్జై యిழన్దు, "ఎన్నెఞ్జినారై క్కణ్డాల్" ఎన్ను తన్ నెఞ్చుక్కు త్తూతువిడుమ్బడియాయుమిత్తే వడివழకు ఇరుప్పతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో, భగవానుడు తన సౌలభ్యంతో అందఱితోను ఏవిధమైన అమరికలు లేకుండా కలిసినా, వారు తమను చూస్తే భయపడి తొలగే రీతిలో ఉంటాడా? అని అంటే,

(దేవతిర్యఙ్మనుష్యాద్యఖిలజనహృదయానందనస్య) - వివేకాన్ని కల్గిన దేవతలు, మానవులు- అనేవారు, వివేకం లేని తిర్యక్కులు (జంతువులు, పక్షులు) స్థావరాలు- అనే భేదం లేకుండా అందఱి మనస్సు కఱగే రీతిలో ఆనందాన్ని కల్గించేవాడై ఉంటాడు. ఈ విధంగా ఉండడానికి కారణమేమి? అని అంటే,

ఈ పదానికి ముందున్న "తు" అనేశబ్దం ఒక కారణమున్నదని సూచిస్తున్నది. అది ఏది? అనే దానిని దానికి ముందున్న "స్వాభావికానవధికాతిశయగుణవత్తయా" అనే ప్రయోగం తెల్పుతున్నది. సహజంగానే ఉండే, అవధి లేని గొప్ప తనాన్ని కల గుణాలను కలవాడై ఉండడంవల్ల - అని భావం. ముందు పదాలలో దయ, శీలం- అని అంటూ ఒక్కొక్క గుణాన్ని పలికారు. కాని, ఈ పదంలో సాధారణంగా "గుణమ్" అని చెప్పడంలో ఏమి అభిప్రాయం? అని అంటే, ముందున్న పదాలు అన్నిటిలోను ఆత్మగుణాలు తెలుపబడ్డాయి. ఇక్కడ, "రామ రామ నయనాభి

రామతామాశయస్య సదృశం సముద్వహన్, సర్వదేవహృదయంగమోఽసి" (శ్రీరామా! వారి వారి ఆశకు తగినట్లుగా నేత్రాలకు ప్రియమై ఉండే స్థితిని కలవాడవై, దేవతలందఱి మనస్సులను అభిరాముడవై ఉన్నావు) అని కన్నులకు భవ్యమైన కాంతి, మార్దవం మొదలైన దివ్యమంగళవిగ్రహగుణాలు కలిపి చెప్పబడ్డాయి.

(దేవతిర్యఙ్మనుష్యాది అఖిలజనహృదయానందనస్య)

(దేవ) - "రామమిందీవరశ్యామం కందర్పసదృశ ప్రభమ్, బభూవేంద్రోపమం దృష్ట్వా రాక్షసీ కామమోహితా" (రామా-ఆర-17-9) (నల్ల కలువల పూలవలె నల్లని కాంతిని కలవాడై, మన్మథుని అందంవంటి అందాన్ని కలవాడై, ఇంద్రునితో సాటి వచ్చేవాడైన శ్రీరాముని చూచిన వెంటనే రాక్షసి (శూర్పణఖ) కామంవల్ల మోహాన్ని పొందింది) "తరుణౌ రూపసంపన్నౌ, సుకుమారౌ మహాబలౌ, పుండరీకవిశాలాక్షౌ చీరకృష్ణాజినాంబరౌ" (రామా-ఆరణ్య-19-14) (శ్రీరామలక్ష్మణులు యౌవనాన్ని కలవాడు, అందాన్ని నిండుగా కలవారు, సౌకుమార్యాన్ని కలవారు, అధికమైన బలాన్ని కలవారు, తామరలవంటి విశాలమైన నేత్రాలను కలవారు, కృష్ణాజినాన్ని వస్త్రంగా ధరించినవారు) అని దేవతలలో చెందినవారైన కశ్యపునకు, ధాతు అనే ఆమెకు పుట్టిన దానవ (రాక్షస) వంశంలో పుట్టిన శూర్పణఖకూడా ఇతనిని మోహించింది కదా! ఆవిధంగా కాకుండా, "అధిజ్యధన్వాన మవేక్ష్య రామం చరంత మే కాంతవిలాసినీభిఃనూనం బభూవుర్వనదేవతాశ్చ మర్త్యాంగనా జన్మకుతూహలిన్యఃఃః

(మనుష్య) - "రూపసంహనం లక్ష్మీం సౌకుమార్యం సువేషతామ్, దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినः" (రామా-ఆరణ్య-1-13) (శ్రీరాముని రూపసన్నివేశాన్ని, అందాన్ని, మృదుత్వాన్ని, అందమైన వేషాన్ని కళ్ళి ఉండడాన్ని వనవాసులు ఆశ్చర్యం నిండిన రూపాన్ని కలవారై దర్శించారు - గొప్ప ఆశ్చర్యంతో చూచారు) అని మానవజాతికి చెందిన ఋషులుకూడా ఇతని విషయంలో అభినివేశాన్ని పొందారు- అని భావం.

(ఆది) -ఈ శబ్దంద్వారా స్థావరాలు లక్షింపబడుతున్నాయి. అంటే- "పాషాణగౌతమవధూవపురాస్తిహేతుः" (రాయివలె పడి ఉండే గౌతమపత్ని అహల్య స్త్రీరూపాన్ని పొందడానికి కారణమైన రూపసౌందర్యం) అనే రీతిలో రాయికూడా కరగి అహల్య అనే స్త్రీరూపాన్ని పొందే రీతిలో ఉన్నదని భావం. శ్రీరాముడు వనానికి వెళ్ళినపుడు వాడిపోయి, తిరిగి వచ్చినపుడు చిగురించిన వృక్షాలుకూడా అతనిపట్ల అభినివేశాన్ని పొందాయని వాల్మీకి మహర్షి తెలిపాడు.

(అఖిలజన) - ఇతనికి ఆత్మీయులైన వారితోపాటు, ఇతనిని ఎదిరించిన వారితోపాటు తేడా లేకుండా - అందఱు ఇతనిపట్ల అభినివేశాన్ని పొందినవారే.

(హృదయానందనస్య) - కంటికిమాత్రం అందమైనవాడై, మనస్సుతో భావిస్తే గర్హించదగినవాడై ఉండకుండా, "రూపౌదార్యగుణైः పుంసాం దృష్టి చిత్తాపహారిణమ్" (రామా-అయో-3-29) (రూపసౌందర్యం, ఔదార్యం, మిగిలిన గుణాలు- మొదలైనవానితో పురుషుల నేత్రాలను, మనస్సును అపహరించే శ్రీరాముని) శ్రీరామాయణ శ్లోకక్రమంలోను, "కణ్డవర్తమ్ మనమ్ వழுజ్గుమ్" (పెరుమాళ్ తిరు-8-2) (దర్శించిన వారి మనస్సును ఆకర్షించే) అని కులశేఖరులు అనుగ్రహించిన క్రమంలో, అందఱి మనస్సును కఱగించే రీతిలోను, మనస్సును కలవారు తమ మనస్సును కోల్పోయి, "ఎన్ నెఞ్జినారై క్కణ్డాల్" (తిరువిరు-30) (నా మనస్సును చూస్తే) అని అంటూ తమ మనస్సువద్దకు దూత్యాన్ని పంపే రీతిలోను కదా ఇతని రూపసౌందర్యం ఉన్నది.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి సర్వసాధారణమాయిరుక్కు మిత్తనైపోక్కి, ఆశ్రితవిషయత్తిల్ ఓర మిట్టైయో? ఎన్నిల్.

(ఆశ్రితవాత్సల్యైకజలధేः) అవర్‌కళ్‌విషయత్తిల్ దోషన్దానే భోగ్యమాక నినైత్తిరుక్కుమెన్గిఱతు.

(ఆశ్రిత) "భవద్విషయవాసినః" ఎన్నుమ్, 'సకృదేవ ప్రపన్నాయ" ఎన్నుమ్, "పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి" ఎన్నుమ్ శొల్లుకిఱ పడియే అవనెల్లైక్కుళ్ళే కిడత్తల్, ఒరు పచ్చిలై నేర్తల్, ఒరు మలరాతల్, ఓరుక్తియాతల్ నేర్న్దవర్కళ్,

(వాత్సల్య) కన్నినుడమ్బిల్ వళుమ్బై త్తాయ్ భోగ్యమాక నక్కుమాపోలే, "కుట్టనైయ కుఱ్ఱమ్ శెయినుమ్ కుణజ్ఞళుమ్" ఎన్నుమ్బడి స్నేహవిషయమాకై. అతావతు- "దోషో యద్యపి తస్య స్యాత్", "న త్యజేయం కథఞ్చన" ఎన్నిరుక్కై.

(ఏకజలధేః) ఏకాశ్రయమాయిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో అందఱికి సాధారణమై ఉండడం మాత్రమేనా? భక్తులపట్ల ఏవిధమైన పక్షపాతం లేదా? అని అంటే-

(ఆశ్రితవాత్సల్యైకజలధేః) - ఆశ్రితులపట్ల దోషాలను గుణాలు గ్రహించే వాత్సల్యగుణాన్ని కలవాడని భావం.

(ఆశ్రిత)-దాసులు-అని అర్థం. "తే వయం భవతా రక్ష్యా భవద్విషయవాసినః, నగరస్థో వనస్థో వా త్వం నో రాజా జనేశ్వరః" (రామా-ఆరణ-1-20) (నీ దేశంలో నివసించే మేము నీచే రక్షింపబడదగినవారం. నరపతివి అయిన నీవే నగరంలో ఉన్నా, వనంలో ఉన్నా మాకు ప్రభువువు). అని తన దేశంలో ఉండే వారు, "సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేత ద్వ్రతం మమ" (ఒకసారి శరణు పొందినవానికి, నీకు దాసుడనని ప్రార్థించిన వానికి అన్ని ప్రాణుల వల్ల అభయాన్ని ఇస్తాను) శ్రీరామచరమశ్లోక క్రమంలో ఒకసారి శరణు పొందినవారు, "పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృతమశ్నామి ప్రయతాత్మనః" (భగవద్గీత-9-26) (అర్జునా! ఒక పత్రాన్ని గాని, పూవునుగాని, ఫలాన్నిగాని, జలాన్ని గాని ఎవడు నాకు భక్తిపూర్వకంగా అర్పిస్తున్నాడో, మనఃపూర్వకంగా అర్పించిన ఆ భక్తునిచే భక్తితో అర్పించినవానిని, లభించడానికి అరుదైనవానిని పొందినట్లుగా, భుజిస్తాను- స్వీకరిస్తాను) అని అంటూ ఒక పత్రం, ఒక పూవు, ఒక పండు- ఇవి ఏమీ లేకపోతే జలం- అనే వీటిలో దేనిని అయినా "నీవు దానిని స్వీకరించాలి" అనే మాటను శ్రీచరణాలలో సమర్పించినవారు అందఱు ఆశ్రితులే.

(వాత్సల్య)- లేగదూడ శరీరంలోని ముటికిని, మలినాన్ని తల్లి ఆవు భోగ్యంగా తన నాలుకతో నాకి గ్రహించే రీతిలో, "కుట్టనైయ కుఱ్ఱమ్ శెయినుమ్ కుణమ్ కొళ్ళుమ్" (ముదల్ తిరు-41) (కొండలంత పాపాలను చేసినా, గుణాలుగానే వాటిని గ్రహిస్తాడు) అనే రీతిలో ప్రేమను వర్షించడం. "దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేతదగర్హితమ్" (అతని వద్ద దోషం ఉంటే ఉండనీ సత్పురుషులకు ఇతనిని స్వీకరించడం అంగీకార్యమే) దోషాలు ఉన్నప్పటికీ, వానినే గుణాలుగా గ్రహించి, తత్కారణంగానే అతనిని విడువకుండా ఉండడం.

(ఏకజలధేఃi)-ఈ గుణంకూడా ఇతని ఒక్కనివద్దనే ఉన్నది- అనే రీతిలో ఉండడం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి ఇవన్ ఆశ్రయిత్తాల్ ఇత్తలైక్కు ఫలమ్ కొడుత్తు విట్టానాయిరుక్కు మత్తనై పోక్కి, త్తన్ పేఱాక ఇరుక్కుమతిల్లైయో? ఎన్నిల్,

(భక్తజనసంశ్లేషకభోగస్య) తనక్కు నల్లరాయిరుప్పారోడు శేరుకైయే పరమ ప్రయోజనమాయిరుక్కై.

(భక్తజన) భక్తియాకిఱతు - "భజ ఇత్యేష ధాతుర్వై సేవాయాం పరికీర్తితః, తస్మాత్సేవా బుధైః ప్రోక్తా భక్తిశబ్దేన భూయసీ" ఎన్గిఱపడియే స్నేహమాయ్, ఇతు భక్తప్రపన్నాదిసాధారణమ్.

(సంశ్లేషైకభోగస్య) "క్షణేఽపి తే యద్విరహోఽతిదుస్సహాः", "ఒరు మానొడియుమ్ పిరియాన్" ఎన్గిఱపడియే ఇప్పడి అనన్యప్రయోజనరాయిరుప్పా రోడు క్షణమాత్రవిశ్లేషముమ్ పొఱుతపడి కూడవిరుక్కైయే తనక్కు ధారకపోషక భోగ్యజ్ఞాయిరుక్కుమ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో, జీవుడు తనను ఆశ్రయిస్తే అతనికి ప్రయోజనాన్ని (ఫలాన్ని) అనుగ్రహించడంతోపాటు, దానిని తన ప్రయోజనంగా భావించడా ?- అని అంటే,

(భక్తజనసంశ్లేషైకభోగస్య) - తన పట్ల అభినివేశాన్ని కలవారితో చేరడమే తనకు గొప్ప భోగంగా భావించేవానియొక్క- అని భావం.

(భక్తజన) - "స్నేహపూర్వమనుధ్యానం భక్తిరిత్యభిధీయతే, భజ ఇత్యేష ధాతుర్వై సేవాయాం పరికీర్తితః, తస్మాత్ సేవా బుధైః ప్రోక్తా భక్తిశబ్దేన భూయసీ" (లైంగపురాణం-

ఉత్తరభాగమ్) - (స్నేహాన్ని పురస్కరించుకొని చేసే- స్నేహ పూర్వకమైన- ధ్యానం భక్తి అనబడుతుంది. "భజ" అనే ధాతువు సేవ- అనే అర్థంలో వ్యవహరింపబడు తున్నది. అందువల్ల గొప్ప సేవయే మహాత్ములచేత భక్తి శబ్దంతో చెప్పబడుతున్నది) అనే రీతిలో ఇక్కడ "భక్తి" అనే పదం ప్రేమను -ప్రీతిని- తెల్పుతున్నదై, "భక్తజన" అనే పదం భక్తినిష్ఠులు, ప్రపన్నులు మొదలైన ప్రేమను కలవారిని సామాన్యంగా నిర్దేశిస్తున్నది.

(సంశ్లేషైకభోగస్య) - "సకృద్వదాకార విలోకనాశయా తృణీకృతానుత్తమ భుక్తి ముక్తిభిః, మహాత్మభిర్మా మవలోక్యతాం నయ క్షణేఽపి తే యద్విరహోఽతిదుస్సహాः" (ఏమహాత్ముల విశ్లేషం నీకు ఒక్క క్షణం కూడా మిక్కిలి సహించరానిదిగా ఉంటుందో, ఒకసారి నీ తిరుమేనిని దర్శించాలనే ఆశతో గొప్ప భోగాలను సైతం తృణీకరించినవారు, మోక్షాన్ని తృణీకరించిన వారైన ఆ మహాత్ములచే కటాక్షింపబడే స్థితిని నాకు పొందించు) అనే ప్రమాణమైన స్తోత్రరత్న శ్లోకం (56) క్రమంలోను, "ఒరు మానొడియుమ్ పిరియాన్" (తిరువాయ్-10-7-8) (ఒక్కక్షణం కూడా విశ్లేషించను) అనే ఆళ్వార్ల శ్రీసూక్తి క్రమంలోను తనను తప్ప అన్యప్రయోజనాన్ని ఆశించనివారిని ఒక్కక్షణం విశ్లేషించినా సహించలేని రీతిలో ఎల్లప్పుడు కలసి ఉండడమే తనకు ధారకం, పోషకం, భోగ్యం మొదలైన అన్నీ-అని భావించేవాడు- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి అవనాత్మాక్కళోడు భుజిక్కు మిడత్తిల్ పరికరవైకల్యముణ్డా యిరుక్కుమో? ఎన్నిల్,

(నిత్యజ్ఞానక్రియైశ్వర్యాది భోగసామగ్రీసమృద్ధస్య) నిత్యమాయ్, పోతు శెయ్యాతతాయ్, భోగ్యసమస్తవస్తుక్కళినుడైయ స్వరూపరూపగుణచేష్టా ప్రయోజన కాలాది విషయజ్ఞానమెన్న, క్రియైయెన్న, భోగ్యజ్ఞళ్ తాన్ నినైత్తపోతు కై పుకురుమ్బడి యాయిరుక్కిఱ ప్రభుత్వమాతల్, సమ్పత్తాతల్ అనవైశ్వర్యమెన్న, ఏవమాదియాన భోగసామగ్రి యుణ్డు, పుష్కలకారణమ్- ఇవఱ్ఱాల్ పూర్ణనానవనుడైయ.

ఇప్పడి భోగముమ్, భోగసామగ్రియుముణ్డానాలుమ్, భోగస్థానమిల్లైయాకిల్ ప్రయోజనమిల్లైయాకాతే? ఎన్న,

(మహావిభూతేః) లీలావిభూతిపోలే కాల్‌కూఱాయ్, పరిచ్ఛిన్నమాయిరుక్కై యన్టిక్కే, ఇతిల్ ముమ్మడఙ్గు పెరుమైయుడైత్తాయ్, భోగత్తుక్కే కాన్తమాన నిత్యవిభూతియై యుడైయవనుడైయ.

ఇప్పడి ప్పట్ట స్థానత్తిలే యిరున్దు, అనన్తానన్దభోగమ్ పణ్ణుమిడత్తిల్ కూట్టిన్ణియే బ్రహ్మచారినారాయణనాయో ఇరుప్పతు? ఎన్నిల్,

(శ్రీమతః) భోగప్రోతస్పై క్కరై కాణ్డిక్కు సహాయభూతైయాక సాక్షాల్లక్ష్మియై త్తనక్కు ప్రధానమహిషియాక వుడైయవనుడైయ.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ రీతిలో, లెక్కలేనంతమంది ఆత్మలతో అనుభవించేటపుడు, అనుభవించ డానికి తగిన జ్ఞానం, మొదలైన ఆవశ్యకాలైన గుణాలు ఇతని వద్ద ఉన్నాయా? మఱి! - అని అంటే,

(నిత్యజ్ఞానక్రియైశ్వర్యాది భోగసామగ్రీసమృద్ధస్య) - ఎల్లప్పుడు ఉన్నదై, కొన్ని సమయాలలో ఉపయోగించి, మఱికొన్ని సమయాలలో ఉపయోగించకుండా ఉండడం కాకుండా, ఎల్లప్పుడు ఉపయోగపడేదై, భోగ్యాలైన సమస్తవస్తువులను గూర్చిన స్వరూప, రూప, గుణ, క్రియా, ప్రయోజన, కాలాదులనుగూర్చిన దైనా, జ్ఞానం, క్రియ, ఆభోగ్యవస్తువులను కోరుకొన్నపుడు వాటిని కైవసం చేసికోగల్గిన ప్రభుత్వం, లేక, ఐశ్వర్యం మొదలైన భోగసామగ్రులను (అనుభవానికి కాలసిన వానిని) సమృద్ధిగా కలవాడై,

ఆ విధంగా అనుభవాన్ని, అనుభవానికి ఆవశ్యకాలైన సామగ్రులను సమృద్ధంగా ఉన్నా, అనుభవించడానికి తగిన భోగస్థానాలు లేకపోతే అనుభవాన్ని పొందడానికి వీలు లేదు కదా ! అని అంటే-

(మహావిభూతేః) - "పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి" (పురుషసూక్తం-3) అని పురుష సూక్తంలో చెప్పబడిన రీతిలో, లీలావిభూతివలె నాల్గవ భాగం అని చెప్పదగిన రీతిలో పరిచ్ఛిన్నం కాకుండా, దానికి మూడు రెట్లు అని చెప్పే రీతిలో, ఇతని అనుభవంకోసమే ఏర్పడిన నిత్యవిభూతిని కలవానియొక్క- అని భావం.

ఇటువంటి స్థానంలో ఉండి, అంతు లేని ఆనందాన్ని అనుభవించేటపుడు తోడు ఎవరూ లేకుండా బ్రహ్మచారి నారాయణుడై ఉంటాడా?- అని అంటే-

(శ్రీమతః) - అనుభవపరీవాహంలో తీరాన్ని చేరడానికి తోడుగా ఉండే సాక్షాల్లక్ష్మిని తనకు పట్టపురాణిగా కలవానియొక్క- అని భావం.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇవనుక్కు సంసారిసాధారణమాన భోగమన్దే. అవాప్తసమస్తకామతయా ఆనన్దమయనాయుళ్ళవనుక్కు నాయ్చ్చి మారోట్టై చ్చేర్త్తియాలే పిఱక్కుమ్ భోగమావతెన్? అతిల్ సహాయమావతు- ఎన్నమ్బుతు? ఎన్నిల్, ఇవనుక్కు భోగమావతు - ఆశ్రితోజ్జీవనమ్. అతుక్కు పురుషకారభూతైయాయ్ నిన్ఱు శేరవిడుగై- సహాయభూతైయాగైయావతు. ఇప్పడి యిరుక్కిఱవన్దైయో పర్ఱువతు? ఎన్నిల్,

(చరణారవిన్దయుగళమ్) స్వరూపప్రాప్తమాయ్, నిరతిశయభోగ్యముమాయ్, తన్ శేర్త్తియుళ్ళకే నిదర్శనమామ్బడియాక ఎల్లారైయుమ్ శేర్త్తుక్కొళ్ళక్కడవతా యిరుక్కిఱ ఇత్తిరువడిత్తామరైగళ్ ఇరణ్డైయుమ్. పర్ఱుమ్బడియో? ఎన్నిల్,

(అనన్యాత్మపఞ్జీవనేన) ఆత్మోజ్జీవనమ్ ఇతాల్మీయ వేఱొన్ఱిల్లై- ఎన్ఱిరుక్కిఱ నినైవోడే.

(తద్గతసర్వభావేన) వేఱొన్ఱిల్లామైయాలే ఇతువే రక్షకమెన్గిఱ నినైవోడుమ్. ఇన్నినైవుకళోడుకూడ చ్చెయ్య ప్పుకుకిఱ కార్యమెన్? ఎన్నిల్,

(శరణమనువ్రజేత్) పురుషార్థత్తుక్కు సాధనమ్ ఇవనే- ఎన్ఱధ్యవసిప్పాన్. బుద్ధ్యర్థత్తుక్కు వేణ్డువతు- "వ్రజేత్" అన్ఱో, అనువెన్? ఎన్నిల్, "వ్రజ-గతా" ఎన్గిఱ గతియాకిఱతు- జ్ఞానమాత్రవాచియాయ్, అధ్యవసాయమాకిఱ అతిశయత్తై వివక్షిక్కిఱతాకవుమామ్. "అనుస్యూతం వ్రజేత్" ఎన్ఱు "ద్వయమర్థానుసన్ధానేన సహ సదైవం వక్తా" ఎన్గిఱపడియే సర్వకాలానువృత్తియై చ్చొల్లుకిఱతాకవుమామ్. అన్ఱిక్కే, "శరణం మను" ఎన్ఱు ఉపాయోద్దేశేన అడైవాన్? ఎన్ఱాకవుమామ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక్కడ ఒక ఆక్షేపం కల్గుతున్నది. భగవానుని అనుభవం సంసారుల అనుభవంవంటిదే అయితే, దానికి తోడు ఆవశ్యకం అవుతుంది. అన్ని కోరికలు నెఱవేరిన అవాప్త సమస్తకాముడై, ఆనందమే మూర్తీభవించినవాడై ఉండే ఇతనికి దివ్యదేవేరులతో చేరి ఉన్నందువల్ల కలిగే ఆనందం అనేది కొత్తగా ఏమి ?- అని

అంటే, భగవానునకు అనుభవం అంటే- భక్తులను ఉజ్జీవింపజేసి, వారితో కలువడమే కదా ! దానికి ఈ దివ్యదేవేరులు పురుషకారభూతులై ఉంటూ, భక్తులను ఇతనితో చేరేటట్లు చేయడంవల్ల సహాయభూతలై ఉంటారు. ఈ విధంగా ఉండే ఇతని రూపాన్ని ఆశ్రయించాలా ? అని అంటే-

(చరణారవిందయుగళమ్) - జీవుని పారతంత్ర్య స్వరూపానికి అనురూపమై, అంతు లేని భోగ్యతను కల్గినవై, తాము అందంగా చేరి ఉన్నట్లే, అందటిని భగవానునివద్దకు చేర్చేవై ఉండే అతని శ్రీచరణ పద్మాలను రెండిటిని- అని భావం. ఆ శ్రీచరణపద్మాలను ఆశ్రయించడం ఏవిధంగా ? అంటే-

(అవన్యాత్మసంజీవనేన) - ఆత్మను ఉజ్జీవింపజేయడానికి ఇవి తప్ప వేఱు గతి లేదు- అనే భావనతో.

(తద్గతసర్వభావేన) - ఉజ్జీవింపజేసేది ఇంకొకటి లేనందువల్ల ఇదే రక్షిస్తుంది- అనే భావనతో- అని అర్థం. ఈ భావనతో కూడి చేయబోయే కార్యం ఏమి? అని అంటే-

(శరణమనువ్రజేత్) - "పరమపురుషార్థానికి సాధనం పరమపురుషుడైన ఇతడే" అనే నిశ్చయాన్ని పొందాలి. "వ్రజ" అనే ధాతువు గతిని తెలిపే ధాతువు. ఇక్కడ మనస్సులో గతి అయిన నిశ్చయాన్ని తెల్పుతున్నది. ఆ విధంగా అయితే "వ్రజేత్" అనే పదం చాలును కదా ! "అనువ్రజేత్" అని అనడం ఎందుకు ? అని అంటే, "వ్రజ-గతౌ" అనే ధాతువు జ్ఞానాన్ని మాత్రం తెల్పుతుంది. "అనువ్రజేత్" అని అన్నందువల్ల ఆ జ్ఞానంలోని నిశ్చయాన్ని తెల్పుతున్నదని చెప్పవచ్చు. లేక, "అనుస్మృతం వ్రజేత్" (నిరంతరంగా భావించాలి) అని వీరే శ్రీరంగగద్యలో "ద్వయమర్థానుసంధానేన పవా సదైవం వక్తా" అని అనుగ్రహించిన రీతిలో అన్ని కాలాలలోను అనుసంధించడాన్ని తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు. ఆ విధంగా కాకుండా "శరణమ్" అనే పదం ఉపాయాన్ని తెల్పుతున్నదని, "శరణ మనువ్రజేత్" అని విడదీసి, "ఉపాయం అనే భావనతో ఆశ్రయించాలి" అని కూడా గ్రహించవచ్చు.

మూలము

2. తతశ్చ ప్రత్యహ మాత్మోజ్జీవనాయ ఏవ మనుస్మరేత్ ॥

తతశ్చ = తరువాత, ప్రత్యహం = ప్రతిదినం, ఆత్మ + ఉజ్జీవనాయ = ఆత్మ తరించడంకోసం, ఏవం = ఈ క్రిందివిధంగా, అనుస్మరేత్ = అనుసంధించాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి ఒరుకాల్ శరణమ్ పుక్కువిడుమిత్తనైయో? ఎన్నిల్,

(తతశ్చ ప్రత్యహమాత్మోజ్జీవననాయేత్యాది) ఫలత్తుక్కు ఒరుకాల్ అమైన్దిరున్దాలుమ్ సత్తాధారణత్తుక్కు నాళ్‌తోఱుమనుసన్దిప్పాన్ - ఎన్గిఱతు.

(తతశ్చ) "తద్వయం సకృదుచ్చారో భవతి" ఎన్నుమ్, "సకృదేవ ప్రపన్నాయ" ఎన్నుమ్ ఉపాయాంశత్తుక్కు ఒరుకాల్ అమైయుమాయిరుక్క, పిన్నైయుమ్ వేణుమెన్గిఱతాకిఱతు- అతుక్కవధి యెన్? ఎన్నిల్,

(ప్రత్యహమ్) ఒరుకాలనుసన్దిత్తోమెన్ఱు విడుత్తయన్ఱిక్కే, నాళ్‌తోఱుమ్. ఇప్పడి నాళ్‌తోఱు మనుసన్దిక్కిఱతు సాధనపూర్తి పోరామైయో? ఎన్నిల్,

(ఆత్మోజ్జీవనాయ) "యన్ముహూర్తం క్షణం వాఽపి వాసుదేవో న చిన్త్యతే, సా హాని స్తన్మహచ్ఛిద్రం సా భ్రాన్తి స్సా చ విక్రియా" ఎన్గిఱపడియే క్షణమాత్రముమ్ భగవదనుసన్ధానమ్ పణ్ణాతపోతు ఆత్మవినాశమాకైయాలే నిత్యానుసన్ధానత్తాలే ఆత్మా ఉజ్జీవిక్కుమ్బడియాక. ఆత్మోజ్జీవనార్థమాక అనుసన్ధిక్కుమిడత్తు ప్పోలియాక అనుసన్ధిక్క అమైయుమో? ఎన్నిల్,

(ఏవమ్) ప్రథమపర్వత్తిల్ యాతొరు ఆదరమ్, యాతొరు క్రమమ్, అప్రకారత్తిలొన్ఱుమ్ కుఱైయాతపడి.

(అనుస్మరేత్) "ప్రత్యహమ్" ఎన్నచ్చెయ్‌తే "అనుస్మరేత్" ఎన్ఱతు నాళ్‌తోఱుమెన్ఱాల్ ఒరునాళైక్కొరుకాల్ నినైత్తాలుమ్ పోరుమిఱే; అఙ్గనన్ఱిక్కే, "ద్వయమర్థానుసన్ధానేన సహ సదైవం వక్తా" ఎన్గిఱపడియే అనవరతానుసన్ధానమ్ పణ్ణవేణుమెన్గిఱతు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

2. రెండవ చూర్ణిక - అవతారిక

ఈ విధంగా ఒక పర్యాయం శరణు పొందడంతో విడచిపెట్టడమేనా? అని అంటే, "తతశ్చ ప్రత్యహమ్ ఆత్మోజ్జీవనాయ ఏవమనుస్మరేత్" -అని ప్రాప్యాన్ని పొందడానికి ఒకసారి శరణు పొందినంతనే సరిపోయినా, తాను సత్తను పొందడంకోసం, ప్రాణాలను ధరించి నిలువడంకోసం ప్రతిదినం ఈ రీతిలో అనుసంధించాలి- అని ఈ చూర్ణికలో పల్కుతున్నారు.

వ్యాఖ్యానమ్ :- (తతశ్చ) - "తత్ ద్వయం సకృదుచ్చారో భవతి" (ద్వయోపనిషత్తు) (ఆ ద్వయాన్ని ఒకసారి ఉచ్చరిస్తే చాలు) అని ద్వయోపనిషత్తులో, "సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదామ్యేతద్వ్రతం మమ" (ఒకసారి శరణు పొందినవానికి, నేను నీకు దాసుడనని అభయం యాచించినవానికి నేను నీకు దాసుడనని అభయం యాచించినవానికి నేను అన్ని ప్రాణుల వల్ల అభయాన్ని కల్గిస్తాను. ఇది నా వ్రతం) (రామా-యుద్ధ-18-32)అయిన శ్రీరామచరమశ్లోకంలో చెప్పబడిన రీతిలో భగవానుడు ఉపాయం కావడానికి ఒకసారి శరణు పొందితే చాలి ఉండగా, ఇంకా అనువర్తించాలి- అని అనడం ఎంతవరకు? అని అంటే,

(ప్రత్యహమ్) - "ఒకసారి శరణు పొంది విడచిపెట్టాము" అని విడువకుండా ప్రతిదినం దీనిని అనుసంధించాలి. ఈ విధంగా ప్రతిదినం అనుసంధించడం ఒకసారి శరణు పొందితే శరణాగతి పూర్తికానందువల్లనా? అని అంటే, కాదు,

(ఆత్మోజ్జీవనాయ) - "యన్ముహూర్తం క్షణం వాఽపి వాసుదేవో న చింత్యతే, సా హాని స్తన్మహచ్ఛిద్రం సా భ్రాంతి స్సా చ విక్రియా" (గారుడ-పూర్వ-222-22) (ఏ ముహూర్తంలోని క్షణకాలం అయినా వాసుదేవుడు స్మరింపబడలేదో, అదే హాని, అదే గొప్ప దుఃఖం, అదే భ్రాంతి, అదే వికృతి) అనే రీతిలో ఒక్కక్షణం అయినా భగవానుని అనుసంధించకుండా ఉండడం ఆత్మకు నాశాన్ని కల్గిస్తుంది కనుక, ప్రతిదినం అనుసంధించడంద్వారా ఆత్మోజ్జీవనాన్ని పొందడం కోసం- అని భావం. ఆ విధంగా ఆత్మఉజ్జీవించడంకోసం అనుసంధించేటపుడు ఏదో రీతిలో అనుసంధిస్తే చాలునా? - అని అంటే,

(ఏవమ్) - మొదటిసారి అనుసంధించేటపుడు ఎంతటి ఆర్తితో, ఏ రీతిలో అనుసంధించాడో, వాటిలో ఏమీ తక్కువకాని రీతిలో సదా అనుసంధించాలి.

(అనుస్మరేత్) - "ప్రత్యహమ్" అని అంటే - ప్రతిదినం- అని అర్థం. ఒకదినానికి ఒక పర్యాయం అనుసంధిస్తే చాలు- అని భావించకుండా ప్రతిదినం ఎల్లప్పుడు అనుసంధించాలి- అనే అర్థాన్ని "అనుస్మరేత్" అనే పదం తెల్పుతున్నది. "ద్వయమర్థానుసంధానేన సహ సదైవం వక్తా" అని శరణాగతిగద్యలోని (19వ చూర్ణికలో) చెప్పినట్లు అనుసంధించాలి - అని భావం.

మూలము

3. చతుర్దశ భువనాత్మకమణ్డం, దశగుణితోత్తరం చావరణసప్తకం, సమస్తం కార్యకారణజాత మతీత్య వర్తమానే, పరమవ్యోమశబ్దాభిధేయే, బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే, శ్రీమతి వైకుణ్ఠే దివ్యలోకే,

చతుర్దశ భువనాత్మకం = పదునాల్గు లోకాల రూపంలోని, అండం = బ్రహ్మాండాన్ని, దశగుణిత + ఉత్తరం = ఒక దానికి ఇంకొకటి పదిరెట్లగా ఉత్తరోత్తరం వ్యాపించిన, ఆవరణసప్తకం చ = ఏడు ఆవరణాలను, సమస్తం కార్యకారణజాతం= కార్యకారణవర్గాన్ని అంతటిని, అతీత్య = దాటి, పరమవ్యోమశబ్దాభిధేయే = పరమాకాశమనే పేరును కల్గినది, బ్రహ్మాదీనాం = బ్రహ్మమొదలైనవారికి, వాఙ్మనస+ అగోచరే=మనస్సుకు, వాక్కుకు గోచరించనిది అయిన, శ్రీమతి వైకుంఠే దివ్యలోకే= శ్రీవైకుంఠమనే దివ్యలోకంలో,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇవ్వుపాయమ్ కైవన్దవన్ అర్చిరాదిమార్గత్తాలే పోయ్ ప్రాప్తిక్కుమ్ నిత్య విభూతియైయుమ్, అఞ్ఞళ ప్రకారఙ్గళైయుమ్ శొల్లుకిఱతు - మేల్ (చతుర్దశ భువనాత్మకేత్యాదియాలే).

(చతుర్దశభువనాత్మకమ్) భూమ్యంతరిక్షాదియాన ఉపరితనలోకఙ్గళ్ ఏళుమ్, అతల వితలాదికళాకిఱ పాతాళలోకఙ్గళిల్ ఏళుమాకిఱ పతినాలు లోకఙ్గళుమా యిరుక్కైక్కు. ఇప్పడి యిరుక్కిఱతు తానేతు? ఎన్నిల్,

(అణ్డమ్) ఇప్పడిప్పట్ట లోకఙ్గళుక్కెల్లా మాశ్రయమాయ్ పఞ్చాశత్కోటి విస్తీర్ణమాయిరుక్కిఱ అణ్డమ్.

(దశగుణితోత్తరశ్చావరణసప్తకమ్) (ఉత్తరోత్తరదశగుణితమ్) ఓరావరణత్తుక్కోరావరణమ్ దశగుణితమాయ్, దశగుణితమాన అవ్వావరణత్తుక్కు అవ్వరుకిల్ ఆవరణమ్ అతిల్ దశగుణిత మాయ్, ఇప్పడి ఉక్తక్రమత్తాలే ఉత్తరోత్తర దశగుణితమాన ఆవరణఙ్గళై యుడైత్తాయ్. ఆవరణసప్తకమావతు - వారివవ్నా నిలాకాశ అహఙ్కారమహదవ్యక్తఙ్గళాకిఱ ఇవై.

(సమస్తమ్) ఓరణ్డమిఱే ఇప్పడి యిరుప్పతు. "అణ్డానాన్తు సహస్రాణాం సహస్రాణ్యయుతాని చ, ఈదృశానాం తథా తత్ర కోటికోటిశతాని చ", "ఎణ్ణిలి యట్ట పుఱవణ్డమ్" ఎన్గిఱపడియే ఈదృశమాన సమస్తలోకఙ్గళైయుమ్.

(కార్యకారణజాతమ్) ఒన్టినాలే ఉత్పాద్యమాయుమ్, ఒన్టై యుణ్డాక్కక్కడవతా యుమిరున్దుళ్ళ వస్తుసమూహత్తై.

(అతీత్య) "ఆబ్రహ్మభవనాల్లోకాः పునరావర్తినోఽర్జున" ఎన్గిఱవడియే కర్మశేషముళ్ళవర్కళ్ మీణ్డు తిరుమ్బుమ్బడియాన ప్రాకృతమణ్డలత్తై అపునఃప్రాప్తియాక క్కడత్తి.

ఆంధ్రవివరణం (భావదీపిక)

3. మూడవ చూర్ణిక- అవతారిక

శరణాగతినిష్ఠను కైవసం చేసికొన్నవాడు అర్చిరాదిమార్గంద్వారా పోయి, చేరే నిత్యవిభూతిని, అక్కడ ఉండే వైలక్షణ్యాలను ఈ చూర్ణిక తెల్పుతున్నది.

వ్యాఖ్యానమ్ :- (చతుర్దశభువనాత్మకమ్) - "భూः, భువः, సువः, మహः, జనः, తపः, సత్యమ్- అనే పైన ఉండే లోకాలు ఏడు, అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళ- అనే క్రింద ఉండే లోకాలు ఏడు - మొత్తం పద్నాలుగు లోకాలరూపంలోని- అని అర్థం. ఈవిధంగా ఉండేది ఏది ? అంటే-

(అండమ్) -అటువంటి లోకాలను అన్నిటికి ఆశ్రయమై, యాభైకోట్ల విస్తీర్ణాన్ని కల్గిన అండం- అని అర్థం.

(దశగుణితోత్తరం చ ఆవరణసప్తకమ్) - "దశగుణితోత్తరమ్" అనే పదాన్ని "ఉత్తరోత్తరదశగుణితమ్" అని గ్రహించాలి. ఒక ఆవరణానికి తరువాత గల ఇంకొక ఆవరణం పదిరెట్లుగా, ఆవిధంగా పదిరెట్లున్న ఆ ఆవరణానికి దానికి పిమ్మట ఉండే ఆవరణం దానికి పదిరెట్లుగా, ఇదే రీతిలో ఉత్తరోత్తరం ఒకదానికి ఇంకొకటి పది పది రెట్లు ఉండే ఏడు ఆవరణాలను కల్గినదై- అని అర్థం. ఇది "కార్యకారణజాత మతీత్య" అనేదానితో అన్వయిస్తుంది. ఈ ఏడు ఆవరణాలు ఏవి ? అని అంటే- జల, అగ్ని, వాయువు, ఆకాశం, అహంకారం, మహాన్, అవ్యక్తం అనబడే ప్రకృతి. - అనే ఇవి.

(సమస్తమ్) - ఇంతవరకు పల్కినది ఆవరణాలతో కూడిన ఒక అండాన్ని గూర్చి. "అణ్డానాం తు సహస్రాణాం సహస్రాణ్యయుతాని చ, ఈదృశానాం తథా తత్ర కోటికోటిశతాని చ" (విష్ణు.పు.2-7-27) (ఆ ప్రకృతిలో ఇటువంటి పలుకోట్ల నూఱువేల అండాలు ఉన్నాయి) అనే శ్రీవిష్ణుపురాణంలోను, "ఎణ్మిది యట్ట పుఱవణ్డమ్" (తిరువాయ్-6-9-5) (లెక్కకు మించిన బ్రహ్మాండాలు) అని

తిరువాయ్మొళిలోను తెలుపబడ్డ రీతిలో పలుకోట్ల నూఱువేల అండాలు ఉండే అన్ని లోకాలను,

(కార్యకారణజాతమ్) - వీటిలో ఒక్కొక్క తత్త్వం వేఱొకటిచే పుట్టే కార్యవస్తువు. అదే రీతిలో ఒక్కొక్క తత్త్వం వేఱొక తత్త్వాన్ని జనింపజేయగల్గిన కారణవస్తువుగా ఉండే, లెక్కలేనన్ని వస్తువుల సమూహాన్ని,

(అతీత్య)- అతిక్రమించి - అని అర్థం. "ఆబ్రహ్మభువనాల్లోకాः పునరావర్తినోऽర్జున, మా ముపేత్యతు కౌంతేయ ! పునర్జన్మ విద్యతే" (కుంతీపుత్రుడవైన అర్జునా! బ్రహ్మలోకంవరకుగల అన్ని లోకాలు నశించేవి; పునరావృత్తిని కల్గినవి. నన్ను పొందిన తరువాత, తిరిగి జన్మ లేదు) అని గీతలోను పల్కిన రీతిలో పుణ్యపాపకర్మలు నశించనివారు జన్మించి, నశించి తిరిగి జన్మించే ప్రకృతికార్యమైన ఈలీలావిభూతికి మళ్ళీ తిరిగి రాని రీతిలో దాటి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇత్తై క్కడన్ద పోయ్, పుకుకిఱ దేశమిరుక్కుమ్బడియెన్? ఎన్నిల్,

(పరమ) ఇతుక్కువ్వరుకిఱై ఎన్నుమ్బడియాయిరుక్కై.

(వ్యోమశబ్దాభిధేయే) "పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా" ఎన్ఱు కర్మభూమిపోలే తమియాయిరుక్కై యన్ఱిక్కే "తెళివిశుమ్బు"యిరుక్కై. ఇప్పడి యిరుక్కిఱతుతాన్ పరిచ్ఛిన్నమాయిరుక్కుమో? ఎన్నిల్,

(బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే) అల్పజ్ఞానరాయ్, ఆశక్తరాన నమ్మళవన్దిక్కే అధికరాన బ్రహ్మరుద్రాదికళుక్కుమకప్పడ వాక్కుక్కుమ్, నెఞ్జుక్కుమ్ విషయ మన్ఱియిలే యిరుక్కుమ్. ఇప్పడి యిరుక్కుమ్ దేశత్తిన్ పేరెన్? ఎన్నిల్,

(శ్రీమతి వైకుణ్ఠే దివ్యలోకే) శ్రీవైకుణ్ఠ మెన్ఱు పేర్. (శ్రీమతి) కర్మభూమిపోలే కైఙ్కర్యశ్రీ యుణ్డానాలుమ్ విచ్ఛేదమ్ పిఱక్కై యన్ఱిక్కే కైఙ్కర్యశ్రీ నిత్యమా యిరుక్కై.

(వైకుణ్ఠే) కర్మతిరోధానమిల్లామైయాలే జ్ఞానశక్త్యాదికళ్ కుణ్ఠితమన్ఱిక్కే యిరుక్కుమ్ దేశమ్.

(దివ్యలోకే) మానుషలోకమాయిరుక్కై యన్ఱిక్కే అతిల్ వ్యావృత్తమాయిరుక్కై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

దీనిని దాటిపోయి చేరే దేశం ఏవిధంగా ఉంటుంది? అని అంటే,

(పరమ) - దీనికిపైన ఇంకొకటి లేదు - అని పలికే రీతిలో ఈ దేశం ఉన్నది.

(వ్యోమశబ్దాభిధేయే) - "సైషా భార్గవీ వారుణీ విద్యా, పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా" (తైత్తి.భృగు-6) (వరుణునిచేత భృగువునకు ఉపదేశింపబడ్డ ఈ విద్య పరమపదంలో ప్రతిష్ఠింపబడినది) అని కర్మకు వశమైన ఈ లీలావిభూతివలె "ఇరుళ్ తరు మాఞాలమ్" (తిరువాయ్-10-6-1) (అజ్ఞానాన్ని కల్గించే విశాలమైన లీలావిభూతి) అనే రీతిలో అజ్ఞానాంధకారాన్ని కల్గించేది కాకుండా, "తెళి విశుమ్బు" (తిరువాయ్-9-7-5) (ప్రకాశాన్ని కల పరమాకాశం) అనే రీతిలో ఎల్లప్పుడు జ్ఞానమనే వెలుగును వృద్ధి చేసేదై ఉంటుంది. ఈ విధంగా ఉండే ఈ దేశం పరిచ్ఛిన్నంగా ఉంటుందా? అని అంటే -

(బ్రహ్మాదీనాం వాఙ్మనసాగోచరే) - అల్పజ్ఞానాన్ని కలవారమై, సామర్థ్యాన్ని లేనివారమైన మనవంటివారివలె కాకుండా, జ్ఞానంలోను, శక్తిలోను చాలా గొప్పవారైన బ్రహ్మ, రుద్రుడు మొదలైనదేవతలకుకూడా వాక్కుతో, మనస్సుతో పరిచ్ఛేదించడానికి సాధ్యం కానిదై ఉంటుంది. ఈ విధంగా ఉండే దేశం పేరు ఏమి ? అని అంటే-

(శ్రీమతి వైకుంఠే దివ్యలోకే) - శ్రీవైకుంఠమని పేరు. కర్మకు వశమైఉండే లీలావిభూతిలోవల (విభవ-అర్చావతారాలలో) కైంకర్యలక్ష్మి కల్గినా, దానికి అంతరాయాలు కలిగేటట్లుగా కాకుండా, కైంకర్యసంపద సదా పొందే దేశం. "కుంఠ" శబ్దం ఆటంకాలను తెల్పుతుంది. "వైకుంఠ"శబ్దం అంతరాయాలు లేని దేశమనే అర్థాన్ని ఇస్తుంది. ఈ లీలావిభూతిలోవలె (ఇక్కడ) జీవుడు కర్మవల్ల ఆవరింపబడనందున, అతని జ్ఞానం, శక్తిమొదలైన గుణాలకు అడ్డులేకుండా ఉండే దేశమని భావం.

(దివ్యలోకే) - లీలావిభూతివలె కర్మకు వశులైన మానవులు నిండి ఉండే దేశంగా కాకుండా, కర్మకు వశం కానివారు నిండి ఉండే దేశంలో- అని భావం.

మూలము

సనకవిధిశివాదిభిరప్యచిన్త్యస్వభావైశ్వర్యైః నిత్యసిద్ధై రనన్యైర్భగవదాను కూల్యైకభోగై ర్దివ్యపురుషర్మహాత్మభిరాపూరితే, తేషామపి ఇయత్పరిమాణ

మియదైశ్వర్య మీదృశస్వభావ మితి పరిచ్ఛేత్తు మయోగ్యే, దివ్యావరణ శతసహస్రా వృతే, దివ్యకల్పకతరూపశోభితే, దివ్యోద్యానశతసహస్రకోటి భిరావృతే, అతిప్రమాణే, దివ్యాయతనే,

సనక విధిశివాదిభిः + అపి = సనకుడు, బ్రహ్మ, శివుడు మొదలైనవారిచే కూడ, అచింత్యస్వభావ + ఐశ్వర్యైः = భావించడానికి సాధ్యం కాని స్వభావాన్ని, ఐశ్వర్యాన్ని కలవారు, నిత్యసిద్ధైः = ఎల్లప్పుడు భగవదను భవాన్ని పొందేవారు, అనంతైः = అంతు లేని సంఖ్యను కలవారు, భగవదాను కూల్యైక భోగైः = భగవానుని అనుభవమే భోగంగా కలవారు, దివ్యపురుషైः = అప్రాకృత పురుషులు అయిన, మహాత్మభిः = క్షణంకూడా భగవద్విరహాన్ని సహించలేని మహాత్ములచే, ఆపూరితే = నిండినది, తేషామపి = వారికి కూడా, ఇయత్ + పరిమాణం = ఇంతటి పరిమితిని కల్గినది, ఇయత్ + ఐశ్వర్యం = ఇంతటి ఐశ్వర్యాన్ని కల్గినది, ఈదృశస్వభావం = ఇటువంటి స్వభావాన్ని కల్గినది, ఇతి పరిచ్ఛేత్తుం = అని కొలువడానికి, అయోగ్యే = సాధ్యం కానిది, దివ్య + ఆవరణ శతసహస్ర + ఆవృతే = అలౌకికాలైన, వందలవేల ప్రాకారాలతో కూడినది, దివ్యకల్పతరు + ఉపశోభితే = అప్రాకృతాలైన కల్పవృక్షాలతో, శోభిల్లుతున్నది, దివ్య + ఉద్యాన శతసహస్రకోటిభిः + ఆవృతే = దివ్యాలైన, వందల వేల ఉద్యానాలతో కూడినది, అతిప్రమాణే = గొప్ప విస్తీర్ణాన్ని కల్గినది, అయిన, దివ్య + ఆయతనే = దివ్యాలయంలో,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

దేశమ్ శొల్లిత్తు; దేశాధిపతికళై చ్చొల్లుకిఱతు మేల్

(సనకవిధి శివాదిభిరప్యచిన్త్యస్వభావైశ్వర్యైः) బ్రహ్మభావనానిష్ఠరాన సనకాదికళోడు, కర్మభావనానిష్ఠరాన బ్రహ్మాదికళోడు వాశి యఱి నినైక్కవొణ్ణాతపడియాన ప్రకారనైభవఙ్గళై యుడైయరాయ్,

(నిత్యసిద్ధైः) ముక్తరైప్పోలే కాదాచిత్క భగవల్లాభరాయిరుక్కై యన్రిక్కే, సర్వదా లబ్ధభగవదనుభవపరరాయిరుక్కై.

(అనన్తైः) ఇప్పడి యిరుక్కుమవర్కళుక్కు ఓరవధి యిల్లై. ఇవర్కళ్ తఙ్గళుక్కు ఓరన్తమిల్లై- ఎన్నవుమామ్.

(భగవదానుకూల్యైకభోగైः) భగవదనుభవమే యాత్తైయాయిరుక్కై.

(దివ్యపురుషైः) భూమియిల్ కాల్ పావాతిరుక్కై.

(మహాత్మభిః) "క్షణేఽపి తే యద్విరహోఽ తిదున్సహాः", "ఒరు మానొడియుమ్ పిరియాన్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే పర్వేశ్వరన్తానుమ్ అవర్‌కళోట్టై క్షణమాత్ర విశ్లేషముమ్ పొఱుక్కమాట్టా తానామ్బడియాన పెరుమైయై యుడైయరాయిరుక్కై.

(ఆపూరితే) ఏకదేశముమ్ పాఁర్తే కిడవామే అవర్‌కళాలే నిరన్తరమాయిరుక్కై.

దేశన్దాన్ బ్రహ్మాదికళాల్ అళవిడప్పోకాతవడి యిరున్దతేయాకిలుమ్ ఇవర్‌కళుక్కు త్తాన్ అళవిడలాయిరుక్కుమో? ఎన్నిల్,

(తేషామపి) తఙ్గళై ప్పిఱరాల్ అళవిడవొణ్ణాతిరుక్కిఱవర్‌కళుక్కుమ్.

(తేషామపి) అవన్తమాయిరుక్కిఱవర్‌కళిలే ఒరువరాల్ తాన్ అళవిడలా యిరుక్కుమో? ఎన్నిల్, ఓరొరుత్తరుక్కుఱ్ఱుడ అళవిడవొణ్ణాతిరుక్కు మెన్గిఱతు. మేల్ వాక్యమేతు? ఎన్నిల్,

(పరిచ్ఛేత్తుమయోగ్యే) పరిచ్ఛేదిక్కైక్కు అయోగ్యమెన్గిఱతు. ఇప్పడి ప్పరిచ్ఛేక్కైక్కు త్తానయోగ్యమా యిరుక్కిఱతు ఏతు? ఎన్నిల్;

(ఇయత్పరిమాణమ్) ఇవ్వళవెన్నుమ్,

(ఇయదైశ్వర్యమ్), ఇవ్వళవు పమ్పత్తెన్నుమ్,

(ఈదృశస్వభావమ్) ఇప్పడిప్పట్ట స్వభావత్తై యుడైయతెన్నుమ్,

(ఇతి పరిచ్ఛేత్తు మయోగ్యే) ఇప్పుడైకళిల్ ఇన్నపడి యెన్ఱు అళవిడప్పోకాతు.

(దివ్యావరణశతపవాస్రావృతే) లోకవ్యావృత్తమాన ఆయిరమ్ తిరుమదిళై యుడైత్తాయిరుక్కుమ్. పమస్తక్లేశరహితమాన దేశత్తుక్కు త్తిరుమదిళ్‌కళ్ ఎన్? ఎన్నిల్, "పురం హిరణ్మయీమ్" ఎన్ఱు ఎడుత్తరుళియిరుక్కుమ్ తిరుప్పడైవీడా కైయాలే, ఇతుక్కుళ్ళ లక్షణఙ్గళ్ అడైయవేణ్డుకైయాలుమ్, "తతస్తృహాశ్చోత్తమ చాపబాణధృక్ స్థితోఽభవం స్తత్ర స యత్ర లక్ష్మణः, అతన్ద్రిభిः జ్ఞాతిభిరాత్తకార్ముకై ర్మహోద్ధకల్పం పరిపాలయం స్తదా" ఎన్ఱుమ్, "మల్లాణ్ణ తిణ్తోళ్ మణివణ్ణా! ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు" ఎన్ఱుమ్ అస్థానే భయశఙ్కై పణ్ణి అత్తలైయాయ్ రక్షకనైయుమ్ రక్షిక్క త్తుడఙ్గవర్‌కళిత్తే. ఆకైయాల్, అనేకమ్ తిరుమదిళ్‌కళుణ్డా యిరుక్కుమ్.

ఇప్పడి రక్షకమేయామ్, భోగ్యత్తై యనుభవిరుక్కుమో? ఎన్నిల్,

(దివ్యకల్పకతరూపశోభితే) అర్వాచీనస్వర్గాదికళిల్ కల్పకతరుక్కళ్ పోలన్తిక్కే, అప్రాకృతమాన కల్పకచ్చోలైయాలే నిరతిశయ భోగ్యమాయిరుక్కుమ్.

(దివ్యోద్యానశత సహస్రకోటిభిరావృతే) నాయ్చ్చిమారుక్కుమ్, శ్రీవైకుణ్ఠనాథనుక్కుమ్ లీలావిహారమ్ పణ్ణుకైక్కే డాయిరున్దుళ్ళ తిరుత్తోప్పుక్కళ్ అనేకఙ్గళాలే శూళప్పట్టిరుక్కుమ్.

(అతిప్రమాణే) ఇత్తనై అకలముయరముమెన్ను శొల్లవొణ్ణాతపడి యిరుక్కుమ్.

(దివ్యాయతనే) ఇప్పడి యిరుక్కుమ్ శ్రీవైకుణ్ఠక్కోయిలిలే,

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇంతవరకు దేశంయొక్క గొప్పతనం చెప్పబడింది. ఇక, "వానవర్ నాడు" (తిరువాయ్-3-9-9) (నిత్యసూరుల దేశం) అని ఆళ్వార్లు పల్కిన రీతిలో ఈ దేశానికి అధిపతులై ఉండే నిత్యసూరులనుగూర్చి తెలుపబడుతున్నది; "ఆపూరితే" అనే పదం పర్యంతం వరకుగల తరువాతి ప్రయోగంద్వారా.

(సనకవిధిశివాదిభిరపి అచింత్యస్వభావైశ్వర్యైః) - బ్రహ్మధ్యానంలోనే ఆసక్తిని కల్గి ఉండేవారై, సృష్టి-స్థితి- సంహారాలనే కర్మలలో ఆసక్తి లేనివారైనందువల్ల బ్రహ్మభావనానిష్ములని చెప్పబడే సనకుడు, సనందుడు, సనాతనుడు, సనత్కుమారుడు - అనే మునులు, సృష్టిస్థితి సంహారాలనే కార్యాలలో ఆసక్తిని కల్గినవారు కనుక కర్మభావనానిష్ములైన బ్రహ్మ, శివుడు మొదలైన దైవాలుకూడా భావించలేని మహిమను కల్గినవారు, ఈ నిత్యసూరులు.

(నిత్యసిద్ధైః)- ఈలోకంలోని కర్మలకు వశులై, ఒక సమయంలో భగవానుని పొందినవారు కాకుండా, ఎల్లప్పుడూ భగవానుని అనుభవాన్ని పొందినవారై ఉండడం వల్ల నిత్యసూరులనే పేరు పొందినవారు.

(అనంతైః) - ఈ విధంగా ఉండే నిత్యసూరులకు ఒక లెక్క లేదు. "అంతమ్" అనేది నాశం లేదనే అర్థాన్ని ఈ అనంతశబ్దం తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(భగవదానుకూల్యైకభోగైః) - ఎల్లప్పుడు భగవదనుభవాన్నే తమకు సర్వస్వంగా కల్గినవారు, ఈ నిత్యసూరులు.

(దివ్యపురుషైః) - కర్మభూమి అయిన ఈలోకంలో ఏనాడూ కర్మకు వశమై పుట్టనివారు వీరు- అని భావం.

(మహాత్మభిః) - మొదటి చూర్ణికలోని "తత్ప్రాప్తయే" అనే పదాన్ని వివరించేటపుడు ప్రస్తావించిన "**సకృత్ త్వదాకారవిలోకనాశయా తృణీకృతానుత్తమ భుక్తిముక్తిభిః, మహాత్మభి ర్మా మవలోక్యతాం నయ క్షణేఽపి తే యద్విరహోఽతిదుస్సహః**". (ఏ మహాత్ముల వియోగం నీకు క్షణకాలం అయినా చాలా సహించలేనిదై ఉంటుందో, ఒకసారి నీ రూపాన్ని దర్శించాలనే ఆశతో గొప్ప భోగాలను మోక్షాన్ని సైతం తృణప్రాయంగా తలచి విడచిపెట్టారో, అటువంటి ఆ మహాత్ములచే కటాక్షింపబడే స్థితిని నేను పొందేటట్లు నీవు చేయాలి.) అనే స్తోత్రరత్న శ్లోకక్రమంలోను, "**ఒరుమా నొడియుమ్ పిరియాన్**" (తిరువాయ్-10-7-8) (ఒక్కక్షణం కూడా విశ్లేషించడు) అనే తిరువాయ్‌మొళి శ్రీసూక్తిక్రమంలోను, భగవానుడు వీరితో విశ్లేషాన్ని క్షణకాలం అయినా సహించలేని రీతిలోని గొప్పతనాన్ని కలవారు వీరు.

(ఆపూరితే) - ఒక భాగంకూడా శూన్యంగా ఉండకుండా వీరిచే అంతటా నిండి ఉండే ఈ దేశంలో-అని అర్థం.

ఈ శ్రీవైకుంఠం బ్రహ్మమొదలైన వారిచే ఇంతటిది అని పరిచ్ఛేదించగల్గినదై ఉంటుందా ? అని అంటే- వారికి కూడా పరిచ్ఛేదించడానికి సాధ్యం కానిది- అని అంటున్నారు, ఇకపై-

(తేషామపి) - తమను ఇతరులు పరిచ్ఛేదించలేనట్లుగా ఉండేవారికికూడా.

(తేషామపి) - లెక్క లేకుండా అనేకంగా ఉండేవారిలో ఎవరైనా ఒక్కరిచే పరిచ్ఛేదించడానికి సాధ్యమా ? అని అంటే, వారిలో ఒక్కరిచే కూడా కొలువడానికి సాధ్యం కాకుండా ఉంటుంది. ఈ పదం "**పరిచ్ఛేత్తు మయోగ్యే**" (పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని లోకంలో) అనే దానితో అన్వయిస్తుంది. ఈ విధంగా పరిచ్ఛేదించడానికి సాధ్యం కాకుండా ఉండే అంశాలు ఏవి ? అని అంటే-

(ఇయత్ పరిమాణమ్) - పొడుగు, వెడల్పు, విస్తీర్ణం- మొదలైన కొలతలు ఇంత - అని చెప్పడానికి సాధ్యం కావని భావం.

(ఇయదైశ్వర్యమ్)- ఇందులో ఉండే సంపద ఇంతటిది- అని చెప్పడానికి సాధ్యం కాదని భావం.

(ఈదృశస్వభావమ్) --ఈ గొప్పతనాలు ఇంతటివి- అని చెప్పడానికి సాధ్యం కాదని భావం.

(ఇతి పరిచ్ఛేత్తుమయోగ్యే) - విస్తీర్ణం, సంపద, గొప్పతనం- అనే వానిలో ఇటువంటిది అని ఏ రీతిలోను పరిచ్ఛేదించడానికి సాధ్యం కానిదని భావం.

(దివ్యావరణశతసహస్రావృతే) -ఈలోకంలో కన్పించే కోటల కంటే చాలా గొప్పతనాన్ని కల్గినవై, అప్రాకృతాలైన వందల వేల ప్రాకారాలను కల్గినదై ఉంటుంది, ఆ దేశం. ఏవిధమైన దుఃఖం కాని, దండయాత్రలు కాని లేని ఈ దేశంలో కోటలు ఎందుకు? - అని అంటే - **"పురం హిరణ్మయీం బ్రహ్మ వివేశాపరాజితామ్"** (తైత్తి-ఆర-1-28) (అపరాజిత అనే పేరును గల బంగారుమయమైన నగరంలోకి పరబ్రహ్మ ప్రవేశించింది) అని వేదంలో చెప్పబడిన రీతిలో సర్వలోకచక్రవర్తి అయిన పరమాత్మ వేంచేసి ఉండే రాజధాని అయినందువల్ల ఒక నగరానికి తగిన లక్షణాలు అన్నీ దీనికి కావాలి కదా! అంతేకాక, **"తతస్త్వహం చోత్తమచాపబాణధృక్ స్థితోఽ భవం తత్ర స యత్ర లక్ష్మణః, అతంద్రిభిః జ్ఞాతిభి రాత్తకార్ముకైః మహేంద్రకల్పం పరిపాలయంస్తదా"** (రామా-అయో-87-23) (దానికి పిమ్మట, లక్ష్మణునిపై సందేహాన్ని పొందిన గుహుడనైన నేను గొప్ప వింటిని, బాణాలు చేతగొని, (నాపట్ల కూడా అతిశంకను పొంది) సోమరితనం లేనివారై, వింటిని పట్టినవారైన నా జ్ఞాతులతోకూడా కలిసి మహేంద్రునివంటి శ్రీరాముని లక్ష్మణునకు సమీపంలో ఉంటూ రక్షించాను) అని శ్రీరామాయణంలోను, **"మల్లాణ్ద తిణ్తోళ్ మణివణ్ణా! ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు"** (తిరుప్పల్లాణ్డు-1) (మల్లులను వధించిన బలిష్ఠమైన బాహువులను కల మణివర్ణా! నీ ఎఱ్ఱని పాదాల అందానికి మంగళం) అని, **"పల్లాణ్డుమ్ పరమాత్మనై చ్చూழ్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే"** (తిరుప్పల్లాణ్డు-12) (పరమపదంలో నిత్యసూరులు పరమాత్మను ప్రదక్షిణం చేస్తూ మంగళాశాసనం చేస్తారు.) అని తిరుప్పల్లాణ్డులో పల్కిన రీతిలో దండయాత్రలు మొదలైన ఉపద్రవాలు లేకపోయినా, పొంగిపొర్లే ప్రేమచేత అతిశంకను పొందినవారై, అందఱిని రక్షించేవాడైన భగవానునకే రక్షను, మంగళాశాసనాన్ని చేసేవారుకదా, అక్కడ ఉండే నిత్యసూరులు. అందువల్ల అక్కడ పలు కోటలు, ప్రాకారాలు ఉండడంలో లోటు లేదు.

ఈ విధంగా రక్షించడానికి కోటలు ఉన్నా, అక్కడ భోగ్యతలో లోపం ఉన్నదా? అంటే-

(దివ్యకల్పతరూపశోభితే) - ఈ లీలావిభూతిలో ఉండే స్వర్గం మొదలైన చోట్లలో ఉండే కల్పవృక్షాలవంటివి కాకుండా, అప్రాకృతాలైన కల్పవృక్షాల తోటలతో చాలా భోగ్యమై ఉంటుంది.

(దివ్యోద్యానశతసహస్రకోటిభిరావృతే) - దివ్యదేవేరులకు, శ్రీవైకుంఠనాథునకు క్రీడించడానికి తగిన, అనే నందనోద్యానాలతో పరివేష్టింపబడి ఉంటుంది.

(అతిప్రమాణే) - ఇంతటి పొడుగు, వెడల్పు, ఎత్తు- అని చెప్పడానికి వీలు కాని రీతిలో ఉంటుంది.

(దివ్యాయతనే) - ఈ రీతిలో ఉండే శ్రీవైకుంఠమనే కోవెలలో.

మూలము

కస్మింశ్చిత్ విచిత్రదివ్యరత్నమయే, దివ్యాస్థానమణ్టపే, దివ్యరత్న స్తమ్భశత సహస్రకోటిభిరుపశోభితే, దివ్యనానారత్నకృత స్థలవిచిత్రితే, దివ్యాలఙ్కార లఙ్కృతే,

కస్మింశ్చిత్ = ఒకానొక, విచిత్రదివ్యరత్నమయ = ఆశ్చర్యాన్ని కల్గించే, దివ్యాలైన రత్నాలతో నిండిన, దివ్య+ఆస్థానమంటపే = గొప్ప సభా మండపంలో, దివ్యరత్నస్తంభ శతసహస్ర కోటిభి: = దివ్యాలైన వందల వేల కోట్ల రత్న స్తంభాలతో, ఉపశోభితే = శోభిల్లుతున్నది, దివ్యనానారత్నకృత = అప్రాకృతాలైన, పలువిధాలైన రత్నాలతో పొదిగిన, స్థలవిచిత్రితే = ప్రదేశాలతో ఆశ్చర్యకరమైనది, దివ్య + అలంకార+ అలంకృతే = దివ్యాలైన అలంకారాలతో అలంకరింపబడినది,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(కస్మింశ్చిత్) ఒరు ప్రదేశత్తిలే,

(విచిత్రరత్నమయే) నానావిధమాన రత్నఙ్గళాలే ప్రచురమాయిరుప్పతాన,

(దివ్యాస్థానమణ్డపే) తిరువోలక్క మణ్డపత్తిలే.

(దివ్యరత్నస్తమ్భశతసహస్రకోటిభిరుపశోభితే) అనేకమాయిరమ్ మాణిక్క త్తూణ్‌కళాలే అలఙ్కృతమాయ్,

(దివ్యనానారత్నకృత స్థలవిచిత్రితే) నానావిధమాన మాణిక్యఙ్గళాలే శెతిన్ద స్థలత్తైయుడైత్తాయ్,

(దివ్యాలఙ్కారలఙ్కృతే) తిరుమేల్‌కట్టి, తిరుత్తొై, తూక్కన్, తూణుడై, త్తూఙ్గుపళిక్కట్టిల్ తుడక్కమాన అలఙ్కారఙ్గళాలే అలఙ్కృతమాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(కస్మింశ్చిత్) - ఆ నగరంలోని ఒకచోట,

(విచిత్రరత్నమయే) - పలు రీతులలోని, ఆశ్చర్యాన్ని కల్గించే రత్నాలు పొదిగిన,

(దివ్యాస్థానమండపే) - అందటికి దర్శనాన్ని అనుగ్రహించే (తిరుమామణి) దివ్యాస్థానమండపంలో,

(దివ్యరత్నస్తంభశతసహస్రకోటిభిరుపశోభితే) - అనేకవేల మణిస్తంభాలతో అలంకరింపబడినదై,

(దివ్యనానారత్నకృతస్థలవిచిత్రితే) - పలు రీతులలోని అప్రాకృత మాణిక్యాలతో నిండిన, ఆశ్చర్యాన్ని కల్గించే స్థలాలతో కూడినదై,

(దివ్యాలంకారాలంకృతే) - దివ్యమైన మేలుకట్టుకు, దివ్యమైన తెరలు, వాటిని మోసే సాధనాలు, స్తంభాలచే ధరింపబడే తూగుటుయ్యెల మంచాలు- మొదలైన అలంకరణలతో అలంకరింపబడినదై,

మూలము

పరితః పతితైః పతమానైః పాదపస్థైశ్చ నానాగన్ధవర్ణై ర్దివ్యపుష్పైః శోభమానై ర్దివ్యపుష్పోపవనై రుపశోభితే,

పరితః = చుట్టూ, పతితైః పతమానైః = రాలిపడినవి, రాలుతున్నవి, పాదపస్థైః + చ = వృక్షాలపై ఉన్నవి, నానాగంధవర్ణైః = పలు సువాసనలను, రంగులను కల్గినవి, అయిన, దివ్యపుష్పైః = దివ్యపుష్పాలతో, శోభమానైః = ప్రకాశిస్తున్న, దివ్య పుష్ప+ ఉపవనైః + ఉపశోభితే = దివ్యాలైన పుష్పోద్యానాలతో శోభిల్లుతున్నది,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(పరితః పతితైః) నాలు దిక్కుక్కళిలుమ్ ఉదిర్న్దు నిఱ్పనవాయ్.

(పతమానైః) విళున్దుకొండు నిఱ్పనవాయ్.

(పాదపస్థైశ్చ) మరఙ్గళిలే నిఱ్పనవాయ్,

(నానాగన్ధవర్ణైః) నానావిధమాయిరుక్కిఱ నాఱ్ఱమెన్న, నిఱమెన్న- ఇవఱ్ఱైయుడైత్తాయ్.

(దివ్యపుష్పైశ్శోభమానైః) ఇప్పడిప్పట్ట దివ్యపుష్పఙ్గళాలే విళఙ్గానిఱ్పనవాయ్.

(దివ్యపుష్పోపవనైరుపశోభితే) ఊరడైయ వళైన్దుకొడునిఱ్కుఱ తిరుత్తోప్పు కళాలే శోభితమాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(పరితః పతితైః) - నాల్గు దిక్కులలోను అంతటా రాలి కిందపడినవై,

(పతమానైః) - ఆకాశంలో కిందకు పడుతూ ఉన్నవై,

(పాదపస్థైశ్చ) - వృక్షాలలో నిలచి ఉన్నవై

(నానాగంధవర్ణైః) -పలు విధాలుగా ఉండే సుగంధాలను, వర్ణాలను కల్గినవైన,

(దివ్యపుష్పైః శోభమానైః) ఇటువంటి దివ్యమైన పుష్పాలతో ప్రకాశిస్తున్న,

(దివ్యపుష్పోద్యానైః ఉపశోభితే) - నగరంలో అంతటా చుట్టూ ఉండే దివ్యమైన ఉద్యానవనాలచే శోభిల్లుతున్నది, ("పుష్పోపవనైః" అని పాఠాంతరం)

మూలము

సఙ్కీర్ణ పారిజాతాది కల్పద్రుమోపశోభితైః అసఙ్కీర్ణైశ్చ కైశ్చిదన్తస్థపుష్ప రత్నాదినిర్మిత దివ్యలీలామణ్టప శతసహస్రోపశోభితైః సర్వదాఽనుభూయమానై రపూర్వవదాశ్చర్యమావహద్భిః క్రీడాశైల శతసహస్రైరలఙ్కృతైఃకైశ్చిన్నారాయణ దివ్యలీలాఽసాధారణైః కైశ్చిత్పద్మవలనాలయా దివ్యలీలాఽసాధారణైః సాధారణైశ్చ కైశ్చిచ్ఛుకశారికామయూర కోకిలాదిభిః కోమళకూజితై రాకులైర్దివ్యోద్యాన శతసహస్రైరావృతే,

సంకీర్ణ పారిజాతాది = ఒకదానితో ఇంకొకటి కలసి ఉండే పారిజాతాలు మొదలైన, కల్పద్రుమ+ఉపశోభితైః = కల్పవృక్షాలతో ప్రకాశిస్తున్నవి, అసంకీర్ణైః + చ కైశ్చిత్= ఒకదానితో ఇంకొకటి కలువకుండా ప్రత్యేకంగా ఉండే మఱికొన్ని కల్పవృక్షాలతోను కూడినవి, అంతఃస్థిత = లోపల ఉండే, పుష్పరత్న+ఆదినిర్మిత = పుష్పాలు, రత్నాలు మొదలైనవానిచే నిర్మింప బడిన, దివ్యలీలామండప శతసహస్ర శోభితైః = దివ్యాలైన వందల వేల లీలామండ పాలతో శోభిల్లుతున్నవి, సర్వదా = ఎల్లప్పుడు, అనుభూయమానైః + అపి = అనుభవింప(దర్శింప) బడుతున్నవి అయినా, అపూర్వవత్ ఆశ్చర్యమ్ ఆవహద్భిః = నూతనంగా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నవి, క్రీడాశైల శతసహస్రైః = వందలవేల క్రీడాపర్వతాలతో, అలంకృతైః = అలంకరింపబడినవి, కైశ్చిత్ నారాయణదివ్యలీలా + అసాధారణైః = నారాయణుని

దివ్యలీలలకొఱకు మాత్రమే ఉన్నవి కొన్ని, కైశ్చిత్ పద్మవనాలయా దివ్యలీలా+ అసాధారణైః = మఱికొన్ని లక్ష్మీదేవి దివ్యలీలలకొఱకు మాత్రమే ఉన్నది, సాధారణైః + చ కైశ్చిత్ = ఇద్దఱికి లీలలకు చెందినవి కొన్ని, కోమల కూజితైః = మృదువుగా ధ్వనించే, శుకశురికా మయూర కోకిలా+ఆదిభిః= చిలుకలు, గోరువంకలు, నెమళ్ళు, కోకికలు మొదలైన వానిచే, ఆకులైః =నిండినవి అయిన, దివ్య+ఉద్యాన శతసహస్రైః + ఆవృతే = దివ్యాలైన, వందలవేల ఉద్యానవనాలతో కూడినది,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సజ్కీర్ణపారిజాతాది కల్పద్రుమోపశోభితైః) పారిజాతమ్, సన్తానమ్, హరిచన్దనమ్ తుడక్కమాన వృక్షవిశేషజ్గళోడు కూడిన సామాన్యకల్పకవృక్షజ్గళాలే శోభితమాయ్,

(అసజ్కీర్ణైశ్చకైశ్చిత్) తన్నిల్‌తాన్ శేర్న్దిరురుక్కై యన్టిక్కే యిరుప్పన శిలవ*నీర్*రాలే.

(అన్తష్టపుష్పరత్నాది నిర్మితదివ్యలీలామణ్డప శతసహస్రకోటిశోభితైః) ఇత్తోప్పుక్కళ్ శమైన్ద పుష్పమణ్డపమ్, మాణిక్యమణ్డపమ్- ఇవ*నీర్*నుడైయ అనేకజ్గళాలే అలజ్కృతజ్గళాయ్.

(సర్వదాఽనుభూయమానైరప్యపూర్వవదాశ్చర్య మావహద్భిః) ఎప్పోతు మనుభవియానిన్ఱాలుమ్, పుతుమైపోలే విస్మయనీయమా యిరుప్పవైకళాయ్,

(క్రీడాశైలశతసహస్రైరలజ్కృతైః) అనేకమాయిరమ్ క్రీడాశైలజ్గళాలే అలజ్కృతజ్గళాయ్.

"కైశ్చిన్నారాయణ దివ్యలీలాసాధారణైః" ఎన్ఱ తుడజ్గి, "సాధారణైశ్చ కైశ్చిత్" ఎన్గిఱతనుటియాక- ఎమ్బెరుమానతాయుమ్, నాయ్చ్చిమారతాయుమ్, ఇరువర్క్కుమ్ పొతువాయుముళ్ళ తిరుత్తోప్పుక్కళాలే,

(శుకశారికామయూర కోకిలాదిభిః) కిళికళ్, అవ*నీర్*ల్ అవాన్తరజాతియాన శారికైకళ్, మయిల్‌కళ్, కుయిల్‌కళ్- ఇవై తొడక్కమాన పక్షికళాలే. అవ*నీర్*ల్ - శుకమాకిఱతు - పైజ్గిళికళ్, శారికైయాకిఱతు- పూవై. ఆదిశబ్దత్తాలే - అన్నమ్ కురుకు తొడక్కమావనై.

(కోమళకూజితైరాకులైః) ఇనియ పేచ్చైయుడైయ పక్షికళాలే ఆకులజ్గళాయుళ్ళ,

(దివ్యోద్యానశతసహస్రకోటిభిరావృతే) ఇప్పడిప్పట్ట అనేకమ్ తోప్పుక్కళాలే శూళ్ప్పట్టిరుప్పతాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(సంకీర్ణపారిజాతాది కల్పద్రుమోపశోభితైః) - పారిజాతం, సంతానం, హరిచందనం, మొదలైన గొప్ప వృక్షాలతో కూడిన సామాన్యకల్పవృక్షాలతో ప్రకాశిస్తున్నదై "తరూపశోభితైః" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై పాఠం.

(అసంకీర్ణైశ్చ కైశ్చిత్)- ఒకదానితో ఇంకొటి సంకీర్ణం కాని మటికొన్ని వృక్షాలతో,

(అంతఃస్థపుష్పరత్నాది దర్శితదివ్యలీలామండప శతసహస్రకోటిశోభితైః) - తోటలలో నిర్మింపబడి ఉండే పుష్పమండపాలు, మాణిక్యమండపాలు- మొదలైన పలు లీలామండపాలతో అలంకరింపబడినవై, "మండపశతసహస్రోపశోభితైః" అని పాఠాంతరం.

(సర్వదా అనుభూయమానైరపి అపూర్వవదాశ్చర్యమ్ ఆవహద్భిః) - ఎల్లప్పుడూ అనుభవిస్తున్నప్పటికీ) ఎప్పటికప్పుడు అపుడే అనుభవిస్తున్నట్లుగా అపూర్వతను, ఆశ్చర్యాన్ని కల్గిస్తూ ఉండేవై,

(క్రీడాశైలశతసహస్రాలంకృతైః) -అనేకవేల క్రీడాపర్వతాలతో అలంకరింపబడినవై,

(కైశ్చిత్ నారాయణదివ్యలీలా అసాధారణైః) - కొన్ని నందనోద్యానవనాలు భగవానుని అందమైన, దివ్యమైన లీలలకోసమే ఉంటాయి.

(కైశ్చిత్ పద్మవనాలయాదివ్యలీలా- అసాధారణైః) -కొన్ని నందనోద్యానాలు లక్ష్మీదేవి మొదలైన దివ్యదేవేరుల అందమైన లీలలకోసమై ఉంటాయి. "పద్మవనాలయా" (తామర తటాకాన్ని నివాసంగా కల్గినది) అని అంటూ లక్ష్మీదేవిని నిర్దేశించడం మిగిలిన దివ్యపత్నులకు ఉపలక్షణం.

(సాధారణశ్చ కైశ్చిత్) - మిగిలిన కొన్ని ఉద్యానవనాలు భగవానునకు, లక్ష్మీదేవికి- ఇరువురికి సాధారణాలై ఉంటాయి.

(శుకశారికామయూరికోకిలాదిభిః) - చిలుకలు, గోరింకలు, నెమళ్ళు, కోకిలలు మొదలైన వానిచే- అని అర్థం. శుకాలు అంటే- పచ్చని చిలుకలు, శారికై- గోరువంకలు. ఆదిశబ్దంద్వారా హంసలు, పిచ్చుకలు మొదలైనవి లక్షింపబడతాయి.

(కోమలకూజితైః ఆకులైః) - తీయని ధ్వనులను చేసే పక్షులతో నిండిన.

(దివ్యోద్యానశతసహస్రకోటిభిరావృతే) - ఇటువంటి నూఱు వేలకోట్ల తోటలతో పరివేష్ఠింపబడి ఉన్నదై,

మూలము

మణిముక్తాప్రవాళ కృతసోపానైః దివ్యామలామృతరసోదకైః దివ్యాణ్డజవరైః, అతిరమణీయ దర్శనైః అతిమనోహర మధురస్వరై రాకులై రన్తస్థముక్తామయ దివ్యక్రీడాస్థానోపశోభితైః దివ్యసౌగన్ధిక వాపీశతసహస్రైః దివ్యరాజహంసావలీ విరాజితై రావృతే, నిరస్తాతిశయానన్దైకరసతయాచ ఆనన్త్యాచ్చ ప్రవిష్టానున్మాద యద్భిః క్రీడోద్దేశైర్విరాజితే,

మణిముక్తా ప్రవాలకృత = మణులు, ముత్యాలు, పగడాలతోకూడిన, సోపానైః = మెట్లను కల్గినవి, దివ్య+అమల+అమృత రసోదకైః = దివ్యాలైన, నిర్మలాలైన, అమృతరసంవంటి నీటిని కల్గినవి, అతి రమణీయ దర్శనైః = మిక్కిలి అందంగా కన్పిస్తున్నది, అతి మనోహర = మిక్కిలి మనోహరమైన, మధురస్వరైః = తీయని ధ్వనులను చేసే, దివ్యాండజవరైః ఆకులైః = దివ్యాలైన పక్షులతో నిండినవి, అంతఃస్థ = లోపల ఉండే, ముక్తామయ = ముత్యాలతో నిండిన, దివ్య క్రీడాస్థాన + ఉపశోభితైః = దివ్యాలైన క్రీడాస్థానాలతో శోభిల్లుతున్నవి, దివ్య రాజహంసావళీ = దివ్యాలైన రాజహంసల గుంపులతో, విరాజితైః = గొప్పగా ప్రకాశిస్తున్నవి, దివ్యసౌగంధిక= దివ్యాలైన సౌగంధిక పుష్పాలను కల, వాపీశత సహస్రైః = వందల వేల బావులతో, ఆవృతే = కూడుకొని ఉన్నది, నిరస్త+అతిశయ= నిరతశయమైన, ఆనంద+ ఏకరసతయా=ఆనందం ఒక్కటే మూర్తీభవించడంచేత, ఆనంత్యాచ్చ = అంతు లేనిది అయినందువల్ల కూడా, ప్రవిష్టాన్ = లోపల ప్రవేశించిన వారిని, ఉన్మాదయద్భిః = మోహాన్ని కల్గించే, క్రీడా+ఉద్దేశైః = క్రీడాస్థానాలతో, విరాజితే = విరాజిల్లుతున్నది,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(మణిముక్తా ప్రవాళకృతసోపానైః) రత్నమ్, ముత్తు, పవళమ్ తుడక్కమానవై కళాలే పణ్ణప్పట్ట పడియెఱుఙ్గుకళై యుడైత్తాయిరుప్పనవాయ్,

(దివ్యామలామృతరసోదకైః) అప్రాకృతమాయ్, నిర్మలమాయ్, అమృతమ్పోలే రసవత్తాన నీర్పరప్పై యుడైయవైయాయ్,

(దివ్యాణ్డజవరైః) అప్రాకృతమాన పక్షిశ్రేష్ఠఙ్కళాలే.

(అతిరమణీయదర్శనైః) కన్నుక్కు అழகియవాయిరుప్పనవాయ్,

(అతిమనోహర మధురస్వరైః) మిక్క మనోహరియాన పేచ్చిలినిమై యుడైయన వాయ్,

(ఆకులైః) ఇవర్*నిర్*రాలే ఆకులమాయిరుప్పనవాయ్,

(అనర్ఘముక్తామయదివ్య క్రీడాస్థానోప శోభితైః) ఉళ్ళే యుణ్డాన ముత్తుక్కళాలే శమైన్ద లీలాస్థానజ్గళాలే శోభితజ్గళాయ్,

(దివ్యసౌగన్ధిక వాపీశతసహస్రైః) అప్రాకృతమాన శెజ్గழுనీరై యుడైత్తాన నీర్ వావికళుడైయ నూఱాయిరజ్గళాలే.

(దివ్యరాజహంసావలీ విరాజితైరావృతే) శుద్ధసత్త్వమయమాన రాజహంస జ్గళినుడైయ ఒழுజుక్కళాలే విళజ్గా నిన్ఱళ్ళ మున్ శొన్నవర్*నిర్*రాలే శూழప్పట్టిరుప్ పాయ్.

(నిరస్తాతిశయానైకరసతయా చ) నిరస్తమాన మికుతియైయుడైత్తాయ్, అనన్దమాయ్, ముడివిల్లైయిలే యిరుక్కిఱ సుఖమాయిరుక్కైయాలుమ్,

(ఆ నన్త్యాచ్చ) ముడివిల్లామైయాలుమ్,

(ప్రవిష్టానున్మాదయద్భిః) రస్యతైయాలే ఉళ్ పుకున్దవర్*కళై ప్పిచ్చేర్*నిర్*రవర్*నిర్*రాన,

(క్రీడోద్దేశైర్విరాజితే) ఇప్పడిప్పట్ట క్రీడాప్రదేశజ్గళాలే విళజ్గానిఱ్ఱాయ్,

ఆంధ్రవివరణం (భావదీపిక)

(మణిముక్తాప్రవాళకృతసోపానైః) - రత్నాలు, ముత్యాలు, పగడాలు మొదలైన వానిచే నిర్మింపబడ్డ అందమైన సోపానాలను కల్గినవై.

(దివ్యామల+అమృతరసోదకైః) - అప్రాకృతమై, లోటు లేనిదై, అమృతం వంటి నీటిప్రవాహాలను కల్గినదై- అని అర్థం. ఈ లీలావిభూతిలో మనం చూచే వస్తువులు కొఅతను కల్గినవై, నశించేదై ఉంటాయి. అక్కడ ఉండే ఇవి అన్నీ అప్రాకృతాలు కనుక దోషరహితాలై, నశించనివై ఉంటాయి- అనే భావం దివ్యశబ్దాన్ని మాటిమాటికి ప్రయోగించడంద్వారా తెల్పుతున్నారు.

(దివ్యాండజవరైః) - అప్రాకృతాలైన గొప్ప పక్షులతో,

(అతిరమణీయదర్శనైః) - కంటికి అందంగా ఉండేవై,

(అతిమనోహరమధురస్వరైః) - చాలా మనస్సును ఆకర్షించే, కంఠధ్వనుల మాధుర్యాన్ని కల్గినవై- అని అర్థం.

(ఆకులైః) - వీటితో నిండి ఉన్నవై, ఈ రెండు పక్షులకు విశేషణాలు. ఇకపై జలప్రదేశాలను వర్ణిస్తున్నారు.

(అంతష్ట ముక్తామయదివ్యక్రీడాస్థానోపశోభితైః) - లోపల గల ముత్యాలతో నిర్మింపబడిన లీలాస్థానాలతో ప్రకాశిస్తున్నవై.

(దివ్యసౌగంధిక వాపీశతసహస్రైః)- అప్రాకృతాలైన ఎట్టి కలువపూలను కల, నీటితో నిండిన వందల వేల దిగుడు బావులతో,

(దివ్యరాజహంసావళీ విరాజితైరావృతే) - శుద్ధసత్త్వమయాలైన రాజహంసల వరుసలతో శోభిల్లుతున్న, పూర్వం తెలుపబడిన బావులతో చుట్టబడి ఉండే,

(నిరస్తాతిశయానందైకరసతయా చ) - తనకు మించి ఇంకొకటి లేనిదై, అనంతమై, అంతు లేని ఆనందాన్ని కల్గినదై ఉండడంవల్లను,

(ఆనంత్యాచ్చ) -అంతు లేనందువల్లను,

(ప్రవిష్టానున్మాదయద్భిః)- భోగ్యతను కల్గి ఉన్నందువల్ల లోపల ప్రవేశించేవారిని చాలా అభినివేశాన్ని పొందించే,

(క్రీడోద్దేశైః విరాజితే) - ఇటువంటి క్రీడాస్థలాలతో శోభిల్లుతున్నదై,

మూలము

తత్ర తత్ర కృతదివ్యపుష్పపర్యఙ్కోపశోభితే, నానాపుష్పాసవాస్వాద మత్తభృఙ్గావలీభిరుద్గీయమాన దివ్యగాన్ధర్వేణాపూరితే, చన్దనాగరుకర్పూర దివ్యపుష్పావగాహి మన్దానిలాసేవ్యమానే, మధ్యే పుష్పసఞ్చయ విచిత్రితే, మహతి దివ్యయోగపర్యఙ్కే, అనంతభోగిని,

తత్ర తత్ర =అక్కడక్కడ, కృతదివ్యపుష్ప పర్యంక= దివ్యాలైన పుష్పాలతో నిర్మింపబడిన శయ్యలతో, ఉపశోభితే = ప్రకాశిస్తున్నది, నానా పుష్ప + ఆసవ = పలు విధాలైన పూలలోని తేనెను, ఆస్వాద = ఆస్వాదించడం చేత, మత్త = మదించిన, భృంగ+ఆవలీభిః = తుమ్మెదల సమూహాలచే, ఉద్గీయ మాన = ఉచ్చైః గానం చేయబడుతున్న, దివ్యగాంధర్వేణ = దివ్యమైన గానంతో, ఆ పూరితే= నిండినది, చందన+అగరు కర్పూర=చందనం, అగరు, కర్పూరం, దివ్యపుష్ప=

దివ్యాలైన పుష్పాలు - అనే వీటిలో, అవగాహి=అవగాహించే (స్పృశిస్తూ వచ్చే), మంద+అనిల= మందమారుతంచే, ఆసేవ్యమానే=సేవింపబడుతున్నది, మధ్యే= మధ్యలో, దివ్యపుష్ప సంచయ విచిత్రితే = దివ్యాలైన పుష్పాల సమూహంతో చిత్రింప బడినది, మహతి= గొప్పదైన, దివ్యయోగపర్యంకే = దివ్యమైన యోగపర్యంకంలో, అనంతభోగిని=అనంతుడనే సర్పంపై,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తత్ర తత్ర కృతదివ్యపుష్పపర్యఙ్కోపశోభితే) అవ్వోవిడజ్గళిలే పణ్ణప్పట్ట పూమ్‌పడుక్కైకళాలే అలజ్కృతమాయ్,

(నానాపుష్పరసాస్వాదమత్తభృఙ్గావళీభి రుద్గీయమాన దివ్యగాన్ధర్వేణాపూరితే) నానావిధమాన పుష్పజ్గళిలుణ్డాన మధువై ప్పానమ్ పణ్ణి, అత్తాలే కళిత్త వణ్డుకళినొళియుజ్గుకళాలే పాడప్పడానిన్ట గాన్ధర్వ విద్యైయాలే నిత్తైన్దిరుప్పతాయ్,

(చన్దనాగరుకర్పూరదివ్యపుష్పావగాహి మన్దానిలాసేవ్యమానే) చన్దనమ్, అకిల్, కర్పూరమ్, పూక్కళ్ - ఇవట్రిలే యుళ్ పుకున్దు, అజ్గుళ్ళ పరిమళజ్గళై క్కొయ్‌తు కొడువరుకిఱ తెన్టలాలే సేవిక్కప్పడుమతాయ్,

(మధ్యే పుష్పసఞ్చయవిచిత్రితే) నడువిల్ విడుపూక్కళాలే విచిత్రితమాయ్,

(మహతి దివ్యభోగపర్యఙ్కే) పెరియతిరుప్పళిక్కట్టిలాయిరుక్కిఱతిలే,

(అనన్తభోగిని) తిరువనన్తాళ్వాన్మేలే.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(తత్ర తత్ర కృతదివ్యపుష్పపర్యంకోపశోభితే) - ఆయా చోట్ల నిర్మింపబడ్డ పూల పడుకలతో అలంకరింపబడినదై,

(నానాపుష్పరసాస్వాదమత్తభృంగావళీభి రుద్గీయమాన దివ్యగాంధర్వేణా పూరితే) -పలు రీతులలోని పూలలోని తేనెలను తాగి, దానివల్ల మత్తెక్కిన తుమ్మెదల సమూహాలచే పాడబడే అందమైన పాటల ధ్వనులతో నిండినదై,

(చందనాగరుకర్పూరదివ్యపుష్పావగాహిమందానిలాసేవ్యమానే) - చందనం, అగరు, కర్పూరం, అందమైన పూలు - అనే వీని లోపల ప్రసరించి, అక్కడ ఉండే సువాసనలను గ్రహించి, వచ్చే మలయమారుతంతో సేవింపబడేదై,

(మధ్యే పుష్పసంచయవిచిత్రితే) - మధ్యలో రాలిన పూలతో ఆశ్చర్యకరంగా ఉన్నదైన- అని అర్థం. ఇకపై గల మూడు ప్రయోగాలు ఒక దానితో ఇంకొకటి అన్వయిస్తున్నాయి.

(మహతి దివ్యయోగపర్యంకే) - గొప్ప, దివ్యమైన యోగపర్యంకంలో

(అనంతభోగిని) - ఆదిశేషునిపై- అని అర్థం. భోగశబ్దం పాముశరీరాన్ని తెల్పుతుంది. "భోగీ" అంటే సర్పం. ఆదిశేషుడనే సర్పంపైన- అని ఇచటి అర్థం.

మూలము

శ్రీమద్వైకుణ్ఠైశ్వర్యాదిదివ్యలోక మాత్మకాన్త్యా విశ్వమాప్యాయయన్త్యా, శేషశేషాశనాది సర్వపరిజనం భగవత స్తత్తదవస్థోచిత పరిచర్యాయా మాజ్ఞాపయన్త్యా, శీలరూపగుణవిలాసాదిభి రాత్మానురూపయా, శ్రియా సహాసీనమ్,

శ్రీమత్ వైకుంఠ + ఐశ్వర్యాది దివ్యలోకం= శ్రీవైకుంఠంలోని సంపదలు, మొదలైన దివ్యలోకాన్ని, విశ్వం=అంతటిని, ఆత్మ కాంత్యా=తన కాంతితో, ఆప్యాయయంత్యా = తృప్తిని పొందిస్తున్నది, శేషశేషాశన+ఆది సర్వపరిజనం = ఆదిశేషుడు, విష్వక్సేనుడు మొదలైన సమస్త పరిజనులను, భగవతః = భగవానుని యొక్క, తత్తత్ + అవస్థా + ఉచిత = ఆ యా సన్నివేశాలకు తగిన, పరిచర్యాయాం= కైంకర్యంలో, ఆజ్ఞాపయంత్యా = నియమిస్తున్నది, శీలగుణ రూపవిలాసాదిభిః= శీలం, కల్యాణ గుణాలు, శృంగార విలాసాలు మొదలైనవానితో, ఆత్మానురూపయా = తనకు తగినది అయిన, శ్రియా సహ = లక్ష్మీదేవితోపాటు, ఆసీనం = వేంచేసి ఉన్నవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇప్పడి యిరుక్కిఱ పడుక్కైయిలే నాయ్చ్చిమారుడన్ కూడి యెళున్దరుళి యిరుక్కుమ్బడి శొల్లుకిఱతు - మేల్.

(శ్రీమద్వైకుణ్ఠైశ్వర్యాది దివ్యలోకమ్) ఇప్పడి యిరుక్కిఱ దివ్యలోకత్తై.

(ఆత్మకాన్త్యా) తన్నుడైయ కాన్తియాలే,

(విశ్వమాప్యాయయన్త్యా) విశ్వత్తైయుమ్ అప్యాయనమ్ పణ్ణువిప్పియానిట్ట కొణ్డు,

(శేషశేషానాది సర్వం పరిజనమ్) తిరువనన్దాళ్వాన్, సేనైముతలియారుళ్ళిట్ట పరిజనమెల్లావ*ర్*తి*ర్*యుమ్,

(భగవత స్తత్తదవస్థోచిత పరిచర్యాయా మాజ్ఞాపయన్త్యా) సర్వేశ్వరనుక్కు అన్ద అవస్థైకళుక్కీడామ్బడియాన కైఙ్కర్యత్తిలే నియమియానిఱ్ఱాళాయ్,

(శీలరూపగుణవిలాసాదిభి రాత్మానురూపయా) శీలగుణోపలక్షితమాన ఆత్మ గుణమెన్న, రూపగుణోపలక్షితమాన సౌన్దర్యాదిగుణమెన్న, విలాసమెన్న- ఇవై తొడక్కమానవ*ర్*తి*ర్*తాలే సర్వేశ్వరనుక్కు సదృశైయాయుళ్ళవళాయ్,

(శ్రియా సహాసీనమ్) ఇప్పడిప్పట్ట పెరియపిరాట్టియారోడే కూడియిరుప్పావాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఈ విధంగా ఉండే పర్యంకంలో లక్ష్మీదేవితోకూడా స్వామి వేంచేసి ఉండే రీతి ఇకపై తెలుపబడుతున్నది.

(శ్రీమద్వైకుంఠైశ్వర్యాదిదివ్యలోకమ్) - ఈ విధమైన సంపదను కల వైకుంఠ మనే దివ్యలోకాన్ని,

(ఆత్మకాంత్యా)- తన కాంతితో,

(విశ్వ మాప్యాయయంత్యా) - అన్నిటికి ఆనందాన్ని కలుగజేస్తున్నది.

(శేషశేషాశనాదిసర్వపరిజనమ్) - ఆదిశేషుడు, భగవానుని శేషప్రసాదాన్ని భుజించడంవల్ల శేషాశనుడనే పేరును పొందిన విష్వక్సేనుడు మొదలైన భక్తపరిజను లను అందఱిని,

(భగవతः తత్తదవస్థోచితపరిచర్యాయా మాజ్ఞాపయంత్యా) - సర్వేశ్వరునకు ఆయా సన్నివేశాలకు తగిన కైంకర్యాలను చేసేటట్లు నియమిస్తున్నదై- అని అర్థం. "తేవిమారావార్ తిరుమకళ్ పూమి యేవ మ*ర్*తి*ర్*తమరర్ ఆట్చెయ్వార్" (తిరువాయ్-8-1-1) (దేవేరులైన లక్ష్మీదేవి, భూదేవి ఆజ్ఞాపించగా మిగిలిన నిత్యసూరులు కైంకర్యం చేస్తారు) అని ఆళ్వార్లుకూడా పలికారు కదా!

(శీలరూపగుణవిలాసాదిభిः ఆత్మానురూపయా) - శీలగుణంతో, ఉపలక్షణ క్రమంలో చెప్పబడ్డ దివ్యాత్మగుణాలు, "రూపగుణ" అని చెప్పబడ్డ సౌందర్యం మొదలైన రూపగుణాలు, విలాసాలు మొదలైనవానితో సర్వేశ్వరునకు చాలా తగినదిగా ఉన్నదైన,

(శ్రియా సహాసీనమ్) - ఇటువంటి లక్ష్మీదేవితో కలసి వేంచేసి ఉన్నవాడు.

మూలము

ప్రత్యగ్రోన్మీలిత సరసిజసదృశనయన యుగళం, స్వచ్ఛనీలజీమూత సఙ్కాశం, అత్యుజ్జ్వలపీతవాససం; స్వయా ప్రభయా అతినిర్మలయా అతి శీతలయా అతికోమలయా స్వచ్ఛయా మాణిక్యాభయా కృత్స్నం జగద్భాస యన్తమ్,

ప్రత్యగ్ర+ఉన్మీలిత = అపుడే వికసించిన, సరసిజసదృశ = తామర పూల వంటి, నయనయుగళం = రెండు నేత్రాలను కలవాడు, స్వచ్ఛనీల జీమూత సంకాశం = అచ్ఛమైన నల్లని మేఘంవంటివాడు, అత్యుజ్జ్వలపీతావాససం = మిక్కిలి గొప్పగా ప్రకాశించే పీతాంబరాన్ని ధరించినవాడు, అతినిర్మలయా=చాలా నిర్మలంగా ఉండేది, అతిశీతలయా = చాలా చల్లగా ఉండేది (అతికోమలయా = చాలా సుకుమారంగా ఉండేది), స్వచ్ఛయా = స్వచ్ఛమైనది, మాణిక్య + ఆభయా= మాణిక్యంవంటిది అయిన, స్వయా ప్రభయా = తన కాంతితో, కృత్స్నం జగత్ = సమస్తలోకాన్ని, భాసయంతమ్ = ప్రకాశింపజేసేవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ప్రత్యగ్రోన్మీలిత సరసిజసదృశనయనయుగళమ్) అప్పోతు అలర్న్ద తామరై పూప్పోలే యిరుక్కిఱ తిరుక్కణ్ణైయుడైయవనై.

(స్వచ్ఛనీలజీమూత సఙ్కాశమ్) తెళిన్ద కాళమేఘమ్పోలే యిరుక్కిఱవనై.

(అత్యుజ్జ్వలపీతవాసనమ్) అఱ పళపళత్త తిరుప్పీతామ్బరత్తై యుడైయవనై.

(స్వయా ప్రభయా) తన్నుడైయతాన కాన్తియాలే.

(అతినిర్మలయా) మికవు మ[illegible]క్కిఱ్ఱు.

(అతిశీతలయా) అఱ క్కుళిర్న్దిరుప్పతాయ్.

(స్వచ్ఛయా) మికవు మచ్చమా యిరుప్పతాయ్,

(మాణిక్యాభయా) మాణిక్యమ్పోలే యిరుక్కిఱ ప్రభైయైయుడైత్తాన తన్‌కాన్తియాలే,

(కృత్స్నం జగద్భాసయన్తమ్) ఎల్లా జగత్తైయుమ్ ప్రకాశిప్పానాయ్,

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ప్రత్యగ్రోన్మీలిత సరసిజసదృశ నయనయుగళమ్) - అపుడే వికసించిన తామరపూలవలె ఉండే రెండు తిరు నేత్రాలను కలవాడు,

(స్వచ్ఛనీలజీమూత సంకాశమ్) - స్వచ్ఛమైన నల్లని మేఘంవలె ఉన్నవాడు.

(అత్యుజ్జ్వలపీతవాససమ్) - చాలా గొప్పగా ప్రకాశించే పీతాంబరాన్ని కలవాడు.

(స్వయా ప్రభయా)- తన కాంతితో- అని అర్థం. ఆకాంతియొక్క గొప్పతనాన్ని ఇకపై తెలుపుతున్నారు. నాల్గు పదాలతో.

(అతినిర్మలయా) - చాలా నిర్మలంగా ఉన్నది ఆ కాంతి.

(అతిశీతలయా)- చాలా చల్లగా ఉన్నది ఆ కాంతి.

(స్వచ్ఛయా) - చాలా స్వచ్ఛంగా ఉన్నది ఆ కాంతి.

(మాణిక్యాభయా) - మాణిక్యంవంటి కాంతిని కల్గినది.

(కృత్స్నం జగత్ భాసయంతమ్) - అటువంటి కాంతితో సమస్తజగత్తును ప్రకాశింపజేసేవాడు. ఇకపై గల పదం భగవానుని లావణ్యమనే రూపశోభను తెల్పుతున్నది.

మూలము

అచిన్త్యదివ్యాద్భుత నిత్యయౌవనస్వభావ లావణ్యమయామృతసాగరమ్, అతిసౌకుమార్యాదీషత్ప్రస్విన్నవదాలక్ష్యమాణ లలాటఫలకదివ్యాలకావలీ విరాజితమ్, ప్రబుద్ధ ముగ్ధాబ్జ చారులోచనం, సవిభ్రమభ్రూలతమ్, ఉజ్జ్వలాధరం, శుచిస్మితం, కోమలగణ్డమ్, ఉన్నసమ్,

అచింత్యదివ్య+అద్భుత = ఇటువంటిది, ఇంతటిది - అని భావించడానికి సాధ్యం కాని, దివ్యమైన ఆశ్చర్యాన్ని కల్గించే, నిత్య = నిత్యమైన, యౌవన = యౌవనాన్ని, స్వభావ = స్వభావంగా కల్గిన, లావణ్య మయ + అమృతసాగరం = (సర్వాంగ శోభ - అనే) లావణ్యమనే అమృతానికి సముద్రం వంటివాడు, అతిసౌకుమార్యాత్ = మిక్కిలి సుకుమారుడు అయినందున, ఈషత్ ప్రస్విన్నవత్ = చిఱుచెమటలు పట్టినట్లుగా, ఆలక్ష్యమాణ= గోచరించే, లలాటఫలక = లలాట ప్రదేశంలోని, దివ్య+అలక+ఆవళీ = దివ్యమైన ముంగురుల సమూహంతో, విరాజితం = ప్రకాశించేవాడు, ప్రబుద్ధ ముగ్ధ = అపుడే వికసించిన, అందమైన,

అంబుజ = పద్మంవలె, చారు = అందమైన, లోచనం = నేత్రాలను కలవాడు, సవిభ్రమభ్రూలతం = విలాసాలతో కూడుకొన్న లతలవంటి కనుబొమ లను కలవాడు, ఉజ్జ్వల+అధరం = గొప్పగా ప్రకాశించే క్రింది పెదవిని కలవాడు, శుచిస్మితం = కపటం లేని చిఱునవ్వును కలవాడు, కోమలగండం = చక్కని కపోలాలను కలవాడు, ఉన్నసమ్ = ఎత్తైన నాసికను కలవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అచిన్త్య) చిన్తయితు మశక్యమాయ్,

(దివ్య) అప్రాకృతమాయ్,

(అద్భుత) మికవుమాశ్చర్యభూతమాయ్,

(నిత్యయౌవనస్వభావ లావణ్యమయామృతసాగరమ్) పోతు శెయ్యాత పడియాన నిత్యయౌవనత్తైయే స్వభావమాకవుడైత్తాయ్, అప్పడికిఱ అమృతత్తుక్కు క్కడలాయ్,

(అతిసౌకుమార్యాదీషత్ప్రస్విన్నవదాలక్ష్యమాణ లలాటఫలకదివ్యాళకావలీ విరాజితమ్) అఱ మెల్లియతాకైయాలే తళిర్ పోలే పురైన్దు తోన్ఱుకిఱ తిరునెన్ఱియిలే అలై యెటికిఱ తిరుక్కుழల్‌కన్ఱైయాలే విళఙ్గినిఱ్ఱానాయ్. 'ప్రబుద్ధ' తుడఙ్గి - 'విరాజిత' మఱుతియాక ఉళ్ళపడఙ్గుక్కు ప్పారుళ్ స్తోత భాష్యత్తిల్ కణ్డుకొళ్ళత్తు.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(అచింత్య) - ఆ లావణ్యం ఎవరికీ "ఇంతటిది"- అని భావించడానికి సాధ్యం కానిది.

(దివ్య)- అప్రాకృతమైనది.

(అద్భుత) - చాలా ఆశ్చర్యకరమైనది.

(నిత్యయౌవనస్వభావలావణ్యామృత విరాజితమ్) - ప్రాకృత శరీరాలకు ఉండే వార్ధక్యంవంటి స్థితులు లేనిదై, ఎల్లప్పుడు యౌవన ప్రాయంలోనే ఉండడాన్ని స్వభావంగా కల్గిన తిరుమేని లావణ్యమనే అమృతానికి సాగరంవలె ఉన్నవానిని - అని భావం. తరువాత ప్రయోగం కేశపాశంయొక్క అందాన్ని వర్ణిస్తున్నది.

(అతిసౌకుమార్యాత్ ఈషత్ ప్రస్విన్నపదాలక్ష్యమాణలలాటఫలక దివ్యాలకావళీ విరాజితమ్) - చాలా సౌకుమార్యాన్ని కల్గి ఉన్నందువల్ల, కొంచెం స్వేదాన్ని కల్గి ఉన్నట్లు కన్పించే లలాటంలో దివ్యమైన, అల్లల్లాడే అలకలతో ప్రకాశించేవానిని,

ఇకపై గల ఏడు పదాలు, ఎనిమిదవ శబ్దసందర్భం భగవత్ యామునులు అనుగ్రహించిన స్తోత్రరత్నంలోని 33వ, 34వ, 35వ శ్లోకాలలోనివి. "వాటి అర్థాన్ని స్తోత్రరత్నవ్యాఖ్యానంలో గమనించాలి" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై తమ వ్యాఖ్యలలో తెలిపారు. వారి స్తోత్రరత్నవ్యాఖ్యానాన్ని అనుసరించి వాటి అర్థం ఇక్కడ తెలుపబడుతున్నది.

"ప్రబుద్ధముగ్ధాంబుజచారులోచనమ్" - అని ప్రారంభించి "ఉన్నసమ్" అనే పదం వరకు "కోళిగైత్తామరై" (తిరువాయ్-9-10-9) అనే పాశురంలో నమ్మాళ్వార్లు అనుగ్రహించిన రీతిలో తిరుముఖంలో ఉండే అవయవాల అందంయొక్క పొందికను అనుభవిస్తున్నారు.

(ప్రబుద్ధ)- భక్తుల కలయిక వల్ల తిరునేత్రాలు బాగా వికసించాయి.

(ముగ్ధ) - కన్నుల అభినవత్వం వీనిచే తెలుపబడింది. "కిఱ్ఱిణి వాయ్‌చ్చెయ్‌ద తామరైప్పూప్పోలే అఱ్ఱణ్ ఇరణ్డుమ్ కొణ్డు" (తిరుప్పావై-22) (మువ్వలతో పోలిన తామరపూలవంటి అందమైన నేత్రాలు రెండిటితో) అనే రీతిలో అపుడే వికసించడం ఆరంభించిన తామరల ఉండే అభినవత్వాన్ని తెలుపుతున్నదని కూడా చెప్పవచ్చు. "పేదుఱు ముకమ్ శెయ్‌దు" (తిరువాయ్-9-9-9) అనే రీతిలో భక్తులతో కలయికవల్ల కల్గిన ఆనందాధిక్యంచేత ఏర్పడిన నూతనమైన అందాన్ని, తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(అంబుజచారులోచనమ్) - తామరలవంటి తిరునేత్రాలను కల్గినవానిని- అని అర్థం. ఇటువంటి తామరను ఉపమానంగా కావడానికి చాలనందున, ఆ తామరపూవు కంటే అందంగా ఉండే ఉపమేయమైన నేత్రాలనే నిర్దేశిస్తున్నారు. "పాపం హరతి యత్ పుంసాం స్మృతం సంకల్పనామయమ్, తత్ పుండరీకనయనం విష్ణోః ద్రక్ష్యామ్యహం ముఖమ్" (విష్ణు.పు.5-17-4) (ఏ తిరుముఖమండలం భావించిన వెంటనే మానవుల పాపాన్ని పోగొడుతున్నదో, ఆశ్రితుల సంకల్పానుసారంగా అమరి ఉన్నది. తామరలవంటి కన్నులను కల్గినదైన విష్ణువుయొక్క ఆ తిరుముఖాన్ని నేను దర్శించబోతున్నాను) అని అక్రూరుడు ఆశపడిన తిరునేత్రాలు కదా!

(సవిభ్రమభ్రూలతమ్) - విభ్రమాన్ని (సొగసును) కల్గిన లతవంటి భ్రూలతలను కల్గినవాడు. "మన్నియ శీర్ మదవన్ కరుప్పు చ్చిలైకొల్ ?" (తిరువాయ్-7-7-4) (స్థిరమైన గుణాలను కల మన్మథుని నల్లని విల్లా ?) అనే రీతిలో భక్తులపట్ల గల ప్రేమ అంతా స్ఫురించేటట్లుగా కొంచెం ఒంగిన కనుబొమలను కలవాడు. "తన్ కైచ్చార్ఙ్గ మదువేపోల్ పురువ వట్ట మళ్గికియ" (నాచ్చి.తిరు.14-6) (తన చేతిలోని శార్ఙ్గంవంటి గుండ్రని కనుబొమలతో అందమైనవాడు) అని గోదాదేవి కూడా భగవానుని శార్ఙ్గమనే వింటిని భగవానుని కనుబొమలకు ఉపమానంగా పల్కింది కదా!

(ఉజ్జ్వలాధరమ్) - మిక్కిలి అందాన్ని కల అధరాన్ని కలవాడు. "వాలియదోర్ కనికొల్ ? వినైయాట్టియేన్ వల్వినైకొల్ ? కోలన్తిరళ్ పవళక్కొళున్దుణ్మకొలో ! అఱియేన్, నీలనెడు ముకిల్పోల్ తిరుమేనియమ్మాన్ తొణ్డైవాయ్ ఏలు తిశైకళెల్లామ్ వన్ద తోన్ఱుమ్ ఎన్ ఇన్నుయిర్క్కే" (తిరువాయ్-7-7-3) (విలక్షణమైన ఒక ఫలమా? పాపిష్ఠిదానను అయిన నేను చేసిన క్రూరపాపమా? అందం పోగుపడిన చిక్కని పగడపు తునకా? ఏమో? తెలియను. నల్లని గొప్ప మేఘంవంటి తిరుమేనును కల స్వామియొక్క దొండపండువంటి అధరాన్ని చూస్తే, అది, దిక్కులన్నిటిలోను నా భోగ్యమైన ప్రాణాలను హరించడంకోసం వచ్చినట్లు తోస్తున్నది) - అని ధానికి ఉపమానంగా ఏదీ నిలువలేదు కనుక, పెక్కింటిని ప్రస్తావించారు కదా, ఆళ్వార్లు.

(శుచిస్మితమ్) - పరిశుద్ధమైన (తెల్లని) మందహాసాన్ని కలవానిని -అని అర్థం. "కోలనఱుమ్ పవళశెమ్ తువర్ వాయినిడై క్కోమలవెళ్ళిముళైప్పోల్ శిలపల్లిలక" (పెరియాళ్వార్ తిరు -1-5-9) అని పెరియాళ్వార్లు, "వెణ్మిన్నుక్కొల్? అట్టి, ఎన్ ఆళియుడుమ్ అణిముత్తఙ్కొలో ?" (తిరువాయ్-7-7-5) (తెల్లని మెఱుపా? కాదు, నా ప్రాణాలను తీసే అందమైన ముత్యమా?) అని నమ్మాళ్వార్లు ఈ మందహాసాన్నిగూర్చి అభినివేశాన్ని పొందారుకదా!

(కోమలగండమ్) - సుకుమారైన, అందమైన కపోలాలను కలవాడు. దర్శించేవారి మనస్సును ఆకర్షిస్తున్నదై, మిక్కిలి సుకుమారాలై ఉంటాయికదా కపోలాలు.

(ఉన్నసమ్) - ఎత్తైన గొప్ప నాసికను కలవాడు. "మాట్టుయర్ కఱ్పకత్తిన్ వళ్లియో! కొళున్దో!" (తిరువాయ్-7-7-2) (స్వర్గలోకంలోని కల్పవృక్షం యోగతీగయా? చిగురా?) అని అంటూ నమ్మాళ్వార్లు అనుభవించారు, ఇతని నాసికాసౌందర్యాన్ని.

మూలము

ఉదగ్రపీనాంసవిలమ్బికుణ్డలాలకావలీ బన్ధుర కమ్బుకన్ధరమ్, ప్రియావతంసోత్పల కర్ణభూషణశ్లథాలకాబన్ధ విమర్దశంసిభి రాజానువిలమ్బిభి శ్చతుర్భిర్భుజై ర్విరాజితమ్, అతికోమళ దివ్యరేఖాలంకృతకృతాతామ్ర కరతలమ్, అతికోమల నఖావళీ విరాజితానురక్తాంగుళీభిరలంకృతమ్, తత్క్షణోన్మీలితపుణ్డరీకసదృశ చరణయుగళమ్,

ఉదగ్రపీన= మిక్కిలి బలిష్ఠంగా ఉండే, అంస = మూపుల (భుజాల) వరకు, విలంబి = వేలాడే, కుండల = మకర కుండలాలతో, అలక+ఆవళీ = ముంగురుల సమూహంతో, బంధుర = అందమైన, కంబుకంధరమ్ = శంఖంవంటి కంఠాన్ని కలవాడు, ప్రియా+అవతంస దివ్యపద్మాల కర్ణాభరణాలైన, ఉత్పల = తామర పూలు, కర్ణభూషణ = కర్ణభూషణాలు, శ్లథ = కొంచెం చెదరిన, అలక+బంధ = కురులముడి- అనే వీటి యొక్క, విమర్దశంసిభిః = ఒత్తిడిని సూచించే, ఆజాను విలంబిభిః = మోకాళ్ళ వరకు వేలాడే, చతుర్భిః భుజైః = నాల్గు భుజాలతో, విరాజితం=ప్రకాశించేవాడు, అతికోమల = మిక్కిలి అందమైన, దివ్యరేఖా + అలంకృత = పద్మం, శంఖం, చక్రం మొదలైన, దివ్యమైన రేఖలచేత అలంకరింప బడిన, ఆతామ్రకరతలం = కొంచెం ఎఱ్ఱగా ఉండే కరతలాలను (అఱచేతులను) కలవాడు, దివ్య+అంగుళీయకైః = అప్రాకృతాలైన అంగుళీయకాలతో, విరాజితం= ప్రకాశించేవాడు, అతి కోమల = మిక్కిలి అందంగా ఉండే, దివ్యగణ + ఆవలీ = దివ్యాలైన గోళ్ళ వరుస లతో, విరాజిత = ప్రకాశించే అతిరక్త + అంగుళీభిః = మిక్కిలి ఎఱ్ఱనివి అయిన చేతుల, వేళ్ళతో, అలంకృతమ్ = అలంకరింపబడినవాడు, తత్ క్షణ+ఉన్మీలిత = ఆ క్షణంలోనే వికసించిన, పుండరీకసదృశ = పుండరీకాల వంటి, చరణ యుగళం= రెండు శ్రీచరణాలను కలవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అతికోమలదివ్యరేఖాలంకృతాతామ్రకరతలమ్) అతికోమళమాయ్- శాల అழகియతాయిరుక్కిఱ దివ్యరేఖై యుణ్డు- తామరై, శఙ్ఖమ్, చక్రమ్, కొడి తుడక్కమాన రేఖైకళ్, అవற்றாలే అలఙ్కృతమాయ్, మికవుమ్ శివన్దిరుక్కిఱ తిరుక్కైత్తలత్తై యుడైయవనాయ్,

(దివ్యాఙ్గుళీయకవిరాజితమ్) తిరువిరలిల్ శాత్తిన అఱుకాழி మోతిరత్తాలే విళఙ్గినాఱ్పోనాయ్,

(అతికోమలనఖావలీవిరాజితమ్) మికవుమ్ సుకుమారమాయిరుక్కిఱ తిరువుకిరొమ్బుగళాలే విళఙ్గానిఱ్ఱానాయ్,

(అనురక్తాఙ్గుళీభిరలఙ్కృతమ్) శివన్ద తిరువిరఱ్ఱ్కాలే విళఙ్గానిఱ్ఱానాయ్,

(తత్క్షణోన్మీలిత పుణ్డరీకసదృశచరణయుగళమ్) అప్పోతలర్న్ద తామరై ప్పూప్పోలే యిరుక్కిఱ ఇరణ్డు తిరువడికళైయుడైయవనాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఉదగ్రపీనాంసవిలంబికుండలాలకావళీ బంధురకంబుకంధరమ్) - ఉన్నతాలై, బలిష్ఠాలైన భుజస్కంధాలవరకు వేలాడే కుండలాలతోను, కేశపాశంతోను మిక్కిలి అందమైనది, మూడు రేఖలను కల్గినది అయిన, శంఖంవంటి కంఠాన్ని కలవాడు.

(ఆజానువిలంబిభిః) - మోకాళ్ళవరకు వేలాడుతున్నవి- అని అర్థం. ఇది పురుషోత్తమలక్షణం కదా!

(ప్రియావతంసోత్పలకర్ణభూషణ శ్లథాలకాబంధవిమర్దశంసిభిః) - లక్ష్మీదేవి కర్ణపుష్పమైన నీలోత్పలాలు, కర్ణభూషణాలు, భగవానుని కొంచెం చెదఱిన ముఖంలోని కేశపాశం- అనే వీని ఒరపిడిని సూచించేవి అయిన,

(చతుర్భిః భుజైః విరాజితమ్)- నాలుగు భుజాలతో ప్రకాశించేవాడు,

(అతికోమలదివ్యరేఖాలంకృత +ఆతామ్రకరతలమ్) - మిక్కిలి మెత్తనివై, చాలా అందమైనవై ఉండే అప్రాకృతాలైన రేఖల రూపంలోని తామరపూవు, శంఖం, చక్రం, కల్పకవృక్షం, ఛత్రం, అంకుశం, వజ్రాయుధం మొదలైనవానిని కరతలంలో కల్గినవాడు.

(దివ్యాంగుళీయక విరాజితమ్) - వేళ్ళలో అలంకరింపబడ్డ "అఱుకాళి"తో (సుదర్శనాంగుళీయకాలతో) ప్రకాశించేవాడు.

(అతికోమలనఖావళీవిరాజితమ్) - మిక్కిలి సుకుమారాలైన గోళ్ళ వరుసలతో వెలిగేవాడు.

(అనురక్తాంగుళీభిః అలంకృతమ్) -ఎఱ్ఱని వేళ్ళతో ప్రకాశించేవాడు.

(తత్క్షణోన్మీలిత పుండరీకసదృశచరణయుగళమ్) - అపుడే వికసించిన తామరపూలవలె ఉండే రెండు శ్రీచరణాలను కలవాడు.

మూలము

అతిమనోహార కిరీటమకుటచూడావతంస మకరకుండలగ్రైవేయక హార కేయూరకటక శ్రీవత్సకౌస్తుభ ముక్తాదామోదరబన్ధన పీతామ్బరకాఞ్చీగుణ నూపురాదిభి రత్యన్తసుఖస్పర్శై ర్దివ్యగన్ధైరూషణై ర్భూషితం, శ్రీమత్యా వైజయన్త్యా వనమాలయా విరాజితం, శఙ్ఖచక్రగదాసి శార్ఙ్గాదిదివ్యాయుధై స్సేవ్యమానమ్,

అత్యంత సుఖస్పర్శైః = మిక్కిలి సుఖాన్ని కల్గించే స్పర్శను కల్గినవి, దివ్యగంధైః= దివ్యమైన సుగంధాన్ని కల్గిన, ఆయిన, అతి మనోహర=మిక్కిలి అందమైన, కిరీట = కిరీటం, మకుట = (ఆ కిరీటంపైన ఉండే) మకుటం, చూడావతంస = చూడా భరణం, కర్ణాభరణం, మకరకుండల= ఆడుచేవ ఆకారంలోని కుండలాలు, గ్రైవేయక = కంఠాభరణం, హార = పలు హారాలు, కేయూర = భుజకీర్తులు, కటక = ముంజేతి వలయాలు, శ్రీవత్స= శ్రీవత్సమనే (తెల్లని) పుట్టుమచ్చ, కౌస్తుభ = కౌస్తుభమనే రత్నం, ముక్తాదామ = ముత్యాల సరాలు, ఉదరబంధన = ఒడ్డాణం, పీతాంబర = పసుపు పచ్చని పట్టుబట్ట, కాంచీగుణ = మొలనూలు, నూపుర=కాలి అందెలు, ఆదిభిః = మొదలైన, భూషణైః = దివ్యభూషణాలతో, భూషితం = అలంకరింపబడిన వాడు, శ్రీమత్యా వైజయంత్యా = అందాన్ని కల్గిన, వైజయంతి - అనే పేరును కల్గిన, వనమాలయా = వనమాలికతో, విరాజితం = ప్రకాశించేవాడు, శంఖ = పాంచజన్యమనే శంఖం, చక్రం = సుదర్శన మనే చక్రం, గద = కామోదకి అనే గద, అసి = నందకమనే ఖడ్గం, శార్ఙ్గ = శార్ఙ్గమనే విల్లు, ఆది = మొదలైన, దివ్య + ఆయుధైః =దివ్యాలైన ఆయుధాలతో, సేవ్యమానం = సేవింపబడేవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(అతిమనోహరకిరీటేత్యాది) కణ్డార్ నెఞ్చు పటియుణ్ణుమ్బడియాన కిరీటాది కళాలే అలఙ్కృతనెన్గిఱతు.

(కిరీటమకుట) కిరీటమెన్న, మకుటమెన్న; అన్దిక్కే, కిరీటమాన మకుటమెన్న,

(చూడా) అతిలే శాన్ఱిన తిరుచ్చూడమెన్న.

(అవతంస) తిరుచ్చెవిమలరెన్న,

(మకరకుణ్డల) తిరుమకరక్కుళై యెన్న,

(గ్రైవేయక) తిరుక్కழుత్తు ప్పణియెన్న,

(హార) తిరుమార్విలే తలైయ చ్చాన్ఱుమ్ తిరువారమెన్న,

(కేయూర) బాహువలయమెన్న,

(కటక) ముస్కైయిల్ శాత్తుమ్ కటకవలయమెన్న,

(శ్రీవత్స) తిరుమార్పిల్ అనితరసాధారణమాన తిరుమఱువెన్న,

(కౌస్తుభ) శ్రీకౌస్తుభమెన్న,

(ముక్తాదామ) తిరుముత్తువడమెన్న,

(ఉదరబన్ధన) తిరువుదరబన్ధనమెన్న,

(పీతామ్బర) కనకచేలమెన్న,

(కాఞ్చీగుణ) అరైనూల్పట్టికైయెన్న,

(నూపుర) తిరుచ్చిలమ్బెన్న,

(ఆదిభిః) ఇవై తొడక్కమాన,

(అత్యన్తసుఖస్పర్శైః) తిరుమేనిక్కు ప్పూత్తొడుమాపోలే స్పర్శిక్కుమ్బోతు సుఖకరమాయిరుప్పనవాయ్,

(దివ్యగన్ధైః) అప్రాకృతమాన పరిమళత్తైయుడైత్తా యిరుప్పనవాయ్,

(భూషణైర్భూషితమ్) ఇప్పడిప్పట్ట దివ్యాభరణాళ్వార్కళాలే అలఙ్కృతనా యిరుప్పానాయ్,

(శ్రీమత్యా వైజయన్త్యా వనమాలయా విరాజితమ్) అళగైయుడైత్తాయ్, వైజయన్తి యెన్నుమ్పేర్ పెఱ్ఱిరుక్కిఱ వనమాలైయాలే విళఙ్గినిఱ్ఱానాయ్,

(శఙ్ఖచక్రగదాసి శార్ఙ్గాదిదివ్యాయుధై స్సేవ్యమానమ్) స్నేహత్తాలే అస్థాన శఙ్కావ్యసనికళాన పఞ్చాయుధమ్ తొడక్కమాన దివ్యాయుధఙ్గళాలే శూழ్న్దిరున్దు ఏత్తప్పడుమవనాయ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(అతిమనోహర.... భూషణైః భూషితమ్) - దర్శించినవారి మనస్సును కొల్లగొట్టే కిరీటం మొదలైన ఆభరణాలతో అలంకరింపబడినవాడు.

(కిరీటమకుట) కిరీటం, మకుటం- అనే రెండు శిరస్సుకు రెండు విధాలైన ఆభరణాలు. లేక, కిరీటమనబడే మకుటం - అని ఒకే ఆభరణంగా కూడా గ్రహించ వచ్చు.

(చూడా) - ఆ శిరస్సు ఆభరణంపై అలంకరింపబడిన "చూడా" అనే ఆభరణం.

(అవతంస) - కర్ణపుష్పాలు -చెవిపూలు- పూల రూపంలోని కర్ణాభరణాలు.

(మకరకుండల) మకరాలనబడే ఆడుచేపల రూపంలోని కుండలాలు.

(గ్రైవేయక) - కంఠాభరణం. (కంటె) కంఠిక-

(హార) - వక్షస్సువరకు వేలాడేటట్లు కంఠంలో అలంకరింపబడిన హారం.

(కేయూర) -బాహువులు- అంగదాలు.

(కటక) - ముంజేతి కంకణాలు.

(శ్రీవత్స) - వేఱెవ్వరికి లేనిది, ఇతనికే చెందినది, వక్షస్సులో ఉండేదైన తెల్లని పుట్టుమచ్చ. శ్వేతరోమావర్తం.

(కౌస్తుభ) - వక్షఃస్థలంలో అలంకరింపబడ్డ నీలమణి. దీనికే కౌస్తుభమనిపేరు.

(ముక్తాదామ) - ముత్యాల హారాలు.

(ఉదరబంధన) - నడుములో అలంకరించిన ఒడ్డాణంవంటి ఉదరబంధం.

(పీతాంబర) - బంగారు వన్నెలోని పీతాంబరం.

(కాంచీగుణ) - నడుములో అలంకరించిన మొలనూలు.

(నూపుర) - కాలి అందెలు.

(ఆదిభిః) - ఇవి మొదలైనవానితో- అని అర్థం. "పలపలవే ఆబరణమ్ పేరుమ్ పలపలవే" (తిరువాయ్-2-5-6) (ఆభరణాలు అనేకం. నామాలు కూడా అనేకం) అని ఆళ్వార్లుకూడా ఆభరణాలు అనేకమని పలికారు కదా!

(అత్యంతసుఖసంస్పర్శైః) - ఈ ఆభరణాలు తిరుమేనిని ఒరసుకొని బాధించేవి కాకుండా, తిరుమేనికి పూవు అలంకరించినట్లుగా చాలా సుఖస్పర్శను కల్గి సుఖాన్ని కల్గించేవిగా ఉంటాయి.

(దివ్యగంధైః)- ఈ ఆభరణాలు అప్రాకృతాలైన గంధాలను కల్గినవై ఉంటాయి.

(భూషణైః భూషితమ్) - ఇటువంటి దివ్యాభరణాలచేత అలంకరింపబడినవాడు. నిత్యసూరులే ఇటువంటి ఆభరణాలుగా రూపొంది ఉంటారు కనుక, వీరిని "దివ్యాభరణాళ్వార్లు" అని వ్యవహరించడం సంప్రదాయం.

(శ్రీమత్యా వైజయంత్యా వనమాలయా విరాజితమ్) - అందాన్ని కల్గినదై, వైజయంతి అనే పేరును కల్గినదైన వనమాలచే ప్రకాశించేవాడు.

(శంఖచక్రగదాసి శార్ఙ్గాది దివ్యాయుధైః సేవ్యమానమ్) - పొంగి పొర్లే ప్రేమవల్ల, ఏవిధమైన కీడు సంభవించే అవకాశం లేని పరమపదంలో కూడా "ఏమి వోని జరుగుతుందో!" అని భయపడి, సదా పోరుకు సిద్ధమై ఉండే శంఖం, చక్రం, గద, ఖడ్గం, శార్ఙ్గమనే విల్లు మొదలైన దివ్యాయుధాల రూపంలోని నిత్యసూరులచే సేవింపబడేవాడు.

మూలము

స్వసఙ్కల్పమాత్రావక్లప్త జగజ్జన్మస్థితి ధ్వంసాదికే శ్రీమతి విష్వక్సేనే న్యస్తసమస్తాత్మైశ్వర్యమ్,

స్వసంకల్పమాత్రేణ = తన సంకల్పమాత్రం తోనే, అవక్లుప్త = నిర్వహింపబడిన, జగత్ = లోకాల యొక్క, జన్మస్థితి ధ్వంస = సృష్టి స్థితిలయలు, ఆదికే = మొదలైనవానిని కల్గినవాడైన, శ్రీమతి విష్వక్సేనే = కైంకర్య లక్ష్మిని కల విష్వక్సేనుల యందు, న్యస్త సమస్త+ఆత్మైశ్వర్యం = అప్పగింప బడిన, తన సమస్తమైన ఐశ్వర్యాన్ని కలవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(సఙ్కల్పమాత్రవక్లప్త జగజ్జన్మస్థితిధ్వంసాదికే) నినైవుమాత్రత్తాలే నిర్వహిక్క ప్పట్ట స్థావరజఙ్గమాత్మకమాన సమస్తవస్తుక్కళినుడైయ ఉత్పత్తిస్థితివినాశఙ్గళెన్న, నియమనాదికళెన్న- ఇవర్‌గళ్ తు యుడైయరాయ్,

(శ్రీమతి విష్వక్సేనే) కైఙ్కర్యలక్ష్మిక్కు ఇట్టు పిఱన్ద సేనైముదలియార్ పక్కలిలే,

(న్యస్తసమస్తాత్మైశ్వర్యమ్) వైక్కప్పట్ట తమ్ముడైయ ఎల్లా నియన్తృత్వయుడై యవనాయుళ్ళవనై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

అనంతరపదప్రయోగంతో నిత్యసూరుల నాయకుడైన విష్వక్సేనుడనబడే సేనైముదలియార్ గొప్పతనాన్ని తెలుపుతున్నారు.

(స్వసంకల్పమాత్ర - అవక్లుప్త జగజ్జన్మస్థితిధ్వంసాదికే) - తలచినంత మాత్రం లోనే స్థావరజంగమరూపమైన అన్ని వస్తువుల సృష్టిస్థితి లయాది కార్యాలను

నిర్వహించ గల్గినవాడు - అని భావం. "జగత్" అనే పదం ద్వారా స్థావర-జంగమ వస్తువుల రూపంలోని, అండం లోపల ఉండే వస్తువులన్నీ ఇక్కడ తెలుపబడుతున్నాయి. అండం, దానికి ముందున్న ప్రకృతి, మహాన్ మొదలైనవానిని సృష్టించే సమష్టిసృష్టి భగవానునకు ఒక్కనికే చెందినది కనుక, "నిత్యముక్తులకు జగద్వ్యాపారం లేదు" అని పలికే బ్రహ్మసూత్రాలతో ఏవిరోధం లేదు. వ్యష్టిసృష్టులను బ్రహ్మాదుల ద్వారా భగవానుడు నిర్వహిస్తాడని భావం. విష్వక్సేనుల మంత్రంలో కూడా "విశ్వసృజే" (లోకాలను సృష్టించే వానికి) అనే పదం ఉన్నది.

(శ్రీమతి విష్వక్సేనే)- కైంకర్యలక్ష్మికోసం పెట్టిపుట్టిన సేనైముదలియార్‌పై- అని అర్థం.

(న్యస్తసమస్త- ఆత్మైశ్వర్యమ్) - తన సమస్తమైన నియమన సంపదను ఉంచిన వానిని- అని అర్థం. స్తోత్రరత్నంలోని 42వ శ్లోకంలో "త్వదీయ భుక్తోజ్ఝిత శేషభోజినా" అనే ఆళవన్దార్‌కూడా విష్వక్సేనుని గొప్పతనాన్ని ఈ విధంగానే తెలిపారు.

మూలము

వైనతేయాదిభి స్స్వభావతో నిరస్తసమస్తసాంసారికస్వభావైః భగవత్పరిచర్యా కరణ యోగ్యై ర్భగవత్పరిచర్యైకభోగై ర్నిత్యసిద్ధైరనన్తై ర్యథాయోగం సేవ్యమానమ్,

స్వభావతః = సహజంగానే, నిరస్త సమస్త సాంసారికస్వభావైః = అన్ని సాంసారికస్వభావాలను తీరినవారు, భగవత్ పరిచర్యాకరణ = భగవానునకు కైంకర్యం చేయడానికి, యోగ్యైః = యోగ్యతను కలవారు, భగవత్ పరిచర్యా + ఏకభోగైః = భగవానుని కైంకర్యం ఒక్కటి మాత్రమే భోగంగా కలవారు, అయిన, వైనతేయాదిభిరపి = గరుత్మంతుడు మొదలైన, అనంతైః = లెక్కలేనంతమంది నిత్యసిద్ధైః = నిత్యసూరులచేత, యథాయోగం = ఆయా స్థితులకు తగినట్లుగా, సేవ్యమానం = సేవింపబడేవాడు,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

పెరియ తిరువడినాయనార్ తుడక్కమాన సూరిపరిషత్తాలే సేవ్యనాయిరుక్కు మెన్నిఅతుమేల్.

(వైనతేయాదిభిః) పెరియతిరువడినాయనార్ తుడక్కమాన పారిషద్యర్, గణనాయకర్ తుడక్కమానవర్‌కళాలే. పారిషద్యరాకిఱార్- గజవక్త్రాదికళ్. గణనాయక రాకిఱార్- కుముదాదికళ్.

(స్వభావతో నిరస్తనమస్తసాంసారికస్వభావైః) ఒరునాళ్వరైయిట్టిక్కే స్వసత్తాబన్ధనమాక ఇట్టియిలే యిరుక్కిఱ సకలసాంసారిక స్వభావత్తైయుడైయరాయ్.

(భగవత్పరిచర్యాకరణయోగ్యైః) ఉడైయవన్ తిరువడికళిలే కైఙ్కర్యమ్ పణ్ణుకైక్కు ఇట్టుప్పిఱన్దవర్కళాయ్,

(భగవత్పరిచర్యైకభోగైః) భగవత్కైఙ్కర్యమొళియ త్తఙ్గళుక్కు ధారకమిట్టియిలే యిరుప్పారాయ్,

(నిత్యసిద్ధైః) ఇప్పడియిరుక్కిఱ నిత్యసూరికళాలే,

(అవన్తైః) ఇన్నతనై యెన్ఱు ముడివిల్లాతవర్కళాలే,

(యథాయోగం సేవ్యమానమ్) నిన్ఱనిలైకళుక్కీడాక సేవిక్కప్పడుమవనై,

ఆంధ్రవివరణం (భావదీపిక)

పెరియ తిరువడి అనబడే గరుడుడు మొదలైన నిత్యసూరుల గోష్ఠిచేత సేవింపబడే రీతిని తరువాత ప్రయోగం ద్వారా తెల్పుతున్నారు.

(వైనతేయాదిభిః) - గరుడాళ్వార్ (పెరియతిరువడి నాయనార్) మొదలైన నిత్యసూరుల సమూహాలచే -అని అర్థం. ఆదిశబ్దంద్వారా ఏనుగు ముఖాన్ని కల్గిన గజముఖుడు, సింహముఖాన్ని కల్గిన సింహాసనుడు మొదలైన పారిషద్యులు, కుముద, కుముదాక్ష, చండ, ప్రచండాది గణనాయకులు మొదలైనవారు తెలుపబడుతున్నారు. ఇక తరువాత గల పదాలు వీరి గొప్పతనాన్ని తెల్పుతున్నాయి.

(స్వభావతో నిరస్తసమస్తసాంసారికస్వభావైః) - ముక్తులవలె ఏనాడూ సంసారసంబంధం లేనివారై, సహజంగానే తీరిన అన్నివిధాలైన సాంసారిక స్వభావాలను కలవారై- నిత్యులైన తాము కల తత్త్వం ఉన్నంతవరకు సంసారులకుండే ఏవిధమైన హేయం లేనివారై,

(భగవత్పరిచర్యైకభోగైః) - భగవత్కైంకర్యం తప్ప, తమను నిలువ గలిగేటట్లు చేసేది ఇంకొకటి లేనివారై,

(నిత్యసిద్ధైః) -ఎల్లప్పుడు ఉండే నిత్యసూరులచే,

(అనన్తైః) -వీరు "ఇంతమంది" అని లెక్కించి పూర్తి కాని సంఖ్యలో ఉంటారని భావం.

(యథాయోగ్యం సేవ్యమానమ్) - భగవానుడు ఉండే సన్నివేశానికి తగినట్లు ఈ నిత్యసూరులచే సేవింపబడేవానిని.

మూలము

ఆత్మభోగేనానుసంహితపరాదికాల దివ్యామలకోమళావలోకనేన విశ్వ మాహ్లాదన్తమ్, ఈషదున్మీలిత ముఖామ్బుజోదర వినిర్గతేన దివ్యానన్దారవిన్ద శోభాజనకేన దివ్యగామ్భీర్యౌదార్య సౌన్దర్య మాధుర్యాద్యనవధిక గుణగణవిభూషి తేన అతిమనోహర దివ్యభావగర్భేణ, దివ్యలీలాలాపామృతేన అఖిలజన హృదయాన్త రాణ్యాపూరయన్తం భగవన్తం నారాయణం ధ్యానయోగేన దృష్ట్వా,

ఆత్మభోగేన = స్వాత్మానుభవంతో, అనుసంహిత= అనుసంధింపబడిన పరాదికాల = పరాదికాల తత్త్వాన్ని కల్గినది, దివ్య+అమల కోమల = దివ్యమైనది, నిర్మలమైనది, అందమైనది, అయిన, అవలోకనేన = కటాక్షంతో, విశ్వమ్ = సమస్తలోకాన్ని, ఆహ్లాదయంతమ్ = సంతోషింప జేసేవాడు, ఈషత్ + ఉన్మీలిత = కొంచెం వికసించిన, ముఖాంబుజ+ ఉదర=ముఖకమలం లోపలనుండి, వినిర్గతేన = వెలువడినది, దివ్య+ఆనన+ అరవింద = దివ్యమైన ముఖపద్మానికి, శోభాజనేన = శోభను కల్గించేది, దివ్య= దివ్యమైన, గాంభీర్య = గాంభీర్యం, ఔదార్య = ఔదార్యం, సౌందర్య = సౌందర్యం, మాధుర్య = మాధుర్యం, ఆది = మొదలైన, అనవధిక = అంతు లేని, గుణగణ = కల్యణ గుణాల సమూహంతో, విభూషితేన = అలంకరింపబడినది, అతిమనోహర= మిక్కిలిగా మనస్సును దోచే, దివ్యభావగర్భేణ = దివ్యమైన భావాలను లోపల కల్గినది అయిన, దివ్య లీలా+ఆలాప+అమృతేన = దివ్యమైన లీలావచనాలనే అమృతంతో, అఖిలజన హృదయాంతరాణి = సమస్త జనుల హృదయాంతరాలను, ఆపూరయంతం = నింపేవాడు అయిన, భగవంతం నారాయణం = భగవానుడైన శ్రీమన్నారాయణుని, ధ్యానయోగేన దృష్ట్వా = మానస సాక్షాత్కారాన్ని పొంది (ధ్యానయోగంతో దర్శించి),

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(ఆత్మభోగేనానుసంహితపరాదికాల దివ్యామలకోమళావలోకనేన) ఇక్క టాక్షమ్ పరార్థమాకవన్తిక్కే కాలతత్త్వ ముళ్ళతనైయుమ్ స్వయమ్ప్రయోజనమాక అనుసన్ధిక్కప్పట్టు, విలక్షణమాయ్, అపరాధజ్ఞనై నినైత్తు క్కలఙ్గుకైయన్తిక్కే సుప్రసన్నసున్దరమాన కటాక్షత్తాలే,

(విశ్వమాహ్లాదయన్తమ్) సమస్తవస్తుక్కళైయుమ్ ఉకప్పిక్కక్కడవనాయ్.

(ఈషదున్మీలితముఖామ్బుజోదరవినిర్గతేన) శిఱితలర్న్ద తిరుముఖత్తామరై యిడై యినిన్ఱుమ్ పుఱప్పట్టిరుప్పతాయ్,

(దివ్యాననారవిన్దశోభాజనకేన) తిరుప్పవళత్తుక్కాభరణమ్ శాత్తినాప్పోలే అళగైయుణ్డాక్కక్కడవతాయ్,

(దివ్యగామ్భీర్యౌదార్య మాధుర్యాద్యనవధిక గుణగణవిభూషితేన) పెరియ ముళక్కమెన్న, అర్థబోధకత్వమెన్న, ఇనిమైయెన్న, ఓజఃప్రసాదాదికళెన్న- ఇవై తుడక్కమాన ఎణ్ణిఱన్ద గుణగణఙ్గళాలే అలఙ్కృతమా యిరుప్పతాయ్,

(అతిమనోహర దివ్యభావగర్భేణ) నెఞ్జై వరుత్తక్కడవతాయ్, దివ్యమాన అభిప్రాయత్తై యుళ్ళేయుడైయతాయ్,

(దివ్యలీలాపామృతేన) హర్షమ్ వళిన్ద శొల్లాకిఱ అమృతత్తాలే,

(అఖిలజన హృదయాన్తరాణ్యాపూరయన్తమ్) ఎల్లారుడైయ నెఞ్జుకళ్ అనవకాశమడైయ నిఱైప్పానాయుళ్ళవనై.

(భగవన్తం నారాయణమ్) ఇప్పడి హేయప్రతిభటమాన కల్యాణ గుణఙ్గళుక్కాకరనాన నారాయణనై,

(ధ్యానయోగేన దృష్ట్వా) మానససాక్షాత్కారమ్ పణ్ణి.

"ధ్యానయోగేన దృష్ట్వా" ఎన్రైయాలే- భక్తియై పుణ్ణినాల్ తత్ఫలమాక వరుమ్ సాక్షాత్కారమ్ శొన్నాప్పోలే యిరానిన్ఱతు. "శరణమనువ్రజేత్" ఎన్ఱ ప్రపత్తి పణ్ణినతు నిష్ఫలమామో? ఎన్నిల్, అన్ఱు, ప్రపత్తిఫలమాన సాక్షాత్కారత్తైయే శొల్లుకిఱతు. ఆనాల్, "ధ్యానయోగేన" ఎన్ఱతు - శెయ్యుమ్బడియెన్? ఎన్నిల్, ధ్యానయోగత్తాలే కాణుమాపోలే కణ్డెన్గిఱతు. "ధ్యానయోగేన దృష్ట్వా" ఎన్ఱు, "ప్రత్యహమామ్మోజ్జీవనాయివ మనుస్మరేత్" ఎన్ఱ శొన్న కాలక్షేపార్థానుసన్ధానన్దాన్ మున్నిట్టి వెళిప్పట్టతాకవుమామ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(ఆత్మభోగేన అనుసంహిత పరాదికాలదివ్యామలకోమలావలోకనేన విశ్వమాహ్లాదయంతమ్) - తన కటాక్షంతో సమస్తచేతనులను సంతోషింపజేసేవానిని- అని సారార్థం.

(ఆత్మభోగేన అనుసంహిత) - ఈ ప్రయోగం అన్ని వస్తువులను ఆనందింప జేయడాన్ని తన ప్రయోజనంగా అనుసంధిస్తున్నాడని తెల్పుతున్నది.

(పరాదికాల) - ఈ పదం - ఈ అనుసంధానం కాలతత్వం ఉన్నంతవరకు కొనసాగుతుంది- అంటే- నిత్యంగా నిలచి ఉంటుంది - అని తెల్పుతున్నది.

(దివ్య) - గొప్పదైనది ఈ కటాక్షం.

(అమల) - చేతనులు చేసే దోషాలను చూచి కాలుష్యాన్ని (కోపాన్ని) పొందని కటాక్షం.

(అవలోకన) ఈ శబ్దం కటాక్షాన్ని నిర్దేశిస్తుంది.

(విశ్వమాహ్లాదయంతమ్) - సమస్తవస్తువులు పూర్వం తెల్పిన కటాక్షంతో ఆనందింపజేసేవానిని- అని భావం. ఇకపై, "ఆపూరయంతమ్" అనే పర్యంతం భగవానుని వాగమృతాన్ని వర్ణిస్తున్నారు.

(ఈషదున్మీలితముఖాంబుజోదర వినిర్గతేన) - మొదట ఈ వాగమృతం వెలువడే చోటును వర్ణిస్తున్నారు. కొంచెం వికసించిన ముఖపద్మం నుండి వెలువడినదై,

(దివ్యాననారవింద శోభాజనకేన) - అందమైన ముఖపద్మానికి, ముఖ్యంగా అధరానికి, ఒకగొప్ప ఆభరణం అలంకరించినట్లుగా అందాన్ని కల్గించగల్గినదై ఈ వాగమృతం ఉన్నది.

(దివ్యగాంభీర్య-ఔదార్య-మాధుర్యాది-అనవధికగుణగణ విభూషితేన) - అందమైన, గంభీరమైన. గొప్ప మేఘధ్వని, అర్థాలను గొప్పగాను స్పష్టం చేసే ఔదార్యం, మధురస్వరం, కృప మొదలైన లెక్కలేనన్ని గుణసమూహాలతో అలంకరింపబడినదై ఉన్నది, ఈ వాగమృతం.

(అతిమనోహరదివ్యభావగాంభీర్యేణ) - మనస్సును మిక్కిలి ఆకర్షించగల్గినదై, అందమైన అర్థాలను కల్గినదై ఉన్నది, ఈ వాగమృతం.

(దివ్యలీలాలాపామృతేన) - ఇటువంటి గొప్ప ఆనందాన్ని కురిపించే వాక్కు అనే అమృతంతో.

(అఖిలజనహృదయాంతరాణి ఆపూరయంతమ్) - అందఱి మనస్సులను పూర్తిగా నిండించేవాడైన,

(భగవంతం నారాయణమ్) - ఈ విధంగా హేయాలకు ప్రతిభటంగాను, కల్యాణగుణాలకు అద్వితీయమైన ఆశ్రయంగాను ఉండేవాడు కనుక "భగవాన్" అనబడే నారాయణుని.

(ధ్యానయోగేన దృష్ట్వా)- మనస్సుతో సాక్షాత్తు దర్శించి- అని అర్థం. "ధ్యానయోగేన దృష్ట్వా" అని అంటూ యోగశబ్దాన్ని నిర్దేశించడం వల్ల భక్తియోగాన్ని అనుష్ఠించి, దాని ఫలంగా మనస్సులో కలిగే సాక్షాత్కారాన్ని తెల్పినట్లు తోస్తున్నదే. మొదటి చూర్ణికలో "శరణ మనువ్రజేత్" అని ప్రపత్తి చేసినట్లుగా చెప్పినదానికి ఉపయోగం లేదా మఱి ! అని అంటే- ఆ విధంగా భావించరాదు. ప్రపత్తిని చేసిన వారికి కూడా భగవానుడు ఆరీతిలో మనస్సులో సాక్షాత్కరిస్తాడు. దానినే ఈ ప్రయోగం తెల్పుతున్నదని చెప్పవచ్చు. "ధ్యానయోగేన" అనేది భక్తియోగంతో మనస్సులో సాక్షాత్తు దర్శించినట్లు - అనే అర్థాన్ని ఇస్తుంది. ఆ రీతిలో కాకుండా రెండవ చూర్ణికలో, తన ఆత్మ ఉజ్జీవించడంకోసం ప్రతిదినం ఈ రీతిలోనే అనుసంధించాలి- అని పల్కిన అనుసంధానం పరిణమించి ప్రత్యక్షసాక్షాత్కారంగా ఫలించే దర్శనాన్ని "ధ్యానయోగేన దృష్ట్వా" అనే ప్రయోగం తెలియజేస్తున్నదని కూడా చెప్పవచ్చు.

మూలము

(తతో) భగవతో నిత్యస్వామ్య మాత్మనో నిత్యదాస్యం చ యథావస్థిత మను సన్ధాయ, "కదాహం భగవన్తం నారాయణం మమ కులనాథం మమ కులదైవతం మమ కులధనం మమ భోగ్యం మమ మాతరం మమ పితరం మమ సర్వం సాక్షాత్కరవాణి చక్షుషా, కదాహం భగవత్పాదామ్బుజద్వయం శిరసా ధారయిష్యామి, కదాహం భగవత్పాదామ్బుజద్వయపరిచర్యాకరణ యోగ్యః తదేకభోగ స్తత్పాదౌ ప్రవేక్ష్యామి, కదాహం భగవత్పాదామ్బుజద్వయ పరిచర్యాశయా నిరస్తమస్తేతర భోగాశః అపగతసమస్తసాంసారికస్వభావః, తత్పాదామ్బుజద్వయం పరిచరిష్యామి, కదా మాం భగవాన్ స్వకీయయాఽతిశీతలయా దృశాఽవలోక్య స్నిగ్ధగమ్భీర మధురయా గిరా పరిచర్యాయా మాజ్ఞాపయిష్యతి" ఇతి భగవత్పరిచర్యాయా మాశాం వర్ధయిత్వా,

తతః = తరువాత, భగవతః = భగవానునియొక్క, నిత్యసామ్యం = నిత్యమైన శేషిత్వాన్ని, ఆత్మనః = తనయొక్క, నిత్యదాస్యం చ = నిత్యమైన శేషత్వాన్ని, యథావస్థితం = యథాతథంగా, అనుసంధాయ = అనుసంధించి, కదా అహం =

ఎపుడు నేను, మమ కులనాథం = నా కులనాథుడు, మమ కులదైవతం = నాకులదైవం, మమ కులధనం = నాకులధనం, మమ భోగ్యం=నాకు భోగ్యభూతుడు, మమ మాతరం = నా తల్లి, మమ పితరం = నా తండ్రి, మమ సర్వం = నాకు సర్వస్వం అయిన, భగవంతం నారాయణం = భగవానుడైన శ్రీమన్నారాయణుని, చక్షుషా సాక్షాత్కరవాణి = నేత్రాలతో దర్శించ గలను?, కదా అహం = ఎపుడు నేను, భగవత్ పాదాంబుజ ద్వయ = భగవానుని పాదపద్మాలు రెండింటిని, పరిచర్యాశయా = సేవించడంలోని ఆశతో, నిరస్తసమస్త + ఇతర భోగాశః = మిగిలిన అన్ని భోగాలపట్ల ఆశ తీరినవాడనై, అపగత సమస్త సాంసారిక స్వభావః = అన్నివిధాలైన సాంసారిక స్వభావాలు తొలగినవాడనై, తత్పాద+అంబుజద్వయం = ఆ భగవానుని శ్రీచరణాలు రెండింటిని, ప్రవేక్ష్యామి= ప్రవేశించగలను (ఆశ్రయించగలను), కదా అహం = నేను ఎపుడు, భగవత్ పాద+ అంబుజద్వయ = భగవానుని శ్రీచరణాలు రెండింటిని, పరిచర్యాకరణ = పరిచర్య చేయడంలో, యోగ్యః = యోగ్యుడనై, తత్ + ఏకభోగః = ఆ కైంకర్యం ఒక్కటి మాత్రమే భోగంగా కలవాడనై, తత్పాదౌ = ఆ భగవానుని పాదాలను రెండింటిని, పరిచరిష్యామి = పరిచర్యచేయగలను, కదా మాం = ఎపుడు నన్ను, భగవాన్ = భగవానుడు, స్వకీయయా = తనయొక్క, అతిశీతలయా = మిక్కిలి చల్లని, దృశా = చూపుతో, అవలోక్య = కటాక్షించి, స్నిగ్ధగంభీర మధురయా = మిక్కిలి గంభీరమైన, మధురమైన, గిరా = మాటతో, పరిచర్యాయాం = (తన) సేవలో, ఆజ్ఞాపయిష్యతి = ఆజ్ఞాపిస్తాడు?, ఇతి = అని, భగవత్ పరిచర్యాయాం = భగవత్కైంకర్యంలో, ఆశాం= ఆశను, వర్ధయిత్వా = పెంపొందించు కొని,

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(భగవతో నిత్యస్వామ్యమాత్మనో నిత్యదాస్యఞ్చ యథావస్థిత మనుసన్ధాయ) ఇరువరుడైయవుమ్ శాస్త్రసిద్ధమాన స్వస్వామిసమ్బన్ధత్తై యుణర్న్దు, ఇని, అన్ద సాక్షాత్కారలాభమాన పేర్‌ర్‌ిల్ మనోరథప్రకారమ్ శొల్లుకిఱతు మేల్ (కదాహ మిత్యాదియాలే).

(కదా) అన్నాళ్ ఎన్నాళెన్ఱు పతఱుకిఱార్.

(అహమ్) అవ్యభిచారియాన ఉపాయమ్ కైపుకున్దు, పేర్‌ర్‌ిల్ పతర్‌ర్‌త్తై యుడైయనాన నాన్.

(భగవన్తం నారాయణమ్) ఆఱియిరుక్కవొణ్ణాతపడియాన గుణజ్ఞశైయుమ్, ప్రాప్తియై యుముడైయవనై.

(మమ నాథమ్) ఎనక్కు వకుత్త శేషియాయుళ్ళవనై.

(మమ కులదైవతమ్) సామాన్యమాయిరుక్కైయన్టిక్కే ఎజ్గళుక్కు కులక్రమాగతనాయుళ్ళవనై.

(మమ కులధనమ్) ఎనక్కు కులక్రమమాక ఆపత్తుక్కు జీవిక్క క్కైముతలాయుళ్ళవనై.

(మమ భోగ్యమ్) ఎనక్కు భోగ్యమానవై.

(మమ మాతరమ్) ఎనక్కు ధారకనుమాయ్, పోషకనుమాయుళ్ళవనై,

(మమ పితరమ్) ఎనక్కు ఉత్పాదకనుమాయ్, హితప్రవర్తకనుమాయుళ్ళవనై.

(మమ సర్వమ్) "మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతి ర్నారాయణ:" ఎన్నుమ్, "త్వ మేవ మాతా చ పితా త్వమేవ" ఎన్నుమ్, "శేలేయ్ కణ్ణియరుమ్" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే అనుక్తమాన సమస్తవస్తుక్కళుమానవనై.

(సాక్షాత్కారవాణి చక్షుషా) ఇప్పోతై మానససాక్షాత్కారమొళియ, "సదా పశ్యన్తి" ఎన్గిఱపడియే "కణ్డుకొణ్డెన్ కణ్ణిణైకళెన్నుక్కొలో కళిక్కునాళ్" ఎన్గిఱార్.

(కథాహం భగవత్పాదామ్బుజద్వయం శిరసా ధారయిష్యామి) 'మదీయ మూర్ధాన మలఙ్కరిష్యతి" ఎన్నుమ్, "తళిర్ పురైయుమ్ తిరువడి యెన్ తలైమేలవే" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే వకుత్త శేషియానవవనుడైయ నిరతిశయభోగ్యమాన తిరువడిత్తామరైకళై నాన్ శిరసా వహిప్పతెన్నో? ఎన్గిఱార్.

(కదాహం భగవత్పాదామ్బుజద్వయవరిచర్యాకరణయోగ్య స్తత్పాదౌ పరిచరిష్యామి) ఇత్తిరువడికళిల్ కైఙ్కర్యమ్ పణ్ణుక్కెక్కు యోగ్యనాయ్ కైఙ్కర్యమ్ పణ్ణవతెన్నుక్కొలో? ఎన్గిఱార్.

(కదాహం భగవత్పాదామ్బుజద్వయ పరిచర్యాశయా నిరస్త సమస్తేతరభోగాశ: అపగతసమస్తసాంసారికస్వభావ: తత్పాదామ్బుజద్వయం ప్రవేక్ష్యామి) సర్వేశ్వరన్ తిరువడికళిలే కైఙ్కర్యరుచియాలే పోక్కడిక్కప్పట్ట పుఱమ్బుళ్ళ విషయఙ్గళాలుణ్డాన భోగశ్రద్ధైయుడైయనాయ్, తన్నడైయే పాటిప్పోన రాగద్వేషాదికళాకిఱ సమస్త సాంసారికస్వభావత్తై యుడైయనాయ్ క్కొణ్డు, నాన్ ఎన్నైక్కు అన్ద పాదామ్బుజద్వయత్తై క్కిట్టువేన్ -ఎన్గిఱార్.

(కదా మాం భగవాన్ స్వకీయయా అతిశీతలయా దృశాఽవలోక్య స్నిగ్ధగమ్భీర మధురయా గిరా పరిచర్యాయా మాజ్ఞాపయిష్యతి) పురుషోత్తమనానవన్ తన్నుడైయ అఱు క్కుళిర్న్ద తిరుక్కణ్గళాలే కటాక్షిత్తు, ముగ్గిజ్గి యినితాన పేచ్చాలే "ముకప్పే కూవి ప్పణికొళ్ళాయ్" ఎన్గిఱపడియే కైజ్కర్యత్తిల్, ఎన్నై యేవప్పుకుకిఱతెప్పోతో?

(ఇతి భగవత్పరిచర్యాయామాశాం వర్ధయిత్వా) ఎన్ను ఇప్పుడైకళిలే భగవత్కైజ్కర్యత్తిల్ ఆశైయై వళర్త్తి.

ఆంధ్రవివరణం (భావదీపిక)

ఇక, "ఆశాం వర్ధయిత్వా" అనే పర్యంతం ఇతడు (జీవుడు) భగవానునకు కైంకర్యం చేయాలి- అనే ఆశను పెంచే రీతిని తెల్పుతున్నారు.

(భగవతో నిత్యసామ్యమ్ ఆత్మనో నిత్యదాస్యం చ యథావస్థిత మను సంధాయ) - "స్యాజ్జీవనేచ్ఛా యది తే స్వపత్తాయాం స్పృహా యది, ఆత్మదాస్యం హరేః స్వామ్యం స్వభావం చ సదా స్మర" (నీ ఉజ్జీవనంలో ఆశ ఉంటే, నీ సత్తపట్ల కోరిక ఉంటే ఆత్మయొక్క భగవద్దాస్యాన్ని, హరియే స్వామి అనే విషయాన్ని స్వభావసిద్ధాలని స్మరించు) అనే రీతిలో విష్ణుతత్త్వశ్లోకం క్రమంలో భగవానుడు ఎల్లప్పుడూ స్వామిగా, జీవాత్మ ఎల్లప్పుడు అతనికి దాసుడుగా సహజంగా ఉండే సంబంధాన్ని గ్రహించి- అని అర్థం. ఇక, ఈ సంబంధం జ్ఞానంవల్ల, పూర్వం తెల్పిన సాక్షాత్కారంవల్ల కలిగే కైంకర్యం చేయాలనే మనోరథం వర్ణింపబడుతున్నది.

(కదా) -"ఆనాడు ఎపుడు వస్తుందో కదా" అని తహతహలాడుతున్నారు.

(అహం) - తప్పి పోలేని ఉపాయమైన భగవానుడు వశమైనందున ప్రాప్యమనే కైంకర్యంలోని తహతహను కల్గిన నేను- అని అర్థం.

(భగవంతం నారాయణమ్) - నేను ఆలస్యాన్ని ఓర్చుకొని, సహించి ఉండలేని రీతిలోని కల్యాణ గుణాలను కల భగవానుడై, నాతో అన్నివిధాలైన సంబంధా లను కల నారాయణుడై ఉన్నాడు కదా.

(మమ నాథమ్) - నాకు ప్రాప్తస్వామియై ఉన్నవాడు కదా.

(మమ కులదైవతమ్) - అందఱికి సామాన్యంగా నాథుడై ఉండడంకాక, "ఎన్నై తన్నై తన్నై" (తిరుప్పల్లాణ్డు-6) (నా తండ్రికి తండ్రికి తండ్రి) అనే రీతిలో మా కులానికి తరతరాలుగా ఉండే దైవమై ఉన్నాడు కదా అతడు.

(మమ కులధనమ్) - మాకులానికి ఆపదలలో సహాయపడే ధనంగా ఉన్నవాడు కదా అతడు.

(మమ భోగ్యమ్) - నాకు భోగ్యుడై ఉండేవాడు కదా అతడు.

(మమ మాతరమ్) - కడుపులో పెట్టుకొనే తల్లివలె నన్ను సృష్టించినవాడై, హితాన్నే చేసినవాడు కదా అతడు.

(మమ పితరమ్) - నన్ను జనింపజేసినవాడై, నాకు హితాన్ని కల్గించేవాడు కదా అతడు.

(మమ సర్వమ్) - **"మాతా పితా భ్రాతా నివాసశ్శరణం సుహృద్గతి ర్నారాయణः"** (తల్లి, తండ్రి, సోదరుడు, నివాసం, మిత్రం, శరణం, గతి నారాయణుడే) అనే సుబాలోపనిషత్తు వాక్యక్రమంలోను, **"త్వమేవ మాతా చ పితా త్వమేవ"** అనే క్రమంలోను, **"శేలేయ్ కణ్ణియరుమ్ పెరుమ్ శెల్వముమ్ నన్ మక్కళుమ్, మేలాత్తాయ్ తన్నైయుమ్ అవరే ఇని యావారే"** (తిరువాయ్-5-1-8) (చేపలవంటి కళ్ళను కల స్త్రీలు, గొప్ప సంపద, సత్సంతానం, ఇంతేకాక, తల్లి, తండ్రి నారాయణుడే, మిగిలినవారంతా అతడే.) అని ఆళ్వార్లు పల్కిన రీతిలో ఇక్కడ చెప్పబడని అన్నివిధాలైన వస్తువులు ఉండేవాడుకదా అతడు.

(సాక్షాత్కరవాణి చక్షుషా) - ఇతः పూర్వం చెప్పబడిన మానస సాక్షాత్కారం వలె కాకుండా, **"తద్విష్ణోः పరమం పదం సదా పశ్యంతి సూరయः, దివీవ చక్షురాతతం, తద్విప్రాసో విపన్యవో జాగృవాంసः సమింధతే విష్ణోర్యత్ పరమం పదమ్"** (ఋక్-అష్టక-1-2-7, సామవేదం- 3-18-2-4) (విష్ణువుయొక్క ఆ పరమపదాన్ని నిత్యసూరులు ఎల్లప్పుడు దర్శిస్తున్నారు. ఆ పరమపదం, అన్నిటిని ప్రకాశింపజేసేవాడు, ఆకాశంలో ఉన్నవాడు, లోకాలకు అన్నిటికి నేత్రమైనవాడు అయిన సూర్యునివలె ప్రకాశాన్ని కల్గినది. విష్ణువుయొక్క ఏ పరమపదం ఉన్నదో, అందులో, మేధావులు, స్తుతించడమే స్వభావంగా కలవారు, జాగరూకులై ఉండేవారైన నిత్యసూరులు ప్రకాశిస్తున్నారు) అనే వేదవాక్యానుసారంగా, **"కణ్డుకొణ్డు ఎన్ కణ్ణినైకళ్ ఎన్దుకొలో కళిక్కుమ్ నాళ్"** (పెరుమాళ్.తిరు-1-1) (దర్శించి నా రెండు నేత్రాలు ఆనందించే దినం ఏనాడో కదా) అని కులశేఖరాళ్వార్లు అనుగ్రహించిన రీతిలో నేను పరమపదాన్ని చేరి, అతనిని నేరుగా దర్శించగలిగేది ఎపుడో కదా !"

(కదాహం భగవత్పాదాంబుజ ద్వయం శిరసా ధారయిష్యామి) - "కదా పునః శంఖరథాంగకల్పక ధ్వజారవిందాంకుశవజ్రలాంఛనమ్, త్రివిక్రమ ! త్వచ్చరణాంబుజ ద్వయం మదీయ మూర్ధాన మలంకరిష్యతి" (స్తోత్రరత్న-31) ((త్రివిక్రమా ! శంఖం, చక్రం, కల్పవృక్షం, ధ్వజం, పద్మం, అంకుశం, వజ్రం- అనే వీటి చిహ్నాలతో అంకితమైన నీ చరణాంబుజయుగాన్ని నా తల ఎపుడోకదా వహిస్తుంది?) అని, "తళిర్పురైయుమ్ తిరువడి ఎన్ తలైమేలవే" (తిరు-నెడు-1) (చిగురుటాకు వంటి శ్రీపాదం నా తలపై ఉండాలి) అని పలికే రీతిలో నా స్వరూపానికి తగిన శేషియొక్క అంతు లేని భోగ్యతను కల శ్రీచరణపద్మాలను నేను తలతో వహించడం ఎపుడో ఏనాడో కదా !

(కదాహం భగవత్పాదాంబుజద్వయపరిచర్యాశయా విరస్తసమస్తేతరభోగాశః అపగతసమస్తసాంసారికస్వభావః తత్పాదాంబుజద్వయం ప్రవేక్ష్యామి) - సర్వేశ్వరుని శ్రీచరణాలలో చేసే కైంకర్యరుచి విషయంలో గల ఆశచేత అన్యవిషయాలను అనుభవించాలనే ఆశ తొలగినవాడనై, రాగం (హేయవిషయాలలోని ఆశ), ద్వేషం (మంచి విషయాలపట్ల వ్యతిరేకభావం) మొదలైన అన్ని విధాలైన లౌకిక (సాంసారిక) స్వభావాలు తమకుతామే తొలగినవాడనై, నేను ఎపుడు ఆ శ్రీచరణపద్మాలను పొందగలను?

(కదా మాం భగవాన్ స్వకీయయా అతిశీతలయా దృశా అవలోక్య స్నిగ్ధగంభీర మధురయా గిరా పరిచర్యాయామ్ ఆజ్ఞాపయిష్యతి) - పరమపురుషుడు తన చల్లని తిరునేత్రాలతో కటాక్షించి, ప్రేమను కల్గినది, గంభీరమైనది, మధురమైనది అయిన వాక్కుతో "ముకప్పే కూవి ప్పణికొళ్ళాయ్" (తిరువాయ్-8-5-7) (సమక్షంలో పిలిచి కైంకర్యాన్ని గ్రహించు) అనే రీతిలో కైంకర్యంలో నన్ను నియమించడం ఎపుడో కదా!

(ఇతి భగవత్ పరిచర్యాయా మాశాం వర్ధయిత్వా) - అని ఈ రీతిలో భగవత్కైంకర్యంలో ఆశను వృద్ధి చేసికొని,

మూలము

తయైవాశయా తత్ప్రసాదోపబృంహితయా భగవన్త ముపేత్య దూరాదేవ భగవన్తం శేషభోగే శ్రియా సహాసీనం వైనతేయాదిభి స్సేవ్యమానం "సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః" ఇతి ప్రణమ్యోత్థాయోత్థాయ, పునః

పునః ప్రణమ్య, అత్యన్తసాధ్వస వినయావనతో భూత్వా, భగవత్పారిషదగణ నాయకై ర్ద్వారపాలైః, కృపయా స్నేహగర్భయా దృశాఽవలోకిత, స్సమ్యగభివన్దితైః తైస్తైరేవాను మతో భూత్వా, భగవన్త ముపేత్య శ్రీమతా మూలమన్త్రేణ (భగవన్) మామైకాన్తి కాత్యన్తిక పరిచర్యాకరణాయ పరిగృహ్ణీష్వేతి యాచమానః, ప్రణమ్యాత్మానం భగవతే నివేదయేత్.

తత్ప్రసాద= ఆ భగవానుని అనుగ్రహం చేత, ఉపబృంహితయా= వృద్ధిపొందింపబడిన, తయా+ఏవ ఆశయా = ఆ ఆశతోనే, భగవంతమ్ = భగవానుని, ఉపేత్య = దరిచేరి, శేషభోగే = ఆదిశేషుని శరీరంపై, శ్రియా సహ=లక్ష్మీదేవితోపాటు, ఆసీనం = వేంచేసి ఉన్నవాడు, వైనతేయాదిభిః = గరుడుడు మొదలైనవారిచేత, సేవ్యమానం= సేవింపబడుతున్నవాడు అయిన, భగవంతం = భగవానుని, "సమస్త పరివారాయ శ్రీమతే నారాయణాయ నమః" = సమస్త పరిజనులతో కూడుకొని ఉండే శ్రీమన్నా రాయణునకు నమస్కారం, ఇతి= అని, దూరాత్ + ఏవ = దూరంనుండే, ప్రణమ్య= ప్రణమిల్లి, ఉత్థాయ ఉత్థాయ = మాటిమాటికి (ప్రణమిల్లి) పైకిలేచి, పునః పునః ప్రణమ్య = మళ్ళీ మళ్ళీ నమస్కరించి, అత్యంతసాధ్వస = మిక్కిలి జంకుతో, వినయ = వినయంతో, అవనతః భూత్వా = నమస్కరించినవాడై, భగవత్ పారిషద గణనాయకైః = భగవానుని సభలో ఉండే గణనాధులచే, ద్వారపాలైఃద్వార పాలకులచే, కృపయా = కృపతో, స్నేహగర్భయా = స్నేహపూర్వకమైన, దృశా = చూపుతో, అవలోకితః = కటాక్షింప బడినవాడై, సమ్యక్ + అభివందితైః = చక్కగా నమస్కరింపబడిన, తైః తైఃఏవ= ఆయా గణనాథులు, ద్వారపాలకులు మొదలైనవారిచేతనే, అనుమతః = అనుమతింపబడినవాడై, భగవంతమ్ ఉపేత్య= భగవానుని దరిచేరి, శ్రీమతా మూలమంత్రేణ = అష్టాక్షరీమహామంత్రంతో, ఐకాంతిక = అనన్యమైన, ఆత్యంతిక= అంతం లేని, పరిచర్యాకరణాయ= కైంకర్యం చేయడంకోసం, మాం = నన్ను, పరిగృహ్ణీష్వ = స్వీకరించు, ఇతి యాచ మానః = అని యాచించేవాడై, ఆత్మానం= తనను, భగవతే = భగవానునకు, నివేదయేత్ = సమర్పించుకోవాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

(తయైవాశయా తత్ప్రసాదోపబృంహితయా భగవన్తముపేత్య) భగవత్ప్రసా దత్తాలే మేన్మేలన క్కరై పురణ్డు పెరుకి వరుకిఱ అన్ద ఆశైయోడేకూడ సర్వేశ్వరనై క్కిట్టి.

(దూరాదేవ భగవన్తం శేషభోగే శ్రియా సహాసీనమిత్యాది) "దూరాదేవ-ప్రణమ్య" ఎన్న మేలే అన్వయమ్. తిరువనన్దాళ్వాన్ మడియిలే పెరియపిరాట్టి యారోడేకూడ ఇరుప్పానాయ్, పెరియతిరువడినాయనార్ తొడక్కమాన నిత్యసూరి కళాల్ సదా సేవ్యమాననాయిరుక్కిఱ భగవానై. "సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః" ఎన్న దూరత్తిలే దెణ్డనిట్టు విళువతెళువతాయ్, పిన్నైయు మాదరాతిశయత్తాలే పలకాల్ దెణ్డనిట్టు.

(అత్యన్తసాధ్వసేత్యాది) మికపుముణ్డాన ఉళ్ళచ్చత్తాలే పుడవై యొతుక్కువతు, వాయై పుత్తైప్పతాయ్కొణ్డు తలైశాయ్త్తు, భగవానుడైయ పారిషదత్తిరువోలక్కత్తిలవర్కళ్, గణనాయకర్, పడైత్తలైవర్, తిరువాశల్ కాప్పార్ - ఇవర్కళాలే స్నేహత్తై ప్పాతిన్దు కొణ్డిరుక్కిఱ కృపైయాలే పార్క్కప్పట్టు,

(సమ్యగభివన్దితైః తైస్తైరేవానుమతో భూత్వా భగవన్త ముపేత్య శ్రీమతా మూలమన్త్రేణ, భగవన్! మామైకాన్తికాత్యన్తికపరిచర్యాకరణాయ పరిగృహ్ణీష్వేతి యాచమానః ప్రణమ్యాత్మానం భగవతే నివేదయేత్) బుద్ధిపూర్వకమాక దెణ్డనిడప్పట్టిక్కిఱవవర్ కళాలే అనుమతనాయ్క్కొణ్డు, శ్రీవైకుణ్ఠనాథనరుకే శెన్ఱు, పెరియతిరుమన్త్రత్తాలే "అడియేనై అనన్యపరనాక్కి, నిరవధికమాన కైఙ్కర్యత్తిన్ పారుట్టు కొణ్డరుళ వేణు" మెన్ఱు ప్రార్థియానిత్తిఱ తన్నై ఎమ్పెరుమానుక్కు సమర్పిక్కక్కడవన్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

(తయైవాశయా తత్ ప్రసాదోపబృంహితయా భగవంత ముపేత్య) - భగవానుని అనుగ్రహంవల్ల ఇంకా ఇంకా పెల్లుబికి ప్రవహించే ఆ ఆశతోపాటు అతని దరిచేరి.

(దూరాదేవ భగవంతం శేషభోగే శ్రియా సహాసీనం ప్రణమ్య)- "దూరాదేవ" అనే పదం ఈ ప్రయోగం చివరలో ఉండే "ప్రణమ్య" అనే పదంతో అన్వయిస్తుంది. "దూరం నుండే ప్రణమిల్లి" - అని అర్థం. ఎవరిని ఏవిధంగా నమస్కరించడం? అని అనే విషయాన్ని మిగిలిన పదాలు వివరిస్తున్నాయి. నమస్కరించడం ఎవరిని? అని అంటే-

(భగవంతం శేషభోగే శ్రియా సహాసీనమ్) - ఆదిశేషుని ఒడిలో లక్ష్మీదేవితో పాటు వేంచేసి ఉన్నవాడై, పెరియ తిరువడి అనే గరుడుడు మొదలైన నిత్యసూరులచే ఎల్లప్పుడు సేవింపబడే భగవానుని- అని అర్థం. ఏవిధంగా నమస్కరించడం? అని అంటే-

(సమస్తపరివారాయ శ్రీమతే నారాయణాయ నమః- ఇతి ప్రణమ్య ఉత్థాయ ఉత్థాయ పునః పునః ప్రణమ్య) - "అందఱు పరిజనాలతో కూడిన శ్రీమన్నారాయణునకు నమస్కారం" అని దూరంనుండే దండం పెట్టి, దానికి పిమ్మట భగవానుని సమీపించే వరకు మాటిమాటికి ఆదారాతిశయంతో ప్రణమిల్లుతూ సమీపించి,

(అత్యంతసాధ్వసవినయావనతో భూత్వా భగవత్పారిషదగణనాయకైః ద్వారపాలైః కృపయా స్నేహగర్భయా దృశ్యాఽవలోకితో భూత్వా) - మిక్కిలిగా కల్గిన మనస్సులోని భయంచేత వస్త్రాలను ముడిచి పట్టుకోవడం, నోటిని చేతితో మూసికోవడం మొదలైనవానిని చేస్తూ తలవంచి, భగవానుని పారిషత్ సమూహానికి చెందినవారు, గణనాయకులనే సేనాధిపతులు, ద్వారపాలకులనే వాకిలిని కాచేవారు మొదలైనవారిచే ప్రేమపూర్వకమైన కరుణాకటాక్షాలతో కటాక్షింపబడి,

(సమ్యక్ అభివందితైః తైరేవానుమతో భూత్వా భగవంత ముపేత్య, శ్రీమతా మూలమంత్రేణ "భగవన్! మామ్ ఐకాంతిక- ఆత్యంతిక పరిచర్యాకరణాయ పరిగృహ్ణీష్వ" ఇతి యాచమానః ప్రణమ్య ఆత్మానం భగవతో నివేదయేత్) - (తనచే) మనఃపూర్వకంగా నమస్కరింపబడిన వారిచే అనుమతింపబడి, శ్రీవైకుంఠనాథుని వద్దకు చేరి, పెరియ తిరుమంత్రమనే అష్టాక్షరీ మహామంత్రాన్ని అనుసంధించి, "భగవన్! నన్ను వేఱు దేనిలోను అభినివేశాన్ని పొందకుండా ఉండేటట్లుగా చేసి, కాలం అంతా అవధిలేని నీ కైంకర్యాన్ని చేయడంకోసం నన్ను వినియోగించుకోవాలి" అని ప్రార్థించేవాడై నమస్కరించి తనను భగవానునివద్ద సమర్పించుకోవాలి.

మూలము

4. తతో భగవతా స్వయమేవ ఆత్మసంజీవనేనామర్యాదశీలవతాఽతిప్రేమాన్వితేనావలోకనేనావలోక్య సర్వదేశ సర్వకాల సర్వావస్థోచితాత్యన్తశేషభావాయ స్వీకృతోఽనుజ్ఞాత శ్చాత్యన్తసాధ్వస వినయావనతః కిఙ్కర్వాణః కృతాఞ్జలిపుటో భగవన్త ముపాసీత.

తతః = అనంతరం, భగవతం = భగవానునిచే, స్వయమేవ = స్వయంగానే, ఆత్మసంజీవనేన = ఆత్మను తరింపజేసేది, అమర్యాద శీలవతా = అవధిలేని శీల గుణాన్ని కల్గినది, అతిప్రేమాన్వితేన = మిక్కిలి ప్రేమతోకూడినది, అయిన, అవలోకనేన = కటాక్షంతో, అవలోక్య = చూచి, సర్వదేశసర్వకాల సర్వావస్థా + ఉచిత = అన్ని ప్రదేశాలలో, అన్ని సమయాలలో, అన్ని సన్నివేశాలలో తగిన, అత్యంతశేష

భావాయ= అత్యంత దాస్యాన్ని చేయడం కోసం, స్వీకృతః = స్వీకరింపబడినవాడై, అనుజ్ఞాతః + చ = ఆ కైంకర్యాన్ని చేయడానికి అనుమతింపబడినవాడై, అత్యంత సాధ్వసవినయ = మిక్కిలి జంకుతో, వినయంతో, అవనతః = వంగినవాడై, కింకుర్వాణ = కైంకర్యాన్ని చేస్తూ, కృతాంజలిపుటః = అంజలి చేసేవాడై, భగవంతం ఉపాసీత = భగవానుని సేవించాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

ఇని మేల్, ఇప్పడిప్రార్థనానుగుణమాక అఙ్గీకృతనాయ్, కైఙ్కర్యమ్ పణ్ణిక్కొణ్డిరుప్పా నెన్గిఱతు - (తతో భగవతేత్యాదియాలే)

(తతః) ఆత్మసమర్పణమ్ పణ్ణిన అనన్తరమ్,

(భగవతా) పురుషోత్తమనాలే,

(స్వయమేవ) ఇని ఇవనపేక్షితప్రపడిత్తానే,

(ఆత్మసఞ్జీవనేనామర్యాద శీలవతాతిప్రేమాన్వితేనావలోకేన) ఆత్మసముజ్జీవన హేతువాన పార్వైయాలే,

(అవలోక్య) కటాక్షిత్తు,

(సర్వదేశ సర్వకాల సర్వావస్థోచితాత్యన్తశేషభావాయ) ఎల్లా దేశత్తిలుమ్, ఎల్లాక్కాలత్తిలుమ్, ఎల్లా అవస్థైకళిలుమ్ ఉచితమాన ముడివిల్లాత శేషభావత్తిన్‌ప్పె రుట్టు.

(స్వీకృతోఽనుజ్ఞాతశ్చ) అఙ్గీకరిక్కప్పట్టనాయుమ్, అనుమతిపణ్ణప్పట్టవ నాయుఙ్గొణ్డు.

(అత్యన్తసాధ్వస వినయావనతః) మికవు ముళ్ళచ్చత్తాలుమ్, ఒడుక్కత్తాలుమ్ తలై శాయ్త్తు.

(కిఙ్కుర్వాణః) కిఙ్కరనాయిరున్దుకొణ్డు,

(కృతాఞ్జలిపుటః) స్వరూపానురూపమాన అఞ్జలియై ప్పణ్ణిక్కొణ్డు,

(భగవన్తముపాసీత) "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" ఎన్గిఱపడియే శ్రీవైకుణ్ఠనాథనుడైయ జ్ఞానశక్త్యాదిగుణఙ్గళై అనుసన్ధిత్తు, "ఏతత్సామ గాయన్నాస్తే" ఎన్ఱుమ్, "అడియరోడిరున్దమై" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే సేవిత్తిరు ప్పాన్ -ఎన్గిఱార్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

4. నాల్గవ చూర్ణిక

అవతారిక :- ముందు ప్రార్థించిన రీతిలో భగవానునిచే స్వీకరింపబడినవాడై, కైంకర్యాన్ని చేస్తూ ఉండాలి- అని ఇందులో తెలుపబడుతున్నది.

వ్యాఖ్యానమ్ - **(తతః)** - గడచిన చూర్ణికలో తెలుపబడిన ప్రకారం తనను సమర్పించిన తరువాత,

(భగవతా) -పరమపురుషునిచే,

(స్వయమేవ) - ఇతడు వేడిన రీతిలో,

(ఆత్మసంజీవనేన అవలోకనేన)- ఆత్మను ఉజ్జీవింపజేసే కటాక్షంతో- అని అర్థం. ఈ రెండు పదాలకు మధ్య **"అమర్యాదశీలవతా అతిప్రేమాన్వితేన"** (అంతు లేని శీలగుణాన్ని కల్గినదై, మిక్కిలి ప్రేమతో కూడినదైన) అనే రెండు పదాలు పాఠాంతరంగా కన్పిస్తున్నాయి. అవి వ్యాఖ్యానంలో వివరింపబడలేదు.

(అవలోక్య) - కటాక్షించి,

(సర్వదేశ -సర్వకాల- సర్వావస్థోచిత-అత్యంతశేషభావాయ) - అన్ని దేశాలలో అన్ని కాలాలలో అన్ని స్థితులలోను తగిన అంతు లేని శేషత్వంకోసం (కైంకర్యాన్ని చేయడంకోసం)

(స్వీకృతః అనుజ్ఞాతశ్చ) - స్వీకరింపబడినవాడై, అనుమతింపబడినవాడై,

(అత్యంతసాధ్వసవినయావనతః) - మిక్కిలిగా కల్గిన భయంచేత చేతితో నోటిని మూసికొంటూ, వినయంతో కొంచెం వంగినవాడై- అని అర్థం. ఇతఃపూర్వమే ప్రయోగింపబడ్డ ఈ రెండు పదాలు ఇక్కడ మళ్ళీ వ్యాఖ్యానింపబడలేదు.

(కింకుర్వాణః కృతాంజలిపుటః) - స్వరూపానికి తగినదైన అంజలిని చేస్తూ,

(భగవంతముపాసీత) - **"సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా"** (తైత్తి-ఆనంద-1-2) (ముక్తుడు అన్ని కల్యాణగుణాలను సర్వజ్ఞుడైన బ్రహ్మతో కలసి అనుభవిస్తున్నాడు.) అనే రీతిలో శ్రీవైకుంఠనాథుని జ్ఞానం, శక్తి మొదలైన కల్యాణగుణాలను అనుభవించి **"ఏతత్ సామగాయన్నాస్తే"** (ముక్తుడు ఈ సామాన్ని గానం చేస్తూ ఉంటాడు) ప్రమాణప్రకారం అనే రీతిలో సామగానం చేస్తూ, **"అన్దమిల్ పేరిన్బత్తు అడియరోడు ఇరున్దమై"** (తిరువాయ్-10-9-11) (అంతు లేని

మహానందాన్ని కల భగవానుని భక్తులతో కలసి ఉండడాన్ని) అని నమ్మాళ్వార్లు అనుగ్రహించిన రీతిలో భగవానుని సేవించాలి- అని అంటున్నారు.

మూలము

5. తతశ్చానుభూయమానభావవిశేషః, నిరతిశయప్రీత్యా అన్యత్ కిఞ్చిత్కర్తుం ద్రష్టుం స్మర్తుమశక్తః, పునరపి శేషభావమేవ యాచమానో భగవన్తమే వావిచ్ఛిన్న స్రోతోరూపేణావలోకనేనావలోకయన్నాసీత.

తతః చ = ఆ పిమ్మట, అనుభూయమాన = అనుభవింపబడుతున్న, భావవిశేషః = భగవానుని రక్షకత్వాదివిశిష్టభావాలను కలవాడై (లేక, అపహత పాప్మత్వాది గుణాష్టకాన్ని అనుభవించేవాడై), నిరతిశయప్రీత్యా = అంతులేని గొప్ప ఆనందంతో, అన్యత్ కించిత్ కర్తుం = వేఱొకటి దేనినీ చేయడానికి గాని, ద్రష్టుం = దర్శించడానికి గాని, స్మర్తుం = స్మరించడానికిగాని, అశక్తః = శక్తిలేని వాడై, పునః అపి = మళ్ళీ మళ్ళీ, శేషభావమేవ = శేషవృత్తినే, యాచమానః = ప్రార్థించేవాడై, భగవంతమ్ ఏవ = భగవానునే, అవిచ్ఛిన్న = నిరంతరమైన, స్రోతో రూపేణ = ధారారూపమైన, అవలోకనేన = దర్శనంతో, అవలోకయన్ ఆసీత = దర్శిస్తూ ఉండాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనుభవజనితప్రీతిప్రకర్షత్తాలే వేఱొన్నుక్కు ఆళాకాతపడి సదా దర్శనమ్ పణ్ణిక్కొండిరుప్పానెన్గిఱతు. (తతశ్చేత్యాదియాలే)

(తతశ్చ) పిన్నైయుమ్.

(అనుభూయమానభావవిశేషః) అనుభవిక్కప్పడానిఱ్కిఱ సర్వేశ్వరనుడైయ రక్షకత్వాది స్వభావవిశేషత్తైయుడైయేనాయ్ క్కొండ్రెన్నుతల్. అన్నియే, "తద్భావభావ మాపన్నః" ఎన్గిఱపడియే భగవత్స్వభావమాన అపహతపాప్మత్వాదిగుణాష్టకత్తై అనుభవిత్తుక్కొండిరుక్కుమవనాయ్- ఎన్నుమామ్.

(నిరతిశయప్రీత్యా) తన్నోపాతి పుఱమ్బిల్ మికుతి యిల్లై యెన్నుమ్బడియాన ప్రీతియాలే,

(అన్యత్కిఞ్చిత్కర్తుంద్రష్టుం స్మర్తుమశక్తః) "ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కిఞ్చన" ఎన్ఱు పిరాట్టి, ప్రీతిప్రకర్షమ్ మిడఱు పిడిక్క ప్పేశాతిరున్దాప్పోలే, ఆనన్దాతిశయత్తాలే వేఱొన్ఱై ప్పణ్ణుతల్, నినైత్తల్ పార్త్తల్ శెయ్యమాట్టాతానాయ్-

ఎన్నుతల్, "నోపజనం స్మరన్నిదం శరీరమ్" ఎన్గిఱపడియే సాంసారికవ్యాపారజ్గళై త్తవిర్త్తు - ఎన్నవుమామ్.

(పునరపి శేషభావమేవ యాచమానః) శేషభావమ్ పెఱ్ఱిరుక్కచ్చెయ్తేయుమ్, అతినినైయాలే "ఇతు నిలై నిఱ్కప్పోకిఱతో" ఎన్గిఱ అతిశజ్కైయాలే పిన్నైయు మిప్పడిప్పట్ట ఇన్ద శేషభావమ్ కులైయాతే నిలైనిఱ్క వేణుమెన్ఱు వేణ్డిక్కొణ్డు.

(భగవన్తమేవ) శ్రీవైకుణ్ఠనాథనైయే,

(అవిచ్ఛిన్న స్రోతోరూపేణావలోకనేన) ఇడైవిడామలిరుక్కుమ్ ధారారూపమాన పార్వైయాలే.

(అవలోకయన్ ఆసీత) పార్త్తుక్కొణ్డిరుక్కక్కడవన్.

(అన్యత్కిఞ్చిత్కర్తు మిత్యాది) "నాశ్నన్తి న పిబన్తి ఏతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి" ఎన్గిఱపడియే పుఱమ్బుళ్ళ అన్నపానాదికళై ప్పణ్ణాతే సదా దర్శనమ్ పణ్ణియిరుప్పాన్ - ఎన్ఱాకవుమామ్.

ఆంధ్రవివరణం (భావదీపిక)

5. అయిదవ చూర్ణిక

అవతారిక :- గడచిన చూర్ణికలో పల్కిన అనుభవంవల్ల కల్గిన ఆనందాతిశయంచేత వేఱు దేనిలోను అభినివేశాన్ని పొందకుండా, భగవానునే ఎల్లప్పుడు దర్శిస్తూ ఉండాలి- అని ఈ అయిదవ చూర్ణికలో అంటున్నారు.

వ్యాఖ్యానమ్ : (తతశ్చ) దానికి పిమ్మట,

(అనుభూయమానభావవిశేషః) - సర్వేశ్వరుని రక్షకత్వం (రక్షించే స్వభావం) మొదలైన స్వభావాలను అనుభవించేవాడై ఉంటూ, "తద్భావ భావమాపన్న స్తతోఽసౌ పరమాత్మనా, భవత్యభేదీ భేదశ్చ తస్యాజ్ఞానకృతో భవేత్" (విష్ణు.పు.6-7-95) (పరమాత్మయొక్క స్వభావాలవంటి స్వభావాలను పొందిన ఈ ముక్తుడు (గుణాల విషయంలో) పరమాత్మతో భేదాన్ని లేనివాడవుతున్నాడు. (ఇపుడు కన్పించే) భేదం జ్ఞానంకంటే వేఱయిన కర్మవల్ల ఏర్పడుతున్నది) అనే రీతిలో భగవానుని స్వభావాలైన అపహతపాప్మత్వం (పాపం లేనివాడై ఉండడం), విజరత్వం- (ముసలితనం లేనివాడై ఉండడం), విమృత్యుత్వం (మరణం లేనివాడై ఉండడం), విశోకత్వం (శోకం లేనివాడై ఉండడం), విజిఘత్సత్వం (ఆకలి లేనివాడై ఉండడం), అపిపాసత్వం (దాహం

లేనివాడై ఉండడం), సత్యకామత్వం (సత్యాలైన - స్థిరంగా ఉండే- కల్యాణగుణాలను కలవాడై ఉండడం), సత్యసంకల్పత్వం (అడ్డు లేని సంకల్పాన్ని కలవాడై ఉండడం)- అనే ఎనిమిది గుణాలను అనుభవిస్తూ ఉండేవాడై- అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

(నిరతిశయప్రీత్యా) - తనకు సమానమైన, మించినది లేని ప్రీతితో,

(అన్యత్ కించిత్ కర్తుం ద్రష్టుం స్మర్తుమ్ అశక్తః) - "ఏవముక్తా సముత్పద్య సీతా శశినిభాననా, ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కించన" (రామా- యుద్ధ-116-14) (చంద్రుని వంటి ముఖాన్ని కల్గిన సీతాదేవి, హనుమంతునిచే ఆవిధంగా పలుకబడినదై, గొప్ప ఆనందంతో ఉక్కిరిబిక్కిరియై ఏమాటను మాట్లడలేదు) అనే విధంగా, సీతాదేవి శ్రీరాముని విజయవార్తను వినగానే, ఆనంద ప్రవాహం ఉన్మత్తకం కాగా, ఏమీ పలుకలేకపోయినట్లే, ఇతడు (ముక్తుడు) కూడా ఆనందాతిశయంచేత వేఱేమీ చేయడానికి, చూడడానికి, భావించడానికి శక్తి లేనివాడై- అని అర్థం. ఈ విధంగా కాకుండా, "నోపజనం స్మరన్నిదం శరీరమ్" (ఛాందోగ్య-8-12-3) (తన ఆత్మీయజనానికి సమీపంలో ఉండే ఆమృతశరీరాన్ని ముక్తుడు గమనించడు) అనే విధంగా "ఈలోకజీవనంలో ఎల్లప్పుడు చేసే క్రియలు, దృష్టి భావన-అనే వీనిని విడచినవాడై" అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

(పునరపి శేషభావమేవ యాచమానః) - కైంకర్యాన్ని ఇంతకు ముందే పొందినా, దాని భోగ్యతవల్ల "అది స్థిరంగా నిలచి ఉండాలి" అనే భావనతో, సంశయంతో "తిరిగి ఈ దాస్యాన్ని కోల్పోకుండా ఉండాలి" అని వేడి.

(భగవంతమేవ) - శ్రీవైకుంఠనాథునే.

(అవిచ్ఛిన్నస్రోతోరూపేణ అవలోకనేన) నిరంతరమైన ధారవలె ఉండే చూపుతో- అని అర్థం.

(అవలోకయన్ ఆసీత) -చూస్తూ ఉండాలి. "అన్యత్ కించిత్ కర్తుం ద్రష్టుం స్మర్తుమ్ అశక్తః" అనే ప్రయోగానికి -"నాశ్నంతి న పిబంతి ఏతదేవామృతం దృష్ట్వా తృప్యంతి" (ఛాందో-3-10) (వారు- ఆంటే నిత్యముక్తులు- భుజించరు, తాగరు. అమృతమైన ఈ పరమాత్మను దర్శించి ఆనందిస్తారు- తృప్తిని పొందుతారు) అనే రీతిలో ఈ లోకంలో ఉండే అన్నం, పానం మొదలైనవానిని లెక్కించకుండా, ఎల్లప్పుడూ దర్శిస్తూ ఉంటారు- అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు.

మూలము

6. తతో భగవతా స్వయమేవాత్మసంజీవనేనావలోకనేన అవలోక్య సస్మిత మాహూయ సమస్తక్లేశాపహం నిరతిశయసుఖావహ మాత్మీయం శ్రీమత్పాదార విన్దయుగళం శిరసి కృతం ధ్యాత్వా, అమృతసాగరాన్తర్నిమగ్న సర్వావయవ స్సుఖమాసీత.

భగవద్రామానుజులు అనుగ్రహించిన శ్రీవైకుంఠగద్యమ్ సమాప్తమ్

తతః = తరువాత, భగవతా = భగవానునిచే, స్వయమేవ = స్వయంగానే, ఆత్మసంజీవనేన = ఆత్మను ఉజ్జీవింపజేసే, అవలోకనేన = చూపుతో, అవలోక్య= చూచి, సస్మితం = చిఱునవ్వుతో, ఆహూయ = పిలిచి, సమస్తక్లేశ + అపహం = అన్ని క్లేశాలను తీర్చేది, నిరతిశయసుఖ + ఆవహం = చాలా గొప్పదైన సుఖాన్ని కల్గించేది అయన, ఆత్మీయం = తనయొక్క, శ్రీమత్ పాదారవింద యుగళం = శ్రీచరణ పద్మాల జంటను, శిరసి కృతం = తలపై పెట్టబడినదిగా, ధ్యాత్వా = ధ్యానించి, అమృతసాగర + అంతః నిమగ్న = అమృత సముద్రం లోపల పూర్తిగా మునిగిన, సర్వ + అవయవః = అన్ని అంగాలను కలవాడై, సుఖమ్ ఆసీత = సుఖంగా ఉండాలి.

పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యానమ్

అనన్తరమ్‌కైఙ్కర్యసామ్రాజ్యత్తిలే ముడిశూడుమరశాయ్ సుఖమే వర్తిప్పానెన్గిఱతు

(తతో భగవతేత్యాది) "అవన్ ఎవ్విడత్తాన్ ? యానార్?" ఎన్ఱ స్వరూపత్తై నినైత్తు అకలనిఱ్ఱు, అడియ కట్టాక్షత్తాలే కుళిరప్పార్త్తు, "ఈశ్వరోఽహ" మెన్ఱిరున్దవన్ "దాసోఽహ"మెన్ఱ ఒతుఙ్గవతే" ఎన్ఱ ప్రీతిప్రకర్షత్తాలే ముఴువల్ శెయ్‌తు, "ఆశయా యది వా రామః పునశ్శబ్దాపయేదితి" ఎన్ఱ సుమన్త్ర నాశైప్పట్టాప్పోలే అడియ తిరుమిడ*ఱ్ఱి*శైయాలే అరుళప్పాడిట్టు,

(సమస్తక్లేశాపహమ్) సాంసారికమాన సమస్తక్లేశఙ్గళైయుమ్ పోక్కకడవతాయ్.

(నిరతిశయసుఖావహమ్) నిరతిశయమాన సుఖత్తై ప్పణ్ణక్కడవతాయ్,

(ఆత్మీయమ్) తన్నుడైయతాయ్,

(శ్రీమత్) నిరతిశయభోగ్యమాన,

(పాదారవిన్దయుగళమ్) తిరువడిత్తామరైకళై,

(శిరసి కృతం ధ్యాత్వా) తన్ తలైయిలే వైత్తానాక ధ్యానమ్ పణ్ణి,

(అమృతసాగరాన్తర్నిమగ్న సర్వావయవ సుఖమాసీత) ఆనన్దమాకిఱ అమృత సముద్రత్తుక్కుళ్ళే అళుందిన సర్వావయవఙ్గళై యుడైయనాయ్క్కొండు సుఖమే వర్తిప్పాన్.

ఒన్ఱాక చ్చొల్లినీర్మైయినీర్మై - స్వరూపానురూపమాన ప్రపత్తియైయే ఉపాయ మాకక్కొండు, ప్రాకృతమణ్డలత్తై విట్టు, అప్రాకృతమాన దేశత్తిలే శెన్ఱు, సూరి పరిషత్సేవ్యనాన శ్రీవైకుణ్ఠనాథనై క్కిట్టి, కైఙ్కర్యప్రార్థనా పూర్వకమాక కైఙ్కర్యత్తై ప్పెఱినీర్మై, యావదాత్మభావి ఆనన్దనిర్భరనా యిరుక్కుమెన్గిఱతు.

పెరియవాచ్చాన్ పిళ్ళై తిరువడికళే శరణమ్

పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్త శ్రీవైకుంఠస్తవవ్యాఖ్యానమ్ ముఱినీర్మైనీర్మై.

ఆంధ్రవివరణం (భావదీపిక)

6. ఆఱవ చూర్ణిక

అవతారిక :- చివరి చూర్ణిక అయిన ఈ ఆఱవ చూర్ణికలో "కైంకర్య సామ్రాజ్యంలో పట్టాభిషిక్తు డైన ప్రభువై, ఆనందంగా ఉజ్జీవిస్తాడు" అని పల్కి గద్యను ముగిస్తున్నారు.

వ్యాఖ్యానమ్ : (తతో భగవతా ఆత్మసంజీవనేన అవలోకనేన అవలోక్య సస్మిత మాహూయ) "అమ్మాన్ ఆళ్పిరాన్ అవన్ ఎవ్విడత్తాన్? యానార్ ?" (తిరువాయ్-5-1-7) (స్వామి, సుదర్శనధారి అయిన అతడు ఎక్కడివాడు? నేనెవరు?) అనే రీతిలో ఈ జీవుడు తనకు అనాదికాలంగా అనువర్తిస్తున్న నైచ్యాన్ని గమనించి, వెనుకంజ వేసినపుడు, భగవానుడు చేసే అనుగ్రహాన్ని ఈ చూర్ణిక తెల్పుతున్నది. అది ఏమంటే- అందమైన కటాక్షవీక్షణంతో ఇతడు చల్లబడి ఆశ్వాసాన్ని పొందేటట్లు కటాక్షించి, "నేనే నాకు ఈశ్వరుడను" అని అనాది కాలంగా భావించినవాడు ఇపుడు "నేను నీకే దాసుడను" అని- పల్కుతూ నా నీడలో ఒదిగిఉన్నాడే !- అనే సంతోషాతిశయంతో ఆహ్వానించి, "గుహేన సార్ధం తత్రైవ స్థితోఽస్మి దివసాన్ బహూన్, ఆశయా యది వా రామః పునః శబ్దాపయేదితి" (రామా-59-3) (శ్రీరాముడు మళ్ళీ నన్ను పిలుస్తాడు- అనే ఆశతో గుహునితో పాటు నేను అక్కడే పలు దినాలు నిలచి ఉన్నాను) అని సుమంత్రుడు వినాలని ఆశపడిన అందమైన, గంభీరమైన స్వరంతో ఇతనిని ఆహ్వానించి- అని భావం. ఇకపై గల ప్రయోగాలు భగవానుని శ్రీచరణపద్మాల గొప్పతనాన్ని తెల్పుతున్నాయి.

(సమస్తక్లేశాపహమ్) - లౌకిక జీవనంలో ఈజీవుడు అనుభవించిన అన్ని దుఃఖాలను పోగొట్టగల్గినది, ఈ శ్రీచరణయుగం. (ఇది క్షేమం)

(నిరతిశయసుఖావహమ్) - అంతు లేని సుఖాన్ని కల్గించగల్గినది. (ఇది యోగం)

(ఆత్మీయమ్) - అంతు లేని భోగ్యతను కల్గినది- అయిన,

(పాదారవిందయుగళం) - శ్రీచరణపద్మయుగ్మాన్ని,

(శిరసి కృతం ధ్యాత్వా) - తన శిరస్సుపై భగవానుడు ఉంచినట్లుగా ధ్యానించి,

(అమృతసాగరాంతర్నిమగ్నసర్వాయవయ: సుఖమాసీత) - ఆనందమనే అమృత సముద్రంలోపల మునిగిన అన్ని అవయవాలను కలవాడై, ఆనందంగా ఉండాలి.

ఈ గద్యం అంతటిలో సారంగా చెప్పబడ్డ విషయం ఏమంటే- భగవానుని ఉపాయంగా నిశ్చయించుకొనే భావన అనే ప్రపత్తిని రక్షకంగా చేసికొని, త్రిగుణాత్మక మైన ప్రకృతిమండలాన్ని దాటి, అప్రాకృతమై, శుద్ధసత్త్వమయమైన పరమపదాన్ని చేరి, నిత్యసూరిసమూహంచే సేవింపబడే శ్రీవైకుంఠనాథుని సమీపించి పొంది, అతనిని ప్రార్థించి కైంకర్యాన్ని పొంది, యావదాత్మభావిగా- అంటే- నిత్యంగా- బ్రహ్మానందంగా కలవాడై ముక్తిని పొందిన జీవుడు ఆనందిస్తాడు - అని,

లక్ష్మీపతేర్యతిపతేశ్చ దయైకధామ్నో
యోఽసౌ పురా సమజనిష్ట జగద్ధితార్థమ్ ।
ప్రాప్యం ప్రకాశయతు నః పరమం రహస్యం
సంవాద ఏష శరణాగతిమంత్రసార: ॥

(శ్రియ:పతికి, దయకు అద్వితీయ నిలయులైన శ్రీరామానుజులకు మధ్య పూర్వం లోకహితంకోసం ఏ సంవాదం సంభవించిందో, శరణాగతి మంత్రానికి సారమైన, ప్రాప్యమైన ఆ ఈ పరమరహస్యం మనకు ప్రకాశింపజేయాలి.)

శ్రీవైకుంఠగద్యం - పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యానానికి ఆంధ్రవివరణం

భావదీపిక - సంపూర్ణం

కృష్ణసూరికృతవ్యాఖ్యాం ద్రావిడీం హృది సంస్మరన్ ।
గద్యత్రయస్య వివృతిం వ్యతనోత్ భావదీపికామ్ ॥

చరమావధిదాసోయం శింగరార్యో యథామతి ।
సేయం కృతి: భవేన్మానం సారాసారవిదాం ముదే ॥

అనుబంధం

కొన్ని సవరణలు

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
4	2	శ్రీమన్నారాయణ	శ్రీమన్!నారాయణ!
21	2	స్వరూప్రాప్తైయుమ్	స్వరూపప్రాప్తైయుమ్
21	6	ఆశ్రయత్త	ఆశ్రయిత్త
23	6	ఆమెను	అతనిని
27	23	ఇందజిత్తు	ఇంద్రజిత్తు
35	24	ఉటుంది	ఉంటుంది
56	24	వేడదగిన	వేడదగని
56	25	ఉండదగిన	ఉండదగని
67	23	నిత్యశుద్ధునిగా	నిత్యశుద్ధుడుగా
82	23	నినైత్తరుక్కై	నినైత్తిరుక్కై
87	21	అంగుళీయళ	అంగుళీయక
90	27	తిరువభిషేకత్తిల్	తిరువభిషేకత్తిన్
95	12	ఉఱుప్పాయరుక్కై	ఉఱుప్పాయిరుక్కై
99	24	పరిమారుకై	పరిమాఱుకై
101	21	వృత్తి	వర్తి
101	22	వృత్తి	వర్తి
103	18	స్వచ్ఛందానువృత్తి	స్వచ్ఛందానువర్తి
114	13	బ్రహ్మాది	బ్రహ్మోది
114	21	కల్గినవారై	కల్గినదై

131	10	పణవగ్గ్గా	పణ్ణవగ్గ్గా
137	5	శ్రీమన్నారాయణ	శ్రీమన్! నారాయణ!
141	26	పలికే	పల్కిన
145	23	సుఖీన్	సఖీన్
151	8	ప్పాటిలే	ప్పాట్టిలే
162	19	యిరుప్పాల్	యిరుప్పాళ్
166	8	ఈశన్	ఈశమ్
173	19	చేతనడు	చేతనుడు
193	26	తనకు	నాకు
213	22	సంజ్ఞితైః	'సంజ్ఞితైః'
215	3	అనబడే	అనబడేది
219	6	ద్వయత్తలే	ద్వయత్తిలే
219	19	వినష్టనహేతుక	వినష్టసహేతుక
227	21	మద్దాస్యైకప్రియ	మద్దాస్యైకప్రియః
231	21	అజ్ఞనేపోనాలుమ్	అజ్ఞనేయానాలుమ్
250	27	పంచకమ్	పంచమమ్
277	11	తెలిపన	తెలిపిన
280	12	శ్రీమన్నారాయణ	శ్రీమన్!నారాయణ!
281	23	శ్రీమన్నారాయణ	శ్రీమన్!నారాయణ!
285	27	నూపు	నూవు
286	27	కల్గినవాడై	కల్గినదై
289	2	చూర్ణిఖ	చూర్ణిక
291	15	భవాన్	భగవాన్
296	3	శ్రీమన్నారాయణ	శ్రీమన్!నారాయణ!
296	15	శ్రీమన్నారాయణ	శ్రీమన్!నారాయణ!

311	4	రూపత్తై	స్వరూపత్తై
352	19	అననాత్మ	అనన్తాత్మ
369	12	అంతస్థ	అంతఃస్థ
370	2	ఉన్నది	ఉన్నవి
370	13	అంతస్థ	అంతఃస్థ
371	6	పాఠం	పాఠాంతరం
372	5	అంతస్థ	అంతఃస్థ
372	18	నిరతశయ	నిరతిశయ
375	16	భోగ	యోగ
378	9	పీతావాసనమ్	పీతావాసనమ్
378	19	పీతవాసనమ్	పీతావాసనమ్
380	23	విరాజిత	సాగరం
385	9	ఆడుచేవ	ఆడుచేప
385	17	కామోదకి	కౌమోదకి
391	5	ఆహ్లాదంతమ్	ఆహ్లాదయంతమ్
391	14	శోభాజననేన	శోభాజనకేన
394	23	నిరస్తమస్తేతర	నిరస్తసమస్తేతర

కొన్ని పాఠాంతరాలు, అధికపాఠాలు

40 15 అఖిలశబ్దత్తిల్ తాముమ్ "అంతర్భూతరా యిరుక్కచ్చెయదేయుమ్, అఖిలజగత్తుమ్ ఒరుతట్టుమ్, తామ్ ఒరుతట్టుమాకత్తమ్ పక్కలిలే వాత్సల్యాతిశయమ్ కణ్డారాకైయాలే విశేషిత్తు అరుళిచ్చెయ్కిఱార్ - "అస్మన్మాతరమ్ ఎన్ఱు" - అని పాఠాంతరం.

49 19 విశదమావతు - పరభక్తిదశైయిల్ "అనుభవమ్, విశదతరమావతు - పరజ్ఞానదశైయిల్ అనుభవమ్, విశదతమమావతు - పరమ భక్తిదశైయిల్ అనుభవమ్ - అని పాఠాంతరం.

49 26 "స్వార్థనిజంతోవా" అని అధికపాఠం.

66 5 "ప్రకాశమాయ్" అని పాఠాంతరం.

74 22 "మఱ్ఱెక్కె" - "మఱ్ఱెత్తుక్కొణ్డిరుక్కె" - పాఠాంతరం

74 23 సంపూర్ణమ్" అనే పదానికి ముందు "పాదాంగుష్ఠేన చిక్షేప" అని అధికపాఠం.

82 15 "అవతారసంకల్పः" అనే పదం తరువాత "మనోరథः సः" అని అధికపాఠం.

91 4 "రేఖాత్రయఙ్గళుక్కుమ్ ఆభరణమాన ముత్తు త్తిరుక్కట్టు" అని అధికపాఠం.

95 1 "సర్వశక్తియినుడైయ శక్తియై" - అని పాఠాంతరమ్

95 6 "(ఆది) - ఇవై ముదలాన" అని అధికపాఠం.

95 8 పంచాయుధఙ్గళై శిల

98 15 "పశియన్" అనే పదానికి ముందు "ఏవంవిధవైలక్షణ్యో పేతైయాన పిరాట్టిక్కు నాయకనానవనే" - అని అధికపాఠం.

102 5 అనుకూలఙ్గళాయిరుక్కై అనుకూలమాయిరుక్కై

102 14 అటిక్కైయొళ్ళియ అటియుమత్తనైపోక్కి

258 9 "స్వాధీనమాన"-అనేపదం పాఠాంతరంలో లేదు

258 11 ఇవర్నిత్యయుడైయవనై ఇవర్నిత్యస్వాధీనమాన యుడైయవనై

258 12-14 "అచేతనత్రైవిధ్యమ్ శుద్ధసత్త్వాత్మకతైయాలుమ్, గుణత్రయాత్మకతైయాలుమ్, సృష్ట్యాది నిర్వాహకమాన కాలస్వరూపత్తాలుమ్" - అని పాఠాంతరం.

258 15 "అదిల్ - బద్ధరాకిఱార్" - అని పాఠాంతరం

258 25 "పుటరాయ్" అనేచోట "ప్రవృత్తరాయ్"-అనిపాఠాంతరం

287 10 "ఆకైయాలే, మేల్ వరప్పుకుఱుదాయ్, అనంతమా యిరున్దుళ్ళ" - అని పాఠాంతరం.

316	13	"కుడైనిగ్లిన్ కీగ్లే" - అని పాఠాంతరం
320	7	కీగ్లీవినూల్, కీగ్లీనూల్ - అని పాఠాంతరాలు
331	25	"మయిరుమ్ పూవు మిరుక్కుమ్బోదు"-అనిపాఠాంతరం
372	5	"స్వరైఃు" అనేచోట "స్వనైఃు" అని పాఠాంతరం
373	2	"స్వరైఃు" అనేచోట "స్వనైఃు" అని పాఠాంతరం
374	1	"స్వరైఃు" అనేచోట "స్వనైఃు" అని పాఠాంతరం
374	19	"రసాస్వాద" అనేచోట "ఆసవాస్వాద" అని పాఠాంతరం.
375	9	"రసాస్వాద" అనేచోట "ఆసవాస్వాద" అని పాఠాంతరం.
375	21	"రసాస్వాద" అనేచోట "ఆసవాస్వాద" అని పాఠాంతరం.

కొన్ని కూర్పులు, చేర్పులు

22 28-29 "చంటిబిడ్డను...కల్గినదైనందువల్ల" అనే వాక్యానికి బదులు "చంటిబిడ్డ తన తల్లిఒడిలో ఒదిగి ఉండడం సంబంధాన్ని బట్టి తగినది అయినట్లే, స్వరూపానికి కూడా తగినది కనుక" - అనే వాక్యాన్ని చేర్చుకోవాలి.

64 25 "అంతటా" అనే పదం తర్వాత "వ్యాపించిన విభువు కనుక దేశంవల్ల పరిచ్ఛేదాన్ని - పరిమితిని కల్గినది కాదు. బ్రహ్మస్వరూపం ఎల్లప్పుడు" అనే వాక్యాన్ని చేర్చుకోవాలి.

92 9 "ఆభరణం" అనే పదం తరువాత, (అవతంప) - చెవికి పూవువలె అలంకారమై యుండే ఆభరణం" అనే వాక్యాన్ని చేర్చుకోవాలి.

241 7 "బ్రహ్మజ్ఞాని" అనే పదం తర్వాత "మిక్కిలి సూక్ష్మమైన నాడుల మధ్యగల 101వ నాడి అయిన సుషుమ్నా నాడిని గ్రహించి, దానిద్వారా నిష్క్రమిస్తాడు) అని కదా ఉపనిషత్తు తెల్పింది. అందువల్ల పరబ్రహ్మతో చేరిన తర్వాత కదా జ్ఞానవైశద్యం కల్గుతుంది" అనే వాక్యాన్ని కూర్చుకోవాలి.

399 మొదటిపేరా తర్వాత (కదాహం భగవత్పాదాంబుజ ద్వయపరిచర్యా కరణ యోగ్యః తత్పాదౌ పరిచరిష్యామి) - భగవానుని చరణాలలో కైంకర్యాన్ని చేయడానికి యోగ్యతను కలవాడనై, కైంకర్యాన్ని చేయడం ఎపుడో కదా! - అనే పేరాను చేర్చుకోవాలి.

239వ పేజీలో 13వ లైనులో ఈ ప్రతిపదార్థాలను చేర్చుకోవాలి.

మత్ప్రసాదలబ్ధ=నా అనుగ్రహం వల్ల లభించిన, మచ్చరణారవింద యుగళ= నాపాద పద్మాల జంటలో, ఐకాంతిక = అనన్యమైన, ఆత్యంతిక = మిక్కిలి గొప్పదైన, పరభక్తి పరజ్ఞాన పరమభక్తికృత = పరభక్తిపరజ్ఞానం, పరభక్తి- అనే వీటిచేత చేయింప బడిన, పరిపూర్ణ = మిక్కిలి పూర్ణమైన, అనవరత = ఏ విచ్ఛేదం లేని, నిత్య = నిత్యమైన, విశదతమ = చాలా మిక్కిలి స్పష్టమైన, అనన్య ప్రయోజన = కైంకర్యాన్ని తప్ప వేఱొక ప్రయోజనాన్ని ఆశించని, అనవధిక = అంతులేని, అతిశయ = మహిమను కల, ప్రియ = ఇష్టమైన, మదనుభవః = నా అనుభవాన్ని కల్గినవారైన, త్వం = మీరు, తథావిధ = అటువంటి, మదనుభవ జనిత=నా అనుభవం వల్ల ఏర్పడిన, అనవధిక + అతిశయ = అంతులేని గొప్ప తనాన్నికల, ప్రీతికారిత = ప్రీతితో చేయింపబడిన, అశేష+అవస్థా+ఉచిత = అన్ని సన్నివేశాలకు తగిన, శేషతైకరతిరూప = శేషత్వంలోని అభినివేశం మూర్తీభవించిన, నిత్యకింకరః = నిత్యసేవకులు, భవిష్యసి = కాగలరు.

248వ పేజీ తర్వాత ఈ క్రింది ప్రతిపదార్థాలను చేర్చుకోవాలి.

మే అనృతం న ఉక్తపూర్వం = నాచే అసత్యం ఇంతకు ముందు పలుక బడలేదు, న చ కదాచన వక్ష్యే = ఇకపై కూడా ఎపుడు పలుకను.

రామః = శ్రీరాముడు, ద్విః నాభిభాషతే = రెండుసార్లు (రెండుమాటలు) పలుకడు.

సకృదేవ = ఒక్కసారే, ప్రపన్నాయ = శరణాగతి చేసినవానికి, తవ అస్మి= నీవాడనై యున్నాను, ఇతి = అని, అభయం యాచతే చ = అభయాన్ని ప్రార్థించేవానికి, సర్వభూతేభ్యః = అన్ని ప్రాణులవల్ల, (అభయం) దదామి = అభయాన్ని ఇస్తున్నాను, ఏతత్ = ఇది, మమ వ్రతం = నా వ్రతం.

సర్వధర్మాన్ = అన్ని ధర్మాలను, పరిత్యజ్య = సవాసనగా విడచిపెట్టి, మామ్ ఏకం = నన్ను ఒక్కని మాత్రం, శరణం వ్రజ = శరణు పొందు, అహం = నేను, త్వా = నిన్ను, సర్వపాపేభ్యః = అన్ని పాపాల నుండి, మోక్షయిష్యామి = విడిపించ గలను, మా శుచః = శోకించకు

ఇతి = అని, మయా ఏవ హి = నాచేతనే కదా, ఉక్తం = పలుకబడినది.

శ్రీరామానుజుల వేఱొక అవతారంగా సంభావింపబడే
శ్రీమణవాళమహామునులు (శ్రీరంగం)

భగవద్రామానుజులు (శ్రీపెరుంబూదూరు)

యో నిత్య మచ్యుతపదాంబుజ యుగ్మరుక్మ -
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురో ర్భగవతో ఽస్య దయైకసింధో:
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥